


ఆంధ్రపత్రిక

శోభకృతు ఉగాది సంచిక

1963-64 వెల రూ. 2/-

ఆంధ్రపత్రిక

శోభకృతు సంవత్సరాది సంచిక

[ఏబదినాల్గవ సంచిక]

[1963 - 64]



సంపాదకులు:

శివలెంక శంభుప్రసాద్



వెల రూ. 2

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము.

సంచిక	**శోభకృతు సంవత్సరాది సంచిక**	సంవత్సరము
54	**విషయానుక్రమణిక**	1963 - 64

త్రివర్ణ చిత్రములు :

ముఖచిత్రం : నెమలి - శ్రీ మాధవపెద్ది గోఖలే; "[illegible]" శ్రీ కాటూరి కృష్ణమూర్తి; సిక్కిం సరస్వతి - శ్రీ ఎన్. జి. రఘు; గొల్లపల్లి - శ్రీ. శేషగిరిరావు.

ADVERTISER'S INDEX


ఓమ్

ప్రస్తావన

ఇది ఆంధ్రపత్రిక ఏభైనాలుగవ ఉగాది సంచిక. సంవత్సరాది సంచిక పేరున ప్రసిద్ధికెక్కినది. ప్రసిద్ధికి తగిన ప్రత్యేకతను సంపాదించుకొని యున్నది. తాత్కాలిక ప్రయోజనము కలదిగాక, శాశ్వత ప్రయోజనముకల సంపుటిగా ప్రతిష్ఠపొందినది. ఆ ప్రతిష్ఠను నిలుపుకొనుటకు సర్వవిధముల ప్రయత్నించితిమి. పూర్తిగా కృతకృత్యులైతిమని చెప్పుటకు వీలులేదు. కాని నేడు తెలుగు రచనా ప్రపంచములో ఆయా శాఖలందు పూర్వమున్న ప్రత్యేకమైన కృషి సన్నగిల్లుటేగాక, అపరూపమవుచున్నదనే చెప్పవచ్చు. ప్రాచీన కవుల పదప్రయోగముల గురించి, పాఠభేదముల గురించి, ప్రత్యేక కృషి చేయుచున్నవారు కనబడుచున్నారుగాని, ఆధునిక, సాంఘికశాస్త్రములకు సంబంధించిన విషయములలో కృషిచేయువారు కనిపించడములేదు. నేడు దేశమును ఎదుర్కొనుచున్న అనేక సమస్యలలో ఏ ఒక్కదానిని గురించి కూడ ఒక్క రచన మాకు రాలేదు. దేశము నంతటినీ తల్లడింపజేస్తున్నటువంటి కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ఆంతర్యమును గురించికాని, చైనాపట్ల మనము అవలంబిస్తున్న విధానమును గురించికాని, దేశ రాజకీయ ఆర్థిక వాతావరణమును గురించికాని, మన వైదేశిక విధానమును గురించికాని, కనీసము మన ఇరుగుపొరుగు దేశములు మనపట్ల ప్రదర్శించుచున్న వైఖరిని గురించి కాని చర్చించుతూవున్న వ్యాసము పేరుకు కూడా మాకు చేరలేదు. పూర్వ ప్రసిద్ధిగల రచయితలనుంచి ఈ విధమైన రచనలను ఆశించుటకు వీలులేదు. యువకులైనవారే ఈ సమస్యలపై శ్రద్ధవహించి, కృషిచేయడము అవసరము.

శుభకృతు శుభము నేమీ ఇవ్వలేదు. పైగా కమ్యూనిస్టు చైనా దురాక్రమణను తెచ్చిపెట్టినది. ఈ దురాక్రమణను శోభకృతు తొలగించి, దేశ సహజ శోభను పునఃప్రతిష్ఠ చేయవలెనని అందరి ఆశ. అయితే ఆ ఆశ ఫలించునా, ఫలించదా అనునది జాతి స్వశక్తి మీద, దేశ నాయకత్వముమీద ఆధారపడివున్నది. కాని నేడు ఏ ఒక్కదేశము, కేవలము స్వశక్తిమీదనే ఆధారపడి నిలువలేదు. మనకన్న అన్ని విధముల శక్తివంతములైన (మనకు ఆయుధ రూపేణ ఆర్థిక రూపేణ సహాయపడుచున్న) దేశములు కూడ, కేవలము తమకు తామై నిలబడక ఏకాశయములు కలిగిన మిత్రదేశములతో పరస్పరం రక్షణ ఒప్పందములు చేసుకొని యున్నవి. భారతదేశము కూడ అట్టి ఒప్పందము చేసుకొనడము తప్పనిసరి. మన తటస్థ స్థితి మనకుగాని, మన మిత్రులకుగాని సత్ఫలితముల నిచ్చుటలేదు. మన తటస్థ స్థితి నిలిచినది మన శక్తినిబట్టి కాక, ఇతరుల ఇష్టానిష్టములనుబట్టి అని ఇప్పుడు వెల్లడైనది. ఆపత్సమయములో ఆదుకొనుటకు సిద్ధముగావున్న మిత్రులనుంచి ఆర్థిక, సాంకేతిక ఆయుధ సహాయము, సలహా పొందడములో కూడా, మరొకరి ఆగ్రహానుగ్రహాలకు లోబడి వ్యవహరించడముకన్న విషాదకరమైన స్థితిలేదు. దేశ నాయకత్వము ఎన్ని చెప్పినా, ఇది వాస్తవము. ఈస్థితిని మార్చుట అవసరము.

భారతదేశము ఏకదేశముగాను, స్వతంత్రదేశముగాను ఒకే సమయమున అవతరించినది. చైనా దురాక్రమణవార్త తెలిసిన వెంటనే దేశము యావత్తు ఒక్క వ్యక్తిగా నిలబడి వ్యవహరించినది. భారత చరిత్రలో ఇది మునుపు ఎన్నడూ జరగలేదు. ఇప్పుడేర్పడిన ఈ జాతీయ భావావేశమును నిలబెట్టి, ప్రజ్వలింపజేయుటకు సర్వవిధముల కృషిజరగవలెను. అందుకు నూతనమైన సాంఘికదృక్పథము అవసరము. ఈ దృక్పథము పురాణయుగ ధర్మములను వైదికమత ప్రచారము చేయడమువల్లను సాధింపలేము. కొందరు పెద్దలు, మఠాధిపతులు చేయుచున్న యజ్ఞయాగాది క్రతువులప్రచారమువల్లనూ సమకూడదు. ఆ ధర్మములను అనుసరించుటకు నేడు ప్రయత్నించడము కేవలము హాస్యాస్పదము. వ్యక్తి సమానత్వమును వ్యక్తి స్వాతంత్ర్యమును గుర్తించి, అమలుపరచే వ్యవస్థను ప్రతిష్ఠించగల సాంఘిక సిద్ధాంతము దృష్ట్యా కృషి సాగవలెను. ఇది రచయితల బాధ్యత.



JEEVAMRUTHAM

KEEPS YOU BUOYANT

AYURVEDASRAMAM (Private) LTD., MADRAS 17

రవి ఇండస్ట్రీస్‌వారి నూతన సంవత్సర అభినందనలు :



గోల్డన్ రవి ట్రాన్స్‌పెరెంట్ సోప్

అందమునకు - వర్చస్సుకు
రవి ఇండస్ట్రీస్ వారి
రత్నత్రయమును వాడండి:

* గోల్డెన్ రవి ట్రాన్స్‌పెరెంట్ సోప్.—



రవి గ్లిసరిన్ సబ్బు

*రవి గ్లిసరిన్ సోప్:—

అతి మృదువైన స్త్రీల, పసిపాపల శరీరమునకు సురక్షితముగావాడవచ్చును. అన్నికాలములలో వాడదగినవి



రవి శాండల్ సోప్

రవి శాండల్ సోప్ :—
దీని ఇంపైన సువాసన స్నానానంతరము కూడా మీ శరీరముమీద పొందవచ్చును. ముఖ్యముగా వేసవిలో వాడదగినది

సోల్ ఏజంట్లు :

ది న్యూస్టార్ & కో., 10, వైద్యనాథమొదలివీధి,
తండియార్పేట, మద్రాసు-21 ఫోన్ **51662**

భారతి

మన సాహిత్యాన్నీ, సంస్కృతినీ, ప్రతిబింబింపజేసే ఉత్తమ సాహిత్య మాసపత్రిక సాహిత్య వ్యాసాలూ, కవితలూ, కథలూ... ఏది ప్రచురించినా, అది ఒక ముచ్చుతునక విశిష్టమైన ప్రమాణాలనుంచి ఏ పరిస్థితులలోనూ దిగజారని రచనల సంపుటి...భారతి ఒకసారి చదివితే మళ్లీ మీరే చదువుతారు.



వివరములకు :

మేనేజరు, భారతి
నెం. 7, తంబుచెట్టివీధి, మదరాసు-1.

పేజీప్రక్క త్రివర్ణ చిత్రము
"మగవారు వస్తున్నారు"
శ్రీ కాటూరి కృష్ణమూర్తి.



శోభకృద్ వైభవము

శ్రీ దాశరథి

ముసలి మొగము పడిన వసుధకు యౌవన
మొసగ వచ్చినట్టి ఓ ఉగాది!
మ్రోడులందు జీవములుపోయు వాసంత
లీలకెల్ల నీవెలే పునాది.

మంచు బరువులతో తలవంచె ధరణి,
ఆకురాలుట దిన మొలయమ్యె తరువు,
బరువులను దించి, తలిరుల వలువ పూంచి
ధరకు, తరువునకును క్రొత్తదనము లిడదు.

పాత దనమును పోద్రోలి లేతదనము
నామతించిన నీ హృదయాంగణమున
ఎన్ని మల్లెల మూటలో, ఎన్ని తీయ
మామిడుల తోటలో చెప్పలేము మేము

అంటునెడల కాలనట్టి అగ్నిజ్వాల
లై పలాశ సుమము లందగించె,
నాగ సర్పగణ ఫణా మండలమ్ముల
వెలుగు రత్నచయమువలె స్ఫురించె

మోదుగుంబూవు, పల్లెల పేదవారి
పాలిటి గులాబిపువ్వు, పెంపకము లేక
స్వయముగా చైత్రమాస వాసంత లక్ష్మి
చెలిమికత్తియమై వికసించు వనుల

కోట్ల చిలుకముక్కు లిట్లొక మైనట్లు
కింశుకమ్ము లందగించె నేడు,
పేదవాని మదిని పెకలివచ్చిన ఆశ
అరుణ తరుణమగుచు విరిసె ననగ

శ్రీమాతుల్ స్పృశియింపబోరని వెతన్ జెందక్ వనేశోగా, నం
ధ్యా మంజు ప్రభలీను మోదువు పువుల్ ధన్యంబు; లెన్నెన్ని మా
నోముల్ నోచినగాని అబ్బవుగదా! నూత్నాబ్ద శోభోల్లసద్
గ్రామీణ ప్రమదా విసిల కబరీ రంగస్థలీ లాస్యముల్!

శోభకృద్ వత్సరారంభ వైభవంబు
నాల్గు దిక్కుల చాటుచున్న దనునట్లు
గండుకోయిల తెల్గుల గుండెలందు
కొసరి కొసరి కూసినది సంతసము కదుర

చేదుకారు వేపచెట్ల కొమ్మలనీడ
తియ్యదనము గంతు వేయసాగె,
చింత చెందియున్న చిత్తమ్ములందున
క్రొత్త వత్సరమ్ము మొత్తుజల్లె

మంపుల పూలగాలి మునివాకిట వెచ్చదనాలు చల్లె, సు
శైలిగ జవరాలి పల్లెగుసలీల సుహాసము దొంతులించె; మం
చులు కరగించి భాస్కర మనోహర భానుచయమ్ము విచ్చె గుం
డెల సరిక్రొత్త భావములు నింపగ నేటి ఉగాది వేళలన్.

నిన్నటిదాక నన్ను కరుణింపని సుందరి, నేడదేలనో
ఎన్నడులేని ఆదరము నెక్కడలేని ప్రియమ్ము చూపెడిన్;
కన్నుల నెత్తుతామరలు కన్పడ వేపప్రసాదమున్న ఆ
గిన్నెను చేతపట్టుకొని కేవల ధీరను బోలి వచ్చెడిన్.

వేపపూలు, మావిపిందె ముక్కలు, క్రొత్త
చింతపండు పులుసు నింత బెల్ల,
మెల్ల కలసినట్టి ఈ ప్రసాద మొసంగె
చేదు, నొగరు, పులుపు, చివర తీపి!

వానకాలమందు వలవల ఏడ్పించె,
శీతకాలమందు చిక్కడాయె,
ఆకురాలుకాల మందు కోపం బాయె,
పూలకారు వచ్చె, పొలతి మెచ్చె.

ప్రతిమా పోక మదనకళా
కృతి దాలిచి మదినిగుచ్చె, కెవ్వను గాయం;
అతి మధుర వేదనారుచి
ప్రతి సామాన్యునకు గ్రోల వశమే ధరలో?


నిగ్రహించనేని నెలత గ్రీష్మంబే; అ
నుగ్రహించనేని, నూత్నవత్స
రాదినాడు మల్లెపూదీగలో గుల్కు
నవవసంత మట్టు లివతళించు.

ఒకట కోకిల పల్కె, నొకట శారిక కుల్కె,
నొక కొమ్మపై చిల్క హాయిలు నొల్కె;
ఒకట మల్లియ పూచె, నొకట సంపెగ తోచె,
నొకక్రేవ మందార మురిమి చూచె
ఒకట తుమ్మెద పాడె, నొకట తెమ్మెర లాడె,
కామినీమణి మూగనోము వీడె;
ఒకట నవ్వులు హెచ్చె, నొకట మోదువు విచ్చె
ప్రణయ హృదయమందు వ్రణము రెచ్చె:
చల్లచల్లని చందనచర్చవలన
తాపము మరింత అధికమై తనరజొచ్చె,
మధువొ మధువో యటంచు కమ్మవిలుకాడు
పడతి కన్నుగిన్నెల నిండ పట్టితెచ్చె.

కల్తిలేని మధూలకాసవము త్రాగఁగ మత్తిలెఁ తుమ్మెదల్;
సుల్తానుల్ బలె అగ్రపీఠమున కూర్చుండఁగ ప్రయత్నింపగా
బోల్తా తిన్నవి, నేలకూలినవి, పూవుల్ రాల్చు దుమ్మంటి మ
ఖ్మల్ తుర్బాయి ధరించినట్లయి తురుష్కస్వాములై తోఁచెడిఁ.

పూలకారు పానశాలకే ఒక క్రొత్త
శోభ తెచ్చె, హెచ్చె వైభవంబు;
ఎండిపోయినట్టి గుండెల నిండుగా
మధువు, మధువు, మధువు మాధవమున.

ముండ్లుగూడ పూలు పూయ దొడంగెను
శోభకృద్ వసంత వైభవమున;
ఇంక ముండ్ల పాన్పు నేని నేను శయింతు,
ముండ్ల పెనుకిరీటమును ధరింతు.



ఆంధ్రదేశమంతట

18 బ్రాంచీలకు పైగా గలవు

1. ఆదోని
2. అనంతపూరు
3. కడప
4. గుంతకల్లు
5. గుంటూరు
6. హిందుపూర్
7. హైదరాబాద్
8. జమ్మలమడుగు
9. కాకినాడ
10. కర్నూలు
11. నంద్యాల
12. నెల్లూరు
13. ప్రొద్దుటూరు
14. రాజమండ్రి
15. సికింద్రాబాద్
16. తాడిపత్రి
17. ఉరవకొండ
18. విజయవాడ



మీ అవసరాలన్నింటికీ సంప్రదించండి....

సిండికేట్ బ్యాంక్

డిపాజిట్లు: రు. 32 కోట్లకు పైగా.

వ్యాపారంలోని పూర్తి మొత్తం: రు. 40 కోట్లకు పైగా.

ది కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్

స్థాపితం : 1925 : : బ్రాంచీలు : 176

భారతీయ సంస్కృతి పరిణామము

శ్రీ కిల్లాది బసవేశ్వరరావు

భారతీయ సంస్కృతి ఈజిప్టు, బాబిలోనియా, గ్రీకు సంస్కృతుల వలె అత్యంత ప్రాచీనమైనది. గుప్త దేశాది సంస్కృతులకు భారతీయ సంస్కృతికి ఒక ముఖ్య భేదమున్నది తదితర సంస్కృతులు అనంత కాలగర్భమున కలిసి అదృశ్యములయినవి. భారతదేశ సంస్కృతి యట్టిదిగాదు. ఇది యఖండమై, యవిచ్ఛిన్నముగా నిల్చినది. ఈ నిల్చుటలో భారతీయ సంస్కృతి నానాడు నూత్న వినూత్న పరిణామములకు అధీనమై, క్రొంగ్రొత్త సొగసులను పుణికి పుచ్చుకొని, అవ్యాహతముగా అలరారుచున్నది ఇట్టి భారతీయ సంస్కృతి పరిణామ క్రమములో ఒక కొన్ని ప్రధాన ఘట్టములను వర్ణించుటయే ఈ వ్యాసముయొక్క లక్ష్యము

ఒకదేశ సంస్కృతిని అవతరింపజేయుటలో ఆ దేశ నైసర్గిక పరిస్థితుల ప్రభావము అత్యంత ప్రధానముగా నుండుట నిర్వివాదమయిన విషయము భారతదేశము సువిశాలమయిన దేశము విస్తీర్ణము నందింది రష్యాను ఉజ్జగించిన ఐరోపా ఖండముతో సమానముగా నుండును. ఈ సువిశాల దేశవాసులగుటయే భారతీయులకు సామ్రాజ్య విస్తరణ కాంక్ష లేకపోవుటకు కారణము అన్య దేశములను ఆక్రమింపవలయునను ఆశోత్సాహములు భారతీయులకేనాడు కలుగలేదు భౌగోళిక పరిస్థితులలో ప్రజల, ఆచార వ్యవహారములలో వేష భాషలలో భారతదేశమునందు కన్పించునంతటి వైవిధ్యము ప్రపంచమునందెచట కానరాదు ఈ వైవిధ్య వైభవమే భారతీయుల సహనశీలమునకు సమన్వయ దృష్టికి ఆలంబనమయినది

భారతదేశములో జీవనదీ నదములు, సారవంతమైన క్షేత్రములు, విశాల మైదానములు బహుళముగా నున్నవి తత్ఫలితముగా గతించిన యైదువేల యేండ్లనుండియు భారతీయులలో ఎక్కువ మందికి వ్యవసాయమే ప్రధాన వృత్తిగా భాసించినది. వ్యవసాయము ప్రధానార్థిక విధానమగుటచే కుటుంబ వ్యవస్థకు, గ్రామ జీవనమునకు, గ్రామీణ దృక్పథమునకు భారతీయ సంస్కృతిలో సమున్నత స్థానము సమకూడినది. భారతీయ వైభవమంతయు ఈ త్రివిధ సూత్రములచే బంధింపబడినది, పూర్వకాలమున భారతీయుల దృష్టిలో గ్రామమునకు, కుటుంబమునకు ఉన్నంత ప్రాధాన్యము దేశమునకు లేకపోవుటకు, , నాటిలో జాతీయ భావము లోపించుటకు గ్రామీణార్థిక విధానమే కొంతవరకు కారణమని హుమాయూన్ కబీరుగారు వ్రాసియున్నారు 1 అతివృష్టిచే, అనావృష్టిచే, గిరులు, క్షామములు, వరదలచే నష్ట జనధన నష్టము సంభవించినపుడు భారతీయులకు అనుభవ సిద్ధమే ఈ యీతిబాధలు నెలకొన్ననాడు, ప్రకృతి శక్తులు ప్రళయ తాండవము చేసిననాడు, వానికి గురియయిన భారతీయులలో నిరాశా వాదము, కర్మ సిద్ధాంతము పాతుకొనిపోవుటలో ఆశ్చర్యమేమున్నది?

సస్యశ్యామలమై, మధుర జల ఫల సమృద్ధమైన భారత వర్షము అన్నపూర్ణగా యశస్సు నార్జించినది జీవనోపాధికై విశేషముగా కాయకష్టము చేయవలసిన అవసరము లేకపోయినది ప్రకృతి శక్తులను శైనము చేసికొనవలసిన అవసరము లేకపోయినది అందుచే ప్రకృతి శాస్త్ర పరిజ్ఞానము లుప్తమైనది, అంతర్దృష్టి యధికమై, పరతత్త్వ చింతనము పరాకాష్ఠ నందినది.

ప్రాగార్యయుగము

ఆర్యుల చరిత్ర భారతదేశ చరిత్రయని, భారతీయ సంస్కృతికి ఆర్యులే మూలపురుషులని ప్రతిష్ఠాపకులని కొందఱు కోవిదులు భావింతురు. ఇ. బి. హావెల్ పండితుడు "ఆర్యన్‌రూల్ ఇన్ ఇండియా" అను గ్రంథమునే రచించెను భారతీయ సంస్కృతి సర్వస్వము వేదములలో నిక్షిప్తమై యున్నదనియు, ఈనాటి ప్రజాస్వామ్య పద్ధతికి, మన సమాజ విధానమునకు వేదములయందే పునాదులు కలవని రాధా కుముద ముఖర్జీ వంటి విద్వాంసుడు తలంచుచున్నాడు 2 కాని పురాతత్త్వవేత్తలు క్రీస్తుపూర్వము నాలుగువేల యేండ్లనుండియు భారతదేశము మహా సంస్కృతికి ఆలవాలమై ఈజిప్టు బాబిలోనియాది దేశములతో నిశ్శంకముగా, నిరాటంకముగా చుట్టరికము పెట్టుకొన్నదనియు, క్రీస్తుపూర్వము రెండువేల యేండ్లనాడు ఆర్యులు భారత దేశములో ప్రవేశించిరనియు సోదాహరణముగా నిరూపించియున్నారు 3 మానవ వికాస శాస్త్రజ్ఞులు భారత దేశము వివిధ జాతులకు కేళీగృహమనియు, ఆర్యుల రాకకు పూర్వమే యిట కొన్ని జాతులవారు నివసించి భారతీయ సంస్కృతికి శంకుస్థాపన మొనర్చిరనియు ఋజువుచేసియున్నారు ప్రఖ్యాత మానవ వికాస శాస్త్రజ్ఞుడు బి. యస్ గుహ భారతదేశములో నివసించిన ప్రధాన జాతులను ఈ క్రింది విధముగా విభజించియున్నాడు 1 నీగ్రిటోలు, 2. ఆస్ట్రలాయిడ్లు, 3. మంగోలాయిడ్లు, 4 మెడిటరేనియన్లు (ద్రావిడులు), 5. ఆల్పినన్లు 6. నార్డిక్‌జాతి (ఆర్యులు) ఈ పై జాతులలో ఆస్ట్రలాయిడ్లు భారతీయ సంస్కృతికి ఆదిమతీర్థములు ఆర్యులు వీరినే నిషాదులని పేర్కొనిరి. ముండా కోలియ భాషలను మాటాడు జాతులు ఆస్ట్రలాయిడ్లకు చెందినవి. నిషాదులే వ్యవసాయము మృణ్మయపాత్ర నిర్మాణము కనిపెట్టిరి. సంస్కృత భాషయందలి కదళి, కార్పాస, నింబుకజంబు, నారికేళ, అలాబు, శ్యామ మున్నగు మాటలు నిషాద భాషనుండి ఎరువు తెచ్చుకొన్నవేయని భాషా శాస్త్రతత్త్వవేత్తలు సిద్ధాంతీకరించిరి స్థల నదీ నామములు నిషాదు లొసగినవే. వ్యవసాయము చేయుట, పంటలు పండించుట, పండ్లతోటలు వేయుట, చెఱకును పండించి పంచదార తయారు చేయుట—ఇవి యన్నియు నిషాదులు నేర్పిన విద్యలే పసుపు కుంకుమలు వాడుట, తాంబూల మొసగుట నిషాదుల యాచారములు వారి మతాచార సంప్రదాయము లీనాడు గూడ చెల్లుచున్నవి. శిష్టరక్షణార్థము దుష్టశిక్షణార్థము శ్రీమన్నారాయణుడు అవతారములు ధరించుననుట నిషాదుల సిద్ధాంతమే కూర్మావతారము వారెరిగినదే ఆత్మ శాశ్వతమయినదనియు, మానవుడు జీర్ణవస్త్రము విడిచి, నూతన వస్త్రము ధరించు రీతిగా దేహము నశించిన పిమ్మట, ఆత్మ అన్య రూప మవధరించుననియు, నిషాదుల భావించిరి నాగదేవతలు, గణేశుడు నిషాదుల యిలువేల్పులు.

నిషాదులను జయించి భారతదేశములో నెలవేర్పరచుకొన్నవారే ద్రావిడులు సాధారణముగా ద్రావిడ శబ్దము భాషాపరముగా వాడబడుచున్నది. ప్రాచీన సుమేరియా క్రీటు నాగరకతలకు మూల పురుషులయిన మెడిటరేనియన్ జాతివారే ద్రావిడులని పండితుల తీర్పు నిషాదుల జీవన విధానమును,

---

1 Our Heritage by Prof Humayun Kabir.
2 Glimpses of Ancient India by R K. Mukherjee
3 Pre historic India by Stuart Piggott

ఆచార వ్యవహారములను మెచ్చి హర్షించిన ద్రావిడులకు, నిషాదులకు మధ్య ఏ పొరపొచ్చెములు లేవు సామరస్యము జనించినది ఈ నిషాదద్రావిడ సమ్మేళనమే భారతీయ సంస్కృతి పరిణామములో ప్రప్రథమ ప్రముఖ ఘట్టము.

అనేకులు పండిత ప్రకాండులు ద్రావిడ నాగరకతనుగూర్చి పరిశోధనలు చేసిరి వారిలో బిషప్ కాల్డ్వెల్, శ్రీనివాసఅయ్యంగార్ ప్రాతః సంస్మరణీయులు. ద్రావిడులు, నగర నిర్మాణ నిపుణులనియు, నాగరికతా వికాస దోహద కుశలులనియు ఆ పండితుల నిర్ణయము. పురాతత్త్వశాఖవారి ఖననములవలన బయల్పడిన మొహంజదారో, హరప్పా, లోధాలాది పట్టణములు ద్రావిడ సంస్కృతికి, ద్రావిడ నాగరికతకు ప్రత్యక్ష నిదర్శనములు, ప్రబల సాక్ష్యములు, మృణ్దర్పణములును మొహంజదారో, హరప్పాల సంస్కృతినిగూర్చి సర్ జాన్ మార్షల్, మార్టిమర్ వీలర్, పిగ్గాటువంటి మహా పురాతత్త్వ విద్వాంసులు అమూల్య రహస్యములను వివరించియున్నారు ఆనాటి ప్రజల నగర నిర్మాణ దక్షత, గృహ నిర్మాణ కౌశలము, ఆచార వ్యవహారములు, అలంకార సామగ్రి, కళాకౌశలము, క్రీడా విహారములు నవ నాగరకులకు సైతము దిగ్భ్రమ కలిగించును ముఖ్యముగా మనము మొహంజదారో, హరప్పా ప్రజల మత సంప్రదాయములను గమనింపవలయును. వారు నాగదేవతలను, కాళీశక్తిని ఆరాధించిరి దురదృష్టవశమున హరప్పా ప్రజ లుపయోగించిన లిపి ఈనాటికి గూడ దురవగాహముగా నున్నది. హరప్పా లిపి ప్రాచీన తమిళ లిపికి సన్నిహితముగా నున్నదని ఫాదర్ హేరాసు భావించిరి

ప్రాగార్య యుగ పరిశోధనమువలన భారతీయ సంస్కృతి యనగా ఆర్య సంస్కృతి కాదనియు, భారతీయ సంస్కృతి వికాసమునకు నిషాద ద్రావిడ జాతులే ఆర్యజాతికంటె అధికముగా దోహదముచేసినారనియు మనము గ్రహింపగలము 4 భారతీయుల ఆర్థిక విధానము, ఆచార వ్యవహారములు, వేష భాషలు, మత సంప్రదాయములు ఆర్యులకు పూర్వమే విస్పష్ట స్వరూపము ధరించినవి ధోవతి, చీర, తలపాగ, ఉత్తరీయము ధరించుట నగలు పెట్టుకొనుట, సుమంగళీ చిహ్నములగు పసుపు కుంకుమలు, గాజులు వాడుట—ఇవి యన్నియు అనార్య సంస్కృతికి చెందినవే వివాహాది శుభాచార పరంపర అనార్యులదే కర్ణాట భాషా నిఘంటు నిర్మాతయగు కిట్టెల్ దొరగారి అంచనాల ప్రకారము సంస్కృత భాషలో షుమారు వంద నిషాద శబ్దములు, నాలుగు వందల యేబది ద్రావిడ భాషా శబ్దములు కలవు.

ఆర్యయుగము

ఆర్యుల ఆగమనముతో భారతీయ సంస్కృతి చరిత్రలో ప్రత్యగ్ర ఘట్టము ప్రారంభమయినది. ఆర్యుల జన్మస్థలము వివాదాస్పదముగా నున్నప్పటికి, వారు పర్షియా దేశమునుండి భారతదేశమునకు ఏతెంచినట్లు ఆధారములున్నవి జంద్ అవెస్తా గ్రంథమందు వైదికార్యులు పూజించిన వరుణ మిత్రదేవుల ప్రసక్తి యున్నది. ఆర్య నాగరకతా విశేషములు తెలిసికొంటకు చతుర్వేదములు, బ్రాహ్మణములు, ఆరణ్యకములు, ఉపనిషత్తులు, రామాయణ భారతములు ప్రధానాధారములుగా నున్నవి. ఆదిమ కాలమున సింధునదీ ప్రాంతమున ద్రావిడులకు, ఆర్యులకు భీషణ సంగ్రామములు జరిగినట్లు ఋగ్వేదాంతర్గతములయిన ఋక్కులు ఋజువు చేయుచున్నవి ఋగ్వేదములో అనార్యులు దాసులనియు, దస్యులనియు, శిశ్నదేవులనియు పిలువబడిరి అనార్య సంహరణమునకై అనార్య పట్టణ దుర్గ వినాశమునకై ఆర్యులు తమ యిష్ట దైవతములను ప్రార్థించుచుండిరి వారిలో "పురందరుడు" గా ప్రశస్తిగాంచిన ఇంద్రుడు ప్రధానము యుద్ధ కౌశలముచేత, రణరంగమున తురంగముల నుపయోగించుటచేత ఆర్యులు అనార్యులను జయింపగల్గిరి

ఆర్యయుగమునందలి ప్రధానాంశములు మూడు 1 ఆర్య ద్రావిడ సమ్మేళనము. 2 క్షత్రియోద్యమము 3 దార్శనికచింతన వికాసము విభిన్న సంస్కృతులుగల జాతులు రెండొకచోట అనేక శతాబ్దములు నివసించిన సామీప్య సంస్కృతి సమన్వయము, ఆదాన ప్రతిదానములు సంభవించును. అట్టిచో ఆర్య ద్రావిడ సాంస్కృతిక సమ్మేళనము జరుగుటలో అబ్బురమేమియులేదు. ఋగ్వేదమునందు సుదాసుని వృత్తాంతము కలదు ఆర్యులు గంగానదీ ప్రాంత భూములకు ఎగబ్రాకునాటికి వారి రాజ్యములలో భరతుల రాజ్యము ప్రముఖమయినది భరతుల రాజ్యములో అనార్యులకు అత్యంత ప్రాధాన్యము కలదు అందుచే ఆర్యులు అసహిష్ణువులై, అసూయాగ్రస్తులై, సుదాసునిపై సేన నడిపించిరి. ఈ యార్య చక్రవర్తులు పదిమంది. అనార్యుల అండదండలతో సుదాసుడు దశార్య రాజులను జయించి భరతుల యాధిక్యమును ప్రతిష్ఠించినాడు ఋగ్వేదమందలి ఈ "దశరాజ యుద్ధము" ఆర్యానార్య సంబంధములకు సాక్షీభూతముగా నున్నది. కాలవర్ణులయిన ద్రావిడుల పొత్తును ఈసడించిన ఆర్యులు వర్ణ సిద్ధాంతమును ప్రతిపాదించి, వారిని దూరముగా నుంచుటకు ప్రయత్నించిరి కాని, కాలక్రమమున ఆర్య ద్రావిడులమధ్య కయ్యములు కానరాక, నెయ్య వియ్యములు బిగిసినవి వేద వ్యాసుడు కాలవర్ణుడు. అతనితల్లి మత్స్యస్త్రీ. తండ్రి ఆర్యర్షి. అనార్యులు ఆర్య ధర్మము స్వీకరించు పద్ధతి అంగీకార్యమై, వేదవిహితమయినది. సామవేదమునందలి వ్రాత్యస్తోమము అనార్యులను పునీతులనుగాచేసి, ఆర్యులుగా మార్చుట కుద్దేశింపబడినది ఋగ్వేదము ప్రకారము వరుణుడు, వాయువు, ఇంద్రుడు ఆర్యుల అభీష్ట దైవములు ద్రావిడ సంబంధము తారసిల్లిన తరువాత ఈ దేవతల ప్రాధాన్యము తగ్గినది. వరుణుడు, వాయువు, కేవలము దిక్పాలురుకాగా, ఇంద్రుడు స్వర్గాధిపతియై తన ప్రభుతను చిరకాలము నిల్పుకొనుటకు మహా విష్ణువుని, శివుని ప్రార్థింపవలసిన స్థితి జనించినది. ఋగ్వేదములో శివుని ప్రసక్తి యున్నప్పటికి, అతడార్యుల దైవమే రాక్షసులు పరమ మాహేశ్వరులగుటయే ఇందులకు తార్కాణము ఆది దంపతులనబడిన పార్వతీ పరమేశ్వరులు ద్రావిడుల దైవములే శివశబ్దము ద్రావిడ భాషా జన్యమని కొందరి యూహ. తమిళములో "శివన్" అనగా ఎరుపని యర్థము. ఆర్యులు శివుని నీలలోహితునిగా వర్ణించిరి

ఉమ, దుర్గ, గజలక్ష్మి మొదలగు స్త్రీ దేవతలు అనార్యులకు ఆరాధనీయులయిరి. ఋగ్వేదము కృష్ణుని ఇంద్రుని ప్రత్యర్థిగా పేర్కొనుచున్నది కృష్ణుని శరీర వర్ణము నలుపు కావున అతడు మొదట ద్రావిడుల దైవమయినప్పటికి, అనంతరము విష్ణువు—అవతారముగా రాణకెక్కెను ద్రావిడుల దైవమగు "మురుగన్" పురాణములో శివకుమారుడై, కుమారస్వామిగా పేరుపొందెను శివుని లింగరూపములతో పూజించు విధానము ఆస్ట్రలాయిడ్ల ఆచారమే, మహావిష్ణువు ఆర్యుల దైవమయినను ఆయన వాహనమగు గరుత్మంతుడు అనార్యదైవమే. భక్త శిఖామణిగా వాసిగాంచిన హనుమంతుడు ద్రావిడుల యిలువేలుపు. పర్గిటర్ మహాశయుని పరిశోధనల ప్రకారము హనుమంతుడు అనార్యుల దైవము. తమిళములో "ఆణ్ మంతి" యనగా మగకోతి యని యర్థము ఆర్యులు తొలుత ఈయనను "వృషకపి"గా ఋగ్వేదములో పేర్కొనిరి. "అణ్ మంతి" సంస్కృతీకరింపబడి హనుమంతుడయ్యెను. ఇష్ట దైవముల పూజించుట హిందువుల యాచారము "పూజ" చేయుట ద్రావిడుల సంప్రదాయము ఆర్యులు హోమము నెరుగుదురు. కాని, పత్ర పుష్ప ఫల తోయ సమన్వితమగు పూజా విధానము నెరుగరు. "పూ జ" యను పదము ద్రావిడ భాషాభవము. ద్రావిడ భాషలో "పూ" అనగా పుష్పమనియు, "జే" అను ధాతువునకు చేయుట యని యర్థమనియు, కావున "పూజ" యనగా పుష్పకర్మ యని యర్థమనియు పండితుల తీర్పు.ర్ "చే" లేక "చేయు" అను ధాతువులు తమిళాంధ్ర భాషలలో కలవు ద్రావిడ సంప్రదాయమయిన పూజా విధానము ఆర్యుల మన్ననలను పొంది హైందవాచారమై భగవద్గీతాప్రోక్తమయినది. ఈనాటికి నిలిచినది భగవద్గీతా నవమాధ్యాయమందిట్లు కలదు:—

---

4 The Vedic Age Edited by R. C. Majumdar
5. The Vedic Age ,, ,,

"పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః"

(ఎవడు భక్తిచేత ఆకునైనను, పుష్పమునైనను, ఫలమునైనను జలమునైనను ఒసగుచున్నాడో, భక్తి, బుద్ధి యుండువాడు సమర్పింపబడిన పత్రాదికమును నేనారగించుచున్నాడను)

రామాయణ మహాభారతములు ఆర్య ద్రావిడ సామరస్యమునకు సాక్ష్యములు. జనకుడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మున్నగువారు ఆర్య ద్రావిడ సమ్మేళనమునకై యత్నించిరి. శ్రీరాముడు వింధ్య పర్వతముల నతిక్రమించి, దండకారణ్యసీమల సంచరించి ద్రావిడుల ఆతిథ్యము ననుభవించినవాడు వానరులుగా వ్యవహరింపబడిన సుగ్రీవాదులతో మైత్రి నెరపినాడు. రాక్షసుడయిన విభీషణుని ఆప్తునిగా ఆదరించినాడు ఆర్య ద్రావిడ జాతులమధ్య సమైక్య వారధి నిర్మించినాడు మహాభారతము ఆర్యానార్య సంప్రదాయముల మేళగింపని పండితుల నిర్ణయము. మనమీనాడు దేనిని "హైందవ సంస్కృతి"గా "హైందవ ధర్మము"గా సంభావించుచున్నామో అది కేవలము ఆర్యుల నాగరికతగాదు అనార్య ద్రావిడ సంస్కృతి ఆర్య సంస్కృతితో ఏకమై, బృహత్తర భారతీయ సంస్కృతిగా పరిణమించినది ద్రావిడులు ఆర్యులవలె తపోధనులు గాకపోవచ్చును బుద్ధిజీవులు గాకపోవచ్చును కాని, వారు నిర్మాణదక్షులు. కళానిష్ణాతులు, సృజనాత్మక శక్తిసంపన్నులు. ఆర్యజాతితోడి వారి పొత్తు భారతీయ సంస్కృతికొక నూతనాలంకారము కైసేసినది ఈ విషయమును గుర్తించిన రవీంద్రుడు ఈ విధముగా వ్రాక్రుచ్చినాడు—"ఆర్యుల పరతత్త్వచింతనము, ద్రావిడుల భావనమయ సృజనాత్మకమగు కళాశక్తితో సంగమించి నూతన సృష్టిని అవతరింపజేసినది భారతీయ సంస్కృతి ఆర్య నాగరకతకాదు. ద్రావిడ నాగరకతయు గాదు మరి యది భారతీయ నాగరకతయే" 6

క్షత్త్రియోద్యమము—చాతుర్వర్ణ్య విధానము ప్రాచీనార్య సమాజములో ప్రధాన వ్యవస్థ బ్రహ్మ విద్యా సంపన్నులగు బ్రాహ్మణులు, క్షాత్త్ర ధర్మ పరాయణులగు క్షత్త్రియులు ఆర్య సమాజమందు అగ్రవర్ణస్థులుగా పరిగణింపబడిరి వీరుగాక, కృషి పశుపాలనాదులను గావించు వైశ్యులు, ఆర్యేతరులై, పాదాక్రాంతులయిన శూద్రులు (వీరే ద్రావిడులు) ఉన్నారు చాతుర్వర్ణ్య వ్యవస్థ ఆర్య ప్రత్యేకతకు నిదర్శనముగాదు పారసీక కాలమున అనార్య సమాజమందు వర్గ విభేదము లున్నట్లు తెలియుచున్నది కాని, ఆర్య యుగములో అనార్యుల నందరను శూద్రజాతిగా ముడివైచి, కాలవర్ణులగువారితో అగ్రవర్ణముల వారి కెట్టి పొత్తు పొందికలు లేకుండ ఎడాటము కల్పింపబడినది కట్టుదిట్టములు రంపిల్లినవి మొదటనుండియు ఆర్యానార్య సంబంధములు అధికముగా నుండుటచే ఈ వర్ణ విభజన మాచరణములో ఫలింపలేదు చతుర్విధ వర్ణముల వారి మధ్య సంబంధముండుటయేగాదు వారొకరి వృత్తి నొకరు స్వీకరించుటయు గలదు ప్రాత్యస్తోమమునుగూర్చి ఇంతకు మునుపే వ్రాసియున్నాడను

జనకుడు విశ్వామిత్రుడు క్షత్త్రియులయ్యు, రాజర్షులుగా రాణించిరి దాసీపుత్త్రుడగు విదురుడు ధృతరాష్ట్రున కాత్మసదృశుడు పాండవ పక్షపాతియగు శల్యు డనార్యుడు భీమునిభార్యయగు హిడింబ క్షత్త్రియ కన్యకాదుగదా! శ్రీకృష్ణుడు జాంబవతిని పరిణయ మాడినాడుగదా! ద్రోణ, కృపాచార్యులు, బ్రాహ్మణులయ్యు క్షాత్త్రధర్మమును స్వీకరించిరి కాగా ప్రాచీన కాలమున వర్ణ వ్యవస్థకు జన్మ ప్రధాన కారణము కాదని చెప్పగలము గుణకర్మవిభాగముచే వర్ణ వ్యవస్థ యేర్పడినదని భగవద్గీత ప్రవచించుచున్నది

వైదిక యుగములో బ్రాహ్మణ క్షత్త్రియ సంఘర్షణముసు నిరూపించు ఘట్టము లనేకము లున్నవి. అగ్ర వర్ణస్థులగు బ్రాహ్మణుల ప్రాబల్యమును బద్దలు చేయుచు, ప్రాభవమును పంచ బంగాళము చేయుచు ప్రయత్నించినవారు క్షత్త్రియులు. ప్రాచీన కాలమున వైదిక మతమునకు మూలస్తంభముగా నిలబడినవాడు భృగుమహర్షి. జమదగ్ని ఆయన కుమారుడు పరశురాముడు భృగుమహర్షి సంతతివారు అనగా భార్గవులు. పరశురాముడు తొడబిడ్డ లన్నే ఎడతెగని పగ బూనినాడు రాజవంశములను కూకటివ్రేళ్లతో కూలదన్నగా, భీషణ యుద్ధము చేసినాడు దీనికి కారణము క్షత్త్రియులు యజ్ఞాదులను నిరోధించి వైదిక మతమును తిరస్కరించుట ప్రాచీన కథలతో విశ్వామిత్ర వశిష్ఠు లాజన్మవిరోధులుగా వర్ణింపబడిరి దీనికి కారణము విశ్వామిత్రుడు క్షత్రియోద్యమ నాయకుడు వశిష్ఠుడు బ్రాహ్మణోద్యమాధిపతి. వారి సంఘర్షణము వైయక్తిక సంఘర్షణముగాదు విభిన్న తత్త్వముల సంగ్రామ మిది శ్రీరామచంద్రుడు పరశురాముని పరాజయము పాలుచేసి, నిర్వీర్యుని గావించుట క్షత్త్రియోద్యమమునకు మహా విజయము. హైందవులు శ్రీరాముని విష్ణ్వంశ సంభూతునిగా సేవింతురు బ్రహ్మ వైదిక మతమునకు అధిష్ఠాన దైవము కావున బ్రహ్మ హృదయ గహ్వరము నుండి ప్రభవించిన భృగువు విష్ణుమూర్తి వక్షస్థ్యలము తన్నినట్లు కథలున్నవి బ్రహ్మముఖమునుండి ఆవిర్భవించినవి చతుర్వేదములు అందువలన అవి గౌరవాస్పదములయినవి వేదములు త్రికాల పరిణామాబాధితములు, సార్వకాలిక విశ్వజనీనజ్ఞానము వానితో నిక్షిప్తమయినదని మూర్ఖు లొల్లని వైదిక మతావార్యుల రాద్ధాంతము కాని, పరిణామ వికాసవాదులగు క్షత్త్రియుల దృష్టిలో వారి మూల దైవతమగు విష్ణుమూర్తి లోకత్రాణ పరాయణుడు ధర్మ సంస్థాపనార్థ మాయా యుగములందు సంభవించినవాడు. ఒక యుగమున శ్రీరామచంద్రుడుగా, ఇంకొక యుగమున శ్రీకృష్ణుడుగా, మరొక యుగమున బుద్ధభగవానుడుగా విష్ణుమూర్తి అవతరించి, విశ్వమానవకల్యాణము సాధించినాడు. ఈ యవతారపురుషులందరు క్షత్త్రియులే క్షత్త్రియోద్యమ నాయకులే. ఇంతయేల? విష్ణువు ధరించు శంఖ చక్ర గదా ఖడ్గములు క్షత్రియుల యాయుధచిహ్నములేగదా!

ప్రాచీన క్షత్త్రియోద్యమమునకు జనకుడు పితామహుడు భగవద్గీత జనకుని ఈ విధముగా వర్ణించినది "కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయః" జనకుడు మున్నగువారు కర్మయోగమువలన సిద్ధి పొందిరని దీని భావము. జనకుని యోగమందు వైదికకర్మకాండకు స్థానములేదు. విశ్వామిత్త్రుడు శ్రీరామచంద్రుడు జనకుని క్షత్త్రియోద్యమము కొనసాగించిరి శ్రీకృష్ణుడుగూడ క్షత్రియోద్యమనాయకుడు 'ధర్మక్షేత్రే కురుక్షేత్రే' యను శ్లోకము, సుప్రసిద్ధము కురుక్షేత్ర సంగ్రామము ధర్మ రక్షణార్థము సాగినది అది యే ధర్మము? సనాతనమయి మార్పు నొల్లని బ్రాహ్మణధర్మముగాదు మరి నూతనమయి, నిత్య పరిణామబద్ధమయి, సమాజములో సామరస్య సుఖ శాంతులను ప్రోదిచేయు క్షత్త్రియ ధర్మము "ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అను గీతా వాక్యమునకు మనము నూతన తాత్పర్యము చెప్పుకొనవలయును ఈ ధర్మము త్రికాలాబాధితమయినదిగాదు. మరి ప్రతి యుగమునకు అనుగుణమయిన ధర్మము ప్రగతికి ప్రతీకమయిన ధర్మము. కర్మయోగమును ప్రతిపాదించు భగవద్గీత క్షత్రియ వీరుడగు పార్థునకు క్షత్రియ ధర్మ ప్రవక్తయగు వాసుదేవుడు ప్రబోధించినట్టిది. అనగా భగవద్గీత క్షాత్ర ధర్మమును ప్రతిపాదించు గ్రంథము. ఈ సిద్ధాంతమును బలపరచుటకు రవీంద్రుడు భగవద్గీతలోని కొన్ని శ్లోకము లుదాహరించినాడు. (చూడు ద్వితీయాధ్యాయము శ్లోకములు 42, 43, 44) 7

తాత్త్విక చింతనము.—భారతీయ తాత్త్విక చింతనము మత సంప్రదాయ కూలాయములలో మరుగున పడిపోయినది. తాత్త్విక చింతనము మతమునకంటె భిన్నమయినది. గిల్బర్టు ముర్రే మహాశయుడు చెప్పినట్లుగా

6. A Vision of Indian History by Rabindranath Tagore

7. A Vision of Indian History by Rabindranath Tagore

సత్య పరిశోధనము తత్త్వ శాస్త్రము. ముక్తికొరకు నిర్దేశింపబడిన విధానము మతము భారతీయ తత్త్వ శాస్త్ర పరిణామమును వివరించు గ్రంథములు బహుళము కాని, కొన్ని ముఖ్య గ్రంథములలో కూడా తాత్త్విక చింతనము మతమునుండి విడివడక పోవుట శోచనీయము. ఋగ్వేదములోని మంత్రము లలో ఎక్కువపాలు ఆర్యమత సంప్రదాయములను, ఆర్య జీవన విధానమును తెలియజేయుచున్నవి ఎడనెడ కొన్ని మంత్రములు ప్రధాన తాత్త్విక సమస్య లను పేర్కొనుచున్నవి ఇంద్రుడెవడు? అతని నెవరు చూచిరి? విశ్వకర్మ భూమి నెట్లు నిర్మించెను? భూమిమీది యగ్నికి, ఆకాశమునందలి సూర్యు నకు మధ్యగల సంబంధమేమి? ఇట్టి ప్రశ్న లెన్నో ఋగ్వేద మంత్రములలో కలవు. ఋగ్వేద ప్రథమ మండలము 164 సూక్త మందిట్లున్నది:—మొట్ట మొదట సృష్టియందు పుట్టుచున్న దాని నెవడు చూచెను? ఎముకలుకల ప్రపం చమును ఎముకలులేని ప్రకృతి భరించుచున్నది. కావున భూమికి సంబంధిం చిన ప్రాణము, రక్తము, ఆత్మ ఎక్కడ నున్నవి? భూమియొక్క అంత మెక్కడ? సమస్త భూతజాతమునకు ఆధార మెక్కడ? వర్షమును కురియించు ఆది త్యుని రేతస్సు ఏది? అఖిల వాక్కులకు ఆధారమగు ఆకాశ మెచట నున్నది? ఋగ్వేదమునందుగల ఇట్టి ప్రశ్న లానాటి తాత్త్విక విచారధారకు తార్కాణ ములు. భారతీయ విజ్ఞాన సర్వస్వము ఋగ్వేదాదులలో నిక్షిప్తమై యున్నదని కొందఱు పండితులు భావింతురు. నిరాధారమగు ఈ స్వాభిమాన సిద్ధాంత మును ప్రక్కలించుచు డాక్టరు కె సచ్చిదానందమూర్తిగారి ట్లు వ్రాసిరి — "ఋగ్వేదము పశుపాలకులు, కృషీవలులు నగు ఆర్యులు మూడువేల యేండ్లనాడు వ్రాసినట్టిది అందు పరిపూర్ణతత్త్వ శాస్త్రమునుగాని నవీ నాను విజ్ఞానమునుగాని అన్వేషించుట తగని పని. మఱియు నవీన సిద్ధాంత ములనందు జొప్పించుట కడుంగడు శోచనీయము" 8

అధర్వణ వేదములో, శతపథాది బ్రాహ్మణ గ్రంథములలో దార్శనిక చింతనాచ్ఛాయలు గోచరించును. ఏమయినప్పటికి, బ్రాహ్మణ గ్రంథములలో కర్మకాండకు, యజ్ఞాదులకు విశేష ప్రాధాన్యము కలదు ఈ కర్మకాండను నిర్వహించుటకు పురోహిత బ్రాహ్మణవర్గము వేర్పడినది ఈ పురోహిత బ్రాహ్మణ ప్రాబల్యము పెంపొందినది కాలక్రమమున ఆర్యులు కూడ అవార్య సంప్రదాయముల నంగీకరించిరి. బ్రహ్మ గ్రంథ చోదితమగు కర్మకాండ అధిక వ్యయప్రయాసలకు లోనయినది ఈ పరిస్థితులలో పురోహిత బ్రాహ్మణ ప్రాబల్యము తిరోముఖమగుటయేకాక, యజ్ఞకాండ విధానములకు వ్యతిరేక ముగా నూతన సిద్ధాంతములు మొలకెత్తినవి వానిని వివరించు గ్రంథములే యుపనిషత్తులు. ఉపనిషన్మీమాంసలో క్షత్రియులు విశేషముగా పాల్గొనిరి వారు కేకయరాజు, అశ్వపతి, కాశీరాజు, జనకుడు, ప్రవహణజైవాలి మున్నగువారు. బ్రాహ్మణ బోధకులయిన ఉద్దాలకుడు గౌతముడు మున్నగువారు తత్త్వ శాస్త్ర చర్చలందు క్షత్రియుల వెదుల్కొని వీగిపోయిరి. ఆ విధముగా అను వదమున బ్రాహ్మణ పరాజయము, క్షత్రియ విజయము సాక్షాత్కరించు చున్నవి.

ఉపనిషత్తుల రచనా కాలము నిర్ణయించుట కష్టసాధ్యము కొన్ని ముఖ్యోప నిషత్తులు గౌతమ బుద్ధునకు పూర్వమే వ్రాయబడినవి ఉపనిషత్తులు జ్ఞాన మార్గమును బోధించినవి వైదిక కర్మకాండను నిరసించినవి ఆధ్యాత్మిక భావవాదమును ప్రధానముగా విశదీకరించినవి పరమాత్మనుగూర్చి జీవేశ్వర సంబంధమునుగూర్చి యుపనిషత్తులు చర్చించుచున్నవి. పరమాత్మభావన యుపనిషత్తుల ప్రత్యేకతగా చెప్పవచ్చును. ఇదికాదు, ఇదికాదు (నేతి, నేతి) అను పద్ధతి ప్రకారము పరమాత్మ వర్ణనము చేయబడినది కాలము, ప్రదేశము, పరిణామము, రూపము, నామము, గుణధర్మములు, లేక నిర్గుణము, నిరూపము, నిరవధికము, శాశ్వతము, సర్వ వ్యాపకము, సచ్చిదానందము, శుద్ధ జ్ఞానము, స్వయంప్రకాశము అయినదే పరమాత్మ. పరమాత్మ వర్ణనము, తదితరాధ్యాత్మిక విషయ వర్ణన మువనిషత్తులలో బహు రమణీయముగా నున్నవి. డి. యస్. శర్మగారు నుడివినట్లుగా ఉపనిషత్తులలో తాత్త్విక చింతన మార్గ వర్ణనముకంటె, భగవదనుభూతి వర్ణనామయమయిన కవిత్వ భాగ మెక్కువ. అంతేగాక, యుపనిషద్రచయిత లనేకులు కావున ఉపనిషత్సిద్ధాంతములలో సమగ్రత, సమన్వయము లుప్తములయినవి ఉపనిషద్విచారము తర్కబద్ధము కాక, దృష్టాంతములతో, ఉపాఖ్యానములతో కూడుకొనియున్నది. దృష్టాంత ములు జటిల విషయములను సరళముగా వివరించునేకాని, తార్కికముగా ఋజువు చేయవు మంచినీటిలో కరిగిన యుప్పు ఎట్లు అదృశ్యమై, సర్వత్ర వ్యాపించియున్నదో అట్లే పరమాత్మ సర్వ వస్తువులయందు వ్యాపించియున్నా డని యుపనిషత్తు లుద్ఘోషించును. భృగూపాఖ్యానములో భృగుడు బ్రహ్మ స్వరూపమును నిర్ధరింప ప్రయత్నించి, అన్నము ప్రాణము, మనస్సు, విజ్ఞా నము, బ్రహ్మ స్వరూపములు గావనియు ఆనందమే బ్రహ్మమనియు గ్రహిం చును ఇది "నేతి—నేతి" వాదమునకు నిదర్శనముగాదా?

బౌద్ధయుగము

ఉపనిషత్కాలమునందే భౌతికవాదులగు నాస్తికులు ఆధ్యాత్మిక సిద్ధాం తములను ముఖ్యముగా ఆత్మ, కర్మ, పునర్జన్మ సిద్ధాంతములను ప్రతిఘ టించినట్లు విదితమగును. ఉపనిషత్తులలో కూడ ఎడనెడ లోకాయత వాదము ప్రతిపాదింపబడినది. ఛాందోగ్యోపనిషత్తులో అసత్తునుండి సత్తు క్రమ క్రమముగా నేర్పడగా, ప్రపంచము పరిణమించినట్లూహింపబడినది బృహదారణ్య కములో జలము మూలద్రవ్యముగా నిరూపింపబడినది. అగ్ని, వాయువు, భూమ్యా కాశములు గూడ మూల పదార్థములుగా విశ్వసింపబడినవి. ఈ విధముగా పంచ భూతముల ప్రాధాన్య మువనిషత్తులందు గుర్తింపబడినది క్రీస్తుపూర్వము 6, 7 శతాబ్దములలో భారతదేశమున మహా భావ విప్లవము సంభవించినట్లు తెలియుచున్నది. బౌద్ధుల కథనము ప్రకారము 62 తత్త్వశాఖ లేర్పడినట్లు గోచరించుచున్నది బౌద్ధ జైన గ్రంథముల ప్రకార మానాటి నాస్తిక వాదు లలో అజిత కంబళకేశి, పూర్ణకాశ్యపుడు, కకుత్థ కాత్యాయనుడు మఖ్ఖలి గోశా లుడు, సంజయుడు ముఖ్యులు. వారినే లోకాయతవాదు లందురు. లోకములో (ప్రజలలో) ప్రచలితమయినది కనుక లోకాయతవాద మయినదని చెప్పవచ్చును. లేక లోకము నాధారముగా స్వీకరించిన తత్త్వ శాస్త్రమనియు నిర్వచింపవచ్చును. ప్రాచీన లోకాయత వాదమును గురించి తెలిసికొనుటకు ప్రసిద్ధ పరిశోధనా గ్రంథములు లభించుచున్నవి వానిలో దేవీప్రసాద చటోపాధ్యాయుడు దక్షిణ రంజన శాస్త్రి రచించిన గ్రంథములు ప్రామాణికములు. లోకాయత వాదులలో చార్వాకులు ముఖ్యులు. చార్వాకులకు ఆదిమ గురువు బృహస్పతి. చార్వాక సిద్ధాంత విమర్శ రామాయణ మహాభారతములలో కలదు. చార్వాకుల గ్రంథము లేవియు లభింపలేదు. హైందవ సనాతన ధర్మపరాయణులు చార్వాకులను పరమ పాషండులుగా వర్ణించిరి. శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ ఊహిం చినట్లుగా వైదిక ధర్మ ప్రతిపాదకులే లోకాయత వాదమును ప్రతిపాదించు గ్రంథములను పరశురామప్రీతి చేసియుందురు 10

హైందవ వేదాంతులు వ్రాసిన బహు గ్రంథములలో లోకాయత వాద ఖండనమునకు ప్రత్యేక స్థానము కలదు. దీనినిబట్టి యానాడు లోకాయత సిద్ధాంతములు ఎంతగా వ్యాప్తి చెందినవో యూహింపగలము. మాధవాచార్యుడు రచించిన సర్వదర్శన సంగ్రహములో చార్వాక సిద్ధాంత పరామర్శ యున్నది. చార్వాకులు పునర్జన్మను, స్వర్గ నరకములను ఆత్మ విముక్తి నంగీకరింపరు. ఉన్నదంతయు ఈ లోక మొకటే వర్ణములు, వర్ణాశ్రమధర్మములు లేవు. పరలోక విచారణము, దైవచింతనము అనవసరము. ఈ లోకములో సాధ్యమగు నంత దనుక దుఃఖోపశమనమును, కష్టనష్ట విముక్తిని పొంది, సుఖాధిక్యమును

8. Evolution of Philosophy in India by Dr. K. Satchidananda Moorthy
9. The upanishad An Anthology Edited by D. S Sarma
10. The Discovery of India by Pandit Jawaharlal Nehru

చూఱగొనవలయునని చార్వాకుల విశ్వాసము. అప్పుచేసి యయినను నేయి త్రాగవలయును. ఈ సందర్భమున యవనతత్వవేత్త ఎపిక్యూరస్ జ్ఞప్తికి రాగలడు. ఎపిక్యూరస్ అనుయాయులవలె ప్రాచీన లోకాయతులు గూడ ఇహలోక సుఖములను పొందుటయే మనుష్య జీవన ప్రయోజనమని భావించిరి. వారు వర్ణ భేదములను ఖండించి, సమాజ సామరస్యమునకై పాటుపడిరి. చార్వాకులకు వేదప్రామాణ్యమన్న తదితర కర్మకాండ యన్న తల కంటగించును. వారి సిద్ధాంతముల కుదాహరణముగా ఈ క్రింది శ్లోకము చూపవచ్చును.

అగ్నిహోత్రం త్రయో వేదాస్త్రి దండం భస్మ గుంఠనం
బుద్ధి పౌరుషహీనానాం జీవికా ధాతృ నిర్మితా

(అగ్నిహోత్రము, మూడు వేదములు, త్రిదండ ధారణము భస్మావగుంఠనము—ఈ నాల్గును బ్రహ్మదేవునిచేత పుట్టింపబడిన బుద్ధిహీనులకు, పౌరుషహీనులకు నుపజీవికలు. చూడు. బుద్ధ భగవానుడు పుట 294.)

ఆధ్యాత్మిక భౌతికవాద సంఘర్షణా సమయములో అనగా క్రీ పూ 6 వ శతాబ్దములో జైన బౌద్ధ మతములు జన్మించినవి జైనమతము ప్రాచీనమయినది. జైనమత బోధకులను తీర్థంకరు లందురు. జైనతీర్థంకరులందఱు క్షత్రియులగుట విశేషము. క్రీ. పూ. 8 వ శతాబ్దములో జైనమతమును వ్యాప్తిగావించినవాడు పార్శ్వనాథుడు. జైనమతమును పటిష్ఠముగా సంఘటితపఱచి, తత్సిద్ధాంతములను బహుళముగా ప్రచారము చేసినవాడు వర్ధమాన మహావీరుడు. బౌద్ధమతమువలె జైనమతము కూడ భారతీయ సంస్కృతీ వికాసమునకు పరిపూర్ణముగా దోహదము చేసినది. శిల్పకళకు, భాషాభివృద్ధికి జైన పండితు లపారసేవ చేసిరి. జన్మాధిక్యమునుగాని, కులతత్త్వమునుగాని జైను లంగీకరింపలేదు మానవ కర్మయే సకల దుఃఖహేతువని జైనుల సిద్ధాంతము కర్మ రాహిత్యమే సకల సుఖముల నిచ్చును. అట్టి కర్మ రాహిత్యము కఠోర నియమములవలనగాని లభింపదు 11 హైందవుల కర్మ పునర్జన్మ సిద్ధాంతములను జైను లంగీకరింతురు జైనమతములో ప్రధానాంశము స్యాద్వాదము. దీనినే సప్తభంగీనయమని యందురు అనుక్షణము ప్రపంచము మారుచున్నది. ప్రకృతి విషయములు పరస్పర సంబంధము కలిగి కార్య కారణసూత్రముతో బంధింపబడియున్నవి. ప్రతి వస్తువు తదన్య ప్రపంచముతో అనేక సంబంధములు కలిగియుండును. ఏయొక్క వ్యక్తియు ఈ సంబంధములను నిశ్శేషముగా దర్శింపజాలడు. అందుచేత వ్యక్తిగత జ్ఞానము అసంపూర్ణము, సాపేక్ష్యమని జైనుల విశ్వాసము. వ్యక్త్యంశ పాక్షిక జ్ఞానములన్నియు మేళగించినప్పుడు సమగ్ర జ్ఞానము ఏర్పడును. ఈ విషయమును జైనులు "ఏనుగు—ఏడుగురు గ్రుడ్డివాండ్రు" కథలో వివరించిరి.

బౌద్ధమత సిద్ధాంతములలో క్రొత్తదనమేమియు లేదనియు, ఉపనిషత్సారమే బౌద్ధమతమనియు కొందఱు విద్వచ్ఛిరోమణులు ప్రచారము చేయుచున్నారు. బౌద్ధులకు ప్రధానాంశములయిన సంఘము, నిర్వాణము, కరుణ, అర్హత్ మొదలయిన శబ్దజాలమంతయు వైదిక వాఙ్మయమునుండి స్వీకరింపబడినది 12 అంతమాత్రమున గౌతమబుద్ధుడు ప్రతిపాదించిన సిద్ధాంతములు నూతనములుగావనిగాని, ఆయన హైందవ మతస్థుడేయని వాదించుటగాని సత్యదూరములే యగును. బుద్ధుని "ధర్మము"గాని, "కర్మ"వాదముగాని హైందవ మత మంగీకరించునవి గావు. హైందవ మతమునకు ప్రాణభూతములయిన ఆత్మవాదమును, దైవస్థితిని, బుద్ధభగవాను డంగీకరింపలేదు. బ్రాహ్మణుల యాధిక్యమునుగాని, యజ్ఞయాగాదులనుగాని, వేదములు అపౌరుషేయములను విశ్వాసమునుగాని, గౌతముడు లేశమాత్రము గౌరవింపలేదు ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడిన ఆధ్యాత్మిక భావ వాదమును ఆయన పునరుద్ధా

11. The heart of Jainism by Mrs. Stevenson.
12. Glimpses of Ancient India by R K. Mukherjee

టింపలేదు కావున బౌద్ధమతము హైందవ మతమునందలి యొక విప్లవ శాఖ ఎట్లగును? బుద్ధుని సిద్ధాంతములపయిని, లోకాయుతవాదుల ప్రభావము, సాంఖ్య సిద్ధాంత ముద్ర స్పష్టముగా గోచరించుచున్నవి. ఈ విషయములను సమగ్రముగా తెలిసికొనగోరువారు బౌద్ధ వాఙ్మయ బ్రహ్మ రైస్ డేవిడ్సు వ్రాసిన గ్రంథములు పరిశీలింపవలయును.13

బుద్ధుడు తనది మధ్యమ మార్గమని చెప్పుకొనెను తపస్సుచే దేహమును శుష్కింపజేయువారు కొందఱు, నరక బాధలను తీర్చుకొనుటకై ఈ జన్మమునందే సాధన చేయవలయునని నారసములను గ్రుచ్చుకొనువారు కొందఱు యజ్ఞ యాగాదులను, ఆరాధనములను, జంతు బలులను ప్రోత్సహించువారు కొందఱు, వీని నన్నింటిని తిరస్కరించి మోక్షప్రాప్తికై ఆత్మజ్ఞానమును బోధించువారు కొందఱు —వీరందఱికు మధ్యేమార్గముగా తథాగతుడు సహజమయిన నైతిక మార్గమును ప్రబోధించెను. ఈ ప్రపంచమున ఏదియు స్వతంత్రమయినదిగాదు దీని కాధారభూతమయిన ఆ యొకటియు అస్వతంత్రమయినదె "స్వతంత్రం నవిద్యతే.....ఏవం పరవశం సర్వం యద్వశం సోపి చావశః" అని అశ్వఘోషుని వివరణము అనగ ఒక దానికి మరొకటి కారణమగుచున్నది ప్రపంచము కార్యకారణ సంబంధముతో కూడినది. ఈ యావద్విశ్వమునకు "మూల కారణము" "ఆది హేతువు ఉన్నట్లు బుద్ధు డంగీకరింపడు. ఆ "మూల కారణము" గూడ కార్య కారణమునకు లోబడవలసి యున్నది "ప్రపంచ మీశ్వరునిచే సృజింపబడినచో పరిణామము అంతము, ఆపద, దుఃఖము, దోషాదోషము లుండుటకు వీలులేదు. కల్మషము, అకల్మషము ఈశ్వరునినుండియే ఏర్పడవలసి యున్నది. చేతన జీవరాశిలో సంభవించు ఖేద మోదములు రాగ ద్వేషములు ఈశ్వర కార్యములగుచో ఆయనయే వీనికి నిలయమై యుండవలయును జీవులందఱు సృష్టికర్తకు వశవర్తులై నచో పుణ్యకర్మ లాచరించుటలో ప్రయోజన మేమున్నది?" (అశ్వఘోషుని బుద్ధ చరిత) "జగమంతయు దుఃఖమయము. ఈ దుఃఖమునకు కారణమున్నది. కారణజన్యమగుదానికి అంతమున్నది గనుక దుఃఖమును నివారింపవచ్చును. దుఃఖ నిరోధమునకు మార్గమున్నది"—ఈ యార్య సత్యముల వెనుకనున్న కార్య కారణ భావమును విశదీకరించుటకై బుద్ధుడు ద్వాదశ నిదానములను ప్రతిపాదించెను అవిద్య, సంస్కారములు (కర్మ) విజ్ఞానము, నామరూపములు, షడాయతనము, స్పర్శ, వేదన తృష్ణ, ఉపాదానము, అస్తిత్వము, జాతి, జరా మరణములు ఇవే ద్వాదశ నిదానములు. గౌతముడు దుఃఖ నిరోధమునకై "అష్టాంగ యోగమును నిర్దేశించెను సమ్యగ్వాక్కు, సమ్యగ్దృష్టి ఇత్యాది సిద్ధాంతములుగల అష్టాంగయోగము బుద్ధుని సామాజిక దృష్టికి సాక్ష్యము. అష్టాంగ యోగాచరణమువలన వ్యక్తికి శుభము కలుగుటయేగాక, సామాజిక కల్యాణము సంప్రాప్తించును. బుద్ధుని కర్మవాదము ఇతరుల కర్మవాదముకంటె భిన్నము అతడు తన కర్మవాదములో మానవుని యిచ్ఛా స్వాతంత్ర్యమునకు అవకాశము కల్పించినాడు. స్థూలముగ చూచినచో "సర్వం అనిత్యం" "సర్వం అనాత్మం" "నిర్వాణం శాంతం" అను సూత్రత్రయమే తాత్త్విక రంగములో బౌద్ధుల ప్రత్యేకతను ప్రకటించును. "గౌతమ బుద్ధుడు హేతువాది. మానవుడు తన భవిష్యత్తును తానే నిర్మించుకొనగలడు, ఇందు సృష్టి కర్తకు ఏమాత్రము సంబంధములేదని యాయన సిద్ధాంత"మని సి. వి. జోషిగారు వ్రాయుచున్నారు.14 బౌద్ధ ధర్మము మానవ వికాసమునకు పట్టము గట్టినది మూఢాచారములకు, వర్ణభేదములకు భరతవాక్యము పాడినది కరుణ, మైత్రి. ముదిత, ఉపేక్షాది సూత్రములను జీవితమున కనువదించుకొని ప్రతివ్యక్తియు "బహుజన సుఖాయ, బహుజన హితాయ" యని చాటుచు పాటుపడి మానవ కల్యాణమును సాధింపవలయుననునదే బుద్ధుని ధర్మము.

క్రీ పూ. మూడవ శతాబ్దమునుండి క్రీ. శ. ఏడవ శతాబ్దమువఱకు అనగా దేవానాంప్రియుడు, ప్రియదర్శి యగు అశోక చక్రవర్తినుండి హర్షవర్ధనునివఱకు బౌద్ధధర్మము ఆసేతుహిమాచల పర్యంతము వ్యాపించి భారతీయ సంస్కృతిని, జీవన విధానమును శతాశిరాగ్రముల ప్రతిష్ఠించినది. మౌర్య సార్వభౌములు, కుషాణ భూపతులు, శాతవాహన చక్రవర్తులు, ఇక్ష్వాకు మహారాజులు బౌద్ధ ధర్మమునకు రాజ గౌరవము ప్రసాదించి తద్వ్యాప్తికహోరాత్రములు పరిశ్రమించిరి. రారాజులేకాక, సామాన్య ప్రజలు సైతము బౌద్ధధర్మమును చేపట్టి సుఖశాంతులతో విలసిల్లిరి. బౌద్ధస్తూపములతో సంఘారామములతో విద్యాపీఠములతో భారత వర్షము కళకళ లాడినది. శాక్యసింహుని మహాపరినిర్వాణానంతరము ప్రథమ బౌద్ధ సంఘ సమావేశము (సంగీతి) రాజగృహములో జరిగినది. ఉపాలి, ఆనంద మహా కాశ్యపులీ సంగీతికి సారథ్యము వహించిరి వినయసుత్త పిటకము లీ సంగీతియందు చరమ రూపము పొందినవి మూరేండ్ల తర్వాత వైశాలీనగరమున ద్వితీయ మహా సంగీతి జరిగినది. ఈ సమావేశములో పిటకములు, నికాయములు సంకలితములైనవి తృతీయ చతుర్థ సంగీతులు క్రమముగా అశోక, కనిష్కుల కాలములో జరిగినవి. కనిష్క చక్రవర్తి కాలములో పిటకములకు విభాషలు లేక వ్యాఖ్యానముల విరచితములయినవి. బౌద్ధ భిక్షువులు బుద్ధ ధర్మమును ఖండ ఖండాంతరములలో వ్యాపింపజేసి, భారతీయ సంస్కృతికి అంతర్జాతీయ ప్రశస్తి సముపార్జించిరి. ఈ మహోత్తమ కృషికి నాంది పలికినవాడు అశోకుడు. ఆయన సిరియా, ఈజిప్టు, గ్రీసు, సింహళ దేశములకు బౌద్ధధర్మాచార్యులను పంపి, ఆయా దేశములలో ఈ నూతన మత స్థాపనకు దోహదము చేసెను. 15 అశోకుని అడుగు జాడలలో నడచిన కనిష్క హర్షవర్ధనులు మధ్య ఆసియా దూర ప్రాచ్యములలో బౌద్ధ ధర్మ వికాసమునకు అవిరళకృషి చల్పిరి క్రీ పూ. మూడవ శతాబ్దమునందే బౌద్ధము మధ్యాసియా కొలానులలో కాలు మోపినది. క్రీ పూ. ప్రథమ శతాబ్దిలో చైనాలో ప్రవేశించినది అప్పటినుండి క్రీ. శ 11 వ శతాబ్దివఱకు చైనాలో విశ్వరూపము ధరించి వ్యాపించినది. బౌద్ధ పరివ్రాజకులకు భారతదేశము పుణ్యక్షేత్రమయినది. ఫాహియాన్, హ్యూయాన్‌సాంగ్, ఇట్సింగ్ మొదలయిన చైనా బౌద్ధ పరివ్రాజకులు భారతదేశములో పర్యటించి, అనేక బౌద్ధ గ్రంథములను సేకరించి, స్వదేశమునకు విజయం చేసిరి. మధ్య యుగ చైనా సాంస్కృతిక పరిణామములో బౌద్ధ ధర్మ ప్రభావము చూడగలము. మహాయాన బౌద్ధము చైనానుండి కొరియాకు, కొరియానుండి జపానునకు తరలి వెళ్ళినది టిబెట్టు, నేపాలు, సింహళము, బర్మా, మలయా, సయాము (థాయిలెండ్), కాంభోజ (కంబోడియా), చంప (వియత్నామ్), ఇండోనేషియాది దేశములలో కూడా బౌద్ధ ధర్మము సుప్రతిష్ఠతమై భారతీయ యశః పాండుర కర్పూరములను దిగంతములలో వెదచల్లినది

బౌద్ధులు అనన్య సామాన్య ప్రతిభా విశేషములతో భారతీయ తార్కిక చింతనమును కొనసాగించిరి. వివిధ బౌద్ధ తత్త్వ శాఖాస్రవంతులు జనించి విజ్ఞాన పీయూష సేచనముతో భారత దేశమును పునీత మొనర్చినవి బౌద్ధ మత శాఖానుయాయులలో స్థవిరవాదులు సౌత్రాంతికులు, మహాయానవాదులు గణనీయులు మహాయానవాదులలో మాధ్యమిక వాదులు, యోగాచారవేత్తలు ప్రముఖులు సంఖ్యనుబట్టి చూచిన భారతదేశమున వివిధ దర్శనములు వేలకొలది గలవు. కాని, వానిలో గణనీయములయినవి, యుక్తిసహములయినవి యల్పము వివిధ దర్శనములలో మాధ్యమిక వాదము, విజ్ఞానవాదము, అద్వైతము అతి ప్రఖ్యాతి గాంచినవి మాధ్యమిక దర్శనమునకు ఆర్య నాగార్జునుడు శాస్త్ర రూపము నిబంధించెను. ఆర్యదేవుడు, బుద్ధపాలితుడు, చంద్రకీర్తి, శాంతిదేవుడు మాధ్యమికను వ్యాఖ్యానించిరి ఈ మాధ్యమికవాదము భారతదేశమున జిజ్ఞాసను చిగురొత్తించి అనేక వాదములకు జీవముపోసినది విజ్ఞాన వాదములేక యోగాచారము, అద్వైతము మున్నగునవి మాధ్యమికవాద చోదితములయినవి దిఙ్నాగ ధర్మకీర్తులు విజ్ఞానవాదమునకు స్థిరరూపము చేకూర్చిరి. నాగార్జునుడు తన ప్రతిభా మాహాత్మ్యముచే సాపేక్ష

13. History and literature of Buddhism by T. W. Rhys Davids
14. 2500 years of Buddhism
15. Rock Edict XIII

వాదము నాహింపగలిగెను నాగార్జునుని మాధ్యమిక వాద విశేషములను విస్తరింపజేయుట యిట దుష్కరము తద్విశేషముల నెఱుఁగగోరువారు జి. వి. కృష్ణారావుగారు రచించిన "ఆర్య నాగార్జునుని విగ్రహ వ్యావర్తని" పఠించునది.

బౌద్ధ పండితులు, కవులు భారతీయ వాఙ్మయాభివృద్ధికి నిరుపమానసేవ చేసిరి. వారు రచించిన గ్రంథములు పాలీ సంస్కృత భాషలలో పరిఢవిల్లినవి. నాగసేనుడు, బుద్ధదత్తుడు, బుద్ధఘోషుడు, ధర్మపాలుడు ప్రఖ్యాత పాలీ భాషా రచయితలు, అశ్వఘోషుడు, నాగార్జునుడు, భావవివేకుడు, అసంగుడు, వసుబంధుడు, దిఙ్నాగాచార్యుడు, ధర్మకీర్తి సంస్కృత రచయితలు వీరు రచించిన మూల గ్రంథములు భారత దేశమున లభింపకుండుట శోచనీయము బౌద్ధమతముతోపాటు, వారి ముఖ్య గ్రంథములు గూడ ద్వీపాంతరవాస మొనర్చినవి. ఆ గ్రంథముల ప్రతులు మాత్రము నేడు లభించుచున్నవి బౌద్ధ ధర్మము ప్రకటించు, త్రిపిటకములు, బుద్ధ జీవన గాథను వివరించు లలిత విస్తర మహా పురాణము, జాతక కథలు ఈనాడు సమాదరణీయములు అశ్వఘోషుని బుద్ధ చరిత్ర సౌందర నంద కావ్యములు మధురాతి మధురములు నాగార్జునుని రచనలు భారతీయ దర్శనప్రాసాదమునకు శిరోభూషణములు దిఙ్నాగాచార్యుని రచనలు భారతీయ తర్క శాస్త్రమునకు తీర్థములు ప్రాచీన భారతదేశమున మతము విద్య, లలిత కళలు, ముప్పేటగా పెనవైచికొనిపోయినవి అనాడు మతము నతిక్రమించిన కళావిద్యాదులు కానరావు అందుచే బౌద్ధయుగమును వర్ణించునపుడు ఆనాటి సాహిత్య వికాసమునేకాక, విద్యనుగూర్చి, విద్యాలయములనుగూర్చి, శిల్పాదికళలనుగూర్చి ప్రస్తావింపక తప్పదు. బౌద్ధమతస్థులు దేశభాషాభివృద్ధికి ఎంతో తోడ్పడిరి. ప్రజల భాషలో ప్రజలకు తత్త్వ బోధ మొనర్చుట ప్రారంభించి విజయము గాంచిరి వినయసూత్రములు, తాత్త్విక సిద్ధాంతములు, గురు శిష్య పరంపరాగతములై విహారములలో సంఘారామములలో వెలసెడివి బుద్ధభగవానుని తర్వాత ఈ సంఘారామముల ప్రౌఢ రూపము ధరించి, విశ్వ విద్యాలయములై విశ్వవిఖ్యాతి నార్జించినవి మనదేశమునకు వచ్చిన చైనా యాత్రికుల రచనలవలన నాటి బౌద్ధ నాగరకత విద్యా ప్రచారము శాస్త్ర విజ్ఞాన సాహిత్యములు మున్నగువానినిగూర్చి తెలియుచున్నది అఖండ ప్రపంచ కీర్తి వడసిన దక్షిణ భారత బౌద్ధ విశ్వ విద్యాలయములలో శ్రీ పర్వత విహారము ముఖ్యమయినది మాధ్యమిక వాదమును ప్రపంచించిన నాగార్జును డీ విహారమునందే నివసించెను. మహాయాన బౌద్ధము వికసించిన పిదప నలందా విహారము విశ్వవిద్యాలయమై, శారదాగారమయినది ఆట్లే విక్రమశిల, జగద్దల, ఒదంతపురీ విహారములు విద్యావ్యాప్తికి పట్టుగొమ్మలయినవి. ఈ విశ్వ విద్యాలయములలో సామాన్యులు సైతము విద్యార్థులుగా ప్రవేశించుచుండిరి. కుల, మత విచక్షణము కానరాదు వైదికయుగమున విద్యావ్యాప్తి గురుకులముల ద్వారమున జరిగినది విశ్వవిద్యాలయ సంస్థాపనము, సార్వజనీన విద్యావిధానము బౌద్ధయుగమునందే బహుళముగా కన్పట్టుచున్నవి

ఆనాడు శిల్ప వర్ణికా కళలు ప్రధానములుగా నుండెడివి. విశ్వ విద్యాలయములలో శిల్పకళా నిష్ణాత లాచార్యులై శిష్యపరంపరను సిద్ధము చేసెడివారు పాషాణములకు, జీవకళ సృష్టించి తీర్చిదిద్దిన భారతీయ శిల్పులు చిరస్మరణీయులు వారి చేతిలో గండశిలలు మైనపుటుండలై జగన్మోహన రూపములు దాల్చినిల్చినవి

భారతభూమి శిల్ప రత్న ఖని భారతీయ శిల్పులు జగద్గురువులై ఖండ ఖండాంతరములలో గృహలను, విగ్రహములు నిర్మించిరి. భారత శిల్ప వర్ణికా కళాచరిత్రలో బౌద్ధ యుగము స్వర్ణయుగము బౌద్ధయుగమునందలి ముఖ్య నిర్మాణములను స్తూపములు, చైత్య గృహములు, విహారములు, సంఘారామములని విభజింపవచ్చును బుద్ధుని దేహావశేషములపై, లేక ఇతర ప్రధాన ఆచార్యుల అవశేషములపై నిర్మింపబడిన స్మారక నిర్మాణమును స్తూపము లేక చైత్యమందురు. ధాతుగర్భ, పారిభోజిక, ఉద్దేశిక యని స్తూపములు త్రివిధములు. నిత్యార్చనకుపయోగింపబడు పూజా వస్తువుగాని, బుద్ధ విగ్రహముగాని గల దేవాగారము చైత్యగృహము. భిక్షువులు వర్షాకాలమున నివసించు ప్రదేశములే విహారములు. విద్యా మతబోధలు జరుపు స్థలము సంఘారామము. ఆర్యావర్తమున భార్హూత్సాంచి స్తూపములు, దక్షిణ భారతమున, అమరావతి శ్రీపర్వత స్తూపములు జగత్ప్రఖ్యాతములు మధురా సారనాథ శిల్పములు కళాలక్ష్మి నీరాజనములు. యవన శిల్ప సంప్రదాయ ప్రభావ ఫలముగా గాంధార శిల్పము అవతరించినది. శిల్పకళతోపాటు వర్ణికా చిత్రములు వైభవ ప్రాభవములు వెలార్చినవి. అజంతా గుహల చిత్ర లేఖనములు చిత్రకళా లక్ష్మికి మంగళారాత్రికలై, సకల సభ్య ప్రపంచమును సమ్మోహపరచి, ఆశ్చర్య పులకితము చేయుచున్నవి.

ఒక వేయేండ్లపాటు భారతీయుల రాజకీయ సాంఘిక సాంస్కృతిక జీవన వికాసములో మిళితమయిన బౌద్ధమతము కాలక్రమమున జన్మభూమియందే అదృశ్యమగుట ఆశ్చర్యకరమయిన విషయము బౌద్ధ భిక్షువుల నైతిక పతనము హూణమ్లేచ్ఛ దండయాత్రలు, హైందవ మత విజృంభణము బౌద్ధ మత వినాశమునకు హేతువులు గావచ్చును బుద్ధుడు ప్రతిపాదించిన అనాత్మ వాదమును, ప్రతీత్య సముత్పాదమును త్రోసిరాజనినను, ఆతని సత్య శౌచ దయాహింసాది నైతిక సూత్రములను హైందవ మత మంగీకరించినది ఆచార్య నాగార్జునుని మాధ్యమిక వాదము, శూన్యవాదము హైందవ తత్త్వాచార్యులను ఆకర్షించినవి శంకర భగవత్పాదుల అద్వైతము ప్రచ్ఛన్న బౌద్ధమని పండితులు కొందరు భావించిరి. బౌద్ధులు విగ్రహారాధనమును, కర్మకాండను స్వీకరించి బుద్ధుని భగవంతునిగా అర్చింప నారంభించిరి కాలక్రమమున హైందవమతము తథాగతుని అవతారపురుషునిగా చేసినది. కాగా బౌద్ధమున మతము హైందమతాంతర్భాగమై, స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోయినది. రాధాకృష్ణ పండితు డిట్లు వ్రాయుచున్నాడు. "హైందవ సైత్యక విజ్ఞాన సంస్కృతియందలి కొన్ని లోపములను బుద్ధుడు సవరించెను ఆయన హైందవ మతమునకు పుష్టి చేకూర్చెనేకాని, నష్టి తేలేదు. బుద్ధుడు బ్రాహ్మణ శ్రమణకులను సమదృష్టితో చూచెను. బుద్ధుని హైందవ మత ప్రవక్తగా భావించుట యొకకొంత తప్పు యగును 16 అద్వైతియగు రాధాకృష్ణ పండితుని ఈ వ్యాఖ్యానముతో ఏకీభవించుట పలువురకు అసాధ్యమయినప్పటికి ఈనాడు భారత దేశమున బౌద్ధ ధర్మమునకు స్వతంత్ర ప్రతిపత్తి లేకుండుట యథార్థమేకదా !

హైందవవికాసము

క్రీ శ నాలుగైదు శతాబ్దములలో అనగా గుప్తయుగములో హైందవ పునర్వికాసము ఆరంభమయినట్లు భావింతురు కానీ, ఆర్యుల కాలమునుండియు హైందవ పునరుజ్జీవనమునకు యత్నములు సాగినవి మౌర్యచక్రవర్తులు బౌద్ధ మతమును స్వీకరించి పోషించినప్పటికి హైందవమతము అధికారము కోల్పోయి నదిగాని, క్షీణింపలేదు. అశోకుని శిలా శాసనములో పరమత సహనము ప్రశంసింపబడుట ఇందులకు ప్రబల సాక్ష్యము మౌర్యులయనంతరము మగధ నేలిన శుంగ కాణ్వ వంశీయులు బ్రాహ్మణ మతానుయాయులు పుష్యమిత్ర శుంగుడు బౌద్ధులను పరిమార్చినట్లాధారము లున్నవి. కుషాణ రాజ్యము పశ్చిమ ప్రాంతములకే పరిమితమైనది కావుటంజేసి, కుషాణులు బౌద్ధమత వ్యాప్తి కొనర్చిన కృషి మౌర్యుల కృషికి చాలదు ఆంధ్ర శాత వాహనులు బౌద్ధము నాదరించినప్పటికి, వారిలో ప్రముఖ చక్రవర్తులు బ్రాహ్మణ మత ప్రతిష్ఠాపనా దీక్షా కంకణధారులగుట విస్మరింపరాదు. ఏక బ్రాహ్మణ బిరుదాంకితుడయిన గౌతమీపుత్ర శాతకర్ణి శాత వాహన వంశీయుడేకదా? ఈ విధముగా పుష్యమిత్ర శాతవాహన ప్రభువులు కొనసాగించిన హైందవ ధర్మ వికాసోద్యమము? క్రీ శ 5వ శతాబ్దమునాటికి ఫలదశ నందుకొన్నది గుప్తవంశ మహీపతు లెల్లరు హైందవ మతాభిమానులగుట ఈ సత్యమునే బుజువు చేయుచున్నది కాని, ఈ కాలములో హైందవ వికాసోద్యమము విజృంభించినప్పటికి బౌద్ధ ధర్మము నమసిపోలేదు గుప్త యుగములో బౌద్ధ సంఘారామములందు పండితులు తమ కృషిని యథావిధిగా కొనసాగించిరి చక్రు

16. 2500 years of Buddhism

వర్తులు స్వైతము బుద్ధ నీతములపట్ల ఔదాసీన్యము వహించిరేకాని, దాని వెనుక ప్రయత్నించలేదు. సామాన్య ప్రజలలో బౌద్ధమతమువట్ల ఆదరాను రాగము లుండుట ఇందులకొక కారణమయి యుండవచ్చును ప్రసిద్ధమగు నలందా విశ్వ విద్యాలయమును కుమారగుప్త చక్రవర్తి పోషించుట విశేషము. చైనా యాత్రికుడగు ఫాహియాన్ నాల్గవ శతాబ్దములో ఆర్యావర్త పర్యటనము పరిపూర్తిచేసి, బౌద్ధమత ప్రాబల్యము నగ్గడించెను

గుప్తయుగములో హైందవాచార్యులు రామాయణ మహా భారతాది ఇతిహాసములను, స్కంద శివ మత్స్య వాయు బ్రహ్మాండాది పురాణములను సంకలనముచేసి, పునరుద్ధరించిరి ఇది హైందవ ధర్మ సంస్థాపనమున కొక యపూర్వ విజయము యవన కుషాణాది విదేశీయుల సాంగత్యమువలన, అనాత్మ వాదులయిన బౌద్ధుల ఆధిక్యమువలన నీగిపోయిన సనాతన ధర్మము పునః ప్రతిష్ఠింపబడినది. ఈనాడు ప్రచారమునందున్న మహాభారతము గుప్తయుగములో అంతిమ రూపము పొందినది వివిధ మత సంప్రదాయములను, భిన్న భిన్నాచారములను పాటించు తెగల నడుమ ఐకమత్యమును, సామరస్యమును సాధించుటకై మహాభారతము సంకలితమయినది అనాటినుండియు మహా భారతము హైందవులకు జాతీయేతిహాసమై, పంచమ వేదముగా ప్రశస్తి గాంచినది.

"Probably the Gupta Emperor and his clever ministers consciously commissioned the Composition of such work as the Mahabharata in an attempt to unite the heterogeneous tribes and clans of their empire, following different customs with conflicting beliefs". 17

గుప్తయుగమునందే జన సామాన్యమునకు అతి సన్నిహితముగానున్న మతాచార సంప్రదాయములు, పూజా విధానములు బహుళముగా ఆచరణలోనికి వచ్చినవి. దశావతార సిద్ధాంతము పరమ ప్రామాణికమై, శ్రీ మహావిష్ణువు ధర్మ రక్షణార్థము యుగయుగములం దుద్భవించుననే విశ్వాసము వెలిసినది శ్రీకృష్ణుడు విష్ణ్వవతారముగా వాసికెక్కెను శైవ వైష్ణవ తత్త్వములు ప్రచారమయినవి. దేవీపూజ, తదితర సంప్రదాయములు ప్రసిద్ధి కెక్కినవి. ఈ యుగములో జాతీయ కవిగా మిన్నుమిగిలిన కాళిదాసు కావ్యములలో భారతీయ సంప్రదాయములు, హైందవ విశ్వాసములు ప్రతిబింబించినవి శిల్ప చిత్రలేఖనములందీ మార్పును చూతుము హైందవ ధర్మ ప్రచారము, సంస్కృత భాషా వ్యాప్తి అర్ధనారీశ్వరులవలె నయినవి హైందవ స్మృతిలిఖితానములు సంస్కృత భాషా గ్రథితములయినవి సంస్కృతము దేవభాషగా ప్రసిద్ధి గాంచినది. శివ విష్ణ్వాలయములు నిర్మితము లయినవి పూజోపవాస వ్రత విధానములు బహుళ ప్రచారము గాంచినవి పామర జనరంజకమయిన నూతన హైందవ ధర్మము సాగుచున్నది భగవద్భక్తి, విగ్రహారాధనము, అవతారసిద్ధాంతము — ఇవి నూతన హైందవ ధర్మమునకు మూల సూత్రములయినవి. వాటినుండి నేటిదాక ఈ మూల సూత్రములలో మార్పు రాలేదుగదా?

గుప్తుల కాలమునందు శాస్త్ర విజ్ఞానము ముఖ్యముగా గణిత ఖగోళ వైద్య శాస్త్రములు—అపారముగా అభివృద్ధి గాంచినది ఆర్యభట్టు వరాహ మిహిరుడు, విశ్వ రహస్యములను వెల్లడించిరి భూచలన గ్రహచలన గ్రహణములను గూర్చి యా శాస్త్రవేత్తలు సత్యము చెప్పిరి శరీర నిర్మాణమునుగూర్చి పదార్థ విజ్ఞానమును గూర్చి [illegible] ఈశాస్త్ర విజ్ఞానము ఆనాటి దర్శనములలో [illegible] న్యాయ వైశేషిక సాంఖ్య దర్శనములు తలవానికవు [illegible] న్యాయ దర్శనకర్త గౌతముడు సాంఖ్య వైశేషికములు పరమాణు వాదము ప్రతిపాదించినవి. సాంఖ్యయోగాచార్యుడు కపిలుడు ఈయన బుద్ధునికంటె పూర్వుడు కావచ్చును. సాంఖ్య శాస్త్ర ప్రస్తావన ముపనిషత్తులలో నున్నది.

కపిలుడు యజ్ఞకాండను, జంతు బలులను ఖండించి జ్ఞానమార్గము ప్రబోధించెను సాంఖ్యదర్శనము క్రీ శ నాల్గవ శతాబ్దములో బహుళ వ్యాప్తి నొందినది. ఈశ్వర కృష్ణుని "సాంఖ్య కారికలు" ఈ శాఖకు మూల గ్రంథములుగా నిలిచినవి ఈ శాఖా ప్రశస్తి సత్కార్యవాదము, పురుషుడు, ప్రకృతి యను మూటిలో గాథముగా నున్నది

క్రీస్తుపూర్వమే మధుర ప్రాంతములో భాగవత శాఖీయులు వాసుదేవ తత్త్వమును ప్రబోధించిరి భాగవత శాఖీయులు రూపొందించిన గ్రంథమే "భగవద్గీత" యని పండితుల యభిప్రాయము. క్రీ. శ. 5 వ శతాబ్దము నాటికి భగవద్గీత పరమ ప్రామాణిక మయినది జ్ఞానకర్మ యోగములకేకాక, భక్తి మార్గమునకు కూడ భగవద్గీత చోటు చూపినది. భగవద్గీత ఏకేశ్వర తత్త్వమునకు పట్టాభిషేకము చేసినది కఠోర నియమములు క్రతుకాండ మున్నగువాని ప్రమేయము లేకుండ నిష్కామ కర్మతో మానవుడు పురుషోత్తముని దయకు పాత్రుడు కాగలడు

అష్టాదశ పురాణములు, మహాభారతము, భగవద్గీత నూతన హైందవ ధర్మమునకు సాధన సామగ్రిని, జీవశక్తిని ప్రసాదించినవి క్రీ శ ఆరవ శతాబ్దమునాటికే బౌద్ధము నడలిపోయినది మత్స్య భాగవత పురాణములో బుద్ధుడు, శ్రీ మహావిష్ణువు నవతారముగా వర్ణింపబడెను అవతార తత్త్వము హైందవమత ప్రత్యేక లక్షణము. హైందవులు తామే శాఖకు చెందినవారయి నప్పటికి తమ ఇష్ట దైవతముల అవతారపురుషులుగా ఆరాధింపవచ్చును. పురాణములలో వ్యాస దత్తాత్రేయ కపిల మహర్షులు సైతము విష్ణ్వవతారములుగా మతింపబడిరి వైదిక కర్మకాండకు ప్రాధాన్యము నొసగు మీమాంస ఆరవ శతాబ్దములో ఆవిర్భవించినది. ప్రభాకర కుమారిలభట్టులు మీమాంసా సిద్ధాంతములను ప్రచారము చేసిరి భక్తి జ్ఞానయోగములను నిరసించి, బౌద్ధ ధర్మమును తెగనాడి వారు శుష్క కర్మకాండ కున్నతస్థాన మొసగిరి. మీమాంసాజాలమునుండి హైందవ మతముద్ధరించిన వారిలో శంకరాచార్యుడు ప్రథమగణనీయుడు ఎనిమిదవ శతాబ్దమందు మలయాళ దేశమున నంబూద్రి కుటుంబమున జన్మించిన శంకరుడు భారతదేశమంతట పర్యటించి, మీమాంసా ప్రవర్తకుడయిన మండన మిశ్రుని నోడించి, అప్పటికే నానావిధభ్రష్టమయిన బౌద్ధమతమును పారద్రోలి, అద్వైత మతము ప్రతిష్ఠించి, మఠములు స్థాపించి, మఠాధిపతులను నియమించి, హైందవ మతమును పటిష్ఠము చేసి, అమరజీవి యయ్యెను శంకరుని యద్వైతము బాదరాయణ బ్రహ్మసూత్రోపనిషద్భగవద్గీతలపయి ఆధారపడియున్నది శంకరుడు ప్రస్థానత్రయమునకు వ్యాఖ్యానములు చేసెను శంకరుని గురువుగా కీర్తినందిన గౌడపాదుని కారికలలో దార్శనిక చింతన మధికమనియు శంకరుని రచనలలో ఈశ్వర చింతన మెక్కువయనియు అభిజ్ఞుల అభిప్రాయము. శంకరుడు హైందవమత ప్రవక్త. ఆస్తికుడు. ఏకేశ్వరవాది. జ్ఞానమార్గము మోక్షదాయకమని శంకరుని విశ్వాసము

"One of the first points to be remembered in connection with Sankara is that he is not a philosopher. He is a theologian, but not a national or rational theologian. He is a theologian whose first principles are drawn from scriptures ... Secondly Sankara is not an absolutist or an illusionist. He is a strict theist, he is infact the one monotheist par excellence that India has produced" 18

జ్ఞానయోగముతోపాటు శంకరుడు శైవ వైష్ణవ శాక్తేయ శాఖా వైషమ్యములు మాన్పుటకు కృషి చేసినట్లున్నది ఆ లౌకా దేవతా పేర ఆయన

17. Foot falls of Indian history by Nivedita
18. Evolution of Philosophy in India by Dr. K. Satchidananda Moorthy

స్తోత్రములు రచించెను "సౌందర్యలహరి" ఈనాటికిని భక్తులకు శిరోధార్యమే కదా! శంకరుడు హైందవ మత సమైక్యమునకు, తత్వప్రవర్తకసమునకు నిర్విరామకృషి యొనర్చెను. పతనోన్ముఖమయిన బౌద్ధమతమునకు అంత్యక్రియలు జరిపి, క్రీ. శ. నాల్గవ శతాబ్దమునుండి కొనసాగిన హైందవ వికాసోద్యమమునకు నూతన చైతన్య మొసగి, హైందవ మతమును సమగ్ర సుందరముగా తీర్చిదిద్దిన మహాపురుషు డాయన ముప్పది రెండేండ్ల చిన్నవయసులో వైయక్తిక మహా విజయములతో తన్నభిషేకించుకొన్నాడు. కాని, శంకరుడు సమాజాభివృద్ధికి, మానవ కల్యాణమునకు చేసినదేమి? సాంఘిక సంస్కారము లొనర్చెనా? వర్ణభేదములు రోసి, మనుష్యులను మనుష్యులుగా చూడ నేర్పెనా? మున్నగు ప్రశ్నలకు జిజ్ఞాసువులే సమాధానములు వెతకవలయును.

ప్రాచీనులు కైవల్యప్రాప్తికై జ్ఞానయోగమువేకాక, భక్తియోగమును కూడ ప్రతిపాదించిరి. భాగవత శాఖీయులనుగూర్చి ఇంతకుముందు ప్రస్తావించితిని. మహాభారత భగవద్గీతా పురాణములలో భక్తిమార్గ ప్రశంస కలదు. భక్తకోటిలో కొందఱు శైవులు, మరికొందరు వైష్ణవులు ఎడనెడ శైవవైష్ణవ కలహములు కల్గినను కాలక్రమమున హరిహరనాథతత్త్వము రూపు చెందినది. కాశ్మీర దేశములో శైవము విరాఘాట ధాటీ వైభవము చూపినది. ఈయెడ కాశ్మీర శైవ సంప్రదాయమునకు మూలవిరాట్టనదగు అభినవ గుప్తపాదుని స్మరించుట విధి. దక్షిణాపథమున నాయనారులు, ఆళ్వారులు భక్తియోగమును ప్రచారము చేసిరి నాథముని పదవ శతకములో ఆళ్వారుల గీతములను సంపుటీకరించెను. 11 వ శతాబ్దములో విశిష్టాద్వైతమును ప్రతిపాదించిన భగవద్రామానుజాచార్యులు భక్తిమార్గమునకు పరిపుష్టి చేకూర్చెను. రామానుజాచార్యులవారు నిర్గుణ బ్రహ్మమును నిరసించి, సౌకుమార్య నిత్యయౌవన లావణ్యాది సకల కల్యాణ గుణ స్వరూపుడగు భగవంతుని భక్తుల ప్రోల నిల్పెను. పండ్రెండవ శతకమున వర్ధిల్లిన మధ్వాచార్యులు గూడ సగుణ బ్రహ్మోపాసనమునే తరణోపాయముగా చూపించెను ఈ విధముగా పుష్యమిత్రుడు వెదపెట్టిన హైందవ వికాసోద్యమ బీజము మొలకెత్తి, మొక్కయై మ్రానయి 11 వ శతాబ్దమునాటికే పూచి ఫలించినది. ఈ మహావృక్షచ్ఛాయలో జైన బౌద్ధములు పురుగువాకి పోయినవి. మహాయానాది సంస్కార దోహదములతో బౌద్ధ మొక కొంతకాలము వర్ధిల్లినను తుదకు పాటిపోక తప్పలేదు. శుంగులు శాత వాహనులు, గుప్తులు, వాకటులు, నాగులు, రాజపుత్రులు, గౌడులు, చాళుక్యులు, పల్లవులు, రాష్ట్రకూటులు, చోళులు— వీరందఱు హైందవ ధర్మమునే ఆదరించిరి. హైందవ దేవాలయములు, పీఠములు ప్రతిష్ఠితములుకాగా, ధర్మ ప్రచారము ముమ్మరముగా కొనసాగినది అద్వైత మతస్థాపనముతో బౌద్ధారామముల ప్రాధాన్యము భగ్నమైనది. బౌద్ధారామ విహారము లొక కొన్ని మత కలహములవలన ధ్వస్తములుకాగా, మఱికొన్ని కాలక్రమమున శిథిలములై దిబ్బలయినవి

బౌద్ధులు కొందఱు ద్వీపాంతరములకు వలస పోయిరి. కొందఱు హైందవము నాశ్రయించిరి. బౌద్ధ స్తూపములు హైందవ దేవాగారములయినవి. కొన్ని "లంజదిబ్బ" లయినవి బుద్ధుడు, రామకృష్ణులతో పాటు హిందువుల యిలువేలుపయినాడు. జయదేవ గీతగోవిందములో మాయాదేవి పుత్రుడు జగదీశుడుగా కీర్తితు డాయెను. అలంకాపురీ శీతాహార్యపర్యంతము హైందవ ధర్మము విజయభేరి మ్రోగించినది. పరమాత్మ, జీవాత్మ, మాయ, ముక్తి, పునర్జన్మ, అవతార సిద్ధాంతము మున్నగునవి హరిదంతముల కెగబాకినవి. ధర్మశాస్త్రఘోష దశదిశల మారుమ్రోగినది. వర్ణవ్యవస్థ శక్తి బిగిసినది.

"In short it may be said that by the end of the tenth Century Hinduism had asserted its universal supremacy in India, reorgainised its popular doctrines provided itself with a higher philosophy which found general acceptance among the intellectual classes and absorbed into its fold the religion of Buddha. From Kashmir to cape comorin, the worship of Siva, Vishnu and the Devi prevailed and the Back ground of philosophy accepted without question the main doctrines of Paramatma, Jivatma, Maya and rcincarnation in a society organised on the basis of caste and the Dharma Sastras" 19.

హైందవ మహమ్మదీయ మేళనము

ఒకవైపు హైందవ మతము విజృంభించుచుండగా, మరొకవైపు పుంఖాను పుంఖముగా సాగిన విదేశ జైత్రయాత్రల త్రుళ్ళచే భారత వర్షము ఒడ్డుగెడవయినది. క్రీ. శ 8 శతాబ్దములో అరబ్బులు, 11 శతాబ్దములో గజనీ సుల్తానులు, 12 శతాబ్దములో ఘోరీ సుల్తానులు భారత దేశమున ప్రవేశించి, హస్తినాపురము నాక్రమించి భారతీయుల రక్తాస్థి మేధోమాంసములతో మహమ్మదీయ రాజ్య పీఠ నిర్మాణ మొనర్చి ఆర్యావర్తమున అర్ధచంద్రధ్వజము నాటిరి. శంకర భగవత్పాదుల నిర్గుణబ్రహ్మ పదార్థముగాని, మాయావాదముగాని భారతీయులను మ్లేచ్ఛుల తరవాయి వాతినుండి సంరక్షింపలేకపోయినవి. భారతీయులలో అన్యోన్య మత కలహములు పరస్పర వర్ణవిభేదములు పెచ్చు పెరిగి, ఐక్యభావ మస్తమించినది. తమ దేశమును మించిన దేశము లేదని, తమ విజ్ఞానముకంటె నుత్తమమయిన విజ్ఞానము లేదని భావించు నంతగా అహంకారము భారతీయులలో పొడు ముట్టినది. మహమ్మదీయ చరిత్రకారుడగు అల్బెరూనీ భాషణములు వినుడు —"The Hindus believe that there is no Country, but theirs' no nation like theirs, no kings like theirs, no religion like theirs, no science like theirs" ఇట్టి అజ్ఞానపూరితమైన, అహంకారము ముదరగా, ఇతర దేశములతో సంబంధములులేక, ధర్మక్షేత్రమగు భారత భూమిని మ్లేచ్ఛు లెవ్వరు కనెత్తి చూడజాలరను అంధవిశ్వాసముతో, దేశ రక్షణమును సరకుగొనక, ఐకమత్యములేక కకావికలయిపోయిన భారతీయులు స్వాతంత్ర్యమును గోల్పోయి, మహమ్మదీయులకు పాదాక్రాంతులయి, ఐదు పది పేయుటలో ఆశ్చర్య మేమున్నది? అచిరకాలములో మహమ్మదీయులగు అల్లాయుద్దీన్ ఖిల్జీవంటివారు భారతదేశమును కబళించి విజయశంఖ మొత్తిరి. 16, 17 శతాబ్దములలో క్షీణించుచున్న మహమ్మదీయాధికారమును బాబరు, అక్బరు మొదలయిన పాదుషాలు పునరుద్ధరించిరి. మొత్తముమీద క్రీ శ. 1200 నుండి 1700 వరకు భారతదేశములో అధికభాగము మహమ్మదీయులకు జోహాకుములు చేసినది మతావేశముతో వీరవిహారము చేయుచున్న మ్లేచ్ఛులను అడుగడుగున హైందవ వీరులు ప్రతిఘటించిరి. ఆర్యావర్తమున రాజపుత్రులు, దక్షిణాపథములో కాకతీయులు, విజయనగర సార్వభౌములు, మహారాష్ట్రులు, హైందవ స్వాతంత్ర్య సమరమును సమధికోత్సాహముతో సాగించిరి. ఉన్నతోద్యోగములను భోగ భాగ్యములను లంచములుగా చూపినప్పటికి, హైందవులు, మహమ్మదీయ మతమును స్వీకరింపలేదు. ఈ హైందవ మహమ్మదీయ సంఘర్షణా సమయమున మహాత్ములు కొందఱు గురుకులములు నెలకొల్పి, ప్రాచీన గ్రంథములకు ప్రత్యగ్ర వ్యాఖ్యానములు వ్రాసి, హైందవ మత సిద్ధాంతములను విరివిగా ప్రచారము చేసినారు. అట్టివారిలో సాయనాచార్యులు, మాధవాచార్యులు ముఖ్యులు ధర్మశాస్త్రములు బహుళవ్యాప్తి నొందినవి దక్షిణ భారతమున వీరశైవము విజృంభించి, మ్లేచ్ఛ పురోగమనము నాకట్టుటకు కృతనిశ్చయులయిన ప్రజలతో వీరతక నారు పోసినది.

పూర్వకాలమున భారతదేశముపై దండెత్తిన ఆర్య యవన శక కుషాణ హూణులు హైందవ మతమునో, బౌద్ధ మతమునో స్వీకరించి భారతీయులయిరి అట్టి కలయిక మహమ్మదీయులతో ఏర్పడలేదు. వారి మతాచారములు, వేషభాషలు, నాగరకత హైందవులవానికంటె భిన్నములుగ నుండె. దీనికి కారణము తమ మతము, తమ జీవన విధానము సర్వ ప్రపంచ శిరోధార్యము లని భావించి, శివమెత్తిన మత దురహంకారముతో ఎదురులేని సైనిక బల

19. A Survey of Indian history—K. M. Panikkar

ముతో వారు దండెత్తుట కొకకారణము. సునాయాసముగా హైందవుల నోడించి ప్రాచ్య సామ్రాజ్యములను స్థాపించిన మహమ్మదీయులు వారి తోడ్పాటు లేకుండ ప్రభుత్వ నిర్వహింపలేమని గ్రహించిరి. ఒక వైపున హైందవ దేవాలయములను ధ్వంసము చేయుచు, మరొకవైపున వారితో పొత్తు కుదుర్చుకొనిరి. హైందవస్త్రీలను వివాహమాడిరి. హైందవులను ప్రభుత్వోద్యోగులుగా, పరిపాలకులుగా చేసిరి. వర్తక వాణిజ్యములు నిర్వహించుటకు, వ్యవసాయ మొనర్చుటకు హైందవులను చేదోడువాదోడుగా చేసికొనిరి. అక్బరు పాదుషా కాలములో హైందవ మహమ్మదీయ సామరస్యము మూడుపూవులారు కాయలుగా పెనుపొందినది. అకుంఠిత దీక్షతో, అవక్ర విక్రమముతో మహమ్మదీయ సామ్రాజ్యమును ఢీకొన్న రాజపుత్రవీరులు మొగలు పాదుషాలకు సచివులై, సేనాధిపతులై, సఖులై, కవులై, గాయకులై, ఎనలేని యూడిగము చేసిరి. హైందవ మహమ్మదీయ సౌహార్దయమే ఇందుకు ముఖ్యకారణము. కాలక్రమమున ఈ రెండు తెగలవారు శాంతి సహజీవనము నేర్చిరి.

మహమ్మదీయ సంస్కృతి సంబంధమువలన భారతీయ సాహిత్యము, లలిత కళలు నూతనావకుంఠనములను ధరించినవి. మహమ్మదీయ సభ్యత భారతీయ జీవన విధాన దృక్పథములను సంపూర్ణముగా మార్చినదని కొందఱు చరిత్రకారులు వ్రాయుచున్నారు —"Not only did Hindu religion Hindu art, Hindu literature and Hindu Science absorb Muslin elements, but the very spirit of Hindu culture and the very stuff of the Hindu mind were also altered" (20) శంకరాచార్యుని యద్వైతమునకు మహమ్మదీయ మతము మూలమని కొందఱు భావించిరి. ఇట్టి పాక్షిక దృక్పథముగల చరిత్ర పరిశోధనమువలన సత్య స్వరూపము గోచరింపదు. లలిత కళలు, వేషభాషలు, ఆహార విహారములు మున్నగువానిమాట యెట్లున్నను దార్శనిక చింతనములో, శాస్త్ర విజ్ఞానాభివృద్ధిలో మహమ్మదీయులు భారతీయుల కందిచ్చినది బహు స్వల్పము. ప్రపంచ చరిత్రలో మహమ్మదీయుల విప్లవాత్మకమైన పాత్రను ఎవ్వరును పూర్వపక్షము చేయరు. ప్రాచీన యవన విజ్ఞానమును అరబ్బులు కాపాడి, తిరిగి మానవాళి కొసగుట నెవరు కాదనరు. భారతదేశములో మహమ్మదీయులు సాధించిన మహత్తు ఏమి? బౌద్ధ ధర్మ పతనానంతరము పరిణామమును భజింపక, పరదేశ బాంధవ్యము నొల్లక, మూఢ విశ్వాసములతో, శుష్కాహంకారముతో, దర్శన శాస్త్ర విజ్ఞానములకు తిలోదకములిచ్చి అవ్యవస్థితమయిన భారతీయ సంస్కృతికి మహమ్మదీయులు చేసిన కైంకర్య మెట్టిది? సత్యప్రియులాలోచింపవలసిన విషయ మిది.

ఈ యుగములో హైందవ మహమ్మదీయ సామరస్యమునకయి జరిగిన ప్రయత్నములు ప్రశంసనీయములు. భక్త్యుద్యమము, దీన్—ఇలాహి, సూఫీ వాదము, లలితకళా వికాసము ముఖ్యములు. భక్తితత్త్వము భారతీయులకు క్రొత్తగాదు. క్రీస్తుపూర్వమునుండియు భక్తియోగము పామరులను పరవశింప జేసినది. కుల భేదములులేక, ఏకేశ్వరోపాసకులయిన మహమ్మదీయుల రాకతో, హైందవ మతమునకు పెడద మూడినది. వివిధ శాఖలతో, తత్త్వ భేదములతో క్షుద్ర దేవతలతో లుకలుకలయిన హిందువులను ఒక త్రాటిమీద నడుపుటకు నడుముకట్టి నిలిచినవారు భక్తివాదులు. మతముపేర, దైవముపేర, జరుగుచున్న లూలామాలములను హత్యాకాండలను, సంఘర్షణలను రోసి హైందవ మహమ్మదీయ సుహృద్భావమును చాటినవారు భక్తివాదులు. రామానందుడు కబీరు నానకు మున్నగువారు ఈ భక్తి భావ బోధకులలో ముఖ్యులు. "ఏ పేరుతో పూజించినను ఈశ్వరు డొకడే. రాముడు, అల్లా ఒకటే. మతములన్నియు నొకే సత్యము బోధించును. మోక్షప్రాప్తికి భక్తి మార్గము దప్ప వేరొండులేదు యజ్ఞాదులవసరము తీర్థయాత్రలు, వ్రతోపవాసములు నిరుపయోగకరములు పురోహితుల ప్రమేయ మనుచితము అచంచల భక్తితో భగవంతుని భజించి సుఖశాంతులు పొందవచ్చును మానవుల విభజించు కులములు కృత్రిమములు. స్వార్థభూయిష్ఠములు మానవులందఱొకటే సర్వ మానవులకు భక్తిమార్గము సముపభోగ్యము." భక్తివాదుల ఈసిద్ధాంతములో భగవద్గీతయందలి యేకేశ్వరభావము భక్తియోగము స్పష్టముగా సాక్షాత్కరించుచున్నవి. భక్తివాదులు జైన బౌద్ధులవలె కులభేదములను కూల్చుట విశేషము. దీనికి దేశకాల పరిస్థితులు, మహమ్మదీయ మత ప్రభావము కారణములై యుండవచ్చును.

సుమారు మూడు వందల యేండ్లు భక్తిమార్గ మహోకూలంకష భారత భూమిని ముంచి యెత్తినది. మహమ్మదీయులకు దాస్య మొనర్చువారై, సర్వవిధ స్వాతంత్ర్యములను అనుభవింప నోచుకొనని హైందవులకు భక్తితత్త్వము సంజీవని యయినది. మంచి రోజులు రాగలవను నాశతో, అచంచలమయిన దేశభక్తితో ఎన్నో యిడుమలు కుడిచి, వారు హైందవ పునరుజ్జీవనమునకై పాటుపడగల్గుట భక్తిమార్గ ఫలమే. శ్రీ రామ, శ్రీ కృష్ణులు జాతీయ వీరులయినది ఈ కాలమందే. భక్తివాదులు సమస్త భారత దేశమునందు పర్యటించి హైందవుల కాత్మబలమును, నైతికశక్తిని సమకూర్చిరి. మీరాబాయి, తుకారామ్, రామదాసు, వల్లభాచార్యుడు చైతన్య మహాప్రభువు, సూరదాసు, తులసీదాసు మున్నగు మహాత్ములు తమ దివ్య సందేశమును వాడవాడల వినిపించిరి. పామరులకు సైతము తెలియవలెననెడు సత్కాంక్షతో వారు తమ సిద్ధాంతములను సులభ సుందరమయిన దేశభాషలలో పాడిరి కాగా ఆంధ్ర, హిందీ వంగ, మహారాష్ట్రాది భాషలలో పరమ రమణీయమయిన భక్తిసాహిత్యము ప్రాదుర్భవించినది. దేశ భాషలు సంస్కృత భాషా కఠోరనియమములను విడనాడి స్వేచ్ఛ ననుభవించి, సహజ సౌందర్యముతో శోభిల్లినవి.

"హిందూ, ముస్లిం భాయీ భాయీ" యని కబీ రొసగిన దివ్య సందేశమునకు రూప కల్పన మొనర్చిన చక్రవర్తి అక్బరు కొంతవరకు కృతకృత్యుడయినాడు సర్వమతసార మనదగిన దీన్—ఇలాహి మతమును స్థాపించెను మతాతీతమైన సామ్రాజ్య వ్యవస్థను నవదరించి జాతిద్వయమునకు సర్వ సమానావకాశములు కల్పించెను అరబ్బీ, పార్సీ సంస్కృత భాషాసమ్మేళనమువలన ఉర్దూ భాష యుద్భవించి, తుదకు భారత జాతీయ భాషగా పరిణమించినది భాషా సాహిత్యములలో హైందవ మహమ్మదీయ సౌహార్దమునకు ఉర్దూభాష యుత్తమోదాహరణము. ఈ యుగమునందు నిర్మితములయిన తాజమహలాది నిర్మాణములలో హైందవ మహమ్మదీయ శిల్ప శైలీ మేళనము చూడగలము సంగీత చిత్రలేఖనములందీ సామరస్యము సాక్షాత్కరించును కాని, యొక ప్రధాన విషయము విస్మరింపరాదు హైందవ మహమ్మదీయ సామరస్యమునకు రాజకీయ సాంఘిక సాంస్కృతిక శక్తులు అపార దోహద మొనర్చినప్పటికి, ఈ జాతుల రెండు విభేదములను పూర్తిగా విడనాడి, ఒకే కుటుంబమునందలి బిడ్డలవలె బ్రతుకలేకపోయినవి. అందువలన తుదకే వేర్పాటు పోకడ ముస్లింలీగు సంస్థాపనములో దేశ విభజనములో పాకిస్థాను నవతరణములో పర్యవసించినది.

మహమ్మదీయ యుగములో భారతీయ జీవనవిధానములో, పరిపాలనా పద్ధతులలో, లలిత కళా వికాసములో క్రొంగ్రొత్త తీరులు వెలయ బారిన వనుట యధార్థము మహమ్మదీయ యుగ పైతృక సంస్కృతినిగూర్చి ప్రసిద్ధ చరిత్రకారులు బహు విషయములను తెలియ జేసిరి 21 ఈ యుగములో భారతదేశము తన యొంటరితనము నుజ్జగించి ప్రధానములయిన ఆసియా, ఐరోపా రాజ్యములతో సాంస్కృతిక వ్యాపార సంబంధములను స్థాపించుకొన్నది సర్వ రాష్ట్రములలో ఏక విధ పరిపాలనము ఏర్పడి రాజకీయైక్యమునకు దోహద మొక కొంత కల్గినది. సుబాలు, సర్కారులు, భూమిశిస్తు విధానములు క్రమబద్ధము చేయబడినవి భారతీయుల వేషభాషలలో, సాంఘిక జీవనములో మార్పులు వచ్చినవి. ముఖ్యముగా ఉత్తర భారతములో ఈ మార్పు లనల్పముగా నున్నవి. పైజమా, అచ్కన్ మహమ్మదీయు లొసగినవి కవాలీ నృత్యము వారు నేర్పినదే తబల, సారంగి వారి వాద్యములే ఉద్యానవనములపట్లగల మేపు వారు

20 Influence of Islam on Indian culture by Dr Tarachand

21. India Throvgh the Ages by J. N. Sarkar
The Mughal Empire by A. L. Srivatsava

మున్నవదే. మొగలు శృంగారవనములు జగత్ప్రసిద్ధములు. సుందర వస్తురాశిపై నూతన లలిత కళలపై ఈ యుగమందే మోజు హెచ్చు మొట్టినది. తాజమహల నిర్మాణము. మజ్లీసుల యుత్పత్తి యధికమయినవి. హైందవ వేదాంత ప్రభావము వల్ల మహమ్మదీయులలో సూఫీవాదము పొడసూపినది. సూఫీవాదుల హైందవ వేదాంత గ్రంథముల పఠించుటయే కాక, వానిని పార్శీ భాష లోనికి పరివర్తించిరి. అబుల్ ఫజల్, ఫైజీ, దారాషుకోలు సూఫీవాదమున ఆశ్రయులు. మహమ్మదీయులే భారతదేశమునందు కాగితమును ప్రవేశపెట్టి తాళపత్ర గ్రంథములకు మారుగా నూతన ప్రతులను సిద్ధపరచిరి. ఈనాడు నున్న యునాని వైద్యమువారు కొని తెచ్చినదే

పాశ్చాత్య సభ్యతా ప్రభావము

సముద్రాధికత్యమునందు పోటిలేని ఆంగ్ల సామ్రాజ్యవాదము సుమారు మూడు నూబది యేండ్లు భారత దేశము నేలెను. పారతంత్ర్యమునుండి విముక్తి పొందిన భారతజాతి సర్వతంత్ర స్వతంత్ర ప్రతిపత్తి సమార్జించి, స్వేచ్ఛాపథముల పురోగమించుట ప్రపంచ చరిత్రయందే యొక విశిష్ట ఘట్టము. ఈ మహా పరివర్తనమునకు హేతుభూతమయిన భారత సాంస్కృతిక పునరుజ్జీవమును గూర్చి ప్రస్తావించుట యుక్తమేగదా!

భారతదేశ చరిత్రలో పదునెనిమిదవ శతాబ్దము అంధకార బంధుర మయినట్టిది. దురాచారము స్వైర విహారమొనర్చినది. సాంఘిక వ్యవస్థ శిథిలభూయిష్ఠమై, నడకపోయినది. మంత్ర తంత్రములతో, పురోహితులతో, బంజారి తనములతో తాంత్రికవాదుల కుతంత్రములతో మతము కలుషితమయినది. అంధవిశ్వాసములతో అనర్థకాచారములతో ప్రజలు పశుప్రాయు లైరి. జాతీయభావము మృగ్యము. చారిత్రక జ్ఞానము సున్న. దేశభక్తి పాతాళమునకు. గిడసబారిన సంప్రదాయము మానవ హేతుశీలమును భగ్నము చేసినది

"In social usuage, in politics, in the realm of religion and art, we have entered the Zone of uncreative habit, of decadent tradition, and ceased to exercise our humanity" 22

ఇట్టి జాతీయ దుస్థితినుండి భారతదేశము పందొమ్మిదవ శతాబ్దములో బయటపడి అభివృద్ధి పొందుటకు తోడ్పడినది సాంస్కృతిక పునరుజ్జీవ నోద్యమము. భావ విప్లవము ధ్యేయముగా ప్రాదుర్భవించిన యీ యుద్యమమున కూతగా నున్నది. పాశ్చాత్య సభ్యతా ప్రభావము ప్రజ్ఞామూర్తులగు పాశ్చాత్య పండితులు సంస్కృత ప్రాకృతభాషలను పఠించి శాసనములు పరిష్కరించి చరిత్రను సంస్కృతి స్వరూపమును భారతీయుల కన్నులకు గట్టినట్లు చూపిరి. అట్టివారిలో విలియం జోన్స్ కోల్‌బ్రూక్, విల్సన్, మాక్స్ ముల్లర్, ప్రిన్సెప్ ప్రముఖులు. బండార్కర్, హరప్రసాదశాస్త్రి, రమేశ చంద్రదత్తు ప్రభృతులు తమ యమూల్య పరిశోధనముల మూలమున ప్రాచీన చరిత్రను, సంస్కృతిని ఉద్ధరించి భారతీయులలో ఆత్మవిశ్వాసమును, దేశభక్తిని పోసిరి. భారతీయుల భావ విప్లవమునకు ప్రధానముగా దోహదము చేసినది పాశ్చాత్యవిద్యావిధానము. క్రైస్తవ మిషనరీలు స్థాపించిన విద్యాలయములు ప్రభుత్వ కళాశాలలు, విశ్వ విద్యాలయములు యువకులలో నూతన భావములను ప్రోదిచేసి జిజ్ఞాసను సృజించినవి. 1835 వ సంవత్సరములో ఆంగ్ల ప్రభుత్వము ఆంగ్లభాషాబోధనకు, శాస్త్రవిజ్ఞానమునకు ప్రయత్నించి విప్లవకములగు పరిణామములకు అవకాశముకల్పించినది. హెర్బర్ట్ స్పెన్సర్, మిల్, బర్క్ మున్నగు పాశ్చాత్య రచయితలు భారతీయయువకులలో స్వర స్వేచ్ఛా వ్యక్తి వికాసాది నూతన భావములను వెదచల్లిరి ఫ్రెంచి విప్లవము, అమెరికా స్వాతంత్ర్య సంగ్రామము, డచ్చి స్వాతంత్ర్యగాథ, ఇటలీ ఐకమత్యము వారి యెదుట మహాదర్శములై నిలిచి, వారి నుత్తేజపరచినది. ఆ సమయముననే ముద్రణాయంత్ర ముపయోగింపబడుట వార్తాపత్రికలు ప్రచురింపబడుట భారతీయ వికాసోద్యమము నకు ఉత్సాహ సంజీవని అయినవి.

ఈ భావ విప్లవమునకు ప్రవక్త రాజా రామమోహనరాయలు. అఖండ విజ్ఞానఖని యయిన రామమోహనరాయలు ఆంగ్ల భాషాధ్యయనమును, పాశ్చాత్య శాస్త్ర విజ్ఞానమును, హైందవ మత సంస్కరణమును [illegible] కోరి, తదర్థము నిర్విరామముగా సేవలు ఘటించెను. పత్రికా స్వాతంత్ర్యమును, సాంఘిక సంస్కరణములను బలపరచి, 1828 వ సంవత్సరములో బ్రహ్మ సమాజమును స్థాపించెను. రామమోహనరాయలు డేకన్‌వలె హేతువాది. ఇరాన్‌మస్‌వలె మానవవాది. ప్రాబడిన సంప్రదాయములను, మూఢాచారములను తెగనాడి మానవ వికాసమునకు తోడ్పడు మహా భావ విప్లవోద్యమమును ప్రారంభించిన పోటుమగడు రాజారామమోహనరాయలు. కులతత్త్వమును కహాళ్ళ మానవత్వమునకు, నియంతృత్వమును నిరసించి ప్రజాస్వామ్యమునకు, నిర్జీవ సంప్రదాయమును పోనాడి చైతన్య యుగ ప్రగతికి, విమూఢ విగ్రహారాధనమును విడనాడి యేకేశ్వరోపాసనకు ఆయన పట్టము కట్టినాడు. నవ భారతావతారమునకు కారణప్రాయములైన సదుద్యమములకు శ్రీకారము చుట్టినది. రామమోహనుడే ఈ యుద్యమములు విజృంభించి మతము, సంఘ సంస్కారము, రాజకీయ చైతన్యము, ప్రాచ్య పాశ్చాత్య సమ్మేళనము, తాత్త్వికచింతనము—ఇత్యాది రంగములలో సత్ఫలములనిచ్చి, నవ భారత దివ్య వికాసమునకు శతథా సహస్రధా తోడ్పడినవి.

మతము.—అంధవిశ్వాసములతో దురాచారములతో క్రుళ్ళి క్రైస్తవ మిషనరీల ఖండనములకు గురియయిన హైందవ మతమును పునరుద్ధరించిన వారిలో దేవేంద్రనాథ టాగోర్, దయానంద సరస్వతి, రామకృష్ణ పరమహంస వివేకానందుడు చిరస్మరణీయులు. తత్త్వబోధిని పత్రికా మూలమున బ్రహ్మ సమాజ సిద్ధాంతములు ప్రచారముచేసి, దేవేంద్రనాథ టాగోర్ హైందవ మత వికాసమునకు తోడ్పడినాడు. వైదిక మతము నుద్ధరించి విగ్రహారాధనమును ఖండించి, శుద్ధి సంఘటనోద్యమములు మూల సూత్రములుగా ఆర్య సమాజము స్థాపించి దయానందుడు మహమ్మదీయ, క్రైస్తవ మతములకు ప్రతిద్వంద్విగా నిలబడు శక్తిని హైందవమతమున కొసగినాడు. మానవసేవయే మాధవసేవయని చాటిన రామకృష్ణ పరమహంస సందేశమును ఆయన శిష్యుడు వివేకానందుడు ఆచరణలో పెట్టి, హైందవ మతమున కొక వినూత్న సామాజిక దృక్పథమును, సేవాతత్పరతను అలవరచినాడు. విశ్వ విశ్వమున హైందవ వేదాంత పరమార్థమును మధుర మధురముగా భాషించి వ్యాపింపజేసినాడు. [illegible] మహోన్నతసేవ చేసినాడు భారత వర్షమునకు. మతము కేవలము జీవాత్మ పరమాత్మలకు సంబంధించినదేకాక, జగత్కల్యాణప్రదాయక మయినట్టిదని ప్రవచించి మతములో మానవతను దర్శించినాడు స్వామి వివేకానందుడు.

సంఘ సంస్కారము.—మత పునరుజ్జీవనము, సంఘ సంస్కారమున కాలంబనమయినది. మతోద్ధారకులు సాంఘిక దురాచారములకు స్వస్తి చెప్ప శ్రమించిరి. సతీసహగమనము, బాల్యవివాహములు మున్నగు సాంఘిక నీచాచారములను తొలగించుటకై రాజారామమోహనరాయలు, కేశవ చంద్రసేనుడు ఎక్కువగా పనిచేసిరి. వితంతు వివాహముల చేయుగా, స్త్రీజనోద్ధరణ మొనర్చగా కార్వే మహాశయుడు, కందుకూరి వీరేశలింగముపంతులు ఉత్కృష్ట [illegible] ధారులయిరి వారు చేసిన కృషి శ్లాఘనీయము. మహాత్మాగాంధి ఆధ్వర్యమున ఈ సాంఘికోద్యమము జాతీయోద్యమ మందొక ప్రధానాంగమై, జాతి నిర్మాణ కార్యక్రమమున కొక సమగ్ర స్వరూపమును సంతరించినది. అంటరాని తనమును మంటగలుపు హరిజనోద్ధరణమును విజయవంతముగా కొనసాగించి మహాత్ముడు హైందవ సాంఘిక వ్యవస్థలో అనిందర పూర్వమైన నూతన విప్లవమును సృష్టించెను. శతాబ్దుల ప్రారంభించిన సాంఘిక సంస్కరణోద్యమము బాపూజీ నాయకత్వమునందు పతాక స్థాయి నందుకొని, సత్ఫలితములు సిద్ధింప జేసినది.

రాజకీయ చైతన్యము.—ఆంగ్ల సామ్రాజ్యవాదులు భారత దేశమును రాజకీయముగా ఏకము చేసిరి. కట్టుదిట్టమగు [illegible] చేసిరి.

22. Rammohan Roy Centenary booklet.

శాసన సమ్మతముగు ప్రభుత్వ వ్యవస్థ రూపొందించి ప్రజలందరికైక శాసనబద్ధులుగా నుండ పద్ధతుల ప్రవేశపెట్టిరి. ఒకే శిక్షాస్మృతిని అమలు పఱచిరి. కులాధారముగా శిక్షావిధానము నిర్ణయించిన మనుస్మృతి కంటె నిది భిన్నమయినది. ఈ శిక్షాస్మృతిని సంకలించిన మెకాలే మహాశయుడు నవ భారతమునకు మనువు.

ఆంగ్లయుగమునందలి విద్యావిధానము, పరిపాలనము, శాసనములు, చారిత్రక పరిశోధనము, ప్రయాణ సౌకర్యములు వాక్స్వాతంత్ర్యములు భారతీయులలో జాతీయ భావమును కద్దీప్తి కల్గించి, కాల క్రమమున భారత జాతీయోద్యమమును ప్రభవింపజేసినవి. పందొమ్మిదవ శతాబ్దములో వివిధ మత సాంఘికోద్యమములు జాతీయోద్యమములో భాగములు కాగా, అది ప్రౌఢముగా కొనసాగినది. మహాత్మాగాంధీ యాగమనముతో విద్యత్పరిమితమయిన ఈ జాతీయోద్యమము ప్రజోద్యమమయినది భారతీయు లెల్లరు అపూర్వ రాజకీయ చైతన్యముతో స్వరాజ్య సాధనకై ముందంజ వేసిరి. సత్యము, అహింస, సర్వోదయము, ప్రజాస్వామ్యము—ఇవి భారతీయ రాజకీయ చైతన్యమునకు మూలసూత్రములు. ఈ సూత్రములు నవ భారత రాజ్యాంగ నిబంధితములు కాగా, ప్రజాస్వామ్య శ్రేయోరాజ్యము భారతీయులకు ధ్యేయమయినది. ముప్పదియేండ్లు భారత జాతీయోద్యమ స్యందన సారథి యగు మహాత్ముని సిద్ధాంతము కొన్ని స్మరణీయములు; అచరణీయములును, ఉత్తమ లక్ష్యములను ఉత్తమసాధనముల ద్వారమున సాధింపవలయునని, లక్ష్యము మహోత్తమమయిన, తల్లక్ష్యసిద్ధికి వినియోగించు సాధనములు మహోత్తమములయి యుండవలయునని బాపూజీ పరమ విశ్వాసము ఉత్తమ సాధనములే ఉత్తమ లక్ష్యములకు మార్గములని మహాత్ముడు రాజకీయములకు నైతిక సూత్రములకు ముడివైచినాడు. ఈ సిద్ధాంతము సర్వశ్రేష్ఠము, శిరసావహింపదగినది. ఏ విధానము నవలంబించినను, ఏ సమాజమును నిర్మించినను వ్యక్తి స్వాతంత్ర్యమే వానికి గీటు రాయి. వ్యక్తి వికాసమునకు స్వేచ్ఛకు, ప్రాధాన్యములేని సమాజములో ప్రజాస్వామ్యము మనజాలదు. గాంధి మహాత్ముని ఆశయములలో అధికార వికేంద్రీకరణము మరియొకటి. స్వేచ్ఛ సమాజములో అధికారము ప్రభుత్వమునందు కేంద్రీకృతమయినచో, వ్యక్తి స్వాతంత్ర్యము నశించిపోవునని ఆయన సిద్ధాంతము సాధనశుద్ధి, వ్యక్తి ప్రాధాన్యము, అధికార వికేంద్రీకరణము—ఈ సూత్రత్రయము నవభారత నిర్మాణమునకు పునాదులు.

తాత్త్విక చింతనము.—"తూర్పు తూర్పే. పడమర పడమరయే రెంటికి పొత్తు కుదరదు" ఈ విధముగా భావించువారికి నవ భారతమందలి ప్రాచ్య పాశ్చాత్య సమ్మేళనము గోచరింపదు. ఒకవేళ గోచరించినను వారికి నచ్చదు అయినను పరిణామము ఎవరికో ఆగదు దాని నెవరు ఆపలేరు తూర్పు పడమరల కలయికకు వారధి నిర్మించినవాడు రాజారామమోహనరాయలు, విశ్వకవి, గురుదేవుడు రవీంద్రనాథ్ టాగూరు. ఈ అపూర్వ సమ్మేళనమున కెంతయో యారాటపడి శ్రమించినాడు. ఆయన విశ్వ భారతి వసుధైక కుటుంబమున కొక చక్కని నిదర్శనము. మహాత్ముడు పాశ్చాత్య విజ్ఞానమును కాదనలేదు పాశ్చాత్యుల ప్రజాస్వామ్యము, సామ్యవాదము Socialism మంత్రములయినవి. నవ భారతములో ఈనాడొక నూతన మానవుడు జన్మించినాడు. ఈ క్రొత్త మానవునకు కుల మత భేదములులేవు. ప్రాక్ప్రతీచీ వైరుధ్యము కానరాదు. ఈ నూతన మానవుడు భారతభూమిలో ప్రపంచమును, ప్రపంచములో భారత భూమిని సాక్షాత్కరింపజేసికొనుచున్నాడు. ఇతడు విశ్వ మానవుడు. విశ్వమానవ కల్యాణ మితని యాశయము. ఇట్టి నూతన మానవునకు ప్రతినిధి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ.

"Western Influence created a class of Indians were neither Hindus nor British in their outlook—a calss of which Nehru is perhaps the outstanding example to day" 23

మన దేశములో దైవ తత్త్వము సుప్రసిద్ధము. మన వేదాంతము తత్త్వ శాస్త్రముగా లేక దర్శనముగా పరిగణింపబడు పరిపాటి యయినది. పరమాత్మనుగూర్చి, జీవేశ్వర బాంధవ్యమునుగూర్చి చెప్పునది వేదాంతము గాని, దర్శనము గాదు. లభ్యమాన విజ్ఞాన సర్వస్వమును సమన్వయించి, మానవునిగూర్చి మానవునకు ప్రకృతికిగల సంబంధమునుగూర్చి, మానవునకు సమాజమునకు గల సంబంధమునుగూర్చి హేతుబద్ధముగా, యుక్తియుక్తముగ వివరించునదియే దర్శన మనబడును. ఈనాడు శాస్త్ర విజ్ఞానము ఉహింపశక్యము కాని దిన దిన ప్రవర్ధమానమగుచున్నది. భౌతిక రసాయన శాస్త్రములు, జీవ శాస్త్రములు, మనస్తత్త్వ శాస్త్రము, మానవ వికాస శాస్త్రము—ఈవిధముగా ఎన్నో శాస్త్రములు నూతన సత్యములను వెల్లడించుచున్నవి అనంతమయిన ఈ విజ్ఞానమునకు తూర్పు పడమరలను అల్పబుద్ధిగాని, వ్యత్యాస దృష్టిగాని లేవు.

సత్యమునకు ప్రాచ్య పాశ్చాత్య భేదముండునా? న్యూటన్ సిద్ధాంతములు పాశ్చాత్య దేశములలో సత్యమై, భారత దేశములో సత్యము కాకుండునా? సి. వి రామన్ పరిశోధనలు పాశ్చాత్య దేశముల సమ్మానములను పొందుట లేదా? అందువలన "ఇవి పాశ్చాత్య సిద్ధాంతములు. ఇవి మన ప్రాచీన సంస్కృతికి విరుద్ధములు. కనుక "నిరాదరణీయములు. ఇవి మన ప్రాచీన సంస్కృతికి విరుద్ధములు. కనుక "నిరాదరణీయము" అను వాదము యుక్తిసహము. తర్కప్రావీణ్యమగునేమోకాని, సత్యముగాదు కుతర్కముకంటె కుయుక్తి కంటె సత్యము దొడ్డది. ఇంతకు చెప్పదలచుకొన్నదేమన దేశకాల పరిస్థితులను పరీక్షించి, శాస్త్ర విజ్ఞానము నాధారముగాగొని, అభ్యుదయ హేతువగు నూతన తత్త్వమును పెంపొందించుకొనవలయును ఏనాడో యుపనిషత్తులలో, బ్రహ్మసూత్రములలో, భగవద్గీతలో ప్రతిపాదింపబడిన విషయములనే పరమార్థములని విశ్వసించి, పునశ్చరణము చేసికొనుచు అంతకుమించిన సత్యమును తెలిసికొంటకు అన్వేషణ చేయకుండుట మూఢులకు చెల్లునేమోకాని జిజ్ఞాసువుల లక్షణముగాదు నవ భారతము గర్వింపదగిన జిజ్ఞాసువులలో మానవేంద్రనాథరాయ్ ముఖ్యుడు. ఇరువదవ శతాబ్దమునందలి శాస్త్ర విజ్ఞానము నంతయు నాకళించుకొని, జాతీయవాదమును సమాజవాదమును Communism గాఢముగా పరిశీలించి, వానివలన మానవ స్వేచ్ఛ వికాసములకు ప్రబలాంతరాయములుకల్గునని తెల్పి, వానికంటె భిన్నమయిన "రాడికల్ హ్యూమనిజము" ను వినూతన తత్త్వమును సృష్టించిన మానవతా తత్త్వవేత్త యం. యన్. రాయ్. రాయుల సిద్ధాంతములు పాశ్చాత్య సభ్య ప్రపంచములో బుద్ధిజీవుల మెప్పుకోలునకు పాత్రమయినవి. తర్కతీర్థ లక్ష్మణశాస్త్రి జోషి నుడివినట్లుగా యం. యన్ రాయ్ నవ భారత ప్రథమ దార్శనికుడు 24

భారతీయ సంస్కృతి చరిత్రయందలి ప్రాధాన్యాధ్యాయ పరిశీలనయే ఈ వ్యాస లక్ష్యము. అందుచే నా యా యుగముల యందలి భారతీయుల ఆహార విహారములను, ఆచార వ్యవహారములను క్రీడాగీతములను, ఇందెక్కువగా ప్రస్తావింపలేదు. ఐనను భారతీయ సంస్కృతి యనగా ఆర్య సంస్కృతి లేక హైందవ సంస్కృతి యని భావించుట సత్య దూరమను విషయము నీ వ్యాసము ఋజువు చేయును భారతీయ సంస్కృతి పవిత్ర గంగానది. అనేక ఉపనదులను తనలో కలుపుకొని, జీవన సమృద్ధితో గంగానది సాగరములో సంగమించునట్లుగా భారతీయ సంస్కృతి నిషాద ద్రావిడార్య యవన శక హూణ మహమ్మదీయ పాశ్చాత్య సంస్కృతి సమాహారమై, సంపూర్ణమై విశ్వ సంస్కృతిలో లీనమగుచున్నది.

"తద్విజిజ్ఞాసస్వ"

23 Modern India by Percival Griffiths
24. M. N. Roy-Symposium Edited by S. N. Ray

నవ్యాంధ్ర విమర్శ

శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావు

1932 వ సంవత్సర మధ్యకాలములో "కవిత్వతత్త్వ విచారము"నకు పీఠిక వ్రాయుచు అభినవ వాగనుశాసనులు మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు ఈవిధముగా వాక్రుచ్చిరి "సంస్కృతమందు శబరస్వామి శంకరాచార్యాది భాష్యకర్తలు స్వమత స్థాపనకై వివిధ శాస్త్రమతము లాకర్షించి కావించిన వివిధ విమర్శనములును, ఔచిత్య విచార చర్చా కావ్యప్రకాశ రసగంగాధరాది లక్షణ గ్రంథములందు క్షేమేంద్ర మమ్మటభట్ట జగన్నాథ పండితరాజాదులు బహుగతులఁ గావించిన కథారస పాత్రాది విమర్శనములును, విద్వజ్జనరంజకములై వెలయుచున్నను వారివారి మతాభిమాన పాండిత్య విశేషాదులనుఁబట్టి వాని త్రోవలు వేఱుగాఁ గనబడుటచే విమర్శనమున కొక నిర్దిష్టమైన పద్ధతి లేదనియు, అట్లుండుట సాధ్యము కూడ గాదనియుఁ దెలియవచ్చును కావున విమర్శనము విమర్శకుని చిత్తవృత్తి ననుసరించియుండు ననుట స్పష్టము. అయినను గుణము గుణముగాను, దోషము దోషముగాను వర్ణించుట ఉత్తమ పద్ధతి యనియు, గుణము మాత్రము ప్రకటించి దోషము గప్పిపుచ్చుట మధ్యమ పద్ధతి యనియు, దోషము మాత్రము విశదీకరించి గుణము మఱుగఁ బఱుచుట యధమ పద్ధతి యనియు, గుణమును దోషముగానో దోషమును గుణముగానో వెల్లడించుట యధమాధమ పద్ధతి యనియు లోకజ్ఞులు చెప్పుదురు. కొంతకాలమునుండి తెలుగులో విమర్శనము లేదను లోపము తీర్చుటకో యన, పోఁకకు పుట్టెఁడన్నట్లు వెడలుచున్న విమర్శనములలోఁ గొన్ని కడపటి మూఁడు పద్ధతుల కుదాహరణములుగా నున్నవని ప్రాజ్ఞలోకము తలంచు చున్నది. విమర్శకుఁడు సహృదయుఁడు గానిచో భాష కిట్టి యనర్థము లుత్పత్తిల్లును గదా! ఇందుకుఁ గొన్ని పత్రికలు కూడ సహకారు లగుచున్నవని చెప్పవలసి వచ్చుట విచారకరముగు చున్నది". 1962 వ సంవత్సరాంతమందు విశ్వనాథ సత్యనారాయణగారి రామాయణ కల్పవృక్షముపై ఉత్పతిల్లిన విమర్శకు భరతవాక్యము పాడుచు వి. ధర్మారావుగారు ఈ రీతిగా వ్రాసిరి. "అయితే మీ రెంతకాలం ఈ చర్చ సాగించదలచారో తెలియదు ఇలా సాగించటంవల్ల వచ్చే ప్రయోజన మేమీ ఉండదని మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే విశ్వనాథవారి రామాయణ కల్పవృక్షంమీద "భారతి" లో చేసిన (భారతిలో చేసిన విమర్శలు మాత్రమే నుమండీ) విమర్శన పరిశీలన అడుగున పడిపోయి చర్చలు అడ్డదిడ్డంగా తయారయినాయి. చర్చలలో కుల వైషమ్యాలు తలెత్తుతున్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇప్పటికి బ్రాహ్మణ బ్రాహ్మణేతర వూత మాత్రమే కనబడుతోంది. ముందు నియోగి, వైదికి, వెలనాటి—పాకనాటి తెంగళ, వెంగళ విభేదాలు కూడా పొడచూపవచ్చును. ఈమాట ఎందు కన్నానంటే నన్నయ వైదికిశాస్త్రులని, తిక్కన నియోగి పంతులని ప్రచారంచేసే సాహిత్య సమ్రాట్టులు, చతుర్ముఖులు లేకపోలేదు. లోలోపల తిక్కన్నగారంటే అభిమానం ఉన్నా తాను వైదికి కాబట్టే తిక్కన కంటె నన్నయ గొప్పవాడనీ, తాను నియోగి పంతులు కాబట్టి తిక్కన నన్నయకంటె గొప్పవాడనీ ప్రచారం చేసినవారున్నారు" ఈ రెండు ఘట్టములను చదివినవారికి ఈ యిరువది యేండ్లలో నవీనాంధ్ర విమర్శ యెట్టి పెడక్రంతలు పుట్టినదో, ఎంతగా తెలుగు బాసను చెఱచినదో ఎఱుక కలవారికి తేటతెల్ల మగును.

ఒక సాహిత్య ప్రక్రియను గూర్చి ఈనా డెవరయిన విమర్శను వ్రాసినచో ఈ క్రింద యుదాహరించిన వాక్యములలో ఒక కొన్ని వాక్యము లయినను, చెవులు మూసికొన్నప్పటికి, వినబడునన్న విషయము అందఱి యనుభవమునకు అందునదే. "అయ్యా! ఈ పత్రికలో (అది దిన పత్రిక కావచ్చు, వార పత్రిక కావచ్చు, మాస పత్రిక కావచ్చు) ఒక యంబ్రహ్మ మఱొక కశ్చన రచించిన సాహిత్య ప్రక్రియను గూర్చి విమర్శ వ్రాసెను. దానిని మీరు చూచితిరా? ఈ గ్రంథము రచించిన కవి, యీ విమర్శ వ్రాసిన విమర్శకుడు, దానిని ప్రకటించిన పత్రికా సంపాదకుడు ముగ్గురొక కులమునకు చెందినవారు అందువలననే యీ ప్రక్రియా విమర్శను గూర్చి యింతగా ప్రచారము చేయుట సాగినది" "ఇతడు విమర్శ వ్రాయుచున్నాడు. ఆ పత్రికయందు పనిచేయు వారిలో ఒక డితనికి బంధువు అందుచే సారహీనమయిన యితని విమర్శ నంతయు ఆ పత్రిక కెక్కుచున్నది." "ఈ విమర్శను మీరు చూచితిరా? ఇది యితని యిష్టుని విరోధి రచించిన ప్రక్రియపయి వ్రాయబడి నట్టిది. అందుచే దానిలో ద్వేషము తప్ప మఱొక్కటి కానరాదు ఇట్టి ప్రక్రియ యింతవఱకీ బాసలో వెలువడలేదు." "ఈ ప్రక్రియ నింతగా పొగడుటకు హేతు వేమనుకున్నారు? దీనిలో వానికినచ్చిన రాజకీయ మతసిద్ధాంతముల వర్ణనము దట్టముగానున్నది. అందుచే ఆకాశమున కెత్తుచున్నాడు" "ఆంగ్ల భాషలో విమర్శ యెంత యుదాత్తముగా నున్నది? షేక్స్పియరుపై, మిల్టనుపై ఎట్టి యుజ్జ్వల విమర్శనా గ్రంథములు వెలువడినవి? మన తెలుగుబాసలోనే యీ క్రుళ్ళతయు! యీ కువాద మరతయు!" ఈ విధముగా ఒక యూహగాదు, ఒక వదంతిగాదు, ఒక ఖండనముగాదు, ఎన్నో విపరీత భావము లీ తెలుగునాట వినబడుచున్నవి వానిలో ఒకకొన్ని గాలికి కొట్టుకొని పోవునట్టివి. మఱొకకొన్ని యక్షరరూపము ధరించునట్టివి. ఇవి యన్నియు విమర్శనుగూర్చి యభిప్రాయములు. ఇవిగాక విమర్శ ఒలికించు వొయ్యారములెన్నో యున్నవి. ఛందోబద్ధముగా రచించిన యొకరు, రచింపకపోయిన మఱొకరు తిట్టుదురు. వ్యాకరణము పాటించుట సత్సంప్రదాయమని యొకరు, పాటింపకపోవుట యభ్యుదయ లక్షణమని మఱొకరు భావింతురు బ్రాహ్మణ బ్రాహ్మణేతరులను తిట్టిన నొకరు, తిట్టకపోయిన మఱొకరు కంటగించుకొందురు. వర్గకలహమును, వర్ణాశ్రమ వ్యవస్థను, ప్రత్యేక రాజకీయ సిద్ధాంతమును, సనాతనధర్మమును మెచ్చిన నొకరు, మెచ్చకయున్న మఱొకరు దుమ్మెత్తిపోయుదురు. అన్నిటికంటె ముఖ్యమయినవి మఱి రెండున్నవి. అవి యహంకారము మోమోటమును. పదవినిబట్టి, ప్రశస్తినిబట్టి యీ మోమోటము ఈ యహంకారము ఆయా సందర్భములలో ఆయా యవతారము లవధరించును. ఇది యంతయు నీ నాడు సాహిత్య ప్రపంచంలో విమర్శ పేరితో చెలరేగు ఆగడము దీనితోపా టుత్తమ విమర్శరాలేదా? వచ్చినది. కాని యది యత్యల్పము. దానినిచేసిన విమర్శకులను ప్రశంసించి భజనలు చేయుటకుగాని, కవాతు త్రొక్కుటకుగాని, వదిపోయినమూక దేశమున లేదు. అందుచే "జీర్ణమఙ్గే సుభాషిత"మ్మను సూక్తి యీవిమర్శకులపట్ల చెల్లుచున్నది.

ఆంధ్రభాషా ప్రపంచమున ఈ విధమయిన విమర్శ చరమస్థాయి పొందుటకు ఏయేశక్తు లేయేవిధముగా పనిచేసినవో, వానాడు విమర్శ యెట్టి పరిణామమును పొందినదో సమీక్షించుటయే యీ వ్యాసము లక్ష్యము. అందుచే దీనిలో మంచిసెబ్బరల యెన్నికయుండకతప్పదు. విమర్శక వరేణ్యు లయినవారినిగూర్చి యొక కొంత వ్రాయుటయు నుండును. ఇందలి యోగాములకు విలువకట్టుట సత్యాన్వేషకులు చేయవలసిన చేయదగిన పని.

2

పాశ్చాత్య సంస్కృతి సాహిత్యములతో పొత్తు కుదిరిన నాటినుండి భారతీయ సంస్కృతి సాహిత్యముల రూపురేఖ లతిమాత్ర పరిణామమునకు లగపడినవి. ఈ పరిణామములను సాంఘికములు, రాజకీయములు, మత విషయకములు, సాహిత్యపరములు అను నాల్గు భాగములుగా వింగడింపవచ్చును.

పాశ్చాత్య సభ్యతతోడి సంబంధమునకు ముందు భారతీయ సంఘము వర్ణాశ్రమ వ్యవస్థకు కట్టుపడినది ఒకనాడు వృత్తులనుబట్టి యీ వ్యవస్థ నిర్ణీతమయినది. నానాడిది మతమంత బిగిసినది. ఈ దేశమునందలి ధర్మశాస్త్ర గ్రంథములు, మతగ్రంథము లీ వ్యవస్థను బలపరచుటకే రచింపబడినట్లు గపడునవి విమర్శకుల యభిప్రాయము. కళా విద్యాదుల యభ్యాసముసైతము వర్ణాశ్రమధర్మ పరిపాలనమున కను కూలముగా నున్నది. మహమ్మదీయుల రాకవఱకీదేశము ఆయా రంగములలో మహాపురోగమనము సాధించినదన్నమాట సత్యము. కాదని యను టకు సాక్ష్యము స్వల్పము మ్లేచ్ఛుల రాకతో నీ దేశసంఘము నలువైపుల వెలుగు చొరరాని గోడలు నిలువుకొన్నది. చీకటిలో జీవించినది. అట్లు జీవించుటయే సంస్కృతియని యనుకొన్నది. విజ్ఞానమును దాచి మూతలు పెట్టినది. మూతలుపెట్టిన విజ్ఞానము చీకటి యరలలో ఇంకిపోయినది ఫలితము యావజ్జాతి కుంటిదియగుట పురోగమనము నేర్వనివ్యక్తికి, దేశమునకు ఇక మిగిలినది— సంప్రదాయ దురభిమానము. ప్రాచీనులకంటె నవీనుల కీ పరమరహస్యములు పట్టుబడినవి ? యని యెదురుప్రశ్నించుట జ్ఞానలక్షణ మయినది. బూజు పట్టిన దయినప్పటికి, పురుగులు పేరుకొన్నప్పటికి ప్రాతచింతకాయ తొక్కు పథ్యవస్తువను సిద్ధాంతము సర్వత్ర శిరోధార్యమయినది. పాశ్చాత్య సభ్యత ప్రవేశించిన పిదప వర్ణ వ్యవస్థ సడలిపోయినది. ఉపాధినిబట్టి ఆత్మతేజస్సుండు నను సిద్ధాంతము పరాస్తమయినది సార్వజనీన విద్యావిధానము జనించినది. కులమత వివక్షలేక యెల్లరు ఒకనాడు నిషేధింపబడిన భాషా సాహిత్యములను చదువుకొనిరి చదువుకొనుటయేకాక భిన్నభిన్న కులములకు చెందినవారు భిన్న భిన్నానుభవములతో సాహిత్యప్రక్రియా సృష్టికి శ్రీకారము చుట్టిరి. బ్రాహ్మణుని నుండి పంచమునివఱకు సర్వవర్ణములవారు గ్రంథకర్త లయిరి.

రాజకీయముగా ఈ దేశము నిన్న మొన్నటిదాక అస్వతంత్రత ననుభవించినది. ఆ యస్వతంత్రత యందలి భారతదేశము యొక్క నూతన సంస్కృతిక పునరుజ్జీవనమును చవిచూచినది. సార్వభౌమత్వము పలాయించు తెల్ల దొరలకు లోబడి యున్నప్పటికి సర్వకులములవారు యోగ్యతకొలది పరిపాలకులయిరి కొన్నివేల యేండ్లనుండి రాజరికము మాత్రము యెఱిగిన భారతీయుల కాంగ్ల ప్రభుత్వ మొక నవీన పద్ధతిగా గోచరించినది. పిదప నీ పద్ధతిపై ఏవగింపు కలిగినది. ఆంగ్లదేశ ప్రజాస్వామ్య విధానము వలచిన దేశము స్వాతంత్ర్యము నా "జన్మహక్కు"ను నూతనవాణిని విని పులకించి జాతీయోద్యమమును చాగించినది సర్వతంత్ర స్వతంత్రప్రతిపత్తి పొందినది ప్రజాస్వామ్య విధానమున జాతిమతలింగాది భేదములు కనరావు. పురోగమనము పొందగా సమస్త జాతులకు సమానావకాశములుండును పౌరులగు వారికొక కొన్ని "ప్రాథమిక హక్కు" లుండును. ప్రజాస్వామ్య పద్ధతిలో వికాసరేఖలు కలది వ్యక్తి స్వాతంత్ర్యము. వ్యక్తిస్వాతంత్ర్య మనగా విశృంఖలత యను వ్యాఖ్యానము మాత్రము మనకు రుచించినది. నియమ నిష్ఠలుగల, జాతీయ కల్యాణమునకు లోబడినవ్యక్తి స్వాతంత్ర్యమును వేదికలమీద మాత్రము మన వారు ప్రశంసింతురు. ఆ ప్రశంసించుటయే ప్రజాస్వామ్యవాది లక్షణమయినది. ఈ ప్రజాస్వామ్య పద్ధతికితోడు విసూత్న మయిన మఱియొక వాదము మన దేశమునకు దిగుమతి యయినది అది కమ్యూనిజము. వైదిక ధర్మమునకు వర్ణాశ్రమ వ్యవస్థ యెట్టిదో యీ కమ్యూనిజమునకు వర్గకలహమట్టిది. కార్మిక నియంతృత్వ విధానము దీని కాయువుపట్టు. వ్యక్తి సంఘ పరతంత్రుడు. నిఱుపేదల నెంజిలి యీ సిద్ధాంతమున కింధనము. ఆస్తిక్యమున కిది యెదురుచుక్క. మానవ సమాజమే లేక ప్రభుత్వమే విరాట్పురుషుడు. ఈ సిద్ధాంతమును మెచ్చునివారెల్ల నవకాజ్రఘోషాల బలోపయిని నన్నియు బంధనములు

భారతదేశమునందు భిన్నభిన్న మతము లావిర్భవించినను హైందవ మతము కాలానుకూల రూపాంతరములను ధరించి విశేషముగ వ్యాప్తిగాంచినది. వేదకాలమునుండియు చార్వాకమతమున్నది బౌద్ధమత మనాత్మవాదమును, నాస్తికవాదమును చేపట్టినది. ఎన్ని మతములు తలయెత్తినప్పటికి సందర్భోచితముగా నాయా యుత్తమ సిద్ధాంతములను తనలో జీర్ణముచేసి కొనుచు హైందవమతము పురోగమించినది. రాజా రామమోహన దయానందులు రామకృష్ణ వివేకానందులు అరవిందుడు ఈ మతము నందలి సార్వజనీనతను స్పష్టపఱచిరి. మహాత్ముని యాగమనముతో హైందవమతము మహా పరిణామము పొందినది. ఆయనవలననే ఈ మతము మనుష్యుని మనుష్యునిగా చూచుట నేర్చికొన్న దీ శతాబ్దమున. చండాలుర. హరిజనులయిరి వారు గుడిగంటలు మ్రోగించిరి. మహమ్మదీయమతము మాదిరిగా క్రొత్తగా క్రైస్తవమత మీ దేశమున ప్రవేశించినది ఆయా మతములతోపాటు హేతువాద మీ శతాబ్దములో ప్రబలినది. మతాచార వ్యవహారముల నిత్య నైమిత్తిక కర్మల సామంజస్యమును ఈ హేతువాదము ప్రశ్నించినది. ఇదే సమయమున వచ్చిన యొకపెద్దమార్పు కులచైతన్యము. "కులపెద్ద"లగు వారు తమ కులజుల పురోభివృద్ధికి ఆయా మహాజన సభలు స్థాపించిరి. అగ్రవర్ణముల యాధిక్యము తృణీకృత మయినది. యోగ్యతకు జ్ఞానము ప్రధానముగాని జన్మము ప్రధానముగాదను సిద్ధాంతము మధురమయినది. బ్రాహ్మణేతరులు బ్రాహ్మణుల కార్యకలాపమును నిర్వర్తింపనేర్చిరి బ్రాహ్మణుల బాహ్యచిహ్నముల ధరించుటకు హక్కుకలదని చతుర్థకులజుల పట్టుదల హక్కులేదని బ్రాహ్మణుల, పీఠాధిపతుల తిరస్కారము. ఎవరికివారు తమ హక్కులను ఋజువు చేసికొంటకు సభలుజరిపి చర్చలుచేసిరి. ఇప్పుడి నలువదియేండ్లనాడొక కొన్ని రాజకీయ పక్షము లీ యుద్యమమునకు పట్టుకొమ్మలయినవి ఈ కులచైతన్య మాంగ్లప్రభుతను మునుమ్మాటికి సమర్థించు దాక పోయినది ఒక కులమువారి యాధిక్యమును మఱొకకులమువారు, మఱొక కులమువారి చైతన్యమును ఇంకొకకులమువారు హర్షించుట యసాధ్యమైనది.

ఆంగ్లేయ పరిపాలనము వలన ఆంగ్లభాష రాజభాష యయినది. జీవనోపాధికొఱకు, నాగరికతా సౌభాగ్యముకొఱకు ఆ భాష యవశ్య పఠనీయ మయినది ఈ పఠనముచే ఒక గొప్పమార్పు వచ్చినది. ఆంగ్లభాషా జీవలక్షణమయిన సమదర్శనము, ఉదారదృష్టి భారతదేశ సాహిత్యములలో ప్రవేశించుటయే యా గొప్పమార్పు. దీనితోపాటు నూతన సాహిత్య ప్రక్రియా రేఖలు, నూతనసాహిత్య సిద్ధాంతరోచిస్సులు ప్రాచ్యదిశయందు ప్రభవించినవి ఒకనాడు ప్రసిద్ధాలంకారికుడు ధనంజయుడు "రమ్యముగానిండు రోతగొలుపునది గానిండు, ఉత్తమముగా గానిండు, అధమముగా నిండు, భయంకరము గానిండు, ప్రసన్నము గానిండు, గంభీరము గానిండు, వికృతము గానిండు, వస్తువు గానిండు, అవస్తువు గానిండు లోకమున కవిచే భావ్యమానమై రసభావము కల్గింపనిదిలే"దని విశాల దృష్టితో నాకొనినాడు ఆయన వాక్కు నిజమగుట యాంగ్ల భాషాభ్యాసమునకు పిదపనే. ఆంగ్ల సాహిత్య సిద్ధాంత పఠనమువలన ముందుగా దెబ్బతగిలినది. మన యలంకార శాస్త్రమునకు. ఈ శాస్త్రము వెన్ను విఱుగుటకు దోహదము కల్పించినది. జీవరహితమయిన దేశీయక్షుద్ర సాహిత్యము భారతదేశ గ్రంథ విమర్శనమునకు పాశ్చాత్య సాహిత్య శాస్త్ర సిద్ధాంతములు ప్రమాణములయినవి. దీని నొక క్రొత్త పుంతగా సంభావించినవారు నాడు నేడు నున్నారు. అలంకార శాస్త్ర సిద్ధాంతము లన్నియు దోషభూయిష్ఠములను వంతదాక పెరిగినది కొందఱవివేకము. దీనివలన సాహిత్య ప్రపంచములో బృహదవ్యవస్థ సాక్షాత్కరించినది. బంజారితన మెక్కువయినది అర్థరహితములయిన సిద్ధాంతములు ప్రతిష్ఠింపబడినవి. సాహిత్య శాస్త్ర సత్యములను త్రికాలాబాధితములను తిరస్కరించుట అభ్యుదయ చిహ్నమయినది. అలంకార శాస్త్రమును గ్రుడ్డిగా ననుసరించుట యెంత ప్రమాదకరముగా పరిణమించినదో అవివేకముతో దానిని తెగడుటయు అంతే యయి

నది. సిద్ధాంతము అందఱి మేలుకీళను తఱచిచూచు నేర్పు శూన్యమయినది. కవి, కావ్యనిర్మాణము, కావ్యహేతువులు మున్నగువానికి సంబంధించిన రస ధ్వన్యౌచిత్యాదులకు సంబంధించిన మహాసిద్ధాంతములు సైతము నవయుగ ఝంఝూఝంపల ధాటీ ధట్టములకు తూలి వ్రీలిపోయినది. దీనికితోడు ప్రాచ్య పాశ్చాత్య విద్వాంసుల కృషికి ఫలముగా చరిత్రాది నూతన శాస్త్రములు ముందంజవేసినవి. ఈ చరిత్రవలన ఆర్యద్రావిడ జాతిసిద్ధాంతములు బహుళ ప్రచారమందినవి భారత సంస్కృతికి నూతన వ్యాఖ్యానములు బయల్వెడలినవి. భారతదేశ చరిత్ర సంస్కృతులకు సంబంధించిన సిద్ధాంతములు శరవేగముతో మార్పులు చెందినవి.

నవీనాంధ్ర విమర్శకు ఈ చతుర్విధ పరిణామములకు సంబంధమేమి? యను ప్రశ్న జనించుట సహజము; ఉచితమును. ఉన్నదనియే సమాధానము. ఈ చతుర్విధ పరిణామము లిదానింతములలో నొకవిధమయిన సంస్కారము జనింపజేసినవి. ఈ సంస్కారచ్ఛాయలందే సాహిత్యవిమర్శ సిద్ధించినది. ఈ సిద్ధించుటలో కవి, కావ్యము కావ్యేతివృత్తము, కావ్యశిల్పము మున్నగు విషయములు స్వతంత్రముగా పరిశీలింపబడలేదు చతుర్విధ పరిణామములలో ఏదో యొకదానికి విమర్శకు ముడివడినది. ముడివడుటయేకాక "ఇదియే విమర్శ ఇదియే చరమసిద్ధాంతము" అను అలబలము చెలరేగినది. ఈ చెలరేగుటలో సాహిత్యము తనతో పొత్తు పొందిక లేనివాని కూడిగముచేసినది విమర్శయు నా దారినే పోయినది అంతేకాదు. ఆ చతుర్విధ పరిణామములను వలచువారు, ఒల్లనివారు వర్గములుగా నేర్పడిరి. వర్గదృక్పథము నుండి విమర్శ విజృంభించినది. ఈ వర్గములు చాలవో యనునట్లుగా లౌకిక విషయాధీనమగు అరిషడ్వర్గముచే మఱికొన్ని "మురాలు" పుట్టినవి. సాహితీ ప్రపంచవాసులందఱు లుకలుకలై పోయిరి భజనలు కసరత్తులు, సాములు, మొదలయినవి వినువారి వీనులు బద్ధలయినవి చదువువారి బుద్ధి మందగించినది. చూచువారి కనులకు వెగటు క్రమ్మినది ప్రతి సాహిత్యవిషయము కులము, మతము వర్గము, రాజకీయ సాంఘిక సిద్ధాంతము లనువానికి బలియయినది ఆ బలియయిన పోకడల పోహళింపే యిక కన్పట్టునది.

3

సంస్కృత సాహిత్యమందు సాహిత్యశాస్త్రమనబడు నలంకారశాస్త్రము ఎన్నెన్నో హొయలు విరజిమ్మినది. భరతునినుండి జగన్నాథ పండితునిదాక ఈ శాస్త్రము అంతులేని లోతులను ముట్టినది. దృశ్యకావ్యపరముగా సాగిన ఈ శాస్త్రమును ఆనంద వర్ధనాదులు శ్రవ్యకావ్య పరతంత్రమొనర్చిరి. ఒక్కొక్క యాలంకారికుడు ప్రకృతిశాస్త్ర పరిశోధకునివలె సాహిత్యగతమయిన యొక్కొక్క మహారహస్యమును బట్టబయలు చేసెను. ప్రకృతిశాస్త్ర ప్రపంచములో ఐన్‌స్టైన్ ఎంతటివాడో భారతీయసాహిత్యశాస్త్ర ప్రపంచములో ఆనంద వర్ధనుడు అంతటివాడు. ధ్వని స్థాపనాచార్యుడానంద వర్ధనుడు. తర్వాత మహావ్యాఖ్యాత అభినవగుప్తపాదుడు రసధ్వనికి పట్టాభిషేకము చేసెను కవి, కావ్యము, కావ్యహేతువులు, కావ్యాత్మ శబ్దార్థ దోషములు, అలంకారములు— వీనికి సంబంధించిన చర్చయంతయు ప్రతిభామూర్తుల తపఃఫలమే యనిచెప్పక తప్పదు. అన్నియు నిశిత మేధాసంపత్తి కల భారతీయుడు కనిపెట్టినవే అఖండమయిన భారతీయ సంస్కృతి మహాప్రవంతికి ఈ సాహిత్యశాస్త్ర మొకయుపనది. అది జీవనదియును. అలంకార శాస్త్రమంతయు తర్కబద్ధమయినట్టిది. పూర్వసిద్ధాంతములను ఖండించుచు నాలంకారికులు నూతన సిద్ధాంతములు ప్రతిపాదించిరి. ఈ యుత్తర సిద్ధాంతములును ఖండనీయము లయినవి. ఈ విధముగా ఈ శాఖ అవ్యాహతముగా పెరిగినది తదితర సంస్కృతి రంగములలో జడత సంప్రాప్తించినట్లుగా ఈ సాహిత్య శాస్త్ర రంగమునందు సైతము కొన్ని శతాబ్దములకు పిదప పురోగమనము కుంటుపడినది. రానురాను చర్వితచర్వణ మధికమయినది. పాడినదానినే పాడుటవలన పాచిపట్టినది పూర్వసిద్ధాంత ప్రవర్తకులతో ప్రజ్ఞ, తర్కము పాబాళ్ళగా నుండెడివి. తరువాతి వారిలో తర్క పాండిత్యము మాత్రమే ప్రబలముగా నున్నట్లు వారి గ్రంథములే సాక్ష్యములుగా నున్నవి. అందుచే గుణరీతి వృత్త్యలంకార శబ్దార్థ దోషసంఖ్య పెరిగినదే తప్ప నూతన సాహిత్య సిద్ధాంతములు ప్రతిపాదితములు గాలేదు నాటికి నేటికి రసధ్వనియే కావ్యాత్మగా చెల్లుచున్నది.

సంస్కృత సాహిత్య శాస్త్రము కవి కావ్యాధీనమయి సాగినది. కావ్యాంశములన్నియు కావ్యాత్మకభిముఖములయి యుండవలయునని యాలంకారికుల యభిప్రాయము. కవి, కావ్యము, భాషకాక మఱొక తత్త్వమున్నది. ఆ తత్త్వము పాఠకుడు లేక సహృదయుడు. ఈ సహృదయుని దృక్పథము నుండి యలంకార శాస్త్రము సాహిత్యసమీక్ష చేయలేదు. ఆ సహృదయుని భావపరంపరయే నవీనకాలమునందు విమర్శ యనబడుచున్నది. అనగా నొకానొక కావ్యమును పఠించునపుడు సహృదయు డేయనుభూతికి లోనగుచున్నాడో యా యనుభూతిని విశదీకరించిచెప్పుట నవీన విమర్శకు ప్రాణము. ఈ ప్రాణమును ప్రాచీన భారతీయాలంకారికులు స్పృశింపలేదు పాశ్చాత్య సిద్ధాంత ప్రవర్తకుల పోకడ లీ కుదురునకు చెందినవి అందువలననే నవీన విమర్శవంటి విమర్శ ప్రాచీనకాలమున లేకపోవుటయు, పాశ్చాత్య సాహిత్య పఠనానంతరమే యది భారతదేశీయ సారస్వతములలో నిలువరము సంపాదించుకొనుటయు జరిగినది. ప్రాచీన కావ్యనాటకములకు వ్యాఖ్యానములుండిన నుండుగాక! అవి యాయా ప్రక్రియలలోని సౌందర్యమును శబ్దార్థ వివరణ రూపమున చూపినవి. అంతేకాని యొకానొక కవి కావ్యము నందలి పాత్ర పోషణాద్యుత్తమాంగములను, చిత్తవిజ్ఞానాది కళా రహస్యములను ప్రాచీనవ్యాఖ్యానములు వివరింపలేదు. ఆపని చేయవలసినవాడు సహృదయుడగు పాఠకుడు. అలంకార శాస్త్రమట్టి సహృదయ విమర్శనా విధానముల జోలికి పోలేదు. అందుచే నవీన విమర్శకు పాశ్చాత్యులాదిమ తీర్థము లయిరని మన మనుకొనుచున్నారము. కావున కావ్యతత్త్వ మీమాంస భారతదేశమునందే యధికముగా పెరిగిపోవుటయు, కావ్యవిమర్శనా పద్ధతులు పాశ్చాత్యదేశములందు ప్రబలుటయు తారసిల్లినవి. ప్రాచీనకాలమునందు విద్య సార్వజనీనము కాకపోవుటయు, విద్యావంతులయినవారు సంప్రదాయ బద్ధులగుటయు, పాశ్చాత్య నాగరకతకు సార్వజనీన విద్య యొక ముఖ్య లక్షణమగుటయు ఈ ద్వివిధ దిశా సాహిత్యశాస్త్ర సిద్ధాంత భేదములకు కారణము కావచ్చును

ప్రాచ్య ప్రతీచీ సాహిత్య శాస్త్ర సిద్ధాంతములకు మఱియొక లక్షణమున్నది. ఈ ద్వివిధ ఖండములందలి సాంఘికవ్యవస్థయే సాహిత్యశాస్త్ర నియమములందు ఫలించినది. నాయికా నాయక నిర్ణయమునందీ లక్షణము సుస్పష్టమగును. ప్రథమ ద్వితీయ కులోత్పన్నులు నాయకులుగా నుండుట, వారు మాటాడుభాష సంస్కృతమగుటకు భారతీయ వర్ణవ్యవస్థయే కారణము. ఆదిమ ద్వితీయ కులజుల వృత్తాంతములే రసవంతములగునని యెల్లరనుకొనిరి. పాశ్చాత్య సాంఘిక వ్యవస్థ ఫ్యూడలిజము నుండి రాచఱికమునకు, రాచఱికమునుండి ప్రజాస్వామ్య పద్ధతికి వచ్చినది. ఆ విధముగనే తత్సాహిత్య గత నాయికా నాయకులుండిరి తత్ఫలితముగా బ్రాడ్లీవంటి విమర్శకులు ఉన్నతపదవి నలంకరించినవ్యక్తి మానసిక దౌర్బల్యమువలన పతనమగుట షేక్స్పియర్ విషాదాంత నాటకలక్షణములలో నొకటియని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యము పాదుకొన్నపిదప పాశ్చాత్యసాహిత్య నాయికా నాయక విశ్వము విశాలమయినది. అంతేకాక పాశ్చాత్యసాహిత్య శాస్త్ర గ్రంథములలో నూతన సాహిత్య ప్రక్రియాలక్షణములు నానావిధములయినవి పరిపుష్టముగా నిర్వచింపబడి ప్రపంచింపబడినవి.

ప్రాచీనకాలమునందు నాంధ్ర సాహిత్యము పద్యకవిత్వమే యయినది. అది సంస్కృత సాహిత్యమునే యనుసరించినది. కాని సర్వసమృద్ధిగానున్న సంస్కృత వాఙ్మయమంతయు ఆంధ్ర వాఙ్మయమున అవతరింపలేదు. అలంకార శాస్త్రము, నాటకాది రూపక భేదము లాంధ్రవాఙ్మయమున రూపొందలేదు. నాటకములు పద్యకావ్యము లయినవి. "జనని సంస్కృతంబు సకల భాషలకు" నను జాతివారు గావున ప్రాచీనకవు లాయా లక్షణ గ్రంథములను సంస్కృతమునందే పఠించి సంతృప్తిపొందిరి. ప్రసిద్ధాలంకార శాస్త్రములు,

రూపకములు రచించిన యాంధ్రులున్నారు కాని యవి సంస్కృతము నందున్నవి. ఆంధ్రమున నరసభూపాలీయాది గ్రంథములున్నను అవి దోషరహితములు గావు. ఆంధ్రభాషలో లక్షణగ్రంథము లున్నవి. వానిలో నెక్కువభాగము ఛందస్సు. కొన్నిలక్షణ గ్రంథములు కలగూరగంపలు. అవి యేనియందు సమగ్రములుగావు. తెలుగువారికి కట్టుబాటులను విధించుట యందు పట్టుదల యున్నంతగా సాహిత్యశాస్త్ర చర్చయందు ప్రీతిగాని యాసక్తిగాని గానరావు. తాతలయిన సంస్కృతము వారార్జించినదానిని పుష్కలముగా అనుభవించిరిగాని స్వార్జితము సొంతకే పోలేదు మనవారు. నవీన కాలమునందే సంస్కృతాలంకార గ్రంథముల పద్యగద్య చంపూ రూపములతో నాంధ్రభాషయందు దడుగిడినవి

ప్రాచీనకాలమునందు హరిశ్చంద్రనలోపాఖ్యానమువంటి శ్లేష ప్రబంధములకు వ్యాఖ్యానములున్నవి అయినప్పటికి మల్లినాథసూరిని బోలిన వారొకరయిన ఆంధ్రకావ్యములవైపు కన్నెత్తి చూడరయిరి. ఇంక విమర్శ ప్రస్తావన మెందులకు ? నవీనాంధ్ర సాహిత్యములో విమర్శ యనునది లేకపోలేదు. వీరేశలింగముగారి కాలమునుండి కవుల చరిత్రలున్నవి కాని వానిలో స్థలకాల నిర్ణయములు ప్రధానములు కవితా శక్తికి తార్కాణగా నొకకొన్ని పద్యము లుదాహరింపబడును టేకుమళ్ళ అచ్యుతరావు, "కవిత్వవేది" వంటివారు ఈమార్గమున కించుక భిన్నముగా కవితాసమీక్ష చేసిరి ఇంతేగాక యీ కావ్యమునందంగిరస మియ్యది, యంగరసము లియ్యవి యను నిర్ణయములు చేయుట కూడ గలదు ఈ నిర్ణయములన్నియు సంప్రదాయబద్ధములై పూర్వకావ్య పరిష్కరణ సందర్భమున పీఠికారూపములో నుండును దేవరాజ సుధీమణి వేటూరి ప్రభాకరశాస్త్రివంటి మహాభాగు లమూల్య పీఠికలను ఆంధ్రుల కందిచ్చిరి ఈ పీఠికలలో శబ్దములు సాధుత్వాసాధుత్వ చింతనము ప్రధానాంగము. ఈ చింతనమునందు, కవిజన్మస్థల నిర్ణయములయందు ఉద్దండ పండితులయినవారు ఎక్కటి కయ్యములొనర్చి భీషణ వ్యాసశస్త్రాస్త్రములను పుంఖానుపుంఖములుగా కురియించిరి. కవికి సంబంధించినంతవఱకు నివి యన్ని ముఖ్యములే. కాని కావ్యగత సౌందర్యాస్వాదనమునకు ఈ భీషణ సమరములవలన ప్రయోజనము శూన్యము ఈ చర్చలనుండి సాహితీపిపాసువుల దృష్టి మరల్చి, ప్రజ్ఞామూర్తు లిరువురు అందొకరు కట్టమంచి రామలింగారెడ్డిగారు రెండవవారు రాళ్లపల్లి యనంతకృష్ణశర్మగార్లు ఆంధ్రరసికలోకము వీరికెంతో ఋణపడియున్నది

4

"కవిత్వ తత్త్వ విచారము" నవీన కవి విమర్శకుల పాలిట ప్రామాణిక మయిన యలంకార శాస్త్రగ్రంథమయినది. దాని యావిర్భావము సాహిత్య ప్రపంచమున విప్లవమును సృష్టించినది. ఆ గ్రంథమునకు ఖండనములు బయలుదేరకపోలేదు రామలింగారెడ్డిగారి విమర్శనా కళను సమీక్షించుటకు ముం దొకటిరెండు మాటలు చెప్పవలయును. రెడ్డిగారి యభిప్రాయములు "చాలమట్టుకు అపూర్వములు, స్వచ్ఛందములు వివాదకములు" నవీన కాలమున వెలువడిన చారిత్రక సిద్ధాంతములను ముందిడుకొని, నూతన సాంఘిక పరిణామములను మెచ్చి ప్రాచీన సాంఘిక సంప్రదాయాదులను మానవుని నిర్వీర్యునిగా జేయువానిని అతితీవ్ర కఠోరభాషలో ఖండించు వారు కవిత్వ తత్త్వ విచారమును, తదితర వ్యాసములను కూర్చిరి రెడ్డిగారిది వీరప్రవృత్తి వారి భాష యావేశముతో నుద్రేకముతో గూడి పదునుపెట్టించిన కత్తి వాదర వంటిది. ప్రాచీన భారతీయ సాంఘిక సిద్ధాంతములను విమర్శించిరిగదా యను ఆక్రోశముతో కవిత్వతత్త్వ విచారమునందు సత్యము లేదనుట న్యాయము గాదు. ఇక రెండవది. రామలింగారెడ్డిగారు పింగళిసూరన్న కళాపూర్ణోదయ ప్రభావతీ ప్రద్యుమ్నముల ప్రాశస్త్యము చాటుట కుపక్రమించిరి ఆ యుపక్రమించుటలో సూరన్నకాలమునాడు, తదనంతరము గుట్టలు గుట్టలుగా వచ్చు ప్రబంధ వాఙ్మయము వారివిమర్శాగ్ని కాహుతియయినది. ఆ నాటి ప్రబంధ క్షుద్ర లక్షణములను చెప్పినగాని సూరన్న కావ్యతేజస్సు విస్పష్టముగా వెల్లడి కాదు. రెడ్డిగారు చేసినపని యిది. ఈ నాడు మాత్రము ఒకకవికి మహాకవి సార్వభౌమ సింహాసనము చూపుటకు "నేతి, నేతి" యను ధోరణిలో "వాడు కవిగాడు. వీడు కవిగాడు వానిలో టు లివి, వీనిలోటు లివి" యని యేకుచు, కవుల కావ్యము లందలి దోషములను ముందు చూపుటలేదా ? ఈ చూపుటలో ఈ యారాటములో ఉన్న దోసములు కప్పిపుచ్చి, లేనిగుణముల నారోపించుట లేదా ? రెడ్డిగారు చేసినది యీ పనిగాదే ? వారు చెప్పినది, చాటినది సత్యము. ఇట్లనుటకు హేతువు మన కన్నుల యెట్టయెదుట నున్న ప్రబంధ వాఙ్మయమే. ఉత్తమ కవితాభిమాని, రసికుడు నగువాడు రామలింగారెడ్డిగారు ప్రబంధము లనుగూర్చి చెప్పినమాటల నిబద్ధిని చూడగలడు వానిని అయథార్థములనడు. అనలేడు. సంప్రదాయ మనునది త్రికాలాబాధితము గాదు. దానికంటె ప్రధాన మయినది ప్రధానముగా నుండదగినది రసమయమయిన కవిత్వము. తకతక లాడు సజీవపాత్రోన్మీలనము. సూరన్నకావ్య గుణాగుణములను వివరించుటలో రెడ్డిగా రెడనెడ పొరబడి రనుట వాస్తవము. కాని ప్రబంధవాఙ్మయమును గూర్చి, ఉత్తమకవితా లక్షణములనుగూర్చి వారు చెప్పిన మాట లేనాడయిన వెల్లును. ఏలయన ప్రాచీన మహాకావ్య లక్షణములను రెడ్డిగారు నవీన భాషలో పొదిగిరి గనుక

"విషయ ప్రధాన మయినది గద్యము. రసప్రధానము పద్యము." "వర్ణనములకన్న ముఖ్యమయిన విషయ మేదనగా, కావ్యము నందలి యంగాంగముల కలయిక" "కావున విమర్శనము జేయుటలో కథ, పాత్రములు, ప్రకృతి విశేషములు, వర్ణనములు ఇవన్నియుం బరస్పర మైత్రి కలిగి విడుపులులేని యేకాకృతిగా నున్నవా యను విచారణ ప్రధానతమ మని నామనవి" "వస్తువుల నిజస్థితి నిర్దేశించుట శాస్త్రముల యాస్పదము. కళలయొక్క కాంక్ష యదికాదు ఎట్లన కళలలోం బ్రధానమయిన పురుషార్థము రసము. రసము భావమునకు సంబంధించినది. భావముల పరమయిన దృష్టితో గణించి వర్ణించుటయే కళయందు శ్లాఘనీయ మయిన పద్ధతి." "కవిత్వము భవ్యం బగుటకు భావము భాష రెండును గలసి పెఱియవలయును" ఇవి రెడ్డిగారి వాక్యములు ఇట్టివి ఇంకను గలవు వీనిలో దోసమేమియో నా కర్థముకావుటలేదు. వారే కావ్యాంగములనయినను రసానుభవ కోణమునుండి పరిశీలించిరి. రసపర్యవసాయులుగాని కావ్యభాగములను వారు తిరస్కరించిరి రెడ్డిగా రలంకారములను తెగడిరను నొక యపప్రథ యున్నది వారేదృష్టితో చెప్పిరన్నది ముఖ్యము. ఆ దృష్టి యుత్తమ కవితాను గుణముగా నున్నదా ? లేదా ? యనునది ప్రధానము "సౌందర్య మలంకారః" యనునది ప్రాచీనుల వాక్కు అలంకారము సౌందర్య దర్శకమయి యుండవలయునని వారినమ్మిక. కావ్య సౌందర్యమును, సౌందర్య పర్యాయపదమగు నలంకారము ప్రక్కలింపరాదు అట్లు చేసినచో కంచెయే చేను మేసినట్లుండును ఇదే మన ప్రబంధములలో తటస్థించినది అదే రెడ్డిగారు చెప్పినది పాండిత్యము శిల్పాధారముగాని యంత ప్రబలమై, అలంకారములు గ్రంథమహాలక్ష్య భంజకములయినంత బరువై, కావ్యజీవశక్తి దెబ్బతిన్నపుడు ఆ పాండిత్యాలంకారములవలన కలుగు మేలెయ్యది ? మేలు హుళక్కి యనియే రెడ్డిగారు చెప్పినది మనుచరిత్రయందలి ద్వితీయాశ్వాసము, ఆముక్తమాల్యద యందలి యుపాఖ్యానములు పారిజాతాపహరణ మందలి ప్రథమాశ్వాసము, పాండురంగ మాహాత్మ్యమందలి నిగమశర్మాయుత నియుతోపాఖ్యానములు, వసుచరిత్ర యందలి శుక్తిమతీ కోలాహల వృత్తాంతము ఆనందదాయకమగుటకు కారణమేమి ? వానిలో పాండిత్య ప్రకటనము లేదా ? అలంకారములు లేవా ? ఉన్నవి కాని యవి కళను భంజించునవిగా లేవు. అందువలననే యవి రసానందము కల్గించుచున్నవి. వానికి రసికులు నమోవాకము లర్పించుచున్నారు. కవి యొకానొక దివ్యతత్త్వమును కాంతా సమ్మితముగా చెప్పుటకే కావ్యమును వ్రాయును. నవీన విమర్శకులా తత్త్వమునే యేకవాక్యత యన్నారు ఆ యేకవాక్యత కభిముఖముగా నడచిన ప్రబంధములే ప్రసిద్ధము లయినవి. నన్నయనుండి చిన్నయదాక ఎందఱు కవులు లేరు? వారిలో పదిమందికో పన్నెండు మందికో మనము గురు పీఠము సమర్పించితిమి. దానికి కారణము లేమి ? వానిని వెదకదలచినగాని "కవిత్వ తత్త్వవిచారము" నందలి సిద్ధాంత సత్యములు తెలియవు.

పాండిత్యము కవిత్వమునకు పనికిరాదను సిద్ధాంతము తెలుగు నాగాణమున పలుమన్ననలు పొందినది. దీనికి కారణము కవిత్వ తత్త్వవిచారము

వారున్నారు. కాని యది తప్పు కావ్యమునకు రసము జీవము పాండిత్యము దానికి దాస్యము చేయునదే ఇది రెడ్డిగారి తీర్పు. రెడ్డిగారి మాటయేమి ? "వాగ్వైదగ్ధ్య ప్రధానేఽపి రస ఏవాత్ర జీవితం" అని అగ్నిపురాణము. పాండిత్యమువలన వాగ్విదగ్ధత యుండవచ్చును. కాని రసమే జీవితము. రెడ్డిగారి వాక్యముల నర్థము చేసికొనని వారి పొరపాటు వారిదికాదు. ఇంకొక విమర్శ యున్నది. రెడ్డిగారు పాశ్చాత్య సభ్యత్వం సంస్కార దోషదూషిత బుద్ధులయి యాంధ్ర సాహిత్యమును విమర్శించిరనునదే యది. ప్రబంధకవులు శృంగారరసమును అపవిత్రము చేసిరని చెప్పుటకు పాశ్చాత్య సాహిత్యము నంపనక్కరలేదు. 17, 18 శతాబ్దములయందలి ప్రబంధములు పఠించిన చాలును. "కథయందలి యుత్కంఠ"యను తత్త్వమును రెడ్డిగారు కళాపూర్ణోదయమున కన్వయించిరి. ఈ తత్త్వమును ప్రతిపాదించుట కవకాశమున్నది. కావున వారట్లు చేసిరి అది పాశ్చాత్యమనుమాట నిజము. "సజీవపాత్ర" లను సిద్ధాంతము పూర్వ కావ్యముల పాలిట బడినది పాశ్చాత్య సాహిత్య నాయికా నాయకులను జూచి రెడ్డిగారీసిద్ధాంతమును ప్రమాణముగా గొని రనుటకంటె ఆంధ్రమహాభారత కథా పాత్రపోషణ రహస్యములను గనుగొనియే వారామాట చెప్పిరనుట ధర్మము అసలు రెడ్డిగారిపయి పాశ్చాత్య సాహిత్యముకంటె తిక్కన మహాభారత మెక్కువ ప్రభావము చూపినదనుట లెస్స.

"సాహిత్య సంస్కారమున నాకు కడపటి గురువు ఆయన. రామలింగారెడ్డిగారు నన్ను సమాన స్కంధునిగా చూచేవారు" అని యున్నారు శ్రీమాన్ రాళ్లపల్లి యనంతకృష్ణ శర్మగారు. కాని శర్మగారు గురువుకంటె వాలుగాకు లెక్కువగా చదివి యాయననే మించిన శిష్యుడయినవారు రామలింగారెడ్డిగారు పోయిన బాటలలో పోయినప్పటికి అనంతకృష్ణ శర్మగారు స్వతంత్ర వ్యక్తిత్వము కలవారై విమర్శ కొక మహోన్నత స్థానము కల్పించిరి. వారు రచించిన "వేమన" నాటకోపన్యాసములు" "సారస్వతాలోకము" నవీన విమర్శకు ప్రస్థానత్రయము. రెడ్డిగారియందు రజోగుణ మధికము— వారి రచనను బట్టి చూచిన, శర్మగారిలో సత్త్వగుణ మధికము ఇరువురి రచనలలో హాస్యము కలదు. రెడ్డిగారి హాస్యము ఇతరులను వెక్కిరించుటయందే చరితార్థత కాంచినది శర్మగారి హాస్యము మృదువైన కడుపుబ్బ నవ్వించునట్టిది ఆలోచనము ప్రేరేచునట్టిది. రెడ్డిగారిలో నవయుగ భావాభిమానము మిక్కుటము. శర్మగారిలో ప్రాచీన నవీనయుగ భావసమ్యగ్దర్శిత్వ మెక్కువ. అనంతకృష్ణ శర్మగారు చేసిన గొప్పపనులు మూడు. అందొకటి సాహిత్య విమర్శనములో మోమోటమును నుచ్చాటనముచేసి శిష్టాభిరుచి స్థాపించుట. రెండవది విమర్శలో కావ్యగుణములు చొప్పించుట దానినొక కళగా సంభావించుట. మూడవది పండితులు వేమనకు చేసిన పరాభవమును గుర్తించి, దానికి ప్రతీకారమును చేసి యతనికి సక్రమింప వలసిన స్థానము నొసగుట. శర్మగారి తరువాత వారి విమర్శనా కౌశల్యమును గడించిన వారెందరోలేరు.

విమర్శకులలో పలువురు చమత్కారము, రసము నొకటియే యని నమ్మినట్లు వారి వ్రాతకూతలే సాక్ష్యములు. ఈ రస చమత్కారాభేద సిద్ధాంతమును వెంపరలాడిన ఖ్యాతి శర్మగారిది వారి తీర్పు కాదనరానిది శర్మగారి వాక్యములను జదువుడు "కావ్యమునకు జీవనము రసము. ఇప్పటి పండితుల కనేకులకు చమత్కారమునకును రసమునకు భేదములేదు. కావ్యమున దానిచే మనసున కెట్టియానందము కల్గినను అందుకు రసమే కారణమని భ్రమించి "ఎంత రసవంతమయిన కావ్య" మని మెచ్చుట వాడుక.. . పాండిత్యమును ఉపజ్ఞయుఁగలచోట రసమున్నదని భ్రమించెదరు కావుననే కల్పనా కవిత్వము వృద్ధికిదెచ్చిన ప్రతికవియు నొక "సరస ప్రబంధము" వ్రాయఁ బూనితి ననుచున్నాఁడు మన వాఙ్మయమున నా లోకోత్తర పదమునకు వచ్చిన దురవస్థ మఱి దేనికిని రాలేదు రసమనగా మనలాక్షణికులు నియమించినట్లు శృంగారము మొదలగు తొమ్మిది భేదములే గలిగి "యలౌకిక చర్వణా విషయమగు" నొక వివరింపరాని పదార్థమని నా యుద్దేశముగాదు. తర్కశాస్త్ర పరాధీనులగు మనలాక్షణికులు వాద వివాదములను బెంచి యెవరో వ్రాసిన రసలక్షణమునే స్థాపింప బూని, రస శబ్దమునకు మార్గమున సంకోచ పఱిచిరని నా యభిప్రాయము ఏ భావములయినను వాని తీక్ష్ణదశలో నవిదితవేద్యాంతరముగా ననుభవింపఁ గల్గుదుమేని, యానంద స్వరూపములై రసశబ్ద వాచ్యము లగును—అనగా శిల్పమందన్నమాట. జుగుప్సా భక్తి వాత్సల్యాదులుగూడ రసములేయని వాదించువారు మనలో లేకపోలేదు. తర్కశాస్త్రము నోరు మూసినను హృదయమును మూయజాలదు. కావున కవి భవనాబలముచే తనకుఁగలుగు వివిధములగు శోకము, మోహము, అసూయ ద్వేషము, సంతోషము, ప్రణయము మొదలగు భావములనఁబడు చిత్తవికారముల మూలమున వర్ణింపవలసిన పదార్థముల సరూపమును నిర్ణయించి విగ్రహమును (ఏ విగ్రహమయినను సరే) సరళమగు భాషతోఁ దీర్చి యెదుర నిలిపినపుడు రసానుభవ సంస్కారము గల సహృదయుల కట్టి మనోవికారములే కలిగి అవి యెట్టివయినను శిల్పమందుఁగల యొకానొక యనిర్వచనీయ మహిమచే ఆనందముగాఁబరిణమించును. ఈ యర్థమందే ప్రకృతము రస పదమును నే నుపయోగించెదను అదే యిన్ని విధములని పలకపై సుద్దతో వ్రాసి చూప సాధ్యముకాదు. కవిత్వ సామాన్యమున కది ప్రాణము కవి దానిని దీర్చినెల్లెల్ల నందుకుఁదగిన మర్యాదఁ బొందును తక్కిన గుణములు, అలంకారములు, రీతులు, పాకములు మొదలగు వర్ణశబ్ద ధర్మములన్నియు నా భావ ధర్మమున కుపస్కారములుగాఁ గలవు. గాని తరువాతివి. వీనిని చక్కఁగా నిర్వహించుటచేగూడ నొక యానంద ముదయించును గాని అది రసముతోఁ దులఁ దూఁగదు వీనినిగూర్చిన యొండురెండు లోపములను గమనింపక పోవచ్చును; గాని మూలమగు రసమున కేమాత్రపు విఘ్నము గల్గినను రసికులు సహింపలేరు "

భావకళకు పట్టముగట్టినవారు శర్మగారు కట్టమంచి రామలింగారెడ్డిగారు కావ్యసరస్వతిని "భావాంబరవీథి విశ్రుత విహారిణి"గా దర్శించిరి. కాని యాస్వరూపమును కన్నులకు గట్టినట్లు చూపినవారు శర్మగారు. "సామాన్యముగా ఒక వస్తువునుగూర్చి తనకుఁగలుగు భావములను భాషమూలమున ఇతరుల మనసుకెక్కునట్లు వెలువఱుచుట కవిత్వ మనవచ్చు"నని తత్స్వరూపమును ముద్దుముద్దుగా స్పష్టపఱచిరి వారు. జ్ఞానము, అభిప్రాయము భావము— అనువానిలో కవితా సరస్వతికి ప్రాణప్రాయమయినది భావమని శర్మగారి చాటింపు ఇది నిజము. భావములేనిచోట తదభావమును కానరాకుండుటకు కవి చేయు కసరత్తు లెన్నో యున్నవని నిరూపించిరి మన కవులలో కొందఱు శర్మగారు వర్ణనీయ వస్తునియమమును తిరస్కరించిరి కవి కావ్యమును తక్కెడలోబెట్టి తూచి చూచునప్పు డహంకార త్యాగము ముఖ్యమను సత్యమును తెలుగువారికి నేర్పినదిగూడ శర్మగారే అహంకార విసర్జనము చేయలేకపోవుటచే నేడు విమర్శపేర తైతక్కలాడుదానిలో నెంతో ద్వేషము పేరుకొని పోయినది పరులతృప్తికొఱకుగాక, తన యాత్మను నమ్మి తీవ్రభావావేశముతో కవిత్వము చేయువా డుత్తమ కవి కాగలడని శర్మగారు ఋజువుచేసిరి తాతలు త్రవ్వి తలకెత్తిన యలంకార శాస్త్రమునకు దాసోహమ్మని, అన్యతృప్తికొఱకు కవితాగానము చేయువారు సంకేతమయమయిన చమత్కారమును సృష్టింపగలరు గాని రసము కేతామెత్తలేరని శర్మగారు పలుచోట్ల సోదాహరణముగా వివరించిరి వారి "రంగనాథ రామాయణము" వ్యాసము విమర్శకునకు చిత్తశుద్ధి యచంచలముగానున్నచో ఎట్టి విమర్శ బహిర్గతమగునో చూపినది రామలింగారెడ్డిగారిలో నున్న సాంఘిక సిద్ధాంత పక్షపాతమును తన విమర్శదరికి జేరనియ్యనివా రనంతకృష్ణ శర్మగారు. సందర్భము వచ్చినపుడు ఈ పక్షపాత దృష్టిని ఆత్మీయులయందు పాతుకొని పోయినదానిని వారు ఖండింపక విడిచి వెనుకంజవేసినది లేదు శర్మగారి యీ మూలతత్త్వమే వారిని హిమవచ్ఛృంగ సమానులుగా చేసినది

రామలింగారెడ్డిగారు అనంతకృష్ణశర్మగారు చేసిన విమర్శలవలన నొక కొన్ని ప్రామాణిక సిద్ధాంతము లేర్పడుచున్నవి కవిత్వము రసప్రధానము రసము భావసంబంధి కావున కవిత భావతీక్ష్ణతామయము. భావతీక్ష్ణతను వెలువరించుటకు కవి వలయు సమస్తాలంకార సామగ్రిని స్వేచ్ఛగా వాడు

కోమను కాని పొలకుపో పుట్టదు. ఏ యలంకార సామగ్రియు లేని భావము వెలువరింపు. సాధనమే ... సిద్ధ్యముగాదు. భావనాశక్తి లుప్తమై యలంకార శాస్త్రమును సంతృప్తి పరచు శుష్కకల్పనలు పూతమై యుగులుచున్న ఉత్తమ కవిత కాజాలదు. కావ్యము సజీవపాత్ర పోషణము సందర్భోచిత భాషాప్రయోగము చిత్తవిజ్ఞానము మున్నగు గుణరత్నములకే పేటికయని చాటుటయే వీరిరువురి కృషి తాత్పర్యము. వారు వ్రాసిన విమర్శ ఖండములలోని సర్వాభిప్రాయములు వరుస ప్రమాణము లనునంత దురభిమానము నాకు వారిపట్ల లేదు కాని కవి, కావ్యము కావ్యసామగ్రి యనువానిని గూర్చి వారు ప్రకటించిన సత్యములు కల కావ్యములనే నాటికి నేటికి ఎల్లరు కన్నుల కొత్తుకొనుచున్నారు. ఆ కవులే కవికుల గురువులయినవారు నాకు జోడుగా వీరిరువురు చేసిన విమర్శకు ఆధారభూత ...ములవి. సంస్కృతాంధ్ర భాషయందలి మహాకావ్యములు. ఆ కావ్యములు ...ంచి తదానందానుభవ సంస్కారమును విభజించి, కారణములు కనుగొని, వైయక్తికములైన యా కారణములకు విశ్వజనీనతా ముద్ర కల్పించుట రెడ్డి శర్మగారలు చేసిన ప్రయత్నముల సారము. కవి తనభావములకు విశ్వజనీనతా లక్షణములు లగించుట కలవనే మహాకవి యగును. విమర్శకుడు కూడ స్వానుభూతికి సార్వజనీనత సంస్కారము కల్గించినవాడే యుత్తమ విమర్శకు డగునని ఋజువుచేసిరి రెడ్డిగారు, శర్మగారు సాహిత్యమునకు దూరముగా నుండవలసిన సిద్ధాంతములను త్రికాలాబాధితములనుగా నమ్మి యా సిద్ధాంత మననముతో కలుషితమయిన మనస్సుతో కావ్యములు వతి రెడ్డిగారుగాని, శర్మగారుగాని విమర్శచేయ లేదు "తన" యను దాని ప్రాధాన్యము లేకపోవుటచేతనే వారి సిద్ధాంతములు సత్యములయినవి ... యుండుటచేతనే వారి తర్వాతవచ్చిన విమర్శ ద్వేషమయ మయినది దానిని వివరించుట తర్వాత.

5

కేవల మొక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతమును, భారతదేశ సాంఘిక పరిణామమునకు భిన్నమయినదానిని సర్వథా సర్వదా శిరసావహించి యాంధ్ర వాఙ్మయమునకు వెలకట్టుటకు ప్రయత్నముచేసినవారు సమసమాజవాదము (Communism) చేపట్టిన విమర్శకులు. ఏ దేశీయులైనను ఏ దేశీయులదైనను మానవ భవనమునకు జోహారు చేయవలసినదే తద్భావ సంచాలకులకు నివాళు లెత్తవలసినదే ఇందులో దోసగేమియు లేదు— సర్వ భావములు సమగ్రరూపములో ఎవరికి సాక్షాత్కరింపవు గనుక. కాని యొకానొక భావమును ఒకానొక దేశ సంస్కృతికి సమన్వయించునపుడు మునుముదట పరిశీలింపవలసినది ఆ దేశ సహజ సంస్కృతి పరిణామమును అంతేగాని విపరీతముగా నున్నప్పటికి ఏదో యొకవిధముగా ఆ భావమును ఆ సంస్కృతికి ముడిపెట్టుట తగదు. ఇదే మార్క్సిజమునకు వేద ప్రామాణ్యమును అంటగట్టినవారు చేసినపని. ఒక శతాబ్దమునకు పూర్వము పాశ్చాత్య దేశముల యందు పారిశ్రామిక విప్లవము సంభవించిన పిదప నుత్పన్న మయిన సాంఘిక రాజకీయ పరిస్థితులను సమీక్షచేసి యొక వినూతన సిద్ధాంతమునే సృష్టించిన ద్రష్ట, శకకర్త మార్క్సు. ఉత్పత్తి సాధనములు, ఆర్థికలాభము మున్నగునవి చరిత్రను నిర్ణయించునని ఆ శేముషీ సంపన్నుని తీర్పు. సంఘ పురోగమనము వర్గకలహము అవశ్యము సంభవించునని ఆయన ప్రకటించెను. ఆ సిద్ధాంతములను యథామూలముగా గ్రహించి భారతీయ సంస్కృతిని, చరిత్రను పరిశీలించినవారు మార్క్సిష్టులు డాంగే, కాంబీ, రాహుల్ సాంకృత్యాయన్ మొదలగువారి వ్రాతలలో ఈ పరిశీలనము మనకు కన్పించును. మానవ జీవనములో ఆర్థికదృష్టికి అత్యధిక ప్రాధాన్య మున్న మాట నిజము. కాని యదే మానవజీవనము గాదు. మానవజీవనము విభిన్న భావానుభవముల పేటిక. ఈ సత్యమునే ప్రాచీన భారతీయులు అన్నమయకోశము, ప్రాణమయకోశము, మనోమయకోశము విజ్ఞానమయకోశము, ఆనందమయకోశము అను పంచకోశ విభజనముచే చెప్పిరి. ఈ కోశముల సమాహారమే మానవుడు. అందుచే మానవుని కేవలము ఆర్థికమృగముగా భావించి, మానవ

జీవనమును అన్నమయ ప్రాణమయ కోశములకు కుదించి మనుష్యుడు సాధించిన సిద్ధులను తృణీకరించుట సరసపద్ధతి కానేకాదు. ఇది "బూర్జువా" బుద్ధితో వ్రాసిన మాటయుగాదు.

మార్క్సిజము ప్రతిపాదించు సిద్ధాంతముల నలంకార శాస్త్ర సత్యములుగా పరిగణించి సాహిత్యమును విమర్శింప బూనుటయే నవ సమాజ వాదుల వైలక్షణ్యము. గతితార్కిక భౌతికవాదప్రవీణులగువారు మానవునకే ప్రథమస్థాన మొసగుటలో వింతలేదు. సాహిత్యమును ప్రత్యేక తాత్త్విక ధారాకోశమునుండి పరిశీలించి విమర్శను ప్రభుసమ్మితముగా చేసిన కోవిదులు వీరు. ఈ విమర్శకులు సమాదరించిన రాజకీయ సిద్ధాంతముల వలె సాహిత్య సిద్ధాంతములుకూడ సంకుచితములయినవి. నవసమాజవాదము నన్నించినవారు సాహిత్యముగూడ తద్వాదానుయాయిగా నుండవలయునని శాసించిరి. అందువలన వీరొక గిరిగీసికొని దానిలోనే నాలుగుకంబాలాట యాడినారు. మార్క్సిజమును త్రికరణశుద్ధిగా విశ్వసించిన నవసమాజ వాదులకు ప్రాచీనతత్త్వమంతయు, ఉదాత్త సిద్ధాంతములన్నియు "బూజు పట్టిన పెట్టుబడిదారీ నాగరకత"లుగా గోచరించినవి. కావున ప్రాచీనమును దానిపయి ధ్వజమెత్తిన వారిలో కొందఱుమాత్రము నవసమాజవాదుల కాదర్శపురుషులైరి. తత్ఫలితముగా సాహిత్య ప్రపంచములో వీరికొక రత్న త్రయము కన్పడినది. గురజాడ, కందుకూరి, గిడుగు ఆ రత్నత్రయము. ఈ మువ్వురియందు నైతము ప్రాచీన సిద్ధాంత ఖండనము అనుదానిని మాత్రమే గ్రహించిరి గాని వారుచెప్పిన శేషసిద్ధాంతములనయిన ఎత్తుకొనలేదు నవసమాజవాదులు. అనగా ఆ మువ్వుర కృషిలో తమకు నచ్చినదాని నెక్కువగా మెచ్చుకొన్నా రన్నమాట. దీనిలో రెండు దోసగు లున్నట్లు కన్పట్టుచున్నది ఆ మువ్వురేకాక యితరులునైతము తెలుగులోగిటికి వెలుగు కూర్చి రన్న విషయము నవసమాజవాదులు విస్మరించిరి. ఆ మువ్వురి సమగ్రోప దేశమునకుకాక యేకదేశమునకు మాత్రమే మకుటమువెట్టిరి ఆయా రంగములలో పరిణామమును భజించినవారు గురజాడ, కందుకూరి, గిడుగు. వారు తెలుగువారి కెన్నో నీతులు నేర్పిరి. సత్యశోధకులయినవారు ఎవ్వరు ఆ మువ్వురి మాటలమేలిమి కియ్యకోలు చూపకుండ నుండరు. కాలానుకూలముగా మార్పులు చేసికొనుటయందే సిద్ధియున్నదన్నమాట యందఱెఱిగినదే. కాని యే కరుడుగట్టినతనమువలన మనము ప్రాచీన సిద్ధాంతములతో కయ్యము పొడుచుచున్నామో, యా కరుడుగట్టినతనమునకు నూతనభావ సంచాలకులు లోపడరాదు. నవసమాజవాదులు సాహిత్య ప్రపంచమున చేసిన సాధన యంతయు తానుపట్టిన కుందేటికి మూడేకాళ్లను వితండవాదుల కోవకు చెందినదే. ఒకచోట నున్నది మూఢవిశ్వాసమా? మఱొకచోటనున్నది మూఢవిశ్వాసము కాదా?

నవసమాజ వాదానుయాయులు చేసిన విమర్శకు ఆధారములయిన వాదములు రెండు మూడు కలవు. కళ యను దానికి దేశకాలావధులను తిరస్కరించు శీలము కలదను మాటను వీరు పెడచెవిని బెట్టుదురు. కవిలో ఉదాత్తమయిన భావయిత్రీశక్తి ప్రధాన మనియు, ఆ శక్తికి బాహ్యస్వరూప మొసగుటలో అతనికి విశేషములయిన కారయిత్రీ శక్తి కావలెననియు, నా బాహ్య స్వరూపము రమణీయముగా నుండుటకే యలంకార సామగ్రి వినియోగించుకొను చున్నాడనియు నను సిద్ధాంతములు వీరి వీనుల కెక్కవు. కవి కర్మరస ప్రధానమన్న సత్యము వీరికి ఏవగింపు కల్గించును. ఒక్కమాటలో చెప్పవలయునన్న సాహిత్యమునందు సౌందర్యము వీరికి గిట్టదు. ఎందువలన? మానవునిలో ఉన్న సౌందర్య మున్నగు నితరాంశముల కంటె కేవల మార్థిక దృష్టినే వీరు ప్రముఖముగా పూజించుటచేత దాపురించిన స్థితి యిది. రమణీయతా దోహదకారు లన్నియు "పెట్టుబడిదారీ నాగరకతకు" చెందినవని వీరి విశ్వాసము. సాహిత్యమునకు సాంఘిక ప్రయోజనము ప్రధానమని వీరి భావన. సాహిత్య ప్రయోజనములలో ఇది యొక ప్రయోజనము. ప్రాచీనులు "వ్యవహార విదే", "శివేత రక్షతయే" యని చెప్పుట యీ ప్రయోజనమును గుర్తించియే. సమాజము ననుసరించి సాహిత్యగతి యుండును. కాని యుత్తమ సాహిత్యమే యొక శతాబ్దమునకో గాక తరతరములకు ముందారి చూపు దివ్వెగా నుండును. అది దేశ కాలావధులను మించిన గుణము సంపాదించినది తనయందలి కావ్యత్వము వలన ఆ కావ్యత్వము ప్రతిష్ఠించుటకు కవి పాటుపడును. ఏ దేశ సాహిత్యమయిన, అది యేనాటి దయిన చదివి మన మానందము పొందుటకు సరసవేదిగా నుండునది యీ కావ్యత్వమే. ఎవరో దీనిని చెప్పనక్కరలేదు. మన సాహిత్య పఠనానుభవమే మనకీ యెఱుక నను కూర్చును. సాహిత్య మనగా హితము కలిగించున దని ప్రాచీనుల నిర్వచనము. నవ సమాజవాదు లిట్లందురు—నవ సమాజవాదమే హితకర మయినది. దానిని ప్రతిపాదించు సాహిత్యమే యుత్తమ సాహిత్యము. తద్భిన్న మయినది యే ధనికవాదమునకో, సామ్రాజ్యవాదమునకో చెందినది యగును సాహిత్యమును రాజకీయ సిద్ధాంత ప్రచార సాధనముగా చేసికొనుటచే ఈ సిద్ధాంతములు బయలుదేరినవి. నవ సమాజవాదులు ప్రచార సాహిత్యమునకు ఉత్తమ సాహిత్యమునకు భేదము గమనింపలేదు. వారి దృష్టిలో తమ రాజకీయ సిద్ధాంతమును ప్రచారము చేయునదే యుత్తమ సాహిత్యము. ప్రచార సాహిత్యమునకు ప్రయోజన మున్నది. దానిని ఎవరు కాదనరు. కాని తత్సాహిత్యము యొక్క యునికి అస్థిరము, లక్ష్యసిద్ధికి పిదప దాని కూరు పేరు నుండవు "మా కొద్దు ఈ తెల్ల దొరతనము" అను పాట కీనాడు ప్రయోజనము లేదు.

ఆంధ్ర రాష్ట్రోద్యమ కవితాశాఖ యున్నది. ఆంధ్ర రాష్ట్రము సిద్ధించి నప్పటికి మన మా కవితాశాఖ యందలి యొక కొన్ని కావ్యములను, ఆ కావ్యములలోని యొక కొన్ని పద్యములను మన మీనాడు చదివి యానందించుచున్నా మనగా దాని యర్థము ఆ కవితలో ఆంధ్ర రాష్ట్ర వాంఛతోపాటు కాలావధిని మించిన రమణీయతా ముద్ర యుండుటయే. "చేయెత్తి జైకొట్టు తెలుగోడా", "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" అను పాటలలో కావ్యత్వ ముండుటవలన అవి యీనాడు శ్రోతలను అలంకరించుచున్నవి. ఈ రమణీయ కల్పన మనునది మానవుడు సృష్ట్యాది నుండి సాధించిన శక్తులలో నొకటి దీనిని ఏ "పెట్టుబడిదారీ నాగరికత" యు ఒకరి నెత్తిపై రుద్దలేదు. వక్త తన యభిప్రాయమును శ్రోతృ హృదయముపై స్థిరముగా ముద్రవేయగోరును. ఆ ముద్ర వేయుటకు వలయు పరిష్కారమును అతడు వాంఛించును ఆ పరిష్కార మండలమే అలంకారాదుల రూపములో నుండును. ఈ నియమములను తిరస్కరించుట మానవ తత్త్వమునే తిరస్కరించుట.

"ప్రజాకవి" యెవరు? ఈ పద మీనా డెంతో అతివ్యాప్తి దోషమునకు గుఱి యయినది. గ్రామదేవతను గూర్చి, స్థల మాహాత్మ్యమును గూర్చి వ్రాసినవారు నైతము ప్రజాకవు లవుచున్న దినము లివి. నవ సమాజ వాదుల నిర్వచనము అవ్యాప్తిదోషమునకు బలి యయినది. ఎవరు తమ రాజకీయ సిద్ధాంతములను, తమ తాత్త్విక చింతనము గానము చేయుచున్నారో వారినే ప్రజాకవు లనుచున్నారు నవసమాజ వాదులు. గురజాడ అప్పారావు, శ్రీరంగము శ్రీనివాసరావు మాత్రము ప్రజాకవు లయినది తెల్లవారంద ఱెఱిగినదే. ప్రజా సాధారణములగు కష్టనిష్ఠురములను, ఆవేదనములను, ఆశయములను ఎఱింగించి కమ్మగా కైత వ్రాసినవారు ప్రజాకవులని యను కొనుట శ్రేయస్కరము. ఆంధ్రావళి రచించిన రాయప్రోలు రాష్ట్రగాన సర్వోదయ గానములు రచించిన తుమ్మల సీతారామమూర్తి, స్వప్నకథ కాందిశీకుడు మున్నగు కృతులను పాడిన జాషువా, గుడిగంటలు రచించిన కాటూరి వేంకటేశ్వరరావు, కృషీవలుడు రచించిన రామిరెడ్డి, క్షేత్రలక్ష్మి రచించిన యేటుకూరి వేంకట నర్సయ్య, ఇంకను త్రిపురనేని రామస్వామి చౌదరి, దాశరథి కృష్ణమాచార్యులు—వీరందఱు ప్రజాకవులు గారా? శ్రీ శ్రీ మున్నగు వారు రచించిన గేయములు "ప్రజాయుగము"నకు చెందిన "ప్రజా కవిత్వ"మైన, "తెలుగుతల్లి హృదయావేదన" లైన, "కొరడాదెబ్బ" లై "ప్రజా హృద

యాన్ని నూటిగా ప్రతిబింబించు "జాతీయ కర్తవ్యాన్ని ప్రబోధించు" రచనలు కానేల ? మిగిలినవారు వ్రాసినవి కాకపోవుటేమి ? ఇది యొక పరమ రహస్యము. "వేర్వేరు మార్గాలలో తీవిగా ప్రజల హృదయాలలోని ఉద్వేగాన్ని, విశ్వాసాన్ని చక్కగా" చిత్రించిన రచన లెన్నియో యున్నవి మఱి యీ క్రింది పద్యములు తుమ్మల సీతారామమూర్తి కాటూరి వేంకటేశ్వర రావుగారలు రచించినవి ప్రజాకవిత్వమునకు తార్కాణములు గావా ?

"ఏటికో దిక్కుమాలిన యీ జొహార్లు
దేనికో సిగ్గులేని యీ దేవురింపు
లేలొకో రాయబారముల్ బేల మొగము
లెందులకొ రాష్ట్ర లబ్ధికై యింత రగడ

ఎవ్వఁడా దాత మన రాష్ట్ర మిచ్చి పంప
వరములిడ నెవ్వఁడా లోకవల్లభుండు
యాచనాదైన్య మెఱుఁగని యాంధ్రజాతి
ఇంత దిగజాఱునే యెంత వింతవుట్టె.

ఎండమావుల వెంటఁ బర్వెత్తనేల
మేక మెడచంటిపాటి కీ మెప్పులేల ?
యరసి యాత్మావలోకన మాచరింపుఁ
డదిగో ! మన ముక్తి మన చేతియందె కలదు"

రాష్ట్రోపలబ్ధికై తెలుగువారు రాయబారము పోగా విఫలమైన నాటి వీ పద్యములు ఇట్టి పద్యములు రాష్ట్రగానోదయ గానములలో అనేకములు మఱి కాటూరివారు హరిజనుల దైన్యమును కన్నులకు గట్టినట్లుగా వర్ణించిరి

"చీకఁటి కొంపలో బ్రదుకు, చింకితలల్, మొయిఁగాటి పాత, పె
ల్లాఁకటి కింత సంకటియు, నంబలియున్, జవి కింత యుప్పుగల్
వేఁకటి కింత చప్పిడియు, వేఁకికిఁ బస్తులు నైన వీరిపై
నీ కరుణా కటాక్షరస నిస్సరణమ్ములు పొంగి పారుతన్.

తిన్నాఁడో పస్తులే యున్నాఁడో ముప్పొద్దు
గుడువఁబెట్టును నీకుఁ గడుపునిండ
కట్టెనో పైగోచి పెట్టెనో దువ్వలు
వలు తెచ్చి నీ కిచ్చుఁ దలకు మొలకు
నీరాడెనో ధూళి పొరాడెనొ సుగంధి
నీరమ్ములార్చు నిన్ రేపు మాపు
ఎండెనో తడిసెనో ఎండవానలు సోక
కుండ నీకిడు గుళ్ళు గోపురములు.

నేఁడు గాదుగదా యితం డూడిగమ్ము
నలుపు టొకనాఁడుఁ గోరిక దెలియ నడుగ
నడుగ వచ్చిన గుడి దూరి గడియవైచి
కూరుచుంటివి కొండెక్కి గొప్ప దొరవు.

కాటూరివారి తెలుఁగు పొలములను గూర్చి వేంకటేశ్వరస్వామి కీ విధముగా చెప్పినారు

వరడులు గంక గృధ్రములు వాయసముల్ చెరలాడు నిప్పుపై
కొఱవులు బావి శాకినులు గ్రుమ్మరు, నెత్తుటి వఱ్ఱులోడఁ గాఁ
బుఱియలు దేల మొండెములు ముక్కలు వెట్టగ వల్లకాళ్ళుగాఁ
బరగిన పంటచేలఁ బెనుపాపము పండెడు నిద్ర మేలుకో !

నేలపయిన్ జలమ్ములను నింగిదెసన్ బెడబొబ్బ వెట్టుచున్
గాలకరాళ వక్త్రము లకాల మహాశనిగోళపాతనా
భీలములై, జలద్వికృత వేషము లీ పెనుభూతముల్ పవల్
రే లొకమైఁ జరింప నిదురించెదవే పదిలమ్ముగా గుడిన్

కాళిరి దిక్కులందలమె, క్రవ్యభుజుల్ ప్రబలాట్టహాసపై
శావముఖుల్ పురమ్ములను గ్రామములందు కపాలహస్తులై
త్రావుచు నెత్తురుల్, వికట తాండవకేళి యొనర్తు, రిమ్మెయిన్
గోవెలలోనఁ గన్మొగిచి కూరుకు చెందకు మో జగత్పతీ !

నవసమాజవాదులు ప్రశంసింపదగిన కవికి ఈ క్రింది గుణము లుండవలయును. కవి ధనిక దరిద్ర భేదములు ఖండింపవలయును. రచన ఛందోబద్ధము కారాదు. ప్రాచీన సంస్కృతి ప్రశంస యుండరాదు. నవయుగ భావ పరిణామమూ కవితలో ప్రతిబింబింపవలయును. దేశి కవితా సంప్రదాయము లుండవలయును. ఏనాటి కానాడు ప్రజలు పొందు బాధలు వర్ణింపవలయును. ఈ తత్త్వమువంతయు శ్రీశ్రీగారు "శ్మశానాలవంటి నిఘంటువులు దాటి, వ్యాకరణాల సంకెళ్ళు విడిచి ఛందస్సుల సర్ప పరిష్వంగం వదలి, వడిగా వడివడిగా" "వెలుగుల రవ్వలజడిగా" "వాలో కదిలే నవ్యకవిత్వం కార్మికలోకపు కల్యాణానికి" అనుదానిలో నిమిడ్చిరి. ఆ కవి లక్ష్యమే నవసమాజ వాదానుయాయులగు విమర్శకులకు విమర్శనా సూత్రములను ప్రసాదించినది. ఆ విమర్శకు తాలిన వారు ప్రజాకవులు, తాళనివారు కాదు. రమణారెడ్డిగారు రచించిన "భువన ఘోష" యందలి "ఆంధ్రకవిత్వ చరిత్ర" "శ్రీ శ్రీ" అను కావ్యఖండములఁ బఠించిన ఈ విమర్శకుల అభిప్రాయములు స్పష్టమగును ప్రబంధ సాహిత్యమును వడదిట్టినవా రీ విమర్శకులు. కాని రామలింగారెడ్డిగా రిదివఱకే యాపని చేసిరి కావున నిక వీరిది పునరుక్తి దోషసహితమయినది. ఈ విమర్శకులు కావ్యవస్తువును గూర్చి నూతనముగా చెప్పిన దేమియులేదు. ప్రాచీనాలంకారికులకు సైతము వస్తువువట్ల "తిరస్కార పురస్కార భావములే లేవు ఆ వస్తువు ఏదయినను కవిచే భావ్యమానము కావలెననియే వారికోరిక" రచన ఛందోబద్ధమా ? కాదా ? యనునది శుష్కచర్చ కావలసినది రచనా గతమయిన భావతీవ్రత అది సందర్భోచితముగా శిల్పానురూపముగా ఛందోరూపము ధరించును "ఛందస్సునందు ముఖ్యముగా నుండు, ఉండవలసిన గుణము లయము లయమనఁగా ఇక్కడ క్లుప్తమైన కొలతగల యొక విధమగు శబ్దముల నడక దీనికి తక్కువ యేపదార్థముల సాహాయ్యమును లేకయే మనలను మఱపించు శక్తిగలదు. మనము ఏ పని చేయుచున్నను ఎక్కడనో యొకమూలలో వినవచ్చు మృదంగము తప్పెట మొదలగు వాద్యముల లయప్రకారము వ్రేళ్లయినను ఆడించక యుండలేము మనకన్న నాగరకత తక్కువగలవారు దానివెంట నిస్సంకోచముగా నాట్యమే చేయుదురు తీవ్రమయిన భావమునకు, దానిని వ్యంజించు భాషకు తోడుగా నిదియు చేవె వేని "చిచ్చునకుదోడు కరువవలివచ్చినట్లుకదా ! కావుననే కవిత్వముయొక్క పూర్ణఫలము పాటలందు, పద్యములందు లభించునంత వట్టి గద్యమందు లభింపదు. గద్యమందు కవిభావములు, కవిభాషయు నుండవచ్చునేకాని, వానిని విస్పష్టముగా చూపు పంజరముండదు" ఈ ఛందస్సులు మానవుడు సృష్టించుకొన్నవి— లయ వైవిధ్యమునుబట్టి ఉన్న ఛందస్సు అనభ్యుదయ హేతు వనుకొన్నప్పుడు నూతనమయినవానిని సృష్టించుకొనవచ్చును అభ్యుదయ కవులపేరు పెట్టుకొనలేదు కాని వారు రచించిన గేయములలో కావలసినంత లయ యున్నది. కొందఱీ గేయములను సైతము ప్రాచీన ఛందో వికారములుగా పేర్కొన్నారు. అది సరి. ఛందస్సును కాదన్నంత మాత్రాన కావన్నంత మాత్రాన కవిత్వమూరదు. దీనికి నవీనకవుల సృష్టియే తార్కాణము శ్రీ శ్రీ "మహాప్రస్థానం" "దేశ చరిత్రలు" గుండె కదిలించునట్టివి దానికి కారణ మందలి భావతీవ్రత, ఆ భావదీప్తత, భాష గజగమనము చాగించినవి నవీనకవులు కొందఱు రచించిన పద్యములున్నవి. వానిలో ఛందస్సున్నది కాని భావమల్పము. ఉన్నదియైన ఎరవుగా తెచ్చుకొన్నసొత్తు. ఛందస్సులో బిగించిన మాత్రమున లేనిసొగసు రాదు. ఉన్నసొగ సూడిపోదు. అన్నిటికన్న అన్యము భావనాశక్తి "వచ్చినవాఁడు ఫల్గుమఁ డవశ్యము గెల్తుమనంగరా" దని తిక్కన ఇందు అవశ్య మను పదము యతికొఱకు వచ్చినట్టిదని నవసమాజవాదము నచ్చిన యొక విమర్శకుని అభియోగము. ఈ యభియోగము నందలి సామంజస్యమును చాటవలసినవారు పెద్దలని వ్రాయుచున్నాఁడను.

తుమ్మల సీతారామమూర్తిగారు రచించిన అభ్యుదయ పద్యము లున్నవి. అవి ఛందస్సుతో కూడినవి ఛందస్సువలనే ఈ పద్యములకు వాటిల్లిన మహా నష్టము నిర్ణయింపగా విద్వాంసులయినవారు ప్రార్థితులు, చాలినవారును.

చీకటి బేరము లెందుకుఁ జేసిరో, అంచమును లేన్ని నెక్కితో
వాకున తెక్కరాని యులవాటు తెన్నిటికిన్ దెగించిరో
లేకులు, పాకలన్ గడపి లేపిరి మేడలు, చంద్రశాలకున్
ప్రాఁకిరి; కొయ్యమేకల నడిబాటల నెత్తి కెక్కెను పెచ్చరన్
మతముల నెత్తి, వితపరిపాలనములన్ వివరించి, కోవలన్
వెతకి, కులమ్ములం దడవి, వీథుల నూరు— పివాళ్లఁ జూపి, దు
ర్మతులగు వీరు లోకము సమాజముకమున్ గికురించి, వారికి
స్మృతిని గడించి, పక్షుల చెట్టుకు నావరు లేడు తక్కువా!

తొలుసంజఁ బుట్టు నాజ్ఞ లకు జై నీ దొంగి
మలుసంజ నసరకర్మంటు నలిపి
కులపోకములఁ దగులొక్కని శుంఠలను బీల్చి
యులత్తాల పదవిఁ గూర్చుండఁ బనిచి
అంచాలగద్దె కాసించి లోకులఁ గ్రుమ్ము
నధికారి పశువుల కచ్చుపోసి
చీకటి బేరములే స్పృష్టించి పేదనె
త్తురు పీల్చు తక్కసి నురకవిడిచి
పరువు దక్కించుకొన్నట్టి దొరతనంబు
లేదు భువనత్రయంబులో లేదు లేదు
చెప్పనేటికి నిజ్యాని శిష్ట్యఁ డయిన
మంత్రి ముంగడ ధర్మమర్మంబు లెత్తి.

ఇది యభ్యుదయ కవిత్వముగాక మరేమి? ఛందోరూపముతోలేని కొంత ఁడి యభ్యుదయ కవుల గేయములలో కవితాశక్తి లేదు రాజకీయము లున్నవి దేశికవితా సంప్రదాయములు కాపాడవలయునందురా? ఆ పని నిరాటంకముగా చేయవచ్చును గణ యతి ప్రాసలు లేనంత మాత్రమున దేశికవిత కాదు అవి యున్నను దేశికవిత సృష్టించినవారు తిక్కన, సారన ప్రభృతులు, దక్షిణాంధ్ర కవులు. ఎందరో శివకవులు, తాళ్లపాకవారి కీర్తనలలో, క్షేత్రయ్య పదములలో నెంతో దేశికవితయున్నది తెనుగుతోరక మెరిగి తెనుగు నుడికారపు పొంకము గుర్తించి, తెలుగు నుపయోగించుట దేశికవితక ప్రాణము ఆ ప్రాణములేదు కావుననే యభ్యుదయ కవుల కవితలో చాలా భాగము పేలవముగా నున్నది అదియున్నది గావుననే అప్పారావుగారి కవిత కొంచెమయినను నిలబడగల్గినది నవ నవాజవాదులు సిద్ధాంతములు చేసిరి కానియేమిలాభము? వానినితను కవితలో చూపు నేర్పు నేర్పువారికి లేకపోయిన. ఏలయన నితరులను నిందించుటకు కావలసిన మహోద్వేగముతో వారు నత మత ముబురి కె ని రమణారెడ్డిగారు "భువనఘోష"తో

"సాహిత్యం సాని అయింది కవులు తాబేదారులు
సాహిత్యం వృత్తి అయింది కవులంతా బికారులు
కవులు తాబేదారులు తెనుగుకై త తాబేలు"

అని యొక గొప్పసత్యమును చాటినారు. ఒకనాడు సాహిత్యము అలంకార శాస్త్ర సంకేతములకో, రాజులకో సానియయినది. జాంతవ శృంగారమునకు నిలయమయినది. ఉత్తమ కవితకు ప్రమాణముగా దాని నెవరు పేర్కొనలేదు అట్లు పేర్కొన్నవారిని మెచ్చి మేకతోలు కప్పినవారు లేరు. కాని యీనాడు సాహిత్యము రాజకీయములకు సానియయినది. సానియేకాదు కడసాని, గడసానియును నయినది, "శనము, పౌరుష పాటవంబును ఉప్పమైచను" కవిత నెవరు వ్రాసిన విమర్శింపవలసినదే. దాని కే యనుబంధ వాటంకిముగా నిల్వరాదు.

6

ఏ దేశమందయిన నూతన పరిణామములు చూచి తొందరపడువారు, అన్య తత్త్వతత్త్వాంశములను గమనింపక తమవే సత్యతత్త్వములని భావించి చిలికి నప్పువారుందురు. ఈ తత్త్వము వైయక్తిక పరిధి నతిక్రమింప నంత వఱకు నే ప్రమాదము లేదు. కాని యిది గృహావరణమును దాటి దేశముపై విఱుచుకొని పడినచో అరిష్టము వాటిల్లక తప్పదు. అందును హితము కలుగ జేయు సాహిత్యవీధికి తత్త్వ మెగ్రాకినచో శిక్షించునది ద్వేషముతప్ప మరొండు కానరాదు. ఇది సత్యమని ఋజువుచేసినది నవీన సాహితీ ప్రపంచమున సంప్రదాయాభిమానుల లోనర్చిన విమర్శ. ఈ విమర్శ సమకాలీనుల సాహిత్య సిద్ధాంతముల నెదుర్కొనుటలో ప్రాదుర్భవించి, కృత్రిమ సాహిత్య సిద్ధాంతములు చేయుటలో పర్యవసించినది. దీనిని వివరించుటకు ముందొక విషయము చెప్పవలయును సమసమాజవాదులకు, ఈ సంప్రదాయాభిమానులకు మూలతత్త్వమునం దే భేదము గానరాదు. ఇరుపక్షములవారు తాము చెప్పునదే పరమసత్యమని నమ్మినవారు. తాము విశ్వసించినదానికి భిన్నమయిన దెంత విలువ కలదయినను దానిని చెప్పువారిని ఈ ద్వివిధ మార్గానుయాయులు చెడదిట్టుదురు. ఒకరు ప్రతిపక్షులను తిరుగబెట్టుదురు. వేఱొకరు పర ప్రత్యయనేయబుద్ధులని సన్మానింతురు. తమకు తెలిసినదానికంటె ఇతరుల కెక్కువ తెలియుటకు వీలులేదనియు, అదే దైవనిర్ణయమనియు నను స్వాభిమానము చరమస్థాయి పొందినది యీ పక్షయుగములో. సత్యమునకుగాక, సమకాలీన పరిణామములకు, లౌకికములయిన యుగధర్మములకు కట్టుపడి సమత్వాణ్వాయుతములతో వీరు బంతులాట యాడిరి ఫలితము ఇరుదలల వారు గిఱులు గీసికొనుట. ఈ గిఱులలో చీకటులు పెరుగుచున్నప్పటికి, వాని కావల వెలుగు విరియుచున్నప్పటికి మొదటివే వెలుగులనియు, తరువాతవి చీకటులనియు నమ్ముమని లోకమున కుపదేశించిరి. కాదన్నవారి కంటికి పైత్య మెసరెగి ఎగదన్నినదనిరి. శారీరకముగా సాహిత్యవీథులలో సంచరించుచుండియు మానసికముగా వానికి దూరముయినవారికి సిద్ధాంతములు నిజమేమోయని భ్రమించిరి. భగవంతు డొకచోట నుండి, మఱొకచోట లేక యీ యాగడములను చూచుచు సహించినాడు కాదన్నచో ఆయనకే పాపముండదు.

సంప్రదాయాభిమానుల విమర్శ సమసామయిక సాహిత్య విమర్శకులను, కవులను తూర్పారబట్టుటతో ప్రారంభమైనది ఒకవంక భారతీయ సంస్కృతినే గ్రొచ్చి పాతవలయునను సమసమాజవాదము, వేఱొకవంక వైదిక ధర్మమును రాకొట్టు హేతువాదము, ఇంకొకవంక నాంగ్ల సాహిత్యాభిమానము వేఱొకవంక అరిషడ్వర్గ విజృంభణము విలయతాండవము చేయుచుండగా ఈ విమర్శ జన్మించినది. ప్రబంధ వాఙ్మయము క్షుద్రమను సిద్ధాంతమును ఎల్లరు వల్లెవేయుచున్నారు. కవిత్వమునకు పాండిత్యముతో పనిలేదని కొందఱు కేకిసలు కొట్టుచున్నారు సంస్కృతభాషా వ్యామోహము తగదని కొందఱు కూకలు పెట్టుచున్నారు. అనేక కారణములనుబట్టి పదవీ వైభవమును పొందిన వారు "ఇతనికంటె ఇతడు గొప్పకవి" యని బిభీషికలు కొట్టుచున్నారు ఇట్టి సమయమున సంప్రదాయాభిమానులు సర్వసిద్ధాంతములకు వ్యతిరేకముగా నిలిచి చట్టులను మోహరించిరి ప్రాచీనసాహిత్య శాస్త్రమును ప్రమాణముగా దీసికొని, దానికి వలసినదానికంటె నెక్కువ యథేచ్ఛముగ దిసం తులు కొట్టిరి. వీరిప్రకారము ఇతరులు పరవిషయకావ్యప్రియులు ప్రగల్భులు, బహుతర పరిభ్రాంతి సంమగ్న చేతస్కులు. ఇతరులభావముల చరమ దిశాంధ్యోద్ధతములు. తాము అన్యకృత కలుష నిష్కాసన పటుబుద్ధులు. అందుచే ఈ సంప్రదాయాభిమానుల విమర్శకు ప్రత్యేక లక్షణములు కొన్ని యేర్పడినవి ఈ విమర్శ కవుల కావ్య శిల్పసౌష్ఠవాదులకు సంబంధించిన సత్యము గాక, ఆ కవులు ఉత్తమకవులు కారన్న వారిసిద్ధాంత ఖండనములతో, తదితర సిద్ధాంత ఖండనముతో కూడినదిగా భాసించుచున్నది. ఎదుటనున్న కవి, కావ్యము గాక ఎక్కడో యున్న వ్యక్తి, యాతని సిద్ధాంతములు ముఖ్యములయినవి వీరికి కావుననే యీ సంప్రదాయాభిమానుల విమర్శలో అతిశయోక్తు లున్నంతగా కవి కావ్యగత శిల్పపరామర్శ కానరాలేదు. కవి కావ్య స్వభావముకంటె

విమర్శకుని వ్యక్తిత్వ మధికమయినది. అందుచేత ఈ లోటు కప్పిపుచ్చుకొనుటకు విమర్శ వ్యాఖ్యాత్వ మే ధానిష్టమను నొక విచిత్ర సిద్ధాంతము మొలకెత్తినది. ఎప్పుడైన విమర్శ వ్యాఖ్యాత్వ, మేధాసంపత్తిపయి ఆధారపడియుండును. కాని విమర్శకుని మేధాశక్తికంటె ముఖ్యమైనది. కవి కావ్యము. ఆ కావ్యగత ప్రకరణము. విమర్శనము సమర్ధనము గాదు. మఱి కవికావ్యగత శిల్ప సమీక్ష "ఇందులో ఈ పరమరహస్య మున్నది అది నీ బుద్ధి కందలేదేమో? నీ బుద్ధిలో ఏదో లోపమున్నది" యని యనుట విమర్శకుని తార్కిక శక్తికి, మేధాసంపత్తికి తార్కాణమగును. పురస్సిద్ధాంతములతో మనసు "కలుషీభూత" మయిన, దానివలన ఉత్పన్నమగు విమర్శయు అట్లేయగును. రామలింగారెడ్డిగారుకూడ నీ విధముగా కొంత విమర్శ వ్రాసిరి.

నన్నయను ప్రశంసించుటకు తిక్కన్నను తిట్టనక్కరలేదు తిక్కన్నను గద్దెనెక్కించుటకు నన్నయను చిన్నబుచ్చ నక్కరలేదు నన్నయ తిక్కనలకు ఏ పదవి దగ్గఱ కీచులాటరాలేదు తిక్కనయే నన్నయను "ఆంధ్ర కవిత్వ విశారదుండు" "విద్యాదయితుండు" "మహితాత్ముడు" అని ప్రశంసించినాడు. "తనకావించిన సృష్టి తక్కొరుల చేతంగా" దనునట్లుగా తిక్కన మహాభారతము రచించెనని యెఱ్ఱన చెప్పెను నన్నయగారి గొప్పదనము తిక్కనగారికి తెలియును తిక్కన కవితా కళను గుర్తించినవారు నాటికి నేటికి నెంతో మంది యున్నారు. కావున నన్నయను తిక్కనను తక్కువ చేయుదలచుకొన్నవారికి మహాతృప్తి కలుగునేమోకాని యా యిరువురికన్నెకు వాసికి ఏ కొఱతయు నుండదు. మనము బుద్ధిచేత నెంతయయిన కసరత్తు చేయువచ్చును. కాని యంతరాత్మను అణపజాలము. అది నిత్యము సత్యమునే చెప్పును దానిని విన్నవారు విందురు. వినని వారు వినరు అతడు నన్నయ కావచ్చు తిక్కన కావచ్చు. లేక కొమ్ములు తిరిగిన యింకొక కవిపుంగవుడు గావచ్చు మొమొటము వలదు. దోషము దోషమే. గుణము గుణమే ఔచిత్యవిషయమున క్షేమేంద్రుడు కాళిదాసునకే వంకపెట్టెను. నన్నయగారి కవిత్వములోగాని, తిక్కనగారి కైతలోగాని దోషములు దోషములుగా గుణములు గుణములుగా గ్రహించుట మేలు. త్తరము ఏకవికావ్యము నయినను పురస్సిద్ధాంతముల కవకాశమీక విమర్శింపవలయును "ఆ ఇంగ్లీషుచదువు మన కావ్యములను పాశ్చాత్య విమర్శ దృష్టితో నలవాటు చేసినది. పాశ్చాత్యవిమర్శ సూత్రములు పట్టించి దానికాగని కవిత కవితకానటు కవికానట్లు చెప్పింప జొచ్చినది మఱియును సూక్ష్మశబ్ద జ్ఞానములేని పలుమంది విమర్శకులై యున్న విషయమును సరిగా చూడక లేనిదానిని తమ మనస్సులలో కల్పించుకొని యిష్టము వచ్చిన చోటుల నధిక గుణారోపణచేయుచు నుండు చుండిరి." ఈ బాట పట్టినవా రెవరైనప్పటికి, వారు చేసిన విమర్శ పక్షపాత రహితమని యెవ్వరనరు

ప్రత్యేకముగా నొకకవిపై హద్దులేని వలపు పట్టినచో ఫలిత మాకవి కంటె గొప్పకవి మఱియొక డుండడనుట సంప్రదాయాభిమానుల విమర్శలో ఇదే జరిగినది. అట్లుకానినా ఈ క్రింది వాక్యముల కర్థమేమి? "నన్నయ్యగారు తనరచనలో భావి కవిలోకమున కుపదేశకముగా, మందప్రతిభులకు మార్గోపదేశకముగా తనదైన దివ్యమైన వస్తుధ్వని ప్రధాన భూతమయిన కావ్యరచనా మహాశిల్ప మార్గము నెఱుగని యెఱుగలేని యితరకవులు కతిపయ భావసంపన్నులు, పద్యరచనా శిల్పధురీణులు భిన్న సంస్కారవశమున లోకమునందు జనించుచునే యుందురు వారందఱకు తలాయొక మార్గము వేసి పోయెను. తరువాత వచ్చిన గొప్పకవులందఱే మార్గములు నన్నయ్యగారి యందు కన్పించుచునే యుండును" "ఈ రీతిగా ప్రసిద్ధులయిన సర్వకవులు నన్నయ్యగారిని సమృద్ధిగా జదివి తమకు సహజమైన శైలి నెన్నుకొని నేర్చుకొని తీర్చుకొనిరి తిక్కనగారి గడుసుమాటలలో సగానికి సగము నన్నయ్యగారి యొద్ద దెచ్చుకొన్నట్లుండును" " .. ఇట్టి పద్యములు హరవిలాస భీమఖండ రచనా చమత్కారమునకు ప్రాతిపదికలు మఱియు విజయవిలాసాదులయిన సుకుమార కావ్యములకు మార్గదర్శకమైన రచన.

వన్నె పీ నర్తనశాల లిందున్నవారు
వార యెరిగి చేయుదురు వివాహమనుచు
వనజనేత్ర కన్యాపురంబునకుఁ జనియె
నరిగె తన అత్తాగృహమున కర్జునుండు

విశ్వకర్మ యింద్రప్రస్థపురమును నిర్మించి పాండవుల కిచ్చెను. అచట నన్నయ్యగారు తొమ్మిది పద్యములు వ్రాసెను. ఇది ప్రబంధ కవులకెల్లరకు జేసిపెట్టిన మార్గము. "నన్నయ" బ్రహ్మ వదనావతీర్ణ కవితా లీలావతీ వల్లభుఁ"డని భావించుటయే యీ విమర్శకు మూలమని చెప్పవచ్చును. నే నాయనను తక్కువచేయుటలేదు. నన్నయ దేవయాని వివస్త్రయో, సవస్త్రయో చెప్పలేదు. అట్లు చెప్పకపోవుట ప్రకరణమునుబట్టి మహాదోషమే అనవచ్చును. తప్పు వెతకవలెనన్న సర్వమున కూహించు సామర్థ్యము కావలెనన్నచో చివర కూహాయే యుద్భవించునుగాని విమర్శ వెల్లడికాదు. కుమారాస్త్ర విద్యా ప్రదర్శనవేళ నన్నయ యర్జునుని గూర్చి యీ క్రిందివిధముగా జెప్పెను.

"నరు, నింద్రాత్మజు, నింద్రా
వరజసఖున్, వీరుఁ, బాండవప్రవరు, దను
ర్ధరుఁ జూచి, చూచు టెల్లం
బరమాద్భుత చిత్తులగుచు బలికిరి తమలోన్"

ఇచట "సఖున్" అనుదానికి "సముచ్" అను పాఠాంతరమున్నది. ఈ సందర్భమున అర్జునునకు ఇంద్రావరజసఖుడను విశేషణము వాడుట పొసగునా? యని యనవచ్చు. నరనారాయణులు కృష్ణార్జునులుగా జన్మించిరి గావున నన్నయ యీ విశేషణము నుపయోగించెనని చాటి దానిని యాయన లోకజ్ఞతకో, అనంతముఖ శిల్పదృష్టికో ముడిపెట్టవచ్చును. అదియు బహుచమత్కారమయముగా భాసించును. సమర్థించి కొనుట మొదలిడినచో ప్రకరణమును వదలి యెంతదూరమయిన పోగలము. చెప్పవచ్చిన దేమనగా దోషైక దృక్కులము కానట్లుగనే కేవలము గుణారోపణాలోలుపులము కారాదు. యాథార్థ్యము మనకు కావలయును. "కవిత్రయమును వారి గొప్పదనమేమున్నది? అంతయు వ్యాసభగవానుని సొమ్మే" యని యన్నచో ఎవ్వరు మాటాడలేరు. గుణము లారోపించుట కెంత యవకాశముండునో, తక్కువ చేయుట కంతే యవకాశముండును. రెండును సద్విమర్శలు గావు.

ప్రాచీనాంధ్ర సాహిత్యము పఠించుటకు ముందొక యర్హత సంపాదించుకొనవలయును, పూర్వ సూరిక్షుణ్ణ మార్గము తెలిసికొనవలయును. అలంకార శాస్త్ర రహస్యములను గ్రహింపవలయును. సంస్కృతాంధ్ర భాషా పాండిత్యము లుండవలయును. ఇట్టి యర్హతలులేనివో ప్రాచీన సాహితీ ప్రపంచమున నెగ్గలేము. విద్యానేన విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్ అను మాటయుండనే యున్నది. సంప్రదాయము నెఱుగుట ముఖ్యమే కాని అలంకారము శాస్త్రమను చట్రములో బిగించిన కవిత యంతయు మత్తమమనియు సాహిత్య సిద్ధాంతవేత్తల తృప్తికొఱకు వ్రాసినకవి మహాకవియనియు, ననుకొని సాహిత్యమును శాస్త్ర సులోచనములతో దర్శించుట పొరపాటు. సాహిత్య శాస్త్రము జనించినది సాహిత్యమునుండి. సాహిత్య మలంకార శాస్త్రానుగాని యయినచో నెట్టి నిర్జీవ గ్రంథములుప్పతిల్లునో! ప్రబంధ కవులు బుజువు చేసిరి. ప్రబంధములు అలంకారశాస్త్ర చోదితములైనను వానిలో రసానందము కల్గించుశక్తిగల వెన్నియున్నవి? వసుచరిత్ర, పిల్లవసుచరిత్రలున్నవి. వసుచరిత్రలో సర్వాలంకార శాస్త్ర నియమములు కొలువు దీర్చినవి కాని యా గ్రంథము రామరాజ భూషణుని పాండిత్యోహానై భవమును మెచ్చుకొనునట్లు చేయగలదేకాని పారవశ్యము కల్గింపగలదా?

"జాతికినెల్ల రాజ పదిచర్యయు గాలికి నెక్కుడన్నవి
ఖ్యాతియు రాఁ గురంగములు గట్టున నేమి తపంబొనర్చెనో
యాతత శృంగభార రహితాత్మ మహోముఖ కాంతతాప్తి నొ
ఖ్యా తనరారె నన్నియు దురంగములై తదభీష్ట సంపదన్"

అను వసుచరిత్ర పద్యము గణితమును, గుణితమును సాహిత్యముతో జోడించిన రామరాజ భూషణుని సామర్థ్యమును, దానివలన గల్గు చమత్కారమును చూపునుగాని యే రసమును జూపదు. పద్యపు టెత్తుగడ దింపుగడ యలంకార సామగ్రి మున్నగునవి బాగుగా నుండవచ్చును. కాని యది యంతయు రచనాకళకు చెందిన యింద్రజాలము. కంకంటి పాపరాజు నుత్తర రామాయణమున షష్ఠాశ్వాసమందు జలక్రీడాభివర్ణనవేళ "కలిగి జక్కువలు నీ వలిగుబ్బలకు మబ్బి, పఱతెంచెఁ బారువ వచ్చెనేమొ" యని మొదలుపెట్టి యైదు పద్యములలో రాముఁడు సఖీజనపరివృతయగు సీతతో బల్కెను. పద్యముల రచన మనోహరము. దింపుగడ, యెత్తుగడ బాగుగా నున్నవి కాని, సందర్భమునుబట్టి యవి తుచ్ఛములు. రచనాకళకంటె మిన్నగా పరవశింపజేయునది భావకళ యనుట సహృదయుల హృదయైకవేద్యము. భావమే రసావతారమునకు మాతృమూర్తి. రామరాజ భూషణుని యీ పై పద్యముకంటె ఈ క్రింది జాషువా పద్యము రసానందము కల్గింపదా?

"అతని జీవన సర్వస్వ మాహరించి
యమునగజ్జెలతల్లి జీవనము చేయుఁ
గసరి బుసకొట్టు వాతని గాలిసోక
నాల్గు పడగల పెంపొందు నాగరాజు"

సాహిత్య శాస్త్రమును ముందుంచుకొని వ్రాసిన భావనాశక్తి యెట్లు శూన్యమగునో, యట్లే లక్షణ శాస్త్రములను ముందుంచుకొని కావ్య విమర్శ ప్రారంభించిన సర్వము దోషమయముగా సిద్ధమగును. చిన్నయసూరికూడ "తుదకు లక్ష్య పరిజ్ఞానము చాలని లక్షణ పరిజ్ఞానమంత శ్లాఘ్యముకాదు..." అని చెప్పవలసిన వాడయ్యె. అలంకారశాస్త్ర మందెన్నో నియమములు, శబ్దార్థ దోషములు వాక్య దోషములు అనంతముఖములుగా చెప్పబడినవి. విమర్శ వ్రాయుటకు ముందు సాహిత్యగతిని కూలంకషముగా పరిశీలింప వలయును. సాహిత్యగతిని పరిశీలింపకుండ సాహిత్యశాస్త్రమును, లక్షణ గ్రంథములను యథాతథముగా కావ్యముల కన్వయించినచో విమర్శ దోషదర్శకము కాక తప్పదు.

"ఏక త్రైవాను రాగశ్చే త్తిర్యఙ్మ్లేచ్ఛగతోఽపివా
యోషితో బహుసక్తిశ్చే ద్రసాభాసస్త్రిధామతః"

నాయికా నాయకులలో నొక్కరికి మాత్రమే యనురాగమున్నను పశుపక్షి మ్లేచ్ఛగతమై (అనురాగము) యున్నను, బహునాయకానురాగ మున్నను దానిని రసాభాసమందురు. ఇట్లిది ముప్పిధములు. "ఈ శాసనము శిరసావహించినచో తిక్కనగారి కీచకవధ, పెద్దనగారి వరూధినీ ప్రవరాఖ్యుల వృత్తాంతము, సూరన్నగారి కలభాషిణీ గాథ రసాభాసకు నిలయములు. మఱి యవే సహృదయములను సమ్మోహపఱచుచున్నవే. ఇట ప్రమాణమేది? సహృదయ హృదయమా? అలంకార శాస్త్రమా? అంతేగాక శబ్దార్థ దోషాదులు సైతము సాహిత్య పరిణామమును బట్టి నిర్ణయింపదగినవే కాని శాస్త్రమును బట్టిగాదు. తిక్కనగారి ద్రౌపది "ఈ కంత కృపాహీనమతి యాతఁడు పొంచునె యన్నదమ్ములన్" అని పలుకును. ఆయనయే యొకచోట "ఘనంబున బొంగు విషాదరోషముల్" అని వ్రాసెను. కావ్యాలంకార చూడామణిలో నన్నకోట పెద్దన "తెలుఁగంచుం జెవిఁ బెట్టలేమి యుడుపందేఁ గల్గునే మంది ఉన్" అని చెప్పెను. "కంటికి నిద్రవచ్చునె? సుఖంబగునే రతికేళి జిహ్వకున్ వంటకమింపునే." యని శ్రీనాథుడు. "రతికేళి" తరువాత 'జిహ్వకున్' అని వాడుట యుచితముగా లేదు. అశ్లీలార్థ స్ఫోరకముగా ఈ పద్యమునకు అర్థముచెప్పు మాహా వైభవ మెందఱికో కలదు. శృంగితగలనాట లాలంకారికులు చెప్పుదోషములలో చేరును. దోషములు వెతుక మొదలిడినచో ఏ మహాకవి గ్రంథమందయిన ఎక్కడో యొకచోట అపార్థపదమో, శబ్దార్థదోషములో, వాక్యదోషమో, ప్రక్రమ భంగమో కన్పింపకమానవు. కవులుగూడ అవి జ్ఞానముగా ఈరీతిగా వ్రాయుదురు. కవులకు మెలకువ ఎంత యవసరమో, విమర్శ

కులకు అంతేయవసరము "..శాస్త్రముకూడ బహుముఖ మానసిక వ్యాపారవృక్షము నకుం జెందిన యొక బృహచ్ఛాఖ. రాక్షసునకు స్వర్గమందు స్థానములేనట్లే శాస్త్రమునకుం గూడ నీ రమ్య కవితోద్యానమున నడుగిడనిలేదు. విషయ సేకరణముగావించి సాధారణీకరించుట శాస్త్రవిధి. దాని దృష్టిలో సర్వము సమానము. దైవ సదృశుండగు మానవుండైనను, మత్కుణమైనను విత్తన మైనను, విరియైనను దాని దృష్టిలో నొక్కటియే "అని మహర్షి యర విందుఁడు ప్రవచించెను. మీమాంసకులకు, వైయాకరణులకు రసాస్వాదము శూన్యమని యానందవర్ధనాచార్యులవారనుటలో ఎంతో సత్యమున్నది "ఈ యభిప్రాయమునే తెలుపు ధర్మదత్తుని శ్లోకమును సాహిత్య దర్పణ కారుం డుదాహరించెను.

సవాసనానాం సభ్యానాం రసస్యాఽస్వాదనం భవేత్
నిర్వాస నాస్తు రంగాంతః కాష్ఠకుడ్యాశ్మ సన్నిభః

వాసనాసహితులగు సభ్యులకే రసాస్వాదము గలుగును వాసన లేని వారు నాటకాదులు చూచుచున్నను రసాస్వాదనమును జేయంజాలక రంగి మందున్న స్తంభములు, గోడలు, రాళ్లనువలె నుందురు" విద్వాంసులయిన వారికి శాస్త్రము నందున్న యభిరుచి కవితాశక్తి యుందుండదు రాళ్లపల్లి యనంతకృష్ణ శర్మగారిట్టివారినే "స్వయందాసు"లనిరి "ఏ కాలమందో ఏ కారణముచేతనో మనసున నిలిచిన సిద్ధాంతములను యుక్తమా ? కాదా ? యని చర్చింపక యవియే సత్యములనియు, తక్కినవి అసమంజసములనియు నిర్ణయించువారు వారు కవిత్వమందు దోషములు, గుణములు, అలంకారములు, రసములు, కథలు, పాత్రములు వర్ణనములు మొదలగున వన్నియు నిట్టి వనియు, ఇన్నియనియు నిస్సంశయముగా నేర్పఱచుకొనినవారు కావున ఆ నియమములను స్వల్పముగా మీఱియున్నను గ్రంథకర్త తలవంచుకొని దిద్దుకొనవలయును లేదా సభవిడిచి నిరాశయై పోవలయును ఇంతేకాని వీరొక మెట్టును క్రిందికి దిగరు; దిగుట శాస్త్ర ప్రకారము తప్పనిమాత్రమే కాదు దిగవలయునను అక్కరయే వారికి తోపదు."

7

కావ్యములు వ్రాయు కవులు, విమర్శించు విమర్శకులు కాక మఱొక తెగవారున్నారు వారు భావుకు లనబడువారు ఈ భావుకులలో ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్రత్యేక రాజకీయ సిద్ధాంతమో, మతమో, లేక యింకొక వాదమో, లేక వేఱొక నివాదమో యుండును. ఒకరి కాస్తిక్యము ప్రధానము. ఒకరికి హైందవమత పక్షపాతము, ఒకరికి బౌద్ధమత ద్వేషము, ఒకరికి కులాభి మానము ఒకరికి హేతువాదము ముఖ్యము ఈ రాగద్వేషములను మనసు పొర లలో దాచి, క్రుళ్లబెట్టి విమర్శకు కత్తులుమారి కవచములు ధరించుదురు. తనకు నచ్చినదానిని వ్రాయువాడు "మహా రచయిత అట్టివాడు వేయేండ్ల యీ లోపల పుట్టలేదు ఇంకముందు పుట్టునను ఆసయు సన్నగిల్లుచున్నది" అని యొకరందురు. తనకు నచ్చనిదానిని వ్రాయుకవి యెంతటివాడైనను "ఇతడు మహాకవిగాడు పూర్వకవులతో పోల్చిచూచిన ఇతడెంత ? నవయుగ భావము లితని కవితలో లేవేమి ?" యని యాసడింతురు. నేటి విమర్శలో కులద్వేషము, వ్యక్తిగత ద్వేషము బృహద్రూపములో సాక్షాత్కరించుటకు కారణ మీ భావుకుల విమర్శ విమర్శగా చలామణియగుట ఇట కావ్యము ప్రధా నముగాదు. మఱి ప్రధానము కవివ్యక్తిత్వము. అందుచేతనే యీ భావుకుల కొకకవి బ్రాహ్మణక్షత్రియవాది యగును. మఱొకకవి శూద్రదాసుడగును ఒకడు మహర్షియగును. మఱొకడు చార్వాకుడగును. ఒకడు సంప్రదాయ తీర్థుడగును. మఱొకడు అప్రాచ్యుడగును. ఎన్నిరంగుల సులోచనములు ! ఎంత ప్రగాఢ పరిశీలనము ! ఎన్నివదంతులు ! ఎంత యనుచిత విమర్శ ! పోనిండు. సర్వకవుల కావ్యములు చదివి హెచ్చుతగ్గులు నిర్ణయించుచున్నా రనుకొందుమా ? ఆ పద్ధతియు కానరాదు. ఇతరుల కావ్యములు చదువుటకు స్వకీయ సిద్ధాంత ప్రగాఢ విశ్వాసము, దానికి పైదోడపడగు అహంకారము దారిలో నిలుచును. ఎవరో యొకరు నచ్చుదురు అతడే మహాకవి అతడే దేవుడు. మిగిలినవారు కుకవులు లేక అకవులు పైశాసులు.

ఈ భిన్నభిన్నాభిరుచులుగల విమర్శకులు వేదికనెక్కి యుపన్యసించి విమర్శ వ్రాయుట మొదలిడిన తర్వాత ప్రక్రియకుగాక ప్రక్రియాకర్తకు ప్రాధాన్య మేర్పడినది. సమకాలీనులను విమర్శించునప్పు డీ గుణము బాగుగా బట్టబయలగునది. ఒక కవిని ప్రశంసింపవలయునన్న పదిమంది కవులపై దుమ్మెత్తి పోయవలయు నన్నమాత్రము శాస్త్రమయినది. తాను వ్రాయు నది యుదార దర్శనమున కొజ్జబంతియనియు, తన ప్రత్యర్థి వ్రాయునది ద్వేషమునకు దీపియనియు విమర్శకుడు భావించుచున్నాడు. విమర్శక ప్రతి విమర్శకు లిరువురు సత్యమును గూర్చియు, ఋషిత్వమునుగూర్చియు చెవులు చిల్లులుపడునట్లు, పత్రికల పుటలు నిండునట్లు అరచువారే గీకువారే. పఱి తప్పెవరిది ? "ఇదిగో వీరిది త"ప్పని యెవరయిన అన్నారో వానిని వినుచుట కెల్లరు మూగుదురు. ఎవరైన ఈ సాంప్రదాయములకు దూరముగా నున్నారో వారు బ్రాహ్మణులకో లేక శూద్రులకో లేక మఱొక యాకాశరామన్నకో భయపడునని యీ విశాల దృష్టిగలవారు కనక తప్పెటలు వాయింతురు. వీరకాహళ లూదుదురు. ఏ పత్రికాధిపతి యయిన వీరి బ్రదుకు బండారమును బట్ట బయలుచేయు అలీన విధానము నాశ్రయించి విమర్శ ప్రతివిమర్శల ప్రకటించెనా ? యిక చూడు డెంత పైశాచిక తాండవము ప్రారంభమగునో. విశ్వనాథవారిపయి విమర్శ విజృంభించినపుడు ఆంధ్రపత్రిక సంపాదకులకీ యను భవము కలిగినదని వినికిడి ఆంధ్రపత్రికా సంపాదకు లీరీతిగా వ్రాసిరి "కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారికి పండిత కొత్త సత్యనారాయణ చౌదరి గారికి నడుస్తూన్న వివాదంతో అనేకమంది సాహిత్యాభిమానులుగూడా కలుగజేసుకొని తమ యభిప్రాయాలను తెలియజేస్తున్నారు. అయితే కొంత మంది అటు విశ్వనాథవారినీగాక, ఇటు కొత్తవారినీకాక మధ్య అభిప్రాయము లను తెలిపినవారిని విమర్శిస్తున్నారు దీనితో విశ్వనాథవారు ఆంధ్రమహాసభ సన్మాన సందర్భంలో చెప్పిన అంశాలు, వాటికి కొత్తవారిచ్చిన సమాధానంలోని అంశాలు మరుగున పడిపోయి, మధ్యవారి అభిప్రాయాలను గురించి వివాదాలు పెరిగే ప్రమాదం వచ్చింది. అదిరాకుండా చూడవలెనని రచయితలకు మనవి. అంతేగాకుండా పూర్వ విషయాలను తేవద్దని మనవి కొందఱు బహిరంగ లేఖ లను, అలాటి ధోరణిలో రచనలు 70, 80 పేజీలవఱకు ఉన్న వ్యాసాలను పంపుతున్నారు ఇలాంటివి ప్రకటింప సాధ్యముకాదు. మఱొకవిషయం. భారతి స్థాయి పడిపోయిందని కవిసమ్రాట్‌గా రన్నారు. వానికి తమతమ వ్యాసాలతో నిరసన తెలుపుతూ చాలామంది వ్రాస్తున్నారు. కవిసామ్రాట్‌గారు బహిరంగ సభలో అన్నారు అనేకమంది తమకు రుచింపకపోని రచనలు ప్రకటించి నపుడు, తమని ప్రకటింపనపుడూ ఉచ్చరింపరాని మాటలతో ఉత్తరాలు వ్రాస్తూ ఉంటారు ఈ సందర్భంలోనూ చాలామంది అలా వ్రాశారు. ఇది పత్రికలవారికి నిత్యానుభవం కాబట్టి ఈ విషయం చర్చించకుండా ఉంటే స్థలం కలిసివస్తుంది భారతిస్థాయి ఒకరనటంమూలాన తగ్గదు. హెచ్చదు. దానిస్థాయి దానికుంటూనే ఉంటుంది. తిట్టేవారిస్థాయిమాత్రం వెల్లడి అవుతుంది"

ఇప్పటి విమర్శకు మూల కారణ మొకటి కప్పడుచున్నది అది సంప్ర దాయముపేర, నవయుగ చైతన్యముపేర కులాధిక్యము కాపాడుకొనవలయు నను వాంఛతో ఆయాసాహిత్య ప్రక్రియలు రచించుట. "కవిత కత్తివంటిది చంప గలదు. బ్రతికింపం గలదు మనుష్యులనది దేవతలుగా సంస్కరింపం గలదు. రాక్షసులనుజేసి పడద్రోయుగలదు. మనుష్యజాతిలో సౌహార్దము భక్తి, త్యాగము, సత్యప్రీతి ధర్మదృష్టి, ఆత్మసంయమము, సౌందర్య పారవశ్యము— ఇత్యాది మహాగుణము లిప్పటికిని నిలిచి యోగక్షేమసాధనములై యుండుటకు గంభీరభావములు, విశాల దృష్టియుం గల మహాకవుల కావ్య ములే మూలాధారములు, మీఁది కవచములు. కవి ప్రశాంతుడై, దాంతుడై ఋషితుల్యుడైనప్పుడు తప్ప అట్టి మహాకావ్యము రచింపలేడు. ఆ సంస్కా రము లేనివాడు తలలోని క్రుళ్లంతయు వెడలంగ్రక్కి తన్ను, ఇతరులను మైల పఱచునంతే "యని అనంత కృష్ణశర్మగారన్నారు ఈ ఇతరులను మైలం పఱచిన, క్రోధము కలిగించిన సాంఘిక సిద్ధాంత సాహిత్యము నవీనాంధ్ర

భాషలో కావలసినంత యున్నది. ఈ సాహిత్యములో కులాభిమానము, ద్వేష మున్నంతగా రసములేదు. సజీవపాత్రలు లేవు చిత్తవిజ్ఞానములేదు మానసిక దౌర్బల్యము కలవారికీ సాహిత్యము నూనె గారెలవలె నుండును. మత ద్వేషము పొడుముట్టిన పాల్కురికి సోమనాథునకు, కులవికారము గూడుగట్టిన యీ రచయితలకు భేదములేదు. ఇంకొక విచిత్రమున్నది. తన రచనము భారతీయ సంస్కృతికో, నవయుగ చైతన్యమునకో మణిదర్పణములని యీ రచయితల చాటింపు. ఇదియొక బూటకము. ఇదియొక బూకరింపు. ఈ కులద్వేషాగ్నిని రాజబెట్టు సాహిత్యము భారతీయ సంప్రదాయమునకు నవయుగ చైతన్యమునకు నిజముగా ప్రతిబింబమే యయినచో, ఆ సంప్ర దాయమును, ఈ చైతన్యము ఎంత తొందరగా పూడ్చిపెట్టిన అంత మంచిది. సాహిత్యము తత్త్వోపదేశ ప్రధానముగాదు. అట్లయినదానికీ వేదాంతమునకు భేదముండదు. సాహిత్యప్రయోజన మానందము. అది, సంప్రదాయ మొకటి గాదు. కులాభిమానములేని వారెవరు ? దానినిబట్టి యితర కులములను చమత్కార మయముగా కించపఱుప నక్కరలేదు. పూర్వసంఘము వేఱు. ఈ నాటి సంఘము వేఱు తద్ధినములు నేడు రావు సర్వకులముల సౌభాగ్యమునకు పాటుపడువాడే ఋషియగును. ఈ రహస్యము గమనింపక యితరకులములను తిట్టిన లాభమేమియులేదు. ఎవరికులము వారికే గొప్పగా నుండును. సాహిత్యమునందు కులాధిక్యము విధిగా విస్తరింపరాదు. కాని నేడు జరుగుచున్నదదే. అందుచేతనే నవీనులు అట్టుపెట్టిన యమ్మకు "అట్టున్నర"— కాదు రెండట్టులు—పెట్టుచున్నారు. ఇదే నేడు సాహిత్యలోకము నందు విజృంభించు "మహామారి". దీనిముందు ప్రక్రియ యదృశ్య మగుటలో వింతయేమి ?

నవీన విమర్శకులలో మరొక వర్గమున్నది వీరాయాకవుల "మురా" లనబడుదురు. ఇప్పటి కవులలో లౌకిక విషయములను బట్టి యంతర్వైరము లున్నమాట నిజము. ఈ వైరములను కవులకే వదలిపెట్టినచో బాగుగా నుండును. కాని యది జరుగదు. దానిని పెంపొందింపజేయువారే యెక్కువ. ఈ విపరీతదృష్టి గుండె గూడులలో నెలవు చేసుకొనగా బయలుదేరిన ఖండనము లన్నియు మోసమునకు ముయ్యేల గుట్టులయినవి తాను విరోధిగా భావించు వాని కావ్యము పరామర్శింప చిన్నయసూరి బాలవ్యాకరణము, అలంకార శాస్త్రము ప్రమాణము, తన యిష్టుడగువాడు రచించిన కావ్యములోని తప్పులను బండ్లకెత్తునపుడు ప్రాచీనాంధ్ర కవి ప్రయోగములు ప్రమాణ ములు. ఒకచోట "చేతురు" అసాధువు. ఏల ? బాలవ్యాకరణ మంగీకరింపలేదు. వేఱొకచోట "చేతురు" సాధువు. ఏల ? పూర్వ కావ్యప్రయోగములున్నవి. ఈ విమర్శకు మూలము స్వాభిమానము. పాతుకొని పోయినకిగ్గాడి నమ్మిక. సుందరి

"శోకరూపిణి యైన యశోధరాంబ
కీతఱిన్ దోడికోడల నైతి నిజము
శాక్యకులమును మెట్టిన సతులకెల్ల
భర్తృ విరహమె నోములఫలము దేవ!

అని యున్నవు దుత్తమ నాయిక కాలేదు. రామాయణ కల్పవృక్ష మందలి జానకిమాట లివి :—

ఈ యన్యాయము వింత చేసినను భూమీశుండు మీరేల యి
ట్లే యున్నారలు ? లక్ష్మణుం డయినమున్ లేడా ? భవచ్ఛాప శి
క్షా యోగ్యంబుగ నెల్లధాత్రి గెలువంగాలేరొ ? యూహింప లే
దా యారీతిగ ? నెట్టులోర్వగలరో ! యాశ్చర్య మేపారెడిన్.

ఇచట మిథిలేశతనయ యే తీరుపుగత్తె కోవకు చెందినదో నిర్ణయించు భారము ప్రాజ్ఞులదే.

ఇంక కొందఱున్నారు. వీరు కావ్యమును పఠించి చేయు విమర్శ బహు విచిత్రము. వీరికి కావ్యగత సౌందర్యముకంటె శాబ్దిక పరావిమర్శ ముఖ్యము. నిజముగా వీరి చిత్తశుద్ధిని శంకించుట దోషమే యగును. కాని వారు విమ ర్శించిన విధానముమాత్ర ముచితముగా లేదనుటకే యీ రీతిగా వ్రాయవల వలసి వచ్చినది. "ఈ కవి యీ కావ్యమునుండి యీ మాట తీసికొనెను. ఈ కావ్యమునుండి యామాట తీసికొనెను. ఆ మాట యీ కవిది. ఈ మాట యాకవిది" యని వీరి విమర్శ. సమకాలీనుల కావ్యమునుండి గూడ మాటలు తీసికొన్నట్లు వీరు వ్రాయుదురు. ఈ వ్రాత ప్రశస్తముగాదని మనవి. కారణము లివి. కేవలము మాటలను తీసికొన్నచో ఆంధ్రభాషయందలి యే కవియు స్వతంత్రుడుగా కన్పట్టడు. నన్నయ "నిండుమనంబు నవ్యనీత సమాన" మని వ్రాసె. రామరాజ భూషణుడు "నిండు మనంబునందన మనీషిలమెల్ల ఘటింప వచ్చు"నని వ్రాసె. రామరాజ భూషణుఁడు "నిండుమనంబు" నన్నయ నుండి తీసికొనె నన్నమాట. "ఘనమైన రారాపు చనుదోయి రాయిడి" యని కాశీ ఖండమున శ్రీనాథుడు. "ఘనమైన రారాపు చనుదోయిరాయిడి" యని మనుచరిత్రలో పెద్దన. రచనాకళలో, భావకళలో పోతన నాచన సోమనకు, పెద్దన శ్రీనాథునకు ఋణపడినవారే. పెద్దన "ఉరగ ఘూత్కార" యని వ్రాయగా విశ్వనాథవారు రామాయణ కల్పవృక్షమున "ఉరగ ఘూత్కార" యని వాడిరి. సమాసములు, భావములు ఇరువురు కవులలో సమానముగా నున్నప్పుడు చూపిన దోసముకాదు. అలంకారికులు కూడ సంవాదములను గూర్చి చెప్పిరి. కాని యేకపదమును జూపి "ఇది యీ కవివాడెను. లేక యీ గ్రంథమునుండి తీసికొనబడె"నని యనుట యుచితముగాదు. ఒక కవికి రావలసిన కీర్తిని మఱొక కవికి దక్కింపవలయునని నా తలంపుగాదు. భాషయందలి పదములను, పద బంధములను ఏ కవియైన నెప్పుడైన వాడును. ఏ కవియైన భావమును సుస్పష్ట ముగా చెప్పుటకు నూతన పదబంధములను నిర్మించుటయో, యితర భాషల నుండి, యితర కవులనుండి, తీసికొనుటయో సంభవింపకతప్పదు. ఇక్కడనే కవి స్వాతంత్ర్యము, ప్రతిభ మనకు తెలియును. తిక్కనవాడిన "రక్కసతాల్మి" "రక్కెనమాటలు" "మెత్తనిపులి" యనునవి, శ్రీనాథుడు వాడిన "జనిధాత్వ ర్థము" "పదవీ నదవీయసి" యనునవి యీ కుదురునకు చెందినవే. వాని నితరులు వాడినచో వారాకవులకు అప్పుపడిరనియే యర్థము ఎవరికెంత యప్పుపడిరని లెక్కకట్టుట కేకపదములు సాయము చేయవని సారాంశము.

8

పాశ్చాత్య సాహిత్యము పఠించిన తరువాత కొంతకాలము నఱకు పఠితలకు ప్రాచీనాంధ్ర సాహిత్యముపై రోయింపు కల్గింది. పాశ్చాత్య విమర్శనా సూత్రములను తీసికొనివచ్చి యాంధ్ర సాహిత్యమును కొలిచిరి. ఈ కొలుచుటలో ఫలితములు తార్మారయినవి. వీరు జీవనోపాధికై యాంగ్ల భాష నభ్యసించిరేకాని సంప్రదాయములను చాటు సంస్కృత సాహిత్యమును కావలసినంతగా పఠింపలేదు. అందుచే పరంపరాగతములగు సాహిత్య సిద్ధాంత ములు వారిచూపుల కందలేదు. ఒకవైపున నీ యజ్ఞానము! రెండవవైపున వినూత్న విమర్శనా సూత్రములు! తత్ఫలితముగా వీరుక్కిరిబిక్కిరియై యాంధ్రసాహిత్యమునే నిందించిరి. కాని యీ పద్ధతి రామరామ తనగోతిని తానే త్రవ్వుకొనినది. పాశ్చాత్య విమర్శవలన చారిత్రక విమర్శ యను నొక వినూత్న సూత్ర మవతరించినది. ఈ కవిజనించిన సంఘమెట్టిది ? అతనిపై సంఘము ప్రభావమెట్టిది ? ఏ పరిస్థితులలో నీ కావ్యము ప్రభవించినది ? మున్నగున వన్నియు చారిత్రక విమర్శకు చెందును. వీనికి సమాధానములు చెప్పవలయు నన్న కవిజీవనము తెలియవలయును. కాని మనకవుల జీవనములు మనకేమియు తెలియవు. రసదృష్టికలిగి కావ్యములు వ్రాయువారికి తనజీవనము చాటు కొనవలసిన పనియుండదు. ఐనప్పటికి కొందఱు విమర్శ కులు కావ్యాంత సాక్ష్యమునుబట్టి విమర్శను ప్రారంభించినది. దీనివలన నొక కొన్నిచోట్ల సత్యము సాక్షాత్కరించుటయు, మఱి కొన్నిచోట్ల అతిశయో క్తులు, అసత్యములు తాండవించుటయు తప్పలేదు. ఆంగ్ల విమర్శవలన మఱొక సూత్రము రూపొందినది. ఆవేశప్రధానమగు కవితయంతయు ఉత్తమము మాత్రమే యిది. వింఛెస్టర్ కావ్యహేతువులు నాలుగని చెప్పెను.


VISIT HANOVER........
the platform of International Trade
Groups exhibited include
Mechanical & Electrical Engineering, Iron and Steel, Non Ferrous Metals, Chemicals and Plastics, Rubber, Building materials, Precision Mechanics and Tools, Optics, Office Equipment, China, Ceramics, Glassware, Clocks, and Watches, Jewellery, Hardware and Cutlery, Handicrafts, Gift Articles— and many others
GERMAN INDUSTRIES FAIR
Hanover . West Germany
28TH APRIL—7TH MAY 1963
Light & Heavy Industries Combined
For full particulars and entrance tickets, contact the Official Representatives in India
Ajanta Advertising
Lakshmi Bldg Sir P M. Road, Bombay 1
24, Park Street, Calcutta 16
35, Mount Road, Madras 2.
GIF/63-1

అవిరసభావము (Emotion), భావన (Imagination) విజ్ఞానము లేక బుద్ధిసంపద (Thought or Intellect) ఆకృతి (Form) ఇవి యాలంకారికులు చెప్పిన ప్రతిభావ్యుత్పత్తులే. వీనిలో రసభావమున కిచ్చినంత పరిగణము వేనికి నీలేదు మొదటనే పాండిత్యము పనికిరాదను సిద్ధాంతమును చేసికొన్నారు కావున కావ్యమునందు శిల్పానుకూలముగా భాషయుండు నన్న రహస్యమును మఱచిరి వీరు. కవిత్వము ప్రచారపరము కావలయు నను కొన్నారు కావున విజ్ఞానమునకు లేక బుద్ధి సంపదకు చోటులేకపోయినది. అఖండ భావధార ననుభవించు నేకాగ్రతయుగుపరిస్థితులను౽ట్టి కావ్యమయినది. గావున భావనపై నయి మెఱుగులతో రవాళించినది. ఆకృతిని గూర్చి యాలోచించుట యనాగరకతమయినది. ఇక మిగిలినది రసభావము పోను పోను రసభావము నావేశమునకు పర్యాయపదములుగా గ్రహించి దానిని నాడ కుపోద్రేకస్థాయికిదింపి కోపముతో అయినవారిని కానివారిని దూషించిన కవిత యంతయు నుత్తమమన్నారు మనవారు. పాశ్చాత్య విమర్శనా సూత్రముల ప్రమాణముగా గొనుటయే తప్పు. మన సాహిత్య సిద్ధాంతముల ప్రకారము పాశ్చాత్య లవేకులు వ్రాసిన గ్రంథములు లథమ గ్రంథములగును ఇట్లనుట వారికి కోపమురాదా ? వారికి కోపమువచ్చిన మనవారోర్చుకొందురా ? ఏ కావ్యము నయినను నిష్కళంక హృదయముతో పఠింపవలయును. అది ప్రాచీనమయినచో విధిగా అలంకార శాస్త్ర సహాయము పొందవలయును. కావ్యమును యథాతథముగా స్వీకరించి, క్షోదక్షమముగా పరిశీలించి, పిదప తన యనుభూతిని వివరించిన సద్విమర్శ జనించును. 'ఈ మార్గముకాక యితర మార్గముల నవలంబించినచో సాహిత్యములో సంబంధములేని వానిని సమాదరింపక తప్పదు. పతనముగాకను దప్పదు

పింగళి లక్ష్మీకాంతముగారు ఎఱ్ఱన్న పోమనల కవితా కళాతులనాత్మక పరిశీలనమునకు ముందు "ఒకయెడ నొకరి పద్యము, ఇంకొక యెడ ఇంకొకరి పద్యము మేల్తరముగా నుండును. కావున ఆ ప్రమాణమే పనికిరాదు. కవితా సృష్టికి మూలభూతమగు కర్తృమనోధర్మము, చిత్త సంస్కారము లోనగు ప్రమాణముల పురస్కరించుకొని విమర్శించినచో సారభూతమయిన నిర్ణయము తేలు, నని యన్నారు. ఇది యెంతయు సత్యము. కర్తృ మనోధర్మము, చిత్త సంస్కారము మున్నగు ముఖ్యాంశములను భారతీయ సాహిత్య శాస్త్ర గ్రంథము లుజ్జ్వలముగా వర్ణించినవి. ఆ విషయములే వాని కీనాటికీ పెద్ద లేకను నొసగినది. కవి ఋషి వంటివాడు కానిచో కావ్యము వ్రాయజాలడు. ఋషికి దర్శనశక్తి కలదు. దర్శనమనగా వస్తువుల ధర్మాంశములను ఎఱుగుట. అందులకు సాయపడునది ప్రతిభ. "ప్రజ్ఞా అపూర్వవస్తు నిర్మాణక్షమా" "ప్రజ్ఞా నవనవోన్మేషశాలినీ ప్రతిభామతా" యని యాలంకారికు లన్నారు. నవీనులు ప్రతిభనే భావనాశక్తి యనిరి. కవికి కేవల ప్రతిభ చాలదు. వ్యుత్పత్త్యభ్యాసములు వలయును. వ్యుత్పత్తి యనగా పాండిత్యము లోకజ్ఞానమును. "శక్తి, లోకశాస్త్ర కావ్యాద్యవేక్షణము వలనఁ గలిగిన నైపుణ్యము పెద్దల శిక్షను బొంది తదనుకూలముగా నభ్యాస మొనర్చుట అను మూడును గలిపి కావ్యహేతువులు". ఈ పై వాక్యములు కవిపట్ల ఎట్లు చెల్లునో విమర్శకుని పట్లకూడ అట్లే చెల్లును. వీనిలో ఏ యొకటి లుప్తమయిన ఆ విమర్శకుని వివేచనము బరువుగా నుండును.

ఈ వ్యాసమున కిక స్వస్తి చెప్పవలయును. బహుపురస్సిద్ధాంతములతో ఈ నాడు విమర్శ ప్రాదుర్భవించుచున్నది. అది తగదని వ్యాసము చదివినవారికి తెలియును. విమర్శకునకు ప్రధానమయినది సహృదయత. అభినవ గుప్తపాదులవారు సహృదయుని ఇట్లు చూపిరి. "యేషాం కావ్యానుశీలనవశాత్ విశదీభూతే మనోముకురే వర్ణనీయ తన్మయీ భవన యోగ్యతాతే హృదయ సంవాద భాజః" శ్రవ్య కావ్యములను పరిశీలించుట వలన హృదయము బాహ్య విషయ జ్ఞానమునుండి ముక్తమై శుద్ధమగు నద్దమువలె భాసిల్లును. అప్పుడా కావ్యమున వర్ణితములయిన విభావాదులు సూటిగా నందుఁ బ్రతిఫలించును. వానితో నప్పుడా సహృదయునకుఁ గావ్యగత నాయకాదులతోఁ దన్మయత్వము (అభేద ప్రతిపత్తి) కలుగును. అట్టివారే సహృదయులు. భట్టతౌతుండు తన కావ్య కౌతుకమున నీ క్రింది సిద్ధాంతమును దెలిపినట్లు కాణే పండితుడు తెలిపెను.

"Another doctrine that he held was that the poet, the hero (of a poem) and the (smy pathetic) reader pass through the experience."

నాయకస్య కవేః శ్రోతుః సమానో నుభవస్తతః". కావ్యమును విమర్శించు నపుడు మనతో నెందఱో బాహ్య విషయజ్ఞానమునుండి విముక్తి పొందరైరి. మనమొక సంధియుగములో నున్నారము. ఇందు మంచి సెబ్బరలు చెలఱేగుచున్నవి మంచితనము వలవఱచుకొనుట దుస్సాధముగా నున్నది. చెడ్డతనమునకు చిన్నెలయిన కులద్వేషము, రాజకీయ మత సిద్ధాంత దురభిమానము మున్నగు దుష్టశక్తులీనాటి సంఘములో త్రుళ్ళింత లాడుచున్న వనగా అవి మనలో నున్న వనియే యర్థము. మనలో నున్నవే యితరులను గద్దెక్కించుట యరదు బజారున పడుచున్నవి. ఈ నాడు సమచిత్త మయుండదగిన శక్తులే దేశమునకు చేయదగిన మేలునా చేయకపోగా కీడు తలపెట్టుచున్నవి అట్టిచో విశ్వశ్రేయస్సు నా కాంక్షించు సాహిత్యము నారాధించువారెట్టి చెడగరమునకు సేవకులు కారాదు. అయిననో ! విసమును చిలుకువారే యగుదురు. ఏదో యొక యల్పదృష్టిలో విమర్శ మొదలిడిన తప్పటడుగులు వేయక తప్పదు. పాశ్చాత్య దేశములందు విమర్శనొక కళగా గౌరవించి దానిని శిఖరాగ్రముల కెక్కించిరి. పాశ్చాత్యనాగరకత యందలి యొయ్యారములు, వలపులు, వగలు, మనకొంటబట్టినవే కాని దానియందలి చిత్తశుద్ధి, పరిశ్రమ మనదరికి రాలేదు. అది యా నాగరకత తప్పుగాదు. మనది.



సిక్కిం సరస్వతి

నకలు శ్రీ ఎస్ జి రఘు

'బసవపురాణ' కావ్య భాషాచ్ఛందో విశేషములు

శ్రీ వంతరాం రామకృష్ణారావు

బసవపురాణము పాల్కురికి సోమనాథ మహాకవి విరచితము. ఈయన రచించిన సంస్కృతాంధ్ర కర్ణాట గ్రంథములు మొత్తము—ఇరవై నాలుగు. వీటిలో కొన్ని ముద్రితములు; కొన్ని అముద్రితములు. మార్గ కవితకు నన్నయ యెట్లు ఆది కవియో దేశి కవితకు సోమనాథు డట్లు ఆదికవి. ఇతని నివాసస్థలము ను గూర్చియు, కుల గోత్రములను గూర్చియు, కాలమును గూర్చియు, భాషా చ్ఛందో విశేషాదులనుగూర్చియు పెక్కు చర్చలుజరిగినవి ఇతని నివాసస్థలము 'పాల్కురికి' కాదనియు 'పాల్కురికి' అనియు ఎల్లరు నేడంగీకరించుచున్నారు. ఇతడు జంగముడా ? ఆరాధ్య బ్రాహ్మణుడా ? అన్నది వివాద గ్రస్తముగనే యున్నది. సోమనాథుడారాధ్య బ్రాహ్మణుడని యంగీకరించుటయే సమంజసము" అని శ్రీ నిడదవోలు వేంకటరావుగారు బసవపురాణ పీఠికలో తెలిపినారు కాల నిర్ణయ చర్చలను పరికింపగా కొందరు సోమనాథుని తిక్కనకు పూర్వుడుగాను, మరికొందరు తిక్కనకు తరువాతివానిగాను భావించినట్లు చెప్ప వగును తిక్కన తన భారతములో మూడు వంతులు తెలుగు పదములను వాడుట, హరిహరద్వైతమును ప్రతిపాదించుట అను రెండు విషయములను బట్టి చూచినచో సోమనాథుడు తిక్కనకు తప్పక పూర్వుడు కావలసినదే కాని, సన కాలమువాడు కాని, అర్వాచీనుడు గాని కాడు" అని శ్రీ నిడదవోలువారు వక్కాణించి యున్నారు. ఈ యభిప్రాయము యుక్తముగానే కనబడుచున్నది సోమనాథుడు నన్నెచోడ తిక్కనలకు మధ్యకాలమువాడు కాదగునని తోచుచున్నది

కావ్య విశేషములు

బసవపురాణము పంచ లక్షణ లక్షితము కాకపోయినను వేదార్థ ప్రతిపాదక మగుటచే పురాణధర్మము కలిగియున్నది. వీరశైవము శ్రుతి స్మృతిమూలకమే. "ఉరవడివేసి భక్త్యుద్రేకములను, బరమార్థ మెడలంగ బలికెనా వలదు, ఇది శ్రుతి స్మృతి మూలమేకాని యొండు, వదక వాదంబని భావింపజనదు" అని స్పష్టముగా బసవపురాణమున తెలుపబడినది. పండితారాధ్య చరిత్రలో సప్రమాణముగా ఈ విషయము నిరూపింప బడినది. పురాణములలో ప్రధాన కథతో ఎన్నో ఉపాఖ్యానములు జోడింపబడి యుండును. బసవపురాణమున ప్రధాన కథతో ఎంతోమంది భక్తుల కథలు జోడింపబడి యున్నవి ఈవిధముగా ఇతివృత్త విషయమునందులను పురాణముల సామ్యము బసవ పురాణమున కలదు.

బసవపురాణమున ప్రధాన కథ బసవని చరిత్ర. ఈ ప్రధాన కథతో భక్తుల చరిత్రలను గుదిగూర్చినట్లు సోమనాథుడే యిట్లు తెలిపియున్నాడు శౌరికథాకావ్యముల కిదియే మార్గదర్శకమయి యుండును.

'అకలంక లింగ రహస్య సిద్ధాంత
సకల వేద పురాణ సమ్మతంబైన
యాతత బసవపురాతన భక్త
గీతార్థ సమితియే మాతృక గాఁగ
భూరితంబై యొప్పు పూసలలోన
దారంబు క్రియను బురాతన భక్త వితతి
చరితల లోపల సంధిల్ల బసవ
చరితమే వర్ణింతు సత్కృతి యనఁగ"

ప్రధాన కథా సూత్రములో భక్తుల కథ లెట్లు సంయోజింప బడినవో పరికింతము. ఈ భక్తుల కథలను విషయమును బట్టి మూడు విధములుగా విభజింపవచ్చును

(1) మహిమాన్వితుల కథలు

(1) దొంగలు కొందరు బసవడు జంగమార్చన చేయు సమయమున బంది వెట్టవచ్చునని ఊహించి "వంగకాయలు గట్టు కొంగులఁ బొదివి, లింగ సన్నిహితుల భంగి వర్తిల్ల" గా, బసవని మహిమచే వంగకాయలు లింగకాయలుగా మారును ఈ సందర్భమున బల్లేశు మల్లయ్య మహిమచే కుంచము శివలింగముగా మారుట, కాటకోటని మహిమచే వెంట్రుక లింగముగా మారుట బసవని మహిమచే ఒకసారి జొన్నలు ముత్యములై యుండుట, మెరటద వంకయ్య మహిమచే కొఱటనె వ్రతి యంకురిత" మగుట భక్తులచే స్మరింపఁ బడును

(2) ఒకనాడు బసవడు బిజ్జలుని కొలువలో నుండి "ఓడ కొడుకుమని యొక కడవెత్తు, మాడికి బాహుయుగ్మముఁ జాపఁ దడవ" బిజ్జలుఁడది యేమని ప్రశ్నించును ఒక గొల్లది రొంపిలో కాలు జారగా 'బసవరో' యనెననియు తాను ఆమె తలమీది చల్ల కడవ పడిపోకుండ పట్టుకొంటిననియు చెప్పెను రాజు గొల్లెతను రప్పించిన సందర్భమున చిట్టంబలాధీశుడు అంబ చిట్టంబలుని చేతిలోని పువ్వులు పడిపోకుండ పట్టుకొన్న కథను, బసవడు నందికేశ్వరుని అవతారమని తెలుపు సిద్ధరామయ్య కథను గొల్లెత వినిపించును.

(3) బసవని దర్శింపవచ్చిన కిన్నర బ్రహ్మయ్య అను భక్తుడు ఒకనాడు త్రిపురాంతకదేవుని గోపురాంతరమున నుండగా గొఱ్ఱె యొకటి దేవాలయమున ప్రవేశించును ఒక మిండ జంగము వారాంగనార్థము కొని తీసికొని పోవుచున్న గొఱ్ఱె యది. ఆ మిండజంగము రాగా "ఈ గొఱియ, దేవాలయము జొచ్చెఁ జావున కోడి, యింక జంపుట దోసము" అని పల్కి కిన్నర బ్రహ్మయ్య ఆతడు కోరిన వేయి మాడల నొసగి గొఱ్ఱెను విడిపించును. ఆ మిండ జంగము వారాంగన తిరస్కరింపగా మరల వచ్చి గొఱ్ఱెను కొంపోవ యత్నించును. బ్రహ్మయ్య అడ్డుకొనగా అతనిని చంపబోవును. బ్రహ్మయ్య కోపించి ఆ మిండ జంగమును చంపును. ఆ మిండ జంగము యొక్క బంధువులు నిష్కారణముగా బ్రహ్మయ్య తమ వానిని చంపినట్లు బిజ్జలునితో ఫిర్యాదు చేయుదురు బ్రహ్మయ్య జరిగిన విషయమును తెలిపి యిందుకు శివునిచే సాక్ష్యము చెప్పింతు ననును 'త్రిపురాంతకా' అని బ్రహ్మయ్య పిలువగా శివుడు—ఓ యనుచుండెను లింగ సన్నిహితులు తప్ప తక్కిన చరాచరాది జంతువులు ప్రాణములు విడిచెను. ఏడు దినములు గడచిన పిదప బసవని ప్రార్థనపై బ్రహ్మయ్య "అసమాక్షుఁ జూచి హే యనుచు వారింప"గా నీ యుపద్రవము తొలగెను.

(4) కలకేత బ్రహ్మయ్య అను భక్తుని మహిమచే తంగేడు పువ్వుంట ధనముగా మారును. ఆ ధనమును గైకొని పోవు భక్తుడు మోయలేక

బసవని వద్దకు పోయి ఆ వృత్తాంతమును చెప్పి ఒక పరిచారకుని తోడిమ్మనును బసవడు కలకేత బ్రహ్మయ్యను దర్శించును. కలకేత బ్రహ్మయ్య చేపట్టగా పండ్లు పసిడిగా మారును

(5) ముసిడి చౌడయ్య అను భక్తుడు బసవని దర్శింపవచ్చును. అట కొన్నాళ్ళుండి వివాహ కార్యార్థమై పోవుచు మార్గమధ్యమున ఎదురైన తపస్వి శవమును చూచి 'శరణార్థి' అని పలుకగా మరణించిన తపస్వి జీవించును. మరికొంత దూరములో బసవని మ్రాకి అని ఒక మ్రాకిచెట్టు కనబడును. చచ్చిన ఆబోతును పాతగా ఆ చెట్టు మొలచెనని విని 'వెడలుము. వెడలుము. వృషభేంద్ర' అని పలుకును వృషభము వటవృక్షము పగులగా బయటికి వచ్చును హిద్వార అనునది నింకించును ఒక రమణి నమస్కరింపగా చౌడయ్య శతాయుష్మవని దీవించును ఆమె మరునాడే మరణింపగా చౌడయ్య ఆమెను బ్రతికించును అన్యదర్శనులు తెచ్చిన కృత్రిమ శవమును జీవాంగునిగా చేయును

(6) బసవడు బిజ్జలుని కోశాగారమునందలి ధనమును జంగముల కిచ్చును రాజు ప్రశ్నింపగా బసవని మహిమచే లెక్క కగ్గలముగా ధనము పెట్టెలలో కనబడును ఈ సందర్భమున నక్కలు గుఱ్ఱములయిన కథను భక్తులు స్మరింతురు

(7) మరియు చౌడయ్య చేతి అన్నపు ముద్దలు శివు డారగించును. అప్పుడు పిరచౌడప్ప చేతి అన్నపు ముద్దలను ఓమేశ్వరుడు తినిన విషయమును భక్తులు (బసవనాడు అనుకొనవలెను) స్మరింతురు

(8) శాపవశమున మృగములైన గంధర్వులు తెలుగు జొమ్మయ్యచే చంపబడి శాపమోక్షము నందగా బసవడు జొమ్మయ్యను కీర్తించును

(9) ఏకాంతరామయ్య జైనునితో వాదమురాగా తిరునావుకరళు, ఇరిత్యాండి, పిళ్లనైనారు, నిడుమారడు, నమినంది, సాంఖ్యతొండడు, కోవూరి బ్రహ్మయ్య, తేడర దాసయ్య, హిరియ నాచయ్య, సోమన్న, వైజకవ్వ— అనువారి మహిమలను తెలుపును బసవడు మున్నగువారు చూచుచుండగా తన తలను నరకుకొని మరల పడయును.

(10) మోళిగ మారయ్య యింట విందు నారగించి బసవడు రెండు వేల మాడలను గుప్తముగా వారి యింట వదలి వచ్చును మోళిగ మారయ్య మహిమచే కట్టెలు బంగారు నక్కులయిన వార్త విని బసవ డతనికి క్షమాపణ చెప్పి కీర్తించును

(11) మడివాలు మాచయ్య యేనుగును చంపిన సందర్భమున బసవడు బిజ్జనితో ఇరువదండారి, బాపూరి బ్రహ్మయ్య లేనుగులను చంపిన కథలను చెప్పును

(12) షోడ్డలదేవు బాచయ్య అను భక్తుడు ప్రతి సంవత్సరము సౌరాష్ట్రమునకు పోయి శివరాత్రి జాగరము చేసి వచ్చుచుండును బిజ్జలు డొకయే డతనిని పోనీకపోగా సౌరాష్ట్రనాథుడే వచ్చి ప్రతిష్ఠితు డగును బసవ డతనిని స్తుతించును

(ii) ముగ్ధభక్తుల కథలు

ముగ్ధసంగయ్య యను భక్తుడు కొందరు మిండ జంగములు లంజెటికమునకు పోవుట చూచి అదియొక లింగార్చన యనుకొని తానును అందుకు పోవుదునని పలుకును బసవ డతనిని పరిచారకులచే ఒక వేశ్య గృహమునకు పంపును. అటకేగి ముగ్ధ సంగయ్య సజ్జవట్టు చూచి లింగార్చన చేయుదదన మనుకొని కంబళిపై కూర్చుండి శివ సమారాధన కుపక్రమించును. ఆ సందర్భమున ముగ్ధ సంగయ్యకును వేశ్యాంగనకును జరిగిన సంభాషణము చూడుడు. ముగ్ధ సంగయ్య మౌగ్ధ్యము ఋష్యశృంగుని మౌగ్ధ్యము కంటె ఎన్నో రెట్లు హెచ్చుగా కనబడును. అరణ్యములో స్త్రీ పురుష భేదము నెరుగక మృగప్రాయుడుగా నుండిన ఋష్యశృంగుని మౌగ్ధ్యము వింతకాదు మిండ జంగముల నిలయమగు కళ్యాణ కటకములో నున్న ముగ్ధ సంగయ్య మౌగ్ధ్యము మపూర్వము.

"భూతి సర్వాంగముల్ పూయుచో నతఁడు
భూతి పూయవదేమి పొల్తుకి నీ వనిన
విచ్చఁ బార్వతి పూయు నచ్చ విభూతి
యిచ్చె నొక్కయ్య నా కీ మునివావు
పూసితి సర్వాంగములఁ జూడు మనుచు
భాసురంబగు మేని పసవుఁ జూపుడును
వలయుచో రుద్రాక్షములు ధరింపఁ జను
లలన ! రుద్రాక్షముల్ దాల్పవేమనినఁ
గడుఁ గందు లవణ సాగర తీరమునను
బొడమిన రుద్రాక్షములు సహింపమిని
దెల్లంబ క్షీరాబ్ధి తీరమందుండు
తెల్ల రుద్రాక్షముల్ దెచ్చె నొక్కయ్య
యెప్పుడుఁ దాల్ప మన్నెక్కిన వనుచు
నప్పొల్తి ముత్యాలహారముల్ చూపి
అక్కజం బగుచు ముత్యాల మూసకము
ముక్కునఁ దాల్చిన ముత్యంబుఁ జూచి
యుత్తమాంగంబున నువిద ! రుద్రాక్ష
లుత్తమంబయ్యెబో క్రొత్త మా కిదియు
నెక్కడ వినఁబడ దిట్టు రుద్రాక్ష
ముక్కునఁ దాల్చిన ముఖ్యమే మనిన
దేవ ! యేమని చెప్ప ? దేవుఁడే యిఱుఁగు
నా విశేషంబు వేదాతీత మనుఁడు"

ఇత్యాది సంభాషణానంతరము "ఇట్టి లాంఛనమున కెవ్వ రాచార్యులు" మున్నగు ప్రశ్న లడిగి ఆ ప్రౌఢ వారకాంత విదగ్ధ వచనముల కచ్చెరువంది ఆమెతో కలసి శివపూజ చేయుచు రాత్రి యంతయు గడపి బసవని కడ కుదయమున వచ్చి అచ్చటి వేశ్యాజనమును వర్ణించి "చెలువల మహిమంబు శివుఁడె యెఱుంగ నను చుఁ దత్సతుల లాంఛనములు నచటి, తన మిండతనమును దప్పక" చెప్పును అంత చెన్నబసవని ప్రశ్నకు సమాధానముగా బసవడు కొందరు ముగ్ధ భక్తుల చరిత్రలను చెప్పెను రుద్ర పశుపతి కథ, నక్కనైనారు కథ, బెజ్జ మహాదేవి కథ, గొడగూచి కథ, దీవదకళియారుఁ కథ, నాట్య నమిత్తండి కథ, ఉడుమూరి కన్నప్ప కథ, కళియంబ నయనారు కథ, యీ సందర్భమున చెప్పబడినవి ఈ కథలలో ఉడుమూరి కన్నప్ప కథను ధూర్జటి కాళహస్తి మాహాత్మ్యమున అనుసరించినాడు

(III) వీరశైవమత సిద్ధాంత ప్రతిపాదకములగు కథలు:—

(1) "వీరశైవులు—బ్రాహ్మణులు — మఱలు, పండితులు — పామరులు, ప్రభువులు—ప్రజలు, స్త్రీలు—పురుషులు, దొంగలు—దొరలు మొదలగు భేదాపరణములేని శివభక్తులు" (శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు గారి ప్రస్తావన) బిజ్జలుడు మడివాలు మాచయ్య చాకలియని తేలికగా మాటాడినప్పుడు బసవ డిట్లు తెలిపినాడు.

"చాకి చాకని యేల సందడించెదవు
'చాకియే యతఁడు సాక్షాల్లింగమూర్తి'
సరసిజభవు జడల్ జన్నిదంబులుగ
బరగ భిక్షించిన బ్రాహ్మణుఁడతఁడ
మహితాపవర్గ సామ్రాజ్యపట్టంబు
సహజంబ పాలించు క్షత్రియుఁ డతఁడ
కడఁగి దుర్జన కర్మ ఘటవహిత్రంబ
పడి భవాంబుధిఁ ద్రిప్పు వైశ్యుండు నతఁడ
యిల సత్క్రియారంభ ఫలములుగోసి
సొలవక నూర్చెడు శూద్రుండు నతఁడ"

ఇత్యాదిగా నుపక్రమించి కుమ్మరి, జాలరి, వడ్రంగి, కనుమరి, అగసాలి, శబరుడు, వేఁటకాడు, వెంజీడు, బోయ అతడే యని చెప్పి తుదకు "ఏకార్థ వంబైన యెడ నజాచ్యులఁ జేకొన కుదికెడు చాకియు నతఁడ" అని బసవడు వక్కాణించును శివనాగుమయ్య అను మాలవాని విషయమున వచ్చిన ప్రసంగములో కల్లి దేవయ్య, బిబ్బ బాచయ్య, మాదర దూడయ్య, బాన సభిమయ్య,

హారి దత్త్వ నందోహములు వెల్లగిలఁగఁ
దాండవోద్ధతిఁ జేపి ధరియింపఁబడిన
దండి ఫణీంద్రుండు దలరి రోఁజంగ
నిటు రోఁజుచున్న ఫణీంద్రు నూర్పులకు
నుప్పుట ఫాలనేత్రాగ్ని భుగులన నెగయు
వడి నెగసెడి నేత్రవహ్ని రోచులకు
జడలపైఁ జంద్రుఁడా సగమును గరఁగఁ
గలయ సుధానూతి గరఁగిన కతన
బలువిడి నమృతంబు దలడిగి పఱవ"

తిర్యక్ప్రకృతి వర్ణనమును స్వభావసుందరముగా చిత్రించిన సోమనాథుని వర్ణనా నైపుణ్యము బహుధా ప్రశంసార్హము ముసిడి చౌడయ్య కథలో చేయబడిన వృషభ వర్ణన మిందు కుదాహరణ యోగ్యము.

"నిలిచి నిక్కించి మణిల్చి ఝల్లనఁగ
నలరుచు ఱంకె లందంద వైచుచును
వాల మల్లార్చుచుఁ గాలఁ ద్రవ్వుచును
నేలఁ గోరాడుచు నీడ కుర్కుచును
మడిపీఠి కెగయుచు నొడలు వెంపుచును
వడిగొని వఱచుచు నిడుజంగ లిడుచు
దగిలి గద్దించుచుఁ దలఁకుచు మూతి
యుగిలించుకొని మొగంబెత్తి చూచుచును
జిరఁ బెండవెట్టుచుఁ జిరలఁ బొడ్చుచును
గురుజంగ లిడుచ దిక్కులు మూచికొన చుఁ
గొలఁకులఁ దన్నుచుఁ గ్రోళ్ల వారుచును
బులుగర చిమియుచు మలఁగి నాకుచును
బోరన నెగయుచు బొంగుచుఁ గొమ్ము
లోరగించుచ మలియుచ వంగికొనుచు
నూంకరవ్వెట్టుచు నురవడింపుచును
మూకకు నెగయుచు మున్సు మున్సునుచ"

మానవ ప్రకృతి వర్ణనమునందును సోమనాథుని రచన స్వభావసుందరముగనే యుండును. బసవని చూచుటకు పుర స్త్రీలు వచ్చినప్పటి రచన యిందుకు దృష్టాంతము.

"చూడఁగ వచ్చెద సుదతి నే ననుచు
వేడుక చెలువక వేగరమ్మనుచుఁ
బతిగన్న స్వైఁచునే పడఁతి ! నిన్ననుచుఁ
బతిగని యెట్లయినఁ బదరనిమ్మనుచు
బసవన్నఁ జూడక పడఁతి ! పోననుచు
మునుఁగిడి వేగరా మురియక యనుచు"

వస్తు వర్ణనలో అంగ ప్రత్యంగములను సోమనాథుడు విపులముగా వర్ణించును. మాది రాజయ్య కథలోని గొల్లని వర్ణన చూడుడు.

"బరపు వ్రేళ్లను మొద్దుఁ బాదముల్ గుజ్జు
చిఱు దొడలును దొప్ప చెవులును బరడు
ప్రక్కలు బీఱ నరములును జిదక
ముక్కును ముడిబొమల్ మొగి దోని కడుపుఁ
బొక్కిళ్ల వోయిన చెక్కిళ్లు వలుద
బొక్కి రొమ్మును బెద్ద నిక్కిన మెడయుఁ
బల్ల మీసములు నేర్పడు కాయుకన్నుఁ
బిల్లి గడ్డంబును వల్లని మేనుఁ
బ్రాఁకు వట్టిన పండ్లు బద్ద చేతులును
వీఁక కాళ్లును నడి వీపును దువర."

ఈ విషయమున నాచన సోమనాథుడు పాల్కురికి సోమనాథు ననుసరించి యున్నారు. "వికృతాననంబులు విరళ దంతఁబులు" అను ఉత్తర హరివంశ పద్యమును చూడనగును. (ఉ. హ 2—122)

ఉపమాన పరంపర :

ఒక విషయమును నొక్కి వక్కాణింపవలసి వచ్చినప్పుడు సోమనాథు డన్నో ఉపమానములను వాడును. తేడర దాసయ్య కథలో "ఆఁదె నడోరణీ యానన జొచ్చి, నందు లేకున్నట్టి శంభుండు శివుఁడు" అన్న విషయమును ప్రతిపాదించునప్పటి ఉపమాన పరంపర చూడుడు.

"పూవులలోపల నూనియుయట్లు
భావింపఁ గొష్ఠంబు పావకునట్లు
పూని పాషాణంబులో నినుమట్లు
తా నేత్రములలోని తద్రూప మట్లు
యలవడఁ బాలలోపల నేయి యట్లు
జలకుంభములలోని చంద్రుని యట్లు
వెలుఁగు నద్దంబు లోపలి నీడయట్లు
తలఁప బూసలలోని దారంబు నట్లు
ఘటపటాదులలోని గగనంబు నట్లు
పటికంపు శిలలోని భావంబు నట్లు
వెలయ బీజములోని వృక్షంబు నట్లు
వలరు శబ్దంబులోపలి యర్థ మట్లు
పర్వతంబులలోని ప్రతిశబ్ద మట్లు
సర్వంబునందును శర్వుండు నట్లు."

ఈ యుపమాన పరంపరచే సర్వమున శర్వుడు కలఁడన్న విషయము ఎట్టి పామరున కైనను కరతలామలక మగును. పామాన్య ప్రజల నుద్దేశించిన రచన యగుటచే సోమనాథు డిట్టుపమాన పరంపరను వాడినాడు. ఇది "అల్పాక్షరము ననల్పార్థ రచన" అగునా ? అన్నచో పామాన్య ప్రజలను దృష్టిలో నిడుకొని చూచినచో ఇది అల్పాక్షరముల ననల్పార్థ రచనయే యగును. ఒకటి రెం డుపమానములు వాడినచో పామరులకు అసందిగ్ధముగా చెప్పబడిన విషయము హృదయఫలకమున హత్తుకొనదు. ఈ రహస్యమును గుర్తించియే సోమనాథు డిట్లు వ్రాసినాడు

అ ను సృ తు లు :

సోమనాథుని రచనలను తిక్కన, నాచన సోమన, శ్రీనాథుఁడు ధూర్జటి, పోతన మున్నగు మహాకవు లనుసరించి యున్నారు. అందిచ్చు, వఱు(సు)వరించు, వథము, నడిసన్నవాఁడు, వ లోకులో, కన్నాకు, తమ మయము, కొత్తడి—మొదలగువానిని తిక్కన గ్రహించినాడు. ఉమటోటి, కుర్య (=కురియు) మున్నగునవి శ్రీనాథునిచే గ్రహింపబడినవి. "సంగతి విషవహ్ని జంబూ ఫలంబు, మ్రింగిన భావన మ్రింగడే హరుఁడు." అను ద్విపద ననుసరించి 'హాలాహలంబను వల్లనేరెడుపండు, మిసిమింతుఁడును గాక మ్రింగి వాఁడు" అని శ్రీనాథుడు భీమఖండమున వ్రాసెను. పోతన రచించిన 'మదార మకరంద' అను పద్యము సోమనాథుని రచన కనుసరణమే యని చెప్పబడుచున్నది. బసవని శైశవ క్రీడావర్ణనము ననుసరించియే ధూర్జటి తిన్నని శైశవమును వర్ణించినాడు. (కాళ. 3—30) "ఇల మంగలమునఁ బ్రేలులు పేట్లుగొన్న, పాలుపున ధరణిఁ జిక్కులు ద్రెళ్లి పడియు" అను ద్విపద ననుసరించియే "మంగలములోని ప్రేలాల మాడ్కిఁ జిక్కి, లెక్క తక్కడఁ బడ" అని నాచన సోమనాథుడు రచించినాడు. "కోటయు గొమ్మలుఁ గొత్తడంబు లుఁగ, హాటంబులును దగు వంకదారులును" (దీపద కళియార కథ) ఇత్యాదిగా నున్న సోమనాథుని ద్విపదల ననుసరించియే నాచన సోమనాథుడు "వంక

శ్వపచయ్య, ఉద్భటుడు, కక్కయ్య, భోగయ్య, గుడ్డవ్వ అనువారి కథలను తెలుపును. ఈ కథలలో మహిమ అంతర్వ్యాప్తముగా నున్నను "గురు కరస్పర్శచే గుల మొక్కఁ బోట యరిదియే యట్లు యత్యంజుఁడు వర్గజుఁడు" అని తెలుపుటయే ప్రధాన విషయము.

(2) భక్తులకు తామస గుణ ముండరాదు. ఇందుకు సకలేశ్వరు మాది రాజయ్యకథ చెప్పబడెను ఇతని నొక తుమ్మచెట్టు క్రింద సమాధిలో నుండు మని కూర్చుండబెట్టి మల్లికార్జునుడు గొల్ల రూపమున వచ్చి ఆ తుమ్మ చెట్టెక్కి కొమ్మను నరకబోగా చూచి "నామీఁది కొమ్మేల నరకెదు రోరి, గామిడి గొల్ల; యీ కాననంబునను, మాక నీడైయున్న యీ కొమ్మె కాని, చేకొని నఱకంగఁ జెట్టులు లేవె" అనును అప్పుడు గొల్ల "ధ్యానంబు ఫలమె యీ తామస గుణము, నాకేమి సెప్పెద వీ కాననమున, లేకున్నవే చెట్లు నీకుఁ గూర్చుండ" ఇత్యాదిగా ముదలకించి తొంటి రూపమును దాల్చును బసవని వద్దకు పొమ్మని నియోగించును.

(3) భక్తుల కహంకారము కూడదు బసవడు భక్తుల కేదయిన నిచ్చు దాతనని గీతము రచింపగా మడివాలు మాచయ్య ఆగ్రహించును అప్పుడు బస వడు తన తప్పునకు క్షమాపణ చెప్పుకొనవచ్చును. ఆ సందర్భమున మాచయ్య "వినుమహంకారించినను భక్తి యగునే" అని పలికి శంకరదాసి కథ, జగదేకమల్లుని కథ, సిరియాలుని కథ, నిమ్మవ్వకథ, నరసింగనయనారుని కథ, కొట్టరువు చోడని కథ, హలాయుధుని కథ, మిండ నైనారు కథ, ఒడయనంబి కథ, బాణుని కథ, పిట్టవ్వకథ, కలికామదేవుని కథ, ఏణుమూర్తి నైనారు కథ, కడమలనంబి కథ, గుగ్గులు కళయారుకథ, అరివాళు నయనారి కథ, అడిభక్తుని కథ, ఏణాది నాథుని కథ, చేదివల్లభుని కథ కరయూరి చోడని కథ, కళియంబ నైనారు కథ, ఇరువదాండారి కథ, అంగులి మారయ్య కథ, గణపాలుని కథ, కుమ్మర గుండయ్యకథ, పూసల నయనారు కథ, మరికొందరు భక్తుల కథలు చెప్పెను ఇందలి సిరియాళుని కథను మూలముగా గొని శ్రీనాథుడు హరవిలాసమున చిరుతొండనంబి కథను రచించెను.

(4) భక్తుల కెదురు చెప్పరాదు ఎట్టి కుమార్గమైనను భక్తుని విషయమున అది సన్మార్గమే. కన్నడ బ్రహ్మయ్య రాజు నగరికి కన్నమునకు రమ్మనగా 'ప్రత్యుత్తరంబీని బాసఁ గావున' బసవ డతని ననుసరించెను. బ్రహ్మయ్య చౌర్యము చేయుట సమర్థనీయమే అని బసవడు బిజ్జలునితో చెప్పెను. ఇందుకు కొన్ని దృష్టాంతములను తెలుపుటయే కాక "తా వీశ్వరార్థ మన్ తలఁపునఁజేసి, ధర వధర్మోధర్మతాం ప్రజేత్తనగ హమని వాక్యముగావ యుట్టిద పథము" అన్నాడు.

(5) వీరశైవులకు—అన్య దైవ ప్రసక్తి యెంత మాత్రముగా గూడదు బిజ్జలుడు గోవింద ప్రతిమను ప్రతిష్ఠించునప్పుడు మోడ్డల దేవు బాచయ్య అను వీరశైవ భక్తుడు రానందుకు కోపింపగా బసవడు, అన్య దైవ ప్రసక్తి తగదని చెప్పు సందర్భమున అరియము కథ, వీర శంకరుని కథ, శివలెంక మంచెయ్యగారి కథ, శంకర దాసుమయ్య కథ బిజ్జలునకు చెప్పెను.

(6) జగదేక దండనాయకుడు విందుకు పిలిచి బసవడు రాకపూర్వమే వీరశైవుడు కాని బ్రాహ్మణుని కాళ్లు గడిగినట్లు విని బసవడు విందుకు వెళ్లుట మానుకొనును ఈ సందర్భమును పురస్కరించుకొని వీరశైవులు భవు లతో నెట్టి సంబంధమును పెట్టుకొనరాదని తెలుపును భవులు "దర్శనా లాప సంస్పర్శన శయన, సంపఙ్క్తి భోజనాసన దానములకు" తగరని పలికి దృష్టాంతముగా ఏలేశ్వరు కేతయ్య కథ, సవరద వాచయ్య కథ వివరించును. ఏలేశ్వరు కేతయ్య యెట్టి వీరశైవుడో పాల్కురికి సోమనాథుడు గూడ నట్టి వీరశైవుడే. సోమనాథుడు తన గూర్చి పండితారాధ్య చరిత్రలో చెప్పుకొనిన విషయములను కేతయ్య కథలోని విషయములతో పోల్చి చూచినచో ఈ విష యము స్పష్టపడగలదు విస్తరభీతి నిట నుదాహరింపలేదు.

వీరశైవులైన స్త్రీలు తమ భర్త లోకవేళ భవు లయినచో వారిని వదిలివేయదగునని చెప్పబడినది దీనినిబట్టి వీరశైవు లెంత భవి పరాఙ్ముఖులో స్పష్టపడుచున్నది. జైనుడగు బల్లహ భూపాలుని పత్ని ముగ్గలదేవి తేడర దాసయ్య అను వీరశైవ స్వామిని తీసికొనిరాగా రాజు "సతికొక్క గతియును బతికొక్క గతియు, నతివ యే లోకంబునందైనఁ గలదె" అనును. ఆమె "పురుషునకు సతికిఁ దెరు వొకండైన, గురు శిష్యులకు వేఱు తెరువులు గలవె విడువుము నన్ను నే వ్వుడుఁగాని యొల్ల" అని పల్కి తేడర దాసయ్యచే జైనుల నోడింప జేయును. "పురుషుఁడు శివభక్తి విరహితుఁడేని, పురుషుని విడుట దరుణికిఁ బథము" అని నైజకవ్వ కథలో ఘంటాపథముగా చెప్పబడినది.

రస చర్చ

బసవపురాణమున అంగిరసము భక్తి అద్భుతరసము భక్తికి అంగముగా నున్నది భక్తిభావమే కాని రసము కాదని ఆలంకారులు తెలిపినారు. భాగవతాది పురాణశ్రవణ ననుయమున ననుభవింపబడు భక్తిరసమేల కాదను ప్రశ్న జగన్నాథ పండితుడు లేవనెత్తు సందర్భమున భగవంతు డాలంబన విభావ మనియు, రోమాంచాశ్రుపాతాదు లనుభావము లనియు హర్షాదులు వ్యభిచారి భావము లనియు, అనురాగ రూపమగు రతి స్థాయిభావ మనియు తెలిపినాడు. కాని భరతముని మాటను శిరసావహించి రసభావాది వ్యవస్థాపకత్వమున మనము స్వాతంత్ర్యము వహింపరాదని చెప్పినాడు రూప గోస్వామి, మధుసూధన సర స్వతి అనువారు భక్తికి రసత్వము నంగీకరించినారు. ఇతర దేవతా విషయక మగు రతి భావమే యయినను పరమాత్మ స్వరూప శ్రీకృష్ణరతి పరమా నందమునకు తీసుకొని పోవునని మధుసూదన సరస్వతి చెప్పినాడు. ఈ విష యము బసవపురాణమునకును అన్వయించుకొనవచ్చును శ్రీకృష్ణ విషయక రతివలెనే పరమేశ్వర విషయకమగు రతి, పరమానందమునకు తీసుకొనిపోవు ననుటలో సందేహము లేదు. భక్తిరసమున కాలంబన విభావము భగవంతుడు విభావములు భగవచ్చరిత్రలు భగవదాకార చిత్తవృత్తి స్థాయి భావము (సరస. వ్యాఖ్య)

వర్ణనలు :—వర్ణనౌచిత్యము నెరిగిన కవులలో సోమనాథుడు ప్రథమ గణ్యుడు

సూర్యాస్తమయ వర్ణన :—

"బసవని భక్తి ప్రభావటలంబు
దెసల వసుంధర దివిదీటు కొనఁగ
దినకరుఁ డాల్మియ తేజంబు డుఱుఁగు
డును మది లబ్బించి చని యపరాబ్ధిఁ
బడియెనో యన్నట్లు భానుండు గ్రుంకె.
ఘన ధూప ధూమ సంజనిత మేఘములు
నెనసి కప్పిన మాడ్కిఁ జీకటుల్ పర్వె
వరముక్తి నకే బసవనికి నారతులు
పరువడి నెత్తు దీపంబులో యనఁగ
నక్షత్రచయ మంతరిక్షంబు నిండి
యక్షీణతర కాంతి యసలార వెలిఁగె."

చంద్రికా వర్ణన :—

"బసవని సితకీర్తి పర్వెనా శివుని
భసితాంగరాగ ప్రభలు పర్వెనాఁగ
నా రుద్రు నట్టహాసాంశులు దనరె
నా, రజతాచల చారు దీధితులు
విలసిల్లెనా నభోవీధి నెల్లెడల
నెలకొని యచ్చ వెన్నెల వెల్లివిరియ"

ఈ వర్ణనలు భక్తిరస పోషకములై ఔచితీ రుచిరములుగ నున్నవి. వర్ణిత వస్తువు కనుల యెదుట సాక్షాత్కరించునట్లు సోమనాథ డొక్కొ క్కచో వర్ణించును. నాట్య నిమిత్తండి కథలో శివుడు తన తాండవము చేయునప్పటి యాకృతి యెట్లుండునో చెప్పినాడు.

"మహిత జటాచ్ఛటా విహతి నజాండ
బహుల కటాహంబు పతియలుగాఁగ
మరు కిరీట విఘాత నోద్వృత్తిఁ జేసి

పారిఁ దత్త్వ సందోహములు వెల్లగింఁగఁ
దాండవోద్ధతిఁ జేసి ధరియింపఁబడిన
దండి ఫణీంద్రుండు దలఁది రోఁజంగ
నిటు రోఁజుచున్న ఫణీంద్రు నూర్పులకు
స్ఫుట ఫాలనేత్రాగ్ని భుగులన నెగయు
నడ నెగసెడి నేత్రవహ్ని రోచులకు
జడలపైఁ జంద్రుఁడా సగమును గరఁగఁ
గలయ సుధానూతి గరఁగిన కతన
బలువిడి నమృతంబు దలడిగి పఱవ."

తిర్యక్ప్రకృతి వర్ణనమును స్వభావసుందరముగా చిత్రించిన సోమనాథుని వర్ణనా నైపుణ్యము బహుధా ప్రశంసార్హము ముసిడి చౌడయ్య కథలో చేయబడిన వృషభ వర్ణన మిందు కుదాహరణ యోగ్యము.

"నిలిచి నిక్కించి ఘణిల్లు ఘల్లనఁగ
నలరుచు ఱంకె లందంద వైచుచును
వాల మల్లార్చుచుఁ గాలఁ ద్రవ్వుచును
వేలఁ గోరాడుచు నీడ కుర్కుచును
నుడివీథి కెగయుచు నొడలు వెంపుచును
వడిగొని వఱచుచు నిడుజంగ లిడుచు
దగిలి గద్దించుచుఁ దలఁకుచు మూతి
యుగిలించుకొని మొగంబెత్తి చూచుచును
జిర పెండవెట్టుచుఁ జిరల వొడ్చుచును
గురుజంగ లిడుచు దిక్కుల మూచికొను చుఁ
గెలఁకులఁ దన్నుచుఁ గ్రేళ్లు వారుచును
బులుగర చిమియుచు మలఁగి నాకుచును
బోరన నెగయుచు బొంగుచుఁ గొమ్ము
లోరగించుచు మఱియుచు వంగికొనుచు
మూఁకరవ్వెట్టుచు మురవడింపుచును
మూకకు నెగయుచు మూఁపు మువ్వుచు"

మానవ ప్రకృతి వర్ణనమునందును సోమనాథుని రచన స్వభావసుందరముగనే యుండును బసవని చూచుటకు పుర స్త్రీలు ఎచ్చినప్పటి రచన యిందుకు దృష్టాంతము

"చూడఁగ వచ్చెద సుదతి నే ననుచు
వేడుక చెలువక వేగరమ్మనుచుఁ
బతిగన్న స్త్రీయమనే వడఁతి ! నిన్ననుచుఁ
బతిగని యెట్లుండునే బదరనిమ్మనుచు
బసవన్నఁ జూడక వడఁతి ! పోవనుచు
మునుఁగిడి వేగరా మురియక యనుచు"

వస్తు వర్ణనలో అంగ ప్రత్యంగములను సోమనాథుడు విపులముగా వర్ణించును మాది రాజయ్య కథలోని గొల్లని వర్ణన చూడుడు.

"బరవు వ్రేళ్లును మొద్దుఁ బాదముల్ గుజ్జు
చిఱు దొడలును దొప్ప చెవులును బరడు
ప్రక్కలు బీఱ నరములును జిదక
ముక్కును ముడిబొమల్ మొగ దోవి కడుపుఁ
బొక్కిళ్లు వోయిన చెక్కిళ్లు వలుద
బొక్కి రొమ్మును బెద్ద నిక్కిన మెడయుఁ
బల్లి మీసములు నేర్పడు కాయకన్నుఁ
బిల్లి గడ్డంబును నల్లని మేనుఁ
బ్రాఁకు వట్టిన పండ్లు బ్రద్ద చేతులును
వీఁక కాళ్లును నడి వీపును దవర."

ఈ విషయమున నాచన సోమనాథుడు పాల్కురికి సోమనాథు ననుసరించి యున్నారు. "వికృతాననంబులు విరళ దంతంబులు" అను ఉత్తర హరివంశ పద్యమును చూడనగును. (ఉ. హ 2—122)

ఉపమాన పరంపర:

ఒక విషయమును నొక్కి వక్కాణింపవలసి వచ్చినప్పుడు సోమనాథు డన్నో ఉపమానములను వాడును. తెడర దాసయ్య కథలో "అంగ సర్వోద్ధతి యానన జొచ్చి, సందు లేకున్నట్టి శంభుండు శివుఁడు" అన్న విషయమును ప్రతిపాదించునప్పటి ఉపమాన పరంపర చూడుడు.

"నూవులలోపల నూనియయట్లు
భావింపఁ గాష్ఠంబు పావకునట్లు
పూని పాషాణంబులో నినుమట్లు
ఆ నేత్రములలోని తద్రూప మట్లు
యలవడఁ బాలలోపల నేయి యట్లు
జలకుంభములలోని చంద్రుని యట్లు
వెలుఁగు నద్దంబు లోపలి నీడయట్లు
తలఁప బూసలలోని దారంబు నట్లు
ఘటపటాదులలోని గగనంబు నట్లు
పటికంపు శిలలోని భావంబు నట్లు
వెలయు బీజములోని వృక్షంబు నట్లు
నలరు శబ్దంబులోపలి యర్థ మట్లు
పర్వతంబులలోని ప్రతిశబ్ద మట్లు
సర్వంబునందును శర్వుండ నట్లు."

ఈ యుపమాన పరంపరచే సర్వమున శర్వుడు కలఁడన్న విషయము ఎట్టి పామరున కైనను కరతలామలక మగును. పామాన్య ప్రజ నుద్దేశించిన రచన యగుటచే సోమనాథు డిట్టుపమాన పరంపరను వాడినాడు. ఇది "అల్పాక్షరము ననల్పార్థ రచన" అగునా? అన్నచో సామాన్య ప్రజలను దృష్టిలో నిడుకొని చూచినచో ఇది అల్పాక్షరముల ననల్పార్థ రచనయే యగును. ఒకటి రెం డుపమానములు వాడినచో పామరులకు అసందిగ్ధముగా చెప్పబడిన విషయము హృదయఫలకమున హత్తుకొనదు. ఈ రహస్యమును గుర్తించియే సోమనాథు డిట్లు వ్రాసినాడు

అనుసృతులు:

సోమనాథుని రచనలను తిక్కన, నాచన సోమన, శ్రీనాథుఁడు ధూర్జటి, పోతన మున్నగు మహాకవు లనుసరించి యున్నారు. అందిచ్చు, వశు (సు) వరించు, వతము, పడిసన్నవాఁడు, ప తోకులో, కన్నాకు, తమ మయము, కొత్తడి—మొదలగువానిని తిక్కన గ్రహించినవాడు. ఉమబోటి, కుర్య (=కురియు) మున్నగునవి శ్రీనాథునిచే గ్రహింపబడినవి. "పంగలి విషవహ్ని జంబూ ఫలంబు, మ్రింగిన భావన మ్రింగడే హరుఁడు." అను ద్విపద ననుసరించి 'హాలాహలంబను నల్లనేరేడుపండు, మిసిమింతుఁడును గాక మ్రింగి వాఁడు" అని శ్రీనాథుడు భీమఖండమున వ్రాసెను. పోతన రచించిన 'మదార మకరంద' అను పద్యము సోమనాథుని రచన కనుసరణమే యని చెప్పబడుచున్నది. బసవని శైశవ క్రీడావర్ణనము ననుసరించియే ధూర్జటి తిన్నని శైశవమును వర్ణించినాడు. (కాళ. 3—30 "ఇల మంగలమునఁ బ్రేలులు సిట్లుగొన్న, పాలుపున భరణిఁ జొక్కులు ద్రెళ్లి పడియు" అను ద్విపద ననుసరించియే "మంగలములోని ప్రేలాల మాడ్కిఁ జొక్క, లిక్క డక్కడఁ బడ" అని నాచన సోమనాథుడు రచించినాడు. "కోటయు గొమ్మలుఁ గొత్తడంబు లుఁగ, వాటంబులును దగు వంకదారులును" (దీపద కళియూర కథ) ఇత్యాదిగా మున్న సోమనాథుని ద్విపదల ననుసరించియే నాచన సోమనాథుడు "వంక

శ్వపచయ్య, ఉద్భటుడు, కక్కయ్య, భోగయ్య, గుడ్డవ్వ అనువారి కథలను తెలుపును. ఈ కథలలో మహిమ అంతర్వాహితముగా నున్నను "గురు కరస్పర్శచేఁ గుల మెక్కఁ జొట యరిదియే యట్ల యత్యంజుఁడు నగ్రజుఁడు" అని తెలుపుటయే ప్రధాన విషయము.

(2) భక్తులకు తామస గుణ ముండరాదు. ఇందుకు సకలేశ్వరు మాది రాజయ్యకథ చెప్పబడెను ఇతని నొక తుమ్మచెట్టు క్రింద సమాధిలో నుండు మని కూర్చుండబెట్టి మల్లికార్జునుడు గొల్ల రూపమున వచ్చి ఆ తుమ్మ చెట్టెక్కి కొమ్మను నరకబోగా చూచి "నామీఁది కొమ్మేల నరకెదు రోరి, గామిడి గొల్ల; యీ కాననంబునను, మాక నీడై యున్న యీ కొమ్మ కాని, చేకొని నఱకంగఁ జెట్టులు లేవె" అనును అప్పుడు గొల్ల "ధ్యానంబు ఫలమొ యీ తామస గుణము, నాకేమి సెప్పెద నీ కాననమున, లేకున్నవే చెట్లు నీకుఁ గూర్చుండ" ఇత్యాదిగా ముదలకించి తొంటి రూపమును దాల్చును. బసవని వద్దకు పొమ్మని నియోగించును.

(3) భక్తుల కహంకారము కూడదు. బసవడు భక్తుల కేదయిన నిచ్చు దాతనని గీతము రచింపగా మడివాలు మాచయ్య ఆగ్రహించును. అప్పుడు బస వడు తన తప్పునకు క్షమాపణ చెప్పుకొనవచ్చును ఆ సందర్భమున మాచయ్య "నీను మహంకారించినను భక్తి యగునే" అని పలికి శంకరదాసి కథ, జగదేకమల్లుని కథ, సిరియాలుని కథ, నిమ్మవ్వకథ, నరసింగనయనారుని కథ, కొట్టరువు చోడని కథ, హలాయుధుని కథ, మిండ నైనారు కథ, ఒడయనంబి కథ, బాణుని కథ, పిట్టవ్వకథ, కలికామదేవుని కథ, ఏణుమూర్తి నైనారు కథ, కడమలనంబి కథ, గుగ్గులు కళయారుకథ, అరివాళు నయనారి కథ, అడిభర్తుని కథ, ఏణాది నాథుని కథ, చేదివల్లభుని కథ కరయూరి చోడని కథ, కళియంబ నైనారు కథ, ఇరువదాండారి కథ, అంగుళి మారయ్య కథ, గణపాలుని కథ, కుమ్మర గుండయ్యకథ, పూసల నయనారు కథ, మరికొందరు భక్తుల కథలు చెప్పెను ఇందలి సిరియాళుని కథను మూలముగా గొని శ్రీనాథుడు హరవిలాసమున చిరుతొండనంబి కథను రచించెను.

(4) భక్తుల కెదురు చెప్పరాదు ఎట్టి కుమార్గమైనను భక్తుని విషయమున అది సన్మార్గమే కన్నడ బ్రహ్మయ్య రాజు నగరికి కన్నమునకు రమ్మనగా 'ప్రత్యుత్తరంబీని బాసఁ గావున' బసవ డతని ననుసరించెను. బ్రహ్మయ్య చౌర్యము చేయుట సమర్థనీయమే అని బసవడు బిజ్జలునితో చెప్పెను. ఇందుకు కొన్ని దృష్టాంతములను తెలుపుటయే కాక" తా నీశ్వరార్థ మన్ తలఁపునఁజేసి, ధర నధర్మోధర్మతాం ప్రజేత్తనఁగ హమని వాక్యముగాన యుట్టిద నథము" అన్నాడు.

(5) వీరశైవులకు—అన్య దైవ ప్రసక్తి యెంత మాత్రమును గూడదు బిజ్జలుడు గోవింద ప్రతిమను ప్రతిష్ఠించునప్పుడు మ్రొడ్డల దేవు బాచయ్య అను వీరశైవ భక్తుడు రానందుకు కోపింపగా ఒసవడు, అన్య దైవ ప్రసక్తి తగదని చెప్పు సందర్భమున అరియము కథ, వీర శంకరుని కథ, శివలెంక మంచెయ్యగారి కథ, శంకర దాసుమయ్య కథ బిజ్జలునకు చెప్పెను.

(6) జగదేక దండనాయకుడు విందుకు పిలిచి బసవడు రాకపూర్వము వీరశైవుడు కాని బ్రాహ్మణుని కాళ్ళు గడిగినట్లు విని బసవడు విందుకు వెళ్ళుట మానుకొనును ఈ సందర్భమును పురస్కరించుకొని వీరశైవులు భవులతో నెట్టి సంబంధమును పెట్టుకొనరాదని తెలుపును భవులు "దర్శనా లాప సంస్పర్శన శయన, పంపక్క భోజనాసన దానములకు" తగరని పలికి దృష్టాంతముగా ఏలేశ్వరు కేతయ్య కథ, సవరద నాచయ్య కథ వివరించును. ఏలేశ్వరు కేతయ్య యెట్టి వీరశైవుడో పాల్కురికి సోమనాథుడు గూడ నట్టి వీరశైవుడే. సోమనాథుడు తన గూర్చి పండితారాధ్య చరిత్రలో చెప్పుకొనిన విషయములను కేతయ్య కథలోని విషయములతో పోల్చి చూచినచో ఈ విష యము స్పష్టపడగలదు. విస్తరభీతి నిట ముదాహరింపలేదు.

వీరశైవులైన స్త్రీలు తమ భర్తలొకవేళ భవు లయినచో వారిని వదిలివేయఁదగునని చెప్పబడినది దీనినిబట్టి వీరశైవు లెంత భవి పరాఙ్ముఖులో స్పష్టపడుచున్నది. జైనుడగు బల్లహ భూపాలుని పత్ని నుగ్గలదేవి తేడర దాసయ్య అను వీరశైవ స్వామిని లీసికొనిరాగా రాజు "సతికొక్క గతియును బతికొక్క గతియు, పతివ యే లోకంబునందైనఁ గలదె" అనును. ఆమె "పురుషునకు సతికిఁ దెరు వొకఁడైన, గురు శిష్యులకు వేఱు తెరువులు గలవె విడువుము నన్ను నే వ్వుడుఁగాని యొల్ల" అని పల్కి తేడర దాసయ్యచే జైనుల నోడింప జేయును. "పురుషుఁడు శివభక్తి విరహితుఁడేని, పురుషుని మీఁటుట దరుణికిఁ బథము" అని వైజకవ్వ కథలో ఘంటాపథముగా చెప్పబడినది.

రస చర్చ

బసవపురాణమున అంగిరసము భక్తి అద్భుతరసము భక్తికి అంగముగా నున్నది. భక్తిభావమే కాని రసము కాదని ఆలంకారులు తెలిపినారు. భాగవతాది పురాణశ్రవణ సమయమున ననుభవింపబడు భక్తిరసమేల కాదను ప్రశ్న జగన్నాథ పండితుడు లేవనెత్తు సందర్భమున భగవంతు డాలంబన విభావ మనియు, రోమాంచాశ్రుపాతాదు లనుభావము లనియు హర్షాదులు వ్యభిచారి భావము లనియు, అనురాగ రూపమగు రతి స్థాయిభావ మనియు తెలిపినాడు. కాని భరతముని మాటను శిరసావహించి రసభావాది వ్యవస్థాపకత్వమున మనము స్వాతంత్ర్యము వహింపరాదని చెప్పినాడు రూప గోస్వామి, మధుసూధన సర స్వతి అనువారు భక్తికి రసత్వము నంగీకరించినారు. ఇతర దేవతా విషయక మగు రతి భావమే యయినను పరమాత్మ స్వరూప శ్రీకృష్ణరతి పరమా నందమునకు తీసుకొని పోవునని మధుసూదన సరస్వతి చెప్పినాడు ఈ విష యము బసవపురాణమునకును అన్వయించుకొనవచ్చును శ్రీకృష్ణ విషయక రతివలెనే పరమేశ్వర విషయకమగు రతి, పరమానందమునకు తీసుకొనిపోవు ననుటలో సందేహము లేదు. భక్తిరసమున కాలంబన విభావము భగవంతుడు విభావములు భగవచ్చరిత్రలు భగవదాకార చిత్తవృత్తి స్థాయి భావము (సరస. వ్యాఖ్య)

వర్ణనలు :—వర్ణనౌచిత్యము నెరిగిన కవులలో సోమనాథుడు ప్రథమ గణ్యుఁడు

సూర్యాస్తమయ వర్ణన :—

"బసవని భక్తి ప్రభావటలంబు
దెసల వసుంధర దివిదీటు కొనఁగ
దినకరుఁ డాత్మీయ తేజంబు డఱఁగు
డును మది లజ్జించి చని యపరాబ్ధిఁ
బడియెనో యన్నట్లు భానుండు గ్రుంకె.
ఘన ధూప ధూమ సంజనిత మేఘములు
పెనసి కప్పిన మాడ్కిఁ జీకటుల్ పర్వె
పరముక్తి నకే బసవనికి నారతులు
సరుపడి నెత్తు దీపంబులో యనఁగ
నక్షత్రచయ మంతరిక్షంబు నిండి
యక్షీణతర కాంతి యసలార వెలిఁగె."

చంద్రికా వర్ణన :—

"బసవని సితకీర్తి పర్వెనా శివుని
భసితాంగరాగ ప్రభలు పర్వెనాఁగ
నా రుద్రు నట్టహాసాంశులు దనరె
నా, రజతాచల చారు దీధితులు
విలసిల్లెనా నభోవీధి నెల్లెడల
నెలకొని యచ్చ వెన్నెల వెల్లివిరియ"

ఈ వర్ణనలు భక్తిరస పోషకములై ఔచితీ రుచిరములుగ నున్నవి. వర్ణిత వస్తువు కనుల యెదుట సాక్షాత్కరించునట్లు సోమనాథ డొక్కొక్కచో వర్ణించును. నాట్య నమిత్తండి కథలో శివుడు తన తాండవము చేయునప్పటి యాకృతి యెట్లుండునో చెప్పినాడు.

"మహిత జటాచ్ఛటా విహతి నజాండ
బహుల కటాహంబు వఱియలుగాఁగ
మరు కిరీట విఘాత వోద్వృత్తిఁ జేసి

దారకుఁ జేరి వాకిటి దద్దడంబులు సెర్చి" అను పద్యమును రచించియుండును. (ఉ హ 3—34

(2) భాషావిశేషములు

సోమనాథుడు జానుదెను గుపాదేయమైనదని చెప్పినాడు. (1) వాడుకలో నున్న దేశ్య పదజాలమును గ్రహించుట (2) వ్యవహారసిద్ధములగు కర్ణాట పదములను వాడుట (3) తద్భవములను, సమస్తపద తద్భవములను విస్తారముగా నుపయోగించుట (4) అప్రసిద్ధములయ్యు ఉచ్చారణ సౌలభ్యముగల సంస్కృత శబ్దములను వాడుట—అను ఈ నాలుగు విషయములను సోమనాథుని జానుదెనుగులో భాగములుగా చెప్పదగునని తోచుచున్నది

ఆనాడాంధ్ర కర్ణాటముల కుండిన సన్నిహిత సంబంధమునుబట్టి నన్నెచోడుడును, సోమనాథుడును కన్నడ పదముల నెడనెడ వాడినారు 'అహేయ మన్య దేశీయం యత్రైవ ప్రయుజ్యతే' అని అథర్వణుడీ విషయమునే తెలిపియున్నాడు కొందరీ కారికలోని అన్యదేశ్య శబ్దము తురుష్కాది భాషాపరమని భ్రమింతురు. తురుష్కాది భాషాపదములును అన్య దేశ్యములే అగుటచే ఈ అథర్వణ కారికకు లక్ష్యము లనవచ్చునుగాని అథర్వణుడుద్దేశించినది మాత్రము కర్ణాట పదములనే అని గ్రహింపవలెను.

నిజ్జీవి, దాసి, దమ్మము, బసుమమము, మంతరము, విరువిచ్చు, ఉద్దెపించు, మున్నగు తద్భవములను సోమనాథుడు వాడెను కొన్నిచోట్ల రెండు మూడు తద్భవ రూపముల నొకే శబ్దమునకు వాడెను "ఒత్తుడు, బగుతుడు, (పండితారాధ్య చరిత్రలో 'బగతు' అనియు వాడెను, నిచ్చ, నిత్య—మున్నగునవి 'నిత్య' శబ్దము 'నిత్తియ—నిత్తె, నిత్య' అను పద్ధతిలో తద్భవ మగు నపుడు 'నిచ్చ' తద్భవము కాగలదు. (సత్తె—వ దెల్ల క్షణికము, నిత్తెము గాకుండ—వర హ చూ సూ ని) 'నిత్య' శబ్దము ప్రాకృతము ద్వారా తెలుగులోనికి వచ్చునప్పుడ 'నిచ్చ' సిద్ధించును (నిచ్చ—నిత్య. ప్రా నిచ్చ్. క. నిచ్చ—సూ ని)

తననిధి తనరాజు, మజ్జనబావి, నిత్యనేమము, వృషభసము(డు)—మున్నగ సమస్తపద తద్భవములను ప్రయోగించెను. 'భక్త' శబ్దమునకు 'బగుతు' అను తద్భవము పండితారాధ్య చరిత్రలో ప్రయుక్తము. "బసవన్న శరణుల బగుత! నీ కనుచు" (పండితా పర్వత 318 పు) అటే 'ఈశ' శబ్దభవముగా 'ఈసు' ప్రయుక్త మనదగును "వృషభీస! మీ ధనంబునకుఁ జేసొన." సోమనాథ ప్రయుక్తముగా గ్రహించుట తెప్ప యని తోచును. సోమనాథుడు వైరి పదములను ప్రయోగించెనను వాదములో సత్యము లేదు. వైరి పదమును సోమనాథుడే కంఠోక్తముగా నిరసించియుండుట శిరసావహింపక తీరని ప్రమాణము అది యెవరో చెప్పినమాట కాదు కవి స్వయముగా చెప్పినది సమస్తపద తద్భవము లని గ్రహింపక వైరి పదములుగా చెప్పుటవలన ప్రామాణిక మూర్ధన్యుడగు ఆ మహాకవిని అప్రామాణికుల పట్టికలో చేర్చుట తప్ప సాధించిన ప్రయోజనము లేదు. 'ప్రాణగొడ్డము' అను తిక్కన ప్రయోగ మెట్టిదో సోమనాథుని ప్రయోగములును అట్టివే. 'ప్రాణగొడ్డము' వైరి పదమే యనియు దీనిని సమస్తపద తద్భవమని సమర్థించుట రసియు కొంతమంది అందురు. కాని అది సరికాదు 'వైరి పదమే' అయినచో తిక్కన శిష్యుడు కేతన 'దినకర కొడుకు' మున్నగు వైరి పదములను దోషములనె యెట్లు చెప్పును అతడు తిక్కన ప్రయోగము నెరుగ డనుటకును వీలు లేదు దశకుమార చరిత్రలో తానే రెండుసార్లు 'ప్రాణగొడ్డమును' ప్రయోగించినాడు (దశకు 3—70, 6—94) దీనినిబట్టి 'ప్రాణగొడ్డము' వైరి పదము కాదనా అభిప్రాయము విశద మగుచున్నదిగదా!' 'ప్రాణగొడ్డము'ను తొలుత ప్రయోగించినవాడు నన్నెచోడుడు. (కు. సం) అతడును వైరి పదముల ములు వాడినవాడు కాడు. ఈ విషయ మప్రస్తుతము.

మర్త్య, భక్ష్య, అను శబ్దములు సంస్కృతమున ప్రసిద్ధములు. కాని ఉచ్చారణ సౌలభ్యముగల మర్త, భక్ష—అను పర్యాయపదములను సోమనాథుడు ప్రయోగించెను. 'మర్త లోకమునకు మతి నేతె యొకడు కర్త యున్నాడె లోత్రయ వరద; అక్షణంబునఁ బంచ భక్షముల్ గుడిచి." "మమైన సంత్రుతో మర్తైర్వృతా పాపనాశన" అని మార్కండేయ పురాణమున 'మర్త—శబ్దము ప్రయుక్తము. (శబ్ద కల్పద్రుమః) "మనుష్యః నరః మర్త్యః మర్తః....ఇతి పంచవింశతి ర్మనుష్య నామాని" (నిరుక్తము. నైఘంటుక కాండము 3. అ. 7 ఖం.)

ఇట నొక విషయము చెప్పవలసి యున్నది. సోమనాథుడు పాండిత్య ప్రకాశములగు ప్రౌఢ ప్రయోగములు చేసెను శివరాజ ల్లభుడు, సద్భక్తియుఁడు, సమూహి, సఖుడు, మహద్గురుడు మున్నగునవి. 'వృషభీశ' అనుచో 'వృషభ' శబ్ద సంస్కృత పదత్వము శ్రీ వజ్ఝలవారిచే సాధింపబడినది. ('వృషభీశ' అను సమస్త పద తద్భవము నంగీకరించుట యింతకంటె మేలని తోచుచున్నది మర్త భక్ష శబ్దములను గూడ పాండిత్య స్ఫోరకములుగానే వాడియుండవచ్చును. ప్రతిపక్షులను భ్రమింపజేయుటకు సోమనాథు డిట్టి ప్రయోగములను చేసి యుండును. వైరిపదములనియు భ్రమింపజేయుటకే కాబోలు సోమనాథుడు "భక్తకూటువులు, నిత్యనేమము, మజ్జనబావి" వంటి ప్రయోగములుచేసెను. నిత్యనేమము, మజ్జనబావి— అన్నవి సమస్త పదతద్భవములని చెప్పితిని. 'భక్త కూటువులు' అన్నది 'సర్వధర్మువులు' అను నన్నయ ప్రయోగమువంటిది. ధర్మువు, అర్థువు, కర్మువు—అను ప్రయోగములెట్టివో 'కూటువు' అను ప్రయోగమును అట్టిదే. 'సర్వధర్మువులు' అన్న నన్నయ ప్రయోగమును మూలముగా గొనియే సోమనాథుడు 'భక్తకూటువులు' అని వాడెను దీనిని వైరిపదమని కొందరును, వైరిపదము సోమనాథుడు వాడడు కావున "భక్తకూటములు" అని సంస్కరింపవలెనని కొందరును తలంచుట సరికాదు.

సోమనాథుడు బసవపురాణమున ప్రాసయతులను వాడుట నెవరో ఆక్షేపించిరని పిడుపర్తి సోమన వ్రాసినాడు. ఇట్లే సోమనాథుడు వైరిపదములను వాడుననియు ప్రతిపక్షులాక్షేపించియుందురు. అందుచేతనే ప్రాసయతులు వాడవచ్చు ననుటకు 'యతిర్వా ప్రాసోవా' అను ప్రమాణమును పండితారాధ్య చరిత్రలో నుదాహరించెను. వైరిపదాది దోషములు తనకృతులలో నున్నట్లు భ్రమింపకుండుటకు వైరిపదాది దోషములుగల కృతులు కృతులుకావని కుకవినింద సందర్భమున నుద్ఘాటించెను.

ఛందో విశేషములు:

మగణ నగురువుల నింద్రగణములుగాను, గగ నగణములను సూర్యగణములుగాను అక్కరలలో వాడుట కలదని విన్నకోట పెద్దన వాక్యమువల్ల తెలియుచున్నది. సోమనాథుడు వీటిని ద్విపదలో ప్రవేశపెట్టెను.

(1) ప్రేమం బెలర్పంగ భృత్యాపరాధ
స్వామినో దండయున్ వదువునిష్టించి
(2) సాయక శ్రుతి రసాస్పృక్తస్య జిహ్వా
శ్రీయని యే ప్రొద్దు మ్రోయు గావునను.
(3) అంధక కరిదైత్య వ్యాఘ్ర లాలా

ఈ ప్రయోగములలో మొదటి రెండుచోట్ల గగము సూర్యగణముగాను, మూడవచోట నగురువు నింద్రగణముగాను సోమనాథుడు వాడెను 'సాయక శ్రుతిరసాన్ భక్త జిహ్వాంచలే," ఇత్యాదిగ చేయునవరణలు సరికావు. "రసాస్పృక్తస్య జిహ్వాగ్రే" అన్నది స్కాందపురాణ వచనము. నవిరసాస్పృక్తస్య నామాని కనుక, ణముగ జిహ్వాగ్రత్వంగ (జిహ్వాగ్రే యునంగ—అగునేమో!) నక్షామి, కవులో ధ్భవా యని స్కాందంబు మ్రోయు" అని పండితారాధ్య చరిత్ర. పురాణ వచనము నుట్టంకించునప్పు డిచ్చవచ్చిన ట్లా వాక్యమును మార్చుట సరికాదుగదా!

ఆంధ్ర కవిత్వము పైన రవీంద్ర కవి ప్రభావము

డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

తెలుగులో నవ కవిత్వము 1910 లో ప్రారంభమైంది. 1913 లో రవీంద్రునికి నోబెలు బహుమానము ఇచ్చారు. ఇంచుమించు 1913 లోనే గీతాంజలి ఇంగ్లీషులో వచ్చింది. భారతీయ కవికి ఏ రచనా సౌందర్యము ప్రపంచ ఖ్యాతిని తెచ్చింది అని మాత్రమే కాకుండా రవీంద్రుడు ఏ ఔషధము చేసి నోబెల బహుమానము పొందేడో తెలుసుకునే ఆశతో కూడా తెలుగ కవులు ఆయన రచనల్ని చదివేరు. విశిష్టాద్వైత తత్త్వముతో భారతీయ భక్త కవులు రచించిన గేయాల సుగంధము కొంత కానవచ్చింది, ఏదో రక్తిని కలిగించినా పూర్తిగా అర్థముకాని రచన చాలా కనిపించింది. తెలుగు సంప్రదాయానికీ, పరిచితమైన ఆంగ్లేయ సంప్రదాయానికీ భిన్నంగా ఖండ కావ్య సంపుటాలకు అందపు పేర్లు పెట్టడమూ, ఖండ కావ్యాలకు శీర్షికలు పెట్టకుండా చుక్కలు పెట్టడమూ, నంబర్లివ్వడమూ కానవచ్చింది. పాకము చూపించలేనగాని రవీంద్రకవితో ఉండిన పరిచయము కారణముగా ఆయన రచనలు—బంగళీ భాషలోనివి—తర్జుమా చేయించుకొని, వాటి సారళ్యాన్ని గుర్తించి గురజాడవారు ఆ దరిలోనే తాము పోయేవారేమో నన్న అనుమానము నాకుంది. మహామేధావి కనక రవీంద్రుని కవనాన్ని అనుకరించకనే వంగభాషా కవిత్వములో రవీంద్రుడు తెచ్చిన మార్పును ఆంధ్ర కవిత్వములో తేవడానికని తిన్నని సరళమైన పాట కవిత్వాన్ని రచించి చూచారేమో ననిపించింది నాకు. గురజాడవారి ఆ యత్నము చక్కగా గుర్తించబడక పోవడము మన దురదృష్టమే నంటాను. అందపు పేర్లను అందరూ గురించారూ, కథా కావ్యాలకు కాక ఖండకావ్య సంపుటాలకు, జడకుచ్చులు, నక్షత్రమాల, వూహాగానము, పెలయేటి గానము, తొలకరి, వెంబడిడు, భావ మురళి, కుమారి కంఠము, వివిధ కుసుమావళి అంటూ అందపు పేర్లు పెట్టారు. తక్కిన గుణాలు కూడా ఒక్కమారు గభీమని చొరబడి రాలేదు. గాని క్రమక్రమంగా ప్రవేశించాయి. ముఖ్యంగా రాయప్రోలువారూ, వెంకట పార్వతీశ్వరులూ, కృష్ణశాస్త్రిగారూ, వేదులవారూ రవీంద్రుని కవితవల్ల ప్రభావితు లయ్యారు. ఎంతవరకూ? అన్న ప్రశ్నకు సమాధానము చెప్పుకునే ముందు రవీంద్రుని కవిత్వపు సౌందర్యాన్ని గురించి కొంచెము విమర్శ చేసుకుంటూ పోవడము అవసరము. ఈ విమర్శ ప్రత్యేక ప్రయోజనము కోసము చేసుకునేది కనక ఈ ప్రయోజనానికి అక్కరకు వచ్చే దారుల్లోనే పోగుతుంది గాని తలస్పర్శ కానేరదని మనవి.

తెలుగు కవిత్వములో ప్రేమ అన్నమాట వినబడక మోహము వలపు అన్న శారీరకాకర్షణ సూచకములైన మాటలూ తదనుగుణములైన చేష్టలూ మాత్రమే వర్ణించబడ్డాయి. మొన్న మొన్నటి వరకూ శారీరకాకర్షణ దాటిన ప్రేమ మన కావ్యాలలో లేనేలేదని కాదు గాని, అది కీర్తించబడలేదూ, దాని ఆధిక్యమును కవులు పైకెత్తి చూపనూ లేదు అని అనవచ్చును. వారు ప్రధానముగా వర్ణించినది శరీరశోభా అవయవ పటుత్వమూను కాగా, ప్రేమ ఆకర్షణ అన్నవి వివాహయోగ్యులగు స్త్రీ పురుషుల నడుమనే గాని ఇతరుల జంట నడుమ ఉండగలవన్న స్ఫురణ లోపించింది నసకు. ఏ స్త్రీని వర్ణించినా కవులు శరీర శోభనే వర్ణించారు [illegible] వీక్షణాన్ని అధిగమించినది ఉండగలదన్న వూహే లేకుండింది మనకి.

రవీంద్ర మహాకవి ఎంపూ, స్నేహమూ అభిమానమూ, సానుభూతి, ఇష్టమూ అన్న ఆకర్షణలకు వెన్నెముక ప్రయమైన ప్రేమ విశ్వవ్యాప్త అని గుర్తించి ప్రేమకు గుడికట్టి గంటలు మోగించాడూ, ప్రేమ చుట్టూ పూచే అభిమానాల సుగంధము వెదజల్లేడు తన రచనలలో. రాజకుమారుడు తన ఇంటిముందు నుంచి వెళ్తున్నప్పుడు తన మెడలోని రత్నాలహారము అతని రథము ముందు పడేస్తుంది ఒక తారుణ్య భర. ఆ హారము ఆయన రథచక్రాల క్రింద పడి ధూళిలో ఎర్రని చారగా నలిగిపోయిందే అన్న విచారము లేదామెకు! రాకుమారుడు తన ఇంటిముందు నుంచి వెళ్ళేడూ తన వక్షముమీది హారమును అతని దారిలో విసిరింది ఆమె!. వెన్నవలె సున్నితములైన చేతులతో పాలు పితుకుతూన్నది ఆమె. అతడు ఏమీ కోరలేదు. అడవి అంచులో ఒక చెట్టు చాటున నిలిచి ఆమెను చూస్తున్నాడు! ... 'సూర్యుడు కొంచెము పశ్చిమానికి వాలేడూ', వెదురుపొదలు గాలికి రంయి మంటున్నాయి. నేను దారిలో నడుస్తూ పోతున్నాను. నదీతీరపు కుటీరమును చెట్టు నీడ ఆవరించింది. ఆమెలోన ఒకమూల పనిచేసుకుంటున్నదీ ఆమె గాజుల గలగల మంటున్నాయి. ఆ కుటీరము పక్కన నిలబడాను ఎందుకని తెలియదు!..

ఎందుకమ్మా నీళ్ళ అలా చిమ్మేస్తూ కళ్ళు విప్పి రోడ్డువేపు చూస్తావు ఊరికేయా? అంటూ ఇలాగే ప్రేమ పుష్పపు సహస్రదళాన్ని రవీంద్రుడు దిద్ది తీర్చాడూ వాటి సుగంధాన్ని విరజిమ్మేడు. రవీంద్రుని సాహచర్యముతో రాయప్రోలు వారికి ఆయనగారి విశ్వ ప్రేమానుభవము గట్టిగా తాకింది. రాయప్రోలువారు అప్పటి కప్పుడే హార్మిట్టు, డోరా, అన్న కావ్యాల్లో శారీరకాకర్షణను దాటిన ప్రేమను ప్రపంచించి ఉన్నారు. రవీంద్రుని కావ్యాల తాకిడి కూడా తగిలేసరికి వారు ప్రేమను గురించి భగవద్గీతలు పలకడము ఆరంభించారు. క్రొత్త సరదాలో ఇవి లక్ష్యమును దాటి కూడా వెళ్ళాయా అనిపిస్తుంది. తృణకంకణములో ముక్కుపచ్చ ఆరని ప్రేయసులకు 'హేయ రక్తింద వులూని ప్రేమ రుచికి వెలియవుట' మూ 'వరన సాంగత్య సుఖవిలాసములకన్న దుస్సహ వియోగ భరమె మధుర' మవుటనూ ఉద్ఘాటించి ఆ ప్రేయసులకు వియోగభారాన్నే కశితో అందించారు. 'కష్టకమల' లో కన్ను విప్పని ప్రేమను చూపించారూ 'స్నేహలతాదేవి' లో మొగ్గగానే ఉండిన ప్రేమను కాల్చించారు. 'తెనుగుతోట' లోని ఆ వాహనా, 'జడకుచ్చులు' లోని విరహిణీ ఠాగూరు పద్ధతిలో వాసక సజ్జిక వేచివుండడము వర్ణిస్తూ అందగించారు. అబ్బూరి రామకృష్ణరావుగారు ప్రేమకు గల ఇతర శాఖల నుటంకించీ, అప్రాప్త మనోహరి నగ్గించీ, పూర్వ (జన్మ) ప్రేమను వర్ణించీ ప్రేమనే పైకెత్తి చూపినారు. దువ్వూరి రామిరెడ్డిగారి వనకుమారి వనసీమను వదలి జనపదాలకు ప్రయాణ మాటతో ప్రేమకే పెద్దరికము వచ్చిందా కావ్యములో. బసవరాజువారు 'ఎదమెత్త నోటక్కై సొదగుందరా' అనీ, 'వల పెరుగుల ప్రతికి, కులికి మురిసే కంటే, వలచి విఫలమ్మొంది విలపింప మేలురా' అనీ పాడి ప్రేమవైపే మొగ్గు చూపించారు. వెంకట పార్వతీశ్వరులు ఇంకా వాచ్యంగా 'కోకిలం బూరకయు పాడుకొనుచు నుండె, స్వర్గంపరిలోన [illegible] గురియుచుండె, నవ్వులరస మెంతొ మాధుర్య మగును [illegible] కిది యంతయు నెందుకొఱకు? ప్రేమకొఱకు ప్రేమకొఱకు ప్రేమకొఱకు' అని

ఒత్తి ఒత్తి పలికేరు. ఈ రీతిగా పలువురు కవులు ప్రేమను పానబట్టినప్పటికీ, రవీంద్రుని దృష్టి ఆయనది గానే నిల్చిపోయినది గాని తెలుగువారిలో చక్కగా వ్యాపించలేదు. ప్రేమబాట కిరుదెసలా శిరసెత్తు ప్రతి కుజము ప్రతి సుమము ప్రతి విహంగమరుతము రవీంద్రుని చూపునకు తగులగా, తెలుగు కవులకు ప్రేయసుల వంటియుండే వలపువారికి మరికొంతదూరముదకా విస్తరించి గోచరించింది, ఆ అందమే తెలుగు రచనలలో వినబడింది.

రవీంద్రుని కవిత్వంలోని మరో సొగసు సృష్టి చైతన్యము. మానవులూ వారి చూపులూ, చేష్టలూ, నడకలూ, జంకులూ, ఆశలూ, అభిమానాలూ ఆయన చక్కగా గుర్తించి వర్ణించారన్నది అసలు సత్యానికి సగం కన్నా చిన్నదైన తునక. ఈ చైతన్యాన్ని విశ్వమంతటా ఆయన చూచి వర్ణించారన్నది అసలైన సత్యము ఎడారి దాహపు దుప్పటము పరవడమూ, పచ్చిగడ్డి పోచమీది మోహముతో మండిపోవడమూ పూర్ణ దృష్టిగలవారికే గోచరించగలవు. తాడిచెట్లు తలల్ని ఆకాశానికి వేసి కొట్టుకోడమూ ప్రాతకాలపు స్తబ్ధ సముద్రములో పిట్టపాటల అలలు విరగడమూ రవీంద్రుని వంటి చైతన్య దృక్కులకే అందగలదు. తెల్లవారి, ఆయన కన్నులు విప్పగానే సృష్టి నంతటినీ ఆవరించిన చైతన్య సముద్రపు తరంగాలు భూమివలెనే గంభీరమైన ఆయన హృదయానికి తాకుతాయి. కొండల్లో, లోయల్లో, బాటల్లో నదీ తీరాల్లో, పెండ్లి పందిళ్లలో, పిల్లల గుంపుల్లో, మేఘాలకు పైన, మానవ హృదయపు లోతుల్లో సంచరిస్తూ పాడేస్తారు ఆయన. ఒక్క సౌందర్యమ్మీద ఆయన దృష్టి నిలిచిందా, దాని చుట్టూ క్షీరసాగర తరంగాల్లాగ చైతన్యము ఆవరించేస్తుంది ప్రకృతి అంతా ఆ సౌందర్యానికి—శకుంతలకు అనసూయా ప్రియంవదలలాగ—దోహదము చేస్తుంది ఈలాటి చైతన్యదృష్టి కవుల వర్ణనలను చైతన్యవంతముగా చేస్తుంది. రాయప్రోలువారు 'చక్కని నభంబు రంగుల బిక్కటిల్లె నిండు జవ్వని యరుణపు గండమట్లు, మృత్యువున కేలొ భీతి వహింత్రు జనులు అవల స్వచ్ఛంద సౌందర్య మబ్బుచుండ, పాటలను బాడితిని సెలయేటి పగిది, కాని రంగుల రంగైన మోవి విరిచి నవ్వుచున్నది' కడల నందంపు సందె, నీకు నాకును నడుమ నీ నీలి తెరలు సెజ్జపయి ప్రణయుల మధ్య లజ్జలాగు' అని సన్యములకు బాలిచ్చు మంగళ తరంగిణులు, ప్రకృతిలోని ఆ చైతన్యాన్ని నింపుకున్న ఠాగూర రచనలు వసంతమూ, సఖీసంవరణమూ తెలుగూ చేశారు కృష్ణశాస్త్రిగారు రవీంద్రుని (**'Pluck this little flower' 'When the heart is hard and parched up' 'Do not go my love' 'He came and sat by my side'**) వంటి రచనలను 'వేడె రమ్మ' 'ఒకసారి రావా' 'ఏను నిద్దుర వోదునో యేమొ' 'ఏనుగాటంపు నిద్దురలోన మేను మఱచు' వంటి రచనలలో తెలుగూ చేశారూ, 'ప్రావృడంభోధరస్వామి . గొణుగుకొను చుందువయ్య (**The sky groans likeone in despair**), స్వామీ చిందగ్ధజాంగలము జీవమ్మిది (**The rain has held back for days and days my God, in my acid heart**) ఇరులకడు పొరసి నే వెఱచి ప్రాలిననాడె (**made me open out into this vast mystery**), ఆమె కన్నులలోన నంతాంబరంపు నీలి నీడలు కలవు (**My heart has found its sky in your eyes**) వంటి రచనలలో రవీంద్రుని అందపు టూహలు తెలుగు పూలతో పొదిగి ఇచ్చారు అయితే కృష్ణశాస్త్రిగారు స్వయముగా గొప్ప కవులు. ఠాగూరు ననుకరించి కొంత రచించడమువల్ల ఈయన కవి పట్టానికి ఏ కొదవా రాదు ఠాగూరు దర్శించినట్లుగా సృష్టిచైతన్యాన్ని దర్శించగలగడము ప్రతీ కవీ కోరదగినది. ఆ కోరిక కృష్ణశాస్త్రిగారిలోనూ ఉన్నదీ తక్కినవారి కంటె వారు ఎక్కువ కృతకృత్యులైనా రంటాను. వారి ఉపన్యాసాల్లో ప్రకృతి చైతన్యము మనల్ని పాడూగునా పలకరిస్తూనే ఉంటుం దంటాను. ఏకదేశములే అయినా తేటి వలపు, సుమకాంత వ్రీడ, వరిపంట సిగ్గూ, తెమ్మెర త్రోవలో పరువెత్తు కోయిలపాట, మొండిచేతుల నెత్తి దిశల్ జాచు వనతరులూ, ఇరుల గుసగుసలూ, నిద్దురపోవు వల్లకాడూ, గోదావరీ స్రవంతీ తరంగమాలికల మాగు మలయ పవనుడూ, వీరి సృష్టి చైతన్యానికి మంచి సాక్ష్యాలు. ఒకొక్కచోట, మలయ పవను కౌగిలిలో పులకరించి కంఠమెత్తే ప్రాయంపువంశి విశ్వమోహన జిలిబిలి పెదవులంటే వరకూ ఆ చైతన్యాన్ని, వెంటనంటే రీయన ఈ చైతన్య దర్శనము మినియేచర్ (హ్రస్వము)గానే కాక వదియై గాలియై 'నీలాభ్ర సరసిలో విండు జాబిల్లి రాయంచవలె విహారము సల్పుచుండె, కమ్మ తెమ్మెరలు శాఖా పత్రములనో కల్లోలినీ తరంగములనో డాగె, నాట్యంబు మధురగానంబు మాని గాటంపు నిద్దుర గాంచె శైవలిని, సర్వేశ్వరుని హస్తజలజ యుగ్మమున విశ్వమే హాయిగా విశ్రాంతి జెందె' వంటి విశాల చిత్రములను ఈయన ఇంకా రచించి యుంటే తెలుగు కావ్యాలలోనికి ఠాగూరు సౌందర్యదృష్టి ఇంకా బలంగా దిగి యుండేది.

కవికొండలవారు **'The sleep that flits on baby's 'This dear little naked mendicant pretends to be utterly helpless' 'clasping her pitcher' 'Where, through boulders and scowling stones' 'I stopped for amoment'** అని ఠాగూరు వర్ణించిన సన్నివేశాలను 'నెలబాలుడు' 'ఆత్మవ్యక్తి' అన్న వారి పద్య సంపుటాలలో తెలుగులో ఇచ్చారు బాపిరాజుగారు రవీంద్రుని 'తోటమాలి' లో 12 వ ఖండకావ్యమును తెలుగు చేశారు. కొడాలివారు **'where is they market my song'** ను అనుసరించి 'కాశీరత్నం పూసేచోట' రచించారు. వేదులవారు "పండ్ల రాశి" లోని 49 వ ఖండాన్ని 'ఆశాగానం' గానూ **'this little flute of reed** అన్న భావాన్ని 'ఈ నవవేణు దండ మిటు లేటికి చెక్కెద . . ' గాను తరిమెల పట్టారు రవీంద్రుని రచనల్లోవలెనే ఆధునికుల రచనలలో మార్గశిరాంబుదచ్ఛాయలూ, రాగారుణ సంధ్యలూ, సందడిలేని చంద్రోదయాలూ, నిశ్శబ్దపు నడకలతో నిఖిలేశ్వరుని సంచారాలూ కనబడతాయి రవీంద్రుని పుస్తకాలు వచ్చిన తర్వాతనే తెలుగు ఖండకావ్య సంపుటాలకు అందపు శీర్షికలు వచ్చాయీ, ఖండకావ్యాలకు శీర్షికలు మాయమై వాటి నెత్తిమీదికి చుక్కలు వచ్చాయి. ఒక రిద్దరుకవులు రవీంద్రుని వలె నంబర్లిచ్చారు తమ ఖండకావ్యాలకు. కొంతమంది తమఖండకావ్యాలు ఇంగ్లీషుచేశో చేయించో ప్రచురించారు.

రవీంద్రుని రచనలలో తెలుగుకవులు—అందరూ కాకపోయినా—కొందరు గుర్తించి అనుకరించినది ఆయన ఊర్వశి, అప్సరసల కందరికీ ప్రతినిధిగా ఊర్వశిని ఎంచేడు రవీంద్రుడు "మాతవూ దుహితవూ వధువువూ కావు, నీవు ఊర్వశీ, స్వర్గముయొక్క ఆత్మను కొల్లగొట్టే స్త్రీవి" అంటాడు. ప్రాలిన సంజలో దీపాలు వెలిగించి గుబగుబలాడే గుండెతో సంచారి మంద స్మితంతో రహస్యపుచీకటి గడియలలో శయ్యకు నడిచే స్త్రీ కాదట ఊర్వశి (సర్వ స్వతంత్రమైన సౌందర్యమట) "ఉషస్సువలె మేలి ముసుగే లేని దానవు, సిగ్గరితనమే లేని దానవు తొలి వసంతపు తొలినాట తఱచిన సాగరము నుంచి జీవమధుపాత్ర కుడిచేతా విషము ఎడమచేతా ధరించి ఉదయించావు. క్రూర సముద్రము మంత్రముగ్ధ నాగమువలె తన వేయి పడగలను నీ పాదాల దగ్గర వంచింది . . నిత్య యౌవ్వని ఊర్వశీ, అసలు ఎప్పుడేనా నీవు మొగ్గవు లేతవు బిడ్డవుగా ఉండినావా, లోతైన నీలనిశీథములో రత్నాలకాంతి పగడాలమీదా, ముత్యాలమీదా స్వప్నసీమలమీదా ఆడేచోట నిద్రపోయినావా, పగలు నీ నిండు యౌవ్వనమునకు తెర దీసేవరకూ ? అనంతాశ్చర్యమైన నిన్ను అన్ని యుగాల లోనూ అందరు పురుషులూ అర్చించా రూర్వశీ ! నీ కడగంటి చూపుల తాకిడికి ప్రపంచము యౌవనోద్వేగముతో గుబగుబ మంటుంది. మౌని తన తపోఫలాన్ని నీ పాదాలదగ్గర అర్పిస్తాడు, నీ లావణ్యగంధముచుట్టూ కవుల గీతాలు బంభరములై మూగుతాయి. నీ మంజీరముల స్వర్ణకింకిణులు పట్టి గాలిగుండెకు కూడా గుచ్చుకుంటాయి . . సృష్టికాంత హృదయ రక్తముతో నీ పాదలాక్ష రాగరంజిత మవుతుంది. తరిగితమయ్యే కాంక్షామస్తకము మీద నీ ఏకపాద లాస్యము ఊర్వశీ. పరమ పురుషుని చలిత స్వప్నవిహారమానసము నీ లీలా విహారము, నిత్యము ఊర్వశీ" అన్నాడు రవీంద్రుడు. రవీంద్రుని ఊర్వశి సౌందర్యము ముద్దకట్టిన వ్యాహారూపము. మానవుడు వెంట బెట్టే సర్వతంత్ర స్వతంత్ర సౌందర్యాన్ని ఊర్వశీ వ్యాజముతో వర్ణించాడు. రవీంద్రుడు విరవకుంఠనవతీ నిత్య యౌవనా విషామృతధారిణీ, జీవన జీవమూ కవులా కళాకర్తలా భాగ్య సర్వస్వమూ ఊర్వశీ వ్యాజాన్న వర్ణించాడు రవీంద్రుడు.

ఈమె పాదమంజీరపు స్వర్ణకింకిణులు గాలి గుండెలకేవా గుచ్చుకోగల వన్నప్పుడు తెలుగు కవులకు గుచ్చుకోలేక పోతాయా ? అడివి బాపిరాజుగారు 'ఎందుకు గుచ్చుకోవూ' అన్నట్టుగా 'శశికళ' లో ఇష్టదేవత అన్న పద్యాలు చెప్పారు. దానిలో వారు తేల్చిన వార్త ఇది "హితు లందరికీ వారి ఇష్టదేవులు కలరు. యెంకొక్క దేవత్తై యెలిసెనట ఒక్కరికి . హృదయేశ్వరికి . వకుళమాలిక వైచి వరియించె .. నొకడు, కిన్నెర .... విలాసితుడు ఒకండు, ఊర్వశీ ప్రేమోల్లాసి ... యొకడు, సుందరీ మృదుహాస చంద్రికాశోభితులు జంట కవులు" అని రవీంద్రుని ఊర్వశి ఆయనకు ప్రేయసి కాదు, మానవుడు మానవుడు సహజంగా అర్చించే అందాన్ని సంపూర్ణసౌందర్యాన్ని, ఆయన ఊర్వశిగా మలచినారు. ఇల్లాలు అందమైనదైనా అందుబాటులోలేని పరకాంత సౌందర్యాన్ని క్రీగంట పరిశీలిస్తాడు గృహస్థుడు పరిపూర్ణ సౌందర్యము ఏ ఒక్క స్త్రీకీ ఉండదు. ఇంటరంభలవంటి ఇంతులుండగ తామై యత్నించి ప్రబతిమాలి కోరుకోవలసిన)పాని సంపర్కానికి యత్నిస్తారు 'చవటలు' సౌందర్యాన్ని, మునుగేలేని సౌందర్యాన్ని, సంపూర్ణ సౌందర్యాన్ని, అమృతాన్నీ (అత్యాసక్తి అయిపోతే) హాలాహలాన్నీ ఇచ్చే నిత్యయౌవన పూర్ణసౌందర్యాన్ని, ఊర్వశినిగా మలిచాడు రవీంద్రుడు, తన ఆరాధ్య దేవతను కానేకాదు. తెలుగుకవులు మెచ్చినది ఇలాటి సౌందర్యాన్నికాదు యెంకి, ప్రేమకు అంకితమై పోయిన పతివ్రత ఈ 'పతి' పెండ్లాడినవాడు కాకుంటేమాత్రము తగ్గేదేమిటి ? అని కాబోలు నండూరి సుబ్బారావుగారి ప్రశ్న ఎంకి జగదేకసుందరికాదు. నాయుడి ఆరాధ్య ప్రేయసి. కాగా, మానవుని ఆరాధ్య ప్రేయసీ జగద్వాభరా సౌందర్యవతికాదు రవీంద్రుని ఊర్వశివలె శివశంకరుల 'హృదయేశ్వరి' యెంకివంటి ఏకనాయకారాధ్య ప్రేయసియే, సుందరికూడా కాదేమో ననిపిస్తోందినాకు. 'హృదయేశ్వరి' కావ్యమంతా ఆ ప్రేయసుని ప్రేమయాత్రలూ మానసపూజా నిండిన కావ్యము 'నీవు నా దృష్టిలో మహాదేవివమ్మ' అనడములో ఏకదేశ నిష్ఠమైన ప్రేమ బలమే తెలుస్తుందిగాని ప్రపంచించబడిన ప్రేమ తెలియరాదు 'తెలియకపోతే తప్పేమిటీ ?, అంటారా ?, ఏపీలేదు తెలుగుకవు లగ్గించిన సుందరులు ఇష్ట దేవతలే, ఊర్వశివలె సౌందర్యప్రతుకలుకారని చెప్పడమే ఇక్కడి నా ఆశయము. కిన్నెరసాని విశ్వనాథవారి ఇష్టదేవతకాదు, మరివారి హోగిరికుమారి మాత్రమే విశేషించి ఆమె నది, మానవికూడాకాదు 'సుందరి' పింగళ కాటూరి కవుల ఇష్టదేవత ? కాదు, అది బాపిరాజుగారి వెర్రిఊహ ప్రపంచించిన సౌందర్యాన్ని రవీంద్రుడు ఊర్వశిగామలచితే తమతమ ఆరాధ్య ప్రేయసి సౌందర్యాన్ని ఆకర్షణనీ పెంచి రచించారు కొందరు తెలుగుకవులు. వారిది ప్రేమ చిత్రణపు సరాకాష్ఠ ? రవీంద్రుని ఊర్వశీ ప్రభావమా ? అని అడిగితే నేను మొదటిదే నంటాను.

కృష్ణ శాస్త్రిగారి 'ఊర్వశి' మాత్రము రవీంద్రుని ఊర్వశికి జూనియరే అనిపిస్తోంది రవీంద్రుని ఊర్వశి గీతపు ప్రతిధ్వనులు "కాలము పసిపాప కనులిచ్చిన యుషస్సు' (నందు) హాలాహలము అమృతశీలరసము తొలి ప్రొద్దు.... చరణ కరుణా మధుకణమ్ము (మంజీర కింకిణియేకాదా ఇది ?) నీలినిశీధి ... అమృతలావణ్యము . మోసికొందునా వాదుగీతములను నిన్ను అనంతకాలము.... ముక్కోటి దేవతలకనులు.. . సుమములయ్యె తొలివసంత కాలపు ప్రభాతము" అన్నవి ఈ అభిప్రాయానికి దారులు అయితే, ఈమెకూడా కవికి యెరుకలేకుండా కవికుమారు డన్వేషించిన ప్రేయసి అయిపోయినదా అనిపించే ఊహలూ కానవస్తున్నాయి కృష్ణశాస్త్రిగారి రచనలో కృష పక్షానంతర ప్రవాసములో నీడవోలెనిలిచి ఈమె మూగకనులతో పలుకరించినదటా, తారవలె మోహినీహాసమల్లి ప్రవుల రుచియై అడుగుల మ్రోలవ్రాలినదటా, పాణిగ్రహణమ్మటా, ఇన్నికల్పాలు యెదనడంగిన వేదనఇపుడు .అపూర్వ కరుణార్ద్ర నీరవమూర్తి యగుచు పలుకరించినదట ! సౌందర్యమును గురించినది కాదీ ప్రసంగము, సుందరిని గురించినదే. అవును, 'నాసభా' అని వేగిరిస్తుందీ, ఓరగా ఓరగా నొరుగు నింద్రుని శిరసు విడిపోయిపడినదీ, చలియింపని చేయి తన చేయిని కీలిస్తే చలియించే కంఠము నిలిచి పాగుతుంది సందేహములేదు. ఈమె కవికుమారుని సుందరియే, సౌందర్యప్రతీకకాదు, రవీంద్రుని ఊర్వశి కాదు, ఇంద్రుని ఊర్వశి. రవీంద్రుని ఊర్వశి ఆయనగారి మానసపుత్రి ఈ యూర్వశి కవిగారి ప్రేయసి అవతారము

అయితే మరి ఈ సందర్భములో (మనకు) రవీంద్రుని ఊర్వసియూసేల ? అని అడిగితే "ఈ అందరి కవుల సుందరులూ— బాపిరాజుగారి శశికళతోసహా— రవీంద్రుని ఊర్వశీ సౌందర్యసామగ్రిని ఎంతోకొంత వాడుకొన్నట్టివారే కనకా" నంటాను. రవీంద్రుని ఊర్వశియొక్క లాలిత్యమూ, చంచలలాస్యమూ, క్షీరసాగరతరంగ నృత్యమూ, అమర సౌందర్యమూ తెలుగుకవితలో పై కవుల ప్రేయసీ కవితా సుందరీ—, రూపాలలోనేకాక, సహదేవ సూర్యప్రకాశరావు 'హృదయ రక్తమును పాదలాక్షగా ధరించిన' సుందరిలోనూ కాటూరి నరసింహరావు.... 'కలలపాలాలు చెమ్మగిలగా, దరహాసతుషారచంద్రికల్' జల్లుచు 'ద్యోమందార వనాంతరసీమల' చరించు అదృశ్య సౌందర్యములోనూ, ఇంద్రకంటివారి 'బర్హిశిఖా చకచ్చకితనేత్రలోనూ, వేదులవారి 'ఆశాపథాంతరాళ పారిజాతమ్ము, ప్రేమ జీవన విభాత కైశికీగీతి . జగదీశు మకుటాగ్ర సీమనుండి యుర్విపై జారిన సుధామయూఖరేఖ'లోనూ, శ్రీశ్రీ 'యువకాశల నవపేశల సుమగీతావరణం'లో, నండూరి ఉత్తరయెంకిలో, విశ్వేశ్వరరావు తారా కోమలాంగిలో అబ్బూరివారి 'జపాసుమా'వృతరాణిలో, సంపత్ సుధాబాలలో, చివరికి పురిపండా (ప్రబంధ ?) సుందరిలో తొంగిచూస్తున్నాయి రాగూరు జగత్సౌందర్యాన్ని ఊర్వశినిగా చూస్తే తెలుగు కవులు సుందరిని జగత్తంతటా" వ్యాపింపజేశారు

రవీంద్రుని రచనలలో తెలుగుకవులు గుర్తించిన నాలుగో సౌందర్యము గీతాంజలిది. చిరకాలంగా వంగదేశములో ప్రేమభక్తి ఉద్యమము గౌరాంగ విద్యాపతి గోవిందదాసు చండీదాసుల గీతాలలో అభిమానోద్యమంగా పెరిగినది. రవీంద్రులు విద్యాపతి గోవిందదాసు చండీదాసు గేయాన్ని అనువదించారూ. కబీరు పాటల్ని నూరింటిని అనువదించి ప్రచురించారు. వీరందరూకాక రవీంద్రుడు తండ్రిగారితో చేసిన హిమాలయోపాంత పర్యటనాలూ బ్రహ్మసమాజ ప్రార్థనా కార్యక్రమాలూ చేరి ఆయనను గొప్పభక్తుణ్నిగా తరిమెణపట్టాయి. "నిను నావాడవని స్ఫురించగలిగినంత ఎడము నాకుండనిమ్ము తండ్రీ" అంటారు ఆయన గీతాంజలిలో. 'నీ బరువు నువ్వే మోయగలవా మూఢుడా, స్వామిమీదవెయ్యి నీ భారమంతా" అంటారు విశిష్టాద్వైతము వైపే ఆయన మొగ్గు. పరమేశ్వరుణ్ణి రాణిగా, ప్రభువుగా, తండ్రిగా, రక్షకుడుగా, మిత్రుడుగా దారితోడుగా కవిగా గాయకుడుగా గీతాంజలిలో ఆయన అర్చించారు ఈ పరమభక్తికితోడు బ్రతుకు సందడిలోని ఆసక్తి రవీంద్రుని రచనలలో బలంగా తోస్తుంది ఆయనకవి ఈ ప్రపంచము ఆయనకు ప్రీతిపాత్రము. 'ఈ చిన్నపాత్రను జీవన మధువుతో నింపీవంచేసీ నింపీవంచేసీ చూస్తుంటావు ప్రభూ' అని జీవితాన్నే మధుర వస్తువుగానూ, ఆత్మను పాత్రనుగానూ సూచిస్తారాయన. సన్యాసమూ 'బంధమోచనమూ' తనకు రుచించవని పలుమారులు చెప్తారు గీతాంజలిలో పరమునిఎడ ప్రపత్తి జీవిత మాధుర్య చైతన్యమూ అనే జీవననదులు రెండుచేరి ఆయ. గీతాంజలికి భక్తికిగల చల్లదనమూ జీవితానుభవానికి గల మాధుర్యమూ ఇచ్చాయి గీతాంజలిలోని నూటమూడు గీతాలలోనూ తొంభయికి మించినవాటిలో ఈ యమునా గంగా సంగమము గోచరిస్తూనే వుంటుంది ఆ గీతాలు చదివినప్పుడు జీవితానుభవాల స్పర్శ మన నరాలను జల్లుమనుపిస్తే ఆయన ప్రపత్తి నరాలస్వరాలను గుత్తులుగా పుష్పింపజేస్తుంది. జీవితానుభవాల మాధుర్యపులోతులు రవీంద్రుడు చూడగలిగినంతగా అందరికీ అందవు. కనుక వారిగీతాలలోని అనుభవాలు మనకు స్ఫురించనిచోట రచన 'ఏదియో అపూర్వ మాధురరక్తి స్ఫురించు కాని అర్థమ్ముకాని భావగీతాలవలె' తోస్తుంది "ఈ చిన్న వేణుసుషిరమును నీవు కొండలమీదికీ లోయలలోనికీ తీసుకొనిపోయి నిత్యనూతన రాగములు మ్రోయించినావు" అన్నభావము "నీ దయాలనవే కొండలూ అడవులూ ద్రిమ్మరినా మధురగీతాలు పాడగలిగినాను ప్రభూ" అన్నభావపు అందపురూపము. కవులెందరో తాళీదళసంపుట కాంతారములో తిరిగితే రవీంద్రుడు సౌందర్యసీమలలో తిరిగినాడు 'రచనకు నిత్యనూతనత్వము సుందరప్రకృతి దర్శనము వల్ల అలవడుతుంది' అన్న సత్యం, 'హృదయమే సర్వ సుందర సృష్టికి

...వము' అన్న ప్రసన్న భావమాధుర్యముతో చేరుతోంది ఈ (వాలి) గీతములో, "సృష్టిలో అందమయిన కొండల్ని లోయల్ని సృష్టించినట్లే నిత్య నూతన గేయాల్ని సృష్టించావు ప్రభూ. ఆ గేయాలకు ఈ చిన్నిహృదయము సాధనమైనది మహాప్రభూ" అని పూర్ణప్రపత్తి మార్గంలో ధ్వనిస్తుంది, "ఇంట్లో కూర్చుని ఇతరులకావ్యాల్ని కాదయ్యా వళ్ళువెయ్యడమూ) నిసర్గ సుందరమైన సృష్టిని అనుభవించాలి. అప్పుడు నిత్య నూతనత్వము అలవడుతుంది గేయాలకు" అని పరమసత్యమార్గంలోనూ ధ్వనిస్తుంది ఈ గేయానికి తాత్పర్యము అయితే మాధుర్యమే వాచ్యార్థ ప్రాధాన్యము. "ఈ చిన్న పూవును కోసి తీసుకో, ఆలసించకు ప్రభూ, వాడిపోయి ధూళిలో రాలిపోతుందేమో, దీనికి నీ హారములో చోటు లేకపోతేపోనీ నీ చేతితో కొంతబాధా స్పర్శనైనా దయచేసి కోసుకో." అంటాడు మరోగీతంలో పువ్వూ, కోసుకోడమూ హారము గుచ్చడమూ అందపుసామగ్రి. ఈ వస్తువవల్ల మాధురశక్తి కలుగుతుంది. వేళ ఉండగానే కోసుకోమంటే, 'నా కవిత్వము ప్రక్కదారిబట్టి, నా జీవితము దారి తప్పి నిష్ఫలమై, పోకముందే నీదిగాచేసుకో ప్రభూ' అని అర్థము తనదీ ఆ చిన్నిపూవు కోసుకుని తీసుకో ప్రభూ అంటున్నాడు. మరి ఆయన జీవితమూ కాక, కవిత్వమూకాక వేరేమికాగలదు ఈ పూవు ? రెండూ జమిలిగా స్ఫురిస్తాయి కూడాను. 'ఎప్రశాలువకప్పుకొని మాయింటికి కొచ్చిందొక రివాల్వర్' అన్న వాచార్థ జీవనియైన రచనవంటిది కాదిది పరిచితమైన సౌందర్యాన్ని మోగించి అపరిచిత సౌందర్యాన్ని జల్లుమని రేపేరచన. "నగల గలగిలి గునగునల్ని ముంచేస్తుందం"టాడు ఏదో గీతంలో. దీని వ్యాఖ్యార్థము అందరికీ అందుతుంది. గీతమునంగతి చెబుతున్నాడు కనక కవిత్వమూ అలంకార సామగ్రి స్ఫురిస్తుంది. 'భాషాభేజాలకుపోతే అందముయొక్క గునగునలు మునిగిపోతాయి' అని స్ఫురిస్తుంది అందమన్నదే పరమేశ్వరుడు. ఆయన గునగునలూ, మునిగిపోతాయట అలంకారాల గలగలలో ఈ స్ఫురణ రాగానే న...గవాలు తెరుచుకుంటాయి. మనచె తన్వము ముందు, ఇంత యుగము చేసి రాగూరు సాధించినది సుందరేశ్వరుని గునగునలు మాత్రమేనట!' ఓ కవికులగురూ, నేను నీ చరణాశ్రయుడను (శిష్యుడను)' అంటాడు పరమేశ్వరుడు అందము మాత్రమేకాద, కవికూడానట! ఇక్కడ ఇంకొకవీధి పొడకట్టి సాగిపోతుంది. 'గునగునలు' అభిమానులమధ్యనే జనింపగలవు ఈ 'గునగునలు' అనేపదము ప్రేయసులనుకూడా భరించి చిత్తప్రాదయకాగలదు, ...టలను భరించి భూదేవి కాగలదు. అర్థము కాలేదంటారేమిటీ ... ...డటు అదా! ధ్వనిని సర్వాంగణముగా అర్థము చేసుకోలేని ...ధ రవీంద్రుని గీతాలలో తెలియనిది ఏదో మాధుర్య మున్నదంటారు. ఆయన ...గా ... స్ఫురింపించి అజ్ఞాతసీమలకు తప్పుకుని పోవడము కొ... ... అజ్ఞా... అనిరాచ..., అస్వాధీన—, సౌందర్యాన్ని వెంటదగిలి ... ...లు ... ...లాటి దూరపు మాధుర్యాన్ని లక్ష్య...మాగా ... ...వ... ... ...గు. ఈ రచనలు మనకు దూరముగానైనే ...యి ... ...సాధన ...కా... అని వన్నడిగితే నాకు నమ్మకము లేదంటాను

"అస్మదీయ కంఠమెమ్మనందాడునుండె ఒకయోదోగీతి" "ఏదో నన్ను ...ంచాడు నెందుకొరకో" "ఈ యనంత పథమ్మున నెంతదూరమరుగుదుమో నాకె తెలియనిగదా" "...ఘూరిణి యెందువు బ్బెనో....యెచటికి బోవునో... యని .నిరువంకల నేగినాగ ఎంతయేగిన దుద కానిపించలేదు," అంటూ గిరికుమారుడు, 'ఏలొకో యెప్పుడో యెటులనోగాని మాయుమయ్యెద' 'ఏదో యూదితిని .. నేదో పాడితి.... వడేదో పాడగ.. ఆ వెతపాటక దెవ్వడో' 'పాడితి నేమేమో' 'దూరముగ లేవంచు వానిని దూరి వదలితిని' 'ఎత్తుకొని ... ఎచటికేని' 'ఎచటి కేగుచు నుంటివో యేమొనేడు' 'ఎల్లెడల నెందుకో పర్యాలతి పోవ' 'యోతా యెటకోయెటకో' 'ఎవ్వ రెగురలేని స్వప్నసీమల కూహా ప్రపంచములకు' అని కృష్ణశాస్త్రి, 'ఏ వసంతానిలమొ ఏ గానకలికలమొ నాయెడదనిండా నిండిపోయినది' అని వేదుల, 'ఓ మర్మకవి.... మోకానవనంబున, నే మూలయందో యే పూవు బొదరింట, నే యాకునందో.... నెయ్యేతనో వసియించెదవుగాని' 'యే యజ్ఞాత. తట తరువీధి, నే యానంద కూలనమీరణ ....చ్ఛాయ్య, ఏ యలౌకికమార్గ ... ధూళి' అంటూ రామిరెడ్డి. రాయప్రోలువారు 'స్వప్న కుమారము' అంటూ ఒకచిన్న కావ్యమే వ్రాశారు అజ్ఞాతసుందరి చుట్టూ రామిరెడ్డిగారూ ఒకమర్మకావ్యము 'యువక స్వప్నము' వ్రాశారు ఇవి అసలే పలకరించకపోవడమువల్ల ఇలాటి రచనలకు మర్మకవిత్వమని పేరిచ్చి 'మర్మకవితయనుచు మారుమూలలమండి తురక బిబ్బివోలె తొంగిచూచు ముసుగే కాని దీనిమోముగానగరాదు రవికిగాని ప్రౌఢకవికిగాని" అని అధిక్షేపించారు జనమంచివారు సౌందర్యముయొక్క తత్త్వము మర్మమే కావచ్చును గాని మర్మమైనదంతా సుందరముకాదుగదా ? అందుకే రవీంద్రుణ్ణికూడా 'మీ యీగేయాలకు అర్థముఏమిటి'అని సమకాలికులు అడిగేరు.

జీవిత చర్యలను భగవదర్పణముగా ఠాగూరు మలచినట్లు, మలచడములో కృతకృత్యులు కాకపోయినా ఆధునికులు తమ భక్తిని మధుర భావాన్వితముగా మలచడములో కొంతనేర్పు చూపించారు 'కలుష దుర్ధ్వాంతపంకసంకలిత కుహరముల జనించు మదీయాశ్రుమలినధార, స్వామి భవదీయపాధదేశమున బారి పరమపావన జాహ్నవి ప్రతిభగాంచు, నంటారు కృష్ణశాస్త్రిగారు 'ఈ నవవేణుదండ మిటులేటికి జెక్కెద వేలచిల్లులై పో నొగిలించెదం చడలిపోయితి, వర పుటాల్ప గాడ్పులన్ గానముగాగ మార్పుటకె గాయని ఇప్పుడు నే గ్రహించితిన్, కాని విశీర మీ హృదయనాళ మెటుల్పలికింతువో ప్రభూ" అన్నారు వేదులవారు ఇది ఠాగూరు గీతాంజలి తొలిపద్యములోని భావమును తరిమెణపటి నట్లున్నది. 'పీరి నిరీక్షణము' 'ఉత్కంఠా' 'ఆశాగానము' 'పూవు' 'ముక్తావళి' 'పూజా ప్రసూనములు' భక్తిశిఖరాల మెత్తునందుకొన్నవి. ఇంతచక్కగా ప్రేమభక్తిని వెదజల్లిన ఖండకావ్యములు ఆధునికుల రచనలలో నేను చూడలెదు. వీటిలోపమల్లా ఠాగూరు రచనల తర్వాతరావడమే) 'ప్రేమభక్తిని' అన్నానా ? అవును పై రచనలు ప్రేమయే భక్తిగా పరిణమించిన సన్నివేశాల్ని చూపిస్తున్నాయి రాధాదేవికి కృష్ణునివిషాదగల ప్రేమయే భక్తిగామారినదీ పుష్పించినది ప్రభువో, రాణియో, సహచరియో ప్రియుడో, తండ్రియో, తల్లియో, ఎవరోఒకరు మనలో ఒక్కొక్కరికి జీవితకాలములో అత్యంత ప్రేమపాత్రులుగా ఉంటారు. జగదీశ్వరుని ప్రేమ ఈయీ ప్రేమలు విశ్వమంతటా విస్తరించినంత వుంటుందని విశ్వసించి ఆయనను ఆ బాంధవ్య ద్వారమున నన్వేషించగలరు ఈ భక్తులు ఈ పద్ధతిలో వీరిప్రేమయే భక్తిగా మారిపోతుంది. రవీంద్రుని గీతాంజలిలో ప్రేమ భక్తియొక్క సహస్రదళాలు చల్లగా విరుస్తూ కానవస్తాయి మనకి. అయితే భక్తిమాత్రము ప్రేమగా మారరదా—రుక్మిణీ దేవిలోవలె?—అని ప్రశ్న వేసుకుని వెతికితే, కృష్ణశాస్త్రిగారి మహతిలోనూ వేదులవారి 'మురళి' 'రాధ' 'ప్రభూ'లోనూ ఉదాహరణలు గోచరిస్తాయి. వేదులవారిది ముక్తసరి వ్యవహారము కనుక కొంచెం నిదానంగా పరిశీలిస్తేగాని వారి రచనల ధోరణి తెల్లము కాదు, కృష్ణశాస్త్రిగారిది జెట్ప్లేను ధోరణి గొంతువిప్పగానే లాగుతుంది ఆయనపిలుపు. 'ఉపశమింపని తపనయేనాకున్న భాగ్యము కన్నతండ్రీ' అంటారు. ఇంకేంకావాలి ? 'తెరచికొన్నది స్వామి విరితావి కౌగిలి విరిసికొన్నది కరుణగుధియు చల్లనిచూపు' ఇక సందేహములేల ? 'కోటలో కొలువులో మేటిరారాజె, వేయి చేతులుచాచి వెలుగుచున్నాడు,' నట్టనివారిదే తప్పు! 'ఒక వసంతమునైన ఒక ప్రబాతములోన ప్రకటింపవా దేవదేవా ? 'ఇంతకన్న పెద్దకోరిక ఎవరికైనాకలదా ? 'మన్నుమిన్నులు కలసికొన్న ఆ చోటేదో ఎన్నాళ కందునో దేవా' 'తుదిలేని యాత్రయిది యెటులు సాగింతునో కదలనే లేనోయిదేవా!. ...దములిపేయిమ్ము పథములిపేయిమ్ము నడిపతా నీ కడకుదేవా,' మార్గాల కిశోరన్యాయము! "నీ రుద్ర నేత్రములే తెలి..., ప్రభు, పాలి...ము నా బ్రతుకులో నలుమూలల' ఈ భాగ్యము ఏ ఏకాంతపు గడియలలోనో అందరూ కోరవలసినదేకాదా ? ఈ భావలహరి, ఈ దివ్యసుమమాల కైలాసగిరీ వైకుంఠ నగరి వదలి ఈ రెండుజగాలూ నిండిన పరమేశ్వరున కంకితము. ఇవి రవీంద్రుని గీతములకు అనుకరణాలుకావు భక్తిపారవశ్యము రవీంద్రుని రచనలలో మందాకిని అయితే, ఈ తెలుగుకవిపోట గంగాఝరియైనది. ఇది 'విశ్వమంతా ప్రాణవిభుని మందిరమైన వీధివాకిలి యేదిచెల్లెలా, విశ్వవిభుడే రా...

వెంట వెంటరాగ పిలుపేది తలుపేది చెల్వలా' అని రాధనోట మందాకినీ తరంగ ఘోషము వినిపిస్తుంది. "తొలి ప్రొద్దు కొండపై మొలిచె నొక దేవళము, వెలుగు గుడిమొగసాల నిలిచె యాత్రాజనము" అంటూ జ్యోతిర్థ యాత్రల్ని చూపిస్తుంది. గీతాంజలి వెంకట పార్వతీశ్వరులచే ఏ కాంతసేవ చేయించినది. వీరుభావాల్ని నిశ్శ్రేణిగా నమర్చి చదువరికి పద్య పర నిర్వృతి కలిగించవెంచే ఆధునిక కవులలోని వారుకారు, మరి రచనా సౌందర్యమును ప్రయోగింపజేసి మెప్పించవెంచే ప్రబంధ సంప్రదాయపు కవులు వీరి 'కావ్య కుసుమావళిలో' శీర్షికలు ఆధునికములూ రచన ప్రాచీనములూను. సరసాలమూ కలకంఠీ, మందారమూ యెలదేటి, కల్పకమూ, చిలుక, సంతానమూ వలిగాలి అరుణరాగమూ, ఘంటారవములూ, కెందమ్మి కొలనూ, వీణలూ, నెలవంక, రాజహంసలూ వంటి ప్రబంధ కవితా సామగ్రి వీటికి సమృద్ధిగా గలదు. రచన యే వస్తువు యే భావమును మెఱుగుపెట్టుతూన్నప్పటికీ ఆ సామగ్రి గృహములోనుంచి సగంధ వాయువులూ దిగ్దందుభులూ అరుణరాగాలూ వచ్చి చేతులు చేతులు పట్టుకుని చుట్టూ నిలబడతాయి. సమస్వరపదాలు రంగుల చీరెల ముత్తైదువులై వచ్చి సాయపడతాయి. 'సుమనోరమము' ప్రక్కన సురభిళం, సుప్రసన్నం, సురుచిరం, శుభము, సుఖము నిలబడతాయి ప్రకృతితో భావము చిత్తము దేహము, చిగుళ్ళతో మొనలు ఇగురులు పల్లవములు; విద్యుత్ప్రభాపుంజముతో భవ్యవాద్య స్వరం, సుకుమార మారుతం, దివ్యపరిమళం, కోయిల కుహూ స్వరముతో మోహన శుకాలాపము, అలిలస్వనములూ, యెందేటి నాదములూ చేరి వినబడతాయి. వీటి కోలాహలముతో రచన— వడకుదుటి వారు 'ఆమోదము'లో నన్నట్లు — పారవశ్యమున వానందవిహారము గావించుచున్న కవిభావనందనో ద్యానము'నే అనిపిస్తుంది. అయితే, పారవశ్యము చదువరికి కూడా కలగవలెనంటే పారవశ్యము కలిగించే పరిచిత దృశ్యాలూ భావాలూ వుండాలి రచనలో. ఏకాంత సేవలో వున్నభావాలు సామరస్యపు కైసేతతో శబ్దాలంకార రవళిలో మునిగిపోతాయి. రచయితలకు రచనావేగము మీదనేగాని భావనైశిత్యముమీద దృష్టి ఎక్కువలేదు.

రవీంద్రుని కవితా ప్రభావాలని ఇంతవరకూ చెప్పినవి కొన్ని వీరి రచనల్లోనూ కనబడతాయి. అర్థము కాకుండా రచించడము కాక 'అది యేమొ ఏమొ' అని పరిచిత వస్తువును దూరంగా పెట్టడమున్నది. రవీంద్రుడు ప్రవచించిన ప్రేమను వ్యంగ్యముగా ధ్వనించ(లే)క ప్రణయము ప్రణయము అంటూ పదిహేను పంక్తులలో పదిహేను మార్లు ప్రయోగించి ప్రణయాన్ని ప్రకటయము చెయ్యడముంది. (ఇది ఈ కవులు కావ్య కుసుమావళినుంచి బాగా సాధకము చేశారు. 31 'అపుడు' లు, 14 'కొఱకు' లు, 17 'మధుర' లు, 18 'ప్రణయ' లు ఒకొక్క ఖండకావ్యములోనే కానవస్తాయి) రవీంద్రుని గీతాంజలిలోని రాజమార్గంబులో రతనాల రథము, తలపులో పలుకులో ఉడబాటు, నిదురలో హాయిగా నే నున్నయపుడ ఎరుగకుండ వచ్చి యేమేమో చేసి, (వాస్తవానికి ఏకాంతసేవలో స్వామి భక్తురాలు ఎరుగకుండ రాలేదు.) వంటి వాక్యాలను వాడుకోవడ ముంది. అయితే వీటి నన్నిటిని మించి రవీంద్రుడు సృష్టి అంతటా వీక్షించి ఆయా సందర్భాలలో మెఱపించిన ప్రకృతి చైతన్యము వీరి ఏకాంతసేవలోని మంచుతెర మీది పొగమంచు నాటకము కోసము గుమి కూడింది. అరుణరాగముతో సుప్రభాత ప్రభాస్ఫూర్తి కాన్పించినది కరములు సాచి సూర్యాభ్యుదయము కనకధారల జిమ్మినది. ప్రకృతి యదియేమొ రాగ సంపన్నమైనది ఆశ్చర్యము గొలుపు సాధనాలు!) భక్తురాలు కోయిలను 'పాడవేమె' యని ప్రబోధించినది. ప్రకృతిమీద చనువు గలట్టి భక్తురాలీమె. కోయిల ను పాడమనుటలో ప్రేక్షకులకు ఈమె అతిలోకత స్ఫురించి జరగబోయే నాటకాన్ని దూరంగా నిలబడి చూడడానికి తయారు చేస్తుంది. ఘనతరంబైన ఉదయరాగముతో ఆత్మరాగ ప్రభాపుంజమైక్యమైనది భావ విద్యుల్లతా ప్రదీపంబుతోడ భాను దివ్య ప్రభారాశి లీనమయ్యె. (ఈ సంగతులు భక్తురాలి పక్షాన కవులు మనకు చెపుతున్నారు. లేదా ఇవి ఆమె స్వగతా లనకోవాలి) కోకిల ను పాడమని భక్తురాలు రెండవమారు ప్రబోధించినది భ్రమరసుందరి పద్మాననమున నుండి ... శ్రుతి వేసినది నెమ్మినెరజాణ నృత్యము సలిపినది. గోరవంక చిలుక చెవులలో ఏమేమొ చెప్పినది. కోకిలను పాడమని మూడవసారి హెచ్చరించినది. భక్తురాలు. ఈ రీతిగా ప్రకృతి భక్తురాలి ఉద్యమమునకు విధేయురాలుగా ఉండినది. స్వామి క్షణకాలము నిలిచి అంతర్థానుడైనాక భక్తురాలు తుమ్మెదను పుష్పరథమును తోలి తెమ్మన్నది విరులను 'నానాథు గన్నావటమ్మ' అని వేడినది కవులకు సహజముగా గోచరించే ప్రకృతి చైతన్యము రవీంద్రుని రచనలలో చక్కగా అమరిపోతుంది వెంకట పార్వతీశ్వరులు కోయిలనూ భ్రమరసుందరినీ గోరవంకనూ భక్తురాలి ఏకాంత సేవకు సహాయముగా తెచ్చి కూర్చినారు. ('పాడవేమమ్మ, పాడవేమె', 'లోక మోహనుమీది మశోకములను' అనుటవల్ల ఈ వేడికోలు ఆవెగారి తన్మయతలో జరిగినదని అనుకొనుట సాధ్యముకాలేదు అన్నట్లు, 'కల్యాణగీతితో కల కంఠి చొక్క' నని ఆమె చెప్పెను గదా ? పూల రథము కూడ సిద్ధమైనది. ఆమె పూలరథం బెక్కి పోయెడువేళ'? చిత్తమును చెదరవద్దని ప్రబతిమాలింది) విభుడు విచ్చేడు వేళ చెలి కలకంఠి, మరాళి, రాచిల్క, రథముమీద కూర్చున్నారూ తుమ్మెద రథము తోలింది. కనుక ఈ దృశ్యము ప్రకృతి దృశ్యము కాదు, నాటక దృశ్యమే.

రవీంద్రుడు పెక్కు గీతములలో మెరపించిన మధుర భావము కూడ ఏకాంతసేవలో ముద్దగట్టినది. అయితే, ఆయన "ఒక్క క్షణము నీ సరసను మార్చోనియ్యి' 'పగలు నీకూ నాకూ నడుమ టింగు టింగుమని నీ గుసగుసల్ని ముంచేస్తాయి' 'ఆతని చేతులలో నప్పర్పించుకోడానికి నేను వేచిఉన్నాను' 'ఆతడు వచ్చి నా ప్రక్క కూర్చున్నాడు. (మొద్దు నిద్దరతో) నేను లేవనేలేదు.' 'సంకేత స్థలమునకు (అభిసారికనై) నేను నడుస్తుండగా నిశ్శబ్ద నిశీథములో నావెంట నంటేవా రెవరూ ?' అంటూ భక్తుని భావములతో ప్రియుల వర్ణనముల మేళనమును ధ్వనిస్తూ భక్తుని హృదయ సౌందర్యమును ధ్వనించారూ, వెంకట పార్వతీశ్వరులు "ఎదుట నున్నట్టి ప్రాణేశ్వరు నిన్ను గౌగిలింతమటన్న కౌతూహలమున', 'ఎఱుగకుండగ వచ్చి యేమేమొ చేసి', 'సరసను జేరి విరజాజి సురటిల విసరుచునుండ', 'ఏమేమొ మనసులో నెంచుటే కాని, తిన్నగా నా కోర్కె తెలుపనే లేదు' అంటూ మధురభావాన్ని సిసలైన మధురభావంగా తీర్చేశారు. భక్తురాలు కుబ్జరీతిగా 'ప్రణయరాజ్యంబు పాలింత మిక రమ్ము ప్రణయాధి నాథ' అని బయటపడిపోతుంది. ఈ సన్నివేశములో కవులు దూకించిన 'ప్రణయ' వెల్లువ (18 'ప్రణయ'లు) భావ మాధుర్యాన్ని కాక ప్రణయపు మాధుర్యాన్నే మరుగులు కట్టేస్తున్నది. మధురభావ మనగా ప్రణయపు భావము కాదు, ప్రణయములోని మధుర భావము. ప్రణయములోని ఆకర్షణ భావమే మధుర భావము గాని ప్రణయ చర్య కాదు. కుబ్జది కామమే కదా ? కామము శారీరకము, మధుర భావము మనస్సుది. మనస్సు హాయామా నతిక్రమించి శరీరాన్ని కికురించే మధుర భావము భక్తిగంధముగా కాక వ్యక్తి కామముగా కనబడిపోతుంది బాబాఫరీదూ, కబీరూ వంటి భక్తుల గీతాలు మధురభావాన్ని ధ్వనిస్తాయిగదా, మరి వాటిలో కామము ధ్వనిస్తున్నదా ? 'ఏకాంతసేవ' లో భక్తురాలి ఆహ్వానములోనే కాక, నాథుని తనతో కూర్చినట్టయితే తా నివ్వబోయే కానుకల పట్టీలోనూ, 'చుక్క గుబ్బెతలు', 'నలరుగన్నియలు' 'నాకలోలాక్షు' లు 'విపిన సుందరులు' తన నాథుని కికురించినారన్న అలుకలోనూ, 'సవతు లందరలోన జరితార్థనైతి' వంటి పలుకులలోనూ 'కాంత' కన్పించినంతగా 'సేవ' కన్పించక ఇది కాంతసేవ యో ననిపిస్తుంది. ఠాగూరు విశ్వమందంతటా దర్శించిన ప్రేమను వీరు ఒక్క భక్తురాలిలోనే జొప్పించుట వల్లనూ, ఆయన భక్తి సుమగంధమును మధురభావముగా ప్రపంచించగా వీరు భక్తిని వ్యక్తి ప్రేమగా ఘనీభవింప జేయుటలోనూ, ఆయన రచన అలంకారములను తీసి అవతల పెట్టగా వీరి రచన శబ్దపు గంటలు గుత్తులు గుత్తులుగా మోగించుటతోనూ ఈ కావ్యము ప్రేమ, భక్తి, ప్రకృతి సౌందర్య సామగ్రుల రంగులు శబ్ద సామరస్యములో ప్రతిఫలించి చక్కని కవితా కెలైడస్కోపుగా తీరిన దనిపిస్తున్నది నాకు స్వప్న ప్రపంచపు ప్రేయసి ప్రేమ జీవితము కవిత్వపు ఒపేరాగా తీరినదన్నా అనవచ్చు ననుకుంటాను గీతాంజలికీ దీనికీ సామరస్య మేమీ కానరాలేదు నాకు

గీతాంజలిలోని 'మర్మ' గుణము మాత్రము ఎక్కువ మందికి పట్టుబడలేదు. (మర్మము అన్నది నా మాట కాదు, ఇతరులు కొంద రన్నట్టిది) అర్థము

చక్కగా తెలియకపోవడము కాదు మర్మమంటే ఈ సత్యాన్ని గుర్తించకే కాబోలు పెక్కురు కవులు అజ్ఞాత సీమలలోకి తమ రచనల్ని తోసిపెట్టారు. రాయప్రోలువారు కష్ట కమలలో కొంత అచ్ఛాదనాతంత్రము నవలంబించారూ వారి స్వప్న కుమారములోనూ రామిరెడ్డిగారి యువక స్వప్నములోనూ మంచుతెరలు దిగి నిలిచాయి అయితే రవీంద్రుని కవిత్వము అర్థముకాకపోడానికి కారణాలు వారి యత్న ఫలితాలు కావు సంప్రదాయాన్నే శిరసావహిస్తూ రచించక తన భావావేశానికి తగినట్లూ దానికి చేరువగా ఉండేటట్లూ ఆయన రచించడమే వారి రచన మనకు తేటతెల్లముగా తెలియకపోడానికి కారణము సత్య సౌందర్యముల నడిమి సీమలో వారి కవితాకన్య విహరించును. సత్యాన్ని వేదాంతముగానూ సౌందర్యాన్ని కవిత్వంగానూ వింగడించుకుని, తర్కించుకునీ, వ్యాఖ్యానించుకునీ ఆనందించారు మనవారు రవీంద్రుని అనుభవమూ రచనా వ్యాసంగమూ ఈ రెండింటి నడిమి సంధ్యాకాలంలో వాటిని అవగాహన చెయ్యాలంటే సత్యాన్నీ, సౌందర్యాన్నీ గుర్తించుకుని 'ఈ రచన ఈ రీతిగా పై రెండింటినీ కలిపించి' అని చెపితేగాని— 'కాళిదాసాది కవుల రచనల నానందించిన—మన పండితులు సంతోషించలేరు రవీంద్రుని చైతన్యానికి, ఒంటినిండా బురదతో 'రారా బాబూ, రా' అని పిలిచే స్వామిని పూరికే కనువిప్పి చూచే దున్న కూడా పలకరించే సౌందర్యమే 'చిన్న పిల్లవాడు తన కంచంలోనిది పిసుకు తింటే సహించే తల్లి, చిన్ని కుక్కపిల్ల—ఆసకు వీలున్న విధంగా—ఆమె కంచం తాకబోతే భరించదు' అన్న ప్రకృతి సత్యమూ సౌందర్య సామగ్రే ఇవి మన దళసరి చర్మాలకు తగలకపోతే పోతుంది, ఏవి చెయ్యడమూ ? ఒకొక్కచోట రవీంద్రుడు వాడిన రూపకమూ ఉత్ప్రేక్షా కలిసిపోయి ధ్వనిస్తాయి ఒకొక్క అలంకారాన్నే విడదీసి 'ఇది ఈ రీతిగా ధ్వనిస్తుంది ఇది ఈ రీతిగా ధ్వనిస్తుందీ ఈ రెండూ రవీంద్రుని రచనలో ఈ రీతిగా మేళవించాయి' అని ఆయన కవితా కుమారి అందపు జడను విడదీసి పాయలుగా చూపితేగాని—గంగాయాం ఘోష అంటే అర్థము చేసుకోడానికి ఆలంకారికుల వ్యాఖ్యానాన్ని కోరే—పండితులు తృప్తిపడరు. పోనియ్యండి ముందుకుపోయే కావ్య సరస్వతితో అడుగు కలపలేక స్నానఘట్టాలు లాగ వారు వెనక్కి నిలిచిపోవడము తప్పూ కాదూ, నష్టమూ కాదు

కృష్ణశాస్త్రిగారొకరిలో ఆవేశబలము అలంకారాల్ని మెలిపెట్టి చిక్కుపెట్టడము కానవస్తుంది 'ఆకులో ఆకునై' అని ఆయన అనగానే పండిత మహాశయులు విమర్శాఖడ్గాలు పట్టుకుని వెంటబెట్టారు. 'ఆకులో ఆకుంటుందా ?' అని (హేమంతకాలపు ప్రకృతి మంచు కన్నీటి తెరలతోపాటు, హృదయాహ్లాదకారిణిగా మన , వొరిగిన వెన్నెల (కూడా యేల (ఉంటున్నదీ ?) అన్న రచనకూ ఇదేగతి ! రూపక ఉత్ప్రేక్షలు ఒకదాన్ని ఒకటి తోసుకొచ్చే ఉరవడిలోని వేగశక్తి తుపాన లాగ మన శక్తికి మించి సాగిపోనూ వచ్చునూ, మన దృష్టికి వెర్రిగనూ కనబడవచ్చును, కవి ఏం చెయ్యగలడూ?

వ్యవస్థ

శ్రీ మధురాంతకం రాజారాం

అప్పుడే ప్రొద్దు క్రుంకింది. చలికాలపు సాయంకాలమేమో సందె చీకట్లు గుప్పుమన ముసురుకుంటున్నాయి. వారం రోజులనుంచీ రోజూ కొకటి రెండుతడవలుగావచ్చి పరామర్శించిపోతున్న వానజల్లుల మూలంగా వాతావరణం తడిగావుంది. శరీరానికి ఇంపితంగాలేని చల్లటిగాలి విసురుగా పారాడుతోంది ఏ విధంగా చూచినా వాహ్యాళి వెడలడానికి అది అనువైన సమయంకాదు కానీ అది కొత్తవూరు ఆ వూళ్ళో వుండదలచుకున్నది ఒకటిరెండు రోజులమాత్రం మళ్ళీ జీవితకాలంలో అక్కడికి రావడం కుదురుతుందో కుదరదో తెలియదు. ఎక్కడికివెళ్ళినా అవకాశమున్నంతలో అక్కడివిశేషాలను గురించి తెలుసుకోవాలన్నది మానవుడి వ్యాసంగాలను ఎక్కువచేస్తున్న జిజ్ఞాసలో ఒకటి!

ఏనా ఆ వూళ్ళో విశేషాలేమున్నాయి? వూరిశివార్లలో జీర్ణ దేవాలయాలున్నాయి. వూళ్ళో మురికినీటి కాలువ లున్నాయి పరుగిడుతున్న జెర్రిపోతుల్లా మెలికలు తిరిగిపోతున్న వీధులున్నాయి నేలమాళిగల్లాంటి పెంకుటిళ్ళు ఏ లారీయో వీధంటవెళ్తే హుమ్మని పైకిలేచే ఎర్రటిదుమ్ము. అవాసముద్రంలో తేలియాడుతున్న ద్వీపంకాదుగానీ ఆ వూళ్ళో ఏ చేదబావి నీరుత్రాగిచూచినా ఆ వూహ నిజమే కావచ్చుననిపిస్తుంది అన్నింటికన్నా విచిత్రం ఆ వూళ్ళో అదొక రకపు ముళ్ళచెట్లు వినా మరొక భూమీజం మొలవదు అథవా మొలిచినా ఆ చవిటి పర్రలో అదిపెరిగి పెద్దదయ్యే ప్రమాదానికి అవకాశాలేవు. కంచెల్లోనూ అదే, కాలువగట్లనా అదే! ఇంటి పెరళ్ళలోనూ అదే, మంటి దిబ్బల్లోనూ అదే! చెట్టులేని దేశంలో ఆముదపుచెట్టే మహావృక్షమంటారు. ఆ సామెతను యించుక సవరించుకుంటే, ఆ వూరివారి పాలిటికి ఆ ముళ్ళచెట్టే మందార తరువు!

పైన ఉదహరించిన విశేషాలమాటకేంగానీ ఆ వూళ్ళో కొట్టవచ్చినట్టుగా భాసించే విడ్డూరంఒకటి కనిపిస్తుంది మనుషులు! సందుల్లో గొందుల్లో రచ్చల్లో రాజవీధుల్లో క్రిక్కిరిసిన మనుషులు! ఉన్న అసౌకర్యాల కన్నింటికీ తట్టుకుని యిందరు మనుషులక్కడ కాలం వెళ్ళదీస్తున్నందుకు కారణమేమిటో విచారించగా తెలిసింది. ఆ వూరు గొప్పవ్యాపారకేంద్రమట! వ్యాపారానికి తోడుగా యిటీవల ఆ ప్రాంతంలో గనులు కొన్ని బయట పడ్డాయట! ఈ ఉదంతం తెలియగానే బెల్లానికి చీమల్లా, కొల్లేటికి కొంగల్లా జనం గుంపులుగుంపులుగా తరలి వచ్చేశారట!

“గనులమూలంగా మా వూరికెంత శోభవచ్చి పడిందనుకున్నారు బావగారూ! ఎవరినైతే చూడాలని ఆ వూళ్ళో దిగానో ఆ దూరపు బంధువుమాటల సందర్భంలో చెప్పినసంగతి. “అద్దెరేట్లు పెరిగిపోయాయి. ఆరు మాసాల్లో నేనొక పాకవేయబోతున్నానని చెబితే దానికిప్పుడే అడ్వాన్సు యిడుతుంది మునుపీ వూళ్ళో టిక్కుటిక్కుమంటూ ఓ సినిమా టెంటువుండేది. ఇప్పుడుదానితో పాటుగా రెండు పక్కాథియేటర్లున్నాయి. కొత్తచిత్రం విడుదలైనరోజున టిక్కెట్టు దొరకదు. అగ్గిపెట్టె కావలసివస్తే యింతకుమునుపు బజారుదాకా వెళ్ళవలసివచ్చేది ఇప్పుడు వీధివీధికీ ఓ బంకు వెలసింది అంతేకాదండోయ్! ఇప్పుడు మా వూళ్ళో రిక్షాలుగూడా వున్నాయి......”

ఊరి పెరుగుదల ఆ గృహస్థుడికి హర్షదాయకం కావడంలో ఆశ్చర్యమేమీ లేదు. మీదుమిక్కిలి ఆయన వూళ్ళో అయిదారు స్వంతయిళ్ళున్నాయి. సినిమా థియేటరులో వాటాగూడావుంది ఆ వూళ్ళో ఎందరు మనుషులుంటే ఆయనకంత ఆనందం. కానీ పొరబాటునో గ్రహపాటునో ఆ వూరికివచ్చి ఒకటి రెండు రోజుల్లో వెళ్ళిపోనున్న మానవుడికి అదేమంత ఆనందదాయకం కాకపోవడంగూడా సహజమే! కానైతే లభ్యమైన విషయ పరిజ్ఞానంమాత్రం బాటసారి తన భుజానికి తగిలించుకున్న చద్దన్నం మూటలా ఎప్పుడో ఒకప్పుడు తప్పకుండా ఆదుకుంటుందన్నది పెద్దల అనుభవం అందుకు తార్కాణగా ఊరి చివరికొనదాకా వీధుల్లో గస్తీతిరిగి చివరకు రాత్రి ఎనిమిదిగంటలప్పుడు యింటికి దారి తెలియక ఒకానొక శృంగాటకంలో నిలిచిపోయిన నాకు ఆ ఊళ్ళో రిక్షాలున్నాయన్న విషయం తటాలున స్ఫురణకు వచ్చింది

కానీ ఒక సందేహం సాయంత్రం అయిదుగంటలనుంచీ జరుగుతున్న పురవిహారంలో మచ్చుకైనా కనిపించని రిక్షాబండి యిప్పుడు నా అవసరాన్ని గుర్తించగలదన్న నమ్మకమేమిటి? నమ్మకమైతే లేదుగానీ అదృష్టమంటూ ఒకటి లేకపోలేదు ఈ ప్రపంచంలో కాకతాళీయంగా ఎలాంటి విచిత్ర సంఘటనలైనా జరిగే అవకాశాలున్నాయి అదృష్టమో, కాకతాళీయమో, ఎలాగైతే నేమి పది పదిహేను నిమిషాలకల్లా ఓ రిక్షా ప్రత్యక్షమైంది.

ఒక్క చూపులుచూస్తూ దిగాలుపడివున్న నాంకాస్తి చప్పున పసిగట్టేసి నట్టున్నాడు రిక్షావాడు— “కూర్చోండిబాబూ! ఎక్కడికి పోవాలి మీరు?” అంటూ దగ్గరికి వచ్చేశాడు

గమ్యస్థానం చెప్పాను.

“పాతచావడివీధా! ఎక్కడుందది?” కళ్ళు చిన్నవిచేసి నొసలు చిట్లిస్తూ అతడు ప్రశ్నించాడు.

అతడలా ప్రశ్నించిన క్షణంలో నేను ఉలికిపడ్డాను. ఈ కంఠస్వరాన్ని ఎక్కడో విన్నట్టుంది! ఇతగాణ్ణి ఎక్కడో చూచినట్టు గుర్తు! మబ్బుల గములో చిలిపితనాలు ఒలకబోసే మెరపుతునకలాంటి పూర్వ స్మృతి అది. ఆ స్మృతిని అందిపుచ్చుకోవాలన్న గట్టి ప్రయత్నంలో ప్రశ్నకు బదులుచెప్పుకోవాలన్న విషయంగూడా జ్ఞప్తికి వచ్చిందిగాదు.

“ఎలా వెళ్ళాలో తెలియదా మీకు?” అతడే మళ్ళీ ప్రశ్నించాడు.

“అరవయ్యేళ్ళొచ్చినా నడిచి వెళ్ళగలిగేపాటి ఓపిక లేకపోలేదు. ఏ వైపుగా వెళ్ళాలన్నదే సమస్య” అన్నాను

“ఏం చేద్దాం మరి! పోనీ కూచోండి ఎవరినైనా అడిగితే అదే తెలుస్తుంది.”

కూర్చున్నాను. మూడు చక్రాలబండి పరుగు లంకించుకుంది.

వెనుకవైపునుంచీ ఎంతసేపుచూచినా అతణ్ణి పోల్చుకోవడం దుస్తరం. ఉన్నదొకటే గత్యంతరం. “అలాగైతే నువ్వూ నాలాగే ఈ వూరికి క్రొత్తగా వచ్చావన్నమాట! అన్నట్టు ఈ వూళ్ళో ఎన్నిరిక్షా లున్నాయబ్బీ?” అంటూ సంభాషణకు ఉపక్రమించాను

“ఎన్నో ఎక్కడివి! ముచ్చటగా ఓ అరడజను బళ్ళున్నాయి. అవైనా సెకండ్‌హాండు, థర్డ్‌హాండు బళ్ళు! ఓ ఆసామీ తీసుకొచ్చి ఈ వూళ్ళో పారేశాడు. మీరు మాకు కిరాయి డబ్బులిస్తే మేమాయనకు అద్దె చెల్లించుకుంటాము.” చటాలున వెనుదిరిగి అడిగాడతడు—“మిగిలేదేమిటని అడగరే?”

నిజం చెప్పొద్దూ, నాకా వివరాలన్నీ తెలుసుకోవాలని లేదు. ఇతగాడు ఏ వూరినుంచి ఇక్కడికి వచ్చాడు ? ఎక్కడ, ఏ సందర్భంలో ఇతణ్ణి చూడ్డం తటస్థించి వుంటుంది ? ఇతణ్ణి పోల్చుకోవాలన్న కుతూహలం నాలో క్షణక్షణానికీ ఉద్ధృత మవుతున్న దెందుకు ? ఎలా పోల్చుకోవడం యితణ్ణి ?

కాలం గడిచి పోతోంది.

రిక్షా పరుగిడుతోంది.

ఎంత లేదన్నా అతనికి యాభై యేళ్ళుండకపోవు. పొట్టి క్రాపింగు. మామూలుగా సాహేబులు వాడుక చేసే లుంగీని చుట్టుకున్నాడు. కాకీచొక్కా తొడుక్కున్నాడు. నిండామునిగిన తర్వాత చలిబాధకు వెరవని వైఖరిలాగా అతడి ముఖంలో ఏదో కర్కశత్వంవుంది. పూసలవెంట దారంలాగా అతడి మాటల్లో పెళుసుతనంవుంది. కారణమేమిటో సరిగ్గా చెప్పలేనుగానీ అత డీ రకపు జీవితానికి అలవాటు పడినవాడులా లేదు. ఇతడు బ్రతికిచెడినవాడా ? లేక చెడిపోయి యిలా బ్రతుకుతున్నాడా ?

ఆఖరు కొక నిర్ణయానికి వచ్చేశాను. ఈ ముసుగులో గుద్దులాటకు స్వస్తిచెప్పి అబ్బీ ! నీ పేరేమిటి ? ఎక్కడినుంచీ యిక్కడికి నీ రాక ? అని మాటిగా అడిగేస్తే !

అడగవచ్చు! కాని అతడు సజావుగా సమాధానం చెబుతాడో చెప్పడో... ఒకవేళ చెప్పకపోయినా నాకుపెద్దగా నష్టమయ్యే దేముంది ?

ప్రశ్న నాలుక చివరిదాకా వచ్చేసరికి రిక్షా ఆగిపోయింది. ఒకనిముషం ఆగుకోమని చెప్పి రిక్షావాడు వీధికొకవారగావున్న చెక్కల కొట్టును సమీపించాడు.

ఆ కొట్టు చాలాచిన్నది. అందులోవున్న వస్తువులు మరీతక్కువ సగానికి పైగా ఖాళీగానేవుందది. బుడ్డీదీపపు గుడ్డివెలుగులో కునికిపాట్లు పడుతున్న ఆ కొట్టు ఆసామికిగూడా యాభై యేళ్ళుంటాయి. బురదనీటిలో ప్రతిబింబంలా వున్న అతడిముఖం రిక్షావాలా కనిపించగానే వికసించింది.

"నీ పనే హాయిగావుందిరా బాబూ ! చూస్తున్నానుగా ! ఉదయంనుంచీ బేరాలు తగులుతూనే వున్నాయి నీకు ! నాదేముంది ? సాయంకాలం మూడు గంటలకనగా ఓ శాల్తీవచ్చి ఓ అరపెట్టెడు సిగరెట్లు పట్టుకెళ్ళాడు. అప్పటి మంచీ ఓ నయాపైసా చేతిలో పడివుంటే ఒట్టు ! మంచోచెడో ఓ పడవలో ప్రయాణంచేస్తూ వచ్చాం యిందాకా ! నడిమంతరపు సిరిలాంటి దేదైనా తగులుకుంటే జతగాణ్ణి మరచిపోవద్దు......"

కొట్టు ఆసామి యింకా మాట్లాడుతూనే వున్నాడు. రిక్షావాలా ఓ కట్ట బీడీలు కొనుక్కుని తిరిగివచ్చి తన ఆసనంపైన అధివసించాడు. చిత్రమేమిటంటే ఎలా వెళ్ళాలో నాకబుచేసి తెలుసుకోకపోయినా రిక్షా గురిపెట్టిన బాణంలా గమ్యస్థానం చేరుకోగలిగింది. రిక్షావాడికి తానాశించినంతకన్నా కాస్త ఎక్కువగానే ప్రతిఫలం ముట్టడంవల్ల యింటి గుమ్మందగ్గర బేరాలాడుతూ నిల్చోవలసిన యిబ్బందిగూడా తప్పింది. భోజనాలవేళ మీరిపోతోందేమో, యింటిల్లిపాదీ అతిథిసత్తముడి రాకకోసం కాచుకుని కూచున్నారు. తొమ్మిదింటికలా భోజనాలు పూర్తికావచ్చాయి. ఏ కరువుపెడుతున్న ఈ కార్యకలాపాలన్నీ యాంత్రికంగా జరిగిపోతున్నాయి. మనసుమాత్రం గత జీవిత సంఘటనల కొండకోనల్లో కురంగంలా విహరిస్తోంది.

*　　　*　　　*　　　*

పాతికేళ్ళ క్రిందట మండుటెండల తలబిరుసుతనాన్ని తగ్గించగలిగే సాటి తొలి ముంగారు వానలకోసం మానవులు ఎదురుచూస్తున్న ఒకానొక గ్రీష్మకాలంలో ప్రారంభమవుతుందీకథ. ఆ రోజు ఉదయం రంగసముద్రంలో జిల్లాబోర్డు మాధ్యమిక పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. రంగసముద్రం పెద్దగ్రామం. చూట్టూరాదట్టంగా కొబ్బరితోటలున్నాయి. గ్రామంలో ఉత్సాహవంతులైన పెద్దమనుషులున్నారు. దండిగా కొబ్బరిమట్టలు తెప్పించి వాళ్ళు బడికోసమని కొత్తగా కట్టిన కట్టడంఎదుట పెద్దగా పందిరివేయించారు. బళ్ళతో యిసుకతెప్పించి పందిరిక్రింద పోయించారు. జిల్లాకలెక్టరుగారూ, విద్యాశాఖాధికారిగారు సభలో ఉపన్యసించి, లాంఛనంగా పాఠశాలను ప్రారంభించి ఉదయం పదిపదకొండు గంటలకల్లా వెళ్ళిపోయారు. మునసబుగారింటినుంచీ కారియర్‌లో భోజనంవచ్చింది. భోజనంచేసి చేయికడుక్కుంటూ వుండగా నా కోసం ఎవరోవచ్చారని తెలిసింది. ఎవరైవుంటారా అని వితర్కించుకుంటూ వెలుపలికివచ్చాను. పందిరిక్రింద గుంజకానుకుని నిల్చున్న ఓ యువతి కనిపించింది. కట్టుకున్న తెల్లటిచీరలో, తొడుక్కున్న ఎర్రటి రవికలో ఆమె పుండరీకపుష్పంలా వుంది రాయంచ చంచువుల్ల కాడదగ్గరగాయంతిని ఒక్కింతవాడిపోయి అప్పుడే తేరుకుంటున్న అల్లితామర పువ్వులా ఎండలో రోడ్డుదగ్గరనుంచీ నాలుగు ఫర్లాంగుల దూరం నడిచిరావడంతో ముంగురులు చెదరిపోయి ఆమెముఖం వాడిపోయింది. అంగ సౌష్టవంద్వారా ఆమెశారీరికారోగ్యాన్నీ, కళ్ళల్లో చిప్పిల్లుతున్న కాంతుల్నిబట్టి మానసికారోగ్యాన్నీ యిట్టేపోల్చుకోవచ్చు. ఇక లేదని అంచనా వేసినా ఆమె వయస్సు యిరవైరెండుకు మించినట్టు తోచదు. ద్వారందగ్గర నేను కనిపించగానే చేతులు జోడించి నమస్కరించింది. ఎందుకు, ఏమిటి, ఎవరు అన్న ప్రశ్నలు నా గొంతుకలో తారాడుతుండగానే చేతిసంచీలోనుంచీ ఓ కాగితం పైకి తీసింది.

"ఈరోజుదయమే నన్నిక్కడికి వెళ్ళమని అపాయింట్‌మెంటు ఆర్డరు చేతికిచ్చారు. మీకాపీ పోస్టులో వస్తుంది అందాకా వేచి చూడనవసరం లేదు ! ఇప్పుడే డ్యూటీలో చేర్చుకున్నా సరే ! ఏం చేసినా మీయిష్టం !"

"మిమ్మల్ని ఈ స్కూల్లో వేశారన్నమాట ?" ఆశ్చర్యంతో ప్రశ్నించాను.

"ఇదివరకొక ఎయిడెడ్ స్కూల్లో పనిచేసేదాన్ని ! జిల్లాబోర్డు ఉద్యోగానికి యిదే ప్రథమం! రంగసముద్రం చాలా మంచివూరన్నారు. పైగా పి. ఏ. గారు మిమ్మల్నిగురించిగూడా చెప్పారు......"

"ఏమని చెప్పారు ?"

"ఆయన చెప్పిందల్లా నేను చెబుతే అదంతా పొగడ్తక్రిందికే వస్తుంది. ముక్తసరిగా చెప్పాలంటే ఆయన మీరు చాలామంచివారన్నారు. మీ దగ్గర పనిచేసే అదృష్టం అందరికీ దొరికేదికాదనికూడా అన్నారు...."

"కొంపదీసి మీరాయన మాటల్ని నమ్మేశారా ఏమిటి ?"

"అబ్బే, అలా తొందరపడే స్వభావంకాదు నాది ! కానీ యిక్కడికివచ్చి మీతో మాట్లాడినతర్వాత ఈ కొద్దిపాటి పరిచయంతో ఆయన మాటల్ని నమ్మవచ్చుననే అనిపిస్తోంది...."

"భలేవారే మీరు...." నవ్వుతూ ఆమె తీసుకొచ్చిన జిల్లాబోర్డువారి ఉత్తరువుకేసి చూచాను. దానిమూలంగా ఆమెనుగురించి నాకు తెలిసినవివరాలు చాలాతక్కువ. లేదంటే ఒకముఖ్యమైన వర్తమానం మాత్రం తెలిసింది ఆమె పేరు శకుంతల.

"మరిప్పుడు మీకు భోజనం ?"— అడిగాను

"రెండు పూటలకు చాలేటట్టుగా తెచ్చుకున్నాను రేపటినుంచీ వంట చేసుకుంటాను. నాకోసం మీరొకగది చూపెట్టగలిగితేచాలు . "

అలాగైతే నాకంటే ఆవిడ పరిస్థితే నయమన్నమాట ! శ్రీమతిగారు రెండోకాన్పుకోసం పుట్టింటికి వెళ్ళినరోజులు. ప్రసవమైనతరువాత మూడు మాసాలకుగానీ తిరిగిరాదు. అప్పటివరకూ నాకావుళ్ళో తిండికి ఠికాణా ఎలాగో అంతుపట్టడంలేదు

రంగసముద్రం మునసబుగారు శకుంతలకోసం ఓ పూరింటిని ఖాళీ చేయించి నివాసయోగ్యంగా రూపొందించారు. స్కూలు పదిగంటలకైతే ఆమె తొమ్మిదీ నలభైకలా వచ్చేసేది. క్లాసులో ప్రవేశించగానే పాఠం ప్రారంభించేది. పనిపూర్తికాగానే తలవంచుకుని తనదారంట తాను యింటికివెళ్ళిపోయేది ఉద్యోగానికి సంబంధించిన విషయాల్లో ఆమెను ప్రేలెత్తి చూపడానికి గానీ, సలహాలు యివ్వడానికిగానీ అవకాశముండేదిగాదు.

రోజులు గడిచిపోతున్నాయి.

పాఠాయింపు పూర్తవ్వ బడుదవిచ్చి పి. ఎ. గారు రంగసముద్రాన్ని మన్నవి చేశారని చెప్పింది శకుంతల మొదటమొదట నాకూ అలాంటి అభిప్రాయమే కలిగింది పైగా నోరుమంచిదైతే వూరు మంచిదవుతుందని చెబుతారుగూడా శకుంతల నోరు మంచిదవునో కాదో నాకుతెలియదు. కానైతే ఆమె సూటిగా మితంగా మాట్లాడుతుంది అందచందాలతో, విద్యావివేకాలతో బాటుగ అమితభాషిత్వంగూడా ఆమెకు సంబంధించిన ఆకర్షణల్లో ఒకటిగా పరిణమించింది ఆమె పెదవి కదిపితే వాగమృతాన్ని గ్రోలాలనీ, నవ్వితే ముత్యాలు ఏరుకోవాలనీ ఎందరెందరు ఆకాంక్షించారో నేను చెప్పలేను! లోకం ద్వంద్వ ప్రవృత్తులక నిలయం. వెలుగువెంట చీకటిలాగా, మంచీచెడూ ఒకదానివెంట ఒకటి వుండక తప్పదు. యువతీ, సౌందర్యవతీ శకుంతల హాయిగా పెళ్ళిచేసుకుని సంసారిక జీవితమన్న కంచుకోటలో సురక్షితంగా కూర్చోకుండా ఆమె ఈ సంఘంలో ఒంటరిగా నిర్భయంగా ఎలా సంచరించగలుగుతోంది? ఎంతగా ఆలోచించినా ఈ ప్రశ్నకు సమాధానం తోచేదిగాదు. ఐనా ఇలాంటి ఎడతెగని ఆలోచనల వల్ల శకుంతలకైనా, నాకైనా ఒరగిబోయే దేముందిగనుక ఏది ఎలాజరగాల అలాగె జరిగితీరుతుంది పాఠశాల సక్రమంగా నిర్వహింపబడడంవరకే ప్రధానోపాధ్యాయుడి బాధ్యత అందులో పనిచేస్తున్నవారి వ్యక్తిగత గుణశీలాల గురించిన చర్చ అతనికి అనవసరము, అప్రస్తుతంగూడా!

కానీ ఒకవ్యక్తిపైన వేరొకవ్యక్తి, ఒకవిషయంపైన వేరొకవిషయం ఆధారపడి ఏ వ్యక్తిగానీ, ఏ విషయంగానీ తనంతట తానుగా జీవించడానికి వీల్లేని ఈ ప్రపంచంలో కథ లేర్పడడానికి హేతువులు సైతం తమంతట తాము గా ఉప్పతిల్లకపోవు!— ఆ వూరివిూదుగా పట్టణానికి వెళ్ళే బస్సులో స్వగ్రామం నుంచీ భోజనంవచ్చే ఏర్పాటు చేసుకున్నాను బస్సుల రాకపోకల కేవలం మానవుల అదృష్ట దురదృష్టాలకు సంబంధించినవి గతుకులరోడ్డుపైన ఆ బస్సువస్తే వచ్చేది లేకుంటే ఎక్కడో శుభ్రంగా ఆగిపోయేది బస్సురాదనీ, ఆ పూట కిక తిండిలేదనీ తేలిపోయిన పరిస్థితిలో నన్ను నస్తుగా వదిలిపెట్టి శకుంతల ఇంటికి వెళ్ళలేకపోయేది "రండి మాష్టరుగారూ ఉన్న భోజనం మీకుపెట్టినేన కావలిస్తే మళ్ళీ చేసుకోగలను ఐనా ఎంతసేపు! పొయిముట్టిస్తే పది నిముషాల్లో వంటయిపోతుంది" అంటూ పట్టుబట్టి కూర్చునేది. అప్పటికీ పిలిచినప్పుడల్లా నే నామెకు అతిథిగా దాపురించేవాణ్ణిగాను గత్యంతరంలేక నే నప్పుడప్పుడు ఆమె ఆహ్వానాన్ని అంగీకరింపవలసివచ్చేది అమాత్రానికే ఊహాపోహలు రగులుకోగలవని కలగని వున్నట యితే నే నలాంటిపనికి సాహసించేవాణి గాను.

ఊహలు గాలిలాంటివి లపోహలు వెదురుపొదలలాంటివి ఒకదాని కొకటి తోడైతే ఓ విచిత్రధ్వని ప్రారంభమవుతుంది. వెదుళ్ల రాపిడిలో నుంచీ నిప్పు రవ్వలు పుట్టుకొచ్చి కార్చిచ్చు వ్యాపించడం గూడా అసంభవ మేమీ కాదు.

నవాబుల దొరతనం దగ్గరినుంచి పాళేగార్ల పాలనక్రింద ఉండిన గ్రామం రంగసముద్రం. ఈ కథాకాలం నాటికి పాళేగార్ల మందిరాలు భూత గృహాలు ఒక దొర హయాం సన్నగిల్లితే వేరొక దొర బావుటా పైకి లేవడం చరిత్రలో ప్రసిద్ధం సూరపరాజుగారు రంగసముద్రానికి ఏలికగాదు కానీ ఆయన ఏలుబడి అప్రతిహతంగా పాతికేళ్ళపాటు సాగినమాట నిజం! ఆయ నాడిందే మాట. గీచిందే గీటు అంతకుమించి డబాయించడానికి వీలుండేదిగాదు రంగసముద్రంలో నా ఉద్యోగజీవితం ప్రారంభమయ్యేనాటికి ఆయన లేచి నడయాడగలిగిన స్థితిలో లేడు. జరాభారం పైబడకపోయినా, పక్షవాతం ఒకటి బాగా కృంగదీయడంతో ఆయన బాహ్య ప్రపంచం పాలిటికి ఉన్నా లేనివా డయ్యాడు తండ్రిగారి తక్తుపైన కూర్చోడానికి అప్పుడప్పుడే అలవాటు పడుతున్న నరసింహులు మాత్రం గ్రామంలో తరచుగా కనిపించేవాడు తండ్రి కొక్కడే కొడుకు నరసింహులు మితిమీరిన గారాబం క్రింద శారీరక వికాసం జరిగినంతగా మనసు వికసించకపోయేసరికి అతడొక విచిత్ర ప్రాణిగా తయారయ్యాడు. ఆశించకమునుపే సంక్రమించిన పెద్దరికపు మైకంలో అతడు అడుగడుగునా తూలిపోవడం, అతడలా తూలిపోయిన సంఘటనలను కథలుగా చెప్పుకుని ఆ వూళ్ళో ఉన్న బుద్ధిమంతులు ఆనందించడం ఒకపరిపాటిగా పరిణమించిందని గూడా చెప్పవచ్చు కానీ ఇక్కడ చెప్పవచ్చిం దేమిటంటే పూటుగా తిని కండలు పెంచుకుని చేయదగిన పనేదీ స్ఫురించక గోళ్ళు గిల్లుకుంటున్న నరసింహులు తన ధ్యాసను శకుంతలపైకి మళ్లిస్తున్నాడన్న విషయం మాత్రం నాకు కాస్త ఆలస్యంగా తెలిసింది ఓ రోజు తెల్లవారేసరికి వూరంతా గగ్గోలుగా ఉంది ఎవరినోట విన్నా ఒకటే కథ అర్ధరాత్రి కాబోతుండగా "దొంగ, దొంగ" అంటూ కేకలు వినిపించాయి గ్రామస్తులు కొందరు ఉలికిపడి లేచి చేతికి దొరికిన కర్రలూ, కటారులూ తీసుకుని బయటి కొచ్చేశారు నడివీథిలో నిలబడి ఉంది శకుంతల. ఎక్కడ, ఎక్కడ అన్న ప్రశ్నలు ఆమె చుట్టూరా మునురుకున్నాయి. పెదవులైతే కంపిస్తున్నాయి గానీ శకుంతల నోట మాట పెకలడంలేదు ఉన్నాడు, లోపలున్నాడు—అన్నట్లుగా ఆమె ఇంటివైపు చూస్తోంది గొళ్ళెంతీసి తలుపు తెరిచి ద్వారానికి అడ్డంగా నిల్చున్నారు గ్రామస్తులు. మంచి మాటలతో బయటికి వస్తే సరేసరి లేకుంటే తామే లోపల ప్రవేశించి ఒళ్ళంతా హూనం చేయగలమని దొంగకు అల్టిమేటమ్ జారీచేశారు వాళ్లంతపని చేసిన చేయగలరనుకున్నాడేమో, ఆ దొంగ తటాలున బయటికి వచ్చి తప్పించుకుని పారిపో జూచాడు. కానీ అతడి దురదృష్టంకొద్దీ ఆయుధపాణులైన గ్రామస్తులు అప్రమత్తులుగా ఉన్నారు. వాళ్ల ఆయుధాలు ఒక్కుమ్మడిగా దొంగపైన మోహరించాయి ఆ అలజడిలో దొంగ ముఖం నిండుకూ కప్పుకున్న ముసుగు కాస్తా వూడిపోయింది. ఊడిపోగ తెలిసింది—అతడ దొంగకాదు చిన్నదొర! సూరపరాజుగారి కుమారరత్నం!

మరునాటి ఉదయం రిజిష్టరులో సంతకము చేసిం ది శకుంతల— "భారతదేశం వీర నారీమణులకు పుట్టినిల్లని చదివితే ఏమిటో అనుకునేవాణ్ణి! ఆ మాటలో నిజం లేకపోలేదన్నమాట!" అంటూ ఆమె కొంత కాంప్లిమెంటు బహూకరించాను

వివరించింది శకుంతల—రాత్రి పది పదకొండు గంటలప్పుడు తనేమో దీపం దగ్గర కూర్చుని చదువుకుంటూ ఉందట తలుపుపైన మెల్లగా సవ్వడి వినవచ్చింది గడియతీసి తలుపు తెరిచిన క్షణంలో శకుంతల స్తబ్ధురాలైపోయింది ద్వారానికి అవతలివైపున నిల్చున్న వ్యక్తి నరసింహులు! శకుంతల అలా ప్రమాన్పడి చూస్తుండగానే నరసింహులు లోపలికి వచ్చేశాడు ఏం చేస్తుంది శకుంతల? అదృష్టవశాత్తు ఆమె బుర్రలో ఓ వూహ మెరిసింది లేడిపిల్లలా ఒక అడుగులో బయటికి దూకి ఆమె తలుపు మూసి చిలుకు తగిలించేసింది.

ఆ తరువాత జరిగిన కథ అందరూ వెండితెరపైన చూచి ఆనందించినదే!

"ధైర్యసాహసాల మాట దేవు డెరుగు గానీ యిందుమూలంగా బలవద్విరోధాన్ని కొని తెచ్చుకున్నట్లయింది ......" అంటూ వేగంగా నిట్టూర్చింది శకుంతల.

దీనంగా దిగులుగా చిన్నబోయిన శకుంతల ముఖాన్ని చూస్తూ ఖిన్నుడనైపోయాను.

సాలెవుండలాంటి జీవితంలో ఒకచోట ఏర్పడిన చిక్కు అలాంటి మరికొన్ని చిక్కులకు దారితీస్తుంది. శకుంతల విషయంలో గూడా జరిగిందదే! నరసింహులు చాటునా, మాటునా పొంచివుండి తనపైకి నిశిత వీక్షణాలు బరపుతున్నాడని చెబుతుండేది శకుంతల అడపాదడపా అతగాడి క్రూర వీక్షణాలు నన్ను సైతం వెంటాడుతుండేవి. అంగబలానికీ, అర్థబలానికీ కొదువ లేనివాడు నరసింహులు. మీదు మిక్కిలి అత డప్పుడు కుపిత వ్యాఘ్రంలా రొప్పుతున్నాడు. దండతాడిత భుజంగంలా బుసలు పెడుతున్నాడు. అతడేం చేయదలుచుకున్నా చేయగలడు! కానీ ఏం చేస్తాడు? జీవితంలోకి చొచ్చుకొని రాగల చిక్కుల స్వరూపాన్ని గురించి ముందుగా వూహించలేని మానవుడు నిజంగా దురదృష్టవంతుడు.

కానీ ఏమాట కామాటే చెప్పుకోవాలి. నరసింహులు పల్లెటూరి పొలిమేరలు దాటి ఎరుగనివాడు. బాహ్య ప్రవర్తనలో లాగానే అతడు మనసులో సైతం మోటువాడు. ఒక వ్యక్తిపైన అతనికి ద్వేషం కలిగినప్పుడు, కక్షను తీర్చుకోడానికి అతనికి తెలిసిన ఉపాయం ఒక్కటే! అతడు బడితెపూజ చేయగలడు. లేదా చేయించగలడు. అంతేగానీ చెట్టు అలా ఉండగానే వేళ్ళను తెంచివేసే నాజూకుతరహా ప్రతీకార చర్యలు అతడికి చేతగావు ఎంతగా మోటువాడైనా శకుంతలపైన పశుబలం ప్రదర్శించాలన్న బుద్ధి నరసింహులకు పుట్టిందిగాదు. అతనిలో రగులుకున్న నిప్పు కాలక్రమాన చప్పబడి చల్లారిపోయే అవకాశం సైతం లేకపోలేదు. కానీ అలాంటి మంచి పరిణామానికి విధి అనుకూలించింది గాదు పులిమీద పుట్రలా ఉన్న అగ్నికి లేని ఆజ్యం ఒకటి తోడైనట్టుగా అప్పుడొక కొత్త వ్యక్తి రంగంలో ప్రవేశించాడు.

అతడి పేరు రామ్మూర్తి. బాంధవ్యరీత్యా శకుంతలకు వేలు విడిచిన మేనత్త కొడుకు ఆడబిడ్డ పుట్టగానే యిది ఫలానావాడి పెళ్ళామన్న దురాలోచనకు పూనుకోడం పెద్దల సాంప్రదాయం. పెద్దవాళ్ళ వూహను పురస్కరించుకొని, తదనంతరం దోహదక్రియగా శకుంతలకు ప్రేమలేఖలు వ్రాయటం ప్రారంభించాడు రామ్మూర్తి.

వ్రాసినంత కాలం వ్రాశాడు. కానీ ఎంతకూ యువతివైపు నుంచి రెస్పాన్సు లేకపోయేసరికి అతడు సరిక్రొత్త పద్ధతులకోసం అన్వేషింపసాగాడు. వోరోజు టపా చూస్తూండగా నాకో ఉత్తరం కనిపించింది. ఒకానొక అపరిచితుడు నా పేరిటకు వ్రాసిన ఆ ఉత్తరం నాకెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది —నా మంచితనాన్ని అతగాడి కెవరో తెలివిడి చేశారట! అంతటి మంచివాణ్ణి కనుక నేను శకుంతలను కంటికి రెప్పలా కాపాడగలనట! ఆ నమ్మకంతోనే తాను నిశ్చింతగా ఉండగలుగుతున్నాడట!

ఆ ఉత్తరాన్ని శకుంతలకు చూపించడం మినహాగా నేను చేయగలిగిందేముంది? అదేపని చేశాను అడివిలోని పచ్చికను మేస్తూ, సెలయేటినీళ్ళ త్రాగుతూ తన బ్రతుకు తాను బ్రతికే లేడిపిల్లకోసం ఉరులొడ్డడం వేటగాడి సహజగుణం! సమాజంలో అందమైన యువతి బ్రతుకు అంతకంటే పదిలంగా ఉన్నట్టు లేదు. తనపట యింతగా చొరవ దీసుకుంటున్న రామ్మూర్తి, మరెంతటి పనికైనా వెనుదీయడేమోనన్న వూహలో కంపించిపోతోంది శకుంతల

"ఇతగాడి కెవరూ గడ్డి పెట్టేవాళ్ళ లేరా?" అని నేనే ప్రశ్నించాను

"ఎవరున్నారు మేష్టరుగారూ! ఉన్నా అత డెవరిమాటా వినిపించుకుంటాడు గనుక! తండ్రి లేడు. తల్లి మాత్రం ఉంది ఆ తల్లికీ యితడొక్కడే కొడుకు సెకండ్‌ఫారం దాకా చదువుకున్నాడు ఆతరువాత జులాయిగా వూళ్ళవెంట తిరిగాడు. పేకాటలో నిపుణుడు. గంటకొక సిగరెట్టు పెట్టె కాల్చేస్తాడు డబ్బు కావలసినప్పుడల్లా ఇంటికే వచ్చి చెంబు తప్పేలా లాంటి వేవైనా దొరికితే అయినకాడికి అమ్మేస్తాడు ఇదేమని అడిగితే తల్లిపైన చేయి చేసుకుంటాడు. ముసలావిడ పెంకు లెగిరిపోయేటట్టుగా ఏడుస్తుంది ఇతడేమో అయిపులేకుండా పారిపోతాడు. ఆ మధ్య ఏం జరిగిందో నాకైతే సరిగా తెలియదు. కానీ అదేదో స్టేషనులో జేబులు కత్తిరించాడని, ఆరు వారాలపాటు జైల్లో ఉండి వచ్చాడనీ చెప్పుకున్నారు .. ."

సదరు రామ్మూర్తి పొడుగ్గా పైజమా వేసుకుని, ఆజాను పర్యంతంగా జుబ్బా తొడుక్కుని, మెడకు రుమాలా చుట్టుకుని నొక్కుల క్రాపింగుతో వూళ్ళోకి దిగాడన్న వార్త ఓరోజు ఉదయం నా చెవిదాకా వచ్చింది.

పల్లెటూరి వాతావరణంలో ఎలాంటి చిన్న సంఘటనైనా పెద్ద సంచలనానికి దారితీస్తుంది రామ్మూర్తి రాక, అతడిపట్ల శకుంతల ప్రకటించిన వైముఖ్యం మున్నగు విషయాలు గ్రామస్తుల కాలక్షేపానికి మేతగా ఉపకరించాయి. వూళ్ళోకి వచ్చిన కొద్ది సేపటికే రామ్మూర్తికి, కొందరు సానుభూతిపరులు ఏర్పడ్డారు. ఆ సానుభూతిపరుల సమాఖ్యకు నరసింహులు నాయకత్వంవహించాడు. శకుంతల మూలంగా రామ్మూర్తికేదో అన్యాయం జరిగిందన్న అబద్ధం పదుగురినోళ్ళల్లో పడి అదొక నిజంగా చెలామణీ కాసాగింది. జరిగిన అన్యాయానికి రామ్మూర్తి ప్రతీకారం చేయదలుచుకుంటే అందుకు తన తోడ్పాటు పూర్తిగా వుంటుందని నరసింహులు బాహాటంగానే చెప్పుకోసాగాడు.

ఈ పారి వ్యూహ రచనకు ఉపక్రమించినవాడు రామ్మూర్తి. పదివూళ్ళు తిరిగి, పదిచోట్ల తన్నులుతిని ఆ విధంగా సంపాదించిన తెలివితేటలు రామ్మూర్తికి పుష్కలంగా వున్నాయి. కేవలం శకుంతలను సాధించడానికేగాక, మరికొన్ని స్వంత ప్రయోజనాలకోసంగూడా నరసింహులను వాడుకోవచ్చునని రామ్మూర్తి అనతికాలంలోనే గ్రహించాడు. నరసింహులకు తెలియనిది ప్రపంచం తనకు లేనిది డబ్బు. రామ్మూర్తి మొదటిపనిగా నరసింహుల్ని నాలుగూళ్ళు తిప్పించాడు. బయస్కోపులు చూపించాడు. జూదాల్లో కూర్చోబెట్టి లాటరీలో రుచి కలిగించాడు మాదక పదార్థంలాంటిది రామ్మూర్తి స్నేహం. ఆ స్నేహంలో కొత్త లోకాలు కనిపించినకొద్దీ, కొత్తరుచులు అనుభవానికి వచ్చినకొద్దీ ఉప్పూకారం లేని తన బ్రతుక్కు ఉజ్వలమైన భవిష్యత్తును చూపించేస్తున్న మార్గదర్శకుడిగా రామ్మూర్తిని నరసింహులు ఆరాధింపసాగారు. నరసింహుల్ని పూర్తిగా తన ప్రభావంలోకి లాక్కున్న మరుక్షణంలో రామ్మూర్తి తనవూహానికి శ్రీకారం చుట్టాడు. వూళ్ళో లెక్కలేనన్ని కట్టుకథలు అల్లుకోసాగాయి. పాఠశాల ప్రాంగణంనుంచి ఈవలికివస్తే ఏ మారుపేరు వినిపిస్తుందోనని భయపడడం ఊపిరి పీల్చడంలా సహజమైపోయింది. గ్రామంలో కొత్తగా నెలకొన్న విద్యాసంస్థపట్ల అత్యంత శ్రద్ధాశక్తులు ప్రకటించిన పెద్దమనుషులుసైతం ఒక్కరొక్కరుగా బడివైపు రావడం మానేశారు. దారిలో ఎక్కడైనా ఎదురైతే ముభావంగా చూచీచూడనట్టుగా వెళ్ళిపోయేటంతవరకూ వాళ్ళు ప్రధానోపాధ్యాయుడి పొలకువను కంటగించుకోసాగారు

తలపైకెత్తి సూటిగా శకుంతల ముఖంలోకి చూడలేకపోయేవాణ్ణి నేను! ఆమెగూడా వీలైనంతవరకూ నా ఎదుటపడకుండా ముఖం చాటుచేసుకుని తిరగడానికే ప్రయత్నించేది కానీ నేను హెడ్మాస్టరునుగా, ఆమె అసిస్టెంటుగా పనిచేయవలసిన పరిస్థితిలో ఒకరినొకరు కలుసుకోకపోవడం, మాట్లాడుకోకపోవడం ఎలాసాధ్యమవుతుంది? పైకెంత ప్రశాంతంగా వుండాలని ప్రయత్నించినా హృదయాల్లో బడబాగ్ని ప్రజ్వరిల్లుతుంది. నా ప్రవర్తనలోగానీ, శకుంతల ప్రవర్తనలోగానీ ప్రమేయంలేకుండా యింతదూరం యిలా కొనసాగిన ఈ కథ ఎలా అంతమవుతుందో నాకు తెలిసేదికాదు. ..

ఏవో సెలవులొచ్చాయి. స్వగ్రామంవెళ్ళాను. ఆపాటికి శ్రీమతిగూడా పుట్టింటినుంచి తిరిగిరావడం జరిగింది. కంటికి కనిపించడమేగానీ ఆవిడ పెదవి కదపదు ఏమిటీ విడ్డూరం? మూగది కాదే! అలుక వహించడానికి కారణం కన్పట్టదే! మరొకవైపున నాన్నగారి ధోరణిగూడా అదొకరకంగావుంది. ముఖం కందగడ్డలా చేసుకున్నా రాయన. పలకరించడానికి వెళ్ళినప్పుడల్లా చూపులు భూపతనంకాగా పెడముఖం పెడుతున్నారు. తప్పుచేసినా ఒప్పుచేసినా బిడ్డను బిడ్డగా చూచే స్వభావం ఒక్కతల్లికిమాత్రమే వుందేమో! అమ్మద్వారా అసలుసంగతి తెలిసింది. ఇక్కడ నాన్నగారి పేరిటకొకటి, అక్కడ మామగారిపేరిట కొకటి, ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయట! 'అమ్మాయి ఆ జాబుల్ని పెట్టెలో భద్రపరచుకుందిరా బాబూ! ఏం చెప్పుకుంటావోమరి" అంటూ అమ్మ ఆలోచించుకోడానికి నాకొక అవకాశం మాత్రం ఇవ్వగలిగింది. ఐనాచెప్పి ఒప్పించడానికి విషయం సామాన్యమా, అవతలివ్యక్తులు విద్యార్థులూగారు. ఐనా ప్రయత్నించి చూచాను. సత్ఫలితంగా కనిపించకపోగా కింకర్తవ్యతా విమూఢత మాత్రం మిగిలింది.

అంచెలంచెలుగా కొనసాగుతున్న రామ్మూర్తి వ్యూహంలో ఆఖరు ఘట్టం రంగసముద్రం తిరిగివెళ్ళేసరికి నాకోసం కాచుకునివుంది.

బొగ్గులకోసం కల్పతరువును పొడవడం గొప్ప దోషమంటారు. ఆ బొగ్గులతో తెల్లటి గోడలను ఖరాబు చేయడం అంత పెద్ద దోషం కాకపోవచ్చు. కానీ మకిలీ అక్షరాలతో వ్యక్తుల గుణశీలాలపైన మాసిపోని మాలిన్యం పూయడానికి ప్రయత్నించడం తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాన్ని ఆశించడానికి వీలున్న సులభోపాయం. బస్సు స్టాండుతో దిగినప్పటినుంచీ, పాఠశాలతో

మార్చి విడుదల!

తెలుగువారి దైవమైన శ్రీరాముని దివ్యకథను
రంగులలో వెలసిన హంగులతో-
పరిపూర్ణ సుందరముగా చిత్రించిన-
ప్రప్రథమ "కలర్" చిత్రం

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి

లవకుశ

దర్శకత్వం
సి. పుల్లయ్య &
సి. యస్. రావు

నిర్మాత... ఎ. శంకర రెడ్డి M.A. B.L.

కథ. మాటలు: సదాశివబ్రహ్మం • పాటలు: సముద్రాల సదాశివబ్రహ్మం కొసరాజు • సంగీతం: ఘంటసాల • ఫొటోగ్రఫీ: పి యల్ రాయ్ • కళ: టి వి యస్ శర్మ

(మద్రాసు. విజయవాడ. గుంటకల్. సికింద్రాబాదు) . ...

MOULIS.

అడుగుపెట్టేదాకా దారిలో కనిపించిన ప్రతి తెల్లటి గోడా అపహాస్యం చేయడానికే పూనుకొంటే ఎమిలి కుమిలి లోలోపల ఏడవడంకన్నా ఈ మంద భాగ్యుడు చేయగలిగిం దేముంది ?

ఆఫీసు రూంలో ప్రవేశించాను ఉద్యోగానికి రాజీనామా యిస్తూ శకుంతల వ్రాసుకున్న కాగితం టేబులుపైన కనిపించింది

చదివి ముగించేసరికి మెల్లగా లోపలికి వస్తున్న శకుంతల కనిపించింది

శకుంతలను నేను చూడడం అదే ఆఖరుసారి ఆమె ముఖంలో శోకం గిరికీలు తిరుగుతోంది శకుంతల ఆడది. ఏడ్చినా ఆమెకు చెల్లు ! మగవాణ్ని. ఎలాంటి దుర్ఘటన ఎదురైనా గరళంలా దిగమ్రింగి గాంభీర్యం వెలార్చవలసిన వాణ్ణి అమాయకం ఐనైతే కేకసగలిగాను ఔదార్యగలిగేపాటి నిబ్బరం లేక పోయింది

"మీరు రాకముందే వెళ్ళిపోదా మనుకున్నాను. కానీ చెప్పకుండా వెళ్తే అదొక వెలితిగా ఉంటుందేమో ననిపించింది ....."

ఒక నిమిషం నిశ్శబ్దంగా గడిచిపోయింది

"పి ఎ గారు రంగసముద్రం మంచి వూ రన్నారు. మిమ్మల్ని గురించీ చెప్పారు ఆయన ఈ వూరిని గురించి చెప్పిన మాట మాత్రం తల్లక్రిందులైంది నా గ్రహచారానికి ఎవరేం చేయగలరు గానీ, నామూలంగా మీకున్న మంచి పేరుకు కూడా దెబ్బ తగిలింది. అందుకు మీరు నన్ను మన్నిస్తారా మేష్టారుగారూ !"

ఎప్పుడు చేయవలసిన పని అప్పుడు చేయకపోతే, ఎప్పుడు చెప్పవలసిన మాట అప్పుడు చెప్పకపోతే జరిగిన పొరబాటుకోసం జీవితాంతం విచారించవలసి ఉంటుంది ఒకదాని తరువాత ఒకటిగా తగిలిన దారుణాఘాతాల తాకిడికి బుద్ధి స్తబ్ధమై పోవడంవల్లనే గావచ్చు, శకుంతల కేం చెప్పుకోవాలో తోచిందిగాదు కాకపోతే నేను శకుంతలను మన్నించవలసిన వమేయుం ఏముంది ? ఆమె ఏం నేరం చేసిందని ? కొన్ని పరిస్థితులు, కొందరు వ్యక్తులు కూడబలుక్కుని ఆరోపించిన చేయని నేరం ఏదైతే ఉందో, దానివల్ల ఎక్కువగా నష్టపోయిన వ్యక్తి శకుంతల. వేశ్యల్ని పోషించడం మగసిరికి పట్టాభిషేకంగా తలపోసిన ఈ సమాజంలో మగవాడి దుశ్శీలతను గురించి అంతగా పట్టించుకునేవాళ్ళు లేరు శకుంతల జీవితమంతా యిక ముందే ఉంది ఆదిలోనే ఏర్పడిన ఈ హంసపాదును ఆమె ఎలా చెరుపుకో గలుగుతుంది ? ఎన్నాళ్ళకు చెరుపుకో గలుగుతుంది ?

జరిగిన అనర్థాల కన్నింటికీ తన గ్రహచారమే కారణమన్న ఔదార్యంతో జీవితంలో ఓ విషాదాధ్యాయాన్ని ముగించి, మళ్ళీ కనిపిస్తుం దనుకోడానికి ఆస్కారం లేకుండా ఎక్కడికో వెళ్ళిపోతున్న ఆ అబలసమక్షంలో నా సబలత్వానికి మూగతనం సిద్ధించింది.

శకుంతల చెప్పుకపోతోంది—

"మూడు మాసాలనాడే అనిపించింది. ఈ ఉద్యోగానికి స్వస్తిచెప్పి యిక్కడినుంచీ వెళ్ళిపోవడమే శ్రేయస్కరమని ! కానీ వెళ్ళలేకపోయాను. కారణం చెప్పమంటారా మేష్టారుగారూ ! దీనితో నా కవసరం ఉంది నాకోసమని కాదు. మా నాన్నగారు పదేళ్ళప్పుడే పోయారు. తల్లి వినా పెద్ద దిక్కు లేదు ఒక్క చెల్లె లుంది ఇద్దరు తమ్ముళ్ళున్నారు. పిల్లలు చదువుకుంటున్నారు. వాళ్ళ బ్రతుకులు తిన్నగా గడవడానికి నా జీతపురాళ్ళు మినహాగా మరే ఆధారమూ లేదు ఉద్యోగం వూడిపోతే ఏమవుతుంది ? ఎక్కడో ప్రమాదం జరిగితే ఎక్కడి రైళ్ళు అక్కడే ఆగిపోడంలేదా మేష్టారుగారూ ! అలాంటిదే జరుగుతుంది. ఐనా మార్గాంతరం లేకపోయింది"

డగ్గుత్తిక మాట్లాడనిచ్చింది గాదు బహుశా ఆ విరామంలో శకుంతల కన్నీటిని తుడుచుకుని ఉంటుంది

"భగవంతుడి సృష్టిలో ఎలాంటి అల్పప్రాణికైనా తన అంతస్తుకు తగినంతవో ఆశలు ఆశయాలు ఉండటంలేదా మేష్టారుగారూ ! నాకూ అలాగే కొన్ని కోరిక లుండేవి పరీక్షల్లో కడతేరితే, ఉద్యోగం పెరిగితే తమ్ముళ్ళకు, చెల్లెలికి మరింతగా తోడ్పడగలిగి వుండేదాన్ని ఆ ఆశలన్నీ అడియాసలై పోయాయి మొదటికే మోసం వచ్చింది. ఐనా ఫరవాలేదు రాముడు, రాజ్యమూ చల్లగా ఉన్నంతవరకూ ఎంతటి దీనులకైనా బ్రతుకు గడవకపోదు. అదే నా విశ్వాసం. వెళ్ళొస్తాను మేష్టారుగారూ ! మీ ఆశీస్సులు మాత్రమే నాకు కావలసింది . . "

చేతులు జోడించింది శకుంతల. గదిలోకి ఎలా వచ్చిందో అలాగే మెల్లగా వెళ్ళిపోయింది

అద్దంలోనుంచీ నీడ నిరమించినట్టుగా శకుంతల అలా వెళ్ళిపోయిన తరువాత పాతికేళ్ళు గడచిపోయాయి

వాకబుచేసి చూశాను చిరునామా సాయంతో పట్నంలో యిల్లు కనుక్కున్నాను అది ఏడెనిమిది కాపురాలు పిచ్చుకగూళ్ళలాంటి గదుల్లో కాపురాలు చేస్తున్న చుట్టు భవంతి ఇల్లు ఇంటి యజమాని ఆ కుటుంబం వాటా ఖాళీచేసి వెళ్ళిపోయిందని మాత్రం చెప్పగలిగాడు శకుంతలను గురించి తెలుసుకోడానికి మిగిలినవున్న ఒకే ఒక ఆధారం గూడా ఆవిధంగా విఫలమై పోయింది.

ఎన్నడో చదివిన దుఃఖగాథలా శకుంతలకు సంబంధించిన స్మృతి ఒక విషాదానుభూతిగా మిగిలిపోయింది

ఐతే ఆనాటిరాత్రి ఆతిథ్య మిచ్చిన బంధువు ఇంట్లో యింతగా గడచిన గాథను సింహావలోకనం చేసుకుంటూ నిద్రలేకుండా గడపవలసిన చిత్తక్షోభను తెచ్చిపెట్టింది శకుంతల మాత్రం కాదు కాలాన్ని భగవంతుడి స్వరూపంగా అభివర్ణిస్తారు ఆ కాలం మానవులకు వాళ్ళవాళ్ళ తాహతుకు తగట్టుగా కొత్తకొత్త వేషాలు బహూకరిస్తూ వెళ్తుంది తాము ధరించిన సరికొత్త వేషంలో రామ్మూర్తికి కాలపురుషుడు వేసిన మేకప్ చాలా దొడ్డది శౌరికాకారంతో మరీ అంతగా మార్పులు రాకుండా చెక్కిల కొట్లో కునికిపాట్లు పడుతున్న నరసింహులు కనిపించబట్టి సరిపోయింది గానీ, లేకుంటే రామ్మూర్తిని గుర్తుపట్టడం యించుమించు అసాధ్యంగా పరిణమించి ఉండేది.

శకుంతల, రామ్మూర్తి, నరసింహులు ముఖ్య పాత్రలుగా మనోఫలకంపైన వలయాలుగా తిరిగిపోతున్న పాత జ్ఞాపకాల నన్నింటినీ తుడిచిపెట్టుకునేసరికి రెండో ఆట కూడా వదిలిపెట్టారు. నిద్ర పట్టబోతుండగా ఓ వూహ తట్టింది శకుంతలకు రామ్మూర్తి దగ్గరి బంధువు పైగా అందని పండుకోసం అర్రులుసాచి, అందదని తేలిపోవడంతో దానిపైకి రాళ్ళు విసిరి ఆవిధంగా ఆనందించినవాడు అతడు నీడలా శకుంతలను మరి కొంత దూరం వెంటాడి ఉండకపోడు శకుంతల ఏమైందీ రామ్మూర్తికి తెలిసి ఉంటుంది. ఒకసారి పిలుచేసుకుని అతనితో మాట్లాడితే ?

మాట్లాడాను. వూరూ పేరూ చెప్పుకోగానే రామ్మూర్తి నన్ను పోల్చుకోగలిగాడు. రిక్షాలో ఎక్కిన ప్రతి వ్యక్తినీ పరకాయించి చూడవలసిన అవసరం తనకు లేదనీ, అలా చూచి ఉంటే క్రితం రోజు రాత్రే నన్ను అవలీలగా గుర్తుపట్టి ఉండవచ్చుననీ వివరించాడు. రిక్షా త్రొక్కడం లోకులనుకుంటున్నంత నామర్దాపని గాదనీ, దాని గౌరవం దానికీ ఉందనీ తాను చేబట్టిన వృత్తిని సమర్థించుకున్నాడు అతన్ని కలుసుకోడంలో నా ఉద్దేశం అతన్నిగానీ, అతడి వృత్తినిగానీ కించపరచడం కాదనీ, చెమటోడ్చి పనిచేసి పరి గంజి నాళ్ళు త్రాగడం కన్నా గౌరవప్రదమైన జీవితవిధానం మరొకటి లేదనీ నా అభిప్రాయాన్ని గూడా వెలిబుచ్చి చేసుకున్నాను.

కానీ తీరా శకుంతల ప్రస్తావన వచ్చేసరికి రామ్మూర్తి ముఖ కవళికలు మారిపోయాయి ఓ క్షణంపాటు నా ముఖంకేసి ఆశ్చర్యంగా చూసి అతడు పెద్ద పెట్టున నవ్వేశాడు.

"అదేమిటి రామ్మూర్తీ ! ఎందుకలా నవ్వుతున్నావు ? ఏం జరిగింది శకుంతలకు ?" రామ్మూర్తి హావభావాల్లో అమంగళాన్ని శంకించి నేను కంగారుపడిన మాట నిజం !

"ఏం జరుగుతుంది ? ఏది జరగాలో అదే జరుగుతుంది. ఎంతటి పిచ్చితనం మేష్టారూ ! తెల్లనివన్నీ పాలే ననుకున్నారు మీరు !" బీడీ ముట్టించి బిగ్గరగా దమ్ము లాగి పొగలో ఉక్కిరిబిక్కిరిగా దగ్గుతూ కొనసాగించాడు రామ్మూర్తి—"రంగసముద్రంమంచీ తిరిగి వెళ్లిందా మేష్టారూ ! వెళ్లి వూరుకుందేమిటి ? ఈసారి పెద్ద చేపకే వేయాలనుకుంది గాలం !"

"గాలమా ?" తెల్లబోయాను.

"కాకపోతే మరేమిటి ? పై పటారం చూచి బాగా డబ్బున్న ఆసామీ అనుకుంది. అతగా డెవరో కొంపలకు కొంపలే ఆర్పేసిన ఘటం ! పెళ్లిదాకా రానిచ్చాడు కథ. ముచ్చటగా మూడు నెలలు కాపురం చేయనిచ్చి తన్ని తగలేశాడు పుట్టింటికి !"

"ఇలాంటి దుర్వర్తమానం వినవలసి ఉంటుందని తెలిస్తే నేను నిన్ను కలుసుకుని వుండేవాణ్నికాను రామ్మూర్తీ !" అంటూ నిట్టూర్చాను.

"అప్పుడే ఏమైంది.? ముందున్నదే ముసళ్ల పండుగ. మళ్లీ ఎక్కడో, ఉద్యోగంలో చేరింది. ఐనా సుఖపడేరాత ఉండొద్దూ ! ఆ మొగుడు చీటికీ మాటికీ దాపురించేవాడు. పీడించి డబ్బు లాక్కునేవాడు ఇవ్వనని మంకుతనం చేస్తే రాక్షసుడిలా పై కెగబడి ఒళ్లు హూనం చేసేవాడు. ఇక్కడ ఇంట్లో చూడబోతే పూటపూటకూ లాటరీలాంటి వ్యవహారం. ఏం చేస్తుంది ? అలాగే పది పదిహేనేళ్లపాటు రథం లాగింది. బక్కచిక్కిపోయింది. కళ్లల్లో మాత్రమే ఉండేవి ప్రాణాలు. ఇంత లక్షణమైన బ్రతుక్కు టి. బి. ఒకటి తోడైంది. ఇటీవలే ఎవరో చెప్పారు—ఏదో శానిటోరియంలో ఉందని ! నిజమే కాబోలు ననుకున్నాను. శానిటోరియం వెళ్లిన మాట నిజమే ! కానీ అక్కడ డబ్బివ్వందే ఎలా చేర్చుకుంటారు ? చికిత్స లేకపోతే జబ్బెలా నయమౌతుంది ? ఈ కడగండ్లన్నీ మనిషిని మనిషిగా ఉంచుతాయా మేష్టారూ ! మతి స్థిమితం తప్పి ఆ మనిషి దేశాలపాలై పోయిందని తెలిస్తే మాత్రం మీ రిప్పుడు ఆశ్చర్య పడతారు గనుకనా ! ....."

వింటూ వింటూ పారిపోతే చెబుతున్నవాడికి కోపం రావచ్చును గనుక అలాంటి పని మాత్రం చేయలేకపోయాను. మానవుడు కొన్ని నిజాలను విశ్వసిస్తాడు. ఆ నిజాల పునాదులపైన ప్రపంచంలో అతడి జీవితం సాగిపోతుంది. ఆ నిజాల మనుగడకే సెగ వాటిల్లినట్టు తెలిస్తే అతడి మనసులో తీరని అశాంతి రగులుకుంటుంది. తాను నమ్మిన నిజ మేదైతే ఉంటుందో అది జీవితానికి ఏలికలాంటిది. ఏలిక మరణిస్తే ఏమవుతుంది ? రాజ్యంలో అరాచకం నెలకొంటుంది. అరాచకం అవ్యవస్థకు దారితీస్తుంది. అవ్యవస్థ అశాంతికి హేతువు.

ఆరోజు సాయంత్రం వీథిలో నడుస్తుంటే వూరిలో సంచరిస్తున్నట్టు లేదు. అడవిలో దిక్కులు తెలియకుండా పరిభ్రమించినట్టుంది. గర్భగుడిలో ప్రవేశించి దేవుడికి బదులుగా దయ్యాన్ని కళ్లజూచినవాడి పరిస్థితి ఎలాంటిది? అలాంటి నిర్వేదంతో తిరుగుదారి పట్టాను.

* * *

కథకు ముడిసరుకు మానవజీవితమే ననుకున్నట్టయితే ఆ జీవితమే ముగింపుకు వచ్చినప్పుడు చెప్పడాని కింక మిగిలేదేముంది ? ఎప్పటికప్పుడు జీవనయాత్రాపథంలో ఎదురయ్యే నైరాశ్యాలను భరించగలిగితే చాలు. గత కాలపు దుఃఖస్మృతులతో మనసుకు క్లేశం కలిగించుకోడ మెందుకు ? ఏ కథలోనో, నవలలోనో యాదృచ్ఛికంగా శకుంతల అన్న పేరు కనిపిస్తే ఆ రచన నంతటితో చదవడం మానేసేవాణ్ని. ఒకసారి మేటి నటీనట వర్గంతో శకుంతల నాటక ప్రదర్శనం జరిగింది. స్నేహాన్ని పాటించి నిర్వాహకుడు ప్రీపాసు గూడా పంపాడు. కానీ వెళ్లలేకపోయాను. శకుంతల కణ్వర్షి దుహితే కావచ్చు. లేదా ఒక నటీమణి రంగంపైన ధరిస్తున్న పాత్రేగావచ్చు వెళ్లి కూర్చున్న నేరానికి నేను మాత్రం పాత జ్ఞాపకాల బరువుతో కృంగిపోకతప్పదు.

కానీ మరచిపోదలుచుకున్న విషయాన్ని తప్పనిసరిగా మననం చేసుకో వలసిన అవసరం వస్తుందని నాకేం తెలుసు ?

కాలం మూడేళ్ల తరువాత. స్థలం తిరుపతి రైల్వే స్టేషను. మామూలు పెట్టెల్లోకి జొరబడడానికి మల్లయుద్ధంలో నైపుణ్యం అవసరం. ఆడవాళ్లు అలాంటి పాడు పనికి ఎలా పూనుకోగలరు ? రైలు ఆగగానే మా ఆవిడకోసం ఆడవాళ్ల పెట్టె దగ్గరకు పరుగుదీశాను.

ఇంకా భళ్లున తెల్లవారలేదు. శేషాచల శిఖరాలపైనుంచి అల్లనల్లన మలయానిలం వీస్తోంది అనతిదూరంలో ఎక్కడో సన్నాయి మేళం. చుట్టూరా 'ఎత్తు, దిగు, తప్పుకో' అంటూ యాత్రికుల సంరంభం.

"ఈ పెట్టెలో మిమ్మల్నెరిగిన వాళ్లున్నారు" అంది మా ఆవిడ.

నన్నెరిగినవాళ్లకు మా ఆవిడ తెలియకపోవడ మేమిటి ? తెలియదనే అనుకుందాం. వాళ్లు నన్నెరుగుదురని ఈవిడ కెలా తెలిసింది ?

నా సందేహంలో నే నున్నాను. "నమస్కారమండీ మేష్టరుగారూ!"—పలకరింపు వినిపించింది.

నడి వయసులో ఉన్న ముత్తయిదువ. ఒక్కింత స్థూలంగా ఉంది. ఆకుపచ్చని సిల్కుచీర. దేహచ్ఛాయలో కలిసిపోతున్న సువర్ణాభరణాలు. తలలో చేమంతిపువ్వులు. నుదుట కుంకుమబొట్టు. పలకరిస్తూ ఆమె దగ్గరికి వస్తోంది తిరుపతి దేవతలు కాపురమున్న వూరు. ఈ దివ్య మంగళ విగ్రహం ఏ దేవాలయం నుంచీ యిలా వెలుపలికి వచ్చి ఉంటుంది ?

"మరచిపోయారా మేష్టరుగారూ ! నేనే, శకుంతలను !"

శకుంతల ! ఎలా సంభవం ?

"మిమ్మల్ని తలుచుకోని రోజు లేదంటే నమ్మండి మేష్టరుగారూ ! దూరప్రాంతంలో ఉండిపోయాం. మీ అడ్రసు తెలిసిందిగాదు. మావారితో ఎన్నోసార్లు చెప్పాను. ఈ ప్రాంతం వచ్చినప్పుడు మిమ్మల్ని తప్పకుండా కలుసుకోవా లనుకున్నాం. అబద్ధ మనుకుంటున్నారేమో ? అదిగో, ఆయనా వచ్చేశారు ...... ఏమండీ ! వీరే మేష్టరుగారు ......"

ఆమె శకుంతల అవునా కాదా అన్న నా మీమాంస యింకా ఒక కొలిక్కి రానేలేదు. ఆమె నన్ను భర్తగారికి పరిచయం చేస్తోంది.

ఐనా మసకచీకటిలోనుంచీ కనిపిస్తున్న పరిసర ప్రకృతిలా కొద్దిగా మార్పులు వచ్చిన ఆకృతితో ఎట్టఎదుట శకుంతల ప్రత్యక్ష మవుతుంటే—ఆమె శకుంతల కాదని మాత్రం నే నెలా అనుకోగలను ? నా కళ్లే నన్ను మోసగించకపోతే ఈమె శకుంతల వినా మరొకరు గాదు. నా చెవులే నన్ను వంచించడానికి పూనుకోనట్టయితే ఈ కంఠస్వరం శకుంతలది తప్ప మరొకరిది కాదు.

"అలాగా శకుంతలా ! వీరేనా మేష్టరుగారు !" నమస్కరిస్తూ సమీపించి అతడు నా చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు—"ఎన్నాళ్లకెన్నాళ్లకండీ మేష్టరుగారూ ! మిమ్మల్ని చూడాలని యిప్పటికి పదేళ్లనుంచీ అనుకుంటున్నాం. ఈనాటికి సాధ్యమైంది. వేంకటేశ్వరుడి దర్శనం కోసం మా యాత్ర. యాత్రానందం మీతోనే ప్రారంభమైంది. రండి, రండి. సత్రంలో బసచేశాక తీరిగ్గా మాట్లాడుకుందాం ....."

అంతవరకూ శకుంతల భర్తృసమేతంగా వుందని మాత్రమే అనుకున్నాను. నాలు గడుగులు ముందుకు వేశాక తెలిసింది. ఆమెను వెన్నంటి యిద్దరు ఆడపిల్లలున్నారు మగపిల్లవాడు చీర చెరగు పట్టుకుని ఆమె వెంట నడుస్తున్నాడు.

దారిలో చెప్పింది మా ఆవిడ తాను పెట్టెలో ఎక్కేసరికి శకుంతల నిద్రపోతోందట. లేచి కూర్చోగానే ఏవూరికి వెళ్తున్నారండీ అని అడిగిందట. ఆ మాటతో సంభాషణ ప్రారంభమైంది. రెండు రోజులకు మునుపు ఎక్కడో ఉత్తరదేశంలో రైలెక్కారసి వాళ్లాయన అక్కడ కేంద్ర ప్రభుత్వంలో

ఉద్యోగం చేస్తున్నారనీ చెప్పిందట శకుంతల అందుకు వినిమయంగా మా ఆవిడ గూడా స్వవిషయాలను వెల్లడించుకోవలసి వచ్చింది

"హైస్కూలు హెడ్మాష్టరుగా పనిచేసి రిటయి రయ్యారని చెప్పానో లేదో, ఆమె కప్పుడే అనుమానం కలిగింది ఆకాడికీ మీరు పనిచేసిన వూళ్ళన్నీ ఏకరువు పెట్టాను మీపేరు తెలుసుకునేదాకా ఒంటి కాలుపైన నిలిచింది అప్పటినుంచీ ఆవిడ ఆనందం చెప్ప శక్యంకాదు"

సత్రంలో ప్రక్క ప్రక్కనే గదులు దొరికాయి శకుంతల భర్తపేరు సచ్చిదానందం పేరుకు తగ్గట్టుగా ఆతడు నిండుగా స్వచ్ఛంగా నవ్వగలడు స్నానపానాదులు పూర్తి కాగానే అతడు సకుటుంబంగా మా గదిలోకి వచ్చేశాడు. "ఇక చెప్పండి మేష్టారుగారూ! పాతికేళ్ళ విశేషాలన్నింటినీ యిప్పుడు చెప్పేయ్యాలి మీరు" అంది శకుంతల.

"మొదట మీరు!" అన్నాను.

"అవును మరి! నువ్వే చెప్పాలి శకుంతలా!" అంటూ నన్ను బలపరిచాడు సచ్చిదానందం.

"నేను బి ఏ. ప్యాసయ్యాను మేష్టారుగారూ!" తప్పు చేసినట్టు బిడియపడుతూ అంది శకుంతల

"ఆ తరువాత గూడా ఉద్యోగం వెలగబెట్టిన సంగతి చెప్పవే నువ్వు! ఐనా ఎంతకాలంలెండి మేష్టారుగారూ! ఎంచినట్టు నాలుగేళ్ళు అంతలో నాకూ ఉద్యోగంలో మార్పు వచ్చింది. పైగా బిడ్డలైపోయారు అన్నట్టు మొదట బిడ్డ పాపల సంగతి కాకుండా నీ బి ఏ. డిగ్రీని గురించి చెప్పుకుంటావేం శకుంతలా?" సచ్చిదానందం నవ్వసాగాడు

"ఈ అమ్మాయిని చూశారా మేష్టారుగారూ! దీనిపేరు రాజ్యం ఇదేమో శారద. వీడు భాస్కరం. పెద్దమ్మాయికి పెళ్ళయింది. అల్లుడు ఎల్ ఐ. సి. లో పనిచేస్తున్నాడు. ఈ సంవత్సరం రాజ్యానికి పెళ్లి కావాలి.."

"మరి మీ చెల్లెళ్ళు, తమ్ముడు" శకుంతలకు అడ్డు తగిలాను.

"అబ్బో అబ్బో, ఆ విషయా లడక్కండి మేష్టారుగారూ! ఆవిడకు తనవైపువాళ్ళంటే విపరీతమైన అభిమానం ఆ వివరాలు చెప్ప బూనుకుంటే మనకు బస్సులు, రైళ్ళు అన్నీ తప్పిపోతాయి..." అన్నాడు సచ్చిదానందం.

"అయితే మీరే చెప్పండి" అంటూ ముఖం చిన్నబుచ్చుకుంది. శకుంతల.

"ఏం, చెప్పలేనేమిటి! ఈవిడగారి తమ్ముడేమో గగనవీధులలో విహరిస్తుంటాడండీ మేష్టారుగారూ! అంటే కవికుమారు డనుకునేరు! ఏర్ ఫోర్సులో ఉద్యోగ మన్నమాట! పెద్ద చెల్లెలి నివాసం హైదరాబాదు. మరిదిగా రక్కడ లెక్చరరు. చిన్నచెల్లెలి భర్తకు ఉద్యోగం లేదు. కడపజిల్లాలో బావులూ, భూములూ ఉన్నాయి . అతగాడి తమలపాకుల తోటలను గురించి చెప్పమంటావా శకుంతలా!"

"ఈయనగా రింతేనండీ మేష్టారుగారూ! ఎప్పుడూ వేళాకోళమే!" శకుంతల గూడా నవ్వసాగింది.

రేడియోలో వినిపిస్తున్నది శ్రావ్యమైన సంగీతమే గావచ్చు కానీ వాతావరణంలో అలజడి ఉన్నప్పుడు అది సరిగ్గా వినిపించదు. గదిలో నిండి నిబిడీకృతమై పోతున్న ఆనందానికి వెనుక నా అంతరంగంలో రామ్మూర్తి కల్పించి చెప్పిన కథ లీలగా మొరసిపోతోంది. పాపం, రామ్మూర్తి అంతకన్నా మరేం చేయగలడు? నిజ జీవితంలో శకుంతలకు సుఖ సంతోషాలు లభ్య మౌతున్నాయంటే, రామ్మూర్తికి అంతకన్నా విచారకరమైన విషయం వేరొకటి ఉండదు. ప్రతీకార చర్యగా తన మానసిక ప్రపంచంలో ఆమెను ఎనలేని కష్టనష్టాలకు గురిచేసి, ఆ రీతిగా సంతృప్తి చెందడం అతడి ప్రస్తుత వ్యాసంగాల్లో, ఒకటైతే కావచ్చు!

"కాసేపు విశ్రమించండి మేష్టారుగారూ! కొండపైకి బస్సెప్పుడు దొరుకుతుందో కనుక్కుంటాను" అంటున్నాడు సచ్చిదానందం.



వివేకానందవాణి

శ్రీ తుమ్మల సీతారామమూర్తి

కుఱ్ఱవారల! మీరు గురుతరకార్యంబు
లాచరింప నొదవినట్టివారు;
కదలి పొంగుగాక పిడుగులు పడుగాక
మానకుఁడు మహోద్యమానురక్తి.

మనకు నేఁడు వలయు మగఁటిమి గలవారు,
పాటిలేని తెగువఁ జూపువారు
గుండెబెదరులేని కొండలై మీ రందు
కానుఁడు జయము జాతికొఱకు మనుఁడు.

వలదు పిఱికితనము, వలదు వ్యర్థభయమ్ము,
భయ మటన్న నేవపడెద నేను
విలయవేళనైన వెఱవని యోద్ధలై
పౌరుషమ్ము వెలసి పేరు గనుఁడు.

ఆత్మగతము విజయ; మది దేహగత మని
విశ్వసించువాఁడు వెఱ్ఱివాఁడు;
ఎవ్వఁ డీ రహస్య మెఱుఁగు నవ్వానికి
మోఁకరించితీరు ముజ్జగమ్ము.

ఏ నల్పుఁడ నసమర్థుఁడ
దీనుఁడ నని పగలు రేయి దిగులుం గను నే
మానవుఁ డతఁడే నాస్తికుఁ
డానరుఁడే పతితుఁ డతఁడె యధమాధముఁడున్.

మన కార్యశక్తి వలయును
మనశక్తి నెఱుంగు ధీనమ్ముగల వాంఛల్
మనతలఁపు లున్నతములై
మన విన్నఁదనమ్ము నెల్ల మాన్పవలయున్.

భారతీయ సంగీతము
హిందూస్థానీ-కర్ణాటక పద్ధతులు

శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు

భారతీయ సంగీతము రాగప్రధానమయినది వేదముల నుండి సమూర్ధింపబడిన మన దేశపు సంగీత విద్య బహు ప్రాచీన మయినది. పాశ్చాత్య సంగీత పద్ధతికి భిన్నమయి, శాస్త్రీయమయిన పద్ధతులలో ఉన్నత స్థితి నందుకొన్నది—భారతీయ సంగీత విద్య ఆ నాదవిద్యామతల్లికి రెండు నేత్రములయి విలసిల్లినవి హిందుస్థానీ సంగీతము, కర్ణాటక సంగీతము. ఈ రెండు పద్ధతులు ఒకప్పుడు చాల సన్నిహితముగా నుండినవి. మొఘలు సామ్రాజ్యముతో పారశీక అరబ్బీ సంగీతరీతులు, జాడలు, ఆ గాన శైలి ఉత్తర హిందూస్థానమునందు పాదుకొనవి ఇటు విజయనగర రాజుల ఏలుబడిలో, తురుష్కుల బారినుండి రక్షింపబడిన దక్షిణాత్య పద్ధతి, ఒక విశిష్టమయిన స్వరూపమును సంపాదించుకొన్నది కన్నడ, ఆంధ్ర, తమిళ, మళయాళ రాష్ట్రములందున్న వివిధ గాన రీతులను తనయందు ఇముడ్చుకొని కర్ణాటక సంగీతమను పేర ప్రత్యేకమయిన బాణీతో అభివృద్ధి గాంచినది వేష భాషలను బట్టి ఫలానా దేశీయులని తటాలున చెప్పగలిగిన రీతిగా, ఏ రెండు నిముషములు విన్నంతనే పసిబాలురు కూడ "ఇది హిందుస్థానీ పాట కదా ?" అని గుర్తించగలుగుచున్నారు

భారతీయ సంస్కారము, మతము, సంస్కృతభాషా పరిచయము ఏకరీతిగా వ్యాపించి యున్ననూ, తమ తమ నుడికారముతో తెలుగు, కన్నడము, మరాఠీ, బెంగాలీ, తమిళ, గుజరాతీ భాషలు స్వతంత్రముగా అభివృద్ధి గాంచినవి ఇతర భాషలను పరిచయము చేసుకున్నందున తమ భాషకు కొత్త కొత్త నుడికారమును అలవరచుకొని, కొత్త సాహిత్య రూపకల్పనలను ప్రవేశపెట్టుట శతాబ్దాలుగా జరుగుతూ ఉన్నది. ఇట్టిది ఉన్నత స్థాయిలో జరిగినప్పుడే సాహిత్యమునకు నూతనశక్తి, పుష్టి ఏర్పడును. రెండు భాషలందునూ ఆరితేరిన విద్వాంసులు ఇట్టి కొత్త రచనా విధానములను—తమ భాషకు సహజమయిన నుడికారమును వెడనివ్వక ప్రయోగము చేయగల్గినప్పుడు అది ప్రశంసనీయముగా జరుగును. అనేక భాషల వైభవమును, ఆలోచనా వైవిధ్యములను, జీర్ణించుకొనగల భాష, కలకాలము సజీవమై, ప్రభావపూరితమయి, విరాజిల్లును. ప్రతి వ్యక్తి తన భాషను క్షుణ్ణముగా అభ్యసించినప్పుడు, అందులోని అంద చందాలను వీనుల విందుగ విరజిమ్ము సరస్వతీ ప్రసాదమును గడించుకొన్నప్పుడే అనేకవిధములగ పురోగమించిన ఇతర భాషలలోని కొత్త మార్గాలను తన భాషయందు ప్రవేశపెట్టగలడు. మామిడిచెట్టుకు ఏ నూతి నుండి నీరు పోసినా తన పండునే ఇచ్చు శక్తి యున్నది ఏ భాషను చదివి ఆనందించినా తన భాషలో చెప్పవలసి వచ్చినప్పుడు తన భాషకు నచ్చని శైలిలో చెప్పరు. తమకు సహజమయిన విధంగా ఆ కొత్త రుచుల నందించువారు ధీశాలురు అందుకే **'The Great only can borrow'** అన్నారు. తన భాషయందు ప్రౌఢమయిన పాండిత్యముగాని, సాహిత్య రూపమును చిత్రించు భాషా స్వాతంత్ర్యముగాని అలవర్చుకొనుటకు వీలుపడని అల్పబుద్ధులు, ఇతర భాషా చేష్టలకు లోనై, ఆ కొత్త పోకడలను కోతి కొమ్మచ్చివలె అనుకరించి తమ నుడికార గౌరవమును గోల్పోయి తాము చిత్రించు ఇతర భాషల రచనలపట్ల పాఠకులకు ఏవగింపు కల్గించుచుందురు. ఇట్టి వైపరీత్యమును అరికట్టి పండితులు తగు విమర్శలతో ప్రజల భాషా విలువలను సడలనివ్వక కాపాడుచుందురు.

కాని నిజముగా కళాదృక్పథంతో పరిశీలించినప్పుడు శాశ్వతంగా నిలచు రచనలేవి, కొంతకాలము ప్రజలకు తృప్తినిచ్చి సమసిపోవు రచన లేవి యని రూఢిగా తేల్చుకొనుటకు వీలున్నది అట్టి ప్రయత్నములను సరస్వతి తల్లి రెండవ స్తనమగు సంగీత రసాస్వాదనపరులగు వాగ్గేయకారులూ, గాయకులూ తమ శక్తిసామర్థ్యముల కొలదిగా చేయుచుండుట తప్పనిసరి కదా ! భారతీయ సంగీతమునుండి రెండు ముఖ్యశాఖలుగా విడిగా వెళ్లిన రెండు పద్ధతులలోని సామ్యములేవి ? వాటికి విశిష్టము లయిన ప్రత్యేకాంశములేవి ? ఈ భిన్నమయిన పద్ధతులకు సమముగా అనువర్తించు సూత్రము లేవి ? అట్టి సూత్రములను ఆధారముగా చేసుకొని కొత్తగా సంగీత రచనలను కల్పించినట్లయిన ఆసేతుహిమాచల పర్యంతము భారతీయులు ఏ ప్రాంతమువారయినప్పటికి సులభంగా అందుకొని పాడగల్గిన—భారతీయ సంస్కార సమైకరణ అద్భుతంగా కొనసాగగలదు కదా ? అట్టి సంగీత రచనలందు రెండు పద్ధతుల మేల్మియయిన అంశములు ప్రతిజ్వలించి ప్రజల ఆత్మలకు ఆనందమయమగు ఉత్తేజనాన్ని కల్పించు ప్రభావము తప్పక యుండును కదా ! అట్టి ఆశయాలను మానసిక వికాసానికి తోడ్పడు రీతిని సర్దుట దేశమునకు క్షేమము అని కొందరి దృఢ నిశ్వాసము ఇట్టి సమ్మేళనము తప్పనిసరి యనియూ ఇప్పుడు గాకున్ననూ రానున్న శతాబ్దాలలో తప్పక సిద్ధించుననియూ వారి నమ్మకము

ఇట్టి కలయికతో ఏమి ప్రయోజనము ? భారతీయు లందరూ కలసి ఒక బాణీగా పాడవలసిన అవసర మేమున్నది. అదొక రాజకీయ వాంఛ. కళా దృష్టికి అది తోచనే తోచదు. ఈ రెండు బాణీలు ఆదియందు ఒకేవిధంగా ఉండిననూ ఇప్పటికి అవి ఇంచుమించు విభిన్న మనదగు ప్రత్యేకతను పొందినవి ఆ రెండు పద్ధతులూ భారతీయ సంగీతపు మూలమునుండి కొన్ని కొన్ని విశేషాంశములను ఎక్కువగా అభివృద్ధి పొందించినవి. అవి ఒకదానికొకటి సరిసాటిగా నుండుటే కళకు మంచిది. **(Theyare Complementary)** ఈ రెండు పద్ధతుల కలయికతో ఒకవేళ కొన్ని జాతీయ గీతాలు, నాటకగేయాలు, సమూహగానపు చిన్న చిన్న 'చిందులు' లభించవచ్చును. అంతటితో కర్ణాటక పద్ధతిలోని అనుస్వరాలు, గమకాలు అటు హిందుస్థానిలోని పకడ్‌లు, రాగాలు ఎంతమాత్రము మాసినమూ భారతీయ సంగీత విద్యకు తీరని నష్టమే వచ్చి తీరును. ఇంతకూ ఆ దురవస్థ ఎందుకు?

పూర్వకాలములో రాకపోకలు అరుదు. రామేశ్వరమునందు నివసించు వారికి ఒక ఠుమ్రీ, భజన్ వినడం చాల అరుదు. అట్లే ఒక లక్నో రసికుడు త్యాగయ్య కీర్తనను వినడం బహు అరుదు. అట్టి రోజులలో ఈ రాగాలు అక్కడ, ఆ రాగాలు ఇక్కడ బహు అపురూపముగాను, ఆకర్షణీయముగాను ఉండెడివి. ఈ రోజులలో ఢిల్లీ ఒక పూటలో చేరుకోగలము. రేడియో, రికార్డు అన్ని ప్రాంతాలలోని సంగీతమును ప్రతివాడికి అందుబాటులోకి తెచ్చినవి. ఏ బాణీ దానికి సరి. హిందుస్థానీ విన్నప్పుడు పూర్తిగా

ఆ అంద చందాలను వినుటకు మనము తయారుకావలయును. అట్లే కర్ణాటక సంగీతమును వినునప్పుడు అస్పటమయిన కర్ణాటక బాణీ వినుటకు ఉత్సాహపరులయి యుండవలయును. అప్పుడే మనకు ఉత్తమమయిన ఆత్మానందము కలుగును. ఈ రెంటి కలయికలో తప్పక రెండు బాణీలూ దెబ్బలు తినకపోవు ఇట్టి విపరీతపు ఉద్యమం కళాదృష్టితో పరిశీలించిన పొత్తిగా అనవసరము అని తేలును. తోడి కర్ణాటక పద్ధతితో పాడినప్పుడు,—అవే స్వరములతో హిందుస్థానిలోని 'భైరవి' పాడినప్పుడు ఎంత భిన్నమయిన భావము లుండును ? ఆ రెంటిని విడిగా విన్నప్పుడు గల్గు ఆత్మానందము ఉత్కృష్టమయినది ఇది ఒక నిర్వివాదాంశము ఇంకొక చిన్న ప్రశ్న! మన కర్ణాటక విద్వాంసులు, అందులోను ఆంధ్ర, కేరళ, మైసూరు ప్రాంతములవారు తమ కర్ణాటక సంగీత కచ్చేరిలందు ఆ రెండు బాణీలు తెలుసు ననిపించుకొనుటకు ప్రయత్నించుట మనకు తెలుసును అట్టి ప్రయత్నమును చేయువారు కాఫి, బేహాగ్ రాగాలపైన కాకుండ కేవలము కర్ణాటక బాణీలో ఊరిపోయిన రాగాలను కుదకు త్యాగరాజ కీర్తనలనూ హిందూస్థానీ బాణీకి అనువగు గమకములతో వాయించి ఏమి సాధించగలుగుచున్నారు? మన రాగ రూపము సరిగా అవగాహనము చేసుకొనగలుగు స్వరూపజ్ఞానమూ లేనివారో లేక కొంతగా అది లోపించినవారో అట్టి ప్రదర్శనలు చేయుచున్నారు. తమ రాగాన్ని రసవంతముగా రక్తిగా ప్రస్తరించు మనో దౌర్బల్యము ఊహాలేనివారు, ఇతర రుచులకై ప్రాకులాడి వినువారికి కొంత తాత్కాలికమయిన 'మజా' నిచ్చినా అది శాస్త్రీయ సంగీతమునకు తగిన గౌరవమయిన ఆనందాన్ని కులుగచేయదు ఇందులో మరొక విషయము గమనించవలయును మన సంగీతమును పరిశుద్ధముగా వాయించిన జనసామాన్యమునకు అంత రక్తి నివ్వదనుకొన్న అపోహ ఇందుకు కారణము. హిందుస్థానీ సంగీతములో ఎంతమాత్రము కృషి చేయక కేవలము అల్ప స్వల్పమయిన 'వినుకుడు' జ్ఞానంతో అట్టి కలయికలకు ప్రయత్నించుట ఎంత గర్హనీయము ? మహాలింగమ్ ఫ్లూటు, అరియకుడి రామానుజ అయ్యంగార్ల గానం పండిత పామర రంజనములుగా లేవా ? పోనీ కొంత హిందుస్థానీ సంగీతమును అభ్యసించినంత మాత్రమున ఆ పోకడలను మన రాగాలాపనపై రుద్దుట దేనికి ? ఇట్టివారు మరొక విషయం ఆలోచించవలయును తమ కర్ణాటక సంగీతములో హంగులను హిందుస్థాని రాగాలపై ప్రయోగించి చూడరాదా ? ఇన్నాళ్ళకు దాక్షిణాత్యులు ఈ రెండు పద్ధతులను గురించి తబ్బిబ్బులు పడటమే చూడవచ్చును కాని హిందుస్థానీ సంగీతమును పాడువారు గాని, ఆ రసికులుగాని మన కర్ణాటక పద్ధతిలోని బాగోగులను గురించి ఎంతమాత్రము పట్టించుకొనరు కదా ? ఈ విశాల దృక్పథం Catholicity of taste) కేవలము కర్ణాటక పద్ధతికేనా అన్నది వారి ప్రశ్న హిందుస్థాని—కర్ణాటక పద్ధతులు కలిమెలసి పురోగమించ వలయునా లేక విడిగానే తమ తమ విశిష్ట రూపములకు సరియగునటు అభ్యున్నతి గాంచవలయునా అన్న ప్రశ్నకు జవాబు—అవునన్నా సబబే, కాదన్నా కొంత సబబే అంటే, "The answer is both yes or no" — అన్నమాట. ఆ ధోరణిని కొంత విపులంగా పరిశీలించిన తరువాత అసలు ఏమిటి దీని తత్త్వమన్నది తెలుసుకొన ప్రయత్నించవచ్చును

రెండు పద్ధతులనూ బాగా అవగాహనం చేసుకొని రెండు విధములయిన బాణీలలోని బాగోగులను విమర్శగా గ్రహించుకొనుట మొట్టమొదటి పని అది సమగ్రముగా చేకూరుటకు ఏ ఒక్క బాణియందో పరిపూర్ణముగ కృషిచేసి, పరిశుద్ధమయిన, సంప్రదాయ సిద్ధమయిన సంగీత విద్వాంసుడు ముందు కావలయును తన సంప్రదాయపు బద్దీల లోపున ధారాళమైన మనోధర్మము కుదరవలయును. అటు తరువాత క్రమంగా హిందూస్థానీవారు కర్ణాటక సంగీతాన్ని కర్ణాటక విద్వాంసులు హిందుస్థానీ సంగీతాన్ని చెవినిచ్చి వినవలయును ఇట్టి రసహృదయులు అన్ని దేశములందూ అరుదే—ముఖ్యముగా ఉత్తర హిందూస్థానమందు ఇంకా అరుదు ఆ రసికులు మన పద్ధతిలోని అపస్వరాలను, గమకాలను, తాళపు అమరికలను, మధ్యమ కాలపు రాగ విస్తరణవల్ల కల్గు రాగ సంచార విపులతను ఎక్కువగా పాటించరు ఇటీవల కర్ణాటక రాగాలను హిందుస్థానీ గాయకులు వారి 'ఢంగు' బాణీతో పాడుచున్నారు ఈ పరస్పర సంబంధ జనిత ప్రభావము రెండు పద్ధతులకు కొంత మేలు చేకూర్చును.

కర్ణాటక పద్ధతికి మూలాధారమయిన కొన్ని అంశములు హిందుస్థానీ సంగీతములో బాగా కాపాడబడి యున్నవి మన గాయకులు అట్టి పద్ధతిని శ్రద్ధతో గమనింపవలయును. అది మంద్ర మధ్య, తారస్థాయిలందు విలంబ, మధ్యమ, దురిత కాలములందు స్వరూపమును ప్రస్ఫుటీకరించుచూ చేయునట్టి రాగాలాపన పద్ధతి మన కచ్చేరి సంప్రదాయములో కీరకీర్తనకు సంక్షిప్తముగా రెండు మూడు నిముషములలో రాగమునకు చెందిన ముఖ్యమయిన ప్రయోగములను పాడి—రాగాలాపన, తానం, పల్లవి పాడుటకు తీసుకున్న రాగమును విస్తారముగా పాడుదురు హిందుస్థానీ కచ్చేరిలలో—మొదట ఒక విలంబిత్, ద్రుత్ లయలో ఖ్యాలో (మన పల్లవి లాంటి విస్తరణ) పిమ్మట ఒక ట్రుమ్రీ, కొంత విశ్రాంతి—ఆవెంట మరొక రాగము మళ్ళీ యథావిధిగా విలంబిత్, ద్రుత్ లయలో గానము. హిందుస్థానీ పద్ధతిలో రెండు నిముసలకు ఎనికివచ్చు రాగ సంచారములలో ఒక గంట నింపుచుందురు ఇందులో రాగ సంచారములు విరివిగా రాకున్ననూ కాలము నింపుచుందురు. కాని దక్షిణ దేశమున పట్టి శారీర బల ప్రదర్శనకు వచ్చు మామూలు సంగతులు కాకుండ—స్వరూపమును పెంపొందించు విస్తారమున రాగానికి ఏర్పడిన అనేక సంచారములు వినగల్గుటయు విలంబమును ఎక్కువగా చేసి, అప్పటి కప్పుడే మధ్యమ కాలము, ఒక త్వరితమయిన రవజాతి ఎలుక చేదినటు రాగమును పాడుట ప్రాచీన పద్ధతి హిందుస్థానీయందు విలంబము, మధ్యమ కాలము, తరువాత త్వరితగతిలోని ఫిర్కాలు (తాన్లు) విడివిడిగా ఒకటి తరువాత నొకటిగా పాడెదరు సంక్షిప్తంగా పాడు అలవాటు వారికి చాల తక్కువ ఎంఎముగా ఒక్కొక్క స్వరమందు నిలచి శ్రుతిని లయింపచేసి గంభీరముగా శాంతంగా పాడుట ఇక్కడ అరుదు రాగ ఆలాపనను సంచారయుక్తముగా జరుపించు నియమము కర్ణాటక సంగీతమునందు వలెనే హిందుస్థానియందు కొనసాగుట మంచిది 'రాగ ప్రధానం సంగీతం' అన్న సూక్తి హిందుస్థానీ సంగీత ప్రదర్శనలందు నిరూపించబడినంతగా మన కచ్చేరిలలో కానరాదు ఖ్యాలు పాడుటకు అర్హతగల రాగాలను ఏర్పరచెదరు ఏ నాలుగైదు స్వరములు ఎక్కువను Scale ను తీసుకొని విచ్చలవిడిగా ప్రస్తరించు అలవాటు వారికి రాలేదు. ట్రుమ్రీకని కొన్ని రాగాలను ప్రత్యేకించి యున్నారు భావోద్దీపనకును, అందచందములకని ఒక రాగములో అన్య స్వరములను వాడు నేర్పు హిందుస్థానీ గాయకులలో గాఢముగా నాటుకొన్నది. ఏ వ్యాగ సమూహములకు ఏది అన్య స్వరము, దానిని వాడుకొను ప్రమాణము Proportion ఎంత అన్నది వారు సూక్ష్మంగా పరిశీలించెదరు. గీత సంగీత మనకు ఆ పద్ధతిలో రమ్యమయిన మటు వెలువడుటకు అట్టి ట్రుమ్రీ పాటు మంచి సాధక మయినది దక్షిణదేశమునందున్న సంగీత రచయితలు ఈ పద్ధతులు బాగా గమనించవలసి యున్నది. రాగములలో వారి పద్ధతుల మొన్నటిదాక లక్ష్య ప్రధానములయి వచ్చినవి ఇచ్చట వెంకటమఖి తరువాత వాటికి వ్యాకరణసూక్తులు లాంటివి వచ్చినవి. అయిననూ వెంకటమఖి ఏర్పరచిన 72 మేళకర్తల రక్తి దృక్పథముకంటె లెక్కల దృక్పథంమీద కొనసాగినది. అందులోని వివాద మేళములను మాని పూజ్యనాట్యండే 10 థాటలను హిందుస్థానియందు ప్రవేశపెట్టిరి ఘరానాల గొడవలను తగ్గించి రాగ లక్షణములకు శాస్త్ర యుక్తమగ సూత్రములను ఏర్పరచిరి మన లక్షణ గీతముల ననుసరించి చిన్నచిన్న లక్షణ గీతములను వారి అభ్యాస గానమందు ప్రవేశపెట్టిరి రాగములను స్వరముల జ్ఞాపకం మరీ ఎక్కువ చేసుకొని లక్ష్య మార్గమును అప్పుడప్పుడు సరకుచేయని ఆలాపనను మన పద్ధతి నుండి మాన్పవలయును వాది, సంవాది మొదలగు నియమాలను, అల్పత్వం బహుత్వం కాలనియమము అన్నిటినీ, హిందుస్థానీ పద్ధతిలో వలె మనము కూడ గమనించవలయును గాత్రసాధన, సుస్వరము జంత్ర దన వాద్యముపై స్వాధీనతను గడించుటకు హిందుస్థానీ గాయ

కులు రోజూ గంటల తరబడి అభ్యాస గానవు (Vocalises) స్వరావళులను సాధన చేయుదురు. అట్టి సాధన మనలో ఇంకను ఎక్కువగ కొనసాగవలయును. మంద్రస్థాయి షడ్జము వరకు అకార శుద్ధముగా పలికించు సామర్థ్యము గణ్యమయినది. మనకు ఆదర్శనీయమైనది.

హిందుస్థానీ సంగీతమునందు ధ్రుపద్ ధమ్మారు, ఖ్యాలు, టుమ్రీ, టప్పా, భజన్ మొదలగు గేయ రచనలకు గల సాహిత్యమునకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వరు. మన సంగీతములో సాహిత్యమునకు లభించు ప్రాముఖ్యత త్రిమూర్తుల కాలమునుండి ఎక్కువయినది. ఇటీవల విపరీతమయినది. రాగ రచన, ప్రదర్శన ముఖ్యముగా గల కచ్చేరీలందు సాహిత్యమునకు ఎక్కువగా మనసు నివ్వరాదు. హిందుస్థాని పద్ధతిలో ఈ సాహిత్య తిరస్కారము మితి మీరినది. ఖ్యాలో, మన పల్లవి వలె ఒక పంక్తి కాదు. అదొక చిన్న కీర్తనలాంటి చీజ్. దాని సాహిత్యం చాలమంది అసలు పూర్తిగా పాడరు. ఇటీవల ఖ్యాల్, టుమ్రీల సాహిత్యంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపెట్టుట గమనించతగిన మార్పు. అందులోను ఇందులోను మొత్తం రసభరితములగు రాగములు ఇంచుమించు వలభై కర్ణాటక సంగీతములో నూరింట యాభై రాగాలు హిందుస్థాని పద్ధతినుండి తీసుకున్నవే. అయినను మన కంపిత గమకములు, అనుస్వరములు రాగములకు ఒక వైశిష్ట్యత నిచ్చినవి. "కల్యాణి"ని "యమన్" లాగునవో, లేక "మోహన"ను "భూప్" లాగునవో పాడుట అనవసరము, అసహ్యము. కర్ణాటక విద్వాంసులు హిందుస్థానీ ధ్రుపద్‌లను, భజన్‌లను ఆ విద్వాంసులవద్ద నేర్చుకొన్నట్లయిన, మనోవికాసము కలుగును. అట్లే హిందుస్థానీ విద్వాంసులు దీక్షితుల కీర్తనలను, కొన్ని పల్లవులను అలవర్చుకోవచ్చును. ఈ రెండు పద్ధతులందు ఇదివరకే ప్రస్ఫుటమయిన రాగ రసమును గడించుకున్న రాగాలను, ఆ రాగ భావమును విరజిమ్ము పెద్దల కీర్తనలను సంప్రదాయము మేరకు పాడవలయును. నెరవలు చేయునప్పుడు హిందుస్థానీ గాయకులవలె రెండు మార్గములను భిన్నముగా నుంచుకొనవలయును. కీర్తనలందు నెరవలు చేయునప్పుడు—సాహిత్యమునకు చేర్పు సంగతులవలె భావయుక్తముగాను, సాహిత్య భావమును పెంపొందించునవిగా నుండవలెను. ఇట్టివి పాడునప్పుడు టుమ్రీల బోల్‌తాన్ మనసులో నుంచుకొనుట మంచిది. పల్లవి పాడునప్పుడు ఖ్యాల్లోవలె రాగ సంచారములను చూపెట్టుటకు, తాళపు గొడవలను, చమత్కారములను చూపెట్టుటకు నెరవలు, స్వరము విస్తరించవలయును. ఇందులో ఖ్యాల్ పాడువారు తాళాన్ని పూర్తిగా తబల్జీకి వదిలేసి సాహిత్యమును హాయిగా పాడుకుంటూ అప్పుడప్పుడు పద గర్భము వలె నుండు సమ్ చూపెట్టుతుంటారు. ఆ తాన్ పద్ధతి కూడ సర్వలఘును నరకుచేయదు. మన పల్లవి నెరవలు ఉత్కృష్టమయినవి అన్ని స్థాయిలందు సంగతులు వేసినను సాహిత్య అక్షరములను తాళపు అంగముల నుండి చెదరకుండ పాడవలసి యున్నది. కాలము, మధ్యమ కాలము, త్రికాలము మన పద్ధతిలోవలె 1, 2, 4 కాలములలో హెచ్చించుటను ధ్రుపద్‌లో వినవచ్చును. ఇచ్చట రస రహితమయిన స్వర విస్తారము, అచ్చట అందందాలులేని ఫిరకాలు ఎంతయిన తగ్గవలయును.

సంగీతమును (Art music) వినువారు రాగతాళముల చమత్కృతులకు చెవి నివ్వవలయునే కాని సాహిత్యమంటూ కూర్చోరాదు. ఇదొక వ్యసనమయి కర్ణాటక సంగీతములోని రసికుల హృదయాలను ఆవరించుకున్నది. గుజరాత్, ఒరియా, అనేక రాష్ట్రాలలోని శాస్త్రీయ సంగీతం ఆయా భాషల మేరకును, ఇక్కడ తెలుగు, తమిళ్, కన్నడము, మలయాళం మొదలగు భాషల మేరకును వినవలెనన్న నేటి అపోహ తొలగకున్న, చివరకు రెండు పద్ధతులూ తీరని నష్టమునపాలు కాగలవు. భావగీతములందు, భక్తి గీతములందు భాషకు ప్రాముఖ్యతనిచ్చి తనివితీర విని, అసలు సంగీతాన్ని వినునప్పుడు గాన రసాన్నే బాగా వినవలయును. మన సంగీత రసికులు హిందుస్థానీ రసికులవలె విలంబకాలమును విని, శాంతమయిన, మేల్మియయిన అంశాలను ఓపికతో విను అలవాటును అలవర్చుకొను వరకు కర్ణాటక సంగీతమునందు శ్రుతి శుద్ధత ఏర్పడదు. మధ్యమకాల సంగతులు గమక యుక్తముగా పుష్టిగా కర్ణాటక పద్ధతియందున్నంత ఎక్కువగా ఆ గానమందు వినుట అరుదు. తాళమును పానకములో కలకండవలె మగ్నమయి యుంచుట ఖ్యాల్ పద్ధతి. అట్టివే మన దీక్షితులవారి కీర్తన, క్షేత్రయ్య పదాలు కాబట్టి సర్వ లఘు మధ్యమ కాలము లోపించును. అది సామాన్య ప్రజల రక్తికి లోటనియే చెప్పవచ్చును. గత్ వాయించునపుడు మన స్వర విస్తారములో పోలు పోకడలు వినబడును. లేకున్న గాన కచ్చేరీలలో తబలా వల్ల కలుగు ప్రయోజనము ఎక్కువగా గాయకుడికే చెందుచున్నది. వినువారికి మన మృదంగపు అనుసరణవల్ల కల్గు ఆనందము ఆ అతిశయ మయినది తాళమునకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వని సంగీతము హిందుస్థానీ పద్ధతి. వారికి తాళ జ్ఞానము విలంబపు విరకడ అసాధారణము, పాటలో లయ గొడవలకు తావివ్వరు.

కొత్తగా రచించు కీర్తనలందు రెండు సంగీతములకూ విరసముకాని సంగీతమును చేయుటకు ప్రయత్నించుట మంచిది దేశీయ గీతాలకు అది మరీ మంచిది. జానపద గేయములను హిందుస్థానీ విద్వాంసులు బాగా ప్రదర్శించెదరు. ఇక్కడ అట్టి రసికత చాలదన్న తప్పులేదు. వాద్యములను వాయించువారు తమ వాద్యమునకు ఏది మంచిదో దానినే వాయించుట మంచిది. కొత్త కొత్త రచనలను—పదేపదే—కీర్తనలవలె చేయక వేరువేరు వాద్యములకయి ప్రత్యేకించి సృష్టి చేయుట మంచిది రెండు పద్ధతులూ బాగా నేర్చుకొను సదవకాశము లభించినవారు హిందుస్థానీ రాగములను ముత్తుస్వామి దీక్షితుల అడుగు జాడలలో కీర్తనల రూపంగా మన దేశములో ప్రవేశపెట్టిన బాగుండును. భీంప్లాస్ రాగములో వాసుదేవాచార్యుల కీర్తన అట్టిది. తిల్లానాలను మనోధర్మముతో ఇంకా రాగ భావపు గమకాలతో (మన వర్ణములవలె) హిందుస్థానీ తరానాల జాడలలో నడుపించవచ్చును. భక్తి సంగీతమునుండి అబ్బురమయిన మట్లు మన అన్నమాచార్య తదితర సాహిత్యాలకు కూర్చుట మంచిది. బిభాస్ (బౌళి), అహిర్ భైరవ్, చక్రవాకం), మధుమంతి (ధర్మవతి), మొదలగు రాగములలో మన కీర్తనల ననుసరించిన రచనలు భారతీయ సంగీతమునకు బునాదులు కాగలవు. రెండు పద్ధతులలోని బాగోగులను తెలుసుకున్నందువల్ల ఏ ఒక పద్ధతి నయినా ఇంకనూ ఆదర్శవంతముగా ప్రదర్శించు మనోనిశ్చయము ఏర్పడును. అప్పుడు యావద్భారత దేశమునందు ఉన్నతమయిన గానరసాన్ని ప్రజల కందజేయు ఉత్తమ గాయకులు (రానున్న రోజులలో) రాగలరు ఈ కలయిక గంగా యమునల కలయికవలె రెండు మార్గముల ఉత్త[illegible]ములతో కొనసాగవలయును. ఇది బుద్ధిపూర్వకముగా కాకున్నను తనంత టదే పరస్పర సంబంధము వలన తప్పక జనించు గానామృతము.

చరిత్ర - శాస్త్రము - సాహిత్యము

శ్రీ వాత్సవ

"ఆధునిక కాలంలో ప్రకృతి శాస్త్ర పరిశోధనలు చేసి ప్రయోగాత్మక మైన అన్వేషణల మూలముగా సాధించిన భౌతికశాస్త్ర విజ్ఞాన మెంత ముఖ్యమో, మానవ జీవిత రహస్యము తెలిసిగి పురుషార్థసాధన కారణమైన ముముక్షు మార్గము తెలుపు ధర్మశాస్త్ర గ్రంథములు కూడ అంత ముఖ్యము. ఇట్టి ధర్మశాస్త్రమును బోధించువానిలో వేదములు, ఉపనిషత్తులు ముఖ్య మైనవి. ప్రకృతి ధర్మము తెలుపు భౌతిక శాస్త్రమువలె మానవధర్మము తెలుపు యీ ధర్మశాస్త్రము కూడ ప్రమాణ మైనది. వర్తమాన కాలంలో వీటిని అధ్యయనం చేయడం సత్య ధర్మాన్ని అధ్యయనం చేయడమే." ఈ మాటలు స్వామి వివేకానంద ఎనభై ఏండ్ల క్రితం అమెరికాలో పర్యటనం చేసినపుడు మన హిందూ ధర్మశాస్త్ర గ్రంథముల ప్రశస్తి నుగ్గడిస్తూ ఆ దేశవాసులకు తెలియజెప్పిన ప్రమాణ వచనములు. స్వామి వివేకానంద భారతదేశ ధర్మ ప్రవక్తగా ఈ మాటలు చెప్పినప్పటికీ ఇవి సత్యదూరములు కావు. అత్యంత ప్రమాణయుక్తమైన శాస్త్రీయ విజ్ఞాన విషయములు. చరిత్ర, శాస్త్రము, విజ్ఞానము నాటినుండి నేటి వరకు ప్రవర్తిల్లిన విధానము పరిశీలించి చూచినచో ఎప్పటికైనా మానవజాతికి అభ్యుదయకారక మైనది విజ్ఞానశాస్త్రమని గ్రహించవచ్చును. అది భౌతిక శాస్త్రము కావచ్చు; మానసిక శాస్త్రము కావచ్చు; ధర్మశాస్త్రము కావచ్చు. విదయినను ప్రకృతికి పురుషునికి గల సంబంధములను వ్యక్తపరచి, ప్రకృతి శక్తుల పైన మానవుడు సాధించిన మహోన్నత విజయములకు తార్కాణగా లోకములో ప్రవర్తిల్లిన శాంతి సౌఖ్యములను నిరూపించుచున్న విజ్ఞాన శాస్త్రాల వికాసము చరిత్రలో స్వల్పమేమీ కాదు. అలాగే మానవుడు సంఘ జీవిగా సత్యాన్వేషిగా, సచ్చిదానంద ధర్మపథానువర్తిగా సాధించవలసిన పురుషార్థములకు ధర్మశాస్త్రము ఇహపరసాధనగా ఉపకరించుచున్నది. ప్రతిఫలాపేక్ష లేకుండ, ఏ కోరికలు కోరకుండ మానవుడు చేసే ధర్మం మోక్షసాధన కలిగిస్తుంది. అటువంటి ధర్మానికి ప్రమాణం సత్యం. ఈ సత్యాన్ని నిరూపించేవే ప్రమాణ గ్రంథములు. ఇవే ధర్మశాస్త్రములు. ధర్మమే సత్యం. సత్యమే సర్వధర్మ ప్రమాణము అని నిరూపించే—ధర్మ ప్రమాణములు. ఈ ధర్మశాస్త్రం బోధించేది మోక్షమార్గం. అయితే ఈ మార్గం ఇతర మతమ్ములు బోధించే రీతిని పారలౌకిక మైనది మాత్రమే కాదు. ఐహిక లోకసాధ్య మైనదీ, ఇహపరసౌఖ్య కారకమైనదీ కూడ. దీనిని ఈ లోకమందే యీ జీవితమునందే సాధించవచ్చును. ఈ ధర్మశాస్త్రము అనేక విధములుగా చతుర్దశ విద్యలలో నిగూఢమై యున్నది.

అంగానివేద శ్చత్వారో
మీమాంసా న్యాయ విస్తరః
పురాణం ధర్మశాస్త్రంచ
విద్యాహ్యేతా శ్చతుర్దశ ...... మనుస్మృతిః

నాలుగు వేదాలు, మీమాంస, న్యాయం, పురాణం, ధర్మశాస్త్రములు గాను, చతుర్దశ విద్యలుగాను వేదాంగములుగా రూపొందుచున్నవి. అవి నేర్చితే ధర్మశాస్త్రము తెలిసినట్లే.

పురాణం న్యాయ మీమాంసా
ధర్మశాస్త్రాంగ మిశ్రితాః
వేదాః స్థానాని విద్యానాం
ధర్మస్యచ చతుర్దశ .... యాజ్ఞవల్క్య స్మృతిః

మన ప్రమాణ గ్రంథములు పదునాలుగు. సమస్త జ్ఞానము ఈ పదునాలుగు గ్రంథములలో బద్ధమై యున్నది. అందుకే వీనికి విద్యాస్థానము లని పేరు. అవి నాలుగు వేదములు. షడంగములు ఆరు మీమాంస న్యాయ, ధర్మ, పురాణ శాస్త్రములు నాలుగు—మొత్తం పదునాలుగు. ఈ విద్యలను అవగాహన చేసికొని ఆచరణలోనికి తెచ్చి వినియోగించుటలో నాలుగు దశలు కనిపించుచున్నవి. ఆ చతుర్దశలు: చదువుట, చదివినది అవగాహన చేసికొనుట, చదివినదాని ఆచరణలోనికి తెచ్చుట, తాను ఆచరించునది యితరులకు సన్మార్గముగా బోధించుట. చతుర్దశ విద్యలకు ఇట్టి చతుర్దశలు నెరింగినవాడు నలుడని చెప్పుదురు. ఆత్మసాక్షాత్కారాన్ని కలిగించేవి యీ చతుర్దశ విద్యలున్నూ. వీనితో మరి నాలుగు కలిస్తే అష్టాదశ విద్యలగును. అన్ని విద్యలును ఈ విద్యలలోనే ఇమిడి యున్నట్లు మన ప్రాచీనుల విశ్వాసం.

"ధర్మజ్ఞ సమయః ప్రమాణం వేదాశ్చ"

—ఆపస్తంబ సూత్రము.

మూటియైన ధర్మ ప్రమాణము వేదము. ఈ వేదమును సరిగా అవగాహన చేసికొనుటకు తోడ్పడునవి ఆరు వేదాంగములు, ఇవే షడంగములు. శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము.

ఈ చతుర్దశ విద్యలును ధర్మశాస్త్రములు వీనిని తెలిసికొన్నచో — ఆత్మావలోకాన్ని సంపాదించిపెట్టే విద్యలన్నీ అలవడినట్లే. ఇదే మానవ జీవిత పరమావధిని చేకూర్చి ఐహికాముష్మిక సుఖమ్ము లందునట్లు చేయ గల్గిన పారమార్థికమైన విద్య. ఈ విద్య శాస్త్రవిహితమైనది. ప్రయోగాత్మక మైన ప్రమాణ విద్య.

ఇట్టి విద్యయే కలకాలము చరిత్రలో నిలిచే పరమ సత్యమని ఆధునిక చరిత్రవేత్తలు నిరూపించినారు. ప్రపంచదేశాల చరిత్ర పర్యాలోకనము చేసిన తరువాత యుగయుగాలచరిత్రలో కొన్ని తరమ పరంపరగా వచ్చినట్లు నిర్ధారించి నారు. అట్టివారిలో సర్ ఆర్నిబాల్డ్ టాయిన్‌బీ ముఖ్యుడు. ఈయన ప్రపంచ రాజ్యాల చరిత్రలో పదిహేను నాగరికతలు పుట్టిన క్రమము, నశించిన క్రమము చర్చించి యీ రాజ్యాల అభ్యుదయ పతనాలలో ఒక సమాన ధర్మమును పైకితీశాడు. అది భగవంతునిపైన, మానవ సత్యముపైన ప్రజలకు చెదరని విశ్వాసము. అదే మతము, అదే ధర్మము. ఆ ధర్మానుష్ఠానమే ఇన్ని నాగరికతలు నశించినా, ఇన్ని రాజ్య బలాలు హతమారిపోయినా, ఎన్నటికీ చెడిపోక నిలిచిన చిరంతన సత్యము. అది మానవుని దైవముగా గుర్తించిన ధర్మశాస్త్రము. టాయిన్‌బీ హిందూధర్మ శాస్త్రములను తరచి, వాటిని విశ్వసించే హిందువు. ఆతనివద్ద యెప్పుడూ 'భగవద్గీత' కూడ ఉంటుంది. 'గీతలోను' ఉపనిషత్తులలోను చెప్పిన మానవ ధర్మాలే ప్రపంచ చరిత్రలో నాగరికతలు నశించినపుడు, రాజ్యములు పతనము చెందినపుడు విశ్వమానవ లోకానికి వెలుగు చూపించిన దివ్యజ్యోతులని ఆతని విశ్వాసం. అది కడచిన ప్రపంచచరిత్రలో, పదిహేను ప్రసిద్ధ నాగరికతల ఉచ్ఛ పతనావస్థలలో నిరూపించినాడు.

యదా యదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత,
అభ్యుత్థా నమ ధర్మస్య తదాత్మానం సృజా మ్యహం.
పరిత్రాణాయ సాధూనాం

వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగేయుగే

ఈ గీతాలలో చెప్పిన వాక్యమును నమ్మి, టాయిన్బీ చరిత్రపరంగా నిర్వచించినాడు

అయితే ఆధునిక చరిత్రవేత్త లెవ్వరూ టాయిన్బీ నిర్వచనాలను అంగీకరించరు. చరిత్ర అనగా మానవజాతి ప్రవర్తనను తెలియజేయు కథ. మానవ అనుభవాలను క్రోడీకరించు దస్త్రము. కాలపథిలో వింతవింత అనుభవాలు పొందిన మానవుల జయాపజయాలు కష్టసుఖాలను కథగా వివ్వవిస్తున్నది. మానవుని జీవితంలో పొందినమంచి చెడ్డలే చరిత్రలో వుంచి చెడ్డలు. ఏ యొక్కరి జీవితము మరొక్క జీవితముతో పోలికలేనట్లే, ఏ సంఘ జీవితము మరొక సంఘజీవితముతో పోలికడుండదు. కాలప్రవాహములో తేలిపోయే గడ్డిపోచల వంటి మానవుల బ్రతుకు అలాగే చరిత్రపై నపాఠాలన్నా దానికి అవధులు లేవు; పరిధులు లేవు; నియమ నిబంధనలు లేవు. దేశకాల పాత్రలతో నిమిత్తములేదు. మానవుడు నిరంతర పరివర్తనము చెందుచున్నట్లే చరిత్ర కూడ నిత్య పరివర్తన చెందుతున్నది. మానవుడిలో తప్పులున్నట్లే, చరిత్రలోను తప్పులుండక తప్పదు. మానవుడు అనుభవం వలన తన తప్పుల దిద్దుకొని ఒప్పుగా నడచుకొన్నట్లే చరిత్రకూడ తాను అనుభవించిన దానిని సరిదిద్దుకొని అంతకంటె భిన్నమైన మార్గములో నడచుకోవడానికి ప్రయత్నించును. మానవ జీవితంలో తాను పొందిన గతానుభవముల నుండి సుఖ దుఃఖములు అనుభవించి దుర్భుద్ధి విడిచినట్లే, చరిత్రకూడా కడచిన సంఘటనల వలన భవిష్యత్తుపట్ల నమ్మకము ఏర్పరచుకొనును. చరిత్రచేసిన పునాదులపైననే భవిష్యత్ సౌధాలు నిలిచాయి. ప్రపంచచరిత్ర పరికించి చూచినచో గ్రీకు, రోమను, అస్సీరియన్ ఈజిప్షు నాగరికతలు నాశనమైనను, ఆ ప్రభావము వలన నిర్మించిన కట్టడములు సౌధములు, శిల్పాలయములు, కళానిర్మాణములు నిలిచియున్నవి. అలాగే ఆనాటి ధీమంతులు ప్రకృతితో సంఘర్షణపడి సాధించిన విజయాల ఫలితముగా శాస్త్రవిజ్ఞానము నిలిచియున్నది. ఆ శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితమే నాటి కళలలో, సాహిత్యములో, సంస్కృతిలో జీవించియున్నది. ఆయా నాగరికతలు అత్యున్నతస్థాయిలో భాసించిన రాజధానీ నగరాలు కొన్నిటిని యీనాడు పరికించిచూస్తే ఈ సత్యమే నేటికి విశదపడుతుంది. ఉదాహరణకు పద్దెనిమిది సామ్రాజ్యాల పరిపాలనచేసిన రాజధాని ఢిల్లీనగరంచూస్తే, నేటికి మిగిలినది సముద్రగుప్తునినాటి ఇనుపస్తంభము, అశోకునినాటి శిలాశాసనముగల చక్రస్తంభము, కనిష్కుడికోట, కుతుబ్ షాహి రాజులనాటి కుతుబ్‌మినార్, మొగలాయి చక్రవర్తులనాటి లాల్‌ఖిల్లా, ఫిరోజ్ షానాటి ఫిరోజ్ షా కోట్లా, బ్రిటిష్ సామ్రాజ్యము నిర్మించిన చక్రవీధులు ఇవి. వీటి వెనుకశాస్త్రము, చరిత్ర, సంస్కృతి, విజ్ఞానము కళలు, శిల్పము, ధర్మము, మతము యుగాయుగాల కాలావధులందాటి వర్తమాన కాలంలోకి వ్యాపించి, భవిష్యత్తులోనికి తొంగిచూస్తున్నది. అయితే ఏ దేశచరిత్రచూచినా, ఏ తరంవారి అభిప్రాయాలు గమనించినా వర్తమాన కాలంలో కష్టాలు గురించి భయపడి కష్టములనే గుర్తించినవార కనిపిస్తారు. రామరాజ్యము జరిగిన కాలములోనూ ఉన్నది. మహాభారతకాలములోనూ ఉన్నది. జరుగుతూన్న చరిత్ర చూచి సణుగుకొనటం, 'గతకాలము మేలు వచ్చు కాలముకంటెన్' అనే వారు పెరగడం అన్ని కాలములలోను ఉన్నది. ఇన్ని కుల కాలములోనూ వ్యాధులు, బాధలు, అజ్ఞానం, అధర్మం అక్రమం ఉన్నవి. ఈ కాలములోనూ ఉన్నవి. చరిత్ర గమనించి చూస్తే రెండురకాల మనుష్యులు ఏ కాలంలోనూ ఉన్నట్లు కనిపిస్తుంది. అలాంటివాళ్ళు ఈ కాలంలోకూడ ఉన్నారు. ఒకరకంవాళ్ళు— ఎంతసేపు పాతకాలంగురించి గొప్పగా చెపుతూ ఇపుడేముంది పూర్వకాలంలో ఉండిగొప్ప, జరిగిపోయిన దానిని స్మరిస్తూ వర్ణించి చెప్పేవాళ్ళు. మరోరకంవాళ్ళు— రాబోయే స్వర్ణయుగాన్ని చూచి స్వప్నాలుకంటూ, భవిష్యత్తులో మరో ప్రపంచం రాబోతుంది అని చెప్పేవాళ్ళు

ఈ రెండు తెగలమనుషులుకూడ—వర్తమాన కాలంలో జరుగుతూన్న చరిత్ర ఏమీ బాగాలేదని అంతా అపసవ్యంగా అస్తవ్యస్తంగా ఉన్నదని వాపోయేవాళ్లే.


జెనిసిస్ ఆరవ అధ్యాయంలో— ఇపుడేమిటి ఆ రోజులలో మహా మేధావులుండేవారు అని వ్రాసిఉంది. అలాగే క్రీస్తుపూర్వం మూడువేల ఏండ్లకు చెందిన ఒకశాసనంమీద అస్సీరియన్ నాగరికతగురించి— ఈలాగ ఉంది

"అయ్యో! ఈ కాలంలో మరీ విపరీతంగా ఉంది నానాటికీ ప్రపంచం నాశనం అయిపోతున్నది, త్వరలోనే యీ భూప్రపంచం ప్రళయంవచ్చి అంతం అయిపోయేటట్లుగా ఉంది. లేకపోతే ఏమిటీ విడ్డూరాలు, ఈ వైపరీత్యాలున్నూ— ఎంత అన్యాయం, ఎంత అక్రమం, ఏమి అంచగొండితనాలు పిల్లలెవ్వరూ పెద్దలమాట వినడంలేదు" క్రీస్తుపూర్వం నాలుగువందల యేండ్లక్రితం గ్రీకునాటకకర్త ఒకడు తన పూర్వీకుల గురించి యీలాగ వ్రాశాడు "ఆ కాలంలో మన పూర్వీకులతో ఉన్నవాళ్ళు ధన్యులు ఈ కాలంలో ఏముంది"

మన పురాణాలు, ఇతిహాసాలు చదివితే యిలాంటి విమర్శలు ఎన్నో కనిపిస్తాయి. ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ ఏవో కరువులూ, కాటకాలూ, ఉపద్రవాలూ ఉప్పెనలూ యుద్ధాలూ, ప్రళయాలూ వస్తూనే ఉన్నవి. ప్రపంచ చరిత్రలో స్వర్ణయుగమని చెప్పిన కాలంలో జరిగిన ఉదంతాలు పరిశీలించి చూచినా, ఆ సమయంలో కూడా ఏవో యుద్ధములు, వ్యూహాలు, ప్రతిసంఘటనలు ప్రళయోద్పాతాలు, దౌర్జన్యము, ధర్మపతనము, దారిద్ర్యము, దారుణములు, క్షామాలు, క్రౌర్యాలు ఇవన్నీ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత కాలంలో కూడ శాస్త్రము, విజ్ఞానము ఇంతగా అభివృద్ధి చెందినప్పటికీ, సంస్కృతీ సభ్యత యింతగా వికాసం పొందినప్పటికీ, పరస్పర ద్వేషాలు, భయాలు, అనుమానాలు, అభ్యంతరాల పోలేదు. వర్తమానకాలం యెడల విశ్వాసానికి బదులు భీతి ఎక్కువవుతోంది. దీనికి ముఖ్య కారణం చరిత్రయెడల నమ్మకం లేకపోవటమే. ఇదివరకు ఏ యుద్ధం జరిగినా యిది ప్రపంచ చరిత్రలో కడపటి యుద్ధం, యుద్ధాలు నిలిపివేయడం కోసం యుద్ధం అనే జరిగింది. కాని ఒక యుద్ధం మరొక యుద్ధానికి దారితీసింది. ప్రథమ ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోవడమే, రెండవ ప్రపంచ యుద్ధానికి దారి తీసింది. దానికి హిట్లరు కేవలం నిమిత్తమాత్రుడుగా ఉన్నాడు కాని ఆతడు లేకపోయినా యుద్ధం తప్పనిసరి అయ్యేది అని ప్రఖ్యాత చరిత్రవేత్త ఎ. జె. పి. టెయిలర్ ఒక పుస్తకం వ్రాశాడు. జర్మనీ ఒక ప్రబల రాజ్యంగా నిర్మించుకున్న తర్వాత—బ్రహ్మాండమైన ప్రపంచ యుద్ధం చేసి ఏకచ్ఛత్రాధిపత్యంతో జర్మనీని నెలకొల్పడానికి హిట్లరు సన్నాహాలు చేశాడట. అల్లాంటి మహాయుద్ధం 1945 లో జరగవలసిందట. అది రష్యాతో పెద్ద ఎత్తున జరుగవలసింది. కాని అదేమీ కాకుండా అకస్మాత్తుగా ఎవ్వరూ సిద్ధంగా లేకుండానే 1939 లో యుద్ధం ప్రారంభమయింది. దీనికి కారణం హిట్లరు కాడు, జర్మనీ కాదు, యూరపు ముఖ్యంగా బ్రిటిష్ రాజనీతీ దాని విఫలత్వమూ అని యీ చరిత్రవేత్త అంటాడు. అలాగే చరిత్రలో ప్రతి ఘట్టంలో కూడా ఎవరో ఒకరు తప్పుచేస్తూ ఉంటారు. అవీ అనుకోని పొరపాట్లు. అది దిద్దుకునేటప్పటికీ ప్రపంచంలో యుద్ధాలు, విప్లవాలు తప్పనిసరి అవుతాయి. ప్రస్తుతం మన కన్నుల ముందు జరుగుతున్న సంఘటనలు చూస్తే జరిగిపోయిన చరిత్రపట్ల మనకు విశ్వాసం లేదు సరికదా, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల యెడల కూడ మనకు అనుమానం కలిగించే దానికి చాలా కారణాలు కనిపిస్తున్నవి. అందులో నాలుగు కారణాలు మనల్ని మరీ భయభ్రాంతుల్ని చేస్తున్నవి. ఒకటి యీ కాలంలో శాస్త్ర పరిశోధనల వలన కనిపెట్టిన మహా మారణమైన అస్త్రశస్త్రాలు, అణువాయుధాలు, హైడ్రోజన్ బాంబులు బాలిస్టిక్స్ మిస్సయిల్స్ మొదలయిన యుద్ధాలు వీటిని ప్రయోగించే శక్తులను చూస్తే ఏక్షణంలో ఏ చిన్న మీట నొక్కినా మెగాటన్ను బాంబులతో ప్రపంచంలో సగానికి పైగా భస్మమయిపోవచ్చు. ఈ ఆయు




ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియోలు
కొత్తరకములు




PHILIPS
PHILETTINA
B2CA17U (MAINS)

2—బ్యాండులు రూ 209/-




PHILIPS
TRANSISTOR PORTABLE
L4CA18T

3—బ్యాండులు—7 ట్రాన్సిస్టరులు రూ 405/-




PHILIPS
PHILETTA
DE LUXE
B3CA17U

3—బ్యాండులు—5 వాల్వు రూ 329/-




PHILIPS
INTERNATIONAL
B4CA97A

4—బ్యాండులు — 6 వాల్వు
రూ. 551/-




PHILIPS
MINOR
B4CA17A (MAINS)

4—బ్యాండులు—6 వాల్వు రూ 405/-




PHILIPS
TRANSISTOR ACE
B5CA19T

4—బ్యాండులు
7—ట్రాన్సిస్టరులు
రూ 645/-



PHILIPS
MAJOR
B5CA97A

4—బ్యాండులు—7 వాల్వు 2 స్పీకర్లు
రూ. 675/-



PHILIPS
TRANSISTOR PHILETTA
B3CA09T

3—బ్యాండులు—7 ట్రాన్సిస్టరులు
రూ. 339/-

పన్నులు అదనము

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు అనుమతి పొందిన ఫిలిప్స్ రేడియో డీలర్సు: —

టెలిగ్రాం } సౌండ్

వైజాగు రేడియో కో.,

మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-1.

{ ఫోన్: 120

ధాలు చేతిలో ఉన్న ఆధునిక భస్మాసురులు ఏ క్షణంలో ఏమి చేస్తారో! అందుకోసమే నిరాయుధీకరణ సభలు కాని, అత్యున్నత విశేష సమావేశాలు కాని జరుగుతూఉంటే అంత ఆత్రుతతో మనం ఎదురుచూస్తాం. అది కాస్తా జరిగి మరో ప్రతిష్టంభన ఏర్పడిందంటే అంత ఆశాభంగంతో అనుభవిస్తున్నాం. అదీగాక యీ కాలంలో ఏ యుద్ధం జరిగినా చర్చిల్ అన్నట్లు, "విజయం ఎంత విలువతో సాధించినా, అపజయానికీ దానికి ఎంతో తేడాఉండదు ఈ విజయం చేకూరిన తర్వాత విజేతకు సైతము స్థయిర్యము, ధైర్యము సమకూర్చలేక పోతున్నది." అందుకే యీ యుద్ధమంటే మన కంత భయం. ఆధునిక యుద్ధంలో జయాపజయాలు రెండూ సమానమైన నష్టం కలిగిస్తున్నాయి, విజేత అనేవాడు లేడు. అపజయం అనేది అఖిల ప్రపంచంలోనూ, అన్నిమూలలా శవ కబంధ హస్తాలు సాచి గెలిచినవాళ్లను, ఓడినవాళ్లను కూడా కబళించి దుర్బలుగా చేస్తున్నది.

ఇంక మనకీ వర్తమాన కాలంమీద భీతి కలిగించే మరొక కారణం, నేటి మానవులలో క్రొత్తగా బయలుదేరిన అశాంతి. ఇదివరకు మహామారి వచ్చి, మహాకాలం వచ్చి ఎంతమంది ఎక్కడ చనిపోయినా ఎవ్వరూ పట్టించుకునేవారు కారు. ఎంతమంది తిండిలేక బట్టలేక దారిద్ర్యంతో, ఆకలితో మలమల మాడుతున్నా ఎవ్వరూ గమనించేవారు కారు. ఇప్పుడు దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యం, ఇవి నిర్మూలించే సాధన లున్నవి. అసంఖ్యాకమైన జనం వీటివల్ల బాధలు భరిస్తూఉంటే చూస్తూ ఎవ్వరూ ఊరుకోరు. ఊరుకోలేరు. ప్రపంచం మొత్తంమీద ఎవ్వరికి ఎట్టి ఆపద కలిగినా అది ప్రపంచ ప్రజల బాధగా పరిగణిస్తున్నారు. అది అశాంతికి హేతువవుతూ ఉన్నది.

పూర్వకాలంలో ఎక్కడో ఏదో జరిగితే ఎన్నో నెలలకు కాని మరొక చోట తెలిసేది కాదు. ఈ కాలంలో మానవుడు దూరభారాలను సులువుగా సాధించాడు. విమానాలు, రేడియో, రాకెట్లు, టెలివిజన్ మొదలయిన సాధనలవల్ల ఎక్కడ ఏది జరిగినా వెంటనే తెలుస్తోంది. ఈ భూగోళం కాక శుక్రగ్రహం, చంద్రగ్రహం వంటి ఇతర గోళాలలోనికి కూడ మానవుడు ప్రయాణంచేసి అంతరిక్ష రహస్యాలు కూడ అత్యల్పకాలంలో తెలుసుకొంటున్నాడు. ఈ దూరాన్ని, కాలాన్ని జయించేకొలదీ యీ వేగ జీవనంలో ఉపద్రవాలు, ఉల్కాపాతాలు, యుద్ధాలు, వ్యాధులు ఒక్క క్షణంలో లోకమంతా తెలిసి లేనిపోని భయోత్పాతాలకు కారణం అవుతున్నవి.

అదీకాక పూర్వం యిలాంటి ఉత్పాతాలు జరిగితే మానవుని కర్మ లని చేతులు ముడుచుకుని కూర్చునేవార ఇప్పు డలాగ కాదు. క్షయ, మహామారి, కలరా వంటి దారుణ రోగాలను యీనాడు మానవుడు జయించాడు, ఎలాంటి కరువు కాటకాలయినా రాకుండా చేయగల్గుతున్నాడు వరదలు, వానలు, అతివృష్టులు, అనావృష్టులు ఈనాడు మనుష్యులను భయపెట్టవు. ఎడారిలో ఇసుక పిండి తైలం తీస్తున్నారు, కొండలు పిండికొట్టి రత్నాలు పైకి తీస్తున్నారు. ప్రకృతిశక్తులలో నుండి ప్రమాదాన్ని ఎదుర్కొని ఫలితాలు సాధిస్తున్నారు. ఇదంతా శాస్త్రపరిశోధనా విజ్ఞానము ప్రకృతిమీద సాధించిన అఖండ విజయము. ఇన్ని విజయ పరంపరలు సాధించిన ఆధునిక మానవుడు ఏదైనా అశాంతి కలిగించే సంఘటన జరిగితే అంతగా అలజడి పడుతున్నాడు. పూర్వకాలంలో దూరంలో ఏ మారుమూల [illegible]దీవిలోనో, ఏ ఆఫ్రిక అడవులలోనో ఆక్రందనం వినిపిస్తే తన్ను గానట్లు మానవుడు సంచరించేవాడు. ఈనాడు అలాగ ఏకాకిగా ఉండడానికి వీలులేదు. చిన్ని నా బొజ్జకు శ్రీరామరక్ష అని కడుపులో నీళ్లు కదలకుండా ఉండటానికి వీలులేదు. ఈ విశ్వప్రపంచంలో ఏ మారుమూల కుగ్రామంలో ఏ చిన్న అలజడి జరిగినా మరు క్షణంలో ప్రపంచమంతా తెలిసిపోతున్నది. తెలిసిన వార్త విని ఊరికే విస్తుపోయి చూడకుండా అదొక తీక్షణమైన సమస్యగా తీసుకొని మానవుడు ఆలోచిస్తూ ఉన్నాడు. పరిష్కారం చేస్తున్నాడు. తాము కనిపెట్టిన మానవ శాస్త్రాన్ని, విజ్ఞానాన్ని వినియోగించేసి మానవుని క్షేమం కోసం పాటుపడుతున్నాడు. ఈ క్షేమం చూడడంలో—మానవునికి మానవునికి మధ్య ఏర్పడిన అడ్డుగోడలు అభ్యంతరాలుగా ఉండటంలేదు. భాషకాని, మతంకాని, జాతికాని, ప్రకృతి సరిహద్దులు కాని మనుష్యులను వేరుపరచడం లేదు నేటి మానవజాతి అంతా ఒకేజాతి, నేటి మానవచరిత్ర అంతా ఒకేచరిత్ర —నేటి మానవధర్మశాస్త్రమంతా ఒకే శాస్త్రము. సమానత, స్వాతంత్ర్యము, సౌభ్రాతృత్వము ఈ ధర్మాలు చెప్పడానికి పూర్వకాలంలో ఒక ఫ్రెంచి విప్లవం కావలసి వచ్చింది. ఇపుడు ప్రపంచంలో ప్రతి మానవుడూ విధిగా కోరుతున్న హక్కులే ఇవి. నిజమైన జాతీయత దానితోపాటు మానవ సహ ధర్మము సాధించడానికి "సంస్కృతి" విభేదాలు ఆటంకాలుగా కనిపిస్తూ ఉన్నవి. ఈ 'సంస్కృతి' లో భిన్నత్వం, వైవిధ్యం ఎట్టి వైషమ్యాల పెంచేదో మన దేశంలో భాష, జాతి, కుల, మత ప్రాంతీయ భేదాలు పెంచిన కలహాలే సాక్ష్యం. ఇలాగే మలయా, ఇండొనీషియా, ఆఫ్రికా దేశాలలో వివిధ జాతుల మధ్య వైషమ్యాలు, ఉదాహరణలుగా చెప్పవచ్చును ఇక ఆర్థిక, రాజకీయ విషయాల అడ్డులు ఈకాలంలో మతము సంస్కృతి పేరున, భాష జాతి పేరున సమైక్య భావం సాధించే ప్రయత్నాలు విఫలం అవడానికి కారణం ఆర్థిక, రాజకీయ వ్యవస్థలే. ప్రజలలో శాంతి సౌఖ్యాల చేకూర్చడానికి రాజ్యాల మధ్య కూటములు, సమాఖ్యలు ఏర్పడి అంతర్జాతీయ రంగములో పనిచేయుచున్నను, ఆర్థిక కారణములు వచ్చేటప్పటికి ఈసమైక్య భావం విఫలమైపోతున్నది. ఉదాహరణగా యూరపియన్ ఉమ్మడి మార్కెట్లు కామన్వెల్తు సమాఖ్య వీనిలోని ఆర్థిక సంబంధములు చెప్పవచ్చును. ఈ కాలములో సామ్రాజ్యవాదం అని చెప్పినా సామ్యవాదమని చెప్పినా మానవాభ్యుదయానికి ఇవి రెండూ కూడా ఉపకరించవని చరిత్ర రుజువు చేసినది. అందుచేత ఇన్ని భేదాలు, సంస్కృతి సంబంధమైన వ్యత్యాసాలు కలిగిన యీ మానవజాతుల మధ్య ఒక రకమైన సామరస్యము, సంఘీభావము కూర్చడానికి ఉపయోగించే సాధనలు ధర్మము, శాస్త్రము మాత్రమే. వీటిని అధిగమించి ఏ కాలములో ఏ నియంతలు ఏమి విజయాల సాధించినా అవి తాత్కాలికములే కాని చిరకాలం నిలువలేదు చరిత్రలో దాగిపోయిన చక్రవర్తులు అలెగ్జాండర్, అశోకుడు, తామర్లేన్, చెంఘీజ్ ఖాన్ ఎవరెంత గొప్ప విజేత అయినా వారు దౌర్జన్యముచేత, దర్పంచేత సాధించిన విజయము ధర్మంచేత జ్ఞానంచేత సాధించలేక పోయారు. అందుకే నెపోలియన్, డిజ్రేలి, హిట్లరు వంటి మేధావులు ఎంతో శ్రద్ధతో వేసిన అంచనాలు, కట్టిన ఆశాసౌధాలు, అనుకొన్న ఫలితాలు సాధించలేక వారి మనస్సులలోనే అంతరించిపోయాయి. అలాగే యీనాడు శాస్త్రవిజ్ఞాన ఫలితాలను విజయసూచనలుగా ప్రకటిస్తున్న క్రుశ్చేవ్ కూడా కమ్యూనిజమ్ విజయం చెంది తీరుతుందని ఘంటాపథంగా చెప్పుతున్నాడు కాని ఆ విజయం చెందేది శాస్త్రీయ విజ్ఞానం కాని దానికి ముసుగు తొడిగే రాజకీయ సిద్ధాంతం కాదు మానవజాతికి శాంతి సౌఖ్యాలు, సమతా స్వాతంత్ర్యాలు ప్రసాదించేవి శాస్త్ర పరిశోధనల వలన వెల్లడి అయిన సత్ఫలితాలు కాని వాటిని స్వార్థం కోసం వినియోగించుకొనే నియంతల నిరంకుశ విధానాలు కావు. అయితే శాస్త్ర విజ్ఞానము ఎప్పుడూ భవిష్యత్ మీద విశ్వాసం పెట్టుకొన్నది. భావికాలంలో బంగారు కలలు కంటున్నది. ప్రకృతి రహస్యాలను ఛేదించుటలో కాని, కాలాన్ని, దూరాన్ని జయించుటలో కాని, ప్రకృతి వైపరీత్యాలకు ఎదురు తిరిగి మానవ విజయాన్ని ప్రతిష్ఠించుటలోకాని శాస్త్ర విజ్ఞానము అద్భుత ఫలితాలు సాధించింది. ఈ విజ్ఞానరంగంలో, భౌతికమైన ఏ భేదాలు అడ్డు రాలేదు. ఒకరు తెలిసిన రహస్యాలు మరొకరికి తెలియజేశారు నేటి విజ్ఞానశాస్త్రం అణుశాస్త్ర పరీక్షలోకాని, అంతరిక్ష యాత్రలో కాని, వ్యాధుల నివారణలో కాని, దూరభారాలను జయించుటలో కాని చేసిన పరిశోధనలు, ప్రయోగాలు ఏ ఒక్క రాజ్యానికీ నియమితం కావు. ఏ రాజకీయ భేదాలు, ఏ యార్థిక పరిసరాలు వీటికి పరిధులు ఏర్పరచలేదు. అన్ని దేశాలకీ, అన్ని రాజ్యాలకీ చెందిన శాస్త్రజ్ఞులు దాపరికం లేకుండా తాము కనిపెట్టిన రహస్యాలు బాహాటంగా బహిరంగంగా

పొదరి మానవజాతి కంతకీ తెలియచెప్తూ ఉన్నది. ఈ శాస్త్ర విజ్ఞానం వలన మానవుల మనుగడే మారిపోతూ ఉన్నది దానితో వారి సంస్కృతి, వారి సభ్యత, వారి నాగరికత, వారి విజ్ఞానము, వారి కళలు, వారి అభిమానలూ, వారి సాహిత్యము, వారి సాభిలాష పూర్తిగా పరివర్తన చెందుతున్నవి.

ఉదాహరణగా—భౌతిక శాస్త్రములో వచ్చిన ఒక్క పరిణామంతో ప్రపంచంలోని కళాభిరుచిలో, సాహిత్యములో, శిల్పములో, అభినయములో వచ్చిన మార్పు సంగతి తీసికొనవచ్చును. 1905 లో ఫిజిక్సులో ఒక నూతన వాద మును ఐన్‌స్టీన్ అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టగానే లోకంలో అభిప్రాయాలే మారిపోయాయి. ఆ మార్పు కళలోను, సాహిత్యంలోనూ కూడ కనిపించింది

ఐన్‌స్టీన్ కనిపెట్టిన వాదం ఫిజిక్సులో రిలెటివిటీ. అంతకుముందు ఏ ఘన పదార్థమైనా—దానికున్న ఆకారంతో కదలికలేని జడపదార్థం అను కునేవాళ్ళు. ఐన్‌స్టీన్ చేసిన పరిశోధనలవలన—యీ అభిప్రాయం పూర్తిగా మారిపోయింది. ఏ వస్తువయినా సరే—చైతన్యంతో విద్యుత్‌కాంత శక్తితో చలిస్తూ అత్యంత వేగంతో కదలిపోతున్నదనీ, దానివలన మనకి నైసర్గికంగా కనిపించే పదార్థం జడం కాదు, చేతనాత్మక మైనదనీ కనిపెట్టారు హిందూ వేదాంతశాస్త్ర ప్రకారం సత్‌చిత్ ఆనందరూపమైన పదార్థాన్ని కొంతవరకు రుజువు చేస్తున్నది. ఐన్‌స్టీన్ చేసిన నిరూపణమే క్వాంటమ్ ఫిజిక్సు అంటారు. దీనిలో వెలుగు, వేగం సెకండుకు ఎన్నో వేల మైళ్ళ అన్నట్లు తెలిపి, యీ వెలుతురు తరంగాలుగా ప్రయాణం చేస్తుందన్నారు దీనివలన—ఒక వస్తువుకి పొడవు, వెడల్పు, ఎత్తు అనే మూడు ప్రమాణాలే కాక కాలము అవధి అనే వ్యత్యాసాలతో నాలుగవ ప్రమాణము కూడ ఏర్పరచుకొన్నది ఇది గణితశాస్త్రములో ఒక సమీకరణ రూపముగానే, భౌతిక శాస్త్రములో అనేక ప్రయోగములు చేయడానికి అవకాశం యిచ్చింది దీని ఫలితంగానే ఒక పదా ర్థములో అణురూపమైన ఎలెక్ట్రానులు, ప్రోటానులు, న్యూట్రానులు మొద లైనవి ఉంటాయని కనిపెట్టారు. దీనిలో పరిశోధనలు చేసి అతి సూక్ష్మ మైన అణువును యురేనియమ్ అనే లోహ పదార్థములో విచ్ఛేదముచేసి "అణోరణీయాం మహతో మహీయాం" అనే అణుశక్తిని వెలికి తీశారు అది వైద్యంలో, విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో, వ్యవసాయంలో, మారణాయుధాల ప్రయో గాలలో అనేక విధాల మంచికీ చెడ్డకు ఉపయోగిస్తున్నది. ఇంతకు ఐన్‌స్టీన్ కనిపెట్టిన శాస్త్ర పరిశోధనవల్ల, పదార్థాల ఆకార స్వరూపాలు మారి పోయాయి భౌతికంగా మన కన్నులకు కనిపించేది ఒకటి వాస్తవికంగా ఆ వస్తువులలో యథార్థస్థితి మరొకటి. ఈ వాస్తవ స్థితిని బయట పెట్ట టానికి చేసిన ప్రయత్నాలే చిత్రలేఖనంలోను, సాహిత్యంలోను కొందరు కళావేత్తలు చేశారు.

కళ యీ భౌతిక పరిశోధనలను అనుసరించిన పద్ధతి చూస్తే మన సాంఘిక విప్లవములో శాస్త్ర విజ్ఞానము నిర్వహించిన పాత్ర అవగాహన చేసి కోవచ్చును. ఈ ప్రభావము—కడచిన మాటయాభై ఏండ్లలో వచ్చిన సాహిత్య—కళారంగములలోని ఉద్యమాలలో ప్రతిఫలిస్తున్నది ఉదాహరణకు 19 వ శతాబ్దము చివర కళలోను, సాహిత్యములోను ప్రవర్తిల్లిన భావ రూపకత లేక రొమాంటిసిజమ్ దీనిని నిరూపిస్తున్నది అంతవరకు సాహి త్యములో నవ పురాతనత బలంగా పాతుకొని ఛందస్సులో, భాషలో, సంప్ర దాయ వ్యవహారాలలో కొన్ని కట్టుబాట్లు, నియమాలు ఏర్పరచుకున్నది. సూక్ష్మాతిసూక్ష్మమైన మైక్రోస్కోపులో తెలిసిన విచ్చలవిడి స్వేచ్ఛ స్ఫురింపచేసే చలన వేగమే పదార్థాలలో చైతన్యాన్ని రుజువు చేసినట్లు, భావ కవితలో స్వైరవిహారాన్ని విచ్చలవిడి భావాలను ప్రోత్సహించింది. వ్యక్తిగత మైన భావ విలాసాలకు దారితీసింది భౌతికశాస్త్రంలో లాగే రొమాంటిక్ ఉద్యమంలో రెండు ముఖ్య శక్తులు పనిచేశాయి ఒకటి ఆవేశం, రెండవది వెలుగు. శాస్త్రములో ఈ రెండు శక్తులు గురించిన పరిశోధనలు రెండు ముఖ్యమైన విజ్ఞాన పథాలకు దారితీశాయి ఆవేశ వైఖరిని గురించిన పరిశో ధనయే అవ్యక్త మానసిక శాస్త్రము లేక సైకికో అనాలిసిస్ వైపుకే దారి చూపింది. వెలుగు గురించిన పరిశోధన రిలెటివిటీకి, క్వాంటమ్ ఫిజిక్సుకీ చెందిన వింత లోకాంవైపు కవాటాలు తెరచింది

1905 లో రిలెటివిటీ వచ్చిన దానికి పది సంవత్సరాలు ముందుగా "సిజాన్" వెలుగునీడలతోను, రంగులతోను క్రొత్త ప్రయోగాలు చేసిఇంప్రెష నిస్టు పద్ధతికి దారి చూపాడు. రిలెటివిటీ కనిపెట్టిన రెండు సంవత్స రాలకు పికాసో 'క్యూబిజమ్' అనే క్రొత్త పద్ధతిలో చిత్రంవేసి చూపిం చాడు. రిలెటివిటీకి క్యూబిజమ్‌కూ చాలా పోలిక ఉన్నవి. ఒక వస్తువును చూచే దృక్పథాలు ఎన్ని ఉంటే అన్ని రకాలుగా కనిపిస్తుందనే అభిప్రాయం విజ్ఞానశాస్త్రంలోనూ చూపించారు క్యూబిజమ్‌లోని బొమ్మలలోను చూపిం చారు. కంటికి కనిపించే దృక్కోణంతో చేసే పదార్థ విభజనయే వస్తువు ఆకారాన్ని రకరకాల స్వరూపాలలో, దృక్పథాలలో, సమతలాలలో, వర్ణ వ్యత్యా సాలలో చూపిస్తుంది రిలెటివిటీ సాధించిన గొప్ప ప్రయోగం ఈ వ్యత్యా సాల సామరస్యమే దీనినే "మాంటేజ్" అంటారు. భిన్నత్వంతో ఏకత్వం నిరూపించే చిత్రాలను ఒకదాని ప్రక్క ఒకటి వేసి చూడడమే చిత్రలేఖనం లోను, ఛాయాగ్రహణంలోను, సినిమాలలోను ఆధునికులు సాధించిన సాంకేతిక నైపుణ్యం.

ఐన్‌స్టీన్—ఈ ప్రయోగాలలో చూసినది విద్యుత్‌ప్రవాహంలోని అయ స్కాంత శక్తి. అది తరంగాలుగా ప్రవహిస్తూ, సూక్ష్మాతిసూక్ష్మ రూపంలో అత్యంత జడ పదార్థాలలో కూడ నిత్యవేగంతో కూడిన చైతన్యంగా రూపొందియున్నది ఇది మానవులలో చూచినప్పుడు మానవ సంఘమే విద్యుత్ ప్రవాహంతో కూడిన అయస్కాంత శక్తిగా కనిపించింది దీనినే ప్రముఖ జోయిస్, ఇలియట్‌వంటివాళ్ళు తమ రచనలలో చూపించడానికి ప్రయత్నం చేశారు జోయిస్ నవల యులెసిస్‌లోని కథా నాయకుడు "బ్లూమ్" మానవ మాత్రుడేకాని, మానవులకు సంబంధించిన నీతి నియమాలు, నిర్బంధనలు, కట్టుబాట్లు, మర్యాదలు, మానభంగాలు అతన్ని బాధించవు. అతని మనస్సు విచ్చలవిడిగా విహారం చేస్తుంది అలాగే ఆధునిక కవి టి యస్ ఇలియట్ బోలు మనుష్యులు పట్టే మనుష్యులను తను వేస్టులాండ్‌లో వర్ణిస్తాడు ఆ మనిషి—ఆకారంలేని స్వరూపం, రంగులేని నీడ క్యూబిజమ్‌లో మనం చూచే బొమ్మలు కూడా ఆకారంలేని స్వరూపాలు, రంగులులేని నీడలు ప్రదర్శిస్తూ ఉన్నవి సరళంగా ముక్కుకు సూటిగా కంటికి స్థూలంగా కనిపించే మానవ ప్రపంచం ఈ యాధునిక సాహిత్యవేత్తలకు క్యూబిస్టు చిత్ర లేఖకులకు అనేక వలయాలుగా కనిపిస్తోంది ప్రపంచము సామాన్య వ్యవస్థనుండి క్లిష్టమైన విశాలలోకంగా ఈ కళావేత్తలు గుర్తించారు అందుకే మనస్సులో దాగిన రహస్యాలను, భావాలను చిక్కులు చిక్కులుగా గుంపులు గుంపులుగా ముద్ర లుగా చూపిస్తున్నారు ఒక్కొకసారి భాషలో కూడ ఈ అజాగ్రదవస్థకు సరిపోయిన కలగలుపులు కలుపుతున్నారు ఒక క్రొత్త సంకేత విద్య అలవరచుకొంటున్నారు. ఒక క్రొత్త కొండగుర్తుల పరిభాష పెట్టుకొంటున్నారు. నియమాలు, నిబం ధనలు, కట్టుబాటు క్రమబంధాల అతిక్రమించి ఏ నూతన స్వేచ్ఛా విధానం ప్రవేశపెట్ట దలచుకొన్నారు. దానిలోనే క్రొత్త నిబంధనలు, క్రొత్త నియమాలు పెట్టుకొంటున్నారు. ఇదంతా శాస్త్ర ప్రభావం దీనివలన సమగ్ర మైన రేఖా స్పష్టం సరళమైన గుర్తింపు అవగాహన లేకుండ పోయిందికాని, వ్యక్తిత్వము పోలేదు. రిలెటివిటీ నేర్పిన గొప్ప పాఠమే అది. శాస్త్ర విజ్ఞాన నము పెంపొందించిన క్రొత్త పరిశోధనల ఫలితంగా అజ్ఞాత మానసికలోకంలోను అద్భుత చేతనావస్తువులలోను కనిపించిన నూతనానుభవాలు కొందరు సాహిత్య వేత్తలు విపులంగా గుర్తించారు అవి తమ కళలో, తమ రచనలో ప్రతిబింబింప జేశారు. ముఖ్యంగా సాహిత్యంలో జేమ్స్ జాయిస్, చిత్ర లేఖనంలో పికాసో ఈ ప్రయత్నంలో కృతకృత్యులయ్యారు అయితే ఈ ప్రయత్నంలో మరో పరి ణామం, ఈ కాలపు చిక్కులను విడదీయలేక మరీ ఆదిమజాతి కళను సంస్కృ తిని చిత్రించడం. ఈ పద్ధతి ఆధునిక కళావేత్తలు చాలమంది ప్రదర్శిస్తు న్నారు. మన చిత్రలేఖకులలో ఎందరో ఒక నిదర్శనం ఆదిమకాలపు మాన వులు చిత్రించిన రంగులను, రేఖలను అనుకరించడం. ఈ పద్ధతి అమెరికన్

ఇండియన్లు మెక్సికన్లు, ఈజిప్షియన్లు చిత్రించిన చిత్రాల అనుకరణలో కూడ కనిపిస్తుంది. అయితే—వీటి అన్నిటికీమించి, ఆధునిక సాహిత్యము చిత్రకళా సాధించిన విజయము తాము వ్యక్తపరచే క్లిష్ట భావాలకు అనుగుణమైన క్లిష్టమైన చిహ్నాలు, సంకేతాలు. ఎంత నిగూఢమైన అభిప్రాయాలవైనా ఈ సంకేతాలతో వ్యక్తపరుస్తున్నారు. చిత్రలేఖనంలో ఈ సంకేతాలు సాహిత్యవేత్తలు తమ కవిత్వంలోను, కథలలోను, నాటకాలలోను ఉపయోగిస్తూ ఉన్నారు. టి యస్ ఇలియట్ వ్రాసిన వేస్టులాండ్ అనే పద్య కవిత చదివి దానిలో ఆధునిక చిత్రకళక సంబంధించిన వ్యత్యాసము (Montage) భిన్నపరిచ్ఛేదము (Fragmentation) పునస్సమీకరణ (Re-integration) సామ్య పున్యము (Repeated motifs) పదే పదే చూపినదే చూడడం ఇలాంటివన్నీ యున్నట్లు— జేకబ్‌కోర్ (Jacobkorg). అనే విమర్శకుడు వెల్లడించాడు.

ఆధునిక శాస్త్రము ఈకాలంవారికి ఇరవయ్యో శతాబ్దంలో నేర్పిన క్రొత్త ప్రయోగాలు ఏ వస్తువుకాని స్థూలంగా చూచి విడిచి పెట్టకుండా దానిని తరిగి ముక్కలుచేసి, విభజనచేసి, పరీక్షచేసి, దాని పైపై తెలుకుల వెనుక ఏ మున్నదో సమగ్రంగా పరిశోధనచేసి, తిరిగి పునర్నిర్మాణం చేసి, శుభ్రం చేసి, శుద్ధిచేసి, దానిలోని మేలు పైకితీసి, దానిని మెరుగుపరచి, నూతన దృష్టి చేసి మహోన్నత శక్తిగా ప్రతిపాదించడం శాస్త్ర విజ్ఞానం కళలకు నేర్పిన విద్య. సూక్ష్మాతిసూక్ష్మంగా భౌతిక నేత్రాలకి కనిపించక మైక్రోస్కోపు చూపులకి మాత్రం తెలిసే పదార్థ విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంలో మహనీయ కార్యాలలో వ్యాపించి—నేడు చిత్రకళలో సంగీతంలో, ఆధునిక సాహిత్యంలో ఒక విధంగా ప్రతిఫలిస్తోంది అన్ని కళలలోకంటే సాహిత్యంలో "చైతన్య స్రవంతి" రూపంగా అజాగ్రదవస్థలోని స్వప్నాలు, ఆశ నిరాశలు, ఆవేశాలు, అనుకంపలు, ఆగ్రహాలు, భయాలు అవతరించి అనేక రూపాలలో సాక్షాత్కరిస్తున్నవి. ఈ అజాగ్రదవస్థను నిరూపించే అత్యంత ప్రబల సాధన సంకేతమే అయింది క్వాంటమ్ ఫిజిక్సు చెప్పిన చైతన్య ధోరణి నేర్పిన నవీన విద్య సాహిత్యంలో ఇలాగ ప్రతిధ్వనిస్తోంది అయితే, ఆధునిక సాహిత్యంలో ఒక కట్టుబాటు, ఒక క్రమశిక్ష, ఒక నియమము, ఒక నిబంధన ఒక స్పష్టత ఒక ప్రయోజనములేని కారణంచేత నిరర్థకమై రాను రాను నిగూఢమై పోతూ ఉన్నది. దీనికి విరుద్ధంగా మరొక ఉద్యమం త్వరలోనే రావచ్చును శాస్త్రము విజ్ఞానముఅంటే సగర్వంగా చెప్పే కృశ్చేవ్—నేటి చిత్రకళలోని అగమ్యగోచరత్వం చూచి అసహ్యించుకొన్నాడంటే, ఆశ్చర్యంలేదు ఈ ఉద్యమాలవలన శాస్త్ర విజ్ఞానమే సాహిత్యానికి సంస్కృతికి కారణమైనా, చిట్ట చివరకు సాహిత్యము సంస్కృతీ శాస్త్ర విజ్ఞానానికి ఎదురు తిరిగినట్లు చరిత్ర నిరూపిస్తున్నది. ఈ ఇరవయ్యో శతాబ్దంలో జరిగిన విషయాలుచూస్తే— శాస్త్రజ్ఞులు సాహిత్యవేత్తలు భిన్న భిన్న ప్రపంచాలకు చెందినవారుగా ఒకరి దూరంగా ఒకరు ఉన్నట్లు, ఒకరికి విరుద్ధంగా ఒకరు ప్రవర్తించినట్లు తోస్తుంది దీనికి నిరూపణగా ప్రఖ్యాత సాహిత్య విమర్శకుడు, నవలా రచయిత అయిన సి పి స్నో—రెండు భిన్న సంస్కృతుల (Two cultures) అను పేరున ఇంగ్లాండులో 1959 లో కొన్ని ఉపన్యాసాల ఇచ్చాడు దాని మీద పెద్ద తుపాను లేచింది ఆత డిచ్చిన ఉపన్యాసాలు—రీడ్ మెమోరియల్ లెక్చరర్సు. ఆ ఉపన్యాసాలే ఇప్పుడు పుస్తక రూపంలో వెలువడ్డాయి ఈ లెక్చర్సులో ఆతడు చెప్పిన అంశం కొంతమంది విమర్శకులకి నచ్చలేదు ఆతడిని ఆడిపోశారు. అలాంటివారిలో ముఖ్యుడుగా డాక్టర్ లీవిస్. ఈయన కూడ రిచమండ్ లెక్చర్సులో 'స్నో' వాదాన్ని తీవ్రంగా ఖండించారు. వీరి వాద ప్రతివాదాలు త్వంశుంఠ అంటే త్వంశుంఠ అనే పద్ధతికి దిగాయి "స్నో" వాదం ప్రకారం శాస్త్రీయ విజ్ఞానంవలన వచ్చిన విప్లవం వల్లనే ప్రపంచానికి మానవ జాతికి విముక్తి ఉన్నదని, మానవజాతి శాంతి సౌఖ్యాలు, అభ్యుదయైశ్వర్యాలు సాధించాలీ అంటే అది శాస్త్రము సాధించిన విజ్ఞానము వలన సాధ్యమవుతుంది కాని సాహిత్యముస్సంస్కృతి ప్రబోధించే సంప్రదాయ సిద్ధమైన వాదస్తవు అభిప్రాయాల వలనకాదని అభిప్రాయపడ్డాడు. ఈ ఉపన్యాసాలలో "స్నో" సాహిత్యం చేసిన తారుమారులు ప్రచారం చేసిన అబద్ధాలు సౌందర్యము, ఆనందము పేరున ప్రబోధించిన ఛాదస్తాలు అని తీవ్రంగా విమర్శించారు. శాస్త్ర విజ్ఞానవేత్తలు భవిష్యత్తుపై విశ్వాసం పెట్టుకుని వర్తమానకాలంలో ప్రకృతి శక్తులను జయించడానికి ప్రయత్నాలుచేస్తున్నారు. వారి నరనరాలలో, అస్థిపంజరాలలో భవిష్యత్తు స్పందిస్తున్నది. అనారోగ్యంమీద, అజ్ఞానంమీద, అష్ట దరిద్రాలమీద ఆ భావంమీద వారు సాధించిన అఖండ విజయం శాస్త్ర విజ్ఞానానికి ఒక విజయ పతాక. అట్టి శాస్త్రాన్ని సాహిత్యము ఎగతాళి చేస్తూ, భవిష్యత్తును నిరసిస్తుంది ఉదాహరణక 1984 అనేనవలలో జార్జిఆర్వెల్ చేసినహేళన భవిష్యత్తులో శాస్త్ర పరిశోధన సాధించబోయే సాఫల్యానికి గొడ్డలిపెట్టు వంటిది సాహిత్యంలో రచయితలు శాస్త్రకారులకి వేరుగా దూరంగా ఉంటారు. నన్ను ముట్టుకోకు నా మాలకాకి అనే తత్వం వారిది. తమ తమ మతాలు, జాతీయతలు, స్వాభిమానాలు, దేశాభిమానాలు కల్పించిన పరిధులలో స్వార్థాన్ని దురహంకారాన్ని పెంపొందించే భావాలు ప్రచారం చేస్తారు. సైన్సు మార్పు చెందినంత త్వరగాను, సంపూర్ణంగాను సాహిత్యం మార్పు చెందదని "స్నో" వాదము. సంప్రదాయము, సంస్కృతిని పోషించిన సాహిత్యము చాల మెల్లగా నెమ్మదిగా పరివర్తన పొందుతుందని ఈతని అభిప్రాయము. ఈనాడు పాశ్చాత్య ప్రపంచాన్ని పరిపాలన చేస్తున్నది సంప్రదాయసిద్ధమైన సంస్కృతియే. ఇది శాస్త్ర విజ్ఞాన సమ్మతమైన సంస్కృతివలన తన విశ్వాసాలు, ఆచార సంప్రదాయాలు తగ్గించుకోలేదు అని ఈ అభిజ్ఞుని అభిప్రాయం.

ఈనాటి భావ సంఘర్షణకు మూల కారణము పాశ్చాత్య లోకంలో ఈ రెండు సంస్కృతులకుగల సంఘర్షణేయని చెప్పి, నేటి విద్యా విధానం మారి సాహిత్యము, సంస్కృతము నేర్పిన ఛాదస్తమువలన శాస్త్ర పరిజ్ఞానము యెడల ద్వేష మేర్పడ కూడదని తెలియపరచారు. మానవజాతి భవిష్యత్తులో శాంతి సౌఖ్యాలు సాధించి అభ్యుదయపథంలో అధిగమించాలీ అంటే అమెరికా, రష్యా దేశాలలోనేకాక, తూర్పు, పడమర లోకాలలో శాస్త్రజ్ఞులు మరింత సన్నిహితంగావచ్చి మరింత కలిసి మెలసి పని చెయ్యాలి అని ఆయన వాదించారు.

ఈయన వాదాన్ని ఖండించిన డాక్టరు లీవిస్—వ్యక్తిగతంగా 'స్నో' సమర్థతను శంకించి—సాహిత్యము సంస్కృతికి మూలకందమనీ, అది ఇంగ్లీషు సారస్వతంలోనే ఉన్నది కనక ప్రపంచవాసులందరు ఇంగ్లీషు భాష నేర్చుకొంటే అన్ని సమస్యలూ పరిష్కరించవచ్చు నంటాడు. ఇంగ్లీషు భాష బోధించడంవల్ల అది రష్యాలో కానీయండి, అమెరికాలో కానీయండి ఈ సంస్కృతి సమస్య లేవి పరిష్కారంకావు కాని, నిజానికి శాస్త్రీయపరిజ్ఞానానికి, సాహిత్యానికి మధ్య ఏర్పడిన అఖాతం అంతకంతకు పెద్దది కాకుండా, దగ్గరకు చేర్చాలి. అది— సాహిత్యవేత్తలను రాజకీయవాదులుగాను, కమ్యూనిస్టులుగాను చేసిందికాని, సామ్యవాదానికి దారితీయలేదని డాక్టర్ లీవిస్ వాదం.

నిజానికి శాస్త్ర విజ్ఞానం విశ్వ వ్యాప్తమయిన తరువాత సాహిత్య వేత్తలు, కమ్యూనిస్టులు, సామ్యవాదపరులు అయ్యారన్నది నిజంకాదు ఆధునిక కాలంలో జేమ్స్ జాయిస్, జీన్‌పాల్ సార్త్రేవంటి వారలు ఎన్నో రకరకాల రాజకీయ వాదాలతో పెనగులాడారు కాని, చివరికి ఏ రాజకీయవాదానికి బద్ధులై ఉండలేకపోయారు. అలాగే ఈ సాహిత్యవేత్తలు సృష్టించేసిన రచనలు వారు రాజకీయవాదులని కాక, సాహిత్యవేత్తలు హేతువాద ప్రవక్తలు అని పరిగణన పొందాయి. ఆధునిక ప్రపంచంలో 19 వ శతాబ్ది చివర హెగెల్ అనే తత్వవేత్త బోధనలవలన హేతువాదము ప్రచారములోనికి వచ్చినది. యుక్తి యుక్తముగా హేతువుతో కార్యకారణ జనితముగా ఏ సంగతి అయినా నిరూపితం అయితేతప్ప ఎవ్వరూ ఏదీ నమ్మలేదు. ఇదే సాహిత్యానికి, శాస్త్ర పరిశోధనకు ప్రధాన బలశక్తి అయినది. అయితే సాహిత్యవేత్తలు తమ భావనాశక్తితో శాస్త్రానికి విలువలు వలువలు తీశారు. హేతువాదం అనే స్త్రీ చిత్రానికి మీసాలు గెడ్డాలు గీశారు. పరిశోధనా ఫలితముగా తెలిసిన సత్యాలను అతిశయోక్తులతో ఉత్ప్రేక్షలతోను అందమైన

అబద్ధాలుగా చెప్పారు. మనస్సు అనేక వికారాలకులోనై, ఆ వికారాలకు ఆకారాలు మొలిపించి, అహ్లాదపరచడానికి ప్రయత్నించింది. సాహిత్యవేత్త సహృదయుడి శరీరానికి చక్కిలిగింతలు పెట్టే స్పర్శ సుఖం కలిగించాడు అది తర తరాల సంప్రదాయంమీద, చరిత్రమీద, సంస్కృతిమీద ఆధారపడింది అది వర్తమాన కాలంలో పుట్టినా అతీత కాలంలోనే విహరిస్తుంది భవిష్యత్తు చూచి భయపడుతుంది తన కల్పనలలో లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనటు చూచి మయ సభలోని దుర్యోధనునిలాగ భ్రాంతి పడుతుంది బ్రెయిన్‌లో బ్రెన్‌గన్‌లు, మస్తిష్కంలో లేబొరేటరీలు, మంచు స్వప్నాల త్రివర్ణ చిత్రాలు చూస్తుంది మరో ప్రపంచపు స్వర్ణ కిరీటపు ధగ ధగలు చూడటానికి కలకత్తా కాళిక నాలుక, భీభత్సరస ప్రధానమైన సముదాకారం, కార్మికుడి ఘర్మ జలాలలో కావాలంటుంది అలాంటి సాహిత్యంవల్ల కూడ ప్రయోజనంలేదు సామ్యవాదం, సమానత్వం రాజకీయవాదులు, ప్రపంచ రాజ్యాల ఉద్యమాలలో ఒదొక క్రొత్త రకం ఉద్యమం ఒక క్రొత్త ఫేషన్ ఇవే తాత్కాలికంగా మనుష్యుల్నీ, జాతుల్నీ, రాజ్యాలనీ, రాజ్యతంత్రాలనీ నడిపిస్తాయి యుద్ధాలతో ఉన్మాదం ఎక్కిస్తాయి ఆ వేడి గడచి పోగానే తిరిగి ఏవో పారవేసుకొన్న వస్తువులకోసం వెదకులాడినట్లు వెదకుకొంటాయి. ఈ వాద ప్రతివాదాలలో రాజకీయాలు నిర్వహించిన పాత్ర ఉభయులూ విస్మరించినటు తోస్తుంది శాస్త్ర విజ్ఞానం తనంతట అది గొప్పదే అణుశాస్త్ర పరిశోధనలవలన రహస్యాలు సాధించి, రేడియో ధార్మికశక్తి సృజించి, దానివలన సబ్‌మేరిన్లు నడపవచ్చు. అంతరిక్ష విమాన నౌకలను పంపవచ్చు. అలాగే 'ఐసోటోప్సు' సృష్టి చేసి, ఎన్నో జబ్బులు కుదర్చవచ్చు పిష క్రిములను సంహారం చేయవచ్చును వ్యవసాయములో పంటలు అధికం చేయవచ్చును.

ఇదంతా శాస్త్ర విజ్ఞానం మానవజాతి మనుగడకు చేకూర్చిన సౌఖ్య సంపదలు. అయితే ఈ శక్తిని రాజకీయవేత్తలు తమ దురభిప్రాయాలకు వినియోగించి, తమ దుస్తంత్రాలవలన ప్రపంచం అంతటినీ నాశనం చేయవచ్చును ఇవి సంస్కృతీ, సాహిత్యము, మదమత్సరాలు తెచ్చిపెట్టిన అనర్థము శాస్త్రజ్ఞులకు సాహిత్యవేత్తలకు మధ్యనున్న ఈ అఖాతము పెగొట్టి, మానవ మనశ్శక్తి నిర్మించిన మహనీయ పరిజ్ఞానాన్ని మానవజాతి క్షేమ లాభాలకే వినియోగించవలసిన ధర్మం ఉన్నది ఈ ధర్మాన్ని ఉపదేశం చేసే శక్తి రాజకీయాలకు లేదు. సాహిత్యానికి లేదు. కళలకు లేదు ఇవన్నీ కలిసిన సంస్కృతికి లేదు వీటిని అన్నిటినీ మించిన సత్యాన్నీ, ధర్మాన్నీ ప్రబోధించే శాస్త్రంలో ఉన్నది అదే భగవద్గీత, వేద వేదాంగాలు, ఉపనిషత్తులు బోధించిన ధర్మ శాస్త్రబద్ధమైన మానవ నీతి ఆ నీతిని ప్రబోధించడంలో — భారత దేశానికి ఆసియా, దేశాలకి జన్మ హక్కు ఉన్నదని గర్వించడం వట్టి వెర్రి అహంభావము ధర్మము, సత్యము ఒక జాతి, ఒక దేశము, ఒక సంస్కృతీ ప్రత్యేకంగా సంపాదించిన హక్కులుకావు. మానవ ధర్మము—అఖిల మానవ జాతి సత్తు అది గ్రహించే హక్కు అందరికీ ఉన్నది శాస్త్రజ్ఞుడు తాను చేసిన పరిశోధనలో తనదో ప్రత్యేక విజ్ఞాన ప్రపంచంలో విహరిస్తున్నట్లు భావించడు తానొక మానవుడుగా తోటి మానవజాతికోసం పాటుపడే సేవకుడుగా తాను సాధించిన క్రొత్త ప్రయోగం మాట చెప్తున్నాడు అలాగే ధర్మజ్యోతిని వెలిగించే శాస్త్ర ప్రవక్త కూడ. ఈ వైవిధ్యములో ఈ విభిన్న శక్తుల వైరుధ్యంలో మానవ జాతిని సుసంపన్నంచేసి, శాంతితో స్నేహంతో ఒక సమష్టి కుటుంబంగా పురోగమించే మార్గంవైపు వెలుగు చూపిస్తాడు. నిరంతరము, నిరవధిక మంగళదాయకము అయిన నిత్య సత్య ధర్మములను ప్రతిపాదిస్తాడు.

చరిత్ర అనే మహా ప్రవాహంలో గతించిన అనుభవాలనే గండ్లు దాటిన మానవజాతి ముందు ఏవి రానున్నదో గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా సాగిపోగలదు ఈ కాల ప్రవంతి మానవ జాతికి చుక్కానిగాఉండే వెలుగుబాట శాస్త్ర పరిశోధనల ఫలితమైన విజ్ఞానము, ఆత్మావలోకనా సమర్థమైన ఆధ్యాత్మిక శక్తి అట్టి శాస్త్రీయ దృక్పథమే హేతువాదమునకు కట్టుబడి—భూత భవిష్యత్ వర్తమాన కాలాలలో మానవజాతిని అభ్యుదయపథంవైపు పురోగింపచేసేది అదే చరిత్ర, సంస్కృతి సాహిత్యము కలిసి శాస్త్రమునకు భవిష్యత్తులో కట్టిన బంగారు పట్టాభిషేకము

ఈ వ్యాస రచనకు, తోడ్పడిన గ్రంథములు, వ్యాసములు:


1 వివేకానందుని ఉపన్యాసములు.
2 కంచి కామకోటి పీఠాధిపతి ప్రసంగము ధర్మశాస్త్రము.
3 The Two Cultures by C P. Snow (Rede Lectures)
4 The Significance of C. P. Snow by Dr. Leaves Spectator
5 Thought for Tomorrow by Henry M wriston
6 The Humanness of History by Dr threw BESTOR
7 Modern Art and the New Physics by Douglas Angus
8 Science Literature & culture by Liovell Trilling
9 What is History? by Sir Archibald Toynbee
10 A history of the second worldwar: by A. J. P. Taylor

ఈ వ్యాసములో ఎక్కువ భాగం అమెరికన్ రివ్యూ 1963 జనవరి సంచికలో ప్రకటితమైనవి.



గొల్లపిల్ల

చిత్రకారుడు శ్రీ కె. శేషగిరిరావు



శిలా శయనము

హెన్రీ మూర్

ప్రపంచ ప్రసిద్ధ శిల్పి చిత్రకారుడు

శ్రీ ఎస్. వి. రామారావు

శ్రీ రామారావుగారి జన్మస్థలము కృష్ణాజిల్లా గుడివాడ. బి. యే బీ కాం పట్టముపొంది, మద్రాసు ప్రభుత్వ శిల్ప కళా విద్యాలయములో శిక్షాభ్యాసముచేసినారు కామన్ వెల్తు విద్యార్థుల ఉపకార వేతనాల పథకముకింద బ్రిటన్‌లో ఉన్నత శిల్ప కళాభ్యాసానికి వెళ్లినారు ఇటువంటి ఉపకారవేతనము ఆంధ్ర విద్యార్థికి లభించడము ఇదే ప్రథమము ఆయన లండన్‌లో శ్రీ హెన్రీమూర్ శిల్పకళాప్రదర్శనము చూచిన తర్వాత వ్రాసి పంపినదే ఈ వ్యాసము—సం

హెన్రీమూర్ పేరు తెలియనివారు కళారంగంలో ఎవరూ ఉండరు శిల్పానికి మారుపేరు హెన్రీమూర్‌గా ప్రపంచంలో దాదాపు వాడుక అయింది పికాసో చిత్రకళకు మూర్ శిల్పకళకు ఈ ఇరువదవ శతాబ్దములో ప్రాణం పోశారు అంటే ఆశ్చర్యంలేదు ఎన్ని విమర్శనా పూర్వక వ్యాసములు, గ్రంథములు వచ్చినవో వారి కళమీద అంతులేదు ఎంతమంది వారి కళలోని లోతులను బయటకు తెచ్చినా యింకా ఎంతో తెలియని భావములు ప్రతి ఒక్క క్రొత్త చిత్రంలోను, శిల్పంలోను బయటకు వస్తూనే ఉన్నాయి. వారి చిత్రాలు, శిల్పాలు చూచేవారిలో ఒక నూతన అనుభూతిని కలిగించి వారింతవరకు నమ్మిన నిజాన్ని నిజం కాదనిపిస్తాయి అదే వారిలో వున్న మర్మం. అందుకే పదే పదే వెళ్ళి పలు సార్లు చూచిన చిత్రాలనే చూచి, క్రొత్త అనుభూతులతో తిరిగి రావడం జరుగుతుంది

నేను లండన్ వచ్చి ఎన్నో చిత్ర, శిల్ప, కళా ప్రదర్శనలు చూచాను. హెన్రీ



కుటుంబము

మూర్ చిత్రాలు, శిల్పాలు చాల చూచాను విడి విడిగా. కాని, ఆయన చిత్రాన్ని, శిల్పాల్ని అన్నీ కలిపి ఒక్కసారిచూచే సమయం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూచే నాకు ఆ అవకాశం వచ్చింది ఈ మధ్యనే హెన్రీమూర్ చిత్రాన్ని, శిల్పాల్ని ఆక్స్‌ఫర్డ్‌లోని "ఆష్మోలియన్ మ్యూజియము"లో ఏర్పాటు చేసారు హెన్రీ మూర్ ప్రత్యేకంగా ప్రదర్శనకు వచ్చారు. ప్రసిద్ధ కళా విమర్శకుడు సర్. కెన్నత్ క్లార్క్ గూడ వచ్చారు. పుణ్యక్షేత్రాన్ని దర్శించే యాత్రికులిలా బయలుదేరాను లండన్‌నుండి ప్రదర్శన చూడడానికి హాలులో ఏమూల చూచినా ఏ గోడమీద, చూచినా విభిన్న చిత్రాలు, శిల్పాలు ఎంతమంది వచ్చారు ప్రదర్శనకు! లెక్కపెట్టడం చాల కష్టం వాలా మరెంతమంది ఎక్కడెక్కడ నుండో వచ్చారు మ్యూజియము అంతా మూర్ ఆక్రమించినట్లు అనిపించింది.

కంచు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసినవి ఎక్కువగా ప్రదర్శించబడ్డాయి. రెండు నిలువు ఎత్తు శిల్పాలనుండి ఆరు అంగుళాల శిల్పాల వరకు ప్రదర్శించారు పెన్సుతో వేసిన రేఖా చిత్రాలు, నీటి రంగు చిత్రాలు గూడ ప్రదర్శించారు. ఇలా యిన్ని ఒక్కసారి చూస్తేనేగాని, చిత్రకారుని భావములు, అతని మార్గములు తెలియవు విడివిడిగా చూచేకంటే అన్నీ కలిపి చూడడంవల్ల చిత్రకారుని జీవితం చదువడానికి వీలుపడుతుంది

హెన్రీమూర్ మేధావి ఎక్కువగా మాట్లాడడు రోజుకు కనీసం 12 గంటలు ఏదో శిల్పం చేస్తూనే ఉంటాడు పని చేయడంలోనే శాంతి లభిస్తుంది ఆయనకు హెన్రీమూర్ తన స్వంత పద్ధతిని బయటకు తెచ్చే ముందు ఎంతగానో నీగ్రో శిల్పాలలోని కళా మర్మాలను గాలించారు చాలవరకు నమూనాలును తయారు చేశారు. కాబట్టి కొద్ది మార్పులతో ఆయనమీద నీగ్రో శిల్పాలకు ఉన్నంత ప్రభావం మరే శిల్పకారునిమీద లేదు. అయినా ఆయన నీగ్రో శిల్పాలకు బానిసకాక, తను చెప్పదలచుకున్నది ఒక నూతన పద్ధతిలో చెప్ప ప్రయత్నించారు.

హెన్రీమూర్‌లో ముఖ్యంగా కొద్దిమార్పు వచ్చింది ఈ మధ్య ప్రదర్శించిన వాటిలో. చెప్పదలచుకున్నది ప్రతిది మానవునికి సంబంధించి ఉండాలనే భావన కొంత సడలింది ఇంతవరకు "శయనించే స్త్రీ", "కుటుంబం" చిత్రాలనే చేసిన ఈయనలో అలౌకిక రూపాలకు ప్రాధాన్యత హెచ్చింది. శయనించినస్త్రీ ఎప్పుడూ ఎక్కువగా దిగంబరముగానే ఉండేది. కాని ఈమధ్య వస్త్రాన్ని ఆమె చుట్టు చుట్టడం జరిగింది. ఇది వినడానికి మామూలుగా అనిపించినా, శిల్ప దృష్టి ఎంతో క్లిష్టమైనది ఎక్కువగా ఆయన చిత్రాలు పెద్దవి. అవి మనల్ని ఆలోచించేట్లు చేసి, వాటిమీద మనసునను లగ్నం చేస్తాయి. అటువంటి ఆకర్షణశక్తి ఉండడం విచిత్రం ఆయన శిల్పాలలో. శిల్పాలు మనలకు కొండలను జ్ఞప్తికి తెస్తాయి. నగ్నంగావున్న స్త్రీ వయ్యారంగా ఒరిగి పడుకొన్నా ఏదో కొండ ఒరిగి ఉన్నట్లుగా అనిపిస్తుంది. భూమి, కొండ అంటిపెట్టుకొన్న సంబంధం ఏదో ఆయన శిల్పంలో వుంది. అందుకని ప్రదర్శనలోకి వెళ్ళిన వారందరు గంటల తరబడి ఒక చిత్రం నుండి మరొకదానికి వెళ్తూనే ఉన్నారుగాని, బయటకు రారు అదీ ఆకర్షణ ఆయన శిల్పాలలో.

ఈ భావాన్నే మూర్ చెప్తారు. "శిల్పం గుండ్రంగా వుండి, తనకున్న శక్తిని అంతా కేంద్రీకరించుకోవాలి ఒకచోట. దానికున్న ప్రత్యేకతలు నిటారైన పర్వతాలు అందించే బ్రహ్మాండమైన భావాల్ని, శక్తిని మనకు అందచెయ్యాలి. అటువంటి శిల్పమే నన్ను కదిలిస్తుంది." దాని కోసరమే జీవితం అంతా వెతుకుతునేవున్నారు మూర్. ప్రకృతి పురుషుడు ఒకటిగా తోచింది ఆయనకు ప్రకృతిలోని ప్రతి కదలిక ప్రతి భాగం ఆయన మానవునిలో చూడగల్గుతున్నాడు. అందుకే ఆయన మానవ రూపాలు ప్రకృతి రూపాలుగా కనిపిస్తాయి. పర్వతాలు, లోయలు అన్ని మానవునిలో ఉన్నాయి. అందుకే ఆయన అంటాడు. "మానవుని రూపం ఆధారంగా మానవుని శిల్పాన్ని తయారుచేసే దానికంటే, ప్రకృతిని ఆధారంగాచేసికొని, మానవుని రూపం చెయ్యడంలో సత్యం ఎక్కువగా ఉందనిపించింది నాకు."


ఈ ఉద్దేశం ఆయన శిల్పాలన్నిటిలో కనిపిస్తుంది. "తల్లి పిల్ల" అనే శిల్పాలు ఎన్నో చేసారు ఆయన తల్లిని ఒక బ్రహ్మాండమైన శక్తిగా చూపేందుకుగాను పెద్ద ఆకారంతో వూహించారు. మోకాళ్ళపై ఉంచుకొన్నది తన పిల్లను—తన శరీరంలో భాగాన్ని తల్లిపిల్ల వేరు వేరుగాఉన్నా మనకు అంతా ఒక భాగంగానే అనిపిస్తుంది. పిల్ల ఎంతో అప్యాయతతో తల్లిని కౌగలించుకొని, తల్లివైపు తల ఎత్తి గోముగా చూస్తుంటుంది. కాని, తల్లి ఏదో నిర్లిప్తావస్థలో ఉన్నట్లుగా ఉండి, పిల్ల తన భాగమేకదా ఎక్కడికి పోతుందనే భావంలో ఉన్నట్లుంది తల్లిలో చలనంలేదు ఏభావమూలేదు మూగగావుంది, విరిగిపడిన పర్వత భాగంగా ఈ రూప కల్పిక అమోఘం తల్లి గుండెలలోనుండి తెచ్చిన తెల్లటి బలమైన దారాలతో పిల్లవానిని బంధించాడు మూర్ పిల్లవాడు తల్లి మోకాళ్ళపై భద్రంగావున్నా, తల్లి బిడ్డల సంబంధం ఈదారాలు ఎంతగానో వెలికి తెస్తున్నాయి. తల్లి వక్షములనే ఎప్పుడూ చూస్తుంటారు పిల్లలు పాలకై, ఆయన శిల్పాల్లో. అంటే పిల్లలు తల్లిమీద ఎంత ఆధారపడివున్నారో చూపడానికి మూర్ చేసిన ప్రయత్నం దూరంగా నిలబడి కొండవైపు చూస్తే, కొండపై పుట్టి, పెరిగి బ్రతుకుతున్న చెట్లు గూడ కొండమీద ఆధారపడినట్లు తెలుస్తుంది మనకు. ఇటువంటి భావాలను ఆయన రూపకల్పన చేసారు. తల్లి పిల్లల శిల్పాలు చూపరులను ఎంతగానో కదిలించినాయి. 1944 నుండి ఈ తల్లిపిల్లలు శిల్పాలలో మార్పు వచ్చింది తల్లి పిల్లతోబాటు తండ్రిని చేర్చడం జరిగింది ఇంతవరకు మూర్ ముగ్గురు కలిసివున్న చిత్రాలను ఎప్పుడూ చెయ్యలేదు. ముఖ్యంగా ఒక కుటుంబాన్ని చూపే ప్రయత్నం ఎప్పుడూ చెయ్యలేదు ఎందువల్ల? 1934 లో మూర్ అంటారు "అలౌకిక రూప కల్పన కళకు చాల ముఖ్యం. ఇంతకంటే నాకు మానవుని జీవితానుభవము, మానవత్వము చాల ముఖ్యం కళలో." అది ఎంతవరకు నిజం? హెన్రీమూర్‌కు పెండ్లిఅయిన 17 ఏండ్ల

తరువాత ఒక ఆడపిల్ల జనించింది అది ఆయనలో ఎంత పరివర్తన తెస్తుంద మనం ఊహించగలం. ఆయనలోని ఆనందం విజృంభించింది. ప్రపంచాన్ని క్రొత్త దృష్టితో చూచారు. పిల్లకు తల్లేగాదు, తండ్రి కూడా అధారమ పత్యాన్ని—అంటే పురుషునికున్న స్థానాన్ని—నిరూపించదలచారు. అప్పటి నుండి "కుటుంబం" అనే శిల్పాలను చేసారు తల్లి, తండ్రి పిల్లలను ఒడిల కూర్చొని ఉంచుకొన్న చిత్రాలు తండ్రి, తల్లి ఇద్దరు చేతులలో పిల్లను ఉంచ కుంటారు. ఇద్దరి ఒడిలోఉన్నా పిల్ల ఎక్కడ తమకు అందకుండా పోతుంద అనే భావంతో గట్టిగా పొదివి పట్టుకుంటారు పిల్లల్ని కొన్నిటిలో తండ్ర భార్య భుజంపై చెయ్యివుంచి ఒక నూత్న గర్వంతో వక్షాన్ని ముందుకు ఉం కూర్చుంటాడు పిల్లవానిపై తనకున్న ఆధిక్యతను చాటుకుంటాడు అం నిండైన సంతోషం ఆప్యాయత మరే శిల్పంలోను నేను ఇంతవరకు చూడలేద ఈ చిత్రమే ప్రచురించబడింది ఈ వ్యాసంతోబాటు

వయ్యారంగా పడుకొనివున్న స్త్రీ రూప శిల్పాలు ఎన్నో చేసారు మూర్ ఎన్నో పద్ధతులలో. రూపం స్త్రీది అయినా రూపకల్పన ఒకదానికి మరొ దానికి సంబంధంలేదు. రెండు మూడు పెద్ద పెద్ద రాళ్ళను తెచ్చి ఒకటి చేర్చి రూపాన్ని చెక్కుతారు తరువాత విడి విడిగా వాటిని అమర్చడం జరు తుంది ఒక రాతికి మరొక రాతికి మధ్య ఎంతో ఖాళీ ఉండి, ఈఖాళీ ఒక వగ్గ మైన బంధాన్ని ఏర్పరుస్తుంది రెంటికి ఇలా అన్నీ కలిపి(మూడు నాలుగు ముక్క కంటే ఎక్కువ ఉండవు) పడుకున్న స్త్రీ రూపాన్ని కలిగిస్తుంది కొంతభాగం నునుపుగా చెక్కి, కొంతభాగం వదలివేస్తారు ఈ వదలివేసిన భాగం రాతికుండ గరుకుతనాన్ని, చారలను కన్పింపచేస్తూ విరిగిపడిన పెద్ద శిల్పంలా కన్పిస్తుంది ఈచిత్రం వ్యాసారంభంలో ప్రచురించబడింది కొన్ని స్త్రీమూర్తుల ఎంతో ను పుగచేసి, పెద్దపెద్ద రంధ్రాలను తొలుస్తాడు మధ్య మధ్య అక్కడక్కడ గుంట లను, (లోయలుగా కన్పించేట్లు) పొడుగుగా పైకి వచ్చిన అవయవాలను(అప్పుడ పెరుగుతున్న సరుకు చెట్ల మాదిరిగ)చెక్కుతాడు మరికొన్ని స్త్రీమూర్తుల కంచులో పోత పోయడం జరిగింది ఒక విచిత్రమైన బ్రహ్మాండమైన కం స్త్రీమూర్తి (పడుకున్నమూర్తి)ని ప్రదర్శించాడు ప్రదర్శనలో సన్నగ వ ఈ మూర్తి ఎన్నో రంధ్రాలతో, ఖాళీలతో ఉన్నది మలచిన అవయవ భాగాల కంటే ఖాళీగా వదలిన ప్రదేశాలు స్త్రీరూపాన్ని ప్రముఖంగా చూపుతున్నాయి. ఇటువంటి నున్నని కంచుస్త్రీ అవయవాలపై సన్నని రేఖలను చెక్కారు మూర్తినిండా. నీగ్రో శిల్పాలలోవుండే ఆభరణాల సొగసంతా ఇందులో ప్రతిబింబిస్తుంది. ఒక నూత్న రాగాల్ని అందిస్తుంది చిత్రం జాగ్రత్తగా పరుపుపై వుంచిన వీణను బోలిఉంది, ఈ స్త్రీ విగ్రహం రేఖలు తీగలను బోలి సంగీతాన్ని విన్పింపచేస్తుంది ఈశిల్పం ఆకర్షించినంతగా ప్రదర్శనలో మరే చిత్రంగాని శిల్పంగాని చూపరులను ఆకర్షించలేదు ఎంతసేపు చూచినా, తనివి తీరని శిల్పం తలభారం రెండుగా విభజింపబడి తల అనే భావాన్నిస్తుంది గాని, అవయవాల ప్రాముఖ్యతను చాటడంలేదు రాను రాను మూర్ శిల్పా లలో విడి విడి అవయవాల రూపాలకుండే ప్రాముఖ్యత పూర్తిగాపోయి, శరీ రంలో ఒక భాగంగా మాత్రమే చూపడం జరుగుతున్నది ఆయన మలచిన భాగంకంటే, వదలి వేసిన భాగం ఎక్కువగావుండి, రూపాన్ని విపులీకరిస్తుంది

రాను రాను మూర్ చిత్రాలు చాల పెద్దవిగా మలచడం జరుగుతుంది దాన్ని గురించి మూర్ అంటారు "ఇదివరకు నేను చాల చిన్న చిన్న శిల్పాలను, చేసేవాడిని ఎక్కువగా ఇంట్లో చిన్న శిల్పాన్ని ఆరుబయట ఉంచితే దాని ప్రాము ఖ్యత పోయింది విశాల ప్రదేశం నా శిల్పాన్ని మ్రింగి వేసినట్లు అనిపించింది అప్పటినుండి ఆరుబయటనే శిల్పాలను చేయడం సాగించాను నాకు స్టూడియో లేదు విశాలంగావున్న తోటే నా స్టూడియో. ఇలా ఆరుబయట శిల్పాలను చేయడం నాకు పరమానందంగా ఉంటుంది స్టూడియోలో తలుపులు మూసి కొని పని చెయ్యడం ఖైదులో బంధింపబడినట్లుగా అనిపిస్తుంది నాకు."

మూర్ ఎన్నో రేఖా చిత్రాలను వేసి, వానికి, నీటి రంగులను అద్దుతాడు ఇవి చూడడానికి ఎంతో విచిత్రంగా ఉంటాయి. ముఖ్యంగా ఈ రేఖా రంగుల



రాజు — రాణి

చిత్రాలు ఆయన శిల్పాలకు ఎంతో మార్పు తెచ్చాయి. 1940—42 లలో ఎన్నో వందల డ్రాయింగులు చేశారు. యుద్ధం రావడంవల్ల శిల్పాన్ని చేయడం మాని చిత్రాలను వేయడం మొదలుపెట్టాడు యుద్ధం రోజు లలో ప్రజలు రక్షణకై ఏర్పరచిన కందకాలలో ఉన్నారు సంసారాలతో. సొరం గాలలో కాపరాలు చేసారు ఈ సొరంగాలలోకి వెళ్ళి మూర్ అప్పటి ప్రజలను స్కెచ్చ్ రూపంలో వేసారు అప్పుడేఆయన మనుష్యుల అవయవాలను విభిన్నంగా చూపడం జరిగింది అది రాను రాను శిల్పంలో ఎక్కువగా ప్రతిఫలించింది. నత్తగుళ్ళలను, శంకాలను, ఎముకలను ఎన్నిటినో చూచి, తన ఆకారాలను మల చారు శిల్పాలలో అలా ప్రకృతిలోని అత్యల్ప వస్తువులలో గూడ అందాన్ని చూచి ప్రతిబింబింపచేశాడు శిల్పాల్లో

"ప్రతి శిల్పకారుడు వస్తువుకు వున్న పొడుగు, వెడల్పు, ఎత్తు లోతులను ప్రదర్శించాలని ప్రయత్నిస్తాడు ఇదే నా ఉద్దేశ్యమును నేను శిల్పకారుడను గాని, చిత్రకారుడనుకాను నేనెలావున్నానో శరీరంతో అలాగ మనం చూచే గుర్రంలాగ, బల్లలాగ నిజమైన వస్తువులను సృష్టించాలని శిల్పకారుడుగ నా అభిలాష ప్రతిది తట్టితే తగిలేదిగా ఉండాలి ఇది చిత్రలేఖనంలో వీలు గాదు" అందుకనే ఆయన ఎంత ఆధునాతనుడైనా కనుపించే రూపానికి, దూరంగా వెళ్ళలేకపోతున్నాడు ఆర్ప్, నొగూచీ, బార్బారా హెప్వర్త్ ల మాదిరిగా ఊహాలోకం స్వేచ్ఛగా విహరించలేదు మూర్ తనువున్న ప్రజల్లో తను చూచే పర్వతాలలోనే మునిగి తేలుతున్నాడు ఆయన ఊహాలుమాత్రం దూరంగా వున్నా, ప్రపంచానికి ఆయన శిల్పాలుమాత్రం దూరంగాలేవు "నా శిల్పాలు మనం నిత్యం చూచే రూపాలకు, ప్రతిరూపాలుగా ఉండవు మానవుని మన స్తత్వాలను, బలంగా, గాఢంగా చూపడం రూపాలకు విరూపాలను చిత్రిం

వడంలోనే సాధ్యపడుతుందని నా నమ్మకం" ఇలా అన్నా, ఆయన శిల్పాలు దాదాపు ప్రతిరూపాలే మనం చూచేవాటికి

ఈవ్యాసంలో ప్రచురించిన మరొక శిల్పం "రాజా—రాణి" అన్నది ఎంతో పేరు తెచ్చింది మూర్‌కు ఒక ఎత్తయిన కొండపై ప్రతిష్ఠించారు దాని నమూనాను ప్రదర్శనలో ఉంచారు ప్రపంచ ప్రసిద్ధ "ఈజిప్టు రాజా—రాణి" శిల్పం సహాయపడింది మూర్‌కు. దాదాపు ఒకే విధంగా ఉన్నాయి ఈ రెండు కొద్ది మార్పులతో, ఒక తేడా ఉంది. అది రాజా—రాణి" మనస్తత్వం. ఈజిప్టులో రాజా—రాణి శిల్పం దైవానికి ప్రతిరూపంగా చెక్కారు. వారు దైవ సంభూతులు. మానవులకు అతీతులు. ఆ దైవత్వాన్ని ఆపాదించారు ఈజిప్టు శిల్పులు. కాని మూర్ రాజా—రాణి మానవులు అందరి మాదిరిగా మనలాంటి మానవులే ఈ చిత్రంలో రాణికి వున్న రాజత్వము, గంభీరత ఎంతో ప్రశంసనీయంగా తేబడింది పూర్వపు రాజుల మాదిరి ప్రజలపై అధికారంలేని ఈ రాణి రాజరికానికి చిహ్నంగా నిర్లిప్తతతో గూడిన ప్రశాంతతో కూర్చున్నది ఏ భావము లేదు ఊరికే ప్రజలవద్య విగ్రహంలా కూర్చున్న ఈ రాణి విగ్రహం జాలి గొలుపుతుంది నిజంగా ఇప్పటి ఇంగ్లండులోని రాణికిని ఏమి అధికారం ప్రజలపై వుంది? కాని అవె. రాణి రాణి శిల్పానికివున్న నాజూకుతనం, నిండు రాజు శిల్పానికి కొరవైంది ఎందుకనే రాజ పేలవంగా రాణి ప్రక్కన ఉండాలి గాబట్టి ఉన్నట్లుంది ఈ శిల్పంలో రాణి చేతులు జీవంపోసి మలచబడినాయి. వూరికే ఇవిడ ఉంచిన చేతులను/ వ్రేళ్ళు అంటీఅంటనితనాన్ని ఎంతో సమర్థనీయంగా మూర్ తేగలిగారు. ఇక్కడ ఆకార వికారాలకు ప్రాధాన్యతలేదు రాజా రాణిలలో వారి వారసత్వాలకు ప్రాధాన్యత అందుకనే ముఖాలు ఆడంబర కిరీటాలు ఏమీలేవు రాజరికాల చిహ్నాలుమాత్రం వారిలో ప్రస్ఫుటంగా కన్పిస్తాయి ఈ శిల్పాలను నిజంగా కొండమీద ఉండగా చూడాలి ప్రదర్శనలో కంటే ఒంటరిగా బిక్కుబిక్కుమంటూ అధికారంలేని అనంతంలో ఇద్దరూ పరిపాలన చేస్తున్నట్లుంది విశాలమైన ఆకాశంలో పర్వత శిఖరంపై నుండి ఎండలో మెరుస్తుంటారు ఇది మరుపులేని దృశ్యం

మూర్ ప్రదర్శన చూచిన తరువాత ఆయన చెప్పినవన్నీ నిజమనిపించాయి మూర్ అంటాడు "వస్తువులకువున్న గుండ్రనితనం వాటియొక్క పూర్ణత్వాన్ని, నిండుతనాన్ని, పక్వాన్ని తెలియచేస్తున్నట్లు భాసిస్తాయి భూమి, స్త్రీ వక్షములు, చాల పండ్లు, అన్నీ గుండ్రంగానే ఉంటాయికదా!" ఆయన శిల్పాలన్నీ గుండ్రంగా ఉంటాయి మనం గాబో, పెవ్‌స్నర్‌లలోని కోణాలు, పలకలు అంతగా కనుపించవు మూర్ శిల్పాలు సంగీతాన్ని అందిస్తాయి అందుకే కట్టుబడి ప్రజలు ఆయన శిల్పాలచుట్టూ తిరుగుతుంటారు. అర్థం అయినా, అవ్వకపోయినా ఆర్ప్ శిల్పాలకు ఈయనకు పోలికేలేదు ఆర్ప్ (మూర్ అంతటి ప్రజ్ఞావంతుడు, కీర్తి ప్రతిష్ఠలు వున్నవాడు శిల్పాలు కవిత్వానికి ప్రతిరూపాలు ఒక భాగాన్ని చూపుతాడు ఆర్ప్ పూర్తి రూపాన్ని అన్ని భాగాలతో చూపితే గాని, మూర్‌కు తృప్తి ఉండదు నేను నాలుగు రోజులక్రితం ఆర్ప్ ప్రదర్శనను చూచాను ప్రపంచం నలుమూలలనుండి ఆయన శిల్పాలు తెచ్చి ప్రదర్శించారు/ ఈ ఇద్దరి ప్రదర్శనల చూచిన తర్వాత ఎంత వ్యత్యాసం కనిపించింది తర్వాత వ్రాస్తాను ఆర్ప్‌ను గురించి.

మరొక క్రొత్త రకం పద్ధతిని శిల్పంలో మూర్ ప్రదర్శించారు ఒక శిల్పం లోపల మరొక శిల్పాన్ని ఇమిడ్చి, "తల్లిపిల్ల అని పేరు పెట్టారు. పిల్ల శిల్పం తల్లి శరీరంలో చేసిన డొల్లలో ఇమిడ్చి ఉంది అది కదిలేది, మెదిలేది. ఊహను శిల్పంలో ఇలా తేవడం అమోఘం ఇది ఈజిప్టు దేశపు "మమ్మీలను" జ్ఞప్తికి తెస్తుంది చనిపోయిన శవాన్ని భద్రంగా గుడ్డలతో కట్టి, ఒక చెక్క పెట్టెలోవుంచి, దాన్ని పాతి పెడ్తారు ఈ పద్ధతిలోనే తల్లి పిల్లను చేయడం జరిగింది. తల్లి పిల్లను ఎంతో భద్రంగా ఉత్పత్తి చేస్తుంది ఎంతో రక్షణ ఇస్తుంది. తన ప్రాణాలను వొడ్డియైనా, బిడ్డను రక్షించుకునే స్వభావం మాతృదేవతది. అటువంటి భావాన్ని తల్లికి, బిడ్డపైగల ప్రేమను ఇలా విచిత్ర రూపంలో, హృదయాలకు హత్తుకునేట్లు చూపించడం ఒక్క హెన్రీమూరే చెయ్యగలిగారు.

మూర్ శిల్పంలో మరొక విశేషం ఘనపదార్థాన్ని, (ప్లాస్టరు, కర్ర మొదలగునవి), ఆకారం సృష్టించడం కొరకు మెత్తడంకాక, ఉన్న ఘనంలోనుండి తీసివెయ్యడం అందువల్లనే ఆయన శిల్పాలు డొల్లలుగా, పెక్కు రంధ్రాలతో లోయలతో నిండివుండి, ఆకారాలను కల్గిస్తుంది అందరు శిల్పకారులు పదార్థాన్ని కలుపుతూ, పోతూ శిల్పాలను సృష్టిస్తే ఈయన పదార్థాన్ని తీసివేస్తూ, శిల్పాలను సృష్టిస్తారు.

ఇలా ఎన్నో విభిన్న పద్ధతులలో చేసిన శిల్ప ప్రదర్శన ఎంతో ఆనందాన్ని కలుగ చేసింది చూపరులకు మూర్‌కున్న ప్రజ్ఞ ఒక్కసారి కండ్లకు కట్టినట్లు కన్పించింది కాని ఎందువల్లనో నాకు ఆయనలో ఒక లోటువుందనిపించింది. అందరి ప్రసిద్ధ చిత్రకారులు, శిల్పకారులు మాదిరిగా ప్రకృతిలో కనిపించే అనేక వస్తువులను ఆధారంగా తీసికొని రూపకల్పన చెయ్యకపోవడం ఎంత చేసిన ఆయన, ఆయన శిల్పాలు తల్లిపిల్ల, కుటుంబం, పండుకున్న స్త్రీలను దాటి వెళ్ళడంలేదు ఒకటి, అరపక్షి, జంతువు తల అని చేసినా అవి పూసపోత చేసినవిలా కన్పించాయి ఆయన భావసంపద అలా కుంచించుకుపోవడం గమనించదగింది పికాసో ఎన్నోరకాల పద్ధతులలో ఎన్నో రకాల పదార్థాలతో చిత్రాలను, శిల్పాలను సృష్టించారు ఒకసారిచేసిన పద్ధతికీ మరొక పద్ధతికి అనంతమైన భేదం వుంటుంది కాని మూర్ తన జీవితం అంతటిలో రెండుమూడు భావాలను పట్టుకొని వ్రేళ్ళాడ్డం జరుగుతుంది గానుగఎద్దు ఉదేశ్యంలో ప్రదేశానే తిరుగుతున్నట్లుంది ఆయన శిల్పకళా సంపద మూర్‌వి నాలుగైదు శిల్పాలు చూస్తే చాలు అంతకంటే ఎక్కువ అక్కర్లేదు ఎందుకంటే పీటనిమించి ఆయన ఏమిచెయ్యరు క్రొత్తవిగనుక

ఇలా ఎన్నో విభిన్న వూహాలను రేపిన ప్రదర్శన చిరస్మరణీయం

లండన్‌లో యిలా ప్రతి ప్రపంచ ప్రసిద్ధ చిత్రశిల్పకారుల ప్రదర్శనలను ఎంతో వ్యయ ప్రయాసలకు లోబడి ఏర్పాటుచెయ్యడం జరుగుతున్నది ఈ మధ్య ఈ ప్రదర్శనలకొరకై ఆయా చిత్రకారులను ప్రపంచం నలుమూలలనుండి ఒక్కచోటకు చేర్చి ప్రదర్శిస్తున్నారు ఇటువంటి అవకాశము, చూచే భాగ్యం ప్రపంచంమొత్తంమీద ఎక్కువగా ఒక్క లండనువాసులకు మాత్రమే కలుగుతున్నది.

నవారంభం

శ్రీ ఎ. బి. కృష్ణమాచారి

అనంతంగా కనిపించే యీకాలం అనాదిగూడానేమో ఎవరికి తెలుసు. ఏదో మనకు గుర్తుతెలిసిన దగ్గర్నుంచి గుర్తుఉండేందుకు, గుర్తుఉంచి అవసరమైన విధంగా హద్దులుగీచి, ముక్కలుచేసి ఆ ముక్కలమధ్యలో మన ఘనతచూసుకొని మురిసిపోతాం. అనంతమైన ఆ కాలవాహిని మనమూ, మనం నిర్ణయించిన గుర్తులు, హద్దులూ అన్నీ తుడిచి పెట్టుకపోవచ్చు

విశ్వాసాలకీ, వాటిని ఒరుసుకొని ఉండే సందేహాలకీ మధ్యగా సతమత మౌతుండే మనకు ఉగాదిరోజంతా ఎట్లాగడిస్తే, ఆ సంవత్సరమంతా అట్లాగే దొర్లిపోతోంది అనేదిగూడా విశ్వాసం. అందుచేతనే మిగతా కష్టాలన్నీ మరిచి పోయి, మరిపించేవిధంగా ఆరోజు గడపటానికి ప్రయత్నిస్తూ ఉంటాం

జీవితమంతా వెదజల్లిన వెన్నెలలాఉండి, అందులో విరబూసిన పువ్వు లాంటి ఆనందం బద్ధకంగా ఏరుకునేటు జీవితమంత మధురగానంగ గడచి పోయే అదృష్టవంతులకు ప్రతిరోజూ ఉగాదే ప్రతిరోజూ పండగే కొవ్వు, కొత్త ఎట్టలు, విశేషఖాద్య వస్తువులు, వేపపువ్వు ప్రసాదం, యివన్నీ తెచ్చే ఉగాది అన్నా, లేకమరే పండగ అన్నా పిల్లలకు ఆనందమే ఆ పండుగ రోజూ ఉంటే బాగుండు ననుకుంటారుగూడా

దుర్భర పరిస్థితులమధ్య బ్రతికే మనకు ప్రత్యేకదినం పండగ ఏమిటి, ఖర్చుకోసంతప్ప అనుకునే, సమస్యలమధ్య పరిష్కార మార్గాలకు చేసే ప్రయ త్నాలమధ్యగా జీవితం యిచ్చే దౌర్భాగ్యులకు అసలు ఏ పండగఅన్నా కష్టంతప్ప అర్థంలేదు అనంతానికి ఆదిఏమిటి అందులో సంవత్సరాలేమిటి, సంవత్సరానికి మొదలేమిటి, అది పండగఏమిటి, అంటూ మధ్య మోసే వేదాంతులకు, తత్వ జ్ఞానులకూ దేనికీ సరియైన అర్థం కనిపించలేదు

పండగ అంటే భరించలేకపోయినా తప్పనిసరి అయ్యే ఖర్చుతోటి, లల్లుళ్ళ అలకతోటి, కూతుళ్ళ కోపంతోటీ, వాళ్ళకోపాలూ అలకలూ తీర్చటంచూసి నిరాశతో మిగతా పిల్ల పెట్టే మూతివిరుపులతోటీ సతమతమయ్యే కుటుంబీ కుడికి గూడా కనీసం పండగఅయిపోయిన తర్వాతనైనా ఏదోవిధంగా గట్టెక్కాం గదా అనే తృప్తి ఉంటుంది ఇంకొకజాతి మనుష్యులయితే గడించిన మధుర స్మృతులబాధో, విరహబాధో ఉండి వాటితో కలిసిన కమ్మదనం తృప్తినిస్తూ ఉంటుంది

కాకపోతే జీవితపు విలువలు తెలియనివాళ్ళకూ, అనుభవం అయితేగాని అర్థంగాని వాళ్ళకు, అర్థంచేసుకోవడానికి ప్రయత్నించని వాళ్ళకు, ప్రాతిపదిక లేని నమ్మకాలు గలవాళ్ళకు మామూలు అర్థం కనిపించదు వాళ్ల మనస్సులో ఉన్న విపరీతార్థ మేదో కనిపిస్తుంది కాని అన్నిచోట్లా స్వేచ్ఛగా తిరిగే ఆనందపుగాలులు మాత్రం అందరిచుట్టూలాగే వీళ్లచుట్టూగూడా తిరుగుతూనే ఉంటయ్. వీళ్ళ హృదయ కవాటాలుగాని, జ్ఞానవాలతాయనాలు గాని తెరిచిఉండకపోవటం మూలంగా చుట్టూ తిరిగి తగిలి, ఏదో తెలియని, అవ్యక్త వ్యధనిమాత్రం కలిగిస్తూ ఉంటయ్ మనుషులుగా పుట్టారుగనుక సహజమైన స్పందించే గుణం వీళ్ళలోకొంచెం అచేతనంగా ఉంటుంది

మోహనరావు యీ తరహాకి చెందినవ్యక్తి తనకు అన్నీ సరిగ్గానే తెలుసు అనుకునే వ్యక్తి సుఖంగానే ఉంటున్నా అనుకుంటూ, కొంచెం మార్పు కోసం అనుకుంటూ నాలుగురోజులు శలవుపెట్టి ఎటో తిరిగివస్తుంటాడు. అతనికి స్నేహితులు లేరు ఏ స్నేహితులతోనూ అతని స్నేహం ఎక్కువకాలం ఉంచుకోడు ఉండటానికి విలువలేనట్లు కనిపిస్తుంది ఎందుకని తెంపేస్తాడు. బంధువుల యిళ్ళకుగూడా వెళ్ళడు వాళ్ళువేసే అర్థంలేని ప్రశ్నలు గిట్టవు అందు చేత ఏదో వెతుక్కునేవాడు వెళ్ళినట్లు ఎక్కడికోవెళ్ళి తిరిగి వస్తుంటాడుతప్ప బంధువులదగ్గరకీ, స్నేహితులదగ్గరికీ వెళ్ళడు చోటుమారితే వచ్చే కొద్దిపాటి మార్పుతోటే సుఖపడుతూ ఉంటాడు తృప్తిపడ్డా ననుకుంటూ

ఈసారి మాత్రం అతను స్నేహితుణ్ని చూడటానికే ప్రయాణంకూర్చాడు. యిటువైపుపండగ అనీకాదు,పండగకోసమనీకాదు. తనస్నేహితుడికోసం, అతని ప్రాధే యపూర్వకమైనఆహ్వానం ఎప్పటినుంచోఉంది అదీపూర్తి కారణంకాదు అతని ప్రపం చమేమారింది పూర్వాశ్రమంలో అతను తనకు మంచిస్నేహితుడు పరాశ్రమంలో అతనికి సంతానం, దారిద్ర్యం, దౌర్భాగ్యం మాత్రమే స్నేహితులు పాత స్నేహి తులు బాల్యస్నేహితులు ఒకరికొకరి అడ్రసులుగూడా తెలియవు ఒకసారి తను డ్యూటీమీద వెళ్తుంటే, ప్లాటుఫారంమీద కనబడి, కనబడ్డ అయిదు నిమి షాల్లో ఆరుయుగాల కథచెప్పి గట్టిగా రమ్మనిచెప్పి, తప్పకుండా వస్తానని పించుకొని వెళ్ళిపోయాడు అదిజరిగీ సంవత్సరంఅయింది తనకి దూరంగా ఉద్యోగం చేస్తున్నాడు అతను ఉత్తరాలు వ్రాస్తూనే ఉన్నాడు కాని తను అన్నీ వ్రాయ లేదు వ్రాసినదాంట్లో తనసంగతి ఏమీ వ్రాయలేదు ఏంవ్రాసినా అతనికి అర్థం కాదు పైగా తనదే తప్పుఅంటాడు జీవితంమీద పెద్ద లెక్చరు యిస్తాడు తన జీవితం తృప్తిగానే ఉన్నదంటాడు తప్పకుండా తనజీవితం అర్థంలేని బ్రతుకు అంటాడు అర్థంచేసుకోటానికి ప్రయత్నించెడివాడిది, చెబితే వినని వాడిదీ బ్రతుకు అట్లానే ఉంటుందంటాడు అదే తనకు గిట్టదు అసలు మొదటి నించీ రాజా అట్లానే అంటాడు అందుకే మిగతాస్నేహితుల్నిలాగానే అతన్ని గూడా వదిలేశాడు తనకు విశ్వాసమే అన్నీ తను సరిగ్గానే అర్థంచేసుకుని చేస్తాడు

ఏమీ తోచక ఆ మధ్య అతని ఉత్తరాలు చదివాడు తనకు జాలివేసింది అతని ప్రపంచమే రూపులేనంతగా మారింది అతనికి సుఖము శాంతి లేవు అయినా తృప్తిగానే ఉన్నదని సమర్థిస్తుంటాడు జీవితాన్ని అర్థంచేసుకోవటంలోనే ఉంది దానిగొప్పతనం అంటాడు ఆ ఉత్తరాలన్నీ యిప్పటిదాకా మళ్ళీ చదవలేదు యిప్పుడు చదివినతరువాత కొంచెం ఆలోచన వచ్చింది తనవిషయం ఆలో చించాడు తన ప్రపంచంగూడా మారింది తనకు సుఖంగానే ఉన్నట్లు అనిపిం చింది అతను కష్టపడుతున్నాడు ఉత్తరాలలో ఎంత సమర్థించి తృప్తిగా, సుఖంగా ఉన్నానని వ్రాసినా, దారిద్ర్యం, దౌర్భాగ్యంతోటి కష్టమే పడుతున్నాడు అతను తననుజీవితం అర్థంచేసుకోమంటాడు తనసంగతి, యీ మధ్య సంగతి తెలియదు తను ఎంతసుఖంగా ఉంటున్నాడో తెలియదు తనలాగే ఆలోచిస్తే తను అర్థంచేసుకున్నట్లు అర్థంచేసుకుంటే అతనిజీవితంగూడా సుఖంగానే ఉంటుంది ఆ విషయమే అతనికి ఒకసారి చెప్తాడు బాధామయమైన ఆ ప్రపం చంలో ఉన్న అతని ఒకప్పటి స్నేహితుడిమీద కొంత జాలి అభిమానంగూడా కలిగాయి కష్టపడుతూగూడా సుఖంగానే ఉన్నానని వ్రాసే అతని మార్పేమిటో గూడా చూద్దామనుకున్నాడు దాన్నిబట్టిచూస్తే తనుపొందే సుఖం కష్ట మేమో

ఆ మార్పేమిటో చూద్దామని మరెటో పోదామనుకున్నవాడల్లా ఇటు తిరిగి పండగరోజు ఉదయం రైల్లో ఆ చిన్నస్టేషనులో దిగాడు. దిగినతర్వాత

గాని తెలియలేదు తన ఇబ్బందులనంగతి తనకి ఇబ్బందికలిగితే ముందు ఆ సంగతి ఆలోచిస్తాడు మానవుడు ప్రక్కవాడి ఇబ్బంది రెండవస్థానానికి వస్తుంది. మహా పురుషుల విషయంవేరు కాని వాళ్ళు అరుదు మోహనరావు మహాపురుషుడు కాదు

దిగినతర్వాత తెలిసింది అతనికి తను వెళ్ళవలసిన ఊరు ఐదుమైళ్ళు ఉన్నదని. అక్కడకిదగ్గరగా ఆ స్టేషనుకి పెట్టినపేరుగల ఊరుగూడా లేదు అదీ స్టేషనుకి ఓ రెండుమైళ్ళదూరానగానిలేదు ఆ గ్రామపు మొఖాసాదారు, తన పలుకుబడితో తనకోసం స్టేషను పెట్టించుకున్నాడట ఇంతదూరం అని తెలిస్తే తను వచ్చేవాడో కాదోమరి తీరా ఇప్పుడు వచ్చేశాడు. తను పట్టణ వాసానికి అలవాటుపడ్డ మనిషి వెంటనే తిరిగి వెళ్ళటానికి బండికోసం ప్రశ్నించాడు అదీ ఇప్పుడల్లాలేదు తను వెళ్ళవలసిన ఊరికి బండిగాని దొరుకుతుందా అని ప్రశ్నించాడు దానికి సమాధానంగా అతనిపెట్టె బెడ్డింగు ఇంతసేపటినించి మోసూ్తనేఉన్న తాతఅన్నాడు "ఇవి వెయిటింగు రూములో పెట్టే రానా బాబూ"

అతనికి అర్థమైంది ఆ తాత బరువుతో ఇందాకటినుంచీ నిలుచునిఉన్నాడు అని అతను యీ మధ్యే అట్లాంటి మాటలు అర్థంచేసుకోటానికి ప్రయత్నిస్తున్నాడు.

అతను "ఊ" అనటంతో తాత సామాను తీసుకొని వెళ్ళాడు అతనికి సంతోషమైంది అక్కడ వెయిటింగురూము ఉన్నందుకు. అతను నిర్మానుష్యంగా ఉన్న ఆ ప్రకృతివేపు, తనకు కొంతవిషయమైన చెప్పగల ఆ కూలీ వచ్చే వేపుకూ పాలోచనగా చూశాడు. కూలీ సామానుపెట్టి త్వరగానే వచ్చేశాడు మోహనరావు అన్నీ అడిగేశాడు. తన ఆ ఊరు వెళ్ళటానికిగల అవకాశం, తన భోజనం వగైరా అన్నీ అన్నిటికీ ఆకూలి సమాధానంలో చెప్పిన సారాంశం ఒక్కటే అక్కడ ఎక్కువ స్వంత బళ్ళే ఉపయోగిస్తారు కనుక ఒకటిరెండు మాత్రమే కిరాయిబళ్ళు ఊళ్ళోనించి ట్రైను టైముకి వస్తుంటయ్యి. కాని ఆరోజు పండగ అవటంమూలాన్నీ లవీరాలేదు అక్కడ చిన్నకిల్లీకొట్టు పెట్టుకునేవాడు, టీ వగైరా తయారుచేసేవాడూ ఊళ్ళోనించి ట్రైనుటయమునువచ్చి బేరం చూసుకొని పోతూఉంటారు. పండగ అవటంమూలాన్నే వాళ్ళూ రాలేదు పండగ అవటంమూలాన్నే "చూశారా బాబూ బండిదిగినవాళ్ళు ఎవరూలేరు మీరుతప్ప" అన్నాడు. పండగఅవటంమూలాన్నే అక్కడికివచ్చే ఒకరిద్దరు కూలీలుగూడా రాలేదు.

వాడు ఇంకోవిషయంగూడా చెప్పాడు. అది వాడికీ పండగ అన్నవిషయం. నిజానికి వాడు కూలీ గాడు అక్కడ లైసెన్సుకూలీలు ఎవ్వరూలేరు లైసెన్సు తీసుకోనివాళ్ళుగూడా ఎవరూ రాలేదు. వాళ్ళకీ పండగ తనకి తప్పదుగనుక, తను రైల్వేలో చాకిరీ చేసుకుంటున్నాడు గనుక వచ్చాడు అక్కడ వాడు సిగ్నలరు.

పండగ, పండగ, అందరికీ పండగ; పండగైతే అన్నీ తల్లక్రిందులు అవ్వాలా. అతనికి బాగా ఆకలిగాఉంది. మసుకుఎండలో టైము తెలియటంలేదు. తన భోజనానికి ఏమైనా ఏర్పాటుచెయ్యగలడేమోనని అడిగాడు. పాపం వాడికి పెళ్ళాం బిడ్డలూలేరు. తోటి సిగ్నలరు ఇంట్లో వండించుకొని తింటున్నాడు. వాడు అన్నాడు. "తమరో పెద్దలు. తమరికి అభ్యంతరంలేకపోతే అక్కడ వండించి తెస్తాను"అని అతనికి ఆకలి దహించివేస్తున్నది కొంచెం బద్ధకంగా ఉండి ఉదయం టిఫెనుగూడా చెయ్యలేదు పర్సులోనుంచి రెండురూపాయలనోటు తీసి ఇసూ్త కాస్త త్వరగా పూర్తిచేయించి తీసుకురమ్మన్నాడు వాడు వెళ్ళాడు.

నిర్జనంగాఉన్న ఆ ప్రక్కలిలో, జనంకోసం కట్టిన ఆ ప్లాట్‌ఫారం వైపుకి పైకీక్రిందికీ చూశాడు మోహనరావు ఏమీతోచక. బుకింగురూము కనిపించింట స్టేషను మాష్టరుగూడా రాలేదు అతనికి పండగేగా అంత సహజమైన ప్రదేశాన్ని అసహజంగా, కరుకుగాచేసి దానిచుట్టూ, హద్దుమీరకుండా పెట్టినతీగా, మసకబారిన లాంతరుస్తంభాలూ, మాసిపోయిన సైనుబోర్డూ చెరిగిపోతామనే అక్షరాలూ, తోడులేనట్లు ఒంటరిగా దూరంగా ఏకాంతంగా ఉన్న సిగ్నలుస్తంభం యివన్నీ పండగలేనట్లు బోసిగా ఉన్నయ్. వాటిమధ్య నిలబడిఉన్న తనకీ పండగలేదు. తను వెళ్దామనుకున్న స్నేహితుడికీ పండగఉంది. పండగ ఉన్న వాళ్ళందరిలాగా పనీ తీరికాగూడా లేకుండా ఉంటాడు. స్కూలుకు శలవు గనుక పని ఉండదు. ఇంటిదగ్గర పని లేకపోవడం అంటూ ఉండదు.గనుక తీరికఉండదు. ఈ మసుకు ఎండలో అతను కసురుతూ ఉంటాడు. మోహనరావుకి నవ్వువచ్చింది. తనకి పిల్లలంటే ఇష్టమూలేదు. సరదాగూడాలేదు. తన స్నేహితుడు రాజుకీ అంతే మొదటనించీ. తామిద్దరివీ చాలావాటిలో ఒకే అభిప్రాయాలు—ఒక్కవిషయంలోతప్ప. రాజుఅంటూ ఉంటాడు. "మోహన్ నువ్వు ఎప్పుడూ ఏదీ సరిగ్గా అర్థంచేసుకోవటానికి ప్రయత్నంచెయ్యవోయ్" అని. కాని తను ఒప్పుకోడు తనకి అర్థం చేసుకోటం సరిగ్గా ఎందుకుకాదూ. తను అన్నీ సరిగ్గానే అర్థంచేసుకుంటాడు. కాని ఇతరులు అర్థంచేసుకోరు. ఈ విషయంవల్లనే అతనిస్నేహితులు ఎప్పుడూ అతనితో స్నేహితంగా ఉండలేరు. ఉందామన్నా తను ఉండనీయడు. వాళ్ళని వదిలేస్తాడు. వదిలేశాడు. అట్లాంటివాళ్ళలో రాజు ఒకడు. తనురాజును వదిలేశినా అతను తనని ఒదిలిపెట్టలేదు. అతను వ్రాసిన చాలాఉత్తరాలుకూడా వ్రాసూ్తనేఉన్నాడు కాని తనకి విశ్వాసం తను అన్నీ పూర్తిగా, సవ్యంగానే అర్థంచేసుకుంటాడు సవ్యంగానే చేస్తాడు.

చాలాసేపటివరకు తీగమీద పెట్టిఉన్నకాలు నొప్పిఎక్కింది. అతను కాలుదించాడు మళ్ళీ పండగలేనివన్నీ తనచుట్టూ బోసిగా కనిపించినయ్యి. అతను అనుకున్నాడు. పండగలేనితను పండగఉన్నరాజు దగ్గరికి ఎందుకు వెళ్తున్నట్టు పండగఉండి, తీరికలేకపోవటానికీ, చేసేపనికీ మధ్యపడి ఊపిరాడకుండా ఉండే అతన్నిచూసి సంతోషించటానికా ? పండగలేకుండా, పండగ ఆఖరలేకుండా పండగలేకపోయినా ఫరవాలేకుండా ఉన్న తననిచూపెట్టి అతన్ని ఏడిపించటానికా. ఇవేవీకావు తను అన్నీ సమంగానే అర్థం చేసుకుంటాననీ, వాళ్ళే తప్పుగా అర్థంచేసుకుంటున్నారని చెప్తాడు ఒదేవిషయం ఎప్పుడో ఒకప్పుడు తనతో వైమనస్యంతో విడిపోయిన స్నేహితులకు, శాంతకి గూడా చెప్తాడు ఎప్పుడో ఒకప్పుడు అప్పుడు వాళ్ళే వస్తారు తనదగ్గరికి

ఆ మసక ఎండలో నిలబడటంతో, అసలే ఆకలిగా ఉండటంతో, అతనికి చాలానీరసంగా ఉంది ఆకలి వెయిటింగురూము రెండూ గుర్తువచ్చాయ్. సిగ్నలరు భోజనం తెస్తున్నాడేమోననిచూసి వాడెక్కడా కనబడకపోవటంతో మెమ్మదిగా వెయిటింగు రూమువేపు నడిచాడు. వెయిటింగురూము స్టేషనుకు కొంచెం లోపలగా ఉంది. అల్లాంటి చిన్నస్టేషన్లకి వెయిటింగురూములు ఉండవు. కాని స్టేషను పెట్టించుకోగల పలుకుబడికల ఆ ఆసామీ ఎవరో వెయిటింగురూము గూడా ఏర్పాటు చేయించుకున్నాడు. అతను రూములో ప్రవేశించాడు అది వెయిటింగురూములా లేదు. స్టేషనులో ఒకగది వెయిటింగురూములాగా ఉపయోగిస్తున్నారు. లోపల కొంచెం చీకటిగాఉంది బైట మసుకువల్ల గుమ్మానికి ప్రక్కగా ఒకచేతులున్న పడకకుర్చీ వేసివుంది. కొంచెం దూరంగా టేబులుఉంది. కుర్చీలేవీలేవు. ఇంకోమూలచూశాడు అతనికి ఆశ్చర్యంవేసింది. తనలాగే పండగలేనివాళ్ళెవరో ఇంకా అందులో ఉన్నారు వాళ్ళు ఆడవాళ్ళు. పట్టణ జీవితానికి అలవాటుబడ్డ అతను మామూలుగానే వెళ్ళి ఖాళీగాఉన్న ఆ పడకకుర్చీలో చేరబడ్డాడు.

అతనికళ్ళు వెలుతురు తక్కువగా ఉన్న ఆ ప్రదేశానికి త్వరగానే అలవాటుపడ్డయ్. మూలగా ఎవరో గోడవైపు తిరిగిఉన్నారు దానికికాస్త ప్రక్కగా మరో పెట్టెమీద ఒకఅమ్మాయి కూర్చునిఉంది అతని అడుగుల చప్పుడువిని తల ఎత్తి చూసింది. చూసినదగ్గర్నుంచీ తలదించుకోకుండా, చూపుమార్చకుండా

తొగసా గోషంది, తమాషా శద. కొంచెం పక్కెటారి ఉండం. ఆ అమ్మా-నాగరికంగా కనబడదు. ప్రయత్నించేవా- పల్లెటూరిఅవ్వు అవ్వింది

అతను నవ్వలేదు. కాని అటు చూస్తూనే ఉన్నాడు. చూస్తున్నది ఆ అమ్మాయినికాదు ఆ ప్రక్క పెట్టెమీద కూర్చుని ఆకలిగా, ఆకలిలగ్గ ఆప్యాయతతో అన్నంతింటున్న కుర్రణ్ణి. అతనికి కుర్రాడు తింటున్న అన్నం కమ్మదనం ముక్కుకి తగిలింది. అతనికి ఆకలిగా ఉంది. అటే చూస్తున్నాడు ఆ అబ్బాయినికాదు అతనికి పిల్లలంటే ముచ్చటలేదు అతను చూస్తున్నది కుర్రాడివేపే తిరిగి ఏదేః ధ్యాన్నంతో ముద్ద అయిపోయినప్పుడల్లా ముద్ద చేతులో పెడుతున్న అబ్బాయి అమ్మని.

ఆమే అతన లోపలికివచ్చిన వెంటనే చాలా ఆశ్చర్యంకలిగించింది తను బూట్లుచప్పుడుచేస్తూ లోపలికివచ్చినా, వచ్చిన ఆగంతుకుడు ఎవరా అని తల తిప్పిచూసే ఉత్సుకతగూడ లేదు ఆ వ్యక్తికి. ఆ ఉత్సుకత ప్రతివాళ్లకి ఉంటుంది కాని ఆ వ్యక్తికిలేదు అతనికి నీరసంగా ఉంది. ఆకలివేస్తున్నది అబ్బాయితినే అన్నంచూసి, అతనికి నోట్లో నీళ్ళు ఊరుతున్నాయ్ అతనికి ఆశ్చర్యంగానూ ఉంది అతనుచూస్తూనే ఉన్నాడు. అతనికి గలిగిన ఆశ్చర్యంలో కొంచెం అనుమానంగూడా ఉంది

అబ్బాయి అన్నం తినటం పూర్తి అయింది వాళ్ల అమ్మ ప్రక్కనే ఉన్న మరచెంబు చేత్తో తీసుకుంటూ, ఎంగిలిగిన్నెతో లేస్తూ అన్నది "పద నాన్నా చేయి కడుగుతాను" అంటూ లేచి వెనక్కి తిరిగింది అతను ఒక్క సారి ఉలిక్కిపడ్డాడు శాంత!! ఆమె గూడా చూసింది చూసి తల దించు కొని తడబడే అడుగులో గబగబా బైటికి నడిచి వెళ్లింది అతడు విచలితుడై చూసిన ఆ నిముషంలో, గంభీరమైన ఆమె ముఖంలో ఏ భావమూ పోల్చుకోలేక పోయాడు వెనగ్గా ఆ కుర్రాడు దిగాసుకుపోయినట్లు గబగబా నడిచి వెళ్ళాడు.

ఆ కుర్రాడు తన కొడుకే ఆమెని మొట్టమొదట చూసిన వెంటనే పోల్చుకోలేక పోయాడు అతనికి ఆకలిగా, ఆకలివల్ల నీరసంగా, ఆ నీరసంలో భోజనం తెస్తానని వెళ్లినవాడు ఎంతసేపటికీ తిరిగి రావేలేదనే కోపంగా ఉంది. తను పరధ్యానంగా చూశాడు. ఆగంతుక వ్యక్తి ఎవరా అనే ఔత్సుక్యం కూడా కనబరచని ఆ వ్యక్తివైపు. తర్వాత అతను కుర్రాడు తినే అన్నంవేపు చూశాడు. సరిగ్గా చూస్తే పోల్చుకొనేవాడు,

లేదు ఆమె వెంటనే పోల్చుకోగలిగేట్లుగా లేదు కాని ఆ ముఖంలో అందం, గంభీరత మాత్రం తగ్గలేదు ఆ కుర్రాడు తన కొడుకు ఆమె శాంత! శాంత తన .... అతని ఊహకి అంతరాయం వచ్చింది శాంత నాలుగేళ్ళ క్రితందాకా తన భార్య, తర్వాత? తర్వాత అతను ఆమెని పోషించడం లేదు భరిస్తేగదా భార్య అయ్యేది. విడాకులు ఇచ్చి ఆమెతో తెగతెంపులు చేసుకోనూ లేదు అందుచేత ఇప్పుడు ఆమె శాంత! అంతే. అంతకంటె ఏమి చెప్పటమైనా అతని మనస్సులో ఉన్నదాని కంటె ఎక్కువో తక్కువో చెప్పటం అవుతుంది మామూలుగా అనుకునే వాడుకపదాల్లో అయితే అతను ఆమెను వదిలేశాడు. ఆమాట అంటే అతను కాదంటాడు. ఎదురుగా ఎవరూ అనరు ఎవరికీ అసలు సంగతి తెలియదు.

"ఇందుకా తను ఇంతదూరం వచ్చింది. ఏమిటీ యీ విచిత్ర సన్నివేశం? ఇది ఎక్కడికి దారితీసి ఎట్లా అంతమవుతుంది ఆమె తిరిగి లోపలికి వస్తే తను మాట్లాడుతాడా ఆమెతో? మాట్లాడాలా? ఒకవేళ ఆమె పలకరిస్తే సమాధానం చెప్పాలా? అసలు యీ సమావేశంతో స్వస్థైర్యంగా ఉండగలడా? లేకపోతే అక్కడనించి ఆమె వచ్చేలోపలే తను వెళ్లిపోవాలా?" ఇన్ని ప్రశ్నలు అసలే ఆకలితో నీరసంగా ఉన్న అతనికి గుప్పెడు రాళ్లు ఒక్కసారిగానే విసిరినట్లు తగిలినయ్ ఏ ఒక్కదానికీ సమాధానం రాలేదు. వినబడ లేదు—ఉద్వేగంలో ఎక్కువగా కొట్టుకొనే గుండె చప్పుడు తప్ప.

ఎక్కువగా ఆలోచించే టైము గూడా లేదు తనకి. ఆమె కుర్రాడికి చెయ్యి కడిగి లోపలికి తీసుకొచ్చేంతలో ఏమి చెయ్యవలసిందీ నిర్ణయించాలి. అతను ప్రయత్నించాలని చూశాడు. నిర్ణయం రాలేదు సరిగదా గుండెల మీద బరువుగా పడిఉన్న చేతులు ప్రక్కకి తీసుకోటానికి కావలసిన ఓపిక గూడా రాలేదు. ఆమె తిరిగి లోపలికి వస్తున్నట్లుంది. కాళ్లకి చుట్టు కుంటూ అలల్లాగా తొణిగిపోయే చీర కుచ్చెళ్లలో నించి సున్నితమైన శబ్దం ఆ విషయం చెబుతూనే ఉంది. తను ఏదో ఒక నిర్ణయం చెయ్యాలి ఉద్వేగంతో గుండె ఇంకా ఎక్కువగా కొట్టుకుంటున్నది ఆమె లోపలికి వచ్చింది. కాదు వెళ్లింది తన యథాస్థానంలోకి. నిస్సహాయంగా అతని కళ్ళు ఎప్పుడో మూతలు పడయ్యి కాని అతనికి అడుగుల చప్పుడువల్ల తెలిసింది.

దైన్యం పూసుకున్న కళ్ళు ధైర్యంగా తెరుచుకున్నయ్. అతను ఓరగా చూశాడు ఆమె కూర్చున్న మూలకి ఆమె ఇంతకుముందు కూర్చున్నట్లే ముఖం గోడవైపుకు త్రిప్పి కూర్చుంది యథాస్థానంలో పెట్టెమీద పడుకున్న కుర్రాడి కాళ్లు ఆమె ఒళ్లో ఉన్నయ్.

ఇందాకటి అమ్మాయి అతని వైపూ, అతను శాంతని చూసినవైపూ ఇందాకటినుంచి చూస్తూనే ఉంది అతను శాంతవైపు బైటికి వెళ్లేటప్పుడు చూసినా, తిరిగి వచ్చేటప్పుడు చూడకపోవటంతో ఆ అమ్మాయి ముఖంలో కొంచెం తృప్తి కనిపిస్తున్నది అతను శాంతవైపు చూసి కళ్ళు ప్రక్కకి త్రిప్పుతూ తనవైపు చూసినప్పుడు తృప్తిగా,మళ్లీ ఒక చిరునవ్వు నవ్వింది కూడా దానికి అతని ముఖంలో ఏమీ మార్పు రాలేదు అతను పరధ్యానంగా కళ్ళు తలుపువైపుకి తిప్పి, అక్కడ ఉన్న తలుపుని గాని, లోపలికివచ్చే మసక వెలుగుని గాని చూడకుండా, మనస్సులో తప్ప ఎక్కడా ఉండని శూన్యం లోకి చూస్తున్నాడు.

శాంత ఇక్కడికి ఎందుకు వచ్చింది? ఇక్కడ ఏం చేస్తున్నది? అనే ప్రశ్నలు ఉద్భవించి అతని సమాధానం అఖరలేకుండానే ఉత్పతనం చెంది నయ్యి అతనికి తెలిసినంతవరకూ అతని చుట్టాలు గాని, ఆమె చుట్టాలుగాని ఆ చుట్టుపట్ల ఎక్కడా లేరు ఆ తాలూకాలో లేరు ఆ ప్రాంతంలో ఎక్కడా లేరు మరి తను ఎందుకు వచ్చాడు తను వదిలివేసిన, తనని వదలివేయని స్నేహితుడు ఒకడు అక్కడికి ఐదుమైళ్లలో ఒక ఎలిమెంటరీ స్కూల్లో పని చేస్తున్నాడు అతన్ని చూద్దామని వచ్చాడు. ఆమె గూడా అట్లాగే వచ్చిందేమో ఆమెగూడా స్నేహితుల కోసం వచ్చిందేమో ననుకునేటప్పటికి అతని మనస్సు కిలకబారింది బాధో, కోపమో తెలియంది ఏదో ఒక భావం హృదయంలో కలుక్కున పొడుచుకుంది మళ్లీ సమాధానపరుచుకున్నాడు. ఆమెకీ తనికీ ఇప్పుడేమీ సంబంధం లేదుగా ఆమె తన భార్య గాదుగా అనుకున్నాడు. ఆమెకీ స్నేహితులు ఉండవచ్చుగా. తన భార్య కానప్పుడు మరెవరి భార్య అయినా అయిఉండవచ్చుగా. కాని ఇవేవీ సంతృప్తిని కలిగించే సమాధానాలు కావు. అతని హృదయం ఏదో బాధ, ఆ బాధతో సలుపుతూ ఉన్నట్లుంది, ఆమాట తల్చుకున్నప్పుడల్లా—అతని [illegible] టంతో వ్యాకోచిస్తున్నది.

అతను ఆమెను గురించి మరొక ఊహ మనస్సులోకి లెచ్చుకోవటానికి ప్రయత్నించాడు. ఆమెలో చాలా మార్పు వచ్చింది ఇంతకుముందు కంటె చాలా అందంగా ఉంది. అప్పుడున్నట్లుగానే నిరాడంబరంగా ఉంది. అతనికి బైటికి మరొక్క మార్పు కనిపించింది. ఆమె అంతసేపు మౌనంగా కూర్చోటం. తనకు తెలిసినంతవరకు శాంత అంతసేపు మౌనంగా

ఉండలేదు. ఏదో ఒకటి మాట్లాడందే ఉండలేదు బైటకి కనిపించిన మార్పులు ఇవి లోపల మారిందో లేదో ? మార్పు వచ్చిందో లేదో అతనికి తెలియదు. ఆమెతో అతని పరిచయం రెండేళ్లే పరిచయం లేకపోవటం నాలు గేళ్లు. అందుచేత ఆమె మారిందో లేదో చెప్పటం కష్టం. కాని తనతో ఉన్న అనుభవాన్నిబట్టి చూస్తే మాత్రం అనిపిస్తుంది మారి ఉండదు అని. మారటానికి అవకాశం లేదు. శాంత చాలా పెడసరం మనిషి మారదు. చచ్చినా మారదు. మరి కొంచెం మార్పు కనిపించిందిగా ? దానికి సమాధానం అతని కేమీ దొరకలేదు.

అతను మళ్లీ ఆమెని గురించి మరో ఊహ తెచ్చుకోటానికి ప్రయత్నించారు ఆ రెండేళ్ళ సాహచర్యంలో ఆమె తనకి యిచ్చింది తనకి ఆమె గుర్తు ఉండేట్లుగా ఇచ్చి వెళ్లింది మరేమీ లేదా అనుకున్నాడు చాలా ఉంది శారీరక సౌకర్యమూ, సౌఖ్యమూ, తృప్తి, ఆనందం గూడా ఇచ్చింది అతను చాలా ప్రసన్నుడైనాడు. ఈ వూహలో. మళ్లీ ఆమెవైపు ఒకసారి చూద్దా మనుకున్నాడు .

"అతనికి మాటలు వినిపించాయి. "నా పెట్టె ఇంకొంచెం జరప మంటారా! మా బాబుని బెడ్డింగువేసి పడుకోబెట్టండి" అన్నది ఆ అమ్మాయి. శాంత సమాధానం చెప్పింది "అక్కర్లేదు" అని అతనికి అర్థమైంది, ఆ అమ్మాయి ఎందుకు మాట్లాడిందో తను అటు చూసేటప్పటికే మళ్లీ ఇందాకటి చిరునవ్వు నవ్వింది అతను మాట్లాడుతాడేమోనని ఆతృతగా చూసింది అతను తన తల మళ్లీ ప్రక్కకి తిప్పుకున్నాడు అతనికి శాంత సమాధానం గూడా వినిపించింది ఆమె మాటల్లో ఆ ధాటి, ఆ అధికారపూరకం తగ్గలేదు. అతను అనుకున్నాడు "ఇంత అందం, ఇంత చందం, ఇంత తెలివి తేటలూ ఉన్న శాంతకి ఇంకొంచెం అణకువ ఉంటే బాగుండేది నేర్చుకున్నా బాగుండి ఉండేది" అతని మనస్సులోనించి ఇందాకటినించీ ఉన్న ప్రసన్న భావం ఇంకా పూర్తిగా పోలేదు. గులాబీపువ్వు, పువ్వు క్రిందగా ఉండే ముల్లు రెండూ ఇప్పుడు మళ్లీ స్పష్టంగా కనిపించాయి అతనికి ఇంతకుముందు ఎప్పుడూ ముల్లే గుచ్చుకునేది ఎప్పుడోగాని గులాబి తన అందంతో ముల్లుని మరచిపోయేలాగ చేసేదికాదు ముల్లు ప్రత్యేకంగా చెక్కివెయ్యలేక, అది గుచ్చు కున్నప్పటికీ బాధ, తర్వాత సలుపూ భరించలేక మొత్తం కొమ్మే ఛేదించి తృప్తి పొందాడు.

ఆవిషయం ఇంకా కొంచెం వివరంగా చెప్పటం అవసరం. ఆమె అతని స్థితిగతులకంటె బాగా మంచి స్థితిగతులున్న కుటుంబంలోనించి వచ్చింది. వచ్చేటప్పుడు వూరికే రాలేదు. ఆ తెగకి సంబంధించిన ఆడపిల్లలు తెచ్చేటట్లు గంపెడు సామానూ, తదనంతరం ఎప్పుడో వస్తుంది అనే ఆస్థికి సంబంధించిన సమాచారం గూడా వెంటబెట్టుకొని వచ్చింది. వీటికంటే గూడా మరొకటి ముఖ్యమైనదీ, అక్కడే వదిలేసి రావలసిన అవసరం ఉన్నదీ, వదిలెయ్యకుండా తీసుకొచ్చిందీ, వదిలెయ్యటానికి అవకాశం లేనిదీ మరొకటి తెచ్చింది అది ఆ స్థితిగతుల్లో పుట్టి పెరిగి వచ్చినవాళ్లకు ఉండేవిధంగా స్వతంత్రాభిప్రాయాలు, వాటిని వెలువరించటానికి అవసరమయ్యే విస్సంకోచం. ఇవన్నీ అతనికి త్వరలోనే తెలిసినయ్యి ఆమె తెచ్చింది, తెచ్చినట్లు అతనికి తెలియంది తెలుసుకోటానికి అతను ఎప్పుడూ ప్రయత్నం చెయ్యనిదీ మరొకటి తెచ్చుకుంది. అది భర్త ఆజ్ఞకి లోబడి ఉండాలనే వివేకం, సర్దుకుపోయి పోయి గుట్టుగా కాపరం చేస్తేగాని గౌరవం ఉండదు అనే తెలివితేటలు

ఇన్నిటిలో అతని జీవిత ప్రాంగణంలో ప్రవేశించిన ఆమె ఉన్నన్నాళ్లూ అక్కడే ఉంది. అతని మనః ప్రాంగణంలోకి పోలేక, అక్కడ ఉండలేక సతమతమై అక్కడినించే నిష్క్రమించింది వచ్చినప్పటినించీ తన స్వంత అభిప్రాయాలు అలవాటు చొప్పున విస్సంకోచంగా వ్యక్తం చేసింది. ఇంట్లో ఏ వస్తువు ఎక్కడ ఉంచాలి, ఏ గది దేనికోసం ఉపయోగించాలి అనే వాటి దగ్గర్నించీ. అతని అభిప్రాయాలతో అవి ఎప్పుడూ సరిపోయేవి కావు. కాని అతని ఆజ్ఞ ప్రకారమే, అతని ఇష్టప్రకారమే జరిపేది ఇక వచ్చిన ఇబ్బందల్లా అతని అభిప్రాయాలకి ముందుగానే తన అభిప్రాయాలు వ్యక్తం చేసింది. ఒకవేళ అతను, అవకాశం ఇవ్వక అతని అభిప్రాయాలు ముందే వ్యక్తం చేస్తే తన అభిప్రాయాలు తర్వాతన్నా వ్యక్తం చేసేది.

ఇదే వాళ్లిద్దరి మధ్యా అన్యోన్యత లేకుండా పోవటానికి కారణం. ఇది కారణమని ఆమెకి ఎప్పుడూ గ్రహింపుకి రాలేదు. ఆమె అభిప్రాయాల్ని గురించిన మంచి చెడ్డలు అతను ఎప్పుడూ విచారించలేదు ఎవరి విశ్వాసాలు వాళ్లవి. ఎవరి నమ్మకాలు వాళ్లవి అవి అర్థం చేసుకొని మార్చుకోవటం అవసరం అనే విషయం వాళ్లు ఇద్దరికీ తట్టలేదు అది ఎవరి తప్పో ఎవరూ నిర్దిష్టంగా నిర్ణయం చెయ్యనూ లేరు

అతనికి తన విశ్వాసాలమీద గొప్ప నమ్మకం ఉంది. తన విశ్వాసాలు సరిగ్గా అర్థం చేసుకుని ఏర్పరచుకున్నవే అని అతని నమ్మకం ఈ విషయంలో అతనితో వ్యతిరేకించిన అతని స్నేహితుల్ని గూడా నిస్సంకోచంగా వదిలేశాడు. ప్రస్తుత విషయంలో అతని విశ్వాసం, ఆడదానికి ఆస్థి ఉండేవాళ్లమీద మగవాడికి సంపూర్ణాధికారం ఉండటానికి అవకాశం లేదు అనేది ఆ విషయంలో అతను విన్నవి, చదివినవీ అయిన కథల తప్ప మరే ప్రత్యక్ష ప్రమాణమూ లేదు ఆ అధికారం పూర్తిగా లేకపోతే మగవాడు ఆడదాన్ని వంచలేడు అని నమ్మకం ఇక పోతే ఇక్కడ ఇబ్బంది అల్లా ఆమె చేతికి ఇంతవరకు ఏమీ ఆస్థి రాలేదు ఆ ఆసి ఉన్న స్వతంత్రత ఆమె ఎప్పుడూ చూపనూ లేదు. కాని అతనికి మాత్రం ఆమె మాట్లాడే ప్రతి మాటలోనూ, వ్యక్తపరిచిన ప్రతి అభిప్రాయంలోనూ ఆ స్వతంత్రతే కనిపించేవి ప్రతి క్షణం అతనికి అదే అభిప్రాయం ఉండేది "ఇప్పుడే ఇట్లా ఉన్నది గదా, ఇంకా ముందు ఆ ఆస్థి కాస్త చేతులోకి వస్తే ఇక అప్పుడు పట్టపగ్గాలు ఉంటాయా" అనిపించేది

ప్రతి చిన్న విషయంలోనూ ఆమెచేత తన ఆజ్ఞని పాలింపచెయ్యటం అతనికి ఎంతో ఆనందమూ తృప్తి ఇచ్చినా, ఆమె చూసే ప్రతి చూపూ, ప్రతి మాటా తనని వెక్కిరిస్తున్నట్లుగా ఉండేవి. ఆమె అతని ఆజ్ఞ పాలించినప్పుడల్లా ఆమె చూపులోనూ, మాటల్లోనూ అతనికి ఒకే అర్థం వినబడేది "నువ్వు మొగుడివి నేను పెళ్లాన్ని నువ్వు వాజమ్మవైనా నువ్వు చెప్పింది నేను వినాలిగనుక, నిన్ను నేను ఖర్మంచాలక కట్టుకున్నాను గనుక, నీ గౌరవం దక్కించటానికి నేను సర్దుకుపోవాలి గనుక, నువ్వు చెప్పిందల్లా నేను వింటున్నాను" అన్నట్లు ఉండేది ఆమె ఏదో త్యాగంచేస్తున్నాను అని చెబుతున్నట్లు ఉండేది. అతను నిరంకుశాధికారం చెలాయించాడు. ఆమెతనను చిన్నచూపు చూస్తున్నట్లు ప్రపంచానికంతా అర్థమైందేమోనని ఉలిక్కిపడుతుండేవాడు

ముఖ్యంగా నలుగురు స్నేహితులు కలిసినప్పుడో, వాళ్ళకుటుంబాలతో కలుసుకున్నప్పుడో, లేకపోతే చుట్టాల ఇంటికి వెళ్లినప్పుడో చుట్టాలు వచ్చినప్పుడో అతని భయసందేహాల, ఆజ్ఞ ప్రమాణం ఎక్కువపొయ్యేది.

ఆడదాన్ని గురించి తెలుసుకోవటం, లేక వాళ్ళకి తెలియజెప్పటం అవసరం అనుకొని అసంఖ్యాకమైన, సంస్కారులు, అసంస్కారులు, పసంస్కారులు అయిన మొగుళ్ళలో అతనొకడు ఆ జాతికందరికీలాగే అతనికీ అవే తెలివితేటలు ఉన్నయ్ గనక వాటితోటే పరిష్కరించటానికి ప్రయత్నంచేశాడు. ఆమె దగ్గర ఆస్థిలేదుగనుక, ఇంకా రాలేదుగనుక అది తీసుకొని ఆమెని అణకువలో పెట్టే అవకాశంలేదు. అందుచేత తను సుఖపడాలంటే ఉన్నమార్గాలు రెండే తను లొంగిపోవటమో, లేక ఆమెని త్యజించటమో మగసిరిగల మొగుడు లొంగిపోడు గనుక, లొంగదీసే అవకాశంలేదు గనుక త్యజించేశాడు ఆమెని.

ఒకరోజు నిష్కర్షగా చెప్పాడు మనఇద్దరికీ కుదరదు వెళ్ళిపొమ్మని ఆమె వెళ్ళలేదు. అతను చెప్పిందేమో, అలవాటులేదు గనుక, ఆమె వినిపించుకో లేదు ఆమె వెళ్ళలేదుగనుక వెళ్ళగొట్టాడు వెళ్ళిపోయేదాకా వెళ్ళగొట్టాడు. ఆమె తీసుకొచ్చినవేవీ ఇవ్వకుండా పంపేశాడు, ఆమె తీసుకురాంది ఏదోవచ్చి ఆమె కడుపులో అప్పుడే జీవించటం మొదలుపెట్టిన ఆ పసికాయ ఇవేవీ తెలియవు. వాడంటే వాళ్ళ నాన్నకేమీ జాలీ, ప్రేమా, అభిమానము లేవు,వాడూ వాళ్ళమ్మతో మౌనంగా వెళ్ళిపోయాడు.

చెబితే వినిపించుకోని మొగుడు దగ్గర్నించి, రచ్చకెక్కటం ఇష్టంలేని ఆత్మాభిమానంతోటీ, చెప్పకుండానే మొగుడికి ఎప్పుడో ఒకప్పుడు అర్థమౌతుంది అప్పుడు మళ్ళీపున: ప్రవేశించవచ్చు అనే విశ్వాసంతోటీ, పుట్టుకతో వచ్చిన నిస్సహాయతతోటీ, చీకటిపోయిన తరువాత వెలుగురాక పోతుందీ అనే నమ్మకంతోటీ, నలుగురికీ తెలిస్తే హైన్యం ఎక్కువ అనే, వివేకం తోటీ ఉపయోగంలేని ధైన్యంతోటీ, లోపలి అంకురంకాయువైతే వాడివల్లనైనా సమన్వయం కుదురుతుంది అనే ఆశతోటీ అతని జీవితంలోంచి నిష్క్రమించింది. మరెవ్వరి జీవితంలోకీ ప్రవేశించలేదు మరెవ్వరికీ తనజీవితంలో ప్రవేశం యివ్వనూ లేదు ఆమెగురించి యీ కొంచెం చెబుతే చాలు

మోహనరావు ఇంకా ఆలోచిస్తున్నాడు, శాంతని, గురించి ఆమె తనకి ఇచ్చిన దేమైనా ఉందేమోనని వెతుక్కుంటూ. అతనికి ఒక్క విషయం గుర్తుకి వచ్చింది. తమ అభిప్రాయాలలో నిమిత్తంలేనప్పుడూ, ఆమె అందంలో తనను తాను మరచిపోయినప్పుడూ, ఆ మరచిపోయినప్పుడు ఆమె నవ్విన నవ్వులో తాను కరిగిపోయినప్పుడూ శాంతతో ఆ క్షణాలు స్వర్గం. కాని అల్లాంటి అవకాశాలు చాలాస్వల్పం. బొగాకాసే ఎండలో, చెమ్మలాగా అతనితాపంలో ఆ మధురిమల అనుభవం ఎప్పుడూ త్వరగానే ఎండిపోయేది

అతని ఆలోచనలకు అంతరాయం కలిగింది

మరెవరో తమలాంటి పండగలేనివాడే సుడిగాలి దూసుకువచ్చినట్లు లోపలికి వచ్చాడు విసురుగా, పెద్దశబ్దంచేసే చెప్పులతోటే వస్తూనే చలవ గొడుగు తీసి చేతులో పట్టుకుంటూ, ఆశ్చర్యం ప్రకటిస్తూ అన్నాడు

"ఏమండీ బండి అందలేదా ? ఇక్కడే దిగబడిపోయారా"

మిగతా యిద్దరూగూడా ఆతనివేపు చూశారు. శాంత ముఖం కొంచెం ప్రక్కకితిప్పి నవ్వుతూ అన్నది

"అవునండి కొంచెంలో తప్పిపోయింది"

"అయితే చాలా అదృష్టమేనన్నమాట పండగపూట" అన్నాడు.

శాంత యీసారి నిస్సంకోచంగా నవ్వింది. అన్నది "ఎవరికీ, మీకా నాకా"

"మీ సంగతి నాకెలా తెలుస్తుంది నా సంగతే నేను చెప్తూ ఉంటే" అన్నాడు

మోహనరావులో శాంత నవ్విన చిరునవ్వులో మళ్ళీ కొంచెం కలవరం బయలుదేరింది ఆ పల్లెటూరి అమ్మాయిగ్గాస్కాలర్షిప్లో నించి, శాండో బనీను విడిచిపెట్టిన ఆగంతుకుడి సౌష్టవాన్ని చూస్తున్నది మోహనరావుని వదిలిపెటి, మోహనరావుకి ఆ సంగతిగూడా అర్థమైంది.

శాంత తనకి అదృష్టమో, దురదృష్టమో చెప్పనూలేదు అతనికి ఏం అదృష్టమో ప్రశ్నించనూలేదు. కాని అడిగింది "నిన్నగూడా ఏమీ అవలేదే, ఇంతహుషారుగా బయలుదేరారేం ఇంటికా"

ఈ మాట అంటున్నప్పుడు, అతని ఇంటిదగ్గర్నుంచి ఏమైనా దుస్సంఘటన గురించి వార్తవచ్చి వెళ్తున్నాడేమోననే అర్థం స్ఫురించేట్టుంది

అతనికదేమీ అర్థమైనట్లులేదు "బెజవాడ" అన్నాడు మామూలుగానే.

"ఏం ఏందుకూ ?" అన్నది తను మామూలుగా తీసుకునే చనువుతోటీ

మోహనరావు ఆ చనువు చూసి కుర్చీలోనుంచి విసుగ్గా కదిలాడు

ఆగంతుకుడు ఆమెకి ప్రక్కనే పడేసిఉన్న బెడ్డింగును గోడకి దగ్గరగా లాగి కూర్చున్నాడు దానిమీద గోడకి చేరగిలపడుతూ శాంత అతన్ని కూర్చోమనా లేదు కూర్చుంటే ఏమీ అననూ లేదు మోహనరావు మాత్రం గుడ్లు మిటకరించి చూశాడు ఆగంతుకుడు అతనివైపు చూడలేదు ఇంకో అమ్మాయి ఎటు చూస్తున్నదో అనే విషయం మిగతావాళ్లు ఎవరికీ పట్టలేదు

ఆగంతుకుడు తాపీగా కూర్చుంటూ అన్నాడు "నిజం చెప్పమంటారా? లేక ఏదో ఒక కథ అల్లి చెప్పమంటారా"

"ఏది చెప్పాలని తోస్తే అదే చెప్పండి" అన్నది శాంత మొదట ఉన్న కుతూహలం కొంత తగ్గినట్లు

"సరే చెప్తాను ఏది చెప్పాలనుకున్నానో చెప్తానంటే చెప్తాను" అన్నాడు

"మీరు చెప్పే మాటలు ఏవీ అనుకోవటం కష్టమే అయినా ప్రయత్నిస్తాను చెప్పండి" అన్నది ఏదో కొంత కాలం గడవటానికి అడిగినట్లుగా ఉంది

"మీరు గూడా వూళ్లో లేరా ? ప్రొద్దుటినుంచి ఏమీ తోచలేదు ఇవ్వాళ ప్రొద్దున్నే సత్యనారాయణగారు వచ్చి భోజనానికి పిలిచారు నాకు వెళ్లాలని లేదు అందుచేత వచ్చేశాను"

ఈమాటు శాంత ఆశ్చర్యం ప్రకటించింది "ఏం ఎందుకు ఇష్టంలేదు" వెంటనే గుర్తువచ్చి అడిగినట్లు అడిగింది

"ఇంతకీ భోజనం చేశారా ఎక్కడన్నా, లేకపోతే ఈ కారియర్లో "

అతను ఆమె మాట పూర్తికాకుండానే అయిందన్నట్లు తల తిప్పుతూ అన్నాడు "నేను ఆ ఉచ్చులో పడదల్చుకోలేదు" అని తల దించి మళ్లీ ఒకసారి పైకెత్తాడు

ఆమె ఇనుమడించే ఆశ్చర్యం ప్రకటిస్తూ అన్నది "ఏం ఉచ్చు"

"మీరేమీ తెలియనట్లు అడుగుతారు" అన్నాడు అట్లాంటి తెలిసీ తెలియనట్లే వేసిన ప్రశ్నలకి సమాధానం లేనట్లుగా.

"అబ్బే నాకేమీ తెలియదు నిజంగా నాకేమీ తెలియదు" అంది

"అయితే ఏమీలేదు" అన్నాడు ఆ విషయం పూర్తి అయినట్లుగా

శాంతకి ఆ విషయం అంతటితో ఆగిపోవటం ఇష్టంలేనట్లు ఉంది. అన్నది "సరోజ మిమ్మల్ని నిజంగా ప్రేమిస్తున్నది."

దారిలోకి వస్తున్నావ్ అన్నట్లు చూస్తూ ఆగంతుకుడు అన్నాడు "ఏం అబద్ధంగా కూడా ప్రేమిస్తారా ?" అన్నాడు అమాయకుడిలాగా, అప్పుడే ప్రేమతో మొదటిసారి పడబోతోన్న నూతనుడిలాగా

"ఏం ఎందుకు ప్రేమించరు. అబద్ధపు ప్రేమగూడా ప్రేమిస్తారు అది ప్రేమ నటన అంటారు" అదే నిజమని మోసపోతూ ఉంటారు గూడా" అన్నది

అబద్ధపు ప్రేమని గురించి అతనికి అంతగా ఇష్టంలేనట్లుంది "పోనీ లెండి ఆ విషయం ఏది అబద్ధపు ప్రేమో, ఏది నిజమైన ప్రేమో తెలుసుకోవటానికి నాకు ఉత్సాహము లేదు అవసరమూ లేదు" అన్నాడు

"ఏం ఎందుకులేదూ మీ చుట్టూ జరిగే విషయాల్ని గురించి తెలుసుకోవటంలో ఉత్సాహం లేకపోతే మానె, అవసరమైనా లేదా" అన్నది తన అనుభవాల్ని ఏవో క్రోడీకరించి చెప్తున్నట్లు

మోహనరావులో ఇప్పుడు కొంత ఉత్సుకత వచ్చింది. ఆగంతుకుడిమీద కోపం అంతగా ఉన్నట్లు లేదు. ఆ అమ్మాయి వాళ్ళ మాట్లాడుకునే మాటల్లో అర్థం ఏమిటో తెలుసుకోవటం కంటె వాళ్ల చూపుల్లో అందరికీ తెలిసే అర్థాలు ఏమైనా ఉన్నాయేమోనని ప్రయత్నిస్తున్నది.

ఆగంతుకుడు అన్నాడు "అవసరమో కాదో నే నెప్పుడూ ఆలోచించ లేదు కాని అపాయంలోనో, ఉచ్చులోనో పడుతున్నా ననుకున్నప్పుడు మాత్రం ఆ ప్రమాదాన్ని గురించి తప్పుకొని దూరంగా పోవటానికి ప్రయత్నిస్తూ ఉంటాను"

"ఇప్పుడేం అంత అపాయం వచ్చింది. ఏ ఉచ్చులో పడుతున్నారు."

ఆగంతకుడు నిర్మొగమాటంగా మాట్లాడాడు. "అక్కడే నాకు కోపం వస్తుంది ఇప్పటిదాకా అన్నీ తెలిసినట్లు మాట్లాడారు. ఇక్కడికి వచ్చే టప్పటికి ఏమీ తెలియనట్లు మాట్లాడుతారు" అన్నాడు.

"సరోజిని మిమ్మల్ని ప్రేమించటం అపాయమా, ఉచ్చు పన్నటమా" ఈమాటు శాంత తన జాతి వంతటినీ వెనక వేసుకొచ్చింది.

"లేకపోవచ్చుగాని, నా యిష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా నన్ను శాశ్వతంగా బంధించాలని చూడటం ఉచ్చు పన్నటం కాదూ. జాగ్రత్తగా ఉండకపోతే అపాయంకాదూ."

అవునో కాదో ఆమె చెప్పలేదు. "భోజనానికి పోవడంవల్ల ఉచ్చులో పడిపోతారా. ఒంటరిగా ఉన్నారు. తెలిసినవారు పండగ గదా అని మీకు భోజనంపెట్టి తృప్తి ఇచ్చి సంతోషిద్దా మనుకుంటే దాన్ని ఎంతదూరం లాగారూ. నేను వూళ్లో ఉంటే నేను పిలిచేదాన్నే అనుకోండి ఇట్లాగే అను కొని పారిపోయేవారా" అన్నది ఉద్రేకంగా.

వాదనకోసమే అన్నా యీ మాటలు వినడంతోటే మోహనరావుకి, ఆగంతుకుడు శాంతకు దగ్గరగా కూర్చొని ఉండటం గుర్తుకు వచ్చింది. భోజనం సంగతి వింటే ఆకలి గుర్తుకి రావలసింది పోయి కోపమే వచ్చింది.

ఆగంతుకుడు శాంత మొఖంలోకి నిజంగానే అంటున్నదా అన్నట్లు చూశాడు.

ఉద్వేగంగా, సంతోషంతో అన్నాడు "ఊహు తప్పకుండా వస్తాను సంతోషంగా వస్తాను."

శాంత యీసారి బిగ్గరగా నవ్వింది అతను ఉలిక్కిపడ్డాడు మోహన రావు చాలా చిరాకు పడ్డాడు. శాంత ఏమిటీ యిల్లా మారింది అనుకు న్నాడు. పరాయి మగాడికి ఇంత దగ్గరగా కూర్చొని అంత విచ్చలవిడిగా మాట్లాడుతున్నది అతనికి వెంటనే తట్టింది. ఇప్పుడు తను పరాయిమగాడు. తనకు శాంత దూరంగా కూర్చుంది ఆగంతుకుడి దగ్గరగా కూర్చుంది

అతను ఆకలి గుర్తు తెచ్చుకుని బైటికి పోదామనుకున్నాడు, వాడు భోజనం తెస్తున్నాడేమో చూద్దా మనుకుని కాని లేవ బుద్ధికాలేదు. శాంత ఇంకా ఎట్లా మారిందో తెలుసుకోవా లనిపించింది అయినా తన కెందుకూ శాంత తనకు ఏమీ కాదుగా ! ఈమాటే వచ్చిన దగ్గర్నించి అనుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. అతను లేవలేదు. వాళ్ల సంభాషణ సాగుతూనే ఉంది.

"ఏం నా విషయంలో ఏమీ అనుకోరా ? ఉచ్చు పన్నాననీ, అపాయమనీ" అంటున్నది శాంత.

అతను వెంటనే ఏమీ సమాధానం చెప్పలేదు సమాధానం కోసం వెతుకుతున్నట్లు ఉంది వెతికి ఆ సమాధానం ఆమెకు ఏదో రమ్యమైన పరిభాషలో చెప్పటానికి ప్రయత్నిస్తున్న ట్లుంది.

శాంత అతని సమాధానం కోసం ఎదురుచూస్తున్నట్లు కనబడలేదు సమాధానం చెప్పటం కోసం అతను చేసే ప్రయత్నం గమనించనూ లేదు.

మోహనరావు అతని మనస్సులో ఉన్న మాటలు చదవటానికి ప్రయ త్నిస్తున్నాడు.

ఆమె నవ్వి అన్నది "సరోజిని అందమైనది. మిమ్మల్ని ప్రేమిస్తున్నది. మిమ్మల్ని పెళ్లి చేసుకుంటే సంతోషిస్తుంది. మిమ్మల్ని సుఖపెట్టి తను సుఖ పడదా మనుకుంటున్నది"

అతను అన్నాడు "సరోజిని సంతోషించవచ్చుగాని, సరోజినిని పెళ్లి చేసుకొని నేను సంతోషించవద్దూ." ఈసారి ఆమె అనుకోనంత ఆశ్చర్యపడింది. మళ్లీ అన్నది.

"ఓహో అదా సంగతి సాధారణంగా ప్రేమికులు ఉభయుల మధ్య సమానమైన ప్రేమ ఉండటం కొంచెం అరుదు కాస్త ఒక భాగం ప్రేమ ఎక్కువ ఉన్నవాళ్ళ రెండోవారికి ఆ సంగతి ముందుగా చెప్తారు. వాళ్ళ పెళ్లి చేసుకుంటే ప్రేమ ముందుగా బహిర్గతం చెయ్యనివారు, చేసినవారి కోసం కొంత త్యాగం చేసినట్లు కనిపిస్తారు. అందుచేత మొదటివారు రెండవ వారిని ఎప్పుడూ సంతోషపెడ్దామని ప్రయత్నం చెయ్యటం జరుగుతూ ఉంటుంది నీవు ప్రేమించినవారి కంటె నిన్ను ప్రేమించినవారిని పెళ్లి చేసుకుంటే సుఖపడ్తావు అన్నారుట ఎక్కడో ప్రేమసూత్రాలలో అది నిజమేకదూ. మీరు సరోజినిని పెళ్లి చేసుకుంటే ఆమెకోసం కొంత త్యాగం చేసినట్లు అనుకుంటారు ఆ విషయం సరోజిని తెలుసుకునేట్లు చేస్తారు. దానితో సరోజిని జీవితాంతం మిమ్మల్ని సంతోషపరచటానికి ప్రయత్నిస్తూ మీ విశ్వాసాన్ని పొందటానికే ప్రయత్నిస్తుంది దానివల్ల మీకు సుఖం కదా" అని ఆపింది గుక్క త్రిప్పుకోవటం కోసం అన్నట్లుగా, ఇంకా చెప్పవలసింది ఉన్నట్లుగా.

కాని అతను చెప్పనివ్వలేదు. "జీవితంలో ఒక్క సుఖమే కాదుగా ఆనం దమూ, తృప్తీ గూడా కావాలిగా ముఖ్యంగా ఇందాక మీరు చెప్పినట్లు నిన్ను ప్రేమించినవాడికంటె నువ్వు ప్రేమించినవానిని పెళ్లి చేసుకుంటే కొంచెం ఇబ్బందిపడ్డా తృప్తీ, ఆనందమూ పొందుతావు అని గూడా లేదూ ప్రేమ సూత్రాల్లో" అన్నాడు.

అప్పటికి ఆమెకి బోధపడింది పూర్తిగా. మోహనరావు అతను అన్న మాటల్లో అర్థంకోసం వెతికాడు. విపరీతార్థమే సులువుగా అర్థమైంది. అతనికి ఏదో సందేహం పొడసూపినట్లుంది. వెంటనే అసూయ కాలు పెట్టింది, అక్కడ.

శాంతకి ఆగంతుకుడి, సరోజినీ ప్రేమకలాపం గురించి కొంత తెలిసినా, ఇంత తెలియదు. ఆమెకు తెలిసిన వివరాలకూ, అతను చెబుదామని సూచి స్తున్నవాటికీ వ్యత్యాసం ఉంది. స్త్రీ సహజమైన కోర్కెతో, ఏది అసం పూర్తిగా భావాల్లోనే ఉందో దాన్ని పూర్తిగా విందామని కోరుకుంది.

"మరి మీరు సరోజిని ..... వెంటనే మాట మార్చి ప్రేమిస్తున్నా రను కుంటున్నారంతా" అన్నది.

ఆమె ఏమి అనబోయి, అనలేదో అతనికి అర్థమైంది. అతడు అవ మానం పొందినట్లు అనుకున్నాడు. ఇన్నాళ్లనించీ అక్కడా అక్కడా ఏమి టనుకుంటున్నారో అతనికి తెలియకపోలేదు. కాని అతని ఎదుట ఎవరూ అనరు. ఏదో అనుకునే ఎవరెవరోమీదా, అందరిమీదా అతనికి అంతులేని కసిగా ఉంది. తన ఎదుట ఎవరన్నా అంటే అతని మనస్సులో ఉన్న కోపమంతా క్రక్కివేద్దామని ఉంది. ఇవ్వాళ శాంత అనకపోయినా, అన్నది. అతను ఏం

కక్కుదా మనుకున్నాడో ఏమిటో కాని క్రక్కినదాంట్లో మాత్రం మరొకటి ఏదో ఉంది.

అతను ఆవేశంగా అన్నాడు: "అయితే మీ విషయం ప్రకాశరావు విషయం గూడా అంతే అనుకోవాలా" అనేశాడు అనేసి తన మనస్సులో ఉన్న దంతా క్రక్కినంత తేలికపడ్డాడు. పైత్యరోగి అయితే కాని క్రక్కడు అలా క్రక్కితేగాని పైత్యం తిరగదు తిరిగితేకాని క్రక్కింది ఏమిటో తెలియదు.

అతని యీ ఆఘాతంతో ఉలిక్కిపడి ఎగిరిపడింది శాంత ఆమె గిర్రున మోహనరావువైపు చూసింది అతను చూస్తున్నాడో లేదో మాత్రం ఆమెకి అర్థంకాలేదు.

ఆ మాటలు అక్కడ ఉన్నవాళ్లందరికీ వినబడ్డయ్ ఉద్రేకంతో మోహనరావు నరాలన్నీ ఒక్కసారి గుంజుకున్నయ్ అతని నెత్తురంతా కళ్ల ల్లోకి వచ్చేసింది అప్రయత్నంగా వ్రేళ్లు ముడుచుకున్నయ్ ఆ మాటలు వినీ వినటంతోటే వెన్నుపూసలోనించి ఏదో పైకి చరాచరా ప్రాకింది మోహనరావు కుర్చీలో పడుకున్నవాడల్లా లేవబోతున్నాడు

ఇంకో అమ్మాయికి ఇదేమీ పూర్తిగా అర్థమైనట్లు లేదు ఆమెక అర్థమైందల్లా ఆ మగవాళ్లిద్దరూ గూడా తనవేపు అసలు చూడటంలేదు

ఆగంతుకుడి అఘాతంవల్ల పొందిన ఉద్రేకం ఎవరిలోనూ ఇంకా రూపం పూర్తిగా పొందకముందే మరొక రెవరో లోపలి కొచ్చారు. వస్తూనే ఇంకో అమ్మాయిని ఉద్దేశిస్తూ అన్నాడు "పదమ్మాయ్ పద బండి తోలు కొచ్చాను" అతను ఆపకుండా ఇంకా అన్నాడు "మొన్ననే వస్తావేమోనని మొన్ననే బండి తోలుకొచ్చా నువ్వు రాకపోవడంతో తిరిగి పోయా ఆ దొర పండక్కి రాకపోతే పోయాడు, నిన్నయినా అంపగూడదా అనుకున్నాం ఇవ్వాళ తిరపతయ్య వచ్చి నీ కబురు చెబితే అంతా ఆశ్చర్యపడ్డారు ఏం ఇంటిదగ్గర మాటామాటా అనుకొని రాలేదుకదా" అన్నాడు తాత

ఈ అమ్మాయికి సిగ్గంటూ ఉందా అనేట్లు వాళ్లవైపు చూసిన ఆ అమ్మాయి సిగ్గంతా తన దగ్గరే ఉన్నట్లు సిగ్గుపడిపోయింది ఆ అమ్మాయి ఎవరివైపూ తిరిగి చూడలేదు ఎవరూ వాళ్ల దోరణి పట్టించుకునేట్లు గూడా లేదు ఆ అమ్మాయి సమాధానంగా వెంటనే అంది "లేదు తాతా, లేదు ఆయనే వచ్చి బండి ఎక్కించారు పండగ సగం అక్కడా, సగం ఇక్కడా ఉండాలంట"

తాత అన్నాడు "ఏమిటోనమ్మా యీ పట్టుదలలు నలుగురూ ఏమైనా అనుకుంటారనేదైనా లేదు పెద్దవాళ్ల మాటలంటే అసలే ఖాతరులేదు సరేలే పద పోదాం కాస్త ప్రొద్దు ఉండగానే కొంప చేరుదాం"

తాత యదాలాభంగా ఆగంతకుడి ఎదురుగా ఉన్న మరచెంబువేపు చూసి, "బాబూ కాసిని మంచినీళ్లు ఉంటే పోస్తారూ" అన్నాడు

ఆగంతుకుడికి ఇందాకే పైత్యం తగ్గింగి తను క్రక్కుదామనుకున్న దేమిటో, క్రక్కిం దేమిటో బోధపడింది క్రక్కుదామనుకున్న బాధ కాకుండా అనుకోని నిర్దాక్షిణ్యాఘాతం వచ్చింది అతను అది ఉద్దేశించలేదు ఆ మర్మా ఘాతం ఆమెకు ఎంత లోతుగా తగిలిందో అనే విషయాన్ని గురించి ఆలో చించలేక పోతున్నాడు అతను చేసిన అవమానం అర్థమైంది అప్రయత్నంగా మరచెంబు మూత తీసిచూసి, అందులో నీళ్లు లేకపోవడంతో నీళ్లు తీసు కొస్తానని గాలిలో గొణిగి, ఆమె యెదట ఉండి ముఖం చూపెట్టలేక బైటికి జారుకున్నాడు.

తన ఉద్రేకమంతనీ సాదిని పట్టుకుని, తన శాంతమీద చలాయించ టానికి అధికారం ఏమీ లేదని తెలిసి, ఆ ఆవేశం భరించలేక దాంట్లోనించి బైటికి దూకి తాత వచ్చినప్పటినించీ వాళ్లవైపే ఆలోచించటానికి ప్రయో త్నిస్తున్నాడు మోహనరావు

అతనికి అర్థమైంది ఇంకో అమ్మాయికి గూడా బహిర్గతం చెయ్యలేని గుప్తవేదన ఉన్నది. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికీ అట్లాంటి వేదనే ఉన్నది. లేకపోతే వూరూ కాడూ కాని ఆ చోటికి ఎందుకు చేరుతారు జీవితం రెండో భాగంలో ఉన్న తాతకి గూడా పండగరోజు హాయిగా యింటిపట్టున ఉండ కుండా ఇంతదూరంపడి రావడం కష్టంగానే ఉంది ఆ విషయం గూడ అర్థ మైంది

తాత మంచినీళ్లు లేకపోయినా ఫరవాలేదులే అన్నట్లు చూసి ఇంకా అమ్మాయివైపు తిరిగి "లే అమ్మాయ్ పెట్టె తీసుకెళ్లి లోపల పెట్టాను ఎద్దులు నించొని ఉన్నయ్" అన్నాడు అమ్మాయి లేవలేదు కూర్చునే అంది "కాసేపు బండి ఇడుచుకోరాదు తాతా, కాసేపాగి పోదాం"

కాని మోహనరావుకి అర్థమైంది ఇంకో అమ్మాయికి అక్కడినించి వెళ్లటం ఇష్టం లేనట్లు జీవితంలో ఎవరి ఇబ్బంది వాళ్లది బొత్తిగా తృప్తీ, సుఖమూ లేనివాళ్లు, ఏ రైలులోనో, కారులోనో ఆ తాత్కాలిక తృప్తి, ఆనందం పొందుతూ ఆ కారో, రైలో అట్లాగే పోతూ ఉండకూడదూ అనుకుంటున్నారు ఆ తృప్తినీ, ఆనందాన్నీ ఇచ్చే ఆ వ్యక్తి తనతోగూడా తన గమ్యస్థానం వరకూ రాకూడదూ అనుకుంటారు ఆ కారో, రైలో శాశ్వతంగా అక్కడే ఆగిపోగూడదూ లనుకుంటారు ఒక్కొక్కప్పుడు ఆ భావం వ్యక్తం అవుతుంటుంది గూడా. వాళ్లకు ఆ తాత్కాలిక ఆనందం పొందటానికి పడే తాపత్రయంలో బైటికి కనిపించే తెగువరితనం, ఎబ్బెట్టూ కూడా అర్థంకాదు.

ఎవరి తొందర వాళ్లది తాత అన్నాడు "సరేలే, సరేలే. ఎటూ కాకుండా యీ అడవిలోపడి ఉండటమెందుకూ యీ పండగపూట" అన్నాడు. ఎవరి చింత వాళ్లది దాంతో చుట్టుపట్ల పరిసరాలు, సభ్యతాసభ్యతలూ గూడా ఒక్కొక్కప్పుడు గమనించం అది పూర్వం అయితే ఎక్కువ గమనించే వాళ్లేమోగాని యీ రోజుల్లో అయితే నలుగురు చుట్టూ ఉన్నప్పుడు మాట్లాడే మాటల్లో ఉండవలసిన సభ్యతకూ అసభ్యతకూ ఉన్న గోడ చాలా పలచబడి పోయింది బాగా నాగరికత వృద్ధిపొందిన దేశాల్లో చుట్టూ ప్రపంచమే లేనట్లు, ఉన్నా సభ్యతకు ఏమీ లోపం లేనట్లు ముద్దులు గూడా పెట్టు కుంటారు మనం యిప్పుడే నాగరికత అభివృద్ధి చెందిస్తున్నాం గనుక, అది శిఖరస్థాయికి రాలేదు. రైళ్లలో, కార్లలో ప్రేమకలాపాలనీ, దాని విజయా లను గురించీ మాట్లాడుకుంటున్నాం అవసరమైతే ఒకర్ని ఒకరు ఆడా మగా భేదంలేకుండా అవమానించుకుంటున్నాం. అవి పూర్వం తప్పేమోగాని ఇప్పుడు తప్పో ఒప్పో విమర్శించటం అవసరం లేనంతగా మామూలు అయి పోయింది

ఇంకో అమ్మాయి పరిస్థితిలో దాదాపు అట్లాగే ఉంది. వెళ్లేచోట వచ్చిన చోటుకు సంబంధించిన రకరకాల ప్రశ్నలు వేసి విసిగిస్తారు వచ్చిన చోటునుంచి చెప్పతగ్గ విశేషాలు ఏమీ లేవు తన్ను పంపించిన వ్యక్తి, తన ఎదుట ఉన్న వ్యక్తుల కంటె అందమైనవాడూ, నాగరీకుడూ కాదు వెళ్లే చోట కనీసం యీపాటి క్షణికానందం అనుభవించటానికి గూడా లేదు అందుచేతనే మరికొన్ని క్షణాలు ఆ తృప్తినీ, ఆనందాన్నీ అనుభవించటానికి ప్రయత్నం చేసింది కాని ప్రయోజనం లేదు

లేచి వెళ్లేటప్పుడు అందమైన ఆగంతుకుడు అంతకుముందే వెళ్లి పోవడంతో, మోహనరావువైపే మళ్లీ చూసింది అతని దృష్టిని ఆకర్షించా లని శాంతవేపుగా తిరిగి చెప్పింది "వెళ్లివస్తానండీ" అని శాంత అదేమీ వినిపించుకున్నట్లులేదు ఆ అమ్మాయి వినిపించుకుంటాడు అని అనుకున్న మోహనరావు ఆ అమ్మాయివేపు చూశాడు ఆ అమ్మాయి గూడా సంతృప్తికి తిరిగిచూస్తూ పోయి తలుపు కొట్టుకొని తట్టుకొని అసంతృప్తిలోకి నిష్క్రమించింది.

తనకి ప్రస్తుతం ఏమీ సంబంధంలేని, పూర్తిగా లేకుండాపోని శాంత విషయమై హృదయంలో కుమ్ముతున్న వేదనతోటీ, జుగుప్స, ఆవేశాలతోటీ మోహనరావు సతమతమవుతున్నాడు. ఇందాకటినించీ తనకేమీ సంబంధం లేనట్లు ఆ భావాల భారంలోనించి నిర్లిప్తతలోకి దూకుతున్నాడు కాని అక్కడ ఆట్టేసేపు ఉండలేకపోతున్నాడు సంబంధం లేకపోవటానికి వీలులేదనేట్లుగా ముప్పిరిగొన్న ఆ భావాలు అతను ప్రయత్నంచేసి దూకిన నిర్లిప్తతలోనించి మళ్లీ లాక్కొని తమ మధ్య పడేసుకుంటున్నయ్

ఏకాంతం వస్తున్నదంటే అతనికి ఏమిటో భయంగా ఉంది ఆగంతుకుడైనా వచ్చేయకూడదూ అనుకున్నాడు తను లేచి బైటికి వెళ్దామనుకున్నాడు. అతనికి ఇప్పుడు ఆకలి లేదు ఆకలిగా ఉన్నదేమో తెలియడంలేదు తెలిసేట్లుగా లేదు. నీరసంగా ఉంది కుర్చీలోనించి లేవలేకపోతున్నాడు. శాంతవేపు మళ్లీ ఒకసారి చూశాడు ఆగంతకుడితో మాట్లాడటానికి కొంచెం ప్రక్కగా తిరిగి కూర్చున్న శాంత ఇంకా అట్లాగే కూర్చొని ఉంది రాయిలాగా ఇంతకు ముందు ఆగంతుకుడు కూర్చున్న ఆ బెడ్డింగుమీద ఇప్పుడు ఎవరో కూర్చొని ఉన్నారు తనెప్పుడూ చూడనివాడు, తనకి రూపరహితుడూ అయిన ప్రకాశరావు అక్కడ బైఠాయించి ఉన్నాడు శాంత అతనికి దగ్గరగా కూర్చుని ఉంది మోహనరావు ఆవేశంతో, ఉద్రేకంతో ఉడికిపోతున్నాడు అతనికి స్పష్టంగా కనిపిస్తున్న ప్రకాశరావు ఆమె కళ్లలో చదువుతున్నాడు ఆమె చిరునవ్వుల్లో విరిగిపోయే భావాల్ని అతికిస్తున్నాడు మోహనరావు చేతి వ్రేళ్ళు మళ్లీ ముడుచుకున్నయ్ కుర్చీలోనించి లేచే ప్రయత్నం చేశాడు చీ అనుకున్నాడు. అక్కడినించి, వాళ్ల దగ్గర్నించి దూరంగా వెళ్లటమో ప్రకాశరావుని చీల్చి నెత్తురు త్రాగటమో చేద్దామనుకున్నాడు. మళ్లీ నీరసంగా పడి ఉన్న శరీరాన్ని కదపటానికి ప్రయత్నం చేశాడు.

అతను ప్రయత్నంచేయ నక్కరలేకుండా పోయింది మరెవరో లోపలికి వచ్చారు తను వస్తానని చెప్పినట్లు భోజనంతో రాక వట్టి చేతులతోనే వచ్చాడు సిగ్నలరు గుమ్మందగ్గర నించునే ఏదో చెప్పుపోతున్నాడు మోహనరావు అతని ఖాళీ చేతులవైపు చూశాడు. అతను చెప్పేదేదో వినటానికి ప్రయత్నం చేశాడు. అతను చెప్పినదాంట్లో మోహనరావుకి అర్థమైందీ, విన్నదీ గూడా కొంచమే వాడు రెండు రూపాయల నోటు తీసుకొని వెళ్తూ ఉండగా తనకోసమే స్టేషను మాష్టరుగారు ఎదురు వస్తున్నారట వాళ్ల మనవడికి చిన్నబిడ్డ నొప్పి వచ్చిందట పరిగెత్తుకుంటూ ఆఫీసుకి వెళ్లవలసి వచ్చిందట మందుకోసం ఆ తొందరలో తన విషయం మాష్టరుగారికి చెప్పడం మరచిపోయాడట బిడ్డ ప్రాణంమీదికి వచ్చిందికదూ లని రెండుసార్లు చెప్పాడు. మాష్టరుగారు తనని భోజనానికి తీసుకురమ్మన్నారట వచ్చిన తర్వాత చెబితే ఇంటిదగ్గర చికాకుగా ఉన్నా ఆయనే బయలుదేరబోయాడుట కాని తనే వద్దని, తను తీసుక వస్తానని చెప్పి వచ్చాడుట.

మోహనరావు అడగలేదు. శాంత అడిగింది, 'కుర్రాడికి ఇప్పుడు ఎట్లా ఉన్నది తాతా'' అని

''కాస్త ఫరవాలేదమ్మా తేరుకున్నాడు కఫం కరిగింది నిద్రపోతున్నాడు'' అన్నాడు

వాడు రెండు రూపాయల నోటు కుర్చీ చేతిమీద పెడుతూ అన్నాడు ''పదండి బాబూ మీకోసం కాచుకొని ఉన్నారు ఇప్పటికే చాలా ప్రొద్దు తిరిగింది ''

''నాకు అఖర్లేదోయ్ నువ్వెళ్లి చెప్పు. వాళ్లు కాచుకొని ఉంటారేమో'' అన్నాడు

''అదేమిటి బాబూ అట్లాగంటారు ప్రొద్దుటినించీ ఏమీ తినలేదన్నారు గూడా. బాగా డీలా పడిపోయాడు. పదండి బాబూ పోదాం'' అన్నాడు.

వాడు ఏదో మరచిపోయినట్లు చెప్పాడు అతనిని ఎట్లాగైనా తీసుకెళ్లాలని ''అబ్బే మీరేమీ మొఖమాట పడఖర్లేదు బాబూ వాళ్లంతా చాలా కలుపుగోలు మనుషులు ''

మోహనరావు శాంత కూర్చున్నవైపే చూశాడు మళ్లీ ఒకసారి అజ్ఞాతుడూ, అపరిచితుడూ అయిన ప్రకాశరావు ఇంకా అక్కడే కూర్చుని ఉన్నాడు. మోహనరావు ఉద్రేకంతో కదలిపోయాడు శాంత అతనివైపే చూస్తున్నదేమో తలకాయ దించుకున్నది అతని కళ్లు కలిసినప్పుడు

వాడు మళ్లీ అన్నాడు ''లేవండి బాబూ పోదాం''

మోహనరావు కళ్లు జేవురించినయ్ ''నువ్వు వెళ్లవోయ్ నేను రాను'' అన్నాడు

''అదేమిటి బాబూ.. '' అని వాడింకేదో అనబోయాడు చీల్చి వేసేటట్లు చూసిన చూపుతో అతని మాటలు బైటికి వచ్చే ప్రయత్నమే చెయ్యలేదు

వాడికి అర్థంకాలేదు తనది పూర్తిగా కాని ఇంత చిన్న తప్పుకు ఆబాబు ఎందు కంత కోపగించుకుంటున్నారో శాంతవేపు తిరిగి ''చూడండమ్మా '' అని ఏదో చెబుదామని మొదలుపెట్టాడు

శాంత లతనివేపు వెళ్లిపొమ్మన్నట్లు సంజ్ఞ చేసింది అప్పటికే ఆమె చేతులు ఆమె ముందున్నటిఫిను క్యారియరు ఊడదీయటంమీద తొందరలో ఉన్నయ్ జబ్బుతో బాధపడే స్టేషను మాష్టరుగారు జాలిగా చూచిన చూపుతోటీ, తను వడిగా పరుగెత్తి మందు తీసుకురావటంవల్ల కలిగిన నీరసంతోటీ, బాబుకోసం చూసి కలిగిన బాధతోటీ, కలగాపులంగా ఉన్న సిగ్నలరు తనకి అర్థమైందన్నట్లు తృప్తిగా నవ్వి బైటకి వెళ్లాడు వాడు చాలా దేశాలు తిరిగాడు వాడికి చాలావాటి అర్థాలు తెలుసు

మోహనరావు ఎటువైపు చూస్తున్నట్లు లేడు. అపరిచితడూ, అక్కడ శౌతికంగా లేనివాడూ అయిన ప్రకాశరావుతో ఇంకా యుద్ధం చేస్తూనే యున్నాడు. ఆ ద్వంద యుద్ధంలో చీర్చి చెండాడుతున్నాడు. శాంత టిఫిన్ కారియరు గిన్నెలు చేత్తో పట్టుకొని చప్పుడు చేయకుండా ముందుకు వస్తూ అంది.

"పండగపూట కటికి పస్తు ఉండటం ఎందుకూ. నాచేతి భోజనంచేసి నాకాపాటి అదృష్టంగూడా కలగనివ్వకూడదనా ?"

అతను మాట్లాడలేదు. ఆమెవైపు చూడనూ లేదు.

ఆమె అతని కుర్చీకి ప్రక్కగా వచ్చి నిలుచున్నది అప్పటికీ అతను తల ప్రక్కకి తిప్పి చూడలేదు. ఒక గిన్నె కుర్చీ చేతిమీద పెడుతూ అంది "నామీద కోపం ఉంటే ఉండనివ్వండి. భోజనంమీద కోపం ఎందుకూ" అంది.

అతను మాట్లాడలేదు. అటువైపు చూడలేదు

రెండోగిన్నెలోనించి మైసూరుపాకు ఒక కోపు పట్టుకుని ముందుకి వంగబోతూ అన్నది. "మీకు మైసూరుపాకంటే చాలా యిష్టం ఇదిగో చూడండి."

అతను ఇటువైపు తిరిగి చూశాడు మైసూర్పపాకం వేపు అతని కళ్ళు క్రోధంతో ప్రజ్వరిల్లుతున్నయ్. ఆమె అదేమీ గమనించినట్లు లేదు

కటువుగా కఠోరంగా అన్నాడు "నా కఖ్కర్లేదు"

ఆమె నవ్వటానికి ప్రయత్నంచేస్తూ అంది. "నేను ఇచ్చినట్లుగా కాక పోతే తోడులేనిదీ, అపరిచితా ఐన తోటి ప్రయాణికురాలు ఇచ్చినట్లు తీసుకోండి" అన్నది. అందించే ప్రయత్నంచేస్తూ

వెనక్కి వాలిఉన్నవాడల్లా పడక కుర్చీలోనించి ముందుకు లేచాడు వూపిరి సలపనంత ఆవేశంతో అన్నాడు "తోడు లేకపోవటం ఏం. ప్రకాశరావు ఉన్నాడుగా. నాకు ఏ పతిత చేతి తిండీ అఖ్ఖర్లేదు." అంటూ విసురుగా కుర్చీమీద ఉన్న గిన్నెని చేత్తో తోస్తూ లేచి నించున్నాడు అక్కణ్ణించి వెళ్లిపోయే ఉద్దేశ్యంతో.

ఆమె చేతిలో ఉన్న గిన్నె కూడా దభీమని జారింది. అప్పటికే పోయే ప్రయత్నంలో ఉన్న అతని భుజమూ చొక్కా అప్రయత్నంగా పట్టుకొని వెనక్కి ముందుకి ఊపేస్తున్నది ఆవేశంగా ఆమె నోటివెంట అప్రయత్నంగా మాటలు బైటికి వస్తున్నయ్ "ఏమన్నారూ ఏమన్నారూ!" అతనుఆమెముఖంలోకి చూశాడు. ఆమె భద్రకాళిలా ఉంది. అతని శరీరం ఊగిపోతూ ఉంది ఆమె శరీరం ఆవేశంతో వణికిపోతూ ఉంది. క్షణంలో భద్రకాళి పోయి క్షుభిత, అస్సహాయ, ఐన స్త్రీ దైన్యం ఆమె ముఖాన్ని ఆక్రమించింది ఆమె నోటి వెంట మాటలు వస్తూనే ఉన్నయ్ "మీరేనా, మీరేనా" అనేవి వణికిపోయే ఆమె చేతులు అతని శరీరంమీద నించి జారిపోతున్నయ్ జారే చేతుల వత్తిడి అతని శరీరాన్ని ఒక్క తోపు తోసింది. ఆమె కుప్పగా క్రింద కూలబడ్డది. అతని కాళ్ళు తడబడుతూ అతన్ని గుమ్మం అవతలికి లాగినయ్

ఆగంతుకుడిమీద పడి ఉండవలసిన పిడుగు విరుచుకొని మోహనరావు మీద పడింది. దీప్తమైన దాని కాంతిలో అతని హృదయం స్తంభించి పోయింది అతనికి ఆఘాతం నెత్తిన పడిందో, ప్రక్కనించి దూసుక వెళ్లిందో ఇంకా పూర్తిగా అర్థంకాలేదు.

మసకబారిన దీపస్తంభాన్ని ఆనుకొని నించున్నాడు. తను ఇచ్చిన రూపంతో, తన మనస్సులోనే స్థిరంగా తిష్టవేసిన ప్రకాశరావు మరొక్క బొమ్మ అక్కడ పడటంతో వెనక్కి ఒరిగిపోయాడు అవమానంతో దెబ్బ తిన్న ఆ భద్రకాళి, అసహాయమైన ఆ స్త్రీ దైన్యం అతని హృదయంలో హత్తుకుపోయినయ్యి అతనికి ఒక్కటి అర్థమైంది ఈ సారి అర్థ సూటిగా, సరిగ్గానేఅర్థమైంది. "నీ సంగతి ఇదా అంటే, నీ సంగతి అదేలే" అని మాటకు మాట వడ్డించి తృప్తిచెందాడు ఆగంతుకుడు. తను అవమానం పొందాననుకున్నప్పుడు. తన పవిత్రత చూపెట్టడానికి ఏమీ ప్రమాణం లేనట్లు, నీ విశ్వాసమే నా ప్రమాణం అన్నట్లు అసహాయంగా, దైన్యంగా చూసింది శాంత

కొడిగట్టి, సరియైన వెలుతురు ఇవ్వకుండా ఉన్న అతని జ్ఞానజ్యోతికి కట్టిన కొడి రాలింది. ఇప్పుడంతా సరిగ్గానే ఉంది. ఆ క్రొత్త వెలుగులో అతనికి అన్నీ సరియైన పద్ధతిలోనే అర్థమైనయ్. అప్పుడు తెలిసింది తను శాంతని ఎప్పుడూ అవమానమే చేశాడు ఇప్పుడు అంతకంటే వేల రెట్లు చేశాడు. ఏ స్త్రీ గూడా సహించలేనంత, సహించి క్షమించలేనంత అవమానం చేశాడు. వెంటనే వెళ్లి క్షమాపణ అడుగుదా మనుకున్నాడు. అతనికి ఇందాక ఆమె ముఖంలో అవమానం పొంది విజృంభించిన భద్రకాళి కనిపించింది శాంత క్షమించదు, అనుకున్నాడు అతను వెంటనే పరుగెత్తలేదు క్షమాపణ అడిగిచూడటానికి. ఆడవాళ్లని హీనంగా చూడటానికి బాగా అయిన జీర్ణించుకునిపోయిన రాజసప్రకృతి లోపల్నించి ముందుకుతోస్తున్న భావాల్ని చుట్టేస్తున్నది

అతను యధాలాభంగా చూశాడు ఆగంతుకుడు చేతిలో మరచెంబుతో తిగను అనుకొని నిలుచొని ఎటువైపో చూస్తున్నాడు. మోహనరావుకి అర్థమైంది. అతను ఎందుకు లోపలికి రాలేదో. తనలాగే అవమానించి వెళ్లి క్షమించమని అడిగే ధైర్యంలేక అక్కడ తచ్చాడుతున్నాడు. మగవాళ్లే అంత. జీవితాలలో వెంటనే సమాధానపడలేరు.

వాళ్లిద్దరూ అక్కడ నిలబడి ఆమెని గురించే ఆలోచిస్తున్నారు ఇద్దరికీ తాము చేసిన ఘనకార్యం విలువను గురించే, శాంతను గురించే ఆలోచిస్తున్నారు ఆ నిర్జన ప్రదేశంలో నిస్సహాయురాలు అబల ఐన ఒక భద్ర మహిళను క్షమించటానికి వీలులేనంతగా అవమానంచేసి, మళ్లీ దగ్గరికి వెళ్లే ధైర్యంలేని పురుషసింహాలు రెండూ ఎదురెదురుగా, గత్యంతరం లేకా, ఉపాయాంతరం తోచక అక్కడ నిలబడి ఉన్నయ్. వాళ్ళు చేసే అవమానాలూ, చేసిన కట్టుబాట్లూ, వాళ్ల నిరంకుశత్వం భరించటానికి పుట్టిన ఆ హైన్య స్త్రీజాతిలో ఒక అబల చావుకంటె భయంకరమైన అవమానంతో హృదయం వ్రక్కలై క్షోభించటం మాత్రం వాళ్లు వినలేదు. వినరు. ఎవరూ వినరు ఊహించి తెలుసుకున్నా ఉపాయాంతరం వెతకరు వాళ్ళు రాజసులు స్వార్థులు. తామసులు. ఏమీ చెయ్యరు ఆక్షోభంతా భగవంతునిమీద విశ్వాసం ఉన్నవాళ్లు మాత్రం వాడు వింటాడని, పూర్తిగా వింటాడని, అంటారు. వాడంటూవుంటే, వింటే, వాడుగూడా ఏమీ చెయ్యలేడు. తను జాతికోసం వాడూ ఉపేక్షగా ఊరుకున్నాడు.

ఎవరితోటీ సంబంధం లేనట్లు కాలం మాత్రం ఎవరికీ తెలియకుండా తెలియచెప్పటానికి ప్రయత్నం చెయ్యకుండా చప్పుడు చేయకుండా ముందుకు నడుస్తుంటుంది. ఎవరైనా మేలుకొని ఉండి గమనించినా తనకేమీ ఫరవా లేదన్నట్లు గడుస్తుంది ఎవరి సంగతేదో వాళ్లే చూసుకుంటారు. ఏ సంగతి చూసుకోవటానికి కావలసింది టైము కాదు. అసలు జీవితంతో సమాధాన పడటానికి అవసరమైంది అవకాశం. గుపు చప్పుడు లేకుండా గడచిపోయే కాలం మాత్రం కాదు.

జీవితంతో సమాధాన పడటానికీ దానికి కావలసిన అవకాశం కల్పించటానికీ వాళ్ళు ధైర్యంతో నిమిత్తంలేకుండా వాళ్లని లోపలికి పంపటానికి వాళ్లకి మంచి స్నేహితుడే దొరికాడు. మసక మబ్బులోనించి రాలే చినుకులు కొంచెం జోరుగానే పడుతున్నయ్ ఆమె ముఖం ఎట్లా చూడటమా అనే ప్రశ్నతో ఇద్దరూ రూమువైపు నడిచారు. ఒకరి కంటె ఒకరు ముందు నడిచినా, ఒంటరిగా వెళ్లే ధైర్యంలేక ముందు వెళ్లినవారు రెండోవారు వచ్చేదాకా, గుమ్మం దగ్గర పడుతున్నకొద్దీ చిన్నగా నడిచి కలిసే లోపలికి ప్రవేశించారు. అయినా యిద్దరూ మాట్లాడుకోలేదు. మాట్లాడుకోవటానికి ప్రయత్నమూ చెయ్యలేదు.

ఆగంతుకుడే ముందుగా లోపలికి అడుగు పెట్టాడు మరచెంబుతో. ఆమె నిశ్చలంగా పూర్వం మాదిరి గోడవైపు తిరిగి కూర్చొని ఉంది. ఎప్పుడో పెట్టెమీద పడుకుని నిద్రపోయిన కుర్రాడు ఇంకా లేవలేదు అతను ఏమీ మాట్లాడకుండా మరచెంబు క్రింద పెట్టాడు. వాళ్ళు రావటంలో ఔత్సుక్యము ఏమీ చూపెట్టని శాంతే, అవసరం ఉన్నట్లు పలకరించింది గరళం మింగిన శివునిలాగే ఏమీ జరగనట్లు పలకరించింది సబలులైనవాళ్ళకి అబలలైన తమకంటే, అబలలైన తమకి, సబలులైనవాళ్ళ అవసరం జీవితంలో ఎక్కువ. అందుకే తనే ముందు మాట్లాడించింది. "బైట వర్షం పడుతున్నట్లుందే" అని ఆగంతుకుడు ముందులాగా ధూకుడుగా మాట్లాడలేదు ఔనని సమాధానం చెప్పి బెడ్డింగు ఇంకొస్త దూరంగా లాక్కుని కూర్చున్నాడు దగ్గరగా కూర్చోలేదు. శాంత చూసిందో లేదో, ఏమీ మాట్లాడలేదు

మోహనరావు కూడా గదిలో ప్రవేశిస్తూ చూశాడు గదంతా కలయ చూశాడు. తను ఇంతకుముందు చూసిన దైన్యముఖం గాని, నేలమీద చిందరవందరగా పడిఉన్న ఖాద్య పదార్థాలుగానీ ఏమీ కనబడలేదు తను తన కుర్చీలో మామూలుగా కూర్చున్నాడు శాంత ముఖం చూడటానికి ప్రయత్నం చేశాడు అది కనబడలేదు శాంతకీ, ఆగంతుకుడికీ మధ్యన పూర్వం బెడ్డింగు ఉన్నచోట ఆ ఖాళీలో చాలాసార్లు కనబడ్డ ప్రకాశరావుకోసం ప్రయత్నం చేశాడు. కాని అతనక్కడ లేడు ఆగంతుకుడిమీదుగా కళ్ళు, ఇందాక ఇంకో అమ్మాయి కూర్చున్నచోట మీదికి వెళ్ళినయ్. అతను ఏమీ ఆలోచించలేనంత అలిసిపోయాడు నీరసించిపోయాడు కాని ఆలోచిస్తూనే ఉన్నాడు. మనస్సు మనకి తెలిసేవిధంగానో, తెలియని విధంగానో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుంది అది ఒక ప్రవాహం ఎక్కడో కట్ట తెగి సముద్రమంతా ప్రవహించినట్లుగా ప్రవహిస్తూనే ఉంటుంది అందులో ఉప్పునీరు, మడ్డినీరు అంతా ప్రవహిస్తూనే ఉంటుంది

బయట వర్షం పడుతున్నదో లేదో తెలియటంలేదు తనకి ఆకలి అవుతున్నదో లేదో గూడా తెలియటంలేదు. ఇంకో అమ్మాయి ఖాళీచేసి వెళ్ళిన ప్రదేశం చూసినప్పుడు మాత్రం అతనికి ఆ అమ్మాయి గుర్తు వచ్చింది ఆ అమ్మాయి లాలనగా, కోర్కెగా, సిగ్గులేనంతగా చూసిన చూపులు అన్నీ గుర్తు వచ్చినయ్. దానివల్ల అతనిలో ఏమీ మార్పు రాలేదు. వాలుగోళ్ళ బ్రహ్మచర్యం తర్వాత గూడా ఆ చూపులు అతన్ని ఏమీ కదిలించలేదు

అతను శాంతవైపు చూశాడు. శాంతమీద తనకు ఎప్పుడూ ఆ విషయమై అనుమానం లేదు. అనుమానం కలుగలేదు ఆవిడ వ్యక్తిత్వంమీదనే, అతని అవిశ్వాసమంతా గూడు కట్టుకుంది. కాని ఆవిడ శీలంమీద యీ కొద్ది గంటలో గలిగిన సంఘర్షణవల్ల కలిగిన అనుభవంలో అతనికి ఆమె వ్యక్తిత్వం గురించి మళ్లీ ఆలోచన రాలేదు చిన్న చేపని పెద్ద చేప, చిన్న మాయని పెద్ద మాయ మింగేస్తయ్ ఆమె వ్యక్తిత్వాన్ని కించపరచినప్పుడెప్పుడూ ఆమె అవమానం పొందలేదు అవమానం పొందినట్లు కనబడలేదు కాని ఇప్పుడు మాత్రం క్షమించటానికి అవకాశం ఇవ్వటానికి వీలులేనంత అవమానం పొందింది తను నిష్కృతి లేనంత అవమానం చేశాడు ఇంట్లోనించి నిర్దాక్షిణ్యంగా వెళ్లగొట్టటం కంటే ఇన్నేళ్ళు వదిలెయ్యటం కంటె గూడా పెద్ద అవమానం చేశాడు. తను క్షమాపణ అడగాలి క్షమించినా, క్షమించకపోయినా సరే అడిగి తన తప్పు కడిగివేసుకోవాలి కాని ఆగంతుకుడు అడ్డుగా ఉన్నాడు. ఇందాకటినించీ ఏకాంతం అంటే భయపడ్డ మోహనరావు ఇప్పుడు ఏకాంతం కోరుకుంటున్నాడు

అక్కడ ఎవరూ మాట్లాడలేదు మాట్లాడే ప్రయత్నమూ చెయ్యలేదు ఎవరి ఆలోచనల్లో వాళ్ళు ఉన్నారు బైట గంట వినిపించింది ఆగంతుకుడు లేచి అన్నాడు "టైం అయినట్లుంది. టిక్కెట్లు తీసుకొస్తాను" అని.

"నా టికెట్టు ఉదయమే కొన్నాను అదే పనికివస్తుందిగా. అక్కడ సిగ్నలరు ఉంటాడు అతనికి పెట్టె, బెడ్డింగూ బండిలో వేయాలని-కాస్త గుర్తు చెయ్యండి" అన్నది

ఆగంతుకుడు వెళ్లే తొందరలేని మోహనరావువైపు చూసి అన్నాడు "మీరు ఎక్కడికి వెళ్తారు" మోహనరావుకి అతను వెళ్లిపోతే చాలు అనిపించేట్లు ఉంది అతనితో మాట్లాడటానికి అతనికి ఉత్సాహమూ లేదు. యధాలాభంగా అన్నాడు "ఎక్కడికీ వెళ్లను" ఆగంతుకుడు ఆశ్చర్యంగా చూసి అక్కడినించి వెళ్ళిపోయాడు రైలు వస్తుందేమోననే తొందరలో.

మోహనరావుకి అభిలషించిన ఏకాంతం వచ్చింది కాని అవసరమైన ధైర్యం రాలేదు. లేకపోయిందో అతని మనస్సు తొందరపడుతున్నది తను ఊరికి వెళ్లటం కోసం కాదు శాంత వెళ్ళిపోతున్నది. శాంతది ఎప్పుడూ తప్పులేదు. తప్పంతా తనదే పండగపూట అవమానంచేసి పంపుతున్నాడు ఆమె సంగతి తెలిసిన అతనికి గట్టి నమ్మకమే తనని ఎప్పుడూ క్షమించదని. అందుచేతనేమో ధైర్యం చాలకుండా ఉంది కాని లోపల ఎవరో త్వరపెడుతున్నారు. కనీసం అడిగిచూడమని, అడిగి తృప్తిపడమని

అతను కుర్చీలో వెనక్కివాలి ఉన్నవాడల్లా ముందుకు లేచాడు ఆగంతకుడు, త్వరగా లోపలికి వచ్చాడు వస్తూనే అన్నారు "ఏమండోయ్ ఎలాగ బండి వచ్చేస్తుంది వాడెక్కడా కనబడలేదు స్టేషనుమాష్టరే సిగ్నలు లాగుతున్నాడు మీరు లేవండి నేను యీ బెడ్డింగు ప్లాటుఫారంమీద పెట్టేస్తాను అని వచ్చినంత ధూకుడుగానే బెడ్డింగ తీసుకుని బైటికి వెళ్లాడు.

మోహనరావుకి ప్రకాశరావు కనబడ్డాడు ఇప్పుడు స్పష్టంగా కనబడ్డాడు శాంత ప్రక్కనా కాదు, తన మనస్సులోనూ కాదు బెడ్డింగు తీసుకొనిపోయే ఆగంతుకుడిలో అంతకు కొంచెం సేపటి క్రితమే కొడి రాలిన జ్ఞాన దీపపు కాంతి మరొకమూలకి ప్రసరించింది శాంత ఆడది మగాడు ఆడదాని అవసరం లేకుండా గడపగలడేమో కాని, ఆడదానికి మాత్రం మగాడి అవసరం ఎక్కువగా ఉంది

అతన్ని లోపల్నించి ఎవరో పొడుస్తున్నారు పిచ్చి ఆలోచనలు, జ్ఞానార్జనా మాని శాంతని క్షమాపణ అడగమని శాంతని నిలుపుకోమని నిలుపుకోవటానికి ప్రయత్నం చెయ్యమని అతని ఎండిపోయిన గొంతులో, నాలుక తడికోసం వెతుక్కుంటున్నది.

ఆగంతుకుడు మళ్లీ లోపలికి వచ్చాడు కాదు ప్రకాశరావు. ఎవరైతేనేం. ఎవరైనా ఒక్కటే అతను పెట్టె తీసుకున్నాడు మరచెంబు క్యారియరూ తీసుకున్నాడు ప్లాటుఫారం మీదికి వస్తున్నట్లు రైలు కూసింది 'రండి' అంటూ త్వరగా వెళ్లాడు

శాంత భుజంమీద వేసుకున్న నిద్రపోతున్న కుర్రాడితో, ఒక అడుగు వేసింది మోహనరావు లోపల "ఛీ మూర్ఖుడా" అని ఎవరో ఒక తన్ను తన్నారు అతను ఒక్క ఉదుటున లేస్తూ అన్నాడు, "శాంతా! నన్ను క్షమించు శాంతా!" ఆమె ఒక్క క్షణం ఆగి అతని ముఖంలోకి చూసి మళ్లీ బయలుదేరినట్లు అనిపించింది అతనికి అతను బావురుమన్నాడు. "నన్ను క్షమించవా శాంతా ?" అని బైట రైలు కూస్తున్నది శాంత ఆగలేదు. గుమ్మంకేసి నడుస్తూనే ఉంది గుమ్మందగ్గరికి వెళ్లేటప్పటికే అతను అరిచాడు, కాదు ఆక్రందించాడు నీళ్లలో మునిగిపోయేవాడు నిస్సహాయంగా అరిచినట్లు అరిచాడు

"శాంతా వెళ్లిపోతున్నావా ! నేను నీకేమీ కానా శాంతా."

ఆమెకి ఆ మాటలు వినబడ్డయ్యో లేదో కాని గుమ్మందాటి వడిగా వెళ్లిపోయింది మోహనరావు చాలాసేపటినించీ ప్రయత్నిస్తూనే ఉన్నాడు అంత ప్రయత్నించీ లేచి నిలబడ్డాడు గాని శాంత వెళ్లిపోకుండా అడ్డుపడ

లేకపోయాడు ఉద్వేగంతో ఒణికిపోయే కంఠంలోనించి బెరుకుగా వచ్చే మాటలు తనకు వినపడ్డాయి గాని, కాళ్లు మాత్రం ఎప్పుడో పాతి పెట్టగా ఊడలు గూడా దిగినట్లు స్థిరంగా అక్కడే ఉన్నయ్ హృదయం మాత్రమే శాంతతో పరుగెత్తింది

రైలుకూత మళ్లీ వినిపించింది శాంతని తీసుకురాలేక వట్టి హృదయమే దైన్యంగా తిరిగివచ్చింది ఇంత బలంగా పాతుకుని ఉన్న కాళ్లు ఏమీ సత్తువ లేనట్లు వంగిపోయినయ్ అతని శరీరమూ జారిపోయింది అతను కూలబడ్డాడు

శాంతను వెళ్లకుండా ఆపే లధికారం, ధైర్యమూ లేకపోయినయ్ అవి రెండూ ఎప్పుడో పోగొట్టుకున్నాడు శాంత వెళ్లిపోయింది లేదు తను వెళ్ల గొట్టాడు కాదు మళ్లీ ద్వారం తెరిచి ఆహ్వానించాడు శాంత కుక్కకాదు కొడితే వెళ్లిపోయి తలుపు తెరిచిఉంటే మళ్లీ ప్రవేశించేందుకు శాంత మానుషంగల స్త్రీ శాంతకు జాలిలేదు అభిమానం లేదు తనకి ఉన్నయ్యా, ఉండే చేశాడు ఇదంతా! తనకి అప్పుడు తెలియదు తెలిశాక చెయ్యడు కాని చాలా ఆలస్యమైంది

మిగతాదంతా నిరాశా, నిర్వేదమూ, అంధకారం, వెలుగు ఉన్నా ఉప యోగం లేకపోవటం అనే విషయం గుర్తుచేసూ అతని జీవితంలోని ఆ కొద్ది గంటల్లో ఒక నాటకం ముగిసింది ఎవరో తీసుకొచ్చి వేసినట్లు ఆ విచిత్ర సమావేశం ఎవరో నిర్దేశించి పంపినట్లు సంఘటనలూ ఆ నాటకంలో చక్కగానే జరిగినయ్ ముగింపు కూడా జరిగింది

అతనికి అర్థమైంది శాంత శాశ్వతంగా లేకపోవటం శాంతి శాశ్వతంగా కోల్పోవటం—అని వెన్నెల కాయని చీకటిలా, తన కళ్లు రెండూ తనే పొడుచుకున్నవాడి అంధకారంలా ఉంది అతనికి ఆ క్షణంనించి అనుకొని ఏమీ ప్రయోజనంలేదు అనుకోకుండా ఉండనూ లేడు అనుకుని చేయ గలిగిందీ లేదు అయినా అనుకుంటూనే ఉన్నాడు

అప్పుడే నిర్దేశించబడ్డ అతని శాశ్వత నిర్వేదంలో కాలం కొంత గడిచి పోయింది అట్లాగే గడుస్తుంది అట్లాగే గడిచిపోతుంది మానసిక బాధో ద్వేగం కొంచెం తగ్గినప్పుడు శరీర బాధోద్వేగం తెలుస్తూ ఉంటుంది అతనికి ఇప్పుడు తెలుస్తున్నది నీరసం, ఆకలి, దప్పి అతనికి శాంత లేదు శాంతి లేదు ఆకలీ దప్పీ మాత్రం లేకపోవటానికి వీలులేదు ఏమీ లేనివాణ్ణి, జీవి తంలో అన్నీ కొల్లగొట్టుకొనిపోబడి ఇంకేమీ మిగలని వాణ్ణి గూడా అవి వేదిస్తూనే ఉంటయ్ వాటి బాధనుండి తప్పుకోవటానికి అవకాశంలేదు అవి ఆశ్రయించుకొనిఉన్న శరీరం నాశనంచేస్తే తప్ప.

జీవితంలో వ్యక్తులు కొందరు చస్తారు కొందరు చావలేదు కాని వీటి వల్ల అంతా చస్తారు. మోహనరావు లేచాడు. అతనికి దప్పిక ఎక్కువగా ఉంది, ఆకలికంటే తిండీ నీరు కావాలి అతనికి ఇప్పుడు కావలసినవి ఎక్కడ దొరుకుతయ్యో తెలియదు శాంతను నిరాకరించినట్లే వీటినీ నిరాకరించాడు. శాంత క్షమించకుండా తిరిగి రాకుండా వెళ్లిపోయింది కాని ఇవి తిరిగి వస్తయ్ శాంతని తిప్పి తీసుకువచ్చే దేదీ లేదు తనదగ్గర. కాని వీటిని తిరిగి తీసుకు రావటానికి అవసరమైనది ఉంది తన దగ్గర అవి నిరాకరించవు తిరిగి వస్తయ్ బ్రతుకు కూడా నిరాకరించే చావలేనివాణ్ణి

అతను బ్రతకటానికి, మొండి బ్రతుకు బ్రతకటానికి కావలసినవాటికోసం బైలుదేరాడు బైటకివెళ్లి గది గుమ్మానికి ఆనుకొని శూన్యంగా, నిర్జీవమైన ప్రకృతివైపుకీ దానిలోపలికి సమానాంతరంగా, ఎక్కడా కలవకుండా చొచ్చుకొని పోయే రైలు పట్టాలవేపుకీ చూశాడు

తనుగూడా దేనికీ కలవకుండా ఆ పట్టాలలాగే ఎక్కడా కలుస్తయ్యనే ఆశగూడా లేకుండా బ్రతకాలి అతని కన్ను మాసిపోయిన సైనుబోర్డువైపు చెరిగిపోయే అక్షరాలమీదా పడింది అవీ పండగలేకుండా, దూరంగా బోసిగా ఒకదానికి ఒకటి ఎదురుగా దగ్గర లేకుండా దగ్గరికి రాకుండా గడుపు తున్నయ్ తనూ అట్లాగే ఒంటరిగా ఆ బోర్డు చూసినట్లే ఎదురుగా చూస్తూ కలవని, దగ్గరికి రాని వాటివైపు చూస్తూ చెరిగిపోయి మాసిపోతాడు

అతను అప్రయత్నంగా రెండోవైపు తల తిప్పాడు దృష్టి అంత దూరం వెళ్లకముందే తల్లక్రిందుగా పడిఉన్న పెట్టె, బెడ్డింగూ కనిపించాయ్ వెర్రిగా పరుగెత్తాడు ఉద్వేగంగా అతని చూపులు అంతకుముందెప్పుడో చేరాయి, దూరంగా ప్లాటుఫారం తీగని ఆనుకొని పరధ్యానంగా ఉన్న ఆమె దగ్గ రికి అతను పరుగెత్తాడు ప్రక్కగా పట్టాలమీద కూర్చుని ఆడుకుంటున్న కుర్రాడు కనిపించనేలేదు పరుగెత్తుతూ కేక వేశాడు శాంతా, అని, కేక పూర్తి అయ్యేలోపలే ఆమెని రెండు చేతుల్తోనూ హృదయానికి హత్తు కుంటున్నాడు ఎండిపోయిన అతని గొంతుకలోకి తడి వచ్చింది

అక్కడ ప్లాటుఫారమూ లేదు శూన్యమూ లేదు ప్రకృతీ లేదు. అక్కడ వేడి నిశ్వాసాలు ఉన్నయ్ అతని కళ్లలోనించి ముత్యాలు రాలు తున్నయ్ ఆమె ముఖంమీద శాంత తలఎత్తి అతని ముఖంలోకి చూస్తూ అంది, వేడి నిశ్వాసాల మధ్యనించి, "ఏమండీ నిజంగా నామీద నమ్మకం లేదూ" అని ఆ మాటలు బైటికి వస్తూవుంటే వాటితోబాటు మనస్సులో కలిగిన బాధ, కారి ఆమె చెక్కిళ్లమీదుగా జారుతున్నది

అతను ఏదో అనటానికి ప్రయత్నించాడు మాటలు పెగిలి రావటం లేదు తల మాత్రం ఊగుతున్నది ఇంకా బిగుసుకుంటున్న అతని చేతుల మధ్యలో ఒదిగిపోతున్న ఆమెకు అర్థమైనయ్, అతని నోట్లోనించి బైటికి రావటానికి ప్రయత్నిస్తున్న మాటలు.



అమలిన శృంగార తత్త్వము

డా॥ సి. నారాయణరెడ్డి

రాయప్రోలు సుబ్బారావుగారి కావ్యములలో లలిత, తృణకంకణము, కష్టకమల, స్వప్నకుమారము ప్రణయము ప్రధాన వస్తువుగా గలవి. ఈకావ్యములకు అచ్చమైన లక్షణము లనదగిన సిద్ధాంతములు వారి రమ్యాలోకమున మాధురీ దర్శనమున నిక్షేపింపబడినవి. మాధురీ దర్శనములోని 'రతి' మీమాంస, 'స్త్రీ పుంసయోగ' చర్చ రమ్యాలోకములోని సంభోగ వియోగ శృంగారాదుల చర్చ, వాత్సల్యాది భావచర్చ, సౌందర్యార్చనాచర్చ మున్నగునవి రాయప్రోలువారు ప్రతిపాదించిన ప్రేమ సిద్ధాంతమునకు బహుముఖములుగా విస్తరించిన శాఖలే. వీనిలో ప్రధాన వస్తువు 'అమలిన శృంగారము' తెలుగులో 'అమలిన శృంగారము' అను సిద్ధాంతమునకు వారు పోసినవారు. వీరు పోసినవారు రాయప్రోలువారే. తెలుగు సాహిత్యములో సరిక్రొత్తగా కనిపించెడు ఈ సిద్ధాంతముయొక్క స్వరూప స్వభావములను పరిశీలించుటయే ఈ వ్యాస పరమోద్దేశ్యము.

రాయప్రోలువారు కరుణ శృంగార రసములు రెండే రసవిపాకమునకు సమర్థములని అభిప్రాయపడిరి. పూర్ణానందాస్వాదమునకు శృంగారరసము, మనో దోషశుద్ధికి కరుణరస ముపయుక్తములని వీరి భావము వీనిలో రెండవది అరిస్టాటల్ ప్రతిపాదించిన కెథార్సిస్ (Catharsis) అను లక్షణమునకు సరిపోవుచున్నది.[1] ఈ రెండు రసములలో శృంగార రస శేఖరత్వమును వీ రంగీకరించిరి. శాంతమురసముకాదు పొమ్మనిరి. శాంతరసస్థాయిలో అంతఃకరణము విషయ విముక్తమై పోవును విషయ వికార మున్నప్పుడే రసప్రసక్తి యుండును. అది లేనిది రసముకాదని, అన్ని రసములకు పర్యవసాయియైన దశయైనచో కావచ్చునని వీరి అభిమతము. రసానుభూతి విషయ సంవలితమే యైన రసము బ్రహ్మానంద సహోదరమన ప్రాచీనుల మత మెట్లు సమర్థనీయ మగునను ప్రశ్న ఇచట జనించును. ప్రాచీనులు తెలిపిన బ్రహ్మానందము ఇంద్రియములకు, మనస్సునకు అతీతమైనది. రసానుభవ మట్టిదికాదు. అది ఇంద్రియములకు, మనస్సునకు లోబడియే యుండును. కావున బ్రహ్మానంద రసానందముల కేకత్వము లేదను మతము పై రాయప్రోలువారి సిద్ధాంత మాధారపడియున్నట్లు తోచును. శృంగార రసమునకు సంభోగము అవధియన్న పూర్వుల సిద్ధాంతమును గూడ వీరు త్రోసిపుచ్చిరి. సంభోగ శృంగారము ఉపాధి మాత్రమైనది కాబట్టి క్షయమైనదని, వియోగ శృంగారము అనుపాధికము కాబట్టి అక్షయమైనదని అదే శ్రేష్ఠమని వీరి సిద్ధాంతము ఉపాధి యనగా లాక్షణికులు చెప్పిన ఆలంబన విభావము. వియోగములో ఈ ఆలంబన విభావము ప్రత్యక్షముగా ఉండదు. అది కేవలము మనోగమ్యము. ఇట్టి అనుభూతియే అనుపాధికమగు వియోగ శృంగారమని రాయప్రోలువారి అభిప్రాయము. స్థూలముగా చూచినచో, సౌందర్యము శృంగారము ఒక్కటే. కాని, వీరు ఈ రెంటికీ విధముగా తారతమ్యము చూపిరి. "ఉపాధిగతము సౌందర్యః మనుపాధికము రసాధికారి శృంగారము" (రమ్యాలోకము) సౌందర్యము శరీరగతము. అనగా అవయవనిష్ఠము. ఇది శరీర ముక్తమైనప్పుడే శృంగారమగునని వీరి భావము. ఈ విధముగా ఉపాధి నాశ్రయించని శృంగారము విశ్వశ్రేయఃకారియని వీరి అభిప్రాయము. 'సౌందర్య లహరి'లో 'అంబా' శరీర వర్ణనము స్థూలముగా ఉపాధిగతముగా కనిపించినను తద్విశిష్టమైన నిగూఢార్థము దానిలో ఉన్నది. అనగా అది శరీర ముక్తమైన ఆత్మ సౌందర్య వర్ణనయే. అది అమలిన శృంగార స్థాయికి చెందినది. ధ్యాన ప్రపంచమున ఉన్నప్పుడు సర్వము అనుపాధికముగానే భాసించును. దానికి ఆశ్రయ ప్రసక్తి లేదు. నవ్యులు భావ ప్రపంచమున ఈ యనుపాధికమైన సౌందర్యమును సాధించుచున్నారని, 'ఏత దమల సౌందర్యార్చనాతి రేకము' ఆత్మ భావనచేత ఆనందమై ఫలించునని రాయప్రోలువారి వాద సారాంశము. ఇంతకు, సౌందర్యమువలన శృంగారము వలన వీరు పొందునది అమలినమైన ఆనందము 'అమలినానందము' అనగా లౌకిక వాసనల కతీతమైన ఆనందము. అదే రసానందము. ఈ యానందమే రాయప్రోలువారికి ధ్యేయము.[2] వియోగ శృంగారము లోని పవిత్ర్యమును దృష్టిలో నిడికొని వీరు 'అమలిన శృంగారము' అను క్రొత్త సిద్ధాంతమును లేవ దీసిరి. ఇది అలవోకగా చేసినదికాదు. ఉపనిషత్తులు మొదలుకొని, ఆలంకారికుల లక్షణ గ్రంథముల వరకుగల రస సిద్ధాంతములన్నింటిని అవలోడనముచేసి మథించి తీసిన నవ్య 'నవనీత'మిది. అమలిన శృంగారమును గూర్చి రాయప్రోలువారి సిద్ధాంతమును పరిశీలించుటకు ముందు శృంగార రసమును, దానికి సన్నిహితములైన ప్రేమావాత్సల్యాదులను, పాశ్చాత్యుల Platonic Love యొక్క తత్త్వమును చర్చించుట అవసరము.

శృంగార రసము :

భరతుడు శృంగార రసమును త్రివిధముగా విభజించెను. 'త్రివిధాకృతిః శృంగారో జ్ఞేయో ధర్మార్థకామకృతః' అని ఆతడిచ్చిన లక్షణము[3] ధర్మ శృంగార మనగా ధర్మబద్ధమైన శృంగారము. బాహ్య సౌందర్యముచేతనే, ఆకృష్టులుగాక, ఆత్మ సౌందర్యమును సంపాదించుకొనుట, తాత్కాలిక సౌఖ్యమునుగాక, భవిష్యత్ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొనుట ఈ ధర్మ శృంగార

---

1. Catharsis అనగా 'through pity and fear to purge the feelings' అని అరిస్టాటల్ poetics లో వివరించెను

2 ఈ ఆనంద ప్రాధాన్యమునే ఉపనిషత్తు లీ రీతిగ ఉగ్గడించినవి!
'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్
ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే
ఆనందేన జాతాని జీవంతి
ఆనందం ప్రయం త్యభిసం విశంతి'
—తైత్తిరీయోపనిషత్తు.

3. అర్థకామ శృంగారములకు భరతు డిచ్చిన వివరణ మిది.
"అర్థ స్యేచ్ఛా యోగాత్ బహుథా చైవార్థత ఒర్థ శృంగారః
....
కన్యావిలోభంన వా ప్రాప్తం స్త్రీపుంసయోస్తు రమ్యం వా
విపృతం వాసావే జానీయాత్ కామ శృంగారమ్
నాట్య శాస్త్రము: అధ్యా 20,

లక్షణములు. సీతా రాముల శృంగార మిట్టిదే అర్థము దృష్ట్యా జరిపినది అర్థ శృంగారము. అన్న భార్య కొరకు అన్నను చంపి, ఆమె నేలుకొనుట అర్థ శృంగారము క్రిందవే చేరును. దశకుమార చరిత్రలో ఉపహారవర్మ కథ యిట్టిదే

ఇక కామ ప్రధానమైనది కామ శృంగారము రావణుని సీతావ్యామోహ మిట్టిదే ఈ మూడింటిలో ధర్మ శృంగారమే ఆచరణీయమని భరతాది లాక్షణికులు అభిప్రాయపడిరి

శృంగార రసమునకు రసరాజ్ఞీత్వమును ప్రసాదించినవాడు భోజుడు కామము సృష్టికి మూలమైనదను అభిప్రాయము నాధారముగ చేసికొని భోజుని సిద్ధాంతములు స్థాపించెను ఉపనిషత్తులలోను కామమే సృష్టికి మూలమని కలదు. ఆత్మసంకల్పమే మిథునముగా రూపొందెనని, సృష్టి యంతయు దీని పరిణామమేయని బృహదారణ్యకోపనిషత్తు తెలుపుచున్నది మహాభారతములో కామస్తుతి కలదు బ్రహ్మ, ఈశ్వరుడు మున్నగు దేవతల కన్న కామమే ఆది శక్తి యనియు, ఈ స్తుతులలో కలదు మనువు 'అకామస్య క్రియా కాచిత్ విద్యతే నేహ కర్హిచిత్' అను సూత్రమున కామప్రాబల్యము నుదాహరించెను భగవద్గీతలో 'ధర్మా విరుద్ధమైన కామము నేనే' అని ఈశ్వరు డభిప్రాయపడి నట్లున్నది కామముయొక్క ఈ ఆధిక్యమును గుర్తించియే భోజుడు శృంగార రస శేఖరత్వమును స్థాపించెను

అతని సిద్ధాంత మిది—

'రసోభిమానోహంకార శృంగార ఇతి గీయతే
యోర్థ తస్యాన్వయాత్ కావ్యం కమనీయత్వ మశ్నుతే
విశిష్టాదృష్ట జన్మాయం జన్మినా మంతరాత్మ సు
ఆత్మ సంయగ్గుణో ద్భూతే రేకో హేతుః ప్రకాశతే'

—సరస్వతీ కంఠాభరణము

శృంగారమునకు అహంకారము, అభిమానము, రసము పర్యాయ వాచకములు ఈ శృంగారము వలననే కావ్యము కమనీయ మగును ఇది అనేక జన్మ వాసనల ఫలితము సర్వగుణోద్భూతికి ఈ శృంగారమే హేతువు ఇది భోజుని శృంగార నిర్వచనము ఫ్రాయిడ్ సిద్ధాంతములకు మూలమైన 'Ego' అనునదే భోజుడు చెప్పిన అహంకారము. అదే అన్నిటికి మూలము. అదే కామము అదే శృంగారము

ప్రేయో రసము

రాయప్రోలువారు శృంగారమునకు ప్రేయో వాత్సల్యములకు లంకె వేసినారు అందువలన వీని సంగ్రహ స్వరూపమును నివేదింతును

రుద్రటుడు తొలిసారిగా ప్రేయోరసమును ప్రతిపాదించినాడు దండి భామహులు దీనిని అలంకారముగ మాత్రమే గ్రహించిరి 'స్నేహ ప్రకృతిః ప్రేయాన్' ఇది అత డిచ్చిన సూత్రము. స్నేహము కారణము, ప్రేయస్సు కార్యమని దీని భావము అనగా స్నేహము స్థాయీ భావము, ప్రేయస్సు రసము, మృచ్ఛకటికములో మైత్రేయుడు తన మిత్రుడగు చారుదత్తుని కొరకు ప్రాణమిచ్చుటకు సిద్ధపడును ఇక్కడ ప్రేయోరస మున్నది స్నేహమునకు సాహచర్యము ప్రధానమని రుద్రటు డనెను. యువతీ యువకుల ప్రేమయేగాక, మాతాపుత్రుల ప్రేమ, మిత్రుల మధ్యగల ప్రేమ మున్నగునవి లోకమున ఉన్నవి కాబట్టి శృంగారమునకన్న విలక్షణమైన మరియొక రసముయొక్క ఆవశ్యకతను గుర్తించి రుద్రటుడే ప్రేయోరసమును స్థాపించెను. నిర్వ్యాజమైన, నర్మ వాక్యములు, ఆర్ద్రాంతఃకరణము, అన్యోన్య సుహృద్భావము ప్రేయోరస లక్షణములు. ఇవి కేవల పురుషుల మధ్యన, స్త్రీల మధ్యనో ఉండనక్కరలేదు స్త్రీ, పురుషుల మధ్యనున్నను అది ప్రేయోరసమే యగును

వత్సల రసము :

వత్సల రసమునకు లక్షణము చెప్పిన వారిలో విశ్వనాధుడు ప్రముఖుడు. అత డిచ్చిన లక్షణ మిది

'స్ఫుటం చమత్కారితయా వత్సలం చ రసం విదుః
స్థాయీ వత్సలతా స్నేహః'—(సాహిత్య దర్పణము)

చమత్కారకారి యగుటవలన వత్సలము గూడ రసమని, దాని స్థాయి స్నేహమని విశ్వనాథుని అభిప్రాయము ఈ రసమునకు పుత్రాదు లాలంబనములు, వారి చేష్టలును, విద్యా శౌర్యోదయాదులును ఉద్దీపనములు ఆలింగనము, గాత్రస్పర్శ, శిరశ్చుంబనము, ఈక్షణము, పులకింత, ఆనంద బాష్పములు మున్నగునవి అనుభావములు. అనిష్టశంక, గర్వము, హర్షము మున్నగునవి సంచారి భావములు రఘు వంశమున రఘుబాల్యము, దిలీపుని వాత్సల్యము, వత్సల రసమున కుదాహరణములు ఇది పితా పుత్ర సంబంధము భ్రాత్రాలంబనము గూడ ఈ రసములోనే చేరును రామ లక్ష్మణుల ప్రేమ వత్సల రస సంబంధియే వత్సల రసమునకు స్థాయి యేదను విషయమున లాక్షణికులలో భిన్నాభిప్రాయము లున్నవి. మందార మరంద చంపువులో దీనిస్థాయి కారుణ్యము లేక కరుణ యని చెప్పబడినది. కవికర్ణపూర గోస్వామి 'మమకారము' దీనిస్థాయి యని వ్రాసెను. ఇందుకు యశోదా కృష్ణుల సంబంధము నుదాహరించెను. జగన్నాథుడు వత్సలరసము రసముకాదు, భావము మాత్రమేయని అనెను

కొందరు లాక్షణికులు స్నేహమును గూడ రసమనిరి వీరి అభిప్రాయ రీత్యా, ఆర్ద్రత దీని స్థాయి. స్నేహము, వాత్సల్యము మొదలగునవి 'రతి' యొక్క రూపాంతరములే యని హేమచంద్రు డభిప్రాయ పడెను కాని, ఇది ఆలోచింపవలసిన విషయము స్నేహము రతికి రూపాంతరమన్నచో రామ సుగ్రీవుల స్నేహము శృంగారరస మగును సోదరప్రేమ రతికి రూపాంతరమన్నచో రామ లక్ష్మణుల ప్రేమ శృంగార మగును. అట్లే వాత్సల్యము రతి భేదమైనచో యశోదా కృష్ణుల ప్రేమ శృంగార మనవలసి వచ్చును. హేమచంద్రుని అభిప్రాయమును నిశితముగా పరిశీలించినచో ఇన్ని విప్రతిపత్తు లున్నవి. వీరి దృష్టిలో వాత్సల్యాదులు కేవలము భావములే కావచ్చును వీనికి రసత్వ సిద్ధికి కావలసిన ఉత్కర్ష లేదని వీరి అభిమతమై యుండవచ్చును కాని, ఇది సమంజసమైనది కాదు యశోదా కృష్ణుల వాత్సల్యము, రామ వియోగానంతరము దశరథుని స్థితి రససిద్ధి నందుకోగలిగినంత ఉత్కర్ష లేని భావము లా? కావున వాత్సల్యాదులకు రసత్వము లేదనుట చెల్లదు

ప్లేటో ప్రేమసిద్ధాంతము (Platonic Love)

ఆధునిక విమర్శకులు రాయప్రోలువారి అమలిన శృంగారమునకు Platonic Love తో పోలిక యున్నదని అన్నారు. Platonic Love ను గూర్చి వ్రాసిన వారెల్లరును సంయోగ రహితమైన స్త్రీ పురుషుల ప్రేమయే Platonic Love అని చెప్పి ఊరకొనిరేగాని, దాని మూలతత్త్వము నావిష్కరించలేదు. ప్లేటో ప్రతిపాదించిన సిద్ధాంతములను క్షుణ్ణముగా పరిశీలించిననే గాని, రాయప్రోలువారి సిద్ధాంతమునకుదానికి గల సంవాదమును చర్చించుటకు వీలుపడదు.

Platonic Love ను గూర్చి Encyclopaedia Britannica ఇచ్చిన నిర్వచన మిది

"A term commonly applied to an affectionate relation between a man and a woman into which the Sexual element does not enter"

ఈ నిర్వచనము స్థూల దృష్టితో చేయబడినది స్త్రీ పురుషుల మధ్య గల పవిత్ర సంబంధమే Platonic Love అని దీని ప్రకారము బోధపడు చున్నది పలువురు ఈ అభిప్రాయమే ప్రమాణమని నమ్మిరి కాని, ఇది సరియైన నిర్వచనముకాదు ముందు ముందీ విషయము తెల్లమగును

ఈరాస్ Eros గ్రీకుల ప్రేమదేవత 4 ఈ (దేవత) ఉదాత్త కార్యములకు ఉన్నతాశయములకు ప్రేరకమని ప్లేటో అభిప్రాయపడెను ఈ ప్రేమ రెండు విధములు ఒకటి 'Eros of Aphrodite Pandemos' పురుషుడు స్త్రీ సౌందర్యమును వలచుట ఈ శ్రేణికి చెందిన ప్రేమ రెండవది 'Heavenly Aphrodite' ఇది పురుషుల మధ్య ఉండెడి ప్రేమ శరీరమునకు బదులుగా ఆత్మనిష్ఠమైన ప్రేమ ఒకే జాతికి చెందిన మానవుల (Homo-Sexual) లోనే పవిత్ర ప్రేమ సాధ్యమగునని, వీరికి శారీరక సంయోగ సక్తి లేదని ప్లేటో తెలిపెను అయితే వీరిలో గూడ (ముఖ్యముగా పురుషులలో) సంయోగ వాంఛ కలుగవచ్చునని, దానిని దమించుకొనుట వారి కర్తవ్యమని Homo-sexual సంబంధము తుచ్ఛమని తన 'రిపబ్లిక్' అను గ్రంథమున ఖండించెను ప్రేమకు ఆత్మనిగ్రహ మెంత అవసరమైనదో ఈ విధముగా ప్రవచించెను

"In addition Love is richy endowed with self-control Every one admits that self control is mastery over pleasures and desires, and that no pleasure is stronger than Love"5

ఈ వాక్యములలో ఆత్మనిగ్రహము వలన సాధ్యమగు ప్రేమ అన్నిటి కన్న శ్రేష్ఠమని ప్లేటో అభిప్రాయపడెను

ప్లేటో దృష్టిలో స్త్రీ పురుషులు సమానులు (Equals) కారు అందుచేత సమానులుకానివారిమధ్య ప్రేమ సంబంధము నీతడు నిరసించెను ఇతనికిముందు సమాజములో స్త్రీకి గౌరవ స్థానములేదు ఇతడు స్త్రీలకు 'సమాన హక్కు'లను కోరెనను, లైంగిక సంబంధమైన విషయము లందు మాత్రము స్త్రీపురుషుల సమానత్వమును గుర్తించలేదు పైగా స్త్రీ పురుషుల మధ్య అక్షయప్రేమ ఉండుటకు వీలులేదని భావించెను. స్త్రీ పురుషులు కేవలము సంతానార్థము సంబంధము జరుపుకోవలెనని అభిప్రాయపడెను 6 ఈ విధమైన స్త్రీ పురుష సంయోగము సృష్టి ప్రయో

4 క్రమముగా ఈ పదము ప్రేమకు పర్యాయమై పోయినది

5 'Symposium' అను గ్రంథములో—

6 "The actual Law which he (plato) proposns, in consequence, forbids homo sexual relations altogether, and allows intercourse only with the woman by whom one intends to have a child"
—plato's thought by G M A Grubbe

జనము మాత్రమే కలదని, ఇది ఉదాత్తాశయములను సాధించువది కాదని, జీవితమును ఉన్నతపథమున నడుపు ఆత్మైక్యము (Union of the souls) స్త్రీ సాంగత్యముతో సాధ్యముకాదని, ఒక పురుషునికి సమాన స్కంధుడైన (Equal) మరియొక పురుషుని సాంగత్యముతోనే ఇది సాధ్యమని ప్లేటో స్పష్టపరచెను స్త్రీ శారీరక సౌందర్యము పురుషుని అధఃపతితునిగా చేయునని అందువలననే శారీరక ప్రేమ తుచ్ఛమైనదని ఈతడు నిరసించెను

"The badman is the common or Vulgar Lover, who is in love with the body rather than the soul, he is not constant because what he loves is not constant, as soon as the—Flower of physical beauty which is what he loves begins to fade, he is gone even as a dream and all his professions and promises are as nothing" —(Symposium)

ప్లేటో కాలమునాటి సాంఘిక వ్యవస్థ అతని అభిప్రాయములపై ప్రధాన ప్రభావము చేసినది ఆనాటి సమాజమున స్త్రీకి పురుషునితో సమాన ప్రతిపత్తి లేకపోవుట, సైనికులు తప్ప విజ్ఞానులు మేధావులు స్త్రీతో లైంగిక సంబంధమున నిరసించుట — ఈ రెండంశముల ప్రభావము ప్లేటో ప్రణయతత్త్వముపై పని చేసి యుండవచ్చును ఇందుకాతని జీవితము గూడ తోడైనది ప్లేటో తన జీవిత ప్రారంభ దశలో సైనికుడుగా ఉండెడి వాడు తర్వాత తాత్త్వికుడుగా మారినాడు అతని గురువగు సోక్రటీసు మరణానంతరము ప్లేటో తత్త్వచింతనకొండి ఒక పీఠము స్థాపించి గురువదవి వధిష్ఠించెను అందువలన అతని జీవితములో ఎన్నడును స్త్రీ సాంగత్యమునకు వీల కలుగలేదు అతడు ఏ స్త్రీని ప్రేమించినట్లు ప్రమాణములు గూడ లేవు అందుచేతనే ప్లేటో స్త్రీ సాంగత్యమునంత హేయముగా చిత్రించెను ఏది యెట్లున్నను స్త్రీ పురుషుల మధ్య ఉదాత్త ప్రేమ ఉండుటకు వీలు లేదను విషయము విచారింపదగినది పురుషుడు స్త్రీ కలిసి యున్నప్పు డతడు స్త్రీ శారీరక సౌందర్యమును జూచి స్పందింపక తప్పదని, పురుషుడు పురుషుడు కలిసి యున్నప్పుడు దీని కవకాశము లేదని ఒక భావ మేర్పరచుకొని, ఆయన స్త్రీ పురుషుల ప్రేమను తిరస్కరించినట్లున్నది

పురుషుల శరీర సౌందర్యమును గూడ ప్లేటో అల్పముగానే భావించెను అయితే బాహ్య సౌందర్యమునందుకొనుటకు సాధ్యమైనచో క్షంతవ్యమని అభిప్రాయపడెను సోక్రటీసు గూడ ఈ విధముగానే భావించెను సోక్రటీసు పాక మారు అందమైన ఒక యువకునిచూచి, 'ఈ అందమైన శరీరమునకు తగినట్లుగా అందమైన ఆత్మ యున్నచో ఎంత బాగుండు' నని అన్నాడట సాధారణముగా యువకుడు మొదట ఒకానొక వ్యక్తి ఆంగిక సౌందర్యమునకు ముగ్ధుడై ప్రేమించ సాగునని, క్రమముగా దానిని దాటి ఆత్మ సౌందర్యము వైపు మొగ్గ చూపునని ప్లేటో అన్నాడు 7 ఈ ఆత్మ సౌందర్యమే దివ్య సౌందర్యము (Divine Beauty) అని, ఆత్మ సౌందర్యోపాసనము వికసిత హృదయులకు పరిణత బుద్ధులకు మాత్రమే సాధ్యమని, ఆ వ్యక్తులు గూడ పురుషులైనప్పుడ మాత్రమే సంభవమని ఈతడు సిద్ధాంతీకరించినాడు

ప్లేటో పతిపాదించిన ఈ ప్రేమ సిద్ధాంతము రినైజాన్సు యుగమున కొంతవరకు అవహేళన పాలైనది ఎచే క్యాస్టిగ్లియాన్ (Castiglione) మున్నగు విజ్ఞానులు సరిక్రొత్త వ్యాఖ్యానముతో దీనిని నిలబెట్టుటకు ప్రయత్నించిరి ఇంద్రియ తర్పణ మొనర్చు సౌందర్యమునుండి ఆత్మికమైన సౌందర్యమువైపు, ఆత్మిక సౌందర్యమునుండి ఆధ్యాత్మిక సౌందర్యమువైపు మానవుని నడిపించు మహత్తర శక్తియే (Platonic love) అని వీరు వెనుకటి అభిప్రాయమునకే వెల్లవేసి చూపిరి ఉత్తమ ప్రేమికుడు తాను ప్రేమించిన స్త్రీతో Intellectual గా తాదాత్మ్యము పొందవలెనని, అందుకు చుంబనము చక్కని సాధనమని క్రొత్త సిద్ధాంతము లేవదీసిరి 8 వీరు చుంబనము శారీరకమైన క్రియ గాక ఆత్మైక్యమునకు సాధనమని చెప్పుట విచిత్రముగానే యున్నది (Platonic Lover) యువకుడుగా నుండరాదని కూడ క్యాస్టిగ్లియాన్ అభిప్రాయపడెను, అరువది మూడేండ్ల వయస్సుగల మైకెలేంజెలో (Michelangolo) నలుబది యేండ్ల విక్టోరియా కొలోనా (Victoria Colonna) అను స్త్రీని ప్రేమించుట Plantonic Love కు ఆదర్శకమని ఈతడనెను ఒకవేళ ఈ Platonic Lover తరుణ వయస్కుడైనచో శారీరక వాంఛావలయమును దాటి పోవలెనని ఈతడు సూచించెను

ఈ వాదము ప్రకారము స్త్రీ పురుషుల మధ్య పవిత్ర రాగ బంధముండుటకు వీలున్నదని తెలిసినది ఇది ప్లేటో ప్రతిపాదించిన సిద్ధాంతమునకు భిన్నమైనదని స్పష మవినది ప్లేటో సిద్ధాంతమునకు భిన్నముగా క్యాస్టిగ్లియాన్ ప్రభృతులు చేసిన సిద్ధాంతమే Platonic Love అగునని అభిప్రాయము రాను రాను దృఢపడినది క్రమ క్రమముగా పదునేడవ శతాబ్దిలో ఇది పరిహాస పాత్రమై పోయినది జాన్ క్లీవ్‌ల్యాండ్ John cleaveland) అను కవి 'Platonic Love is nothing else but merely melancholy' అని విమర్శించెను సక్లింగ్ అను రచయిత ఎగ్లోరా Aglaura అను నాటకమున Platonic Love ను ఎగతాళి చేయుటకు ఒక పాత్రచేత ఇట్లనిపించెను "A mere trick to enhance the price of Kisses etc" 9

ఈ విధముగా Platonic Love రాను రాను ఎగతాళి పాలైనను కొందరు మహాకవు లీ సిద్ధాంతమునకు లక్ష్యము లనదగిన కావ్యములు సృష్టించిరి డాంటే వ్రాసిన Divine comedy లో, స్పెన్సరు వ్రాసిన Foure Hymnes లో ఈ సిద్ధాంతచ్ఛాయలే యున్నవి స్పెన్సరు Hymne in Honour of Beautie లో ఇంద్రియాతీత ప్రేమ Hymne to Intellectual Beautie లో ఆత్మ పరమాత్మల ఐక్యము నిరూపింపబడినది సానెట్లలో గూడ ఈ సిద్ధాంతమే తొంగిచూచుచున్నది షెల్లీ ప్రేమ తత్త్వములో దీని ఛాయలున్నవి

---

7 "The next stage is for him to reckon beauty of soul more valuable than beauty of body —Symposium

8 "For the Kiss, says castiglione, is rather union of soul than body since it has power to draw the soul to it self' and seprate it from the body" —'The Religion of Beauty in women by J B Fletcher

9 విలియం కార్ట్‌రైట్ అను కవి ఒక గీతములో ఇట్లు పరిహసించెను

"I climbed from sex to soul, from soul to thought
But thinking there to move,
Headlong I rowl'd from thought to soul and then
From soul I lighted at the sex again"

అమలిన శృంగార చర్చ :

రాయప్రోలువారు ఆశ్రమములన్నిటిలో గృహస్థాశ్రమ ధర్మమునకే పెద్దపీట వేసిరి. మంత్ర మహిమానుభూతి కలిగి తురీయాశ్రమము నవలంబించు బ్రహ్మర్షి గణము, 'నిజ బాహుబలస్ఫూర్తి'తో క్షాత్ర ధర్మము చేపట్టు నృపకులము 'ప్రేమసూత్రము'ను విడిచినవారుకారు. యాజ్ఞవల్క్యాదులగు బ్రహ్మర్షులు, జనకాది రాజయోగులు గృహస్థాశ్రమ ధర్మము నిర్వర్తించినవారే. అనగా వారును శృంగారము నాశ్రయించినవారే. శృంగారము గృహస్థాశ్రమ ధర్మములలో ముఖ్యమైనది. కాబట్టి రాయప్రోలువారు గృహస్థాశ్రమ ధర్మమును పైకెత్తిరి. తైత్తిరీయోపనిషత్తులో 'ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః' అని యున్నది. ఈ ప్రజా తంతువును అవిచ్ఛిన్నముగా కొనసాగించుటకు గృహస్థాశ్రమమే కదా మూలము! కాళిదాసు గూడ రఘువంశమున 'ప్రజాయై గృహ మేధినాం' అని ఈ ధర్మమునే బలపరచెను. గృహస్థాశ్రమములో సంతానము కొరకు శృంగారమును నిర్వర్తించుట రాయప్రోలు వారికిని సమ్మతమే. సంభోగ విధి 'సుప్రజాతంత్ర నిర్వాహ సూత్ర' మగుట వలన దానిని దంపతి నిష్ఠ ధర్మముగా భావించుచున్నారు. కాని, శృంగారమునకు సంయోగమే యున్న భావమును వీ రంగీకరించలేదు. కారణమేమనగా సంభోగ విషయ మయమైనది అది కార్యము కార్యమెప్పుడును అశాశ్వతమైనది కాదా. కాబట్టి దంపతి నిష్ఠమైనప్పటికి సంభోగ శృంగారము సమాదరణీయమే కాని, 'నవ్యుల' దృష్టిలో 'అక్షరానందసిద్ధి' దృష్టిలో అది అప్రధానమనిరి. ఇందుకు వారు పండితరాయలు వ్రాసిన 'మూఢాస్సంభోగ మిచ్ఛంతి' అను శ్లోకమును తెలుగులో అందించిరి. ఇచ్చట మూఢులనగా మూర్ఖులను వ్యాహారికార్థముకాదు మోహబుద్ధులని అర్థము. మోహమతులు కేవలము సంయోగము నిచ్చగింతురు. తాను మాత్రము 'వియోగ మాధుర్య లీలా విపాక మనుభవింప నశ్రాంతుడ'నన్న పండితరాయల భావమును తనదిగా ప్రవచించినార రాయప్రోలువారు. ఈయమలిన సౌందర్య (శృంగార) సమర్పణమే తమ ధ్యేయమని వీరు వక్కాణించినారు. ఈ భావమునకు ఉపశ్రుతి వంటిదిది.

> 'సురత సంస్పర్శ లేని ఈ శుచి మధురిమ-
> జీవితాను రాగములన్ చిలకరించు
> కాణదాని శృంగారము—' (రమ్యా)

'శృంగారః శుచి రుజ్జ్వలః' అన్న ప్రాచీనుల సూక్తియే వీరి అమలిన శృంగారమున కాలంబనము. శృంగారము సంయోగములో వికారము నొందును కాబట్టి దానిని వీరు పరిగణించలేదు. ప్రాచీనులు 'రతి'ని సంభోగ శృంగారమునకు స్థాయిగా పేర్కొనిరి. 'రతి' యనగా సురతమని వ్యావహారికముగా వ్యవహారార్థ ముకున్నది దీనిని వీ రొప్పుకోరు. రతివేరు, సురతమువేరు. సురతమనగా స్త్రీ పురుషుల లైంగిక సంబంధము. రతి 'రమ్' ధాతువు నుండి వచ్చినది. 'రమ్' (క్రీడాయాం) అనగా ఆనందించుట యని అర్థము. యోగులు ఆత్మారాములు అనగా ఆత్మరతి కలవారు. వైదిక సాహిత్యమున 'రతి' ఆనంద పరముగానే యున్నది. భగవద్గీతలోను ఈ యర్థములోనే యున్నది. 'యస్త్వాత్మ రతి రేవస్యాత్ ఆత్మతృప్తశ్చ మానవః' ఆత్మరతునికి కర్తవ్యాకర్తవ్యములు లేవని దీని తాత్పర్యము. రాయప్రోలువారు దీనిని ఈ యర్థములోనే గ్రహించిరి. మాధురీ దర్శనములో 'రతి' స్వరూపమును చర్చించిరి. వైష్ణవ మతములోని 'మధుర మాధురీ భావమును దృష్టిలో పెట్టుకొని దీనిని సమర్థించిరి. ఇందుకు నన్నయ వ్రాసిన 'శ్రీ వాణీ గిరిజాశ్చిరాయ' అను శ్లోకములోని 'స్త్రీ పుంసయోగము'ను సరిక్రొత్తగా వ్యాఖ్యానించిరి. స్త్రీపుంసయోగ మనగా కేవలము

సంయోగముకాదు. పాయుజ్యయుక్తి ఈ యర్థములో గ్రహించి స్త్రీ పురుష సంయోగమునకు యోగ ప్రతిపత్తి భాసింప జేసినవారు వీరు. ప్రాణుల కెల్లను రతి సర్వాంగీణమై విలసిల్లునని, కాని అది అమలినమై 'కళ్యాణ పరమ వర్చస్క ధురీణమై' మహా మాధురీ భావము నందుటకు (ఆత్మలు లయ మగుటకు) ఏ లెక్కడున్నదని వీరు ప్రశ్నించిరి. రతి చిత్పదార్థము. అది మొదట బీజ ప్రాయముగా నుండి క్రమక్రమముగా విస్ఫుటించి, పల్లవించి, కుసుమించి, ఫలించునని వీరి అభిప్రాయము. 'తరుణోదయ' (యౌవనోదయ) కాలమున అది పయోధర సుందరమై కామాభిముఖముగా నున్నను, క్రమేణ మిథు బంధు' మున 'నిర్జర పరిణతి' గొనునని వీ రనిరి. మొదట 'అంగజ ధర్మ కలాపమున గా నున్న 'రతి' అనంగ పరానంద శోభన స్ఫూర్తి' పొందు ననిరి. అనగా ప్రాథమిక దశలోని కాయ సంబంధమైన విషయకలాపము, అనుభావాదులచేత ఉత్తుంగమై, తుదకు అశరీరమైన పరానందములలో లీనమగును. మాక్ష ము సుందరములై మనస్సులో ద్రవించిన 'ద్రవరతులు' (Emotions) అశరీరమైన మథనములో బడి అమృతస్థితిని పొందునని, అదే ఆనందమని వీరి అభిప్రాయము.

ఈ విధముగా 'రతి'కి 'సురతము'నకు వీరు భేదము పాటించిరి. సురత స్పర్శలేని శుద్ధమైన అనురాగముగల 'అబోధ శృంగారము' సర్వోత్తమమైన దనిరి. అయితే దంపతులలో సురతస్పర్శలేని శృంగారము ఎట్లుండును ప్రశ్న జనించును. ప్రజాతంతువు కొఱకేకదా గార్హస్థ్యము! సంయోగములేనిది అది యెట్లు సాధ్యమగును? వీరు ప్రజాతంత్వర్థము దంపతుల సంయోగసిద్ధిని సమర్థించినవారే. అయినను అది యొక అవస్థకు మాత్రమే పరిమితమై యుండవలెనని, క్రమ క్రమముగా ఉత్తమ సంస్కారముగల దంపతులు శరీర విముక్తమైన సౌందర్యమును అర్చించవలెనని వీరి అభిప్రాయము. వయసు గడచిన కొలది వారి శృంగారము స్నేహ పర్యవసాయి కావలెనని వీరి అభిమతము. కాలము గడచిన కొలది భార్యాభర్తల సంబంధము కేవలము స్నేహాత్మకముగా పరిణమించునన్న భవభూతి భావమునే వీరు గ్రహించిరి.[10]

శృంగారమునకు రెండు దశ లున్నవి ఒకటి సంయోగము, రెండవది వియోగము. ఈ రెంటిలో వీరు వియోగమునకే ప్రాధాన్యము నిచ్చిరి. ఇది ఎంత వరకు సమంజసము? లాక్షణిక దృష్ట్యా వియోగ మన్నది ఒక అవస్థయేకాని, గమ్యమో లక్ష్యమో కాదు. 'నవినా విప్రలంభేన సంయోగం పుష్టి మశ్నుతే' అని కదా లాక్షణికోక్తి. విప్రలంభములేనిదే సంయోగమునకు పుష్టి కలుగదని దీని తాత్పర్యము. భంగ్యంతరముగా ఇందులో సంయోగమే లక్ష్యమని చెప్పబడినది.

కాళిదాసు వియోగములోనే ప్రేమ రాశీభూతమగునని చెప్పెను.

'స్నేహా నాహుః కిమపి విరహే హ్రాసినస్తే హ్యభోగా
దిష్టే వస్తు న్యుపచితరసాః ప్రేమ రాశీ భవంతి'
(మేఘ సందేశము)

దీనినే రాయప్రోలువారు

'సరస సాంగత్య సుఖ వికాసములకన్న
దుస్సహ వియోగభరమె మధురము సకియ'
(తృణ కంకణము)

అని చెప్పిరి. అయితే కాళిదాసాదులు చెప్పిన వియోగము ఎప్పుడో ఒకప్పుడు సంయోగమునకు దారి దీయునదే. రాయప్రోలువా రట్లుగాక వియోగమునకే చరమస్థాయి కలిగించినారు. అయితే వీరి విప్రలంభము విరక్తికి సన్నిహితమైనదికాదు.

'కనుల నొండొరులను జూచుకొనుటకన్న
మనసు లన్యోన్య రంజనల్ గొనుటకన్న
కొసరి 'యేమోయి' యని పిల్చుకొనుటకన్న
వెలుల కిలమీద నేమి కావలయు సఖుడ!

అని తృణకంకణ నాయికచేత వీరనిపించిరి. దీనినిబట్టి చూడగా వీరు ప్రతిపాదించిన వియోగము శరీర స్పర్శ లేనిదిమాత్రమే యని తేలును లాక్షణికులు దశావస్థలని చెప్పిన 'చక్షూరాగ మనస్సంగా'దులలో వీరు చక్షూరాగము మనస్సంగమము, ప్రలాపము (పిలుపు) ధ్యేయములని చెప్పిరి. పూర్వ సంప్రదాయములో ఇవి సంయోగ శృంగారమునకు సోపానముల వంటివి మాత్రమే వీనికి ప్రాధాన్యమిచ్చుటలోనే వీరి ప్రత్యేకత యున్నది. వీరి కావ్యములలో తృణకంకణము ఈ యమలిన శృంగారమునకు ముఖ్య గ్రంథము. ఇందులోని యితివృత్త మిది ఇరువురు యువతీ యువకులు చిన నాటినుండి ప్రేమించుకొందురు. విధి వశాత్తున నా రిరువురికి వివాహము జరుగలేదు. వారిలో యువతికి మరియొక పురుషునితో పరిణయమైనది. యువకుడు భగ్నాశుడై ఆమెను ధ్యానించుచునే కాలము గడుపు చుండును. నా రిరువురు కలిసికొన్నప్పుడు వారిలో ఏమాత్రము కామ వికారముగాని, సంయోగకాంక్షగాని కలుగదు. విధికి విలపించుటయె తప్ప సీసమెత్తయినను వారు మనోవికారములకు లోనుగారు. దర్శన భాషణములతో మనస్సులలో ఒండొరుల స్మరించుకొనుటతో జీవితమును గడపి వేయుటకు నిశ్చయించుకొందురు. యువకుడు వివాహము చేసికొనక అట్లే ఉండిపోవును. ఆ ఇరువురి మధ్య నెనుకటి చెలికారము మరింత పక్వమైనది. ఇరువురు అనుభవించినది వియోగమునే. ఆ వియోగబాధలోనే ఒక మాధుర్య మున్నదని, ఆ మాధుర్యమునే వారు జీవితమంత అనుభవింతురని రాయప్రోలువారి సిద్ధాంతము.

వీరి సిద్ధాంతమును లేవదీయుటకు రెండు కారణములు ఊహ కందుచున్నవి. ఒకటి. ప్రబంధ కావ్యములలో ప్రాయికముగా స్త్రీ భోగ్యవస్తువుగా చిత్రింపబడినది కచ కుచ వర్ణనలతో కవులు తృప్తిపడక నాభిని, నూగారును, వళులను గూడ వర్ణింపసాగిరి. ఈ ధోరణి తత్పూర్వ కావ్యములలో నైతమున్నను ముఖ్యముగా ప్రబంధ క్షీణయుగములో 'వేలము వెర్రిగా'గా మారిపోయినది. రాజకుమారి కనిపించగానే రాజకుమారునికి మరులు పుట్టును. ఆమెకు అదే జరుగును. ఫలితము విరహజ్వలనము. తదనంతరము 'శైశిరోపచారములు' దౌత్యము, పరిణయము, సంతానప్రాప్తి. ఈ విధముగా స్త్రీని కేళీవస్తువుగా పరిగణించుట రాయప్రోలువారికి బాధాకరముగా తోచినది. రెండవది నాటి సమాజమున అప్పు డప్పుడే ఆంగ్ల విద్యా నాగరకతల సంపర్కమువలన నూతన భావములు వీవసాగినవి. 'కాలేజీ విద్యల' వలన యువతీ యువకులు పరస్పరము చూచుకొనుటకు, మాటాడుకొనుటకు, కలిసి తిరుగుటకు వీలు చిక్కినది. వారు ఒకరి నొకరు ప్రేమించుకొనసాగిరి. సమాజములో ప్రాచీన విశ్వాసము లింకను పెళ్లగిల్లిపోలేదు. నవీన భావములు స్థిరపడలేదు. వానిపై పెద్దల ముద్ర పడలేదు. ఒక రకముగా ప్రాచీన నవీన భావములు ఘర్షణ స్థితిలో మున్న సంధియుగ మది. ఈ స్థితిలో యువతీ యువకుల స్వచ్ఛంద ప్రేమ ఎన్నో ప్రతి ఘాతములకు దారి తీసినది. నాటి కులమత వర్ణ వ్యవస్థ వారికి అడ్డు నిలిచినది. తత్పర్యవసానముగా వారి ఆశలు నడుమంతరముననే అడుగంటినవి.

---

10. 'కాలే నావరణాత్యయాత్ పరిణతే యత్ స్నేహసారే స్థితం
భద్రంతస్య సుమానుషస్య కథమప్యేకం హితత్ ప్రాప్యతే"
—ఉత్తర రామ చరిత్రము.

కొందరు సాహసులు తెగించి ముందు కడుగు వేసిరి సాంఘిక వ్యవస్థకు ప్రతికూలముగా తిరుగుబాటు చేసిరి ఫలితము, వారి జీవితములు చితికిపోవుట ఈ విధముగా నాటి సమాజములో ప్రేమ సిద్ధాంతమువలన కలుగుచుండిన దుష్పరిణామములను గమనించి రాయప్రోలువారు దీనికి పరిష్కారముగా 'అమలిన శృంగార' తత్త్వమును, వియోగాధిక్యమును సిద్ధాంతీకరించిరి వట్టి మాటలతో చెప్పక గట్టి కావ్యముల ద్వారా నిరూపించిరి స్త్రీని కేవలము భోగ్య వస్తువుగా చిత్రించిన ప్రాచీన వ్యవస్థను, కట్లు త్రెంచుకొనిపోవు యువతీ యువకుల నవీన ప్రేమావస్థను అదుపులో పెట్టుటకీ సిద్ధాంతమును స్థాపించిరి. ఈ దృష్ట్యా చూచిననేకాని వీరి సిద్ధాంతముల పారస్యము సుబోధము కాదు.

ఇక ప్లేటో ప్రేమ సిద్ధాంతమునకు, వీరి అమలిన శృంగారమునకు గల తారతమ్యము పరిశీలింతము. ప్లేటో దృష్టిలో స్త్రీ పురుషుల ప్రేమ నిషిద్ధమని ఈవరకే తెలిపియుంటిని. ఈ విషయములో వీరు పరస్పర భిన్న మార్గములలో ఉన్నారు రాయప్రోలువారు సంభోగ శృంగారము అప్రధానమని యన్నను స్త్రీని తుచ్ఛముగా చూడలేదు. పైగా స్త్రీని పురుషునికన్న ఒక మెట్టు ఎత్తుగానే చూచిరి. వీరి కావ్యములలోని పాత్రలలో స్త్రీలకే ప్రాధాన్యమున్నది వారినే ధీరస్వాంతలుగా సహనమూర్తులుగా, త్యాగజీవలుగా చిత్రించి, పురుషులకన్న వారిని ఉన్నత పీఠము అధిష్ఠింపజేసినవారు కాబట్టి ఈ విషయములో వీరికిని ప్లేటోకు ఏమాత్రము పోలికలేదు. ప్లేటో స్త్రీ పురుషులమధ్య ఆత్మ సంబంధమైన ఐక్యమునకు వీలులేదని, స్త్రీతో చెలిమి చేసినచో ఆమె శరీర సౌందర్యమునకు లోబడక తప్పదని, అందువలన స్త్రీ పురుషుల స్నేహమున కర్థము లేదని అన్నాడు రాయప్రోలువారు దీనికి భిన్నాభిప్రాయమును ప్రతిపాదించిరి. ప్రకృతికి ప్రతినిధి స్త్రీ ఆమె అవస్థాభేదమునుబట్టి ప్రేయసిగా, ఇల్లాలుగా, భగినిగా, 'సహచారిగా' జననిగా రూపొందునని, 'పురుష వృషభము'ల అంతరంగములను మసృణీకరించునది స్త్రీయేయని రాయప్రోలువారి విశ్వాసము. పైగా వీరి కావ్యములలో నాయికా నాయకులు సమానస్థాయిలోనుండి స్నేహము నెరపినవారు కాబట్టి ఈ విషయములోను వీరికి ప్లేటోకు పోలికలేదు. ఇక ఉన్న సామ్య మొక్కటే. శారీరక సౌందర్యముకన్న ఆత్మ సౌందర్యము గొప్పది ఆంగిక సంయోగముకన్న ఆత్మల సంయోగము గొప్పది ఈ తత్త్వమున ఇరువురు ఇంచుమించుగా ఒకే విధముగా ప్రతిపాదించిరి అంతమాత్రముననే వీరి 'అమలిన' శృంగారము (Platonic Love) ఒక్కటే యనుటకు వీలులేదు పైగా మూలతత్త్వములోనే ఈ రెంటికి ఎంత భేదమున్నదో పైన నిరూపింపబడినది

ప్లేటో ప్రేమ సిద్ధాంతముగాని, మన ప్రాచీనుల శృంగార రస తత్త్వముగాని సాధింపని మరియొక సిద్ధాంతమును రాయప్రోలువారు ప్రతిపాదించిరి. అదే శృంగార ప్రేయో వాత్సల్యాది రసముల విచిత్ర సమీకరణము శృంగారమునకు శుచి యను నామాంతర మున్నది శుచి యనగా జుగుప్సాది విరహితమై ప్రకాశించునది అని అర్థముకదా ఈ విశాలమైన అర్థములో రాయప్రోలువారు స్నేహమును, వాత్సల్యమును, శృంగారమునకు రూపాంతరములుగా గ్రహించిరి. శృంగారమునకు మమత, ప్రేమ అనురాగము, ప్రణయము, స్నేహము మున్నగు అనే కార్థములను భావించుకొనిరి ద్వేషాభావమైన సర్వ ప్రవృత్తులను 'శృంగార' వలయములోనే చేర్చుకొనిరి స్నేహ సురత వాత్సల్యములు ప్రేమకు అంగములని, ప్రేమయే అంగియని అనిరి (రమ్యాలోకములో) ప్రేమ శబ్దమును శృంగార పర్యాయముగానే గ్రహించిరి.

'విప్రలంభ సంభోగముల్ విస్తరించి
సంగ్రహించిరి శృంగార శాఖలయిన
స్నేహ వత్సలాదులః నతి స్నిగ్ధ హృదయు
లగు కవుల కిపు డవి వరేణ్యంబులయ్యె' (రమ్యా)

అను పద్యములో శృంగారమునకు స్నేహ వత్సలాదులు అంగములని (శాఖలని) స్పష్టముగా తెలిపిరి. ఇది అలంకార శాస్త్ర దృష్ట్యా పరిశీలించినచో నిలుచు సిద్ధాంతముకాదు అందుకే వారే దీనికి క్రొత్త వ్యాఖ్యానము కల్పించుకొనిరి శృంగారమునకు స్థాయీభావమైన 'రతి'ని ప్రాచీన లాక్షణికులన్నట్లుగా సంయోగము, కామము, అను అర్థములలో గాక, చిత్పదార్థము, ఆనంద బిందువు అను అర్థములలో వీరు స్వీకరించిరి శృంగారమునకు ఆనంద రూపాంతరమైన 'రతి'ని స్థాయిగా స్వీకరించినప్పుడు ప్రేయో వాత్సల్యాదులు శృంగార వలయములోనే వచ్చి చేరునని వీరు భావించిరి.

ఈ విధముగా సరిక్రొత్త వ్యాఖ్యానములతో రాయప్రోలువారు తమ సిద్ధాంతమును నెలకొల్పిరి తల్లికి పుత్రుని గండ చుంబనముతో కలిగెడు పులకరింపు ఒక రకమైన శృంగారమేయని వీరి భావము పూర్వావస్థలో అనగా పురుష సాంగత్య దశలో తరుణి పొందలేని లక్షరానందమును శిశు చుంబనాదులలో పొందునని వీరి అభిప్రాయము దీనిని వీరు పుత్ర శృంగారమనియున్నారు. తల్లి పసివాడైన తన పుత్రునిముందు గూడ వక్షోజములపై పైట లేకుండ ఉండలేదు. ఈ లౌకిక సత్యములోని ఔచిత్యమును వీరు తమ సిద్ధాంతమునకు సమన్వయింపజేసిరి "స్నానమాడి, పెన్నెరులరజార ముడిచి, నొసట కుంకుమ పాదాల పసుపు మెఱయ" తెల్లని వలువ ధరించి తులసీపూజ చేయు మాతృమూర్తి ధీర మంగళ రూపము మాతృశృంగారమనిరి ఈ దృష్టితో చూచినచో శంకరాచార్యులవారు దేవీ స్తన కలశములను వర్ణించుట మాతృశృంగారమే అనవలసి వచ్చును భువన సమ్మోహనుడైన పురుషునిజూచి 'ఇతని కే తల్లి పాలిచ్చినదో" యని జనులకు కలిగెడు భావములో మాతృ శృంగారమే తొంగిచూచుచున్నదని వీ రభిప్రాయపడిరి స్త్రీ పురుషుల మధ్యగాని, లేక ఏకలింగమునకు చెందిన వ్యక్తుల మధ్యగాని ఉండెడు సురత ప్రసక్తిలేని స్నేహభావమును వీరు స్నేహ శృంగార మనిరి రతి దేవతాపరమైనచో భావమని మన లాక్షణికుల అభిప్రాయము[11] రాయప్రోలువారు దీనినే ఆప్త శృంగార మనిరి దేవతలు ఆప్తకోటిలోని వారేకదా! ఇక సోదరీ సోదరుల నడుమగల ప్రేమ భావమున వీరు సోదరీ శృంగార మనిరి ఈ విధముగా శృంగార పరిధిని విస్తరింపజేసి, సమస్త ద్వేషా భావ ప్రవృత్తులను, ఆనందమూలకములైన భావములను శృంగార రసములో పర్యవసించునవిగా నూత్న సిద్ధాంతమును స్థాపించిరి అయితే (platonic Love) వలె వీరి తర్వాత ఈ అమలిన శృంగారము లవహేళనపాలు కాలేదు అంతగా ఆదరింపబడలేదు గూడ. నాయని, కృష్ణశాస్త్రి, వేదుల ప్రభృతుల వియోగ శృంగార కీర్తనముపై వీరి ప్రభావ మున్నది అంతేగాని వీరివలె 'అమలిన శృంగారమును' సమర్థించు కావ్యములు వారు వ్రాయలేదు. ఈ సిద్ధాంతములోని గుణాగుణముల కేమిగాని, అమలిన శృంగార మనుపేర సరిక్రొత్త ప్రయోగము చేసిన గౌరవము మాత్రము రాయప్రోలు వారికి దక్కినది అభినవ కవితకు ఆచార్య సదృశులు రాయప్రోలువారు

11. 'రతిర్దేవాది విషయావ్యభిచారీ తథాంచితః భావః ప్రోక్తః'
—కావ్య ప్రకాశము.

చరిత్రాత్మక నవల

శ్రీ నోరి నరసింహశాస్త్రి

చరిత్రాత్మక నవల అనగానే రెండు విరుద్ధ విషయాల కలయికగా తోస్తుంది. చరిత్రకు సత్యమే కావలె అందులో జరిగినదే కాని, కల్పన ఉండ రాదు. మరి నవల అంటే, అందులో ముఖ్యముగా కావలసినది కల్పన దానికి జరిగినదా అనే దానితో నిమిత్తములేదు. కల్పన హృదయంగమంగా ఉండ వలె. జరిగినది జరిగినట్లుగా చెప్పితే, ఎప్పుడో సకృత్తుగాగాని, పేలవంగా ఉంటుంది ఇట్లా పరస్పర విరుద్ధములైన రెండింటిని జోడించడము సాధ్యమా? అది సాధ్యము కాకపోతే, చరిత్రాత్మక నవల అస్తిత్వమే మరు మరీచిక అవుతుంది! ఆ విరోధము ఆభాసమాత్రమే ఐతే అది సాధ్యమవుతుంది.

చరిత్రాత్మక నవలను విమర్శ చేసేవారు తరుచుగా ఈ రెండింటి కలయిక ఎట్లా జరుగుతుందో తెలుసుకోలేక విమర్శలు సాగిస్తున్నారు

చరిత్రాత్మక నవల—ఈ సమాసములో నవల అనే శబ్దము, ఆంగ్ల ములో నావెల్ (Novel) అనే పదాన్ని మన ఆంధ్ర పండితులు సంస్కృ తీకరించి నిర్మించిన అపూర్వ సంస్కృత శబ్దము అది ఆంధ్ర దేశమంతటా వ్యవహారములో రూఢమై పాతుకొని పోయినది మనము కర్ణాటాదులవలె 'కాదం బరి' అని కాని, ఔత్తరాహులవలె 'ఉపన్యాసము' అని కాని, దానికి అన్వయించని సంస్కృత శబ్దాలు గ్రహించక, ఆ మాటకే సంస్కృత రూప మిచ్చినాము. ఈ సమాసములో ప్రధానమైన శబ్దము 'నవల,' 'చరిత్రాత్మక' అనేది దానికి విశేషణము, అంత ప్రధానమైనదికాదు అది చరిత్ర సంఘటన ఆధారంగా, ఆత్మగా చేసుకొని, నిర్మించిన నవల అన్నమాట. ద్రైయాజ్ డస్ట్ చరిత్రకారుడు సేకరించి పెట్టిన చిన్న ఎండిన మంటిబెడ్డల వలుసులను ఒకచోట ప్రతిష్ఠించి, దానికి ఇతర మృత్తికను కూడా మేళవించి, ఆ చరిత్రకారుడే తాను సంగ్రహించిన ఎండు ధూళితోపాటు ఏరి పెట్టిన జరిగిన విషయము అనే బీజము పోకుండా పదిలపరచి, పాదుచేసి, కల్పన అనే అమృతరసముచల్లి, మొక్కనుగాచేసి, పెంచి, చివరకు అది మహావృక్షమై పుష్పఫలవంతమయ్యేట్లు చేసినాడు ఆ నవలా కారుడు చేసిన పని అదీ! అంటే చరిత్రకారుడు సేకరించిన ఎండుమట్టిలో దాగి నిక్షిప్తమై ఉన్న బీజాన్ని, ఆ నవలాకారుడు ప్రాణవంతమైన మహావృక్షంగా పరిణ మింపచేసే మంచి వనపాలకునివలె పెంచి పెద్దది చేసినాడు

కార్లైల్ వంటివారి దృష్టిలో అసలు చరిత్ర అనేదే అట్లా ఉండవలె. మరి నవలాకారునికి అంతమాత్రమైనా స్వాతంత్ర్యము ఉండరాదా?

2

పాశ్చాత్యులు మృతులైనవారి కళేబరాలనే సమాధులలో పదిల పరుస్తారు అది వారి ప్రకృతి, వారి ఆచారము అట్లాగే వారు బహుకాలమునుండీ అక్కడ జరిగిన సంఘటనలను, ముఖ్యమైనవనీ అముఖ్యమైనవీ కూడా వ్రాత రూపంగా పదిలపరుస్తూ వచ్చారు అక్కడి చరిత్రకారులు పూర్వులు వ్రాసి పెట్టిన విషయాల నన్నిటినీ ఓపికతో గాలించి సేకరించి, గత చరిత్రను విస్తరిం రించి వ్రాయగలుగుతున్నారు. సందేహము కలిగినప్పుడు ప్రభుత్వానుమతితో ఎప్పుడో చనిపోయినవారి సమాధులు తెరిపించి సిద్ధాంతాలు చేసిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నవి కవులు, శిల్పులు, చిత్రకారులు, వాగ్గేయకారులు, రాజులు, మంత్రులు, ప్రభువులు, వారి భోగ స్త్రీలు, వర్తకులు, మతాచార్యులు, నటీ నటులు, వీరులు, జనాకర్షణకల అందగత్తెలు ఇంకా ఎందరెందరో, ఎప్పుడెప్పుడు ఏ యే విధంగా, ఎవరెవరితో ఏమేమి మాట్లాడినది ప్రవర్తించినదీ వ్రాయ గలిగినారు. ఆ యా కాలాల పుస్తకాలు, పత్రికలు, రికార్డులు, డైరీలు, ఉత్త రాలు, శాసనాలు, సమాధులపైన చెక్కే స్మారక వాక్యాలూ మొదలైన వెన్నెన్నో ఆధారాలు వాళ్లకు ఉపయోగపడుతున్నవి ఐనప్పటికీ, కొత్త ఆధారము దొరికితే ప్పటికి పాత సిద్ధాంతాలు తారుమారవుతున్నవి ఆంగ్ల మహాకవి షేక్సుపియరు జన్మగృహమని భావింపబడి, అనేక సంవత్సరాలుగా తీర్థ యాత్రికుల నాకర్షించి నది నిజముగా అతనిదికాదనీ, పచ్చి మోసమనీ ఈమధ్యనే పరిశోధకు లొకరు ప్రకటించి, సభ్యలోకంలో న్యూక్లియరు బాంబు ఒకటి విసరినారు. ఏది ఏమై నప్పటికీ, ఎంతో సూక్ష్మంగా ఆయా కాలాలలో జరిగిన విషయాలు తెలియ వస్తున్నందువల్ల, కొంతకాలమునుండి అక్కడ అద్భుతములైన చారిత్రాత్మక నవలలు పుట్టినవి. కొన్ని ప్రసిద్ధ కవుల, కళాకారుల, వీరుల, భోగస్త్రీల జీవి తాలకు సంబంధించినవి చిత్రకారుడైన (Van Gogh) వాన్‌గోగ్ జీవిత చరిత్రకు సంబంధించినది (Lust for Life) అనే నవల. అట్టి వాటిలో (The Map Maker) అనేది నావిక విద్యాం సుని జీవితచరిత్ర చిత్రిస్తుంది. (Madame Serpent, Zors Vasinty) ఎన్నెన్నో నవలలు పుట్టినవి ఆధారాలు దొరికినందున తైమూరువంటి ఆసియా వీరునికథ కూడా నవలారూపము వహించింది జెంఘిస్‌ఖాను మూలము కూడా అట్టివాటిలోనిదే.

మోషే (Moses) అనే నవల పోలెష్ ఆష్ వ్రాసినాడు. అది ప్రధానంగా బైబిలు పాత నిబంధనలో ఎక్సొడస్ మొదలైన పుస్తకాలు ప్రధానంగానూ, ఈజిప్టు దేశ చరిత్ర, ఆ ప్రాంతాల దేశ చరిత్రలూ ఆధారంగా చేసుకొని రచించిన నవల అందులో సంఘటనలు కన్నులకు కట్టేట్లు చిత్రించి నాడు. అందులో బైబిలులో విస్తారంగా అలౌకిక సంఘటనలు జరిగేందుకు అవకాశము ఉండే విధంగా చిన్న చిన్న మార్పులు చేశాడు. అయినా అనేక అద్భుత అలౌకిక సంఘటనలు ఉండక తప్పలేదు ఆ అలౌకిక సంఘటనలు ఉంచినందుకు ఆ గ్రంథకర్త నెవరూ తీవ్రంగా విమర్శించినట్లు తోచదు. అక్కడివారేమోకాని, మన నవ నాగరక విమర్శకులు మాత్రము వాటిని గూర్చి పల్లెత్తుమాట అనరు సగౌరవంగా వాటి ప్రస్తావన చేస్తారు మా దృష్టిలో అది కూడా నిస్సందేహంగా చరిత్రాత్మక నవలే! క్రీస్తు పుట్టకముందు ఉన్న వారిలో పశ్చిమాసియా, ఉత్తరాఫ్రికా, యూరపు, అమెరికా ఖండాలను ప్రభా వితం చేసిన వ్యక్తు లందరిలో మోషే అగ్రగణ్యుడుగదా! యూదులు క్రైస్తవులు ముసల్మానులూ అతన్ని నేటికీ భయ భక్తులతో భావిస్తారుగదా!

ఏది ఏమైనా, పైన, ముందు తెలిపిన విధంగా పాశ్చాత్యులు సాధిం చిన పద్ధతిని మనదేశంలో చరిత్రాత్మక నవలకాని, జీవితాత్మక నవలలుకాని,

వ్రాయడానికి ప్రయత్నించేందుకు కూడా అవకాశములేదు. మన కంత చరిత్ర సాధన సామగ్రి ప్రస్తుతములేదు. సరిగా అటువంటి చరిత్ర కూర్చేందుకే అవకాశము తక్కువగా ఉన్నప్పుడు, చరిత్రాత్మక నవల వ్రాయడము సాధ్యమా అని అడగవచ్చును.

సాధ్యమే అని మా ఆశయము. మోషేవంటి నవలలు వ్రాసే సామగ్రి మనకూ ఉన్నది. ఇట్టి ప్రయత్నాలలో శ్రీ మున్షీ రచించిన 'భగవాన్ పరశురాముడు' ఒకటి. శ్రీ రాహుల్ సాంకృత్యాయన్ రచించిన 'సింహసేనాపతి' ఒకటి.

అందులో మొదటిది నేటి జాతీయ భావాల దృష్టితో వైదిక పౌరాణిక వాఙ్మయాన్ని పునఃసృష్టి చేయడానికి యత్నించినది. రెండవది బౌద్ధ వాఙ్మయం పరమ ప్రమాణంగా వైదిక వాఙ్మయాన్ని గ్రహిస్తూ, నేటి కమ్యూనిస్టు దృక్పథంతో రచించిన నవల. ఉభయులకూ అనుయాయులు అనేకులున్నారు. గనుక వాటి గుణదోషాల జోలి మనకు వద్దు. మోషే లాంటి చరిత్రాత్మక నవలలు వ్రాసేందుకు మనకూ ఆధారాలు ఉన్నవని అనేందుకే ఆ రెండు నవలలూ ఉదాహరించాము.

3

అసలు చరిత్ర అంటే ఏమిటి? మనము చరిత్ర ఎందుకు వ్రాయవలె? ఎందుకు తెలుసుకోవలె? వార్తాపత్రికలో వార్తలు చదివినట్లే ఏమి జరిగినదో తెలుసుకోడనికేనా? ఈ విషయాలు మనము బాగా మననము చేయవలె!

ఈమధ్య మూడు రోజుల చరిత్రలో నిజంగా జరిగిన విషయాలలో కొన్ని జరిగిన ఉన్నట్లుగా ఈ క్రింద తెలుపుచున్నాను.

"ఒక రాత్రి నాకు నిద్ర పట్టలేదు. మర్నాడు 8, 10 నిముషాలకు గాని నిద్ర లేవలేదు. మొన్నరాత్రి గాఢ్డినాలు పుచ్చుకొని సుఖంగా నిద్రపోయినాను. నిన్న సూర్యోదయాత్పూర్వమే నిద్ర లేచాను. రాత్రి మళ్లీ నిద్ర పట్టలేదు. ఇవ్వాళ తల తిరుగుతూ ఉన్నా ఏడు గంటలకే లేచినాను. ప్రొద్దుటి భోజనంలో మొన్న కాబేజి, నిమ్మ వంకాయ, ఇవ్వాళ చిక్కుడుకాయ, కూరలు తిన్నాను—"

ఈ విధంగా జరిగిన మూడు రోజులలో నేను నిజంగా చేసిన పనులన్నీ వ్రాసుకుంటూ పోతే, కొన్ని సంపుటాల గ్రంథం పుట్టుంది. అన్నీ నిజంగా జరిగిన విషయాలే కాని, అవి చరిత్ర అనదగునా? నిన్నటివి, మొన్న, మొన్నటివి ఇవ్వాళ జరిగినట్లు వ్రాశామనుకొందాము. అంతమాత్రముచేత సత్యము తలక్రిందులైపోతుందా? మా దృష్టిలో అది చరిత్రే కాదు. 'రాఘవుని గుమ్మడికాయ తిన్నాడు, వంగుని వంకాయ తిన్నాడు' అని మనము నమ్మినా కూడ సేవ చేసే చరిత్ర అవుతుంది.

అట్లాకాక, ఈ మూడు రోజులలో నా జీవితాన్ని మంచికో, చెడుకో అల్పత్వానికో ఉదాత్తతకో, మలచడానికి కారణభూతమైన సంఘటన ఏమైనా ఉంటే, అది చరిత్ర అవుతుంది. అది కూడా నా చరిత్రే! ప్రపంచం చరిత్రలో దానికి కూడా స్థానమే ఉండదు.

దేశ చరిత్రకుకాని, ప్రపంచ చరిత్రకుకాని ప్రధాన సంఘటనలే ప్రాణపదాలు. అట్టివే కాపాడుకోవలె. కాని ప్రతి స్వల్ప విషయమూ కాదు. జరిగిన విషయాలూ ఉన్న మనుష్యుల పేర్లూ తారీఖులూ చరిత్రకు ఎముకల వంటివి. శరీర వర్ణనములో నిమగ్నుడై, దానిని సజీవముగా చేసే ప్రాణాన్నే చరిత్రకారుడు విస్మరిస్తే ఎట్లా? ఆ శరీరాన్నీ ప్రాణాన్నీ విస్మరించినా విస్మరించవచ్చుకాని, ఆ రెండింటికీ అధిష్ఠానమైన ఆత్మను మాత్రము చరిత్రకారుడు మరవరాదు. అది విస్మరిస్తే అతడు చరిత్రకు తీరని అపచారము చేసినవాడవుతాడు.

ఈ విధంగా ఆలోచిస్తే చరిత్ర పరమార్థము మన పురాణ కర్తలు ఎరిగినంత బాగా నేటి చరిత్రకారులు ఎరుగుదురా అనే సందేహము కలుగుతుంది. రామాయణంలో భారత భాగవతాలలో ఎన్నో ఉపాఖ్యానాలున్నవి. పురాణాలలో ఎన్నో కథలున్నవి. ఒక్కొక్కటి చదువుతున్నప్పుడు, 'ఇది కల్పితకథ కాదు. జరిగిన సంఘటన ప్రధానంగా చేసుకొని పుట్టిన కథే' అనిపిస్తుంది. ఆ కథలో చెప్పిన కాలంలో జరిగి ఉండక పోవచ్చును. ఆ పేరుగల వాడికి గూడా జరిగినది కాకపోవచ్చును. కాని, ఎవరో ఒకరికి, ఏదో ఒక దేశంలో, ఏదో ఒక కాలంలో, తప్పకుండా జరిగిందే. దానివల్ల ఈనాటికి గూడా మనము నేర్చుకోదగినది ఎంతో ఉన్నది. అటువంటి సంఘటన పోకుండా సేకరించి పెట్టుట చరిత్రకారుని ప్రథమ కర్తవ్యము. అది ఏ రూపంతో మనకు ప్రదర్శించినా చరిత్ర కాకపోదు. అదే చరిత్ర!

మన పంచాంగాలు సృష్టి జరిగి, ఇప్పటికి 195 కోట్ల 58 లక్షల 85 వేల 63 సంవత్సరాలు అయినవి అని తెలుపుతున్నవి. అంటే అసలు సృష్టికాదు. మన మన్వంతరానికి సంబంధించిన సృష్టి. ఆ సృష్టిలో మన మిప్పుడు 28వ కలియుగంలో ప్రథమ పాదంలో ఉన్నాము. మనము రోజూచేసే సంకల్పంలో చెప్పుకుంటున్నాము. విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఈ భూమిమీద మొదటిజీవి ఆవిర్భవించినది అని లెక్క వేస్తున్న కాలము కూడా, సుమారుగా మన పాత పంచాంగాల లెక్కకు సరిపోతుంది. ఈ సరిపడటము ఆనుషంగికమే కావచ్చును. మన పురాణ కథలు వాటిలో ఉన్నట్లు సరిగ్గా అట్లాగే జరిగినవని నమ్మగలిగేటంత విశ్వాసము మాకు ఉన్నదని తలపవద్దు. కాని, మనకంటె వాస్తవంగా మన పురాణ కర్తలకూ, వాటిని గ్రంథనము చేసిన వ్యాసులకూ కాలము ఎంత నిరవధికమైనదో దాని భావన కలదు. నిరవధికమైన ఈ కాలంలో చరిత్రగా ఏది వ్రాసి ఉంచవలెనో, వారెరిగినంత బాగా మనకు తెలియదేమో అనిపిస్తుంది. మనకు మన మీదఉన్న అభిమానంచేత, మన నేటి సంకుచిత భావాలే, విస్తృతికల ఉదాత్త భావాలనే అజ్ఞానమువల్ల వాటితత్త్వము గ్రహించలేక పోతున్నామా అనిపిస్తుంది.

గ్రీకు చరిత్రకారులలో ప్రథముడైన హెరొడోటస్, ఎంతో మైన చరిత్ర వ్రాస్తున్నానని, ఎన్నో అభూత కల్పనలు వ్రాసినాడు. అయినా అతనిని చరిత్రకారులలో రాజు అని గౌరవిస్తున్నాము. చీనానుండి వచ్చిన యాత్రికులు తమ అతిశయము వర్ణించుకుంటూ వ్రాసిన వ్రాతలన్నీ ప్రమాణభూతంగా తీసుకొంటున్నాము. ముసల్మాను చరిత్రకారులు, క్రైస్తవ చరిత్రకారులు, వ్రాసినదంతా చరిత్ర అని మింగగలుగుతున్నాము. అవి తరచుగా మన పురాణాలలో చేరిన పుక్కిటి పురాణాలకు ఎంతమాత్రమూ తీసిపోవు. అటువంటివే మనుష్యులు వ్రాసుకొను డైరీలు, ఉత్తరాలు వ్రాతలూ!

4

నవల స్వరూప మేమిటి? అది ఎప్పుడో ఏదో రూపంతో మొదట ఇటలీలోనో, ఫ్రాన్సులోనో ఆరంభమైనదని పాశ్చాత్య విమర్శక చరిత్రకారులంటారు. కాని, అప్పటినుంచి ఇప్పటివరకు చూస్తే, అది ఎన్నెన్ని కాలాలలోను, దేశాలలోనో ఎందరో నవలాకారుల చేతులలో లెక్కలేనన్ని ఆకారాలు ధరించింది, ఇంకా ధరిస్తున్నది. దాని స్వరూపము ఇది యని నిర్ధారణ చేయలేము. అది ఒకానొక అనిర్దిష్ట స్వరూపముకల సాహిత్య ప్రక్రియ. అదే దాని విశిష్టత. అందులోనే దాని శక్తి ఉన్నది.

అది నాటక రూపంగా ఉండవచ్చు. కథన రూపంగా ఉండవచ్చును. ఆత్మకథవలె, జీవిత చరిత్రవలె, కొన్ని తరాల కుటుంబ చరిత్రవలె ఉండవచ్చును. డైరీ రూపంగా, లేఖలుగా కూడా ఉండవచ్చును. కర్త నేర్పుకొద్దీ ఎన్నో ఇతర రూపాలు పొందవచ్చు. ఈ ప్రక్రియలలో కొన్నిటిని సమ్మిశ్రము చేసి, కొంత నాటకంగా, కొంత కథగా, కొంత లేఖలుగా, కొంత డైరీగా ఉండవచ్చు. పెద్దది కావచ్చు, చిన్నది కావచ్చును. ఒకే కథగా సూటిగా నడవవచ్చు. అనేక కథలు కలసి నదులన్నీ కలసే మహా సముద్రముగా ఉండవచ్చును. కూర్పులో బిగువేకాక, సడలింపు కూడా ఉండవచ్చు. కాదంబరి, దశకుమార చరిత్ర, సింహాసనద్వాత్రింశతి, భోజచరిత్ర, పంచతంత్రము, హితోపదేశము, నీతిచంద్రిక కూడా నవలలుగా పరిగణించేందుకు అవకాశము కల్పించవచ్చును.

పద్యకావ్యముగా ఉన్నా, కళాపూర్ణోదయము మన విమర్శకులు నవల అంటున్నారు. ప్రస్తుత కాలములో పాశ్చాత్య దేశాలలో ఎక్కువ వాడుకలోకి వస్తున్న నవలా రూపాలే ఆదర్శప్రాయంగా గ్రహించడము మాత్రము పొరపాటు. ఫాషను అందుకు అంగీకరించవచ్చుగాని, సద్విమర్శకు లంగీకరించరు. ఒక విధంగా ఆలోచిస్తే, పాశ్చాత్యుల ఫాషనులకు ఎంత దూరంగా ఉండగలిగితే అంత మంచివి సృష్టి చేయుగలమేమో!

దానికి కారణము ఒకటే. పాశ్చాత్య నవలాకారులకు నవలా రచన వృత్తి. వృత్తిలో ముందుకు రావలెనంటే ఏదో ఒక విశిష్టత, కొత్తదనము చూపవలె. దానికి గుణముతో నిమిత్తములేదు కొత్తదనముంటే, దాన్ని ఆకాశానికి ఎత్తి అడ్వర్టైజుచేసే ప్రకటనకర్త లభిస్తాడు. అడ్వర్టైజుమెంటుమీద తమ సాహిత్య రుచులు మలచుకొని, మేమే ఎక్కువ టేస్టు కలవారని ఆనందించే గొర్రెమంద చదువరు లున్నారు. అట్టి వాళ్లకు అనుగుణంగా వంతపాటలు పాడే విమర్శకంమన్యులు కోకొల్లలు ఆ గ్రంథాలు మఖలో పుట్టి, పుబ్బలో పడిపోయే గడ్డి మొలకలు. ప్రతి సంవత్సరమూ, బెస్టు సెల్లర్సుగా ప్రపంచఖ్యాతి పొందుతున్న గ్రంథజాతమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనము వాటి ప్రయోజనము ఇతరులతోపాటు రచయితకు కూడా జేబులు నాలుగు డబ్బులతో నిండడమే వాటి ప్రయోజనము కావ్యసిద్ధి కాదు, ద్రవ్యార్జనము, సద్విమర్శకు డెవ్వడూ వాటినిగూర్చి తీవ్రముగా ఆలోచించడు.

మన ఆంధ్రదేశంలో నవలా రచన ఇంకా వృత్తిగా పరిణమించలేదు. ఆర్థికవేత్తలు అది దురదృష్టమంటున్నారుకాని, మా బోంట్ల దృష్టిలో అది అదృష్టమే ఈ మధ్యనే కొద్ది కొద్దిగా అది వృత్తిగా పరిణమిస్తున్న సూచన లున్నవి. దానికి అనుగుణంగానే దాని స్థాయి దిగజారుతున్నది ఆవిధంగా దిగజారనివాటినే మనము నవలలుగా పరిగణిద్దాము నవల కూడా సాహిత్య శాఖలలో ఒకటి కాబట్టి సాహిత్యము అనిపించుకోడానికి ఉండవలసిన సామాన్య ధర్మాలు తప్పనిసరిగా దానికి కూడా ఉండవలెనని విధించడములో విప్రతిపత్తి ఉండరాదు.

నవలాకర్తకు విస్తారమైన అవకాశమున్నది. చిన్న కథలోవలె మినియేచరు పెయింటరుపడే సంకోచవ్యథ లేదు. పెద్ద కథకువలె ఒకే కాలువలోసాగి ప్రవహించ నక్కరలేదు. నాటికలు, నాటకాలవలె ప్రదర్శనశాలలమీదను, నటీటుల స్త్రైత్య భ్రమలమీదను, అరసికులైన ప్రేక్షక మహాశయుల దయాధర్మభిక్షములమీదను ఆధారపడవలసిన బాధలేదు. నాటకానికి ప్రాణభూతా లయిన సంభాషణలో వైచిత్రి, నాటకీయ సంఘటనలు గ్రహించి, వాటితో కవితాశక్తి జోడింపవచ్చును. మధ్య మధ్య సంగీతము చేర్పవచ్చును. విజ్ఞాన సంపదలంతా ప్రతిఫలింపజేయవచ్చును. కాకపోతే, కథా కథనమే ప్రధాన గుణముగా చేసుకొని, నాటకీయత అంగముగా చేసికోవచ్చును. నవలను ఎన్నెన్ని విధాలుగానో ఎన్నెన్ని సాహిత్యశక్తులతో ప్రభావింపజేసేందుకు అనంతమైన అవకాశాలు ఉన్నవి ఇనప్పటికి మన కందిన సాహిత్యశాఖ లన్నిటిలో నవల పరాకాష్ఠ నందినది. "నాటకాంతం సాహిత్యమ్" అనే నానుడి 'నవలాంతం సాహిత్యమ్'గా మనము మార్చుకోవచ్చును.

5

పైన వివరించిన స్వరూపంగల చరిత్రతో కూడిన నవల, చరిత్రాత్మక నవల అనదగి ఉంటుంది. ఆవిధంగా గ్రహిస్తే ఆ విశేషణ విశేష్యాలకు విరోధము కనిపించదు. పైగా అవి రెండూ చాలా సన్నిహితమైనవని విజ్ఞులైన వారికి గోచరింపక మానవు.

సమకాలిక రచనల గొప్పదనముకాని, అల్పత్వముకాని సరిగా లెక్కవేయుట మన మెంత సమర్థులమైనా, ఎంత నిష్పక్షపాతంగా ఉండదలచినా, కష్టసాధ్య మని విజ్ఞులందరికీ తెలిసిన విషయమే. కొంచెము దూరమునుండి చూచినప్పుడే కాని, కావ్యపు నిజమైన విలువ మనకు గోచరించదు.

అదేవిధంగా మనము కొంచెము దూరమునుండి వ్యక్తులను సంఘమును సంఘటనలు తిలకించినప్పుడేకాని, వాటి వాటి విలువలు నిజ స్వరూపంతో భాసించవు. అప్పుడేకాని అవి కావ్యత్వంగల రచనలకు ఇతివృత్తాలయ్యేస్థాయికి రాలేవు. ఈ కారణమువల్లనే అన్ని కాలాలలో, అన్ని దేశాలలో తమ పూర్వ చరిత్రకు సంబంధించిన వీరుల కథలూ, సంఘటనలూ తరుచుగా కావ్యాల ఇతివృత్తాలుగా రచయితలు గ్రహిస్తూ ఉంటారు. అంతమాత్రముచేత ఏ కాలపు సంఘటనలు ఆ కాలంలో నవలలుగా, కావ్యాలుగా రూపొందించరాదనికాదు. అది కష్టసాధ్యమైన పని. ఆపని సాధించగల కావ్యకర్తలు అరుదు. ఒకవేళ ఎవరో ఒకరు అట్టిది సృష్టించినా, దానిని సామాన్య పాఠకలోకము గుర్తించదు. వారేకారు వారిలోనుంచే పుట్టుకొనివచ్చే, ఫాషనబులు, విమర్శకులు కూడా గుర్తించలేదు తాత్కాలిక ఫాషనే వారికి రసవంతమైనదిగా, అపూర్వమైనదిగా అభ్యుదయకరమైనదిగా భ్రాంతిపడి, పత్రికలలో వ్యాసాలు నింపుతుంటారు. అవి పసిపిల్లలు మాట్లాడే పెద్దరికపు మాటల వంటివి, వినోదము కలిగిస్తవి.

ఈ పసి విమర్శకులు చారిత్రక నవలలనుగూర్చి వ్రాసే మామూలు పడికట్టుమాట లివి: "ఈమధ్య కొందరు నేటి సమాజమును, నేటి సమస్యలను ఎదుర్కొనలేక, తమ భావాలకు అనుగుణంగాఉన్న పూర్వకాలాలను ఆశ్రయించి నవలలు వ్రాస్తున్నారు."

ఇటువంటి వ్రాతలలో కావ్య గుణాలకు సంబంధించిన అజ్ఞానము ఎన్ని విధాలుగానో వ్యక్తమవుతుంది. నేటి సమాజాన్ని చిత్రించనిది నవలేకాదా, కావ్యమే కాదా? సామాజిక సమస్యలు తీర్చడమేనా కావ్య ప్రయోజనము? ఈ వ్రాతలే కావ్య స్వరూపాన్ని రూపిస్తూ ఉన్నట్లయితే, వచ్చే ఫలితాలు కొన్ని ఉదాహరిస్తాము.

టాల్‌స్టాయి తన 'యుద్ధము—శాంతి' అనే నవల నెపోలియను చేసిన రష్యా దండయాత్ర ఆధారంగా తీసుకొని వ్రాశాడు. అందుకు చరిత్రకారుల వ్రాతలతో తృప్తిపడక, స్వయంగా చరిత్రాధారాలు మళ్లీ గాఢంగా పరిశోధించి వ్రాశాడు. ఆయన ఋషివంటివాడు గనుక, అన్ని విశేషాంశాలు తెలిసినా, దేని కెంత ప్రాధాన్య మివ్వవలెనో విస్మరించక, అత్యద్భుతమైన నవల సృష్టించగలిగినాడు. అది చరిత్రాత్మక నవల అనడానికి సందేహం లేదు ఆదర్శప్రాయమైనది కూడాను. అంత గొప్ప నవల గత శతాబ్దంలోగాని, ఈ శతాబ్దంలోగాని పుట్టలేదు అటువంటిది కూడా తన కాలపు సమస్యలు ఎదుర్కొనలేక పూర్వకాలాన్ని ఆశ్రయించిన 'పనికిమాలిన' నవల కావలసివస్తుంది.

అంతేకాదు! జగత్ప్రఖ్యాతిగన్న ఉత్తమోత్తమ రచనలు ఈ విమర్శకు సెంపిండివలె ఎగిరి పోవలె! గెటే 'ఫాస్టు' మిల్టన్ 'పారడైజు లాస్టు' షేక్స్పియరు నాటకాలన్నీ, వర్జిలు ఈనిడ్ గ్రీకు విషాద నాటక కర్తల నాటకాలు, హోమరు 'ఇలియడు—ఒడిస్సీ'లతో సహా ఎగిరిపోవలె. మనమూ, మన ఫాషనబులు పిల్లల విమర్శకులూ, ఎన్ని గంతులు వేసినా, ఆ మహాగ్రంథాలకు చలన ముండదు. అవి కావ్య హిమాలయాలు!

అటువంటి విమర్శలు అంగీకరిస్తే మరొక చిత్రమైన ఫలితం కూడా తప్పనిసరిగా కలుగుతుంది. నవలాకారులు నేటి కాలపు 'డాన్ క్విగ్జాటు'లుగా తయారు కావలె. సమాజం మరమ్మతుకై కొందరు తయారు అవుతున్నారు కూడాను.

కాబట్టి కొంచెము పూర్వకాలానికి పోయినప్పుడేగాని, కవిగాని, నవలాకారుడుకాని, సామాన్యంగా ఉత్తమస్థాయిని అందుకొనే రచన చేయడము కష్టసాధ్యమైనపని ఈ కాలానికి సంబంధించిన ఇతివృత్తం గ్రహించినా, దాన్ని కొంచెము దూరంలోఉంచి, దర్శింపగల సమర్థత ఉన్నప్పుడే, ఉత్తమకోటికి వచ్చే రచన చేయగలుగుతాడు.

ఇందుకు ఉదాహరణంగా స్వానుభవము ఒకటి ఉదాహరిస్తాను. ఈ మధ్య చీనా రాక్షసంగా మనమీద చేసిన దండయాత్ర ఉన్నది. అది అందరినీ వలెనే, నన్నూ బాధించింది. ఒక్క భారత వీరుడి మృతికి ప్రతిగా, వెయ్యి మంది చీనావాళ్లు హతమారవలెననిపించింది. వాళ్లు ఆక్రమించిన భూభాగా

వికి బదులుగా, మనను విజృంభించి చీనా దేశమంతా ఆక్రమించవలెననిపించింది "అయ్యో, మన ప్రభుత్వము మెక్‌మహానురేఖవరకే తిరిగి గెలుచుకుంటామని బలహీనపు పలుకులు పలుకుతుందేమా—ఆ మన మానస సరోవరము, ఆ మన సదాశివుని నివాసస్థానమైన కైలాసమూ, మన భూభాగంతో ఉండేటట్లుగా సింధు, బ్రహ్మపుత్రా నదుల జన్మస్థానాలు కలిపేరేఖ, మన ధ్యేయమని యైనా ప్రకటింపదేమో అని విషాదము కలిగేది! కాని ఇంత ఆవేశము కలిగినా నావోట ఒక్క పద్యము రాలేదు నాటిక రాలేదు ఎందరో ఎన్నో కావ్యాలు వ్రాస్తున్నారు. పాటలు పాడుతున్నారు అవి ఏవీ నాకు కావ్యదృష్టితో అవలోకించినప్పుడు రుచించడములేదు

మరొక్క విషయము! చీనాకు 'డ్రాగను' సంకేతముకదా! దానికి సంస్కృతి శబ్దము ఏమా అని ఆలోచించినాను శరభమో, శరభసాళువమో కావచ్చు ననిపించింది తృప్తి కలుగలేదు 'అహి' అనే పేరుతో వృత్రాసురుణ్ణి ఋగ్వేదము కొన్నిచోట్ల వ్యవహరించింది. వేదమున ఆంగ్లంలోకి అనువాదము చేసిన విద్వాంసులు ఆ 'అహి'ని 'డ్రాగన్' అని అనువాదము చేసినారు నాకు. వృత్రాహిని వజ్రముతో ఛేదించిన ఇంద్రుని వర్ణించిన ఋక్కులమీదికి మనస్సు ప్రసరించినది నాకు తెలిసినంతవరకూ మరి ఎవరికీ ఈ విధంగా ప్రసరించలేదు. నాకైనా అది ఇంతవరకూ కావ్యరూపంతో దర్శన మీయలేదు. ఆలోచించగా నా హృదయము ప్రస్తుతము చీనాపై ద్వేషంతో కశ్మలమై ఉన్నది ఆ కశ్మల భావము శాంతిస్తేనేకాని, రసవంతమైన కావ్యరూపముపొందే స్థాయికి రాదేమో అనిపిస్తున్నది.

6

ఈవిధంగా యోచిస్తే, కావ్య ప్రక్రియ లన్నిటిలో, నవల ఉత్తమమైనదనీ, నవలలలో కూడా చరిత్రాత్మక నవల ఉత్తమోత్తమమైనదనీ, కావ్యతత్త్వవేత్తలకు భాసింపక మానదు ఈ ప్రతిపాదనము వింతగానే తోచవచ్చును గాని, టాల్‌స్టాయి 'యుద్ధము—శాంతి' నవల స్థాయికి వచ్చిన కావ్య మేదైనా ఈ రెండు శతాబ్దాలలో పుట్టినదేమో ఆలోచింపగోరెదను.

అంతేకాదు రామాయణమూ, మహాభారతమూ మనము ఇతిహాసాలంటున్నాము. అవి మహా కావ్యాలని కూడా అంటున్నాము సంప్రదాయ దృష్టితో ఆ రెండూ ఆ కాలములలో ఉన్న కవులు రచించినవే ఐతే అవి గొప్పవి ఎట్లా ఐనవి, అని సంప్రదాయ దృష్టితో మమ్ము ప్రశ్నింపవచ్చును. వాల్మీకి తపస్వి అతడు ఆ కాలపు చరిత్రను దూరమునుండి నిర్మలమైన దృష్టితో దర్శింపగలిగిన ఋషి. అట్లే వ్యాసుడు కూడా, భారతములోని ప్రధాన పాత్రలందరితో సంబంధమున్నవాడైనా, అంటించుకొనకుండా ఉండగలిగిన మహర్షి తన తపోవనంలో శాంతంగా ఉండి, ఇతిహాసము మననము చేసి, స్వచ్ఛమైన హృదయదర్పణలో ప్రతిఫలింపజేసుకొని రచన కుపక్రమించిన మహాకవి అందువల్ల వారిద్దరూ ఆ సమకాలిక ఇతిహాసాలను మహా కావ్యాలుగ చేయగలిగినారని సమర్థించవచ్చును.

అట్లాకాక, ఆధునిక విమర్శకులు నిర్ధారణ చేయుచున్నట్లు, ఆ రెండూ ఎంద రెందరో వ్రాసిన ఎన్నెన్నో కథలు ఏదోవిధంగా ఒక రిద్దరిచేతనో, పలువురిచేతనో కూర్చబడిన గ్రంథాలుగానే భావించడమూ మాకు సమ్మతమే. ఎట్లా భావించినా, అవి ఇతిహాసాలు కాకపోవు. వాటిలో వర్ణించిన ప్రతి చిన్న అంశమూ జరిగి ఉండక పోవచ్చుగాక! కాని మొత్తముమీద ఆ రెండు కావ్యాలలో నిబంధించిన కథలు నిజంగా జరిగిన ఘటనలమీదనే ఆధారపడియున్నవని నిశ్చయించడానికి ఏ మాత్రము సంకోచింప నక్కరలేదు వాటిలో ఒకానొక కాలమునాటి సాంఘిక రాజకీయ ధార్మిక వ్యవస్థలూ, యుద్ధ పద్ధతులూ ఆధ్యాత్మిక విచారణలూ సత్య స్వరూపంతో ప్రదర్శించబడినవి అనడానికి ఏ మాత్రము సందేహములేదు ఆ రెండు మహా గ్రంథాలకూ భారతీయ సంస్కృతి మీద ఉన్న ప్రభావము, మరి దేనికీ లేదనడము అతిశయోక్తి కాదు, అవి వేదమూలాలే అయినా, వాటికి ఉన్న ప్రభావము వేదానికి కూడా లేదంటే, వైదికనిష్ఠులు కూడా కాదనరు ఆ రెండు గ్రంథాలే కనుక మన సంస్కృతికి దిద్ది ఉండకపోయినట్లయితే, మన దేశములో నాగరకత ఎంత అధోగతి పాలయ్యేదో ఊహించలేము. అందుకు వాటి ప్రభావములే ఇతర దేశ చరిత్రలే ప్రత్యక్ష సాక్ష్యాలు

వాటిలో రామాయణము పూర్తిగాను, మహాభారతము ఎక్కువ భాగమున్నూ పద్యాత్మకంగా ఉన్నవి కాని, వాటి భాష కాళిదాసాది పద్య కవులుగాని బాణభట్టాది గద్యకవులుకాని క్లిష్టతర సంస్కృతము కాదు. నేడు మనము వచన రచనగా భావించే భాషకు మిక్కిలి సమీపంగా ఉండే పద్యరూపంలో ఉన్న భాష. ఆ రెండూ ఐతిహాసిక కావ్యాలన్నా అనవచ్చును అట్లుకాక, వాటిని పద్య రూపంలో ఉన్న ఐతిహాసిక నవలలు అన్నా దోషములేదు మాట మార్పే కాని, స్వరూపములో భేదములేదు.

అందులో ఒకటి గంగా ప్రవాహమువలె స్వచ్ఛముగా ప్రవహించే మహానది రెండవది అనేక మహా నదులను తనలో భరించిన క్షీరసాగరము నేటి చరిత్రాత్మక నవలాకారుడు పూర్వపు వ్యాస వాల్మీకి మహాకవుల అడుగుజాడలలో నడిచే అనుయాయి. వారి ఆదర్శ కవులు వ్యాస వాల్మీకులు!

వారు చరిత్ర శల్యాలూ, భస్మమూ సంచయనముచేసే ప్రేతకర్మకు యజమానులు కారు సమాధులలో క్రిమిదష్టమై పోయిన మజ్జా మాంసాల కోసము మట్టి కుళ్ళగించే నక్కలు, కుక్కలుకారు, దాని నాస్వాదించే రాబందులు గద్దలు కారు వారు చరిత్రయొక్క సత్య స్వరూపాన్ని ప్రదర్శించడానికి యత్నించే మౌనులు! వారి భాష తేటగా ఉండి, రమ్యమై సంగీతమువలె శ్రుతిలయరాగబద్ధమై ప్రసరించి రస హృదయాలకు హత్తుకోవలె!

ఇది చరిత్రాత్మక నవలాకారుల ఆదర్శము! దాని స్వరూపము ఎంతవరకు గ్రహింపగలిగినాము, ఎంతవరకు అనుసరించగలిగినాము—అని ఒక్కొక్కరము ప్రశ్నించుకొని, చరిత్ర నవలా కారులము అనుకునేవారు ఆత్మ పరిశీలన చేసుకోవలసి కూడా ఉన్నది సుమా!

శ్లోకాభినయ సంప్రదాయము



శ్రీ జగన్నాథశర్మ

శాస్త్రీయ సంప్రదాయాన సారంగా శ్లోకాన్ని భరత నాట్యం స్టేజి మీద అభినయించేది ఎట్లు? అందుకు కాళిదాసు రచించిన శ్లోకం తీసుకుని కర్ణాటక హంపీ—విజయనగర సంస్థాన భరతాచార్యుడయిన తోడరమల్ల కల్లినాథ-వాగ్గేయకారుడు అభినయం చెప్పివున్న విధానంగా వివరణము వ్రాయుచున్నాను.

వేదాంతేషు యమాహు
రేక పురుషం వ్యాప్యస్థితం రోదసీ
యస్మి న్నీశ్వర ఇత్య
నన్య విషయః శబ్దో యథార్థాక్షరః
అంతర్యశ్చ ముముక్షు
భి ర్నియమిత ప్రాణాదిభి ర్మృగ్యతే
సస్థాణుః స్థిరభక్తి
యోగసులభో నిశ్శ్రేయ సాయాస్తువః

"విక్రమోర్వశీయే నాందీ నాట్యశ్లోకః అస్యాభినయ ప్రకారస్తు ప్రథమం తాళ ధరేణ సకృత్తాల ఘాతం—తాంతాధీ ఇతి శబ్దే దీయమానే సతివా—సూత్రధారత్వేన ప్రవిష్టంపాత్రం తచ్ఛబ్ద—మండలస్థానకేన సహ చతురశ్రకౌ కృత్వా—గాయనీభిః వేదాంతేషు ఇత్యాదిషు పదేషు గీయ మానేషు సత్ సర్వప్రమాణేన—"

అనగా శ్లోకం 'వెనకపాట ఫ్లేబ్యాక్' ఇవన్ని సిద్ధముగా వుండగా అంగ రేఖ—చతురశ్రములో పాత్రసిద్ధమయి ఈ క్రింది రీతిని ప్రవేశ మొదవలె.





అంగ రేఖ-చతురశ్రం

ఇట్టి అంగరేఖా ప్రమాణంగా చతురశ్ర సమాయుక్తంగానుండి పాత్ర—సభాధ్యక్షస్థాన గౌరవ సూచకం తలకుడికం వీక్షణాన్ని సభకు ప్రసరింప జేసేది.

ఎడమకాలి మడమెకు కుడికాలియొక్క పెద్ద వ్రేలు వున్ని అక్కడినుంచి కుడివైపుగా ఆ బొట్టన వ్రేలిని నేలమీద రాచి ఘర్షరికలు గావించేది. ఇలా చేయడంలో ముందుకువచ్చే కుడి పాదాన్ని అదే రీతిగా ముమ్మారుగా నేల రాచి సరిగ్గా నిల్చి నమస్కార మాచరించేది— రంగమధ్యముకు వచ్చి పతాక హస్తాలతో గరుడపక్షి రెక్కల్లాగి రెండు చేతులూ రెండు పక్కలకు చాచి,శిరోనేత్రక రాద్యంగ మేళనమున



ఉండడం రేఖా ప్రమాణ సంప్రదాయం—"హస్తం మృదంగేవిన్యస విశాక్షి రముదీరయేత్ — తోధిగి—తాంతాం — తాందిక—తోంధిక— తాంధిక—లోం గుత్ ఇతికాంస్య గంభీర విన్యసేత్"

సర్వత్ర అసంయుతేన హస్తే నాభినీయతే వామ హస్తః కటీ నాభి చరః— కర్తవ్యో భవతి—సర్వత్ర హస్తాంతరాళ పరిపూరకత్వేన కరణ ప్రయోగః—కరక్షేత్రాణాం కట్యా ఏవ ప్రాధాన్యం—" అర్ధ చంద్రోకరోనాట్య సంశ్రయే తకటౌ తటస్—వక్షవంచితకోన్నత్యే వక్ష ప్రద్యోతకేఽథవా" అభినయే సర్వత్ర దృష్టిం హస్తానుగతాః కుర్యాత్

హస్తమును వెంబడించే దృష్టిన్ని సామాన్యంగా అసంయుత హస్తంతో అభినయించడం—రెండవ హస్తం వక్ష వంచితమో—వక్ష ప్రద్యోతకమో కటీ తటాన్నంటియుండడం హస్తాంతరాళ పరిపూర్తికి కరణ ప్రయోగం ఈ సామాన్య ధర్మా లవలంబించడం పట్ల ఉపేక్షగాక, శ్రద్ధగా అభినయించడం మంచి సవిలాసాభినయం ఏర్పడుతుంది.



కరణ ప్రయోగం

2. ప్రథమం తావద్వేదపదస్యార్థం నికుంచిత కరేణ—" పతాకోర్ధ్వ ముఖాం—అగ్రాంగుష్ఠా నికుంచకః— సవేదార్ధ్యయనే—ప్రయుజ్యతే కరణ ఉత్తానేన మరాళముఖేన అధోతేన ఉద్వేష్టితకరణ పూర్వకం సమ్యక్ సమభినయేత్.

వేద=అని పాడుతుండగా పతాక మధ్యవేలు మొదటి కణుపుకు అంటను అంగుష్ఠ సంయోగముగా నికుంజిక ముద్రతో ఎత్తబడ్డ మరాళముఖ ముద్రను అధోగతం గావించి చూపుడు వ్రేలితో ఆరంభంగా హస్తకరణ మందిచ్చి సవిలాసంగా అభినయించేది.




మరాడముఖ

3. తతో౽న్తేస్మితి పదస్యార్థే సూచీముఖేన అగ్రగతస్తలేన పార్శ్వముఖేన ఊర్ధ్వగతేన అభినయేత్ తదా నికుంచిత సూచీముఖ యోర్మధ్య మావర్తితం కరణం భవతి

అంత—(వేద + అంత) తన ఎదుటలో సూచీముఖ ముద్రను పార్శ్వ ముఖమునకు తెచ్చి పైకెత్తేది—నికుంజకము—సూచీముఖము ఈ రెండు ముద్రల మధ్యా తర్జనితో ఆరంభమయి అరచేయి ఆకసమువంక ఉండగా బహిర్గతముగా ఆవర్తితకరణ ప్రదర్శనము.

4. తతోయం ఇతి పదస్యార్థమ్. వ్యావర్తితకరణ పూర్వకం వామేన సూచీ ముఖేన అగ్రతస్తలేన ఊర్ధ్వ ముఖేన పార్శ్వగతేన అభినయేత్. తదానీం దక్షిణ హస్తోపి కట్యాంవానాభి దేశే వాస్థితః కర్తవ్యో భవతి.



సూచీముఖ

"యం" అన్నప్పుడు అభినయము—చిటికెన వ్రేలితో ఆరంభము కాదగ్గ ఎడంచేతి హస్తకరణ పూర్వక సూచీ ముఖముద్రను ఎట్టయెదుట నుంచి ఊర్ధ్వముఖాముగా పార్శ్వగత మొనర్చేది కుడిచేతి పక్షప్రద్యోత ముద్రను కటిస్పై మంచేది

5. అనంతరం ఆహారితి పదస్యార్థమ్. ఉద్వేష్టితకరణ పూర్వకం. దక్షిణే నహంసాస్యేన ఆస్యదేశేకించిత్ ప్రసారితేన ఊర్ధ్వముఖేన ఉత్తానేన అభినయేత్ తదానీ మేవ వామహస్తోఽపి కటినాభిచరః కర్తవ్యో భవతి ఏవం సర్వత్ర అసంయుతే సహస్తేన అభినియతే—తదన్యేకటి నాభిచరః కర్తవ్య ఇతివేదితవ్యమ్

ఆహా=కుడిచేతి చూపుడువ్రేలుతో ఆరంభమైన కుడిచేయి మరాడముఖ హస్తకరణము నోటి చెంతకు తెచ్చి కించిత్ ప్రసారముగా ఊర్ధ్వముగా నెత్తి నప్పట్లో ఎడమచేయి పక్షప్రద్యోత ముద్రగా కటియం దుంచాలి ఇదే రీతిని ఈ శ్లోకాభినయమంతా అసంయుత హస్త ప్రక్రియలో ఉండవలయును. "భాష కేహం పాప్యో. భావనిరూపణే=అధరాత్ పురోగత హంసాస్యేన—ఉద్వేష్ట కాంతో యదాంగుళ్య. తర్జన్యాద్యా బహిర్ముఖః" అని సంప్రదాయము.

6. తత ఏకేతి పదస్యార౦ ఆవేష్టిత కరణ పూర్వకేణ దక్షిణేన సూచీ ముఖేన ఊర్ధ్వ ముఖేన అగ్రతస్తలేన అభినయేత్.

ఏక—అభినయానికి తర్జని మొదలుగా లోనికి కుడిచేతిని ఆవేష్టిత కరణమందుంచి వెంటనే ఎదుటికితేబడిన సూచీముఖ ముద్రను ఆకసము వంక కెత్తి ఎదుట విడువవలయును

7 తతఃపురుష మితి పదస్యార్థం ఉద్వేష్టిత పూర్వకం దక్షిణేన పతాకేన ఉత్తానేన పరాఙ్ముఖేన (పార్శ్వతోముఖేన=మరాళ ముఖేన పార్శ్వగతేన స్వయమేకాం (భమరి కాంక్ష)త్వాభినయేత్—ఏక పురుషస్య అద్వితీయ మిత్యాహః—పర్యాయం తీతః ర్థః"— పురుషం—కుడిచేత పతాకముద్ర—తర్జని లగాయత హస్తకరణము ఎత్తబడి పార్శ్వంతో ముఖమున్న హంసాస్య ముద్రతో ఒక్కబిరికీ="తకఝుణ" ప్రమాణంలో కుడికాలు అంచితాకృతితో ఉద్ఘటితపాదం—"ధిమితక" ప్రమాణంలో ఒక్కరవుండ "అంతా ఆయేక పురుషమయం" అన్నట్లు—ఆలోళిత శిరస్కమగు ఊర్ధ్వదృష్టి.


8 వ్యావ్య ఇతి ఊర్ధ్వతల విస్తారిత పతాకాభ్యాం ఆకాశం కేసి అరచేతులుగా—విస్తృత పతాకాః

9. తతః స్థితమితి పదస్యార్థం వ్యావ్యస్థితం=సర్వ వ్యాపిత మిత్యర్థః— నటరాజ ముద్రలో "యః స్థాణుః రోదసీరంగే నృత్యతి—తం—పురుషమ్" వ్యావర్తిత కరణ పూర్వకం=చిటుకెన వ్రేలితో ఆరంభమై లోనికి=అరచేతికి వంచబడ్డ హస్తకరణము మీదుగా ఎడమ చేతిని శిఖర ముద్ర= వామే నశిఖరేణ స్వయం సమ్ముఖతలేన పార్శ్వ ముఖేన కించి దధోగతేన అభినయేత్నిశ్చితే = శిఖరే.



న ట రా జ

ఆ శిఖరము తనకు అభిముఖముగా—ల ఆ తరువాత పార్శ్వముఖంగా— పిమ్మట అధోగతముగా హస్త చాలన మిచ్చేది




శిఖర

10 తతోరోదసీ ఇతి పదస్యార్థం ఉద్వేష్టిత పూర్వకం దక్షిణేన పతాకేన ఉత్తానేన ఊర్ధ్వముఖేన ఊర్ధ్వగతే నది వందర్శయిత్వా అభినయేత్— (రోదసీ = ద్యావా పృథివ్యో ఉద్వేష్టిత పతాకేన జగత్ = ఊర్ధ్వతల విస్తారిత పతాకాభ్యాం=) పశ్చాత్ తే నైవచ —అధోముఖేన అధోగతేన భూమిందర్శయిత్వాభి నయేత్

రోదసీ=కుడిచేత తర్జన్యాది హస్తకరణము—పతాక ముద్ర అరచేతు లాకసమువంక ఎత్తి దినమును సూచించేది తరువాత ఆ పతాకముద్రనే అధోముఖముగా అధోగతముగా ప్రదర్శించేది

11. తతోయస్మిన్ ఇతి పదస్యార్థమ్ వామే పూర్వవత్ యమితి పదార్థవత్ అభినయేత్—

గతంలో 4 నంబరున "యం" శబ్దార్థాభినయమునే ఈ యస్మిన్‌పట్ల ప్రయోగించవలయును.




చతుర

12 తత ఈశ్వర ఇతి పదస్యార్థముద్వేష్టిత కరణ పూర్వకమ్ దక్షిణేన చతురేణ ఉత్తానేన ఊర్ధ్వ ముఖేన ఆస్యదేశాత్ క్వచిత్ పార్శ్వగతేనాభినయేత్ ఈశ్వర పదాభినయం.

కుడిచేతిని తర్జన్యాది హస్తకరణం మీదుగా చతురముద్రకు తెచ్చి ఊర్ధ్వముఖంగా పైకెత్తి నోటి సమీపాన్నుంచి పార్శ్వగత మొనర్చేది.

13 తత ఇతి పదస్యార్థ ఆవేష్టిత కరణపూర్వకం దక్షిణేన మృగశీర్షేణ అధస్తలేన పార్శ్వముఖేన సమ్ముఖాగతేన అభినయేత్.

=ఉద్వేష్టిత మందున్న కుడిచేతి వ్రేళ్లను తర్జన్యాదిగా వెలికి సాచి మృగశీర్ష ముద్రను క్రిందికి పార్శ్వముఖంగా తన యెదుటికి తేవలెను



మృగశీర్ష

14. తత అనన్య విషయ ఇతి పదార్థే నాభ్యోర్ధ్వ ఉద్వేష్టిత పూర్వకం వామేన ఖటకా ముఖేన ముక్త కటకేనాభినయేత్—తేనైవ సూచీ ముఖ రూపేణ పునరుద్వేష్టిత పూర్వక ముత్తానేన పార్శ్వగతేన అన్యపదస్యార్థ మభినయేత్—(విషయ=అధోంగులి పురస్థల పతాకేన, అన్య—మిళిత సూచీ ముఖే అభినయేత్)



ఖటకాముఖ

తతో విషయపద స్యార్థముద్వేష్టిత పూర్వకం దక్షిణేన చతురేణ ఉత్తానేన మరాళ ముఖేన కించిత్ పార్శ్వగతేన అభినయేత్


అనన్య విషయ—నాభి సమీపాన తర్జన్యాది ఉద్వేష్ట వహస్తకరణము ఎడమచేతి ఖటకా ముద్రకు విడుపు—అముక్త కటకమును సూచీ ముఖమునకు మార్చి మళ్లా తర్జన్యాదిగ ఉద్వేష్టన మొనరించి ఎత్తి పార్శ్వగతముగా పట్టి అన్య శబ్దోద్దేశము కలిగించేది ఇంక "విషయ" అనుచో—కుడిచేతి నుద్వేష్టించి చతుర ముద్రగల చేతిని ఎత్తి మరాళ ముఖముద్రను కించిత్తు పార్శ్వగత మొనరించేది

15 తతః శబ్ద పదస్యార్థం వ్యావర్తిత పూర్వకం వామేన సూచీ ముఖేన అగ్రతస్థలేన కర్ణ రంధ్రాభిముఖేన అభినయేత్—(శ్రవణే—సూచికః కరః) భరతార్ణవః

శబ్ద—చిటికెన మొదలొనసీదిగా వ్యావర్తి కరణముగా ఎడంచేత సూచీ ముఖము వ్రేలిని చెవివద్ద వినుటను సూచించుటభినయించేది

16 తతో యథార్థ పదస్యార్థం ఉద్వేష్టిత పూర్వకం దక్షిణేనసందంశేన ఉత్తానితేన కించి దూర్ధ్వంగత్వా అధోగతే నాభినయేత్ సత్యేసందంశమీరితం.

"యథార్థ" అనుటకు కుడిచేత సంధంశ ముద్రను తర్జన్యాదిహస్త కరణ పూర్వకంగా ఉత్తానితంగా అధోగతంగా అభినయం.



సంధంశ

17 తతోఽక్షర పదస్యార్థం ఆవేష్టిత పూర్వకం దక్షిణేన సందంశేన అగ్రతస్థలేన పూర్ధ్వముఖేన తవేన క్రియాయాః పార్శ్వగతేనాభినయేత్. ("సందంశ కోభవేత్ యేనాక్షమాలా వాగ్దేవ్యా" నంది—"టీకాయాం జ్ఞాన ముద్రాయాం" భరతార్ణవ")

అక్షర=కుడిచేత సందంశ ముద్ర ఆవేష్టిత (తర్జనీ మొదలుగ) కరణము—ఎదుట పూర్ధ్వముఖ—పార్శ్వగత క్రియ=

18 తతోఽన్తః పదస్యార్థం వ్యావర్తిత పూర్వకం దక్షిణేన సందంశేన—సమ్ముఖేన హృదయనిహితేన అభినయేత్—

అంతః చిటికెన ప్రారంభముగా హస్తకరణం కుడి—సందంశముద్ర—తనకేసి ఎదుటనుంచి—గుండెలపయికి—ప్రచారము.

19. తతోయ ఇతి పదస్యార్థం పూర్వపదభినీత

4 నంబరు య అభినయంలాగే అనుకరించేది.

20 చ ఇతి పదస్యార్థం తేనైవ కించిత్—

పార్శ్వ ప్రసారితేన అభినయేత్

సూచా—4 నంబరు య అభినయంలాగే పార్శ్వ ప్రసారితంగా పట్టేది. ముముక్షుభిఃఅనే ఈ క్రింది 21 నంబర అభినయ క్రియకు సందర్భోచిత హస్తద్వయం వ్యావర్తిత కరణ పూర్వక సందంశ ముద్రలు.

21 తతో ముముక్షు భిరితి పదస్యార్థమ్—వ్యావర్తిత పూర్వకం సందంశ ద్వయేన ఉత్తానితేన నాభి హృద్దేశయోర్వ్యత్యయ పరివిన్యస్తేనాభినయేత్.

ముముక్షుభి —మునిజనైః అవధూతశిరః

" " " —ముక్తిమిచ్ఛుభి —యోగిభిరిత్యర్థ

తంత్ర విచారార్థకే—విస్తారిత చతురే

ఉద్వేష్టితేతా విష్టినచ—ముకుళయా దృష్ట్యా—సనః శిరసా— అగ్రసేన సందంశః జ్ఞాన ముద్రాయాం సందశః ప్రావర్ణ ముద్రయా=లలాటస్థాంజలినా.

22. తతో నియమిత పదస్యార్థం వ్యావర్తిత పూర్వకం వామేన శిఖరేణ సమ్ముఖాగతేన హృదయదేశే నిహితేన అభినయేత్ —(తథానియమిత=అన్తర్నిరుద్ధా, స్థాయి భావే శిఖరః—భరతార్ణవే)

23. ప్రాణాదిభిరితి పదస్యార్థమ్ వ్యావర్తిత పూర్వకేణ దక్షిణేన సందంశేన స్వసమ్ముఖతలేన పార్శ్వముఖేన సమ్ముఖాగతేన నాసాదేశే ధృతః—త్రిపతాక తితో=త్పతితే నాభినయేత్ (నిమీలిత దృష్ట్యా—హృదతహం సాస్యేన తిర్యక్ప్రసారిత చలత్పురః సమానీతత్రిపతాకేన)

24 తతో మృగ్యత ఇతి పదస్యార్థం తేనైవ (సందంశేన ఉద్వేష్టిత పూర్వకేణ కర్తరీ ముఖేన పార్శ్వతలేన పరాఙ్ముఖేన హృదయదేశే శనైః భ్రామితేన అభినయేత్ —(మృగ్యతే—అన్విష్యతే లోళితాలపల్లవేన అధవామిళితాంగుళితల త్రిపతాకాభ్యా నభినయేత్)



కర్తరీముఖ

25 తతః స్థాణు పదస్యార్థం— వ్యావర్తిత పూర్వకేణ పతాకద్వయేన శిరోదేశేఽం జలింబధ్వాభినయేత్

26 తతః స్థిరపదస్యార్థం —పరివర్తిత పూర్వకేణ సందంశ ద్వయేన ఉత్తానితేన మరాళముఖేనో ర్ధ్వదేశే నిహితే నభినయేత్.

27. తతో భక్తి పదస్యార్థం పరివర్తిత పూర్వకేణ పతాకద్వయేన హృదయేంజలిం బద్ధ్వాభినయేత్

28 తతో యోగ పదస్యార్థం ముముక్షు వదభినయేత్ కింతు వామ హస్తం నాభౌ పతాక ముత్తానితం కుర్యాత్ (అవధూతశిరః హృద్గత చలిత పందంశేన అథవా ప్రతిదిగ్దర్శిత సూచీముఖేన.)

29. తతః—సులభ పద స్యార్థం వ్యావర్తిత పూర్వకేణ దక్షిణేన చతురేణ ఉత్తానేన పార్శ్వముఖేన హృదయం ప్రతిసమ్ముఖాగతే నాభినయేత్ (ఈ షదర్థే—వస్తూనాం మితః దర్శనే చతురః కరః—ఇతి భరతార్థ వే)

30. తతో నిః శ్రేయసాయేతి పదస్యార్థం—వ్యావర్తిత పూర్వకేణ అరాళ ద్వయేన ఉత్తానితేన పురోముఖేన వలనమ్—ఊర్ధ్వ గతేనాభినయేత్

31. తతోఽస్త్వితి పదస్యార్థం—దక్షిణేన పరివర్తిత పూర్వకేణ పతాకేన ఉత్తానిత పార్శ్వ ముఖేన పార్శ్వాన్తర గతేన అభినయేత్

31. తతోవ ఇతి పదార్థే పరివర్తిత పూర్వకేణ పతాకాద్వయేన ఉత్తానితేన పురోముఖేణ అగ్రగేణాభినయేత్— హస్తముద్ర

"వేదాంతములయందు ఏ పురుషుని భూమ్యంతరిక్షములయందు వ్యాపించియున్న వానినిగా జెప్పుచున్నారో ఏ ఈశ్వరునియందు ప్రతిపాదింపఁబడుచున్న శబ్దము ఇతరులను బోధింపనిదగుచు యథార్థమైన అక్షరములు కలదియై యున్నదో ఏ పరమేశ్వరుఁడు నియమింపఁబడిన ప్రాణాదులుకల ముముక్షువులచేత లోపల వెదుకఁబడుచున్నాడో స్థిరమైన భక్తియోగముచేత సులభుఁడైనట్టి అట్టి పరమేశ్వరుఁడు మీకు శుభమును కలుగఁజేయుఁగాక అని అర్థము."

ఈ యర్థమునకు శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారిచ్చిన పద్యీకరణ మిది.—

ఏనిన్ జాటును రోదసీ భరితుఁడా
నేకాత్మ వేదాంత మె
వ్వానిం జెందెడి నీశ్వరాఖ్య యితరా
ప్రాప్తంబు సార్థార్ణమై
ధ్యానింతురు మను లెవ్వనిన్ నియమిత
ప్రాణాదులై ముక్తికై
తా నిశ్శ్రేయస మిద్ధ భక్తివశుఁడా
స్థాణుండు మీ కిచ్చుతన్

శ్రీ వ. సు. (వడ్డాది సుబ్బా)రాయకవిగారిచే నాంధ్రీకృతమగు విక్రమోర్వశీయనాంది—ఇట్లున్నది.


ఏనిన్ రోదసి నిండు నొక్కని గథా
వింపించు వేదాన్తమె
వ్వానిన్ జెందని యీశ్వరాఖ్య యొట న
న్వర్థాక్షరం బయ్యె నే
వానిన్ రోయుదురో హృదిన్ నియమిత
ప్రాణాది మోక్షేచ్ఛులా
స్థాణుం డూర్జిత భక్తిగమ్యుఁ డొసఁగుం
తన్ మీకుఁ గైవల్యమున్

అరిదివిలుకాఁడు (శివుఁడు)

సీ. వింటిక్రిందికి కొమ్ము వికలించి వెతికిన
భూకాంతకును నాభి పొలుపుమిగిల
నమ్ము పుచ్చుకొనంగ నమిత తరంగముల్
పాల సంద్రంబునఁ బ్రజ్వరిల్లె,
బండి కండులు రెండు పండ్లిగిలించినఁ
గలువలు తామరల చెలిమిచేసె
తాజులఁ గొనివచ్చి వర రథంబునఁ బూన్పఁ
జిచ్చుకు నాఁకలి చిచ్చు పుట్టె

గీ. నారి సంధింపఁ గశ్యపు నారి వడఁకెఁ
గోల సంధింప లచ్చికిఁ గోలపుట్టె
విల్లు తెగఁబాసి పురములఁ ద్రెళ్ల జేసె
తరిది విలుకాడ వొపుదు శరభలింగ!

—పాలపర్తి సోమనాథుఁడు



జాతీయ విహంగము *

మన సాహిత్యంలో నెమలి

శ్రీ నిడదవోలు వెంకటరావు

నెమలి కుమారస్వామికి వాహనము కాబట్టి నన్నెచోడకవి కుమార సంభవములో నెమలి ప్రస్తావన రాక తప్పదు. తెలుగులో నెమలికి నమలి 'నమ్మి' అని రూపాంతరము లున్నవి. అందున్న సందర్భముల వివరణ

నెమలి స్వభావము

1 నెమలిని పింఛముల కొఱకు వేటాడుదురు. అప్పుడు వేటకాండ్ర నుండి తప్పించుకొని శ్వేతనగమును- అనగా కైలాసపర్వతమునకు పారిపోవును. దక్షాధ్వరధ్వంసము జరుగునపుడు, దేవేంద్రు డైరావతము నెక్కి పారిపోయెను. నన్నెచోడ మహాకవి యా సన్నివేశము నిట్లుపమించి యున్నాడు

ఆ. వేఁటకాండ్రు ముట్టి వెనుకొనఁగా శ్వేత
నగము చఱికిఁ దారు నమలివోలె
నభ్రగజముమీఁది కాసహస్రాక్షుండు
ప్రాఁకి పాఱెఁ బ్రమథరాజి యార్వ (2—72)

ఐరావతము తెల్లనిది గావున శ్వేతనగముతోఁ బోల్చుట సరసమై యున్నది

2 క్రొత్త మేఘములు గర్జింపగనే నెమళ్ళు నృత్యము సేయును. అప్పుడు వాని పురివిచ్చి పింఛములచే చేసిన గొడుగువలె నుండును

గీ. శీతగిరిమీఁద మదకరుల్ సేవరించు
నెలుఁగు నవఘనారవమని యెసఁగి యాడు

వమ్మి పదువులు గడునొప్పు నగవిభునకు
బలసి పట్టిన పింఛాతపత్రభాతి (3—7)

ఈ వర్ణనయు హృద్యము—రాజునకు ఛత్రము ముఖ్య చిహ్న ములలో నొకటి నెమళ్ళ నృత్యము చేయునపుడు పురిని పూర్తిగా విప్పివేయును. ఇచ్చట విచ్చిన నెమలిపురి నగరాజులకు పట్టిన యాతపత్రము—నెమలి పింఛములతో చేసిన గొడుగువలె నున్నది. రాజులకు, ధవళాతపత్రము ప్రధానమైనది కాని, నెమలికి, నీశ్వ నకు నీలకంఠ శబ్దము సామ్యముండుటచేత, నిచట పింఛాతపత్రము అని చమత్కరించినాడు.

3 నెమలిపురికి 'కలాపము' అని పేరు. కాబట్టి 'కలాపి' అనగా నెమలి అది నీలవర్ణము గలిగి యుండును పార్వతి కేశ వర్ణనమున

(1) క చమరీతతియుఁ గలాపులు
సుమకేశ తమాల తరులతో గ్రాటవిలో
రమియింపఁగ దగుననఁదగి
సమమగు హరి నవ్వ నీల చలదళి సమమై (3—71)

(2) బరిహి కేశ భరంబున సహకారల తాంగి (4—102)

4 నెమలిపురినుండి పింఛములు రాలిపోవుచుండును.

సీ చమరీజ బర్హమార్జనులఁ ఒరిక్కించి
నయమున సమ్మార్జనంబు సేయు
(పార్వతి—శివ పరిచర్య) (3—105)

5 నెమలి ధ్వనికి కేకారవమని పేరు అది కలది కేకి కేకి నెమలికి పర్యాయ పదము

మ అలిఝంకారముఁ గీచక స్వనముఁ గిరలాపముల్ ఎత్తిక్
కిల నాదంబులు శారికారవములున్ గేకినాదంబులున్ (5 5)

6 నెమలికి మదవెత్తినప్పుడు ఎలుగెత్తి యఱచును రతి దుఃఖ సమయమున నది వర్ణితమైనది

గీ నెమలి క్రొవ్వేణి వెంటనై నెఱిఁ పొలయు
నెడలు దరికొని వావిరి నఱచుచుండెఁ
గాన వెల్గఁ జెలంగ గ్రక్కదల పదము
దగిలి కేకించు పురి నమ్మి పగిదివోలె (5—86)

7. మన్మథ పూజసేయునపుడు—నెమళ్లను పూజింతురు

ఉ "మరు బ్రణుతించి, మంద వీవవాను దలంచి వసంతు గొల్చిచం
దురునకు మ్రొక్కి చూతవనితోయజ సంహతిఁ దెల్చి శారికా
పరభృత చంచరీక శుక బర్హిణ పంక్తికిఁ దృప్తిచేసి (5 147)

బర్హిణమనగా పురి—అది గలది నెమలి.

8 పార్వతి—తపస్సులకు వెడలు సందర్భము.

సీ పా పాటించి నీకేశపాశంబు కొండికిఁ
బొదివెంచు రా నమ్మి పదువ లివియ (6—30)
'మయూర వరపింఛ వ్రాతముల్'' (6—39)

9 వర్షారంభము నెమళ్ల కత్యంత ప్రమోదకరము

మ. గత సంతాపము శీతలీకృత ప్రహీకాంతాంగము...
. . . . . . మా
ర్జిత వల్లీ ప్రకరంబు "వర్ధిత శిఖిశ్రేణి ప్రమోదంబు" ర
మ్యతరంబై కుతలంబు నా బరగె వర్షారంభ మత్యున్నతిన్ (6—94)

10 నెమళ్ళ నృత్యము చేయునప్పుడు తమ పురిని పూర్తిగా విప్పి యాడును ఈ క్రింది పద్యమున నెమలి నాట్యమును లోకోత్తరముగా నన్నెచోడడు వర్ణించి యున్నాడు

శా అక్రొక్కారము రాజ మ్రోల విజ రావానంత గేయాభినా
దైకాతోద్యముఁ గూర్చి మ్రోయ సురగోపాంభోజ రాగశ్రితా
నీకోద్యద్ధరి రశ్మిక స్థల లసన్నృత్యోరు రంగస్థలిన్
గేకిపాత్రము లాడె భావముగను క్షిప్తాగ్ర పింఛంబులై
(6—103)

11 మావిని "నెమలి కృష్ణ భుజంగ కలాపి సవిస్తర భాసురమై చనుటన్" (7—9)

12 'సీ పా నీల ధమ్మిల్ల తమాల ప్రతానిని
చివురులో నర్తించు శిఖికలాపము'' (7—69)

13 మహా స. కృతక నగ తటాకీర్ణ కేకీరవంబున్ (7—98)

14 "స బర్హిణాలకముల" (8—18)

15 తన సహస్రాక్ష దీధితుల్ తనరి యాత
పత్రతతులెల్ల పింఛాతపత్ర భాతిఁ (8—74)

16 వర్షాకాలమున నెమలిపురి ముడుచుకొని పోయియుండును.

గీ హరుండు గను గీటు సురసతు లావనీరు
లప్పు డింద్రునిపై జల్లిన తెప్పలెల్ల
వ్రాల విడిచి సురేంద్రుండు వానఁబురులు
హొదియ బడియున్న పురి నమ్మి పోలెనుండె (9—67)

ఇంద్రుని సహస్రనేత్రములపై దేవతాసతుల అవనీరు జల్లిరి. అప్పు డవి ముడుచుకొని పోయినవి అది యెట్లున్నదని—నెమలి వర్షము ధారలుగాపడునపుడు పురి విప్పలేదు ఉపమ మనోహరము. ఇచట నెమలి పింఛమునకు నెమలికన్ను అను పేరుండుటచేత సహస్రాక్ష శబ్దమునకు సరిపోయినది

17 "తరుణ వల్లరులపైఁ బురినమ్మ లూఁగెనా
వెన్నున గ్రువ్వెల్ విరిసి వ్రేలె (9—135)

18 పింఛాతపత్రముల్ పెనగి మరుద్వీథిఁ
గార్కొను నీలమేఘములు గాఁగ (9—141)

19 పరమశివుడు, కుమారునకు దేవ సైన్యాధిపత్యమునకు పట్టము గట్టునపుడు—"మయూర వాహ" కుక్కుట ధ్వజ ధవళాతపత్ర పంచ మహాశబ్దాద్యనేక రాజ చిహ్నంబులు దయసేసి(10—116)

20 "క కరిఘటలమీద నలుగడ
వరుసన వడిదాకి ఛిండి వాలము లొప్పెన్
గిరివరతటముల నోలిన
పురి నమళులు గలయ నెఱిఁగు పొలుపును బోలెన్(11.163)

21. "శిఖివాహను సంగర రంగము" (11—196)

22. చ నిజవద నామి తాసిత మణీకచ నీల విభాతి వాహన
ద్విజవరబర్హిబర్హ వితతిం దొడరాడి సముల్లసిల్ల న
త్యజిత విలాసలీల విజయధ్వజ మంబరవీథిఁ గుక్కుట
ధ్వజముఁ బెనంగఁ బొల్పెనఁగి వచ్చె మహేశ్వర సూతి ప్రీతితోన్
(12—203)

కుమారస్వామి తారకాసుర వధానంతరంబున విజయదుందుభి భతోఁ శివపురంబు ప్రవేశించెను

నెమలినిగూర్చి విశేషముగా చెప్పిన కవి నన్నెచోడడే యైనను, నాతని రచనలో నొక విశేషమున్నది నెమలికిని, పామునకు బద్ధవైరము—నెమలి పాము లను భక్షించును. 1"భుజంగభుక్" అను పర్యాయ పదము సంస్కృతమున నున్నది కాని, నన్నెచోడకవి యెచ్చటను నిట్టిపర్యాయ పదముగాని, యిట్టి

---

* టోకియో నగరములో జరిగిన అంతర్జాతీయ పక్షిజాతుల సంరక్షక మహాసభవారు ప్రతిదేశము జాతీయ విహంగముగా ఒక పక్షిని నిర్ణయించాలని సిఫారసు చేశారు. ఆ ప్రకారము భారత వన్యమృగ సంరక్షణ సంఘమువారు "నెమలి"ని భారత జాతీయ విహంగముగా నిర్ణయించాలని సూచించగా, భారత ప్రభుత్వము అందుకు అంగీకారము తెలిపినది ఇకనుంచి భారత జాతీయ విహంగముగా అంతర్జాతీయ ప్రసిద్ధిని పొందగల "నెమలి"కి పురాణకాలమునుంచి మన సాహిత్యములో వున్న స్థానమును ఈ వ్యాసము వివరిస్తున్నది.—సం.

(1) గీ పక్షములు గప్పి పసిపాప పాములకును
మేపు లొసగీ రక్షించు నెమళ్ళు—జై భా. 4—79. ఆశ్రమ వర్ణనము.

యర్థమునిచ్చు పదమునుగాని వాడియుండలేదు కారణ మాతడు శివ పారమ్య వాది. పాములు శివునకు భూషణము—ఫణి లోతని జటకు జూటకములు—చెవులకు పోగులు—మెడకు హారములు శివున కత్యంతము ప్రీతిపాత్రములు గావున నెమలికిగల ఈ స్వభావమును నన్నెచోడుడు వర్ణింపలేదు—నన్నెచోడ మహాకవి రచనను మన మెంతో జాగరూకతతో పరిశీలింప వలయును

నన్నెచోడకవి నెమలినిగూర్చి వర్ణించినవన్నియు తక్కిన కవులందఱు ననుసరించిరి ఆతడు నెమలికి, నెమలి, నమ్మి యను దేశి పదములనే వాడెను కాని, తెలుగున నెమలికి నెమలి పింఛెమునకు 1'పీలి' అను పర్యాయ పదమున్నది. నన్నెచోడుడు దీనిని వాడలేదు తరువాతి కవులు వాడియున్నారు

ఇక నన్నెచోడని తక్కినవా రనుసరించిన రీతిని తెలిపెదను

పింఛాతపత్రము - పీలిగొడుగు

కుమార సంభవమున— ఈ శబ్దము మూడుచోట్ల (3—7), (8—74) (9—141) వాడబడినది—నెమలి పింఛములతో పూర్ణము గొడుగులు చేసెడివారు. వీనిని 'పీలి గొడుగులని' పింఛె గొడుగులని యందురు. పాల్కురికి సోమనాథుడు నీ వీనిని పేర్కొన్నాడు:—

"ద్వి కడుసొంగము గు వెలి గొడుగులు 2పీలి
గొడుగులు, ముత్యాల గొడుగులు, బిరుదు గొడుగులు"

పండితారాధ్య చరిత్ర, పర్వత ప్రకరణము. జంగముకోట్ల నడకలు-పుట 311.

శృంగార నైషధమున శ్రీనాథుడు దీనిని వర్ణించినాడు.

క. ఆవట మహీరుహంబా
దీవికి ఫలపత్ర చిత్ర దీప్త స్ఫురణన్
భూవల్లభ వరనందన!
భావింపగ బింఛె గొడుగు భంగి భజించున్ (5—37)

నెమలి నృత్యము

నన్నెచోడుడు (6—103) క్రొక్కారను రాజప్రోల కేకి పాత్రములు నృత్యము చేసెనన్న పద్యము ముందుదాహరించితిని ఇచట హరగోపము లింద్ర గోపములుగాను, పచ్చగడ్డి శాద్వలము—'హరిదశ్మము'గాను రూపితమైనది. పద్య భావ విస్తరణ స్థలసంకోచమున విడువబడినది.

ఇది భరత శాస్త్రమున ప్రతిపాదితమైన నాట్య సంప్రదాయానుసారి—పాల్కురికి సోమనాథుడును పండితారాధ్యచరిత్రమున - పర్వతప్రకరణమున భరతశాస్త్రలక్షణములను జెప్పుచు నిటు వ్రాసియున్నాడు.

"నెమలియుబోలె మున్నతి నటించుచును" పుట 342

ఇచట నన్నెచోడ కవిచెప్పిన "ఉత్క్షిప్తాగ్రపింఛంబులై" అనుదానికి సోమనాథుడు ఉన్నతి" అని చెప్పినాడు నెమలి నృత్యము చేయునప్పు డెత్తుగా పురివిప్పి యాడును, ఈ నెమలి యాటను తరువాతి కవులు పేర్కొనిరి

జక్కన:

క. ఆడడు మయూరరేఖను
గాడం బాటిండు బాణగతి .. విక్రమార్క చరిత్ర—1 ఆ.

నన్నెచోడని పద్యము ననుసరించి, యాముక్తమాల్యదలో రాయలవారి క్రింది పద్యము రచించిరి.

మ. అలవర్ష్మన్యుడు కేకిపాత్రముల గుంఫించుచో మేఘమం
డలపు న్మద్దెల గ్రుంగలే వను మరున్మార్దంగికుం డర్థి నౌ

(1) తమిళ, కన్నడ బాషలలో 'పీలి' అను సాజాత్య పదము కలదు.

2 ఈ పదము నిఘంటువుల కెక్కలేదు.

3. 'సోమనాథుడు'—'నమలి' శబ్దమును నిర్ధారకముగ నేలోకచో వాడియున్నాడు "నక్కల నుడుతల నమిళుల"-జోగుల నడకలు పర్వతప్రకరణము పుట 311.

త్రిలలిన్ వేలకు వ్రాలుచు న్నెగయుచున్ దారాడు నత్తెల్లజ
ల్లులుఁ గెంగుచ్చులు వయ్యె ధరలును దల్లోలేంద్ర
గోపంబులున్ (4—92)

ఈ నెమలి నృత్యమునకు సంబంధించినదే నెమలి మొగ్గ. బ్రౌను దొర వారి నిఘంటువు నందిట్లు గలదు

నెమలిమొగ్గ Nemali mogga M (lit The Peacok's spreading it tail) An attitude assumed by dancing girls walking on the hands with the feet in the air. (పుట—678)

రాధా మాధవ కవి (చింతలపూడి యెల్లన) రాధా మాధవమున నెమలి నృత్యము వర్ణించి యున్నాడు.

సీ. 'నగ శృంగములమీద నమిలికొదమవోలె
గుబ్బచన్నులమీద గునిసియాడు 4—306.

సీ. బర్హిణ మిథున శుంభ న్నాట్యములు నొప్పు
సురుచిరమణి కేళి గిరుల చరుల (5—180)

కేశ వర్ణన

నన్నెచోడకవి నెమలిపురితో పార్వతి కేశపాశములను నుపమించియున్నాడు. దీనిని తరువాతి కవులందఱును ననుసరించియున్నారు.

1. పాల్కురికి సోమనాథుడు—
"బర్హిణ బర్హ నిర్భర కేశ భార
ఖరిణానీకంబు బరఁగ దెమ్మన్మ
పర్వతప్రకరణము—కరవీరుని కథ పుట 494.

2 శ్రీనాథుడు—
గీ. రమణి పింఛంబుతోడ నీ రమణివేణి
చెలిమి సేయుట బగగొంట తెలియ నరిది
యందుఁ బువ్వులఁ బూజించునట్టి వెఱఁగు
నర్థచంద్ర ప్రహార చిహ్నముల కలిమి"
శృంగార నైషధము 3—159.

ప్రసిద్ధ కవి సమయముగా నిది పరిణమించినది

ఇతరములు

నెమలి పింఛెము—దీనిని మన పూర్వు లెన్నియో విధముల నుపయోగించిరి. మన పురాణములలో శ్రీ కృష్ణుడు నెమలి పింఛెము ధరించుట పెక్కుగా వర్ణితమైనది.

1. శిరోభూషణము
"వల్లెనివాడు పద్మ నయనంబులవాడు కృపారసంబుఁ పై
జల్లెడువాడు మౌళిపరిసర్పితపింఛెమువాడు" భాగ దశ పూ 1020

పింఛవర్ణనలేని కృష్ణ స్వరూపమే యరుదు అట్టి వివరణ్మతములు వస్త్రములు.

2 నెమలి పింఛెములతో వస్త్రములుగాచేసి యాటవికులు ధరింతురు
సీ "గురువెంద పేరులు గుబ్బచన్నుల దాల్చి
నెమలి పింఛెపు పుట్టములు ధరించి"
శ్రీనాథుడు హర 5—33

3. విసనకఱ్ఱ నెమలికి పర్యాయమగు పీలి శబ్దముతో (పీలిపేరంటి) ననేక పదము లున్నవి

నెమలి పింఛెముతో చేసిన గుండ్రని విసన కఱ్ఱలకు పీలి సురటులు" అని యందురు

సీ. అలంతిదంతంపుఁ గామల పీలి సురఁటులు శోధించి
నడచిన జంటితేనె—
పిసవీరన—శాకుంతలము 1—98.

ఈ విసన కఱ్ఱలకు దంతముతో చేసిన కాడ లుండెడివి. ఇట్టివి చెప్పు టార్చుట కుపయోగింపవు వీనిని విలాసార్థముగా నుపయోగించు యువతు లనే గాబోలు వన్నెల విసన కఱ్ఱలందురు.

ఇవి రాజ చిహ్నములుగా పరిగణితములు.

తక్కిన ఈ క్రింది పదములన్నియు 'పీలి' తోడనే ప్రయుక్తములు.

4. పీలిజల్లి నెమలిపురితో చేసిన కుచ్చుల జాలరు
బిరుదు మూవంతుఁ జేసిన పీలిజల్లి
మనుచరిత్ర 6—11.

5 పీలిదండ నెమలిపురి దండ—నెమలి ఈకలతో
గూర్చినదండ—దీని నాటవికులు ధరింతురు.

6 పీలినెట్టము—
నెమలి పింఛెముతో చేసిన తలపాగ.
"పచ్చనివట్టు పేరురముఁ బాకిన మచ్చయు పీలినెట్టమున్"
పాండురంగ మహాత్మ్యము 4—49.

7 పీలికుంచె—నెమలి యీకలతో చేసిన కుంచె
పీల్కుంచెలు—ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసము 136ప.

8 "పీలికుంచ తలాటంబు" మనుచరిత్ర 4—28.

9 పీలిగరగ—'గరగ' అనగా జలకుంభము

పూర్వము జలకుంభములను నెమలి యీకలతో నలంకరించెడివారని శాసనముల మూలమున తెలియవచ్చుచున్నది

10 నెమలివడ్లు — వడ్లలో భేదము — బ్రౌను నిఘంటువు. (పుట 678)

11 నెమలి యడుగు—వృక్షములలో నొక భేదము.

నీలకంఠములు (నెమళ్ళు) శివ స్వరూపములే గావున నవి ప్రణవాక్షరముల బఠించునని—శ్రీనాథకవి భీమఖండమున.

సీ. ప్రణవాక్షరాభ్యాస పరిపాటిఁ బాటించు
నానా విధంబుల నమలిపిండు (3—28)

ఇట్లెన్నియో విశేషము లున్నవి కొన్నింటి మాత్రము దెలిపితిని.
నెమలి కూత కేకారవము శుభ శకునము

క ఏాగిలి మాగిలి వృక్షము
పూగొమ్మునమండి షడ్జము ప్రకాశింపన్
లేఁ గొదమ నెమలి పల్కెడు
గెగెయని వైశ్య! మనకు గెలువగుఁ జుమ్మీ

నెమలి ప్రశంసవలన ప్రస్తుత పరిస్థితులలో మనకు గెలుపు (విజయము) నిజము

మయూరము

సంస్కృతమున నెమలికి మయూర మనుపేరు సర్వత్ర ప్రచారమున నున్నది సంస్కృత ప్రపంచమున కాళిదాస నామముతో బాణమయూర నామములు బహు ప్రఖ్యాతములై యున్నవి అందు మయూర మహాకవి[1] తరువాతి కవులచే 'మయూర' శబ్ద శ్లేషమూలమున ప్రస్తుతుడైనాడు.

శ్లో. భిన్న స్తీక్ష్ణముఖేనాపి చిత్రం బాణేన నిర్వ్యథః
వ్యాహారేషు జహౌలీలాం నమయూర
ఆచార్య దండి. అవంతిసుందరీ కథ క్రీ. శ. 630.

శ్లో. దర్పం కవి భుజంగానామ్ గతా శ్రవణగోచరమ్
విషవిద్యేవ మాయూరీ మాయూరీ వాఙ్నికృంతతి
రాజశేఖరుడు (క్రీ. శ 940.)

---

1 ఈ మహాకవి సూర్య శతకమునుగూర్చి ఇతర కృతులనుగూర్చి నేను ప్రత్యేక పరిశ్రమచేసి యొక పెద్ద గ్రంథమును రచించితిని.

శ్లో॥ హృది లగ్నేన బాణేన యన్మందోపి పదక్రమః
భావే త్కవి కురంగాణామ్ చాపలం లత్ర కారణమ్
తావత్కవి విహంగానామ్ ధ్వని శ్లోకేషు శ్రూయతి
యావన్నో విశతి శ్రోత్రే మయూర మధుర ధ్వనిః
త్రిలోచనుడు (క్రీ శ 950

శ్లో॥ ప్రతి కవి విభేదన బాణః కవితా తరుగహన విహరణ మయూరః
వామన భట్ట బాణుడు (క్రీ శ 1400

శ్లో॥ భక్తామాయూర వక్త్రాబ్జ పదవిన్యాస శాలినీ
సరక్తీవనరీవర్తి సభావ ధ్యై సరస్వతీ
జయమంగళ వ్యాఖ్య (సూర్య శతకము

తెలుగున 'మయూర' కవి ప్రశంస 'బాణ మయూరాదులని' పండితారాధ్యుల శివతత్త్వ సారమున గలదు పాల్కురికి సోమనాథుడును, మయూరుని గూర్చి నూతన విషయములు తెలిపి యున్నాడు [1] ఆ వెనుక తెలుగు కవులలో మయూరుని స్తుతించినవాడు కేతన—మయూర సన్నిభ మహాకవి తిక్కనయని పేరములు కాళిదాస మయూరాదులకైన గలుగ'నని రెండ పర్యాయములు మయూరుని పేర్కొన్నాడు ప్రాచీనులేగాక, మధ్య యుగమున ప్రబంధ కవులందఱును మయూరుని కవి స్తుతిలో స్తుతించినవారే అనగా తెలుగు సాహిత్యమున 'మయూరము' నిత్యము స్మరణీయమగుచున్నదన్నమాట హంస, చిలుక ఈ రెండును మాటలాడెడి పక్షులే యైనను, ఈ పేరితో కవులు లేకపోవుటచే గాబోలు సాహిత్యగ్రంథములలో కావ్యములలో వానికి స్థానమున్నను కవిస్తుతిలో లేదు—గ్రంథనామము లున్నవి శుక సప్తతి—హంస వింశతి

తెలుగున ఛందో గ్రంథములలో ప్రథమికమగు కవిజనాశ్రయమునకె మయూర నామముతో నీ క్రింది వృత్తము లున్నవి

		గణములు	యతి
1	పుట 18 పంక్తిచ్ఛందస్సు—మయూరసారి	రజరగ—7 వ	యక్షరము
2	పుట 21 అతిజగతీచ్ఛందము—మత్తమయూరము	మతయసగ 8 వ	,,
3.	పుట 22 శక్వరీచ్ఛందము వనమయూరము	భజసనగగ 9 వ	యక్షరము

అప్పకవీయమున మయూరసారికి మయూరభాషిణి అను నామాంతరమున్నది (చూ పుట 217)

పై మూడు వృత్తములలో వనమయూర వృత్తమును ప్రాచీన కవు లుపయోగించిరి

1. నన్నయ—భారతము ఆదిపర్వము (5—261) లో "రాజ కుల శేఖర పరంతప వివేక"

2. నన్నెచోడకవి కుమార సంభవము (7—8)లో "ఈ రమణి బాల గడు నేచిన మహా కాం"

నన్నిచోడఁ డీ వృత్తమున ముద్రాలంకారము (అనగా వృత్తము పేరు వృత్తమున సందర్భానుసారముగ నిమిడించుట) నుపయోగింపలేదు ముద్రాలంకార ముపయోగించు పద్ధతి యేర్పఱచినది నన్నెచోడకవియే కాని, తరువాతి కవు లీ వనమయూర వృత్తమున ముద్రాలంకారమును చూపిరి

1. నందిమల్లయ ఘంటసింగయ కవులు వరాహ పురాణము — వన మయూరము

ఓఁకృతి మహా వన మయూర మగు నా యే
గాంకదరుమేనఁ జటురాననుఁడు (10 32)

2 అద్దంకి గంగాధరకవి—తపతీ సంవరణోపాఖ్యానము వనమయూరము

ఆమిషముఁ జూచి యటకై వన మయూరం
బామహిని వ్రాలుటకు (4—40)

3 మట్ల అనంతరాజు కకుత్స్థ విజయము

పొత్తు గలిపెన్ నృపతపో వన మయూరుల్ (1—217)

తెలుగు ఛందస్సులో నా యా వృత్తములకు మృగ పక్షి (శార్దూల మత్తేభ, మయూర, హంస) వాద్యము (పటహ)ల పెర్లేట్లు వచ్చినవో వానిల గూర్చిపరిశీలనయే జరుగలేదు ఏయే వృత్తముల నే కవి మొదట యుపయోగించెను ననునదియు పరిశీలితము కాలేదు. ముద్రాలంకార తత్త్వము గూర్చియుకాలేదు. తెలుగు ఛందస్సు లోతులను గూర్చి తెలుసుకొనుటకు మనమెంతో ప్రగాఢ నిర్నిద్ర పరిశ్రమ చేయవలెను ఆట్టి పరిశ్రమకు మన మెంత దూరముగా నున్నామో?

వన మయూరములు—మందిర మయూరములు

వన మయూరము లనగా "అడవి నెమళ్ళు" మందిర మయూరము లనగా "పెంపుడు నెమళ్ళు సౌధాగ్రములందు పెంపుడు నెమళ్ళు సంచరించుచుండునని ప్రబంధ రత్నావళి యందలి (పుట 157 ఈ క్రింది పద్యమువలన దెలియనగును

చ ఇరవున గోపురాగ్రముల నెత్తిన కేతన వాలపూరణో
త్కరము వియన్నదీజలము గ్రోయుచు వాలపాలిం దదంబు శీ
కరముల జల్లుటల్ జలద కాలముగా గొనియాడు నెప్పుడున్
బురిని నెమల్ ప్రమోదగతి భూరి హిరణ్మయ హర్మ్య వేదులన్
(523 ప.)

రాజ శుద్ధాంతములలో సఖివలు పెంపుడు నెమళ్ళకు నృత్యమున తాళగతులు నేర్పుదురు

సీ కరతాళ గతుల మందిర మయూరంబుల
నాడింపరేకో యతివ యపుడు
పారిజాతాపహరణము (1—108)

కొన్ని ప్రబంధములలో అటవిక వర్ణనములు, అడవి నెమళ్ల ప్రసక్తియే గాన్పించును

సీ 'చిలుకంప పొదికిఁ దార్చిన నెమ్మి పురి జల్లి
చే నెక్కిడిన చేగ సెలను విల్లు
చంద్రభాను చరిత్ర (2—2)

సీ "కటికి జంజరు వెంట్రుకల కొప్పు గఘలే
రంబుగా నెమలి పింఛంబు జట్టి"
శ్రీ కాళహస్తి మహాత్మ్యము (3—15)

సీ నెమ్మిపురి జొంపముల్ తెల్ల సవరముల్
శుకసప్తతి (1—126)

తెలుగు కావ్యములలో కుమారస్వామి, విఘ్నేశ్వర స్తుతులలో సర్ప మయూరముల వైరము చమత్కారముగా, సరసముగా ప్రసక్తమైనది. కుమార స్వామికి మయూరము వాహనము—గణపతికి పాము యజ్ఞోపవీతము, అనగా జన్నిదము.

ఒకనాడు శివ తాండవ సమయమున తండు మర్దళ రవమువిని మేఘ ధ్వని యనని కుమారస్వామి వాహనమైన మయూరము మచ్చటికి చేరినది ఆ మయూరమును జూచి, గణపతికి జంధ్యమైన పాము భయపడి, యాతని తొండమున దూరిపోయినదట అప్పుడు గణపతి నవ్వుచు తొండ మెత్తి ఫీంకారము చేసి పైకి వచ్చునట్లు చేసెను

ఉ తారక చిచ్ఛిఖండి శివ తాండవ మాడఁగ తండు మర్దళో
దార రవంబు మేఘనినదం బనిఁ జేరినఁ జూచి నాసికా
ద్వార బిలంబు జన్నిదపు వ్యాళము జొచ్చినఁ దొండ మెత్తి ఫీం
కారము చేసి నవ్వు వెనకయ్య కృతీశ్వరు మమ్ముఁగావుతన్
పెదపాటి సోమయ—అరుణాచల పురాణము ప్ర ర 485)

1 చూడుడు మయూరకవిని గూర్చిన నా గ్రంథము

2 దీనిని నేను విపుల పీఠికతో క్రీ శ 1950 లో వెలయించితిని. ఇంకను నెన్నో విషయము లిందు చేర్పవలసియున్నవి

ఇట్లే—మఱియొక సమయమున అన్నికవు పాము గణపతి తొండము లోనికి దూరినదట అప్పు డాతడు ఘీత్కారము చేసి, పైకి వెడలించెను.

ఉ. వంది మృదంగ రావము ఘనస్తనితంబని వ్రాలుచున్న యా
స్కందుని వాహనంబగు శిఖండి యఖండిత నృత్యగాఢ భీ
తిం దన హస్త రంధ్రము గతిం జొరుసాభరణా రణి ఫో
వం దలయూచు విఘ్నపతి భాసుర ఘీత్కృతి మిమ్ము బ్రోచుతన్

దామరాజు సోమయ భారతము (ప్ర. ర. 490)

అప్పకవి ఈ సందర్భమున మరియొక సన్నివేశమును వర్ణించినాడు.

గణపతి తన మూషిక వాహనము నెక్కి తన తండ్రిని గొలుచుటకు వచ్చుచుండెనట. ఆ మూషికము శివుని జటాజూటమున నున్న పాములను జూచి భయమంది వెనుకకు మఱలుచుండెను. అప్పుడు కుమారస్వామి పాములకు వైరియగు తన మయూరమును పిలిచి, మూషికముయొక్క భయమును పోగొట్టెను.

చ. జనకుని గొల్వవచ్చు సంచామరకర్ణుని తేజి నందివా
హను ముకుటాహిగాంచి భయమంది పిఱిందికి బోవ జూచినం
దన శిఖిమాపు డీకొలిపి దాని భయంబు హరించి పూర్వజా
తునకు ముదం బొనర్చు గుహు దుర్ధర శక్తి

హాం భజించెదవన్[1] (1—23)

తెలుగున 'పింఛముడుచు' అని క్రియ గలదు. దీనికి మదము పోగొట్టు అను నర్థము నిఘంటువుల గలదు. కాని యచ్చట 'పింఛము' పింఛ శబ్ద భవమని నా యూహ. పింఛము ధరించుట గొప్పతనము లేక యౌద్ధత్యము సూచించును. దాని నడచుట యనగా నా యౌద్ధత్యమును నణగజేయుట యని యర్థమగును మదము లొక్కటికార్థము.

యోగాసనములు

మయూరాసనములు

యోగాసనములలో మయూరాసనముయొక్క ప్రభావ మిట్లు వర్ణితమైనది.

మహాస్రగ్ధర
ధరణిన్ హస్త ద్వయంబున్ దగుల నిలుపుచుండంచునుం దోయిజాక్షా
ర్పర యుగ్మన్యస్త నాభి భవన తల యుగోద్భాసియై యున్నతాక్ష
స్థిరుడై యాకాశ దేశస్థితి నిలిచిన దాని మయూరాసనంబౌ
హరియించున్ రోగ జాలముల విష సమూహంబులన్ దంహయుక్తిన్

అష్టాంగయోగసారము 1—118.

రెండు మోచేతులను నాభి కిరుప్రక్కల నుండునటుల రెండు అర చేతులను నేల నానించి శరీరమును పైకి లేవనెత్తి వంకరలేక సరిగా నుండుట మయూరాసన మనబడును దీని యభ్యాసమున జీర్ణశక్తి యధికమగుననియు విషమైనను బాధింపకుండ శరీరమునుండి బైటికి వెడలిపోవుననియు, నన్ని రోగములు నశించుననియు. నిద్రాలస్యాదులు త్వరలో తగ్గునని తెలియుచున్నది.

మయూర ధ్వజము

ఎఱ్ఱన హరివంశోత్తర భాగమున బాణాసురుని తపము మెచ్చి శివుడు వరము లిచ్చిన వెనుక—కుమారస్వామి బాణునికి "వాహనము కేకి: శిఖైన మెఱయు నొక దివ్య మయూరము. నిచ్చెనని కలదు (7—16) ఆపైని తనకు యుద్ధము చేయు నుత్సుకత యున్నట్లు బాణుడు శివునకు విన్నవింపగా, నతడు "నీ మయూర ధ్వజంబు నిర్నిమిత్తంబున భగ్నంబై యొరంగినప్పుడది సంభవిల్లు ననియెను.) (7—24)

1. మన తెలుగు కావ్యములు జాగరూకతతో సావధానముగా జదివిన ఇట్టి రచనలు ఒకటిగాని రెండుగాని కోకొల్లలు

ఉషానిరుద్ధ సమావేశమైన వెనుక బాణాసురుఁ డతని నాగపాశబద్ధుని చేయుటకు శ్రీకృష్ణుఁ డాతనిపై దండు వెడలుటయు, జరిగిన శ్రీకృష్ణుడు బాణుని చంపఁజూచునపుడ పార్వతీదేవి యడ్డుపడి యాతని రక్షించెను అప్పుడు బ్రహ్మాదిసురలును వచ్చిరి. ఉషానిరుద్ధుల వివాహమైనది. ఆదిమ దంపతు లగు పార్వతీ పరమేశ్వరులకు నూతన దంపతులను మ్రొక్కించిరి అంత "శైలరాజనందన—వియ్యనురరాజనందనకు ప్రద్యుమ్నతనయునకు వాహనముగా బాణవాహనంబగు బర్హిపుంగవు నిచ్చె" (8—258) ఈ విధముగా ఉషానిరుద్ధులకు మయూరము వాహనమైనది

మడికి సింగన రచించిన జ్ఞాన వాసిష్ఠ రామాయణమున పంచమాశ్వాసమున శిఖిధ్వజోపాఖ్యాన మను నొక రాజు కథ గలదు (121—135) శిఖిధ్వజ మనగా మయూరధ్వజము

మయూరము - సంస్కృత వాఙ్మయము

సంస్కృత వాఙ్మయమున మయూర ప్రశంస యతి విస్తరముగా మున్నది. ఇంతకుమున్ను 'మయూర కవి'ని గూర్చి తెలిపితిని ప్రస్తుతము మయూర ప్రశంసగల కొన్నింటిని మాత్రమే-నిందు తెలుపుచున్నాను.

శ్రీమద్రామాయణము—కిష్కింధాకాండ

శ్లో. అమీ మయూరాః శోభంతే ప్రనృత్యం తస్తతస్తతః 36
సై ప్రః పక్షైః పవనోద్ధూతైర్గవాక్షైః స్ఫటికై రివ
శిఖినీభి పరివృతాస్త ఏతే వద మూర్ఛితాః 37
మన్మథాభి పరీతస్య మమ మన్మథ వర్ధనాః
పశ్య లక్ష్మణ నృత్యంతం మయూర ముపనృత్యతి 38
శిఖిన్ మన్మథార్తైషా భర్తారం గిరి సానుషు
తామేవ మనసా రామాం మయూరో ప్యనుధావతి 39
వితత్యరుచిరౌ పక్షౌ రుతై రుపహసన్నివ
మయూరస్య వనే నూనం రక్షసాపహృతా ప్రియా 40
తస్మాన్నృత్యతి రమ్యేషు వనేషు సహకాంత యా
మనుత్వయం వినావాసః పుష్పమాసేను దుస్సహః 41

కాళిదాసు మేఘసందేశమున

శ్లో. తాశ్శింజావలయ సుభగైః ర్నర్తితః కాంతయామే
యామధ్యాస్తే దివసవిగమే నీలకంఠః సుహృద్వః 47 శ్లో.

భవభూతి ఉత్తర రామ చరిత్రమున:

శ్లో. భ్రమిషు కృతపుటాంతర్మండలావృత్తి చక్షుః
ప్రచలిత చతురభ్రూ తాండవై మండయన్త్యా
కరకిసలయ తాళైః కాన్తయా వర్త్యమానం
సుత మివ మనసా త్వాం వత్సలేన స్మరామి.

రఘువంశమున :

ప్రాప్తాద హోల్కాహతశేషబర్హాః క్రీడామయూరా వన బర్హిణత్వమ్. (16—14)

మయూర హస్తము

భరత నాట్య శాస్త్రమున అసంయుత హస్తములలో మయూరస్యము లేక మయూరహస్త మనునది కలదు

శ్లో. అస్మి న్ననామికాంగుష్ఠే శ్లిష్టే చాన్యే ప్రసారితే
మయూరహస్తః కథితః కరటీకా విచక్షణైః

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము—2 వ సంపుటము అభినయము పుట 218. మయూరధ్వని షడ్జము

షడ్జం మయూరో వదతి పికః కూజతి పంచమమ్. అమరము.

ఇంకను వైద్య శాస్త్రాదులయందు, మయూరశిఖ ఔషధీ ప్రశంస గలదు.—కౌముదియందు 'మయూర వ్యంసకము'ను సంస్కృత భాషాధ్యేత లెఱింగినదే.

తెలుగుతో మొదలిడిన వ్యాసము—తెలుగుతో ముగించుచున్నాను పెద్దన మను చరిత్రమున—నెమలి వర్ణన గలదు

చ. అట జని కాంచె భూమిసురుఁ డంబరచుంబి శిరస్సరజ్ఝరీ
పటల ముహుర్ముహుర్లుఠ దభంగ తరంగ మృదంగ నిస్స్వన
స్ఫుట నటనానుకూల పరిఫుల్ల కలాప కలాపి జాలమున్
కటక చర త్కరేణు కర—కంపిత సాలము శీతశైలమున్ 2 3

ఇందు మొదటి మూడు పాదములను నెమలి నృత్యమునకు సంబంధించినవి,

ఝరీపటల=సెలయేళ్ళ మొత్తమునందు, ముహుర్ముహు =మాటి మాటికి లుఠత్=దొరలుచున్న, అభంగ = అడ్డులేని, తరంగ = తరఁగలనెడి, మృదంగ= మద్దెలలయొక్క, నిస్స్వన=ధ్వనిచేత, స్ఫుట=వెల్లడియగుచున్న, నటన=నాట్యమునకు, అనుకూల=తగినట్టుగా, పరిఫుల్ల =విరియఁబారిన, కలాప=పింఛములుగల కలాపి జాలమున్=నెమళ్ళ సమూహముగల దానిని" అని ప్రతిపదార్థము. సెలయేళ్ల తరంగముల ధ్వనులు మద్దెల వాయించుచున్నట్లుండగా, నెమళ్లు పురి విప్పి ఆడుచున్నవని భావము. నెమలి నృత్యము తాళానుకూలముగ నుండును

కూచిమంచి తిమ్మకవి శివలీలా విలాసమున కృత్యాదిని మానస మయూరమును నిరూపించినాడు.

శ్రీ నగజా తనూద్యుతుల చెల్వ వెలుంగులుగా నియున్నదీ
ధ్యానము సర్వ గర్జిత కదంబముగా రజతాచలాంబరా
స్థాని వసించు శర్వ జలదంబు కృపారస ధార వీ అమ
న్మానస బర్హి వెంతయును మనంబుగఁ బర్వఁగఁ జేయుఁగావుతన్

ఇంకను మన ప్రబంధములలో నిట్టివి చాల గలవు

నెమలికలము లేక నెమ్మికలము

వేదము పూర్వమును కాగితములపై వ్రాయుటకుగల లేఖన సాధనములలో కలము ముఖ్యమైనది ఆ కలములు మూడు విధములు 1 కణపకలము, (2) బాతుకలము, (3) నెమ్మికలము వీనిలో 'నెమ్మికలము' అనగా నెమలి యీకలతో తయారు చేసిన కలము ఈ నెమ్మికలమును విప్రు పెగడ కామరాజకవి తన బేరీజు పద్యములలో నిట్లు వర్ణించియున్నాడు

ఉ. కమ్మని వింటి బల్దొరను గన్న వజీరు కృపారసంబు వా
క్యమ్ముగఁ దాల్చెనంచు నొడికంబుగ హస్తమునందు నిల్పి వె
య్యమ్ముగ వ్రాయు నక్కరము లంచు మహీదివిజల్ నుతింపఁగా
నెమ్మికలమ్ము భాసిలెను నెమ్మి జనంబులు వ్రాయ మేఁగవన్
65 పద్యము.

నెమలినిగూర్చి నెమలి కలముతో వ్రాసిన శుభములు చేకూర్చును.

శ్రీరామశ్రీ

శ్రీ ఎం. వి. రమణరావు

1 శ్రీవృత్తము

శ్రీ
సీ
తే
శా॥

2 స్త్రీవృత్తము

భామా
కామా
శ్రీమ
ద్రామా॥

3. నారి

శ్రీరమ్యా
కారా! లో
కారాధ్యా
శ్రీరామా॥

4 కన్య

ఆంధ్రీవంద్యా
ఆంధ్రీద్యా, పి
తంద్రాంచద్యా
సాంద్రారాధ్యా॥

5 ప్రగుణ

ధరణీజాతా
వర ! విజ్ఞప్తి !
కరుణాపూర్ణా
వరదా రామా॥

6 సతి

భవాబ్ధిసంతా
ర విశ్వవంద్యా !
వివేకసంస్తు
త్యవర్తి ! రామా॥

7 నంద

ఉత్సాహకళా
ప్రోత్సాహప్రభా
సత్సంగవిధా
నౌత్సుక్య విభో॥

8. అంబుజ

పావనచరి
త్రా ! విమల శీ
లా విహగవా
హా వనచరా !

9. సావిత్రి

శ్రీ సీతాహృత్పద్మా
రా ! సర్వారాధ్యానం
తా ! సౌమిత్రివంద్యా
శ్రీ సంధాతా రామా॥

10. విచిత్ర

దురాధర్షరూపా
విరాధాదిహంతా
సురావీకసేవ్యా
పరారాధ్య రామా॥

11. తనుమధ్య

క్రూరాత్మ విహంతా
ఘోరాటవి వాసీ
శూరా ! వరశూరా
సూరినుత రామా॥

12. శశివదన

దశరథపుత్రా !
దశవిధరూపా !
దశముఖనాశా !
దశదిశపాలా॥

13. చంద్రవదన

నవ్యనవభావా !
సవ్యగుణరాశీ
దివ్యనతరామా
భవ్యపరిపాలా॥

14 మదరేఖ

శ్రీ రవ్యన్వితభావా
కారుణ్యాలయుడా వి
శ్వారాధ్య విమలావి
ష్కా రోదారగుణాఢ్యా

15. మదనవిలసితము

సకలసుజనసే
వ్య! కలిత సుగుణా
అకలుష విభవా !
ప్రకటిత ప్రతిభా॥

16 మధుమతి

లలితసుందరరూ
పలసమానగతిన్
వెలయుచిద్విభవా
లలిమ రీతిగదే॥

17 విభూతి

యజ్ఞరక్ష సేయగన్
ప్రాజ్ఞుడైన వానిన్
అజ్ఞ సేసె, ప్రోవ, త్ర
య్యజ్ఞదేవు దెంతయున్॥

18. నారాచ

బ్రహ్మదిదేవసంవిదా!
బ్రహ్మస్వరూపశోభితా !
బ్రహ్మండనాయకా దేవా
బ్రహ్మండభావ ప్రోవగన్॥

19. నాగరము

సూర్యకులాబ్ధి చంద్ర ! ప్రా
చుర్య మహాప్రభావ ! వా
తుర్య జితారిలోక ! యో
శౌర్య సుబోధనా నమో॥

20. సింహరేఖ

వేదవేద్య చిత్స్వరూపా!
శ్రీద శ్రీపతి పరాత్మ
హ్లాదదా! భవ ఛిన్నవా!
ఆదిపుం[illegible] ధామా॥

21. ఉత్సుక

మారుతి సేవ్య సుపాదప
ద్మా ! రమణీయ గుణాలయా !
శ్రీ రమణీరమణా ! కృపా
పారగ ! సాగరబంధనా !॥

22 కౌముది

తరల గంగా తరంగాలలో
పరలుచున్నావ పైనన్ గుహావ్
దరిసి మోక్షార్థమా మార్గమున్
గరిపితో లోక సంస్తుత్యుడా॥

23. పంక్తి

శంకరవందిత చారుపదా
శంకరలోక ! మహద్భవవా
శంకర ! భక్తవశంకర ! వ
శ్యంకర పాహి మహద్భరితా॥

24. రథోద్ధతము

వీరశూరనత విశ్వవైభవా !
భారతాభినుత భావ్య దైవమా !
ధారణీధర ప్రధాన! మన్మథా
కార! రామ! అరికాల పాశమా॥

25 రుక్మవతి

మంజుల మహోత్కృష్టాంచిత శోభా
రంజిత ! వంశ్య త్యాగమరసంఘా !
కంజదళాక్షా ! కామితదాతా !
అంజలిపేయున్ లోకము రామా !!

26. ఉపస్థిత

సత్కార్య ప్రబోధ విశేషశీలా !
సత్కార సమర్పిత సర్వభక్తా !
హృత్కర్ణ రసాయన హృద్యవిభ్రా
జత్కాద్రుకథల్ భవవారులీల్

27 స్వాగతము

దానవారి భవతారక ! శూరీ
చాపభంగ ! జనహారకచంద్రా !
పాప భంజక ! ప్రభావిత ! రామా !
జాప పాపములు స్వాగత మార్యా !

28. భ్రమరవిలసిత

వందే రామా సులలిత సుగుణా
వందే సూర్యాన్వయజలధిశశీ!
వందే హల్యోద్ధరణకృతకృతీ
వందే ధర్మాలయ సుజననుతా॥

29. కాంతి

శ్రీరమ్య వికాస వికస్వరగుణీ !
పారశ్వధ గర్వ నిపాతక ! వ
ర్యారాధ్య సమంచిత రాజశిఖా
ఖా రంజితశీల! ప్రభాకలితా॥

30. శాలిని

పృథ్వీశా ! చిత్రరమ్య పీయూష ! సీతా
హృత్పద్మాత్య మార్కా ! సర్వార్థదాతా !
ప్రపంచంబై మురారి, లపద్మ
ద్మధ్యానాల్ సిందెన్ నిదాశల్పశింపెన్॥

31 చంద్రిక

విహారకవి విక, వేడ్కయా
విహగముల గరుణాపవీక్షసే
యుపాతముల యీ పాపరాశులా
విహగము విడి పొందె నీ కృపన్॥

32. ఏకరూప

కందార్పావేక పద్మశా ! యనంతా
వందే భూతాప్తజన మానసతాపా
వందే నిన్ ఎన్నిగతు లెన్నివాక్కుం
దుందుమ్ చిత్రాజ్య విభుడంచు[illegible]॥

33 ఇంద్రవజ్ర

స్వల్పోగ భోగాలు ధరామ్య వీడన్
తాల్పాగ్ని దీపస్తితి తాల్చి త్యాగ్రా
దుర్భావ దుర్భావన దూర మేగెన్,
అల్పాటము కేసెను ధర్మ మార్యా॥

34. భుజంగప్రయాతము

విరాజన్మహో[illegible] వివ్య[illegible]
[illegible] ప్రభావ[illegible] జా
[illegible] సర్వలోకా[illegible]
శ్రీరామం భజేహం భజేహం భజేహం॥

35. తోటకము

కరుణా వరుణాలయ కామితదా
ధరణీ తనయా సుఖదా వరదా!
సురమానవ సేవ్య సుశోభితుడా.
పరమాదర పోషిత భక్తజనా॥

36 ఇంద్రవంశము

లంకాపురీనాశ విలాస భావుకా!
పంకేరుహాక్షా! భవపాశ నాశకా!
హుంకార మాత్రాన మహోగ్రరాక్షసుల్
శంకించె ప్రాణాలను సైత మావిధిన్॥

37. ద్రుతవిలంబితము

చరణ వందిత సర్వదిగంతరా!
దురిత పాపవిదూర దురాపహా!
పరశమంజుల శాసన శాసకా!
భరత భావితభవ్య మహాత్మకా॥

38 ప్రియంవద

శతతమోగుణపు తాటక వ్యధిం
చితి రజోగుణ యహల్య బ్రోచి, భ
వ్యతః సత్త్వగుణి సీతః గొంటి నీ
యుతి తరంబవు విలాస లీలలన్॥

39. స్రగ్విణి

పాపసందోహ సంబంధ సంకీర్ణమై
తాపసంతాప సంధాయియై ధారుణిన్
శ్రీ పదానంద సంశ్రీయుతుంజేయ వి
శ్రీ పదాల్ రామ! సంసేవ్యమౌ భావ్యమా

40 చంద్రవర్త్మ

సర్వకామధుగ! సౌహృద హృదయా!
శర్వ సంస్తుత విశాలగుణగణా!
నిర్వికల్ప! నిజ! నిస్తుల! నిగమా!
ధీర్విభోత్కట సుధీనుత చరితా

41. తేటగీతి

సర్వ లోకైక నాయక సర్వలోక
పావనానంద సంధాత పద్మనేత్ర
జానకీపతి! నారద గానవినుత
తే నమోస్తు చిన్మయరూప దేవదేవ॥

42. ఆటవెలది

వందనాలుసేయు బ్రహ్మాది దేవతల్
ఈశ్వరుండు గానములను సేయు
విష్ణురూపమీవు విమల విశ్వాతీత
కరుణజూడుమయ్య కావజనక॥

43. మత్తమయూరము

భక్త్యావేశానన్ విమభావించు జగమ్ముల్
ముక్త్యర్థంబై కొల్చు సమోఘంబవులీలల్
శక్త్యదు ల్లాంచంగ సపాధ్యంబయు! కొల్తున్
యుక్త్యంచల్లీలన్ గృపబ్రోవన్ రఘురామా॥

44 కందము

వందే రాఘవరామా
వందే రాక్షస వినాశ! వందే దివ్యా!
వందే ధర్మస్థాపక!
వందే రాజాధిరాజ! వందే రామా॥

45. ప్రహర్షిణి

త్వత్పాదా ల్దగుల సహార్యశీవానం
దోత్పన్నంబయె బహుధోజ్జ్వలంబయొన్ ఏ
తత్పాప లణగె ప్రహర్ష మందె రామా!
త్వత్పథాలు దరుల దండకన్ వనానన్॥

46. జలదము

పాదుక లీయు గైకొనియె, ప్రాభవ మా
పాదుకకే యిడిన్ భరతపాలననీ
పాదుక పాలనే యగు, కృపామయహా
సోదరప్రేమ యెట్టిదొ యశోవిభవా॥

47. మంజుభాషిణి

సకలాఘనాశక! విశాల విశ్వపో
షక! త్వశ్మతాధిక మహచ్చరిత్రలో
నొకయక్షరమ్మె యఘముల్నశింపజే
యుకళావిలాసనిచయోద్భవమ్మునై॥

48. ప్రభాతము

మధుర మహామహిమా ప్రభావభావా!
వ్యధిత హృదంతర వాసివాసుదేవా!
మిధిల పతీసుత మానసాబ్జ సూర్యా
మధుర ప్రభాతమువింపు మానసాలన్॥

49. రుచిర

సుమంగళాంచితరుచిరోజ్జ్వలాశ్వరా
మ! మాతవై పితృద్రవిణం బవైసఖుం
డు మార్గదర్శివంయి పురోగమింపగన్
మమున్ గనంగ గొలుతు మానసాననిన్॥

50. వనమయూరము

ఆద్యుడ! మహా మహిమ సంభరితలీలా
వేద్యుడ, కళావిభవ విశ్వవినుతా! సం
వేద్యుడ! విశాల గుణవేద్యుడ మహాత్మా!
హృద్యుడ! మహీధర! అహీనగుణ రామా॥

51. నవనందిని

శుభదమ్ము సర్వశుభ శోభల పతమ్మున్
అభయమ్ము లిచ్చిన మహోద్భుత సురబ్యం
బె భువిన్ వెలుంగు భవభేష జమునై, త
ద్విభవమ్ము భూస్థలిని చెల్లగను రామా॥

52 కమలవిలసితం

విమలగుణ నిలయ విశదప్రభావా!
హిమగిరిసుతనుత హితమధురాత్మా,
కమల నయనుడ సకల నతతేజా!
అమరజనవినుత అతులితకీర్తీ॥

53. వసంత తిలకం

శ్రీమంత చిన్మయ విశేష సుభాసితాంగా
ప్రేమార్ద్ర కారుణికభావ మహానుభావా
కామాది షడ్గుణ వికారవినాశకార్యా
మామానపాలె భవమందిర మయ్యరామా॥

54. మాలిని

సకల సుజనవంద్యా, శాశ్వతానందదాతా
ప్రకటిత గుణజాలా పాపసంఘాతఘాతా.
అకలుష నిజవర్తీ ఆశ్రితానీకరక్షా
మకరనిహతమూర్తీ మాధురీ రమ్యమూర్తీ॥

55. మనోజ్ఞ

వెలసితి వాంధ్ర మనోజ్ఞ విశ్రుతసీమ వాం
ధ్రుల హృదయాల భవన్మ హోజ్జ్వల రూపమే
నిలచె మహోజ్జ్వల మయ్యె విస్ఫూర్తి యాంధ్రభా
షల వివిలాస ప్రభన్ విషాదము దీర్చుచున్॥

56. మణిభూషణం

శ్రీ ప్రసాద! భవతారక! శ్రీకర భవ్య కృ
పా ప్రసాద సుముఖాంచిత! దానవవైరి! శీ
లా ప్రభావ సుమహోజ్జ్వల లాలితలాస్య శీ
లా ప్రహర్షిత సమస్త వికాస దిగంతరా॥

57. ఇల

ధరణీ సుతాధవ ధర సకల వినుతా!
ధరణీధవా! మహిత హిత మధువచనా!
వరలెన్ అనంత భవ విమల చరిత శ్రీ
ధరలోన్ దరాసుత ధరపతుల గతులన్॥

58. చంద్రరేఖ

ద్రష్ట్రే! నిర్మలభాసే! లావణ్యాంచిత ప్రాభవోదిం
ద్వేష్ట్రే! లీలావిలాసే! త్వద్దివ్య నామమ్ము బాడన్
లోద్రేష్ట్రే! సాహస్రిగం జెల్లన్, రూఢమై చెల్లభూమిన్
దేష్ట్రే! మాం పాహి రామా దేవాధిదేవా నమస్తే॥

59. నలిని

నవనీరద శ్యామము, నిర్మల నిశ్చలమున్
అవనీధర సన్నుత రాజ్యరమారమణా
వివశీకృతభక్త! మతాఖిల దేవగణా!
కవివర్ణిత దివ్యగుణాకర లోకరక్షే!

60. ప్రియకాంత

శిలలు ద్రవింపంగ వగచి సీతాంబ వియోగా
నలమున, తేరన్ మరల నశేషవని మెచ్చన్
లలిత మనోజ్ఞాధ్యగతుల బంధించితి వార్ధిన్
గెలిచితి లంకేశు, కలిగె కీర్తిచ్ఛట రామా॥

61. పంచచామరం

సమస్తలోక శంకరం, విశాల భావ భావుకం
అమూల్యగణ్య సద్గుణం కళాప్రభావ శోభితం
సమస్తదైత్య నాశకం, ప్రసాదమంత్ర భావుకం
నమామి రామదైవతం నమామి లోక పావనం॥

62. పద్మకము

కమల హృత్కమల తోషణ కారణ సూర్య శ్రీ
కమల గర్భముఖ నిర్జర గేయ మహాద్గుణా
కమలనేత్ర! కమనీయ సుబాహు! సుబాహులా
ద్యమథ వైరి హర! భవ్యపదాబ్జనతాఖిలా॥

63. మదనదర్పణం

అంగదహితలోలశీల! రావణానుజాప్త! యో
సంగరరిపు భీమ! రాజసింహ! చిత్కళా ప్రభా
సంగతి వివశీకృతార్థిలోక, యీ ప్రపంచపున్
రంగము దరియింపు సాధనాలు నీవె రాఘవా॥

64. గజవిలసితం

వాలిని కూలద్రోసి వనమునకుఁ బ్రభువుగన్
దాలిచి వాని తమ్ము తగ లలితవిమలస్ఫూ
ర్తోలలరంగసేన సకలదిశలఁ బనిచె, సీ
తా లలనార్థమై సతతవ్యథలఁ దరిమెంబ్॥

65. ఫలసదనం

సకల ఫలదుడవయి శబరిఫలముల్ గొం
టి, కలతలడ వెడు నివె కలతలు వేరెన్
సుకరముగు దివిజ సుఖములు భవత్పా
ద కవిత మధువిలసిత సులలితసేవన్॥

66. మధ్యాక్కర

మునిగణస్తూయమా నమ్మమూల్యమ్ము గూఢకేత్వాది
జనము కాధారమౌచు భవజలధి దాటగ నావయౌచ
జనకరాణ్ణందన సంతసాద్ధి యగుచ దుష్టశిక్ష
ణ న దనరెడు నీద దివ్యనామమే ధ్యానింతురామా॥

67. శిఖరిణి

అరణ్యానన్ పాషాణమయి నిలచెన్ శాపకలనన్
పరార్థ్యా యనందా! వీడెను విభవమున్ పాదమునుదా
క, రాజిల్లెన్ రామా! లలితకళలన్ గౌతమ సతీ
తదాలెన్నే కీర్తించు విమలకళాధాం ప్రతిభ॥

68. హరిణి

లలితకళలీనన్ భావాతీతలీల మహాత్ప్రభా
కలితమయి విస్ఫారాంచన్నీల బంగరు లేడిగాం
చ లలిత మహానందానన్ దాని గోరఁగ బోయి కో
లు మదిఁటుంపన్ రామా దానవమోసముఁ బొందితో॥

69 మందాక్రాంత

కాంతుల్గ్రెల్గన్ భువనముల ప్రక్రాంత విక్రాంతలీలన్
కాంతిం బొందెన్ నిఖిల జగముల్ శాశ్వతానంద మందెన్
స్వాంతాలన్ ధర్మవరల్ భక్త్యుర్వుటుల్లగ్గె రామా!
క్రాంతానందాత్ లలితగతి లోకాఢ్య నీచేతగాదే॥

70. వంశపత్ర పతితం

కాముకవృత్తి శూర్పణఖ రాఘవ! వలచెనినున్
నీమహనీయ దూతామె నెరుంగ ? మిమ్ముఁ దెలియకనా
కేమ మహోగ్ర క్రోధమునదూశె, ముకు చెవుల్
ఆమెకు గోసె లక్ష్మణుడు; లీలఁ దెలియగలమే॥

71. మధుశాక్కర

అబలయై మహారణ్యాన నతుకుల గతుకుల బతు
కుఁ బలుకష్టములకోర్చి నీకాంతకు వేవిపది సతము
తబరి యొంగిలిపండ్లకే సంతసించితివి రామ!
ప్రబలమౌ భక్తరక్షా ప్రభావనికపోసలమ్ము॥

72. కుసుమితలతా వేల్లిత

అందాలండిందించు మధువిలాసాల రాజిల్లి, యుఁటుం
గింమునే నీమేవెట్లు కఠిన శిలాకంటకాకీర్ణరక్టి
బృందావాసమ్మో వటువినెటు నిర్భీకతం దిర్గివావో
వందేహమ్మంచున్న తలనిడుచేగా, వెరుంగన్ అదఁవ॥

73. హరనర్తనం

వేదవేద్యుడు విష్ణుడీవిటు రామాఖ్యం భువిబుట్టగన్
వేదము ల్వెలసెన్ మహద్విల సత్కావ్యంబయి వేద్యమై
శ్రీదమై శివమై మహాశివ సంపూజ్యంబయి ధర్మ్యమై
పాదరస్తుతి పాత్రమై దగిరామా భవ్యభవ త్కథల్॥

74. మత్తకోకిల

శ్రీ కరంబయి చిన్మయంబయి చిద్విలాస మహాత్ప్రభా
ప్రాక పూర్ణతలోకపావన శోకభంజక మార్గమై
నీ కథల్ విలసిల్లు చుండుమ నిత్యనిర్మల శోభలన్
ఆ కరంబయి స్వర్గధామము నంద సంతసమంధగన్॥

75. తరళం

సతత భవ్యరిరక్ష పాగుణ సాగరా! వటుచిత్కళా
వితతి శాశ్వత లోకముల్ వెలరెన్, విషాద విషాల్ద్రో
హితరింపు భవాబ్ధి నీ మధురలీలలన్ స్మరియించుచో
గతికి గోజ్జ్వల పూర్ణమూర్తి వికాస శ్రీ రఘుపుంగవా!

76. మేఘ విస్ఫూర్జిత

ప్రభావేద్యా విద్యాసుఖన మతవాక్ప్రా భవానీక శోభా
తభట్యానందా నీకదయుత, మహరవ్య రోచిష్పటాఢ్యా!
ప్రభూత క్రోధోజ్జ్వల్యంభిత నిజమహో క్రూరబాణాల రక్షో
ప్రభావాల్మాపెన్ తీరె భువనములన్ పాపసంఘాలు రామా॥

77. భూతిలక

సేనలఁ జూచిన శోతిమూక, విశేషవైభవ శోభితం
బీ నసురేశ్వరు గెల్వనుండె, నటుత్తరంగ విలాసివా
రి నిలయమ్ము తరింప గావనే వెట్లుదాటితొ యొట్టు
హ్వాని గెల్చితొ నీ మహద్విభవాన్వితం బవులీలలన్॥

78. ద్విపద

లావణ్య లాలిత్య లలితచిద్రూప
భావిత భక్తావ భంజకరామ॥

79. కవికంఠభూషణ

విలసన్మహా మధుర విశ్వనుతాఢ్య కలావిలాస! వా
లిలసత్ప్రాభవహరలీల జగాల ముదమ్ముగూర్చె, భ
క్తితతాలతాంతమ! విదేహసుతాధవ! నిత్యనిర్మలా!
కలిదాటనీవెగద శరణమా కవిలోక భూషణా॥

80. శార్దూలము

విస్ఫారాంచితవేత్రవద్మ మధురావిర్భూత కారుణ్య శ్రీ
శాస్ఫాలాధిక పాలితాఖిల నిజబ్రహ్మాండ భాండచ్ఛటా
అస్ఫీత ప్రభుతాఢ్యుఁ గొల్తునిను, భక్త్యుర్వుటుగ్రదగ ప్రసో
ద్యద్విస్ఫురత్స్ఫుట విస్ఫుటస్ఫుట మహద్వాక్య స్ఫురద్రీతులన్॥

81. అంబురుహ

శత్రువుకైనను నాశ్రయ మిచ్చెడి సాధుశీలుడ వీవహో
రాత్రిచరుల్ భవదీయ మహాశుగ రశ్మికైనను దాళకన్
ధాత్రికిఁ దూలిరి సత్యపరాక్రమ! ధర్మరక్షక! పక్షివా
హా! త్రిజగజ్జనవంద్య పదాంబురుహా! నమోనతవత్సలా॥

82. ఉత్పలమాల

శాంకరి ద్వత్క భవ్వనగ శంకరు గోరినదాది, యుద్ధి యే
వంకల వెట్టి వంకరల వంగక లొంగక పాగిపోయె, నా
శాంకరి భక్తితో భువనశంకరు శంకరుతోడి గొల్చె శ్రీ
శంకర చిద్రసార్ణవ వశంకర భక్త్యలిరామ ధామునిన్॥

83. మత్తేభము

రసవన్మంజుల చిద్రసార్ణవము, సర్వైశ్వర్య సంధాయి పా
వనమాకీర్ణ భవాబ్ధి తారకములై బ్రహ్మాండ సంపూజ్యమై
అసమానంబయి శాస్త్రసారమయి దుఃఖ ధ్వంసియై తావిలున్
రసనా! గ్రోలవె రామనామ మధుధారల్ జన్మ జన్మంబుగన్॥

84. స్రగ్ధర

ఆప్యాయన్ ప్రబల ప్రబల లలితశోభా ప్రభావాలు చిందన్
హాప్యానన్ జూచుచుండంగ కపులు, వనుదుతన్ హ్లాదచిత్తా న్రబోషన్
దాస్యమ్ము ల్జేసెనా, నీదరిని, అఘముల ద్దానికిం దీరె రామా
లాస్యమ్ముల్ జేసెనీ దివ్యకరుణా భువిలాలిత్య లీలావిభూతిన్ ॥

85. చంపకమాల

లలిత మనోజ్ఞలాలిత విలాస మహోదయ చిద్విలాస, కో
మలకరుణాంతరంగ! సురమానవ వందితపాదరామ, శం
కల కలిగంగబోక నినె గానముఁ జేసెడి భక్తకోటికిన్
గలుగదు భీతి కాలకలనా కలనా కలనాద సంతతిన్

86 మహాస్రగ్ధర

భవమే జంజాటమౌ పాపవితతి సతమా భాతి కష్టాలఁ గల్గిం
ప వేతల్ బాహుళ్యమై చెల్ల వికట విలసత్తాండవం బాడ రోగా
లు వసింపన్ నిత్యకాలుష్య నిబిడగృహముల్, లుప్త సౌఖ్యంబవున్
భవమంచున్ శోకమేదప్ప నెపుడు తరమా పల్క శ్లోకాలు వీపై

87. దండకము

శ్రీ సచ్చిదానంద లీలాసముద్వేష లావణ్య లాలిత్య దీక్షాకృపా
రక్షితానేక బ్రహ్మాండ! దేవేశ భూపీశ కోటీర కోటీ విరాజ
న్మహారత్న కాంతిచ్ఛటా ప్రస్ఫుట న్మంజు పాదాబ్జ సంతారిత స్ఫుర
ద్దిఙ్మండలా! విశ్వ సంవేద్య సంపూజ్య సంభావ్య సందీప్త లీలా
మహా సద్గుణాలంకృతీ! సర్వ ఛందస్స్వరూపా! మహచ్ఛంద సర్వస్వ
సంసేవ్య! సద్ధర్మ సంస్థాపకా! విశ్వకల్యాణమూర్తీ! జగచ్ఛ్రంఖ
లాబంధ విచ్ఛేదకాపాహి భద్రాద్రిరామం, మదీ యేప్సితం దేహి
కారుణ్యధామం సన్ముక్తి మార్గ ప్రదాత్వం నమస్తే నమస్తే నమః॥

88. మానిని

రాక్షస సేనలఁ జంపెను, కాల్చెను లంకను, వానరపుట్గ్నితోఁ దా
వృక్షము లెన్నియొ తోటలయందున వేరులతోడి పెకల్చి దగన్
ఆక్షణమందునె ముద్రిక నిచ్చెను తొల్త సీతకు, రాముని ఁజేరెను మారుతి సం
రక్షణఁ జేసెను ఎల్లర ప్రాణము లందఱు మెచ్చగ రామవిభో॥

89. మహోదయ

బాల్యమునాదిగా భవ్యభవత్కథ బాడెను త్యాగయ లోకపూజ్యమై
బాల్య జల్పమౌ మానుతి విందువె పాపముఁ బాపగ పావమంచు కొ
నల్య సుపుత్రకా! పంక్తిరథేశ్వర సత్కృత మంజుల పుత్ర యాగసా
ఫల్య రూపశోభా నవ నవ్యప్రభా ప్రతిభా విభవోజ్జ్వలోన్నతా॥

90. అశ్వధాటి

లంకాపురీ సమర శంకా వివాద జితలంకాపతీ విభవహే
శంకా విశంకట యహంకార దూరగత పంకాసనాది వినుతా
హుంకార సంభరిత శంకార నాపహత కంకాళమై రి నివహే
ఓంకార సంస్తుత అలంకార సద్గుణ గణాంకాఢ్య రాఘవ నమో॥

91 కవిరాజ విరాజితము

మధురగతిన్ భరమంజుల చిన్మయ మాధురి పూర్ణ మనంతకళల్
మధురగతిన్ గుణ నారదగానము నెందుముఁ గానము, మాకటులన్
పధకము లెన్నిటఁ బన్నిన శక్యమె భవ్య చరిత్ర ప్రభావరుచుల్,
అధికముగ న్నుతి సల్పెదెగా, కవిరాజ విరాజిత రామవిభో॥

92 పద్మనాభ

శ్రీ మన్మహాదివ్య దీవ్యత్కళారమ్య శ్రీమంత చిశ్శోభ విన్యాసలీలా
శ్రీ మానినీ మానసాంభోజసూర్యా, అశేష ప్రజానీకసేవ్యా మహాత్మా
రామా మనోరామ! సత్యం శివం సుందరం సచ్చిదానందరూపంకళాఢ్యం
ప్రేమాను సంపూర్ణ దృగ్జాల జూడంగ ప్రార్థించెద న్నిన్ను భద్రాద్రిరామా

93 తరువోజ

జయజయ సర్వాత్మ జయసర్వవంద్య
జయ దుష్టశిక్షక జయ శిష్టపోష
జయము కాలాతీత జయము చిదాత్మ
జయ సచ్చిదానంద జయ రఘురామ
జయ రాక్షస విజేత జయ విశ్వనేత
జయ ధర్మవిగ్రహా జయ ధర్మపాల
జయ భ్రాతృవత్సల జయ గణ్యశీల
జయ సత్యసరిపోష జయము శ్రీరామ॥

94. అష్టమూర్తి

వేదాలన్, దనుజు బోద్రోలి యరయన్ మందరాద్రిన్
వెనుక ద్రోయులీలన్,
పాదాలన్ సకలలోకాల విడుటల్, ధాత్రి రక్షించ
కిరియాట నృసింహం
బై, దండింప, నసురానీకముల రామత్రయంబై
కలికి కృష్ణుడ వౌటల్
ఆదర్శంబగుచు బ్రహ్మాండముల నంస్తుత్యమై వెల్గు
భవతారక గాథల్ ॥

95. భాస్కర లలిత

ఆచరణ సకలనీతుల బోధింపన్ భువన భవనములు విమలా పి
లోచిత గతి నతి లాలిత శ్రీ రమ్యున్ నిను సరస మనము నమకూడన్
బ్రోచెదవని ఘనస్వాగత లీలన్ బూజలనలుపు, నమలతర చిశ్శో
భా విరతరవిభవా మధురాత్మా భాస్కరలలిత రుచిర ఘన శామా॥

96. సీసము

సర్వజ్ఞ సర్వతోభద్ర సర్వాతీత
సత్వగుణ గరిష్ఠ సర్వసాక్షి
సకల కల్యాణగుణ గణనిలయ సర్వ
జీవదయాపర చిద్విలాస
భక్తవత్సల శ్రిత పారిజాతా పితృ
వాక్యపాలక మంగళ స్వరూప
దుష్ట రాక్షసహారి శిష్టసంరక్షక
సర్వాధికారి యో సర్వశక్త,
సచ్చిదానంద పరిపూర్ణ సచ్చరిత్ర,
దివ్య చిన్మయ మంజుల దివ్యచరిత
వేదవేద్య పరంధామ విశ్వవినుత
రామ ! సుగుణాబ్ధి రామ ! భద్రాద్రి రామ॥

97. వరాహము

లోకేశా నుము భువనములు ముదమున దనరె
కిటిగ నవతరింపంగన్
లోకాలెల్ల దనిసె నసురుల వెడగు బహుళ
గతులఁ బరువులే దీసెన్
లోకారాధ్యమయె నిఖిలమతమయె భవ
లలితములవు నవతారమ్ముల్
ప్రాకారంబయె సుగుణ విభవ సుజనములకు
భవము గడువన్ రామా ॥

98. మేఘవిలసితము

శ్రీ రామా సరసిజ నయన ! వ్యర్థా
వైరీ ! మేఘవిలసిత యసిత శో
భా రమ్యాకృతి ! ప్రభుతర ప్రతిభా
రారాజా ! మధుర మధుచరితుడా॥

99 చిత్రపద

దానవవీరులఁ జంపన్
మానవలీలల ధాత్రిన్
బూనిన మాధవలీలా
గానమె గంధము రామా॥

100 వృంశ

భువన భవనముల భోగాలన్
అవలఁదరుమ గొలువన్, రామా
దివిజ సుఖములతో దీపారున్
భవజలనిధి గడువన్ నావై ॥

101. మంగళ మహాశ్రీ

శ్రీకర శుభాకర విశేషవిభవోజ్జ్వల వు
శీకరములైన గతి గ్రాలన్
ప్రాకట గుణాంచిత ప్రభావితములై దగును
రాజ్యముల రాజుల మనమ్ముల్
ఆకరములై వెలయు శాంతి కళ నిండి బహు
సౌఖ్యముల నంది ప్రజ యుండన్
ఆకరణి సాగుగద నీ కృపల నెల్లపుడు
రామప్రభు మంగళ మహాశ్రీ
"సత్యమ్— శివమ్— సుందరమ్— ఆరాధ్యమ్."

— —

వాచకుఁడు

చ. వెనుకకుఁ బోఁక, యీాయనక వేసటఁ బొందక మాక్తి పంక్తికన్
చెనువక, కానమిం బ్రమసి బెగ్గిలకంతయు మున్న చూచుచున్
గనుఁగొని యక్షరాక్షరము కందున దప్పక యేకచిత్తుఁడై
యను వనురక్తి తోచదువు నారని వాచకుదంద్రు భూవరా!

—శివదేవయ్య పెరుభార్గసారము]

కసిత్వం

శ్రీ బుచ్చిబాబు

భయపడకండి, ఈ 'కసిత్వం' అన్న మాట నేను సృష్టించిందే, నాకు తెలిసిన[illegible]స్మాండి ఎప్పుడో ఇరవై యేళ్ళ క్రితం వ్రాసిన వొక నాటికలో పాత్ర "కవిత్వం చెప్పే కుర్రకారుకి—అందరికీ తలో భార్యా, ఉద్యోగమూ పడేస్తే, 'కసిత్వం' వ్రాయడం మానుకుంటారు" అంటాడు పదేళ్ళ తర్వాత వ్రాసిన నాటకంలోకూడా ఈ మాట దర్శన మిస్తుంది ఒకరంగంలో యువకకవి ప్రవేశిస్తాడు. ఒకగేయం వినిపించమంటారు. స్నేహితులు

"మేం వ్రాసేది 'కసిత్వం' లెండి"అని వుపక్రమిస్తాడు ఈ 'కసిత్వం' అన్నమాటని రెండుసార్లు ప్రయోగించే అవసరం ఎందుకురావాలి ? ఒక సోదర రచయిత నాటికలో నాయకుడు స్వగతంగా 'నే నెందుకు బ్రతకాలి ?' అనే పదేపదే ప్రశ్నించుకున్నప్పుడు, 'చావు' అనగలిగినంతటి స్థితప్రజ్ఞులైన ప్రేక్షక జనం, నా నాటికలో జొరబడిన 'కసిత్వం' అన్న పదాన్ని, గమనించి, ఆహ్లాదంతో స్వీకరించి మననం చేసుకోలేక పొయ్యారు గనుకనే, రెండుసార్లు వాడడం, ఆ విషయాన్ని మళ్ళా ఇప్పుడు పరామర్శించడం జరుగుతోందంటారా ? సమకాలిక రసికలోకం నా కేలాంటి సన్మానమూ జరపాలన్న సూచనగాని, అలజడి గాని, ధ్వనియొక్క ప్రతిధ్వని గాని లేకపోవడంతో, ముందు యుగాల రసికహృదయాన్ని మెప్పించి, అమరత పొందుదామన్న చీకటి కోరిక ప్రోద్బలంపై సృష్టించిన మాటా ఈ 'కసిత్వం' అన్నది ? నిజానికి ముంద తరాల మెప్పుకోసం ప్రాకులాడే వ్యక్తి ఒక్కడు కూడా ఉంటాడనుకోను ఈ రోజుల్లో మాకు, ఇప్పుడు, ఈ క్షణంలో కావాలి, కీర్తికాంత క్రీగంటి చూపు లవనివ్వండి, శిరస్సుపై ఖ్యాతిదేవత తన్నులు కానివ్వండి ముందు యుగాలవాళ్ళు ఏం పాపం చేశారని, వాళ్ళమీద ఈ 'కసిత్వం' తో విరుచుకు పడడానికి ?

ఆమాట అర్థం తెలియక, రెండుసార్లు ప్రయోగించా నంటారా ? అసలు దానికి అర్థమంటూ ఉందా ? కూర్చుని, వ్రాసేసి దాని అంతు తేల్చేయ్యాల అంటే, 'కసిత్వానికి' పూనుకోవాలి

ఇప్పుడు కూర్చుని విమర్శించి, విషయం అంతు తేల్చినా, నే సాధించిన ఫలితాలు ఎంతవరకూ అంగీకరించతగ్గవో నాకే తెలియదు ఆధునిక మానసికశాస్త్రం బైటపెట్టిన సిద్ధాంతాలు ప్రచారంలో కొచ్చి, సాహితీ రంగంపై దాడి చేసింతర్వాత, ఏ నవలారచయిత, ఏ ధోరణిలో రచన సాగించినా, దానిమీద ఎవరికీ విశ్వాసం కుదరడంలేదు నేటి నవలా రచయిత తత్వాన్ని పాఠకుడు ఎంతవరకూ స్వీకరిస్తున్నాడో తెలియపరుస్తూ, ఒక ఆంగ్ల నవలా రచయిత ఈవిధంగా మొరెట్టుగున్నాడు "నీకు వివాహం అయిందంటే గేలి చేస్తారు కాకపోతే పెదవి చప్పరిస్తారు, వ్యాపారంలోకి గాని, రాజకీయాలలోకి గాని జొరబడ్డావంటే ఒక సంఘ విరోధి కింద తీర్పు చేస్తారు; కళాకారుడిగా చలామణి అవ యత్నిస్తే, నరాల బలహీనతకు గుర్తైన దుర్బలుడి కింద జమ కడతారు, ఆత్మహత్య చేసుకుంటానంటే ఒక్క పేరాలో దుమ్మెత్తి పోస్తారు, సజీవుడవై ఉన్నావంటే ఇరవై అయిదు అధ్యాయాలదాకా కనుబొమ్మ లెగరేసి ఆశ్చర్యం ప్రకటిస్తారు"

కసిత్వం అన్న పదాన్ని సృష్టించి, అందుకు కారణాలు వెదుకుతున్నానంటే, ఈ మానసిక తత్వజ్ఞుల ప్రకారం, నేనేదో మానసిక అనారోగ్యానికి లోనై ఉండాలి— ముఖ్యంగా బాల్యంలో పాలిచ్చి పెంచిన పనిమనిషి పినిమిటితో తగవులాడి, ఆ కసినంతా మొట్టికాయల ద్వారా నాపైన వెళ్ళగ్రక్కి, సమన్వయం కుదుర్చుకు నుండాలి. ఏం కావాలో చెప్పడం చేతకాక వొకమూల కూర్చుని ఏడుస్తూ ఉండేవాడిని ఇంట్లో నిత్యమూ జరిగే యుద్ధం సందడిలో నా ఏడుపు ఎవరూ వినిపించుకుని ఉండరు ఫలానా కావాలని చెప్పగలిగినా, అదివ్వడం బదులు, ఎవరో చెవిని మెలిపెట్టి ఉండాలి ఇట్లాంటి అనుభవాలేవో బాల్యంలో జరగడం వల్లనే, నాలో యీ కసిత్వం, ప్రబలి, దాని నిజ స్వరూపం మరుగుపరిచి, వొక కవితావేశంగా చలామణి అవుతోందని, మానసిక శాస్త్రజ్ఞుల పితామహుడు ఫ్రాయిడ్‌గారి అంచనా అసలు, వారి జబ్బులూ వీరి జబ్బులూ పరామర్శించి, వాటికి కారణాలు కనుక్కోవాలని బైలుదేరాడంటే ఈ ఫ్రాయిడ్‌లో ఏదో ఒకరకం మానసికవ్యాధి ఉండి ఉండాలి, వొక రోగి మరొక రోగిని గూర్చి తీర్పుచేస్తే, అది మనం నమ్మాలని ఎక్కడుంది ? ఇట్లాంటి ప్రశ్నలు వేసిన ఆధునిక పరిశోధకులు లేక పోలేదు ఇది నా అదృష్టం గాలించగా, గాలించగా, ఒక ఆంగ్ల మానసిక శాస్త్రజ్ఞుడు దొరికాడు ఆయన పేరు, 'అయన్, సట్టి'. 'ప్రేమద్వేషాల పుట్టు పూర్వోత్తరాలు' అనే గ్రంథం వ్రాశాడు. అందులో ఒక అధ్యాయం పేరు "ఫ్రాయిడ్ సిద్ధాంతం కూడా ఒక జబ్బే." నాలో 'కసిత్వం' ఫ్రాయిడ్ అన్నట్లు తీరని కోరికల ఫలితం కాదనీ, ఒక వ్యక్తి—పాలిచ్చిన పనిమనిషి— శిశువుపట్ల చూపవలసిన జాలి, ఆదరణ చూపకపోవడం కారణం అవొచ్చుననీ 'సట్టి' సిద్ధాంతాలు చదివాక తెలుసుకుని 'అమ్మయ్య' అని నిట్టూర్చాను "ద్వేషంగా మారిన ప్రేమని మించిన ద్వేషం భూ ప్రపంచంలో లేదు నిందించబడ్డ శిశువుని మించిన కాఠిన్యం నరకంలో కూడ లేదు" అంటాడీ దొరగారు బాల్యంలో ప్రబలిన 'కసి' బైటపడ యత్నిస్తుందనీ ఫ్రాయిడ్, అల్లా యత్నించ నక్కర్లేదు అది సాధ్యం కూడా కాదు గావున, దాన్నొక విశ్వమానవ చిహ్నంగా స్వీకరించి సమాధానం కుదుర్చుకోవచ్చునని ఈ 'సట్టి' కాబట్టి యీ కసిత్వం పుట్టు పూర్వోత్తరాల పరామర్శ దయతో స్వీకరించండి—అని ప్రేమతో ప్రాధేయపడడం కిందే జమకట్టి సమాధాన పడుతున్నాను పెద్దలూ, ప్రముఖులూ, ఎంద రెందరో ఈ కసిత్వం ప్రయోజనాన్ని ఛలోక్తుల ద్వారా వక్కాణించారు "ఎవరినో ద్వేషిస్తూ ఉంటేగాని మానవుడు సుఖంగా ఉండలేడు," అని బెర్ట్రాండ్ రసెల్. రసెల్ మరొక నిర్వచనాన్ని ఉదహరించకుండా ఉండలేను "సౌఖ్యం పట్ల విముఖత ప్రకటించడం అంటే ఇతరుల సౌఖ్యం పట్ల విముఖత అన్నమాట మానవజాతి పట్ల ద్వేషాన్ని అందమైన దుస్తుల వెనుక మరుగుపరచడం అన్నమాట" లారా షిఫోకాడ్ అనే ఫ్రెంచి సాహితీవేత్త అన్నమాట చూడండి "మరీ ఎక్కువగా ప్రేమించేవారి పట్ల కంటె, ద్వేషించేవారిపట్లే మనకి ఇష్టం ఏర్పడుతుంది. ఆఖరుకి." ఆ ఆఖరుకి' అన్నదాంట్లో ఉంది కసిత్వం "దేన్ని ద్వేషిస్తున్నాడూ అన్నది ముఖ్యం కాదు; దేన్నోదాన్ని ద్వేషిస్తూ ఉండాలి," అని శామ్యుయెల్ బట్లర్. నాకు తాళంవేసిన పెట్టెలంటే ద్వేషం తాళాలువేసి తీసేవాళ్ళంటె తన్నబుద్ధేస్తుంది. వీళ్ళంతా ఏమిటి దాచుకుంటారో ఆ పెట్టెలలో, ఇంట్లో వాళ్ళు అపహరిస్తారనా ? వారిపట్ల ఉండవల్సిన నమ్మకం అంతవరకేనా ? కాదు, దొంగలు అపహరిస్తారని—అనుకుందాం. ఈ తాళాలు వేసేవాళ్ళే అంటారు 'అపహరింపబడుగాక' అని దేవుడు శాసిస్తేగాని, ఏదీ అపహరింపబడదని, దేవుడు శాసించినప్పుడు, అదెట్లానూ అపహరింపబడుతుంది, తాళంతో సహా. మరెందుకు తాళం వెయ్యడం ?

అల్లాగే ఇంటి తలుపులు వెయ్యడం, తియ్యడం, ఆ సందర్భాలలో బైలుదేరే చప్పుళ్ళు, లోహపు గడియలు కాక, అరవేంట్రుకపైన రక్తపు

కోతలు వ్యుత్పన్నం కావడం,—ఇవేవీ గిట్టవు నాకు మీ ఇంటావిడ తలదువ్వుకున్నాక, దువ్వెన పళ్లల్లో తుట్టలుగా ఇరుక్కున్న వెంద్రుకల పరంపరంటే గిట్టకపోవచ్చు, మీకు. నా మిత్రు డొకాయనకి, హోటల్లో భోజనం చేస్తూండగా, ఒక అందమైన ఆమెతో పరిచయం ఏర్పడిందట. ఇద్దరూ భోజనాలు సాగిస్తున్నారు. ఆవిడ చక్కదనాన్ని లోలోన మెచ్చుగుంటూ తాను కవై వుంటే ఎల్లా వర్ణించునో వూహించుగుని పదాలు ఏరుతుండగా, ఆవిడ త్రేన్పిందిట. దానితో ఆమెపై ఏర్పడ్డ సదభిప్రాయం పోయి హెచ్చు స్థాయి ద్వేషం ఏర్పడిందిట అట్లాంటి సందర్భంలో, యీ కసిత్వమే శరణ్యం.

ఒక్క త్రేన్పుతో త్రుళ్లిపడినవి
ఆమె సౌందర్యం భవనం పునాదులు,
కాటేజి సూపుకే పులకమారినంత,
స్పెయినులో ప్రజా యుద్ధం తథ్యం!
ఆ మూగ కంఠంలో ములక్కాడ ముక్కాయింపా!
చారుత్రాగ నేర్వక జాణకి చారిడేసి కళ్లా!
హరాయించుకోలేని అంగనకి ఆవకాయ అగ్నిపరీక్ష!
త్రిజగన్మోహినికి ఒక్క త్రేన్పుతో సమాధి.

ఈ కసిత్వాన్ని నేనే కనుగొన్నానని విర్రవీగ వక్కర్లేదు మానసికశాస్త్రం ప్రమేయం లేకుండానే, దశవిధ కావ్య గుణాలలో ఒకటిగా,, దీనికి స్థానం ఏనాడో ఏర్పరిచారు పెద్దలు శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సుకుమారత, సమత, అర్థవ్యక్తి, ఔదార్యము, కాంతి, ఓజము, సమాధి— అను దశవిధ కావ్య గుణాలలో, చివరిదైన 'సమాధి' అన్నది, కసిత్వానికి పెద్దలు చేసిన నామకరణమని నా విన్నపం. సమాధి! మంచి, అందమైన పదం; చక్కటి తైల వర్ణ చిత్రం ఇమిడిఉంది అందులో. ద్వేషంతో అవతల వ్యక్తిగాని, వస్తువుగాని, వృత్తాంతంగాని, నామరూపాలు లేకుండా, భూస్థాపితం అవడం అన్న మాట.

ఎముకలు క్రుళ్లిన
వయస్సు మళ్లిన
సోమరులారా, చావండి.

అని, ఆధునిక కవి, కసిత్వంతో గిట్టనివాటిని సమాధి చేసెయ్యడం కాదంటారా?

'కసి' జీవితానికి ఒక వ్యాపకం, ఆదర్శం కల్పిస్తుంది 'శత్రువుంటేగాని, జ్ఞాని కానేరడు' అని హాలిఫాక్స్ అనే రచయిత స్థిరాభిప్రాయం

ఆంగ్ల వ్యాసకర్త ఛార్లెస్‌లాంబ్, ఒకాయన్ని అడ్డమైన తిట్లూ తిట్టి, దుమ్మెత్తి పోస్తుంటే, అది వింటున్న స్నేహితుడు "ఆయన్ని మీరెరుగున్నట్లు నాకు తెలియదే!" అన్నాట్ట "ఎరగడం? చస్తే ఎరగను. ఎరుగున్నవాణ్ణి నే నెల్లా ద్వేషిస్తా ననుకున్నావయ్యా?" అన్నాట్ట. ఇది సినలైన కసిత్వంలో అంతరార్థానికి తార్కాణం తాను హైదరాబాదులో గడిపిన రోజుల జ్ఞాపకాలన్నింటినీ శ్రీశ్రీ 'హైదరాబాధ' అన్న ఒక్క పదంలో ఇమడ్చ గలగడం, మరొక ఆధునిక కవి, తన కావ్యానికి 'కశిపోపనిషత్తు' అని పేరు పెట్టడం,—ఈ రెండూ కసిత్వానికి ఉదాహరణలు. ఉపనిషత్తంటే జ్ఞాపకం వొస్తోంది భగవద్గీతలో కూడా, యీ ధోరణి ప్రశంస లేకపోలేదు.

కామ ఏష క్రోధ ఏష రజోగుణ సముద్భవః
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్.

అన్నదానిలో 'మహాశనః'—అన్నగా అధికమైన భక్షణము గలిగినదియు అని తాత్పర్యం— అన్న పదం, కసిత్వానికి అత్తగారుగా పేర్కొంటే దోషం లేదనుకుంటా. "నా కంతటి తెలివితేటలు లేవులెండి మరి!" అని విద్యార్థికుల పట్ల కాస్త 'కసి' ప్రకటించడం మామూలే అజ్ఞానంలో మహదానందం ఉంది గావున, జ్ఞానాన్ని చూరగొనడం తెలివితక్కువ—అని కవి ఒక నినాదం ప్రచారం చేశాడు రాబర్ట్ లూయీ స్టీవెన్సన్, అజ్ఞానాన్ని ఒక ఆధ్యాత్మిక తత్వంగా రూపొందించి సాకతోకం నెత్తిన రుద్దాడు.

"పెద్దల జ్ఞానాన్ని గురించి చెప్పకండి నాకు;
వారి వెర్రిని గూర్చి, భయాన్ని గూర్చి, ద్వేషాన్ని గూర్చి చెప్పండి.
మరొకరికి, ఎవరికో, ఏ దైవానికో లొంగి
పోతామన్న భయం గురించి, చెప్పండి.

అజ్ఞానంతో పుట్టిన నమ్రతని మించిన జ్ఞానం
మనకి సాధ్యం కాదులే.
అంతులేనిది నమ్రత ఒక్కటే."

అని టి ఎస్ ఎలియట్ పాడుకున్నాడు.

"అజ్ఞానిగా చలామణి అవడంలో కూడా స్వార్థం ఉంది కాబట్టి, స్వార్థాన్ని అతిగా ఖండిస్తే, ఆ స్వార్థంలో భాగస్వాములం కావడం అన్న మాట," అని తత్వజ్ఞుడు జార్జ్ సంతాయన

ఈ ద్వేషం వెనక ఒక చిన్న కంత చేసుకుని అసూయ తొంగి చూస్తూనే ఉంటుంది. "అసూయ కనబరచడం అంటే మనస్ఫూర్తిగా ముఖస్తుతి చెయ్యడం" అని చర్టన్ కాలిన్స్. ఉత్తమ నటుడుగా బహుమతి పొందిన నటుడుని, తోటి నటులు అభినందించేటప్పుడు గొప్ప నటన చూస్తామన్న ఛలోక్తిలో సత్యం లేదంటారా? ద్వేషించడంలో కూడా అసూయ ఉంటుంది. మనం ద్వేషించేవాళ్లని మరొకరు ద్వేషించకూడదు ఒకాయన, ఒక ప్రభుత్వ శాఖని 'కసి' గా తిట్టేస్తున్నాడు. "వాళ్లని ఇంకా చాలామంది తిడుతున్నారులెండి. మీ రొక్కరే కాదు" అన్నాను. దానితో హాస్పిటల్ కెళ్లి, స్పెషల్ వార్డులో చేరినట్లు తరువాత తెలిసింది

పళ్లు వూడిపోతున్నకొద్దీ, కొరకాలన్న ఇచ్ఛ ఎక్కువవుతుంది కాబోలు! ఫ్రెడెరిక్ చక్రవర్తి, సైన్యాన్ని కఠోర నియమాలతో మంచి అదుపులోకి తెచ్చి, శిక్షణకి పేరుపడ్డాడు. రాత్రుళ్లు పదకొండు దాటాక, గుడారాల్లో ఎవ్వరూ దీపం ఉంచకూడదనీ, ఉంచితే ఉరిశిక్షేనని ఉత్తరువు జారీచేశాట్ట. తణిఖీకి 'కాప్టెన్ జీటెరిన్' టెంట్‌లోకి ప్రవేశించి, ఆయన దీపం వెలుగులో ఒక ఉత్తరం వ్రాస్తున్న దృశ్యం చూశాడుట. ఎవరికి ఆ ఉత్తరం? అని అడిగాడు "భార్యకి" అని సమాధానం "చెప్తాను మరో వాక్యం కూడా వ్రాయి" అని, "రేపు నే చచ్చిపోతున్నాను" అన్న వాక్యం చెప్పి వ్రాయించాడుట మర్నాడు జీటరిన్‌ని ఉరి తీశారు ఫ్రెడెరిక్ 'కసి' లో అసూయ ఉందనుకుంటాను ఆ వ్రాస్తున్న ఉత్తరం, భార్యకి అనడం బదులు, తల్లికి అని ఉంటె కాప్టెన్ జీటరిన్‌కి ఆ ప్రమాదం తప్పేదీ అంటే, అవునని మానసిక శాస్త్రంలో త్రిమూర్తులు ఫ్రాయిడ్, యూంగ్, అడ్లర్— తల లూచేవారు కారంటారా? ప్రష్యా రాజుగారికి బావగారంటే గిట్టదు. రాజుగారు మంచాన బడ్డాడు. చివరి ఘడియల్లో, మతాచార్యులుగారు ధైర్యం చెబుతూ "మీ శత్రువులందర్నీ క్షమించితేగాని, స్వర్గానికెళ్లే అవకాశం లేదు" అన్నాడుట రాజుగారు వెంటనే భార్యను కేకేసి, "నీ ముద్దుల సోదరుణ్ణి క్షమించానని వ్రాయి. నే చనిపోయినంతర్వాత ఆ ఉత్తరం పోస్టు చెయ్యి" అని చివరి సందేశం వినిపించి యదార్థ జీవితంలో కసిత్వానికి ఒక ఉదాహరణ సమకూర్చిన ఆ రాజుగారు స్వర్గానికే అరుదెంచాడని ఆసిద్దాం

వీటినిబట్టి కసిత్వంలో ద్వేషం ప్రధాన అంశం అనుకోకూడదు. ఇంద్రియాల ద్వారా, ఆదర్శాలనీ, పారమార్థిక విలువలనీ తృణీకరించిన ప్రపంచంపై రేగి ప్రసారమైన కోపం, ఊహలో తిరుగాడి, ఒక కొత్త ఆవేశంతో కళానుగుణమైన యోగ్యతని సంపాదించుకున్నప్పుడే—అది కసిత్వం అనిపించుకుంటుంది.

ఒక క్రొత్త బరువుతో, ఒక క్రొత్త యానతో
ఒకడనే పడిపోదును,
శూన్యమున
ఒకడనే కృశియింతును !

అని కృష్ణశాస్త్రి. ఆ క్రొత్త బరువు, క్రొత్త యాన, కసిత్వానికి కావల్సిన సామగ్రి. కసిత్వంలో స్థూలంగా రెండురకా లుంటు ఉన్నాయి. ఒకదాన్ని 'పై కసిత్వం' అందాం—అంటె, బాహ్య ప్రపంచం పై, పైకి వెళ్ళగక్కే కసిత్వం.

ఓవ్యథానిష్టులార !
ఓ కథావశిష్టులార !
పతితులార !
భ్రష్టులార !
బాధాసర్ప దష్టులార !
ఏడవకం డేడవకండి !

అన్న గేయం 'పై కసిత్వా'నికి ఉదాహరణ.

అమెరికన్ కవి వాల్ట్ విట్మన్ గేయాలలోనూ, డి. హెచ్. లారెన్స్ రచనల్లోనూ, యీ పై కసిత్వం ఛాయలు బోలెడు దొరుకతాయి. గద్య రచయితలలో కార్లైల్ ని కసిత్వం ఉద్యమ వ్యవస్థాపకుడుగా ఎంచవొచ్చు. ఈ ధోరణి లోతుపాతులూ, పాటుపోట్లూ తీవ్రంగా శోధించిన మరొక రచయిత జేమ్స్ జాయిస్ ఒక్క వాక్యంలో కసిత్వం సారాన్ని ఇముడ్చగలిగినవా రెందర్ ఉన్నారు. కొన్నింటిని ఉదహరిస్తారు. 'న్యూయార్క్ పట్నం, స్తనాలులేని స్త్రీలాగుంది'(ఎజ్ రాపౌండ్) 'ఆరబెట్టిన చొక్కాలు శిలపై ఏనులా గున్నాయి' (జాయిస్) 'వెలిగించని సగం సిగరెట్లు వెనక విలబడ్డారు విరుద్యోగులు' (ఆడెన్) "రష్యాలో ప్రతివాడూ నాయకుడే. ప్రతివాడి వెనకా బోలెడు మంది బలగం. నే నెక్కడికి వెళ్లినా, నా వెనక జనం. రష్యా విడిచి వొచ్చే వరకూ వెంటాడుతూనే ఉన్నారు." (కాఫ్మన్) "యాభై ఏళ్ల క్రితం మనుష్యులు భాగ్యవంతులూ లేక బీదలూ—ఈనాడు దేశాలు." (లయనెల్ ఫీల్డెన్)

నాటకం జరుగుతుంటే, ఏడ్పుతో అంతరాయం కలిగిస్తున్న పిల్లని ఉద్దేశించి నటుడు కెంబిల్ రంగంపై కొచ్చి ఇల్లా అన్నాడు "ఈనాటకం నిలిపివెయ్యకపోతే, పిల్ల ఏడ్పు సాఫీగా కొనసాగదు."

ఇంక రెండో రకంది 'లోకసిత్వం'—అంటే తనపై తాను చూపే లోలోన కసిత్వం. ఈ పోకడ ఎక్కువగా భావకవులలో కనిపిస్తుంది సాత్వికుడు, శాంతిప్రియుడు, నెమ్మదైనవాడు అనుకునే వర్డ్స్వర్త్ కవి కూడా ఈ లోకసిత్వం ఆవశ్యకతని ప్రశంసించాడు

తనలో దూరి తన్ను తాను దూషించుట
తపస్సు దిగవిడిచిన కసిని
పండుగ విందారగించుట కాదా !

అని తన్ను తాను చులకన చేసుకుంటేకాని, ప్రకృతి వర్ణనకి పూనుకోలేక పొయ్యాడు. భావకవుల కసి, వ్యక్తిగతమైంది. ఆ తపన, ఆ మనస్తత్వం ఉన్న వారికిగాని దాని మెళుకువలు పూర్తిగా అవగాహన కావు అసలు సమాజం తమని అర్థం చేసుకోగల స్థితికి రాలేదనే వారి బాధ—దాన్నుంచి జనించిన లోకసిత్వమూను. తెనుగు కవితలో ఒకటి రెండు ఉదాహరణ లిచ్చినంత మాత్రాన, వీరిలోనే కసిత్వం ఉందనీ, ఇం కెవ్వరిలోనూ లేదనీ నే ననుకున్నానని అనుకోవద్దని మనవి. మేం ఇంకా చాలామంది ఉన్నాం ఈ లోకసిత్వం వ్రాసినవాళ్లం—అంటూ నామీద విరుచుకుపడి పై కసిత్వం ప్రకర్షకి పూనుకోకండని కోరుతున్నాను. నే నిచ్చే ఉదహరణలలో కవి అందంగా కోపగించుకుంటాడు. తన్ను తాను ముద్దుగా తిట్టుకుంటాడు—ఎంత ముద్దుగా అంటే, అది చదివాక, మనందరం అంత కసిగా, మనల్ని మనం తిట్టుకోడం

ఒక ఫాషన్ కింద తయారుచేసేటంత ముద్దుగా నన్నమాట ప్రత్యేక వ్యక్తిత్వాన్ని విడదీసి, గాలిలో వూది, విశ్వంలో కలుపుతాడు అందరి కవిత్వానికీ అది అది చిహ్నంగా రూపొందింది, మానవత్వాన్ని బుజువు చేయుగల హక్కుని పొందుతుంది సమాజం అతన్ని బహిష్కరించదు అతనే సమాజాన్ని బహిష్కరిస్తాడు కోయిలనీ, చందమామనీ విడిచేసి 'వేగుల' చిమ్మట చెలిమి కోరుతున్నాడు, శోకకవిత్వంతో

'మొక్కన కొలది గాలితో ద్రొక్కుచున్న
యీ కఠినలోక మెల్ల బహిష్కృతమ్ము,
రండు, చిమ్మటలార ! ఈ రాత్రివేళ
నావారెవరు కారూ లేరె నాకు సఖులు.'

వీరి శోకకవిత్వం [illegible]

ఎవరో వెలె, ఈ నిశీధి
వెగసి నీడవోలె నిలిచి
పిలుతు రెవరో, మూగకనులు
మోయులేని చూపులతో
ఎవరో హాహా !

ఆ వొచ్చిన వ్యక్తి వూరికే చూడడం, పిలవడం కాకుండా, వారికొంత చెప్పి వెళ్తుంటాడు.

ఎవరో నా హృదయనాళ
మేలా తునియలుగా, నా
నిర్జనపు జీవితమ్ము
నీట వదలుదురా !"
ఎవరో హాహా !
ఇపుడా నను పలుకరింతురు ?

ఆ వొచ్చినవాడు ఎవరు ? టెలిగ్రాం తెచ్చిన పోస్టు బంట్రోతా ? ఇన్‌కమ్‌టాక్స్ చెల్లించాలన్న నోటీసా ? హత్యచేసి వొచ్చి పట్టుబడకుండా దాక్కోవడం కోసరమా ? ఇట్లాంటి ప్రశ్నలు వెయ్యకూడదు ఈ కృష్ణశాస్త్రి గేయంలో, కవి సమాజంలో వొక వ్యక్తిగా లేడు అతడొక అనుభూతై, వొక తపనగా, చింతనగా, అదృశ్యంగా విశ్వమంతటా వ్యాపించే భావ తరంగం— దాని గట్టున కవిత్వం ఒదొక తపస్సు తపోభంగం చేస్తే, వెనక ఋషి శపించి నట్లే, కవిత్వంతో శపించి, భూస్థాపితం చేసేస్తాడు ఇందలి కవిత్వం వొక చలిమంట ఈనాడు 'ఏంగ్రీయంగ్'మెన్' గా పరిగణింపబడుతున్న యువక రచయితలు ఈ మంటకి ఫర్లాంగు దూరంలో కూర్చుని చలి కాచు కోవాలిసిందే

గద్య రచయితలలో కవిత్వానికి అగ్రతాంబూలం ఆయన చుట్ట కాలుస్తాడు తాంబూలం వేసుగోడు—జె బి ప్రీస్ట్లీ కివ్వాలనిపిస్తుంది

ప్రజాస్వామ్యంలో అవతరించిన, ప్రచార సాధనాల ఫలితంగా ప్రబలిన గుంపు సంస్కృతిని దుమ్మెత్తి పొయ్యడంలో ఆయనతో తులతూగగల రచయిత మరొకరు కనిపించలేదు 'ఏడ్‌మాస్' '**Admass**'—అన్న పదాన్ని సృష్టించి, ఎడ్వర్‌టైజ్‌మెంట్ల ద్వారా చెలామణి అవుతున్న కళల విలువల్ని తిట్టడంలో చాలా గట్టివాడు ఉపన్యాసా లిచ్చేవారిని గూర్చి ఆయన వ్రాసిన వ్యాసంలో అద్భుతమైన తొస్పై కవిత్వాల సమ్మేళనం ఉంది కొన్ని భాగాలు ఉదహరిస్తాను.

"ఉపన్యాసం వినడానికి వెళ్లడం తెలివితక్కువ; అంతకి మించిన తెలివి తక్కువతనం, ఉపన్యాసం ఇవ్వడం ఉపన్యసించడంలో డబ్బు లేదు, మజా లేదు, అందరికీ తెలుసు సినిమా తారలని వ్యాసాలు వ్రాయవల్సిందిగాకోరే యీ వెర్రి సమాజం, ఉపన్యసించమనకుండా విడిచిపెడుతుందా రచయితల్ని?

నేను ఉపన్యసించేటప్పుడు ఎంతటి ఘోరమైన అవతారం ఎత్తుతానో నాకు తెలుసు. ఉపన్యసించడానికి వెళ్లినప్పుడు, నేనున్న ఊరుని, హాలుని అక్కడ సిద్ధమైన ప్రేక్షక జనాన్ని, నన్ను అసహ్యించుకుని తిట్టుకుంటాను. అంభీరోపన్యాసకుని అవలక్షణాలన్నీ నాలో ఉన్నాయి. సిగ్గుపడతాను గర్వం కనబరుస్తాను. దగ్గుతాను, నసుగుతాను సణుగుతాను, గొణుగుతాను, తొట్రుపడతాను, అరుస్తాను, తుమ్ముతాను, చమటలు కారుస్తాను, వెకిలి మంద హాసం చేస్తాను ఉపన్యసించినప్పుడల్లా వొక వొందమంది పాఠకులను పోగొట్టుకున్నానేమొ !

నాముందు కూర్చున్న ప్రేక్షకుల వెర్రిమొహాలు తిలకించండి చలనం లేదు, చైతన్యం లేదు—చురుకుదనం లేదు—ఆ మొద్దు మొహాలేసుగుని సాయంత్రం ఏంచెయ్యాలో తెలియక, నేనో వెర్రివాడిగా ప్రదర్శన సల్పుతుంటె, చూసి వినోదిద్దామనా! అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి కలిసి కన్న సంతానం వీళ్లు. . . . మీకు నేనంటే ద్వేషం కదూ! సరే కానివ్వండి— మొత్తంగా మీరంటే నాకూ ద్వేషమే . ఏం చెయ్యను. వీళ్లకి నేనంటే గురి లేకపోతే, ఉపన్యసించలేను గురి వుంటే, ఉపన్యసించి, హింసించను. ఇవన్నీ తెలిసుండి, ఎవళ్లో ఆహ్వానించగానే, ఎందుకా ఎగడ్డం ! అంగీకరించడం మనిషికి చేతనవును, కాదనడం దైవానికే సాధ్యం."

విచారంలో కన్నీ రేరుగుదుం; అమిత సంతోషంలో కన్నీ రెరుగుదుం— ఆ కన్నీటిలో తృప్తిలేదు కవికి. రాయప్రోలు గేయం చూడండి

పడకటిలు జూచి యేడ్చు జవ్వని యొకర్తు,
చనిన దొన జూచి యేడ్చు జనని యొకర్తు
తన సొగసు జూచి యేడ్చు సుందరి యొకర్తు,
ఏడుపు ప్రియమ్ముగా వచియింపరేమొ !

ఏడుపు ప్రియంగా వచించాలంటే, కృష్ణశాస్త్రి గేయంలో వలె శోకకవిత్వానికి పూనుకోవాలి.

రేయి కడుపున చీకటిచాయ వోలె,
తమను కెడద దివాంధగీతము విధాన,
ఘూకరావాన వలవంతరేక దీతి,
నా విషాదమ్ములో దాగినాడ నేనె !

దివాంధగీతం—అంటే 'శోకకవిత్వం' కాక మరేమిటి ? కోపం కురి పించిన కన్నీటిని ప్రియంగా పదిమందీ స్వీకరించడమూ జరిగింది, కన్నీరు కార్చగల సంస్కృతిని సృష్టించడమూ జరిగింది యీ గేయంలో

ఈ కవిత్వం పుట్టుపూర్వోత్తరాలని చాలామంది మేధావులు పరిశీలించారు ప్రపంచంలో అక్కడక్కడ ఉండిపోయిన ప్రాచీన ఆనాటి సమాజాలని, ఫ్రేజర్, మార్గరెట్‌మీడ్, మలినోవిస్కీ మొదలైన శాస్త్రజ్ఞులు పరిశీలించి వాటిలో ఆధునిక సమాజాల సంస్కృతికి పనికివొచ్చె అంశలను కొన్నిటిని బైట పెట్టారు ఆ ఫలితాలలో కవిత్వం వొకటి ఆదిమజాతులకి, శరీర అవయవాలను, సహజ శక్తులను, పూర్తిగా వినియోగించుకునే అవకాశాలుండేవి ఒకప్రక్క ప్రకృతి విజృంభణకి తట్టుకోడం, మరొకప్రక్క, ఇరుగు పొరుగు శత్రువులు జరిపే దాడులకు తట్టుకోడం, జీవనోపాధికి వేట ముఖ్యం వేట, యుద్ధం—వీటిల్లో నిత్యమూ నిమగ్ను లవడంవల్ల, వారి జీవితాలలో, ఒక శక్తి, నిండుదనము, 'మజా' ఉండేవి నాగరీక సమాజాలలో వ్యక్తుల జీవితంలో ఇవి లోపించాయి విజ్ఞానశాస్త్రం సమకూర్చిన యంత్ర పరికరాలవల్ల నిత్యకర్మ సులువైంది భార్యా పిల్లల గంద్రగోళం నుండి, ఆఫీసుకే పారిపోవాల్సి వస్తుంది. అసలు పెళ్లాంతో తగవులాడేందుకు కావాల్సిన వోపికే ఉండదు.

నేటి సంఘంలో ఈ నిగూఢమైన శక్తులు బైటపడే మార్గాలేవి ? ఫుట్‌బాల్ మాచ్ చూడాలి, కుస్తీ ప్రదర్శనలు చూడాలి. లేదా, టార్జాన్ చలన చిత్రాలు చూడాలి. ఆధునికుడు గుంపు సంస్కృతిలో పడి కొట్టుక,

పోయున్నాడు. నిలబడి ఒక వ్యక్తిగా, తన 'మజా' ప్రదర్శించి, తన ఉనికిని ఇతరులకు తెలియజేసే అవకాశం లేక—కసిత్వంతో తృప్తిపడాల్సి వాస్తుం దేమో! ఈనాడు, రాజకీయవేత్తలకి, సినిమా తారలకి కొందరు ఆట గాండ్రకీ తప్ప, ఇతరులకి 'మజా' జీవితాన్ని చవిచూసే పరిస్థితులు లేవని, అట్లాంటి పరిస్థితులని కల్పించడం, ప్రభుత్వాల కర్తవ్యమనీ, బెర్ట్రాండ్ రసెల్ పదేపదే చెప్తున్నాడు.

అమెరికా ఉత్తరాన ఒకాయన, బ్యాంక్ నోట్లు సంపాదించేసి, తీర్చుని ఎటుపోవాలో నిర్ణయించలేక, ఆ నోట్లకట్టల్ని చితిపై పేర్చి, నిప్పంటించి అందులో పడి హతమైనట్టు పత్రికలో చూశాను. ఉత్తరం వ్రాశాడట— 'మజాగా' పోవాలని ఇల్లా చేస్తున్నాను అని. సత్యం, శివం, సౌందర్యం— నిత్య జీవితంలో ఋజువు చేసుకోవాలనే వ్యక్తి తంటాలు పడతాడు. ఆ తంటాలు పడటం, కళా జగత్తులో కసిత్వంగా పరిణమించొచ్చు. పెడ బొబ్బలు మలో కన్ను పెట్టగూడదూ? తలనొప్పిగా ఉన్నప్పుడు, మెదడుపై ఉప్పు పైకి లాగేసి, 'ఉప్' మని లోపలున్న దుమ్ము దుల్పి దులిపేసి, మళ్ళా ఉప్పుని యథావిధిగా బిగించే ఏర్పాటు ఎందు కుండకూడదు? కాళ్ళొటివాడు నా అంతటి మంచివా డయ్యేవరకూ, నేను కాస్త పొడ్డైతేనే నమంగా ఎందు కుండకూడదూ? చచ్చిం తర్వాత స్వర్గం కంటె బ్రతికి ఉండగా నా ఇల్లు ఎందుకు స్వర్గం చేసుకోకూడదూ? ఇట్లాంటి ప్రశ్నలు ఎందు కడగరు యీ మనుషులు? భిక్షువుల్లార, పతితుల్లార, ఇతి తిడుతుంటె, అది 'తిట్టు' అనేనా తెలుసుకోరేం యీ మనుషులు? నే కోరే సౌందర్యం, శీలం, కాంతి, ఆనందం, వీళ్ళంతా ఎందుకు కోరరూ? "ఒక మూర్ఖుడు చెప్పిన కథ—యీ జీవితం" అని షేక్స్‌పియర్ వ్రాశాగా ఉన్నాడు. ఈ మనుషులంతా మూర్ఖులు, పతితులు, కుంటలు, పశువులు, పేదలు, యంత్రబొమ్మలు, వస్మరింతిగాళ్ళు—చావండి అందరూ —అనే బుద్ధేస్తుంది. ఊహలో ఈ మనుషుల వెనక, పిడుగా పాగి ఉండిఉండి ముందుకి ఒక్క తోపు తోసి, క్షణంలో ఉప్పొంగి ముంచెత్తేసి, మానవ మూర్ఖత్వపు శిఖరాని కేసి కొట్టి పడేసి, చప్పబడి, స్థిమితపడిన కళా కౌటిల్యాన్ని, సముద్రం కాంతి గుహలలో ప్రేవ్లాడదీసే శక్తి, కసిత్వానికుంది. కాబట్టి ఈ కసిత్వాన్ని బైటపెట్టే మార్గాలాలోచించాలి. 'చావలేదు ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్ర, హృదయములు చీల్చి చదువుడో సదయులారా' అని ఇది మొరెట్టుగున్నాడంటే ఇది గుప్తంగా, లోలోన దాగి ఉందనీ, అది ఒక అవకాశం లాంటిది చేస్తేగాని బైట పడదనీ తెలుస్తోంది ఇప్పు డట్లాంటి అవకాశం పెకింగ్ ప్రభుత్వం, భారతజాతి హృదయంపై చేసింది హృద, యాన్ని చిల్చుగుని కసిత్వం అనే బైటపడుతోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ ఉగాదితో ప్రారంభించి, ప్రతి సంవత్సరాదికీ, కసిత్వానికి అనువైన సామగ్రి కాలిటా ఒకటి తయారుచేసుకోవడం కర్తవ్యం. కొందరు కవులు ఇదివరలో కొన్ని చిట్టాలు తయారుచేసే ఉంటారు.

ఊరవతల నీ రింకీన
పొరువు ప్రక్క! చెట్టునీడ—
గోనెలతో కుండలతో,
ఎటుచూస్తే అటు చీకట్లే
అటు దుఃఖం, పటు నిరాశ—
చెరపాలలు, ఉరికొయ్యలు,
కాలువలో ఆత్మహత్య!
దగాపడిన తమ్ములార!
మీ బాధలు నే నెరుగుదును . . .

అదొక చిట్టా ఇట్లా నలుగురుతోనూ పంచుకోవడంతో ఆ బాధలన్నీ తీరిపోతాయి

కసిత్వం ఒక ఆవేశం మానసిక స్థితి ఎప్పుడు ఎందుకు విజృంభిస్తుందో చెప్పలేం అదొచ్చినప్పుడు—మనస్సులో వికారాలు బైలుదేరుతాయి. తల క్రిందికి, కాళ్ళు పైకి పెట్టి నిలబడ బుద్ధేస్తుంది జుట్టు పీక్కోవా లనిపిస్తుంది, గుండె బాదుకోవా లనుంటుంది ఆ క్షణంలో ఎదురుపడిన వాడిని హత్యచెయ్య బుద్ధేస్తుంది వ్రాసిన గ్రంథా లన్నింటినీ తగలబెట్టి, ఆ మంటలో హతమవాలనుంటుంది గునపంతో ఇంటి గోడ పునాదులు తవ్వా లనుంటుంది డిటెక్టివ్ నవలల రచనకీ, చదవడానికీ అంతటి ప్రాబల్యం ఎల్లా వొచ్చిందో అర్థమయ్యే తీక్షణ ఘడియ లవి ఆవేశంలో కసిత్వ మొస్తుంది.

ప్రపంచ భూగోళ పటాన్ని చించుతాను చించి నీటి పడవ కట్టి ఉప్పునీటిలో ముంచుతాను తడిసి, చినిగి, విరిగిన పడవ కళేబరాన్ని ముళ్ళ పొదతో చేర్చి కిరీటంగా ధరిస్తాను.

నేనొక పిచ్చాసుపత్రిని
అన్యులకి ప్రవేశంలేదు—
ప్రవేశం కోసం దైవం అప్లికేషన్ పెడితే
ఆలోచిస్తాను వీలునుబట్టి
శివుడు, పార్వతీ క్యూలో నిలబడాల్సిందే

దీన్నిబట్టి నేను ఒక ధీరోదాత్త నాయకు ణ్ణనుకోకండి—ప్రపంచంలో అరిష్టాలని నాశనం చెయ్యడానికి అవతరించిన నియంతననుకోకండి— అంటూ, దెబ్బలాడుతూ, పొడుస్తూ, తుపాకులు ప్రేలుస్తూ తిరుగాడే భయంకర మూర్తి ననుకోకండేం నిజానికి నా అంత మంచివాడూ, జాలిగుండె కల వాడూ, దయార్ద్ర హృదయుడూ, ప్రేమమూర్తీ, మరొక డుండడు. తేలుని, నల్లిని, దోమనీ, ఈగనీ—వీటిల్లో దేన్నీ చంపలేను ఇతరులు చంపుతుంటే చూడలేను చంపిన వృత్తాంతం వినలేను అట్లా చంపినవారిని కోప్పడానికి సంకోచిస్తాను ఏమో, వా రెందుకు యీ విధ్వంసక యజ్ఞం తల పెట్టారో! మధ్య నే నెవణ్ణి—అనుకుని మూలగా వెళ్ళి కూర్చుని కసిత్వం అల్లడంతో, ఆ కోపం తగ్గి, ఆవేశం గట్టుకి జారిన కెరటమై, ఎండి, చార కూడా విడవక మాయమయ్యే యత్నంతో అంతమొందుతాను. కావున, చొక్కా జేబులో చిక్కుకున్న చీపురుముల్లు దగ్గరనుంచి చైనా ప్రభుత్వం చేసిన దారుణం వరకూ—మధ్య కసిత్వం ద్వారా రూపుమాపగల దురంతాల జాబితాలు కళలో అవతరింప చెయ్యాలని ఈ ఉగాదినాడు ప్రమాణం చేసుకోవాలి.

కృత్తశిరోధి

శ్రీ టి. వి. యం. అయ్యవారు

ఈ ప్రాచీన వనాంతరాధ్వములలో
నేకాకివై — పంచధా
రా ప్రోచ్చండ హయాధిరోహియయి - ఘో
ర స్ఫార ఖడ్గాభి రా
మ ప్రౌఢోజ్జ్వల పాణివై-యెవం డహో!
మా ప్రక్కకే వచ్చె నా
దీ ప్రాస్యంబును చూడ - మా యెడం దలు
ద్విగ్నంబు లయ్యెం గడున్.

శ్రీ విద్యానగరాధిరాజ్య పదవీ
సింహాసన క్షేమకృత్
సౌవర్ణ త్సరుమండలాగ్రు లమృతాం
ధశ్చారు కన్యాస్తుత
ద్యావా పృథ్వ్యవ కాశపేశల యశో
ధాముల్ - మహాత్యాగు లా
హా! విచ్చేసిరె? రామరాయ వసుధా
ధ్యక్షుల్ - తురాషాణ్ణిభుల్ -
విజయనగర రాజ్య విద్విష ద్వాహినీ
ప్రాణ పవన భుజగ పరివృఢుండు!
దైన్యతమము వెల్లు గొండవింప ముఖాన
వేడి సూర్యు బేల విడుతు రిపుడు?

చీకటి పొంగు లెత్తిన వి
శీధిని— తెల్లని వెండ్రుకల్ — హిమా
స్రీ కిరణాచ్ఛ దీప్తులవ
నీ స్థలి నింపగ— రోష దైన్యముల్
రేకులు రేకులై విరియ
దృగ్వలయమ్ముల— నిల్చియుండె— హా
లా కులితాభి లాషితుం డొ
కప్పడు—నేసవమాన మూర్తియై.

ఒకలిప్త యవన సైనికుని చందమ్మున
　　విహ్వలింతు నెనంద ప్రీలి చనఁగ
ఒక క్షణ మ్మాహవోద్యోగదోహల పురాం
　　ధ భటుండ నౌదు ధైర్యమ్ము మెఱయ
ఒక నిమిషమ్ము-కావ్యకళాబ్ధి వసు చరి
　　త్ర ప్రణేతనయి లోఁ బ్రస్తుతింతు-
ఒక ముహూర్తమ్ము తద్వికృత మతోన్మాద
　　మును సైపకుందు నాధునికుఁడ నయి-

వంద లేండ్లు మీఁదఁ బడిన యీ వృక్షాల
నసుమ మలయు నితని పొడవు నేఁడు
నా యెడంద గతమునకు వర్తమానమ్ము
నకును ప్రబల ఘర్షణమ్ము రేపె -

ఏమీ! యీ ధరణీధవుం డితఁడు పా
　　లింపన్ మహిన్ - స్వాదు మా
ధ్వీ మృద్వీక రస ప్రపూరములతో
　　వియ్యాల గైకొన్న వా
ణీ మాధుర్యము మా ప్రబంధకవులం
　　దింపం బ్రజల్ సుప్తి నీ
భూమిన్ సర్వము విస్మరించిరకొ! క
　　ర్పూణ్యంబు లేపాటివో!

సమదాటోపముతోడ శాత్రవచమూ
　　సందోహమల్లాడ-జ
న్యములం దీతఁడు రేగి విచ్చలఁ బడిన్
　　నైజ ప్రతాపాగ్ని ధూ
మములో సైనికు లూళ్ల కొల్లఁగొని కా
　　మాంధుల్ పరస్త్రీల దు
ర్గములై పట్టగఁ జూచి మెచ్చెనఁట కా
　　దా! ధర్మ మేటం బడన్ —

విద్యారణ్య తపో వివర్ధిత మహా
　　ర్థ్వి వైభవం బెల్ల దు
ష్పద్యాలంబి యితండు రాచఱికమున్
　　బాటింప పెంపేదెనే!
హృద్యంబైన కళావిశేషములు పె
　　క్కే- దిక్కు-లేకే-కృథా
మాద్య ద్యవ్వన మండ లాగ్రహతులం
　　బాడయ్యెనే? ముక్కలై-

ఈ బాహా పరిఘా విమర్దిత రిపుం
డిల్లీ మహా వేశ ర
త్నో బద్ధాత్ముండు కాక ధర్మములు కా
క్కుల్ చేయుకున్నన్ ధరి
త్రీ బాలాముఖ పారిజాత ఘుసృణ
శ్రీ రేఖఁ జెంపొందు గా
దే బాధంబుగ నీ పురంబు—జనతా
దృక్ పర్వ సంపాదియై—

ఒక మాటంబడి సాంపరాయమున కు
ద్యోగించుటల్—ధర్మచిం
తకుఁ దాపీయక—భోగలిప్స పరవి
త్త స్త్రీ జనాకర్షణో
త్సుకులై పేర్పుట లాయుగాల ధరణీ
శుల్ వాసిగా నెంచి రా
వికటోత్సాహంబను వెఱ్ఱి నీకు తలఁ ద్రి
ప్పెన్ ఏని కత్యంతమున్—

అని చింతించెడి వేళ నూరక తదీ
యాజ్ఞాగతిన్-శోణి తో
ల్బణ ధారాఝరు లొడ్డి-ప్రాణకుసుమ
స్రగ్భారముల్-నేలరా
ల్చిన స్వేచ్ఛా రహితుల్-భటుల్ పలువు రీ
ళ్లే యంచు-లోలావనీ
జనికాయచ్ఛద మర్మరోక్తుల పిశా
చ శ్రేణులై-కన్పడన్.

కాలపురుషుండు కౌరుష్క ఖడ్గమూర్తిఁ
దాల్చి ఖండింప రామభూధవుని—తత్క
బంధ మొకఁడె ప్రేలాడె బీభత్సముగ-ది
వాంధ రోదన ధ్వనుల రోదోఽంతరమున—

లేదశ్వంబు-చలత్ కృపాణ వనవ
ల్లీ ధాళధళ్యంబునున్
లే దేమాత్రము కానరాదు హిమభూ
భృత్తుంగవా నన్మహో

శ్రైథమ్మున్-సకలమ్ము చిత్రమయి వే
ధించెన్ మనోవీథి త
త్రా: దృఙ్మార్గ మొకండె కన్పడి వమ
ద్వహ్నిస్ఫులింగాత్మమై
హిమధారాహతి నేమ్ము వర్ణరవముల్-
స్వేచ్ఛన్ నిశావేళ ని
త్యమరణ్యమ్ములనాడు నా కొరవి ద
య్యాల్ పెట్టు కేకాధ్వనుల్-

క్రమవృత్తిన్ గగనంబు వంకఁ గని హే
రాళంబుగా భీత భీ-
తములై కూయుడు జంబుకధ్వనులు బ్ర
ద్దల్ చేసెడిన్ వీనులన్.

(హంపిలో వచ్చిన ఒక స్వప్నము ననుసరించి)



హరిహరులు

సీ. ఎనదురఃస్థలమునఁ బసనైన గళమున
విలసితలీల శ్రీ నిలిపినారు
చరణంబు పట్టున జడలలో చుట్టున
ననువొందగా గంగ నునిచినారు
భవ్యగుణంబున దివ్యదేహంబున
నొఱపు మీఱఁగ ఖ్యాతి మెఱసినారు
తిరముగా మూఁపునఁ గర మొప్పురూపున
పొలుపొందగా ధాత్రిఁ బూనినారు

గీ. తెల్లగల యిండ్ల నిలిచి వర్తిల్లినారు
ఇరువు రిరువుర భార్యల నేలినారు
పెక్కు మొగముల కొడుకుల బడసినారు
హరిహరులు వీరు సర్వలోకాధిపతులు.

— ముమ్మయ విష్ణుకథానిధానము.

భారతప్రభుత్వ ఆర్థిక విధానములు

'పరిశీలక్'

1962 అక్టోబరు-నవంబరులో హిమాలయ సరిహద్దు భాగాలనుగురించి కమ్యూనిస్టు చైనా భారతదేశంమీద సాయుధదండయాత్రను సాగించడంతో ఆర్థికంగా భారతదేశ చారిత్రక పరిమాణంలో కొత్తఘట్టం ఆరంభమైంది. అంతవరకు దేశంలోవున్న పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, బడుగుతనాన్ని తొలగించడానికి పెట్టుకున్న లక్ష్యాలు, పంచవర్ష ప్రణాళికల రూపంలో వేసుకున్న పథకాలు, కొత్త దృక్పథంతో పరిశీలించవలసిన అవసరం ఏర్పడింది. సరిహద్దు పోరాటంలో సంభవించిన అపజయాలవల్ల సైనికంగా దేశం అవసరమైనంత పటిష్టంగా లేదని ధృవపడడంతో, దేశరక్షణావసరాలకు అత్యధిక ప్రాధాన్య మివ్వడము తప్పనిసరి అయింది. ఒకవైపున ప్రజలు అనుభవించే దారుణమైన పేదరికం, మరొకవైపున కమ్యూనిస్టు చైనా నిర్దాక్షిణ్య దురాక్రమణ ప్రమాదం అనేవానిని ఒకేదఫా భారతదేశం ఎదుర్కోనవలసి వచ్చింది. అందువల్లనే అభివృద్ధితోపాటు దేశరక్షణకు ఆయత్తం కావాలనేది ఆర్థిక రంగంలో కొత్త నినాదమైనది దీని అర్థం ఏమంటే తృతీయ పంచవర్ష ప్రణాళికలోని ప్రధాన ప్రాతిపదికలు, కేటాయింపులు, పథకాలలో మార్పు వుండదు. అయితే సైనిక అవసరాల దృష్ట్యా కీలకమైన కొన్ని పథకాలకు తొలిప్రాధాన్య మివ్వడం అంతగా అత్యవసరంకాని పథకాలను ప్రస్తుతానికి విరమించడం జరుగుతుంది. అంటే ఆయుధోత్పత్తితోపాటు ఇరిగేషన్, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, నిత్యజీవితావసర వస్తువులతోపాటు మందుగుండు ఉత్పత్తికూడా సాగుతుంది మొత్తంమీద చెప్పుకోవాలంటే, కమ్యూనిస్టు చైనా తెచ్చిపెట్టిన యుద్ధంవల్ల భారత ఆర్థిక వ్యవస్థ ఇకనుంచి తప్పనిసరిగా ఒకేరకమైన నిర్ణీత మార్గంలో అంటే యుద్ధావసరాలు తీర్చడమనే ప్రధానలక్ష్యంతో పునర్నిర్మాణం కావలసి వుంటుంది. శత్రువుతో యుద్ధ పరిస్థితి అనేది తొలగిపోయినప్పటికి, భవిష్యత్తుకోసం ఆయత్తం కావడం, నిరంతర జాగరూకత అనేవి తప్పనిసరి కాగలవు.

అయినప్పుడు, యుద్ధావసరాలకు ప్రజానీకం ఎలా సమాయత్తం కావాలి ? ఎలాంటి మూల్యాన్ని చెల్లించాలనేది ప్రధానమైన పరిశీలనాంశం కాగలదు 1940లో జాన్ మేనార్డ్ కీన్స్ అనే ప్రముఖ బ్రిటిష్ ఆర్థికవేత్త ఇందుకు సంబంధించిన కరపత్రం ఒకటి ప్రకటించాడు. అందులో ఆయన అన్నదేమంటే "శాంతి సమయంలో వాడకందారులు చేసే ఖర్చు అనేది వారు చేసే పనిమీద ఆధారపడి వుంటుంది. కాని యుద్ధకాలంలో ఈ ఖర్చు నిర్ణీతమైనదిగా, పరిమితిలో వుంటుంది. మనం కష్టపడి పనిచేస్తే, శత్రువుతో గట్టిగా పోరాడగలము. అందుకుగాను వాడకాలను మాత్రం తగ్గించుకుతీరాలి" దీని అర్థం ఏమంటే యుద్ధకాలంలో ప్రజలు కష్టించి పనిచేసినా, సంపాదన హెచ్చినా, దేశరక్షణవ్యయం పెరిగిందికనుక తమ స్వంత వ్యయాన్ని తగ్గించుకు తీరాలి. పెరిగిన రాబడిని, ప్రభుత్వానికి అప్పుగా ఇచ్చి, జాతీయ రక్షణకు అవసరమైన పథకాల అమలుకు పెట్టుబడిని సమకూర్చాలి. ఇలా ఈ సొమ్మును ప్రభుత్వానికి చేర్చకుండా, ప్రజలు తమవద్దనే వుంచుకొని, వాడకానికి అంటే సరుకులు కొనడానికి ఆరంభిస్తే, పరిమితంగా అందుబాటులో వున్న వాడకంవస్తువులకు గిరాకీ హెచ్చి, ధరలు పెరిగిపోగలవు దీనివల్ల సంఘంలోని పేదవర్గాలు మరింతగా కష్టనష్టాలు అనుభవించవలసి వస్తుంది. తద్వారా సాంఘికమైన అసంతృప్తి, అలజడి ఆరంభమవుతుంది.

అందువల్లనే శాంతి సమయంలోను, యుద్ధకాలంలోను సర్వత్రా అధికోత్పత్తి అనేది అనేక సమస్యలకు పరిష్కార మార్గంగా వుంది. అందుబాటులోవున్న నిధులను, యంత్రసామగ్రులను, జనబలాన్ని వినియోగించి అధికోత్పత్తి సాధించనప్పుడు, ప్రజల కష్టాలు పెరిగిపోగలవు. ఈ సందర్భంలోనే మరొక అంశం గమనించాలి : శత్రువును ఎదుర్కోనడానికి తగ్గట్టుగా సాయుధ బలాల సంఖ్యను పెంచుతున్నారు కనుక, సాయుధ బలాల అవసరాలన్నీ తీర్చడమనేదికూడా ఈ అధికోత్పత్తిలో ప్రధాన లక్ష్యంగా వుంటుంది. అందువల్ల అధికోత్పత్తి ఫలితాలు ప్రజలకు వెంటనే అందుబాటుకావు. అందువల్లనే యుద్ధకాలంలో అదనపు సంపాదనను ప్రభుత్వానికి అప్పుగా ఇవ్వడం, నిత్యజీవితావసర వస్తువుల వాడకాన్ని తగ్గించుకొని, అందుబాటులోవున్న సరకులను, అధికోత్పత్తి జరిగిన సరకులను యుద్ధరంగంలో వున్నవారికి అందజేయడమనేది ప్రధాన పౌరధర్మం కాగలదు.

అధికోత్పత్తి సమస్యలు

ఇలా మొత్తంమీద చెప్పుకోవాలంటే ఆర్థికాభివృద్ధికి, దేశరక్షణకు కూడ అధికోత్పత్తి అనేది కీలకంగా వుంది. అధికోత్పత్తి జరగనప్పుడు ప్రజలూ నష్టపోగలరు. దేశభద్రతకు ప్రమాదం సంభవిస్తుంది. అయితే అధికోత్పత్తి ఎలా సంభవము ? అందుకు సంబంధించిన సమస్యలు ఏమిటి ? అనేది పరిశీలనాంశం కావాలి. అధికోత్పత్తికి యంత్ర సామగ్రులు, ముడిపదార్థాలు, సాంకేతిక నిపుణులు, అన్నింటికంటె ప్రధానంగా మూలనిధులు కావాలి ఇందులో మూలనిధులను ప్రజలనుంచి సేకరించాలని ఇంతకుముందుగానే చెప్పుకున్నాము ఇంకా అవసరమైన నిధులను విదేశాలనుంచి సహాయంగా పొందాలి లేదా అప్పు తీసుకోవాలి. ఇలా కేవలం నిధులను సమకూర్చినంత మాత్రనే సరిపోదు. ఈ నిధులను పారిశ్రామిక రంగంలో ఏయే భాగాలకు ఎంతగా అవసరమో అంతగా కేటాయించాలి. ఉత్పత్తి కోటాలను నిర్ణయించాలి. అందుకు అవసరమైనట్టుగా యంత్రాలు, ముడిపదార్థాలు సమకూర్చాలి. సాధ్యపడితే వీనిని దేశంలోనే సమకూర్చడానికి ప్రయత్నించాలి. లేదా విదేశాలనుంచి దిగుమతి చేయాలి. ఇలా సమకూడిన యంత్రాలు, ముడిపదార్థాలు వినియోగించి అధికోత్పత్తి చేయగల సాంకేతిక నిపుణులనుకూడా తయారు చేసుకోవాలి ఇది కూడా స్వదేశంలో సాధ్యపడిన కొంతవరకైనా విదేశాలమీద ఆధారపడక తప్పదు. ఈవిధంగా విదేశ సహాయమనేది ఏదో ఒకవిధంగా పొందడం తప్పనిసరి అని ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి. పోతే అధికోత్పత్తికి సంబంధించిన ఈ పనులన్నింటిని ప్రభుత్వమే తానుగా నిర్వహించడం అసంభవం. దేశంలోని ప్రయివేటు పారిశ్రామికుల సహాయాన్నికూడా స్వీకరించడం, వారికి కొన్ని బాధ్యతలు అప్పగించడం తప్పనిసరి అంతేకాదు స్వదేశ విదేశ ప్రయివేటు పారిశ్రామికుల కలయికద్వారా కూడా కొన్నిరకాల పరిశ్రమలను అభివృద్ధి చేయవలసి వుంటుంది. సరాసరిని విదేశ ప్రభుత్వ సహాయంతో కొన్నిపరిశ్రమల స్థాపన తప్పనిసరి అవుతుంది. శాంతి కాలంలో అయితే ఇందుకు సంబంధించిన వాతావరణం ఒకరకంగా వుంటుంది. యుద్ధకాలంలో మరొక రకంగా వుంటుంది. కనుకనే ప్రభుత్వ ఆర్థిక, వైదేశిక విధానాలనేవి ఈ సందర్భాలలో కీలకపాత్రను నిర్వహిస్తాయి

అధికోత్పత్తి సాధనలో ప్రభుత్వ యంత్రంకూడా ప్రధాన పాత్రను నిర్వహిస్తుంది. అధికోత్పత్తికి అవసరమైన నిధులను ప్రజలనుంచి రాబట్ట

ధానికి ప్రభుత్వం విధించే పన్నులను సక్రమంగా వసూలు చేయడం, రకరకాల ఆంక్షలద్వారా ప్రభుత్వంలోను, ప్రజలలోను పేరుకుపోతున్నవాటిని ప్రవేశపెట్టడం, ధరలు పెరిగిపోకుండా నివారించడం, పారిశ్రామికులకు సంబంధించిన పర్మిట్లు, లైసెన్సులు, రకరకాల అనుమతులు త్వరితంగా జారీ అయ్యేటట్లు చూడడం, ఆపత్సమయాన్ని అదనుగా తీసుకొని సొంతలాభాలు పెంచుకొనదలచే వారిని నిరోధించడం వంటివి ప్రభుత్వ కర్తవ్యం కాగలవు. ఇందులో ప్రభుత్వం ఎలాంటి లోపం చేసినా దేశరక్షణకు దెబ్బతగులుతుంది ఆర్థిక పరిణామాలు ప్రభుత్వం అదుపులో వుండవు. చివరకు ప్రజలలో అసంతృప్తి, ఆందోళన పెరిగి, పాత ప్రభుత్వ పతనానికి, కొత్త ప్రభుత్వ స్థాపనకు, పాత విధానాల స్వస్తికి, కొత్త విధానాల అమలుకు అవసరమైన పరిస్థితుల ఏర్పడవచ్చు. ఈ పరిస్థితులు కూడా దేశాన్ని బలహీనపరచి, క్రుంగదీయగలవేకాని, దేశ భద్రతను, స్వాతంత్ర్యాన్ని కాపాడలేవు.

స్థూలంగా చెప్పుకున్నప్పుడు, పైన వివరించినవన్నీ భవిష్యత్తు యుద్ధావసరాలకు సంబంధించిన సమస్యలుగా ఉన్నాయి. అయితే వీనికి ఒక రూపమిచ్చి, కార్యక్రమ రూపంలో ఉంచడమనేది హఠాత్తుగా జరిగేపనికాదు. వర్తమాన పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకొని, అవసరానికి తగిన విధానాలను రూపొందించుకోవాలి కనుకనే ఆర్థికంగా భారతదేశం వర్తమాన స్థితిగతులను కూడా పర్యాలోకన చేయడం అవసరమౌతున్నది

పంచవర్ష ప్రణాళికలు

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, రాబడికిమించిన పెట్టుబడులు పెట్టడం అనేది గత పదిహేను సంవత్సరాలుగా భారత ప్రభుత్వ ఆర్థిక విధానంగా వుంది. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికిగాను పంచవర్ష ప్రణాళికలు తయారైనాయి. ఇప్పటికి రెండు అమలు జరిగాయి. ప్రస్తుతం తృతీయ ప్రణాళిక అమలు జరుగుతూ వుంది. తొలి ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి పథకాలకు ప్రాధాన్య మిచ్చారు. ద్వితీయ ప్రణాళికలో భారీ పరిశ్రమలను ప్రారంభించారు. తృతీయ ప్రణాళికలో అటు వ్యవసాయాన్ని—ఇటు పరిశ్రమలను సమన్వయపరచి, నాల్గవ ప్రణాళికకు భారీ ఎత్తున అవసరమగు పునాదిని బలపరచాలనుకున్నారు. కాని అనుకున్న ప్రకారం ఈ పథకాలు ఫలించలేదు. లక్షించిన విధంగా పెట్టుబడులు పెట్టినా, ఆశించిన విధంగా అధికోత్పత్తి సంభవంకాలేదు. చివరకు ప్రణాళికాబద్ధంగా రంగాలవారీగా చేసిన నిధులు, ఉత్పత్తి కోటాలు కూడా లోపభూయిష్ఠంగా ఉన్నందున చాలవరకు ఫలించలేదు. మైనర్ ఇరిగేషను ద్వారా దేశంలో 750 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాల కలిగించవచ్చునని తృతీయ ప్రణాళిక (307 వ పేజీ) అంగీకరిస్తున్నది. కాని ప్రణాళికాకర్తలు 128 లక్షల ఎకరాలకు మాత్రమే ఇలాంటి నీటిపారుదల వసతులు కల్గించాలని నిర్ణయించారు. అంతేకాదు. సుమారు 400 కోట్లు ఖర్చుచేసి నిర్మించిన ఇరిగేషన్ ప్రాజెక్టులద్వారా లభ్యమయ్యే నీటిపారుదల వసతులను [illegible] ఇందుకు శ్రద్ధ చూపకుండా, అవసరమైన నిధులు కేటాయించక, ఇనుము, ఉక్కు కర్మాగారాలకు 500 కోట్ల రూపాయలను తృతీయ ప్రణాళికలో కేటాయించారు. ఇలాగే పారిశ్రామిక రంగంలో కూడా జరిగింది. నూటికి 80 మందికి పనులు చూపుతున్న ప్రయివేటు పారిశ్రామిక రంగాన్ని కించపరచి, నూటికి 10 మందికి మాత్రమే పనులు చూపగల ప్రభుత్వ పారిశ్రామిక రంగాన్ని పెంచుకుంటూ వచ్చారు. ఈవిధంగా ప్రణాళికలు, కేటాయింపులు, కోటాల పేరుతో గత పదిహేను సంవత్సరాలుగా ప్రయివేటు వ్యాపారరంగం పరిమితమై ప్రభుత్వమే పెద్ద పారిశ్రామికవేత్తగా అవతరించింది. దీనికి తగ్గట్టుగానే ఆశించిన మేరకు అధికోత్పత్తి కూడా జరగలేదు. ప్రభుత్వరంగం—ప్రయివేటురంగం అనే వివాదం దేశంలో హెచ్చింది ఏదో ఒక విధంగా పారిశ్రామికులు ప్రభుత్వంమీద ఆధారపడవలసిన అవసరాన్ని ఏర్పరచింది దీనినే లైసెన్సులు—పర్మిట్లు రాజ్యం అన్నారు. ప్రభుత్వ—ప్రతిపక్ష వర్గాల [illegible] ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అనే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించిన ఫలితం ఇలా తయారైనది.

ద్రవ్యోల్బణము

ఇక రాబడికిమించిన పెట్టుబడులు పెట్టడం (డెఫిసిట్ ఫైనాన్సింగ్) అనేది కూడా ధరలుపెంచి, దేశ ఆర్థిక వ్యవస్థను తలక్రిందులు చేసింది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం (1941—42) నుంచి భారతదేశంలో ధరలు పెరుగుదల అనేది వుంది. ధరల పెరుగుదలకు, డబ్బు సప్లయికి అవినాభావ సంబంధం స్పష్టపడుతూ వచ్చింది. అయినప్పటికి రాబడికిమించిన పెట్టుబడిని లక్షించడమనేది భారత ప్రణాళికా కర్తల లక్ష్యమైపోయింది ఎంతగా హెచ్చుగ పెట్టుబడి పెడితే, అంత అధికంగా అభివృద్ధి అనేవారి వాదనకు తిరుగులేకపోయింది. అందువల్లనే తొలి ప్రణాళికకు పెట్టుబడి 376 కోట్లు కాగా, ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి 7,900 కోట్లు అయింది తృతీయ ప్రణాళికకు పెట్టుబడి 12,350 కోట్లు కేటాయించారు. ఇక్కడే మన మొక విషయం గుర్తుంచుకోవాలి. దేశానికివున్న రాబడి మేరకు, శక్తి సామర్థ్యాల అభివృద్ధి ద్వారా తీర్చగలిగిన మేరకు, అప్పుచేసిఅయినా పెట్టుబడులు పెట్టవచ్చు. కాని, అలాంటి అవకాశాలు పరిమితంగా ఉన్నప్పుడు, అప్పులు చేయడం, కరెన్సీ నోట్ల చెలామణిని పెంచడమనేది దేశం ఆర్థిక పునాదిని బలహీనపరుస్తుంది దేశానికి పెరిగిన ఋణభారాన్ని, దేశంలో పెరిగిన ధరవరులనుబట్టి ఈ విషయం స్పష్టమౌతుంది.

దేశానికి పెరిగిన ఋణభారాన్ని 1957—58 నుంచి మదింపువేస్తే క్రింది విధంగావుంది 1957—58 లో 4216 కోట్లు 1958—59 లో 4964 కోట్లు 1959—60 లో 5,735 కోట్లు. 1960—61 లో 6570 కోట్లు. 1961—62 లో 7 200 కోట్లు. భారతదేశం స్థితికి ఇది అల్పమైన మొత్తం కాదు. ఇంత అప్పుపై సాలుకు నూటికి నాలుగు రూపాయల వడ్డీ చెల్లించాలన్నా, శాశ్వతంగా సాలుకు 288 కోట్ల రూపాయలను కేవలం వడ్డీలకింద చెల్లిస్తూ పోవాలి కేంద్ర ప్రభుత్వం రెవెన్యూ 1,000 కోట్లు అనుకున్నా, అందులో మూడవ వంతు అది చేసిన అప్పుమీద వడ్డీకింద పోతుందన్నమాట. ప్రయివేటువ్యక్తి తన రాబడిలో మూడవ వంతును అప్పుమీద వడ్డీకింద చెల్లించవలసిన స్థితిలోవుంటే, అతని స్థితిని అందరూ శంకించగలరే కాని, సమర్థించరు. అలాగేవుంది భారత ప్రభుత్వం ఆర్థిక స్థితి కూడా

భారతదేశానికివున్న సుమారు 7,200 కోట్ల రూపాయల ఋణభారం కూడా రెండు రకాలుగావుంది. దేశ ప్రజలకు ఋణపత్రాలు విక్రయించి అప్పు చేయడం ఒక పద్ధతి. ఈ అప్పును అయిదేళ్లకు, పదేళ్లకు తీరుస్తూ—తిరిగి అప్పుచేస్తూ, జమా—ఖర్చులు సర్దుబాటు చేస్తారు. రెండవ పద్ధతి విదేశాల నుంచి అప్పులు గ్రాంటులు పొందడం ఈ ప్రకారం తొలి పంచవర్ష ప్రణాళిక ఆరంభించిన నాటినుంచి విదేశాలనుంచి పొందిన ఆర్థిక సహాయం 2727 కోట్ల రూపాయలని ఒక అంచనా, అంటే భారత ప్రభుత్వం మొత్తం ఋణభారంలో మూడవ వంతు విదేశాలకు చెందుతుంది. ఇందులో అప్పుగా పొందినది 2091 కోట్లు అని, గ్రాంటుగా లభించింది 636 కోట్లు అని ఒక అంచనా. ఈ అప్పుమీద నూటికి అయిదు రూపాయల వడ్డీని లెక్కగట్టినా సాలుకు 100 కోట్ల రూపాయలు కేవలం వడ్డీల కింద విదేశాలకు చెల్లించాలి. దీనికితోడు 1960—61 నుంచి పాత అప్పుల అసలు మొత్తాల చెల్లింపు వాయిదాల ప్రారంభం అయింది. దీనికితోడు సాలీనా అవసరమైన దిగుమతులు కూడా ఉంటాయి వీటన్నింటికి సొమ్ము చెల్లించడమనేది అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమున్న.

విదేశాల అప్పులు

విదేశాలనుంచి చేసే అప్పులను రెండు రకాలుగా తీర్చవచ్చు. ఒకటి—మన సరుకులను ఎగుమతిచేసి సంపాదించిన సొమ్ముతో తీర్చడం రెండు—బంగారంతో చెల్లగట్టడం ఈ రెండు పద్ధతులు అనుకున్నంత సులభమైనవికావు. మనదేశంనుంచి సాలీనా సుమారు 620 కోట్ల రూపాయల కిమ్మతుగల సరుకు

తులు ఎగుమతి చేయవచ్చు. కొరియా యుద్ధకాలంలో 733 కోట్ల కిమ్మతు గల సరుకుల ఎగుమతి జరిగింది. అయితే ఇందులో ధరలు అనేవి కీలక పాత్రను నిర్వహిస్తాయి. మన దేశంలో ఒక సరుకుధర తక్కువగావుండి, విదేశాలలో దాని ధర హెచ్చుగా ఉన్నప్పుడే విదేశ వాణిజ్యంలో లాభం ఉంటుంది. మన దేశంలో ధరలు పెరిగినా, విదేశాలలో ధరలు తగ్గినా, పరిస్థితి తారుమారు అవుతుంది. అలాగే ఒకేరకం సరుకును సప్లయి చేయడానికి వివిధ దేశాలు పోటీ పడడమనేది కూడా ఉంటుంది. ఉదాహరణకు భారతదేశంలో చక్కెర ఉత్పత్తి ఖరీదులు టన్నుకు 700 రూ. కాగా, ప్రపంచ మార్కెట్‌లో దానికి పలుకుతున్న ధర 400 రూ లు మాత్రమే కనక విదేశీ వాణిజ్యంతో పోటీపడి, లాభం తీయాలంటే దేశంలో సరుకుల ఉత్పత్తి ధరను తగ్గించుకోవాలి. ఇది త్వరితంగా సులభసాధ్యంకాదు. ఇందుకు ముడివస్తువుల ధరలు తగ్గించడం, కార్మికుల వేతనాలు తగ్గించడం, మేనేజిమెంటు వ్యయం కోత, పన్నులభారం తగ్గింపు వగైరాలు ఇందు కొక మార్గంగా కనిపించినా, దీనినుంచి ఉత్పన్నం కాగల సాంఘిక, రాజకీయ పరిణామాలకు కూడా తట్టుకోవలసి వస్తుంది. పోతే మరొక సంగతి కూడా గమనార్హం. అది సాలీనా మనకు అవసరమైన యంత్రాలను, ముడి పదార్థాలను విదేశాలనుంచి తప్పనిసరిగా దిగుమతి చేసుకోవడం. ఉదాహరణకు తృతీయ ప్రణాళికను అనుకున్న ప్రకారం అమలు జరపాలంటే 2,600 కోట్ల రూపాయల కిమ్మతుగల సామగ్రులు వగైరాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాలి. దీనితో పాలీనా మనం 620 కోట్ల రూపాయల కిమ్మతుచేసే వస్తువులను విదేశాలకు ఎగుమతిచేసి, అన్ని కాతాల క్రింద సుమారు 700—750 కోట్ల రూపాయల దిగుమతి చేసుకుంటున్నా మన్నమాట. అంటే అంతర్జాతీయ వాణిజ్యంలో సాలీనా వచ్చేలోటు 80 కోట్ల రూపాయలకుపైగా ఉంటున్నదన్నమాట. అయినప్పుడు విదేశాల అప్పును తీర్చగల మార్గమేమిటి అనేది క్లిష్ట సమస్యగావుంది. ఇంకా అప్పులు చేయడం, చెల్లింపు వ్యవధిని పెంచడం, విదేశాల పెట్టుబడులను స్వదేశానికి ఆహ్వానించడం అనే విధానాలను భారత ప్రభుత్వం అనుసరిస్తున్నది. దేశంలోని ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు కారణంగా ఈ విధానాలు అంతగా ఇంతవరకు ఫలవంతం కాలేదు.

ఒక దేశం విదేశాలలో చేసే అప్పుకు, స్వదేశంలో దానికిగల "ఎగుమతి వస్తువుల ఉత్పాదనశక్తికి" దానివద్దగల బంగారం నిల్వలకు సంబంధం ఉంటుంది. ఎగుమతికి వస్తువుల ఉత్పాదనశక్తి అనేది పరిమితంగా వున్నదని తెలుసుకున్నాము కనుక, ఇక ప్రభుత్వానికిగల బంగారం నిల్వల సంగతిని గురించి కూడా కొన్ని సంగతులు చెప్పుకోవాలి. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం భారత దేశానికి స్టర్లింగ్ నిల్వలుగా 1650 కోట్ల రూపాయలుగా వుండేవి. గత పదిహేను సంవత్సరాలలోను అవి తరిగిపోయాయి. ఇప్పుడు సుమారుగా 100 కోట్ల రూపాయల మేరకు కలవని ఒక అంచనా. పోతే బంగారం రూపంలో ప్రభుత్వం వద్ద ఉన్నది. 117 కోట్ల రూపాయలని అప్పటి మార్కెట్ రేట్లనుబట్టి అంచనా వేశారు. కనుక ఈ 217 కోట్ల రూపాయల నిల్వలు మన విదేశీ వాణిజ్య వ్యవహారాలకు సరిపోవని కొందరి విమర్శకుల అభిప్రాయం. దీనికి తగ్గట్టుగానే స్వర్ణం కంట్రోలు విధానమనే దానిని 1963 నుంచి భారత ప్రభుత్వం అనుసరిస్తూ, ప్రభుత్వంవద్ద బంగారం నిల్వలను పెంచదలుస్తున్నది.

ఈవిధంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికిగాను అవసరమైన పెట్టుబడులను సమకూర్చడంలో ప్రజలవద్ద అప్పులు, విదేశాలవద్ద అప్పులు చేయడంతోపాటు దేశంలో కరెన్సీ నోట్ల చెలామణిని కూడా ప్రభుత్వం పెంచింది. అయితే ఇందులో ఒక కిటుకు వుంది. కాల్వగట్లును భద్రంచేసి, వేగంగా నీరు ప్రవహించే ఏర్పాటుచేసి, ఎంతగా నీరు వదలినా ఎలా ప్రమాదం లేదో, అలాగే జాతీయోత్పత్తి పెరుగుదలతో కరెన్సీ నోట్ల చెలామణి పెంచినప్పుడు దుష్పరిణామాలు సంభవించవు కాని, భారతదేశంలో ఇందుకు విరుద్ధం జరిగింది. 1955—56 నుంచి 1960—61 నాటికి జాతీయోత్పత్తి నూటికి 22 వంతులు పెరగగా, కరెన్సీనోట్ల చెలామణి నూటికి 52 వంతులు పెరిగింది. దీనితో ధరలు నూటికి 39 వంతులు పెరిగాయి. దీనినే ద్రవ్యోల్బణమంటున్నారు. జాతీయోత్పత్తి పెరుగుదలకు విరుద్ధంగా కరెన్సీనోట్ల చెలామణిని పెంచినప్పుడు మాత్రమే ద్రవ్యోల్బణమనే దుష్పరిణామం సంభవిస్తుంది. దానినే గత పదేండ్లుగా భారతదేశం అనుభవిస్తున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే దేశంలో సరుకుల సప్లయి తక్కువ, ప్రజల చేతులలోవుండే డబ్బు ఎక్కువ అయింది. దానితో సరుకుల ధరలు పెరిగిపోయాయి. డబ్బు విలువ తగ్గింది. యుద్ధానికి పూర్వం నెలకు 100 రూ॥ల సంపాదనతో సుఖంగా జీవించగలిగినవారు ఈనాడు నెలకు 400 రూ. సంపాదించినా, కుటుంబం గడవని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక అంచనా ప్రకారం డబ్బు విలువ గత ఆయిదేళ్ళలోను నూటికి 39 వంతులు తగ్గింది. ధరలు నూటికి 32 వంతులు పెరిగాయి. తృతీయ ప్రణాళిక చివరకు ఇంతకుమరి అయిదురెట్లు పెరిగినా ఆశ్చర్యపడవలసిన అవసరంలేదని కొందరు నిపుణులు అంటున్నారు.

ఈవిధంగా ద్రవ్యోల్బణమువల్ల డబ్బుకు విలువ తగ్గి, ధరలు పెరిగిపోవడంతో ప్రజలకు నిజమైన రాబడి తగ్గింది. కుటుంబ వ్యయం హెచ్చింది. పొదుపరితనం తగ్గింది. 1951—52 నుంచి 1954—55 వరకు దేశంలో ద్రవ్యోల్బణం అంతగాలేదు. జాతీయోత్పత్తినిబట్టి కరెన్సీనోట్ల సప్లయిని అంతవరకు ఒక హద్దుల్లో ఉంచారు. అందువల్ల ఆ కాలంలో పొదుపరితనం అనేది దేశంలో సాలుకు నూటికి 0 5 వంతులు చొప్పున పెరిగింది. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అవతరించింది. పొదుపరితనం సాలుకు నూటికి 0 1 గా నిలిచింది. అంటే జాతీయాదాయంలో పొదుపరితనం అనేది 1955లో నూటికి 6 6 వంతులు కాగా, 1957—58 నాటికి అది 6,9 వంతుల దగ్గర నిలబడిపోయింది. ఈవిధంగా జాతీయాదాయంలో పొదుపు అనేది ఎప్పుడైతే స్థిరంగా నిలిచిపోయిందో, పెరుగుదల కన్పించలేదో అప్పుడు ప్రభుత్వం తన ప్రణాళికా విధానాలను మార్చుకోనవలసింది. కరెన్సీ నోట్ల చెలామణి తగ్గించవలసింది. ప్రణాళిక జోరును తగ్గించవలసింది. దేశంలో ఏర్పడిన ఉత్పాదక శక్తుల పూర్తి వినియోగానికి ప్రయత్నించవలసింది. ప్రజలకు కొంత వ్యవధినిచ్చి, వారిమీద పెరుగుతున్న పన్ను భారాన్ని తగ్గించవలసిందికాని, భారత ప్రభుత్వం అలా చేయలేదు. తన విధానాలను మార్చుకొనలేదు. ప్రణాళికకు అవసరమైన నిధులను సమకూర్చడానికి పలు రకాలుగా పన్నుల భారాన్నికూడా పెంచింది. ఒకవైపున ధరలు పెరిగి జీవన వ్యయం హెచ్చింది. మరొకవైపున ప్రభుత్వం పన్నులభారం హెచ్చి పొదుపరితనానికి అవకాశం లేకుండా పోయింది. ఈ స్థితి సాంఘికమైన అసంతృప్తికి, ఆర్థికమైన కష్టనష్టాలకు దారితీసింది. వ్యక్తులు, కుటుంబాలు, కంపెనీలు, వ్యాపార సంస్థలు వగైరాల అభివృద్ధి, వాని ద్వారా సాంఘిక సంక్షేమం, జీవన ప్రమాణాభివృద్ధి అనేవిపోయి, ప్రభుత్వ రాబడి పెరుగుదల, సాంఘికంగా ఆస్తుల (రోడ్లు, ఆనకట్టలు, ఆసుపత్రులు) అభివృద్ధి ప్రధానవ్యవహారం పెరిగింది. దీనినే "స్టేటిజం" అంటున్నారు. "సర్వం ప్రభుత్వమయం" అని దీనికి మన అర్థం చెప్పుకోవచ్చు.

సర్వం ప్రభుత్వమయం

ఈ విధంగా "సర్వం ప్రభుత్వమయం" అనే ఆర్థిక విధానంక్రింద గత పదేళ్ళలోను (1950—60) ఎలాంటి ఆర్థికాభివృద్ధి సంభవమైనదని పరిశీలించి చూచినా, అందులోను గర్వకారణమైనదేమీ కనిపించలేదు. సర్కారు అంచనాల ప్రకారం ఇప్పటిధరలనుబట్టి, జాతీయాదాయం 1950—51 లో రు. 10,000 కోట్లుకాగా, 1959—60 నాటికి అది రు 12,000 కోట్లకు పెరిగింది. అంటే సాలుసరి సగటు అభివృద్ధి నూటికి 12 వంతులు అన్నమాట. ఇదేకాలంలో జపాన్‌లో అభివృద్ధి నూటికి 30 వంతులు. పశ్చిమ జర్మనీలో నూటికి 20 వంతులు. ఈ రెండు దేశాలు యుద్ధంలో పూర్తిగా దెబ్బతిని, పైకి వచ్చాయనేది ఈ సందర్భంలో గుర్తుంచకోవాలి. దేశం మొత్తంమీద జాతీయాభివృద్ధి ఇంత తక్కువగా వుంటే, ప్రజలలో

విభిన్న వర్గాల దృష్ట్యా పరిస్థితి మరీ శోచనీయంగావుంది జాతీయ సంపద విలువను జనాభా అంకెతో భాగించివేసి, ఎదిగిన ప్రకారం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరకు భారతదేశంలో తలసరి ఆదాయం, ఇప్పటి ధరల ప్రకారం 312 రూ. లు అని అంచనా వేసినా, తాజాగా వచ్చిన వ్యవసాయ కూలీల స్థితిగతుల దర్యాప్తు నివేదిక, నేషనల్ శాంపిల్ సర్వే నివేదిక ప్రకారం దేశ జనాభాలో నూటికి 50 మంది రోజుకు అర్థరూపాయికంటె తక్కువ రాబడితో బ్రతుకుతున్నారని వెల్లడైనది. 40 కోట్ల జనాభాలోను 4½ కోట్లమంది నిరుద్యోగులు వున్నారు. 430 లక్షలమంది వ్యవసాయ కూలీల ఆదాయం 1950—51 లో 104 రూ లు ఉండగా, 1956—57 లో అది 99 రూ లకు తగ్గింది జాతీయాదాయాన్ని 12,470 కోట్ల రూపాయలుగా అంచనా వేసినా, అందులో నూటికి 13 8 వంతులు (1720 కోట్లు) మాత్రమే ఫ్యాక్టరీలు, గనులు, రవాణా, బ్యాంకులు, భీమా కంపెనీలవంటి నిర్మాణయుక్తమైన రంగాలనుంచి వచ్చింది. అమెరికా ప్రభుత్వం సిద్ధం చేసిన అంకెల ప్రకారం, తలసరి ఆదాయాల లెక్కను జాబితా వేసిన 84 దేశాలలోను భారత దేశానిది 74 వ స్థానం చివరకు ఆసియాలోని 14 దేశాలలోను మలయా, శ్రీలంకలు కూడా చేర్చి చూడగా భారతదేశమే వెనకబడివుంది కనుక జాతీయాదాయం లెక్కల ప్రకారం చూచినా, తలసరి రాబడినిబట్టి చూచినా భారతదేశం అభివృద్ధి గత ఏండ్లలోను ఇతర దేశాలతో పోల్చదగినదిగా లేదని చెప్పుకోవలసి ఉంటుంది అయితే దీనికి అధికార వర్గాలు చెప్పే సమాధానం ఒకటివుంది దేశస్థితిని గతంతో పోల్చిచూస్తే అభివృద్ధి కలదంటారు. పెరుగుతున్న జనాభానుబట్టి ఆర్థిక అభివృద్ధి గమనార్హం కాకపోయినా, మొత్తంమీద పాలుసరి అభివృద్ధి గమనీయమైనదనేది వాదనకు, తర్కానికి, పనికి రాగలదేకాని, దేశ నిజస్థితిని మరుగుపరచలేవు ప్రజలు అనుభవించిన కష్ట నష్టాలను కాదనలేవు

జీవనవ్యయం

అంకెలనుబట్టి చూచినా భారత ప్రజలు ఆర్థికంగా ఎన్ని రకాల కష్ట నష్టాలకు గురి అవుతున్నారో అర్థమవుతుంది ఏ దేశంలోనైనా జీవనస్థాయి పెరుగుదల అనేది తలసరి వార్షిక ఆదాయంమీద ఆధారపడి ఉంటుంది అమెరికాలో తలసరి వార్షిక ఆదాయం రు 11,000 బ్రిటన్‌లో తలసరి వార్షికాదాయం 5,0000 రూ కనుకనే ప్రభుత్వానికి అక్కడ హెచ్చు పన్నులు చెల్లిస్తారు. ప్రభుత్వం ద్వారా హెచ్చు సౌకర్యాలు పొందుతారు ఇక భారత దేశంలో తలసరి వార్షికాదాయం 312 రూ లుగా ఉన్నప్పుడు ప్రభుత్వానికి అధికంగా పన్ను ఎలా చెల్లించగలరు? ప్రభుత్వంనుంచి సౌకర్యాలు ఎలా పొందగలరు? అదీకాక భారత పౌరుల రాబడిలో హెచ్చుభాగం గృహవసతికి, రాకపోక వసతులకు, కుటుంబం తిండి ఖర్చులకు సరిపోతున్నది వైద్య, విద్యా సౌకర్యాలు నామమాత్రమైపోతున్నాయి. ప్రభుత్వం తయారు చేసిన అంకెల్లో చెప్పాలంటే కుటుంబం తిండి ఖర్చుకింద పట్టణాలలో నూటికి 56 వంతులు, బస్తీలలో నూటికి 55 వంతులు, గ్రామాలలో 67 వంతులు చొప్పున మొత్తం రాబడిలో ఖర్చు అవుతున్నది తలసరిని వైద్య సౌకర్యాలకు నూటికి 1 27 వంతులు ఖర్చు చేస్తున్నారు. కిరసనాయిలు, బొగ్గు, కట్టెలు, వగైరా "లైటింగ్" ఖర్చులకు నూటికి 3 35 వంతులు వ్యయమౌతున్నది ఈ అంకెలనుబట్టి పదేండ్ల ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికింద సామాన్య ప్రజల జీవనవ్యయం, జీవితస్థాయి ఎంతగా అభివృద్ధి చెందినదో అర్థం చేసుకోవచ్చు కుటుంబం బడ్జెట్టులోకి వచ్చే వస్తువులమీద ప్రభుత్వం విధించే ఎక్సైజు సుంకాలు, అమ్మకం పన్నుల రేట్లను సాలీనా అందుకింద వసూలు అవుతున్న రెవిన్యూనుబట్టి, ప్రభుత్వ ఆర్థిక విధానాల బాధ్యత ఇందులో ఎంతగా ఉన్నదో గ్రహించవచ్చు ఇక ధనిక వర్గాలు అయినా సుఖపడుతున్నవా అంటే అదీ కనిపించదు. భూ సంస్కరణ శాసనాలు,

కౌలుదారీచట్టం, సంపదపై పన్ను, రాబడిపై పన్ను బహుమతులపై పన్ను ఖర్చులపై పన్ను అధిక లాభాలపై పన్ను వగైరాలవల్ల ధనిక వర్గాలు కూడ మానసికమైన స్వస్థతను కోల్పోయాయి. దేశం మొత్తంమీద అన్ని వర్గాల ప్రజలు, చివరకు ప్రభుత్వం కూడా తృతీయ ప్రణాళిక అంతానికి ఏమి జరుగుతుందా అనే కలవరపాటులో ఆర్థిక సంబంధమైన ఆందోళనలో సతమతమైనాయి.

మొత్తంమీద చూస్తే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఎంతగా పన్నుల భారాన్ని పెంచుతూ, ప్రజలవద్ద డబ్బు మిగలకుండా చేస్తున్నదీ కింది అంకెలనుబట్టి తెలుసుకోవచ్చు. 1961—62 లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 2000 కోట్ల రూపాయల వ్యయం చేశాయి. ఇది 1955—56 నాటి మొత్తంకంటె 972 కోట్లు అధికం 1963—64 నాటి కేంద్రం ఆదాయం 1852 కోట్లు కాగలదని అంచనా వేశారు. అంటే 1961—62 నాటికంటె 873 కోట్లు అధిక మన్నమాట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 1963—64 నాటికి సుమారుగా 3000 కోట్ల రూపాయల రెవెన్యూ వసూలు చేయగలవని చెప్పుకోవచ్చు అంటే 1961 62 నాటికంటె 1,000 కోట్లు అదనంగా వసూలు చేస్తున్న వన్నమాట ఈ మొత్తాన్ని ప్రజలవద్ద మిగిల్చినట్టయితే, వారి జీవనస్థాయి హెచ్చేది పొదుపరితనం కూడా ఉండేది ఆ మేరకు దేశంలో అభ్యున్నతి కానవచ్చేది ఈ మొత్తంలో నూటికి 20 వంతులు పొదుపు అయిందనుకున్నా, కనీసం 100 కోట్ల రూపాయలు ప్రజలపరమైన పెట్టుబడి రూపొందేది తద్వారా అవసరమైన, పారిశ్రామిక, వ్యాపారాభివృద్ధి సంభవయ్యేది ఆర్థికబలం కలిగిన మధ్యమ తరగతి తయారై, సాంఘికమైన, రాజకీయమైన, సుస్థిరత్వాన్ని సమకూర్చేది ప్రభుత్వ ఆర్థిక విధానాలవల్ల మాత్రమేకాక, కమ్యూనిస్టుచైనా తెచ్చిపెట్టిన దండయాత్రవల్ల కూడా వచ్చే పదేళ్లలోను భారతదేశంలో మధ్యమ తరగతి లేనిది బలపడడం సంగతి అలావుంచి, కొత్తగా ఆ తరగతి తలెత్తని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇది భవిష్యత్తులో ఎలాంటి సాంఘిక, రాజకీయ పరిణామాలను తెచ్చిపెట్టగలదో వూహించవలసిందేకాని, చెప్పడానికి వీలుపడదు. మరొక పరిణామం సంగతి కూడా ఇప్పుడే ఉదహరించవలసివుంది. అది "స్టేటిజానికి" సంబంధించినది. యుద్ధ పరిస్థితి కారణంగా గత పదేళ్లలోకంటె ఉధృతంగా ప్రభుత్వమనేది ఇంకా సర్వంతర్యామిగా దేశం నలు మూలలా వ్యాపించి, ప్రజల ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛను కుచింపజేస్తుంది వ్యక్తిగతమైన స్వాతంత్ర్యాలు, ఆర్థికమైన స్వేచ్ఛ, రాజకీయమైన భావాలు సహజంగా అభివృద్ధిచెందే అవకాశాలు మృగ్యమౌతాయి.

మరొకరకంగాచూస్తే, యుద్ధ పరిస్థితి కారణంగా దేశానికి సమకూరగల మేళ్లు కూడా ఉన్నాయి అందులో ప్రధానమైనది నిరుద్యోగనివారణ తొలి పంచవర్ష ప్రణాళిక ఆరంభానికి దేశంలో నిరుద్యోగుల సంఖ్య 53 లక్షలు ద్వితీయప్రణాళికవల్ల 65 లక్షల మందికి మాత్రమే పనులు లభించినా, ఈ ప్రణాళికాంతానికి మిగిలిన నిరుద్యోగుల సంఖ్య 90 లక్షలు జనాభా పెరుగుదలతోపాటు, పిన్న వయస్సులోవున్నవారు పెద్దవారైనకొలదీ నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతున్నది ఈ నిరుద్యోగులుకాక, పల్లెలలోఉంటూ, పూర్తిగా పనిపాటలు లభించనివార మరి 150—180 లక్షలమంది కలరని మరొక అంచనా ఇప్పుడు యుద్ధ పరిస్థితి కారణంగా దేశంలో సైనిక బలాన్ని, సైనికావసర ఉత్పత్తులను పెంచవలసి వచ్చింది కనుక వీరిలో కొంతమందికి పనులనేవి లభించవచ్చు నిరుద్యోగులుగావున్న సుమారు కోటిమందికి కాకపోయినా, సైనికుల సంఖ్యను ఇప్పటికి రెట్టింపు చేసినా కనీసం 5 లక్షలమందికి పనులు లభించగలవు రక్షణశాఖ అవసరాలు తీర్చడానికి కనీసం మరి 20 లక్షలమంది అవసరం కావచ్చు. 1963—64 లో రక్షణశాఖ బడ్జెట్టు 800 కోట్ల రూపాయలకుపైగా ఉన్నందున ఈ పరిణామం సంభవం కావచ్చు. ఇందులో గమనార్హమైన సంగతి. బస్తీలలోని వారికి, విద్యావంతులకు మొందుగా పనులు లభిస్తాయి బస్తీలలో ఏర్పడిన ఖాళీలకు పల్లెలవారు లభ్యపడతారు ఈవిధంగా ఒక రకమైన జనాభా మార్పిడి వచ్చే పదేళ్ళలోను సాధ్యపడవచ్చు ఇందువల్ల వ్యవసాయంమీద ఆధారపడేవారి జనాభా ఇప్పుడున్న నూటికి 70 వంతులనుంచి 60 వంతులుగా తగ్గవచ్చు. నిజానికి ఇది పెద్ద సాంఘిక, ఆర్థిక విప్లవం కాగలదు ఈ సందర్భంలోనే జనాభాలోని వయస్సులవారి వివరాలు కూడా గమనార్హాలు 1961 లో వున్న జనాభాలో నూటికి 42 4 మంది సగటున 20—54 సంవత్సరాల వయస్సులలో ఉన్నారు 15—19 సంవత్సరాల వయస్సుగలవారు నాలుగుకోట్లమంది ఉన్నారు అంటే జనాభాలో నూటికి 52 మంది అంటే జనాభాలో సగానికిపైగా సైనికంగా దేశరక్షణకేమి, ఉత్పత్తి కార్యక్రమాలలో పాల్గొని ఆర్థికంగా దేశ భద్రతను కాపాడడానికేమి లభ్యం కాగలరన్నమాట.

ఇలా పనిపాటలు లభింపజేయడంలో మరొక రకమైన పరిణామం సంభవం కాగలదు అది పారిశ్రామిక శక్తిని పూర్తిగా వినియోగించుకొనడానికి త్వరితంగా కొత్త పరిశ్రమల స్థాపనకు అవసరాన్నిబట్టి కొత్త "టెక్నిక్"లు కనుగొనడానికి సంబంధించినది దీనివల్ల దేశానికి మూడు రకాల లాభాలు ఉంటాయి ఒకటి: యంత్రాలు, ముడి పదార్థాల వాడకంలో కొత్త పద్ధతులు అలవాటు కాగలవు. రెండు జనబలంలో హెచ్చుమంది సాంకేతిక నిపుణులుగా శిక్షణ పొందగలరు. మూడు పారిశ్రామికమైన మూలబలం పెరుగుతుంది యుద్ధ పరిస్థితి తొలగినప్పుడు, శాంతి సమయం వచ్చినప్పుడు, ఇవన్నీ చేరి త్వరితగతిని ఆర్థికాభివృద్ధికి, సాంఘిక ఔన్నత్యానికి చేదోడు కాగలవు దేశం పారిశ్రామిక దృక్పథం, పారిశ్రామికపాటవం, పారిశ్రామికపటం పూర్తిగా మారిపోతుంది ప్రజల పరిశ్రమ అలవాట్లు, వర్తక వాణిజ్య పద్ధతులు మెరుగుపడగలవు.

అవసరమైన మార్పులు

అయితే స్వశక్తిమీదనే ఆధారపడి ఈ పరిణామాలన్నింటిని భారతదేశం సాధించడం అసాధ్యం ఎంతో కొంతగా విదేశ, ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక యంత్ర సహాయంమీద ఆధారపడక తప్పదు అందుకు అనువుగా దాని విధానాలను మార్చుకొనడం అవసరం అందులోను వైదేశికనీతిలో ఎంతో కొంత మార్పు తప్పనిసరి గత పదిహేను సంవత్సరాలుగా భారత ప్రభుత్వం తటస్థ విధానాన్ని, ఏ అగ్రరాజ్యకూటములోను చేరని విధానాన్ని అనుసరిస్తున్నది అందువల్ల అటు పశ్చిమ రాజ్యాలకు చెందిన అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ వగైరాలనుంచి ఇటు కమ్యూనిస్టు రాజ్యాలకు చెందిన రష్యా, చకోస్లొవాకియా, రుమేనియా వగైరాలనుంచి ఆర్థిక సహాయాన్ని పొందింది ఆవిధంగా భారతదేశ వైదేశిక నీతి ఫలితం ఇంతవరకు కానవచ్చింది కాని కమ్యూనిస్టు చైనా దండయాత్రతో ఈ పరిస్థితి మారింది ఆపత్సమయంలో అమెరికా, బ్రిటన్‌లు చేసినంత సహాయాన్ని రష్యా చేయలేదు అంటే కమ్యూనిస్టుచైనాను ఎదుర్కొనడానికి కమ్యూనిస్టు రాజ్యాలు సహాయ పడవనేది సులభంగానే గ్రహించవచ్చు ఒకవేళ సహాయపడినా, అది వాని కమ్యూనిస్టు భావ ధోరణికి, సోదర సంబంధాలు, వైదేశిక నీతినిబట్టి ఉంటుందేకాని, నిరాఘాటంగా, ఐచ్ఛికంగా ఉండదు. కాని, అమెరికా బ్రిటన్‌లనుంచి వచ్చే సహాయం భారతదేశం భావధోరణికి (ప్రజాస్వామ్యం) అనువైనది స్వతంత్ర రాజ్యాల సోదర సంబంధాలు పెంపొందించుకొనడానికి అనువైనది ఐచ్ఛికమైనది పశ్చిమ రాజ్యాల శక్తి, సామర్థ్యాలకు అనువైనది ఈ సంగతిని భారత ప్రభుత్వం తక్షణమే గ్రహించాలి అంతేకాదు కమ్యూనిస్టు చైనా అనేది తనకు శాశ్వత శత్రువనేది కూడా నిత్యం మనస్సులో ఉంచుకోవాలి ఆ అంచనాలో ఏమాత్రం లోపం జరిగినా దేశం పరిస్థితి తలక్రిందులౌతుంది సరిహద్దులలో శత్రువు (కమ్యూనిస్టు చైనా) పొంచివున్నాడని, ఆ శత్రువుకు కావలసింది భారత భూభాగాలుమాత్రమేకాక, కమ్యూనిస్టు భావాలు కలిగిన ప్రభుత్వ స్థాపన అనేది గుర్తించినప్పుడు, గత పది హేను సంవత్సరాలస్థితికి వచ్చే పదిహేనేండ్ల స్థితికి

వ్యత్యాసం కలదని అంగీకరించక తప్పదు గతంలో విదేశాలనుంచి అవసరమైన సహాయం ఆర్థికాభ్యున్నతికి సంబంధించినది. భవిష్యత్తులో విదేశాలనుంచి రావలసిన సహాయం దేశరక్షణకు, భద్రతకు చెందినది. ఇది కూడా పూర్తిగా లభించేది పశ్చిమ దేశాలనుంచేకాని, కమ్యూనిస్టు రాజ్యాలనుంచిమాత్రంకాదు. కనుక అందుకు అనువుగా భారత వైదేశిక నీతిలో మార్పు భవిష్యత్తులో అవసరం

పొరుగున శత్రుతత్వం వహించినది కమ్యూనిస్టురాజ్యం కనుక, దానిని వ్యతిరేకించడం కోసమని కేపిటలిస్టు విధానాలను అనుసరించవలసిన అవసరం లేదు. లేదా, దానితో సమఉజ్జీ కావాలని ప్రచ్ఛన్న కమ్యూనిస్టు విధానాలనుకూడా అనుసరించవలసిన అవసరంలేదు. చివరకు భారత ప్రభుత్వం లక్ష్యిస్తున్నసోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనను కూడా ఇప్పుడు కాదనవలసిన అవసరంలేదు కాగా గత పదేళ్ళుగా దేశంలోని పారిశ్రామిక వర్గాలలో మానసికంగా ఏర్పడిన అసంతృప్తిని తొలగించాలి. అలా అని పారిశ్రామికవర్గాలను బలపరచవలసిన అవసరం కూడా లేదు. ప్రణాళికాబద్ధమైన కృషిలో అంతర్భాగంగా ఆర్థికంగావున్న అసమానత్వాలను తొలగించడానికి చేస్తున్న కృషిని కూడా విరమించవలసిన అవసరం లేదు. కాకపోతే, బ్రిటిష్ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కేన్స్ "How to pay for the war" అనే గ్రంథంలో చెప్పినట్లు, "అన్ని పార్టీలలోనువున్న ప్రజానాయకులు, యుద్ధంవల్ల ఏర్పడిన తికమక, (Fatigue)నుంచి బయటపడి, అవసరమైన దేమిటో తమను తాము అర్థం చేసుకొని, ఇతరులకు వివరించదగిన యోచనా పటుత్వాన్ని తగినంతగా కలిగివుండి, ఒక ప్రణాళికను,సాంఘిక, న్యాయ దృక్పథంతో రూపొందించడానికి, సర్వత్రా త్యాగాలను కోరుతున్నదానిని, అవసరమైన సంస్కరణలను వాయిదావేసే నెపంగాకాక, అసమానత్వాలు తొలగించే దానికి ఇంతవరకు చేసిన కృషికంటె హెచ్చుకృషి చేయడానికి అవకాశమివ్వగల దానిని ప్రతిపాదించినప్పుడు ప్రజలలో అవసరమైన ధైర్య స్థైర్యాలు ఉప్పతిల్లగలవు." బ్రిటన్‌ను మనస్సులో ఉంచుకొని, ఆ ఆర్థిక శాస్త్రవేత్త ఈ విషయాలు చెప్పినప్పటికీ, భారత దేశానికి కూడా ఇవి పూర్తిగా వర్తించగలవు. యుద్ధస్థితి కారణంగా ఉధృతంగా కొనసాగే కృషిలో ధనికులు మరింత ధనికులు, పేదలు మరింత పేదలు కాకుండా అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకొనవలసిందే. అయితే మనకు ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది వున్నది కనుక ఏ పని జరిగినా ప్రజాస్వామ్యబద్ధంగానే జరగాలి ప్రజలతో సమాలోచనల ద్వారానే జరగాలి. అంటే కేవలం ప్రభుత్వ ప్రతినిధులు ప్రభుత్వానికి ఇచ్ఛగించున్నవారినేకాక, ప్రభుత్వాభిప్రాయాన్ని వ్యతిరేకించేవారి భావాలను కూడా గమనించి, పరిశీలించాలి.

ఇలా పరిశీలనాంశంలో ప్రధానమైనది ఆర్థిక విధానం. అందులోను దేశంలోని పరిశ్రమలను ప్రభుత్వానికి, ప్రయివేటు రంగానికి అని రెండుగా కేటాయిస్తున్న పారిశ్రామిక విధాన తీర్మానంలో మార్పు, ప్రభుత్వరంగం, ప్రయివేటురంగం అనే తేడా లేకుండా అంతా ప్రజారంగం అనే ధోరణి పెరగాలి. ఇందులో గత 15 సంవత్సరాలలో సృష్టించిన వ్యతిరేక వాతావరణం తొలగింపబడాలి ఆ తర్వాత ప్రణాళికకు సంబంధించిన కేటాయింపులు, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధమైన ప్రాంతీయమైన, రాష్ట్రీయమైన అభిమానాలు, అనుమానాలు కూడా తొలగించాలి అన్ని ప్రాంతాలపట్ల ప్రభుత్వానికి సమదృష్టి కలదనేది కార్యాచరణలో నిరూపితం కావాలి కనీసం రాష్ట్ర ప్రభుత్వాల వాదనలు, అవసరాలు సమానంగా గుర్తించాలి రాష్ట్రీయ స్వపరిపాల

వకు సంబంధించిన కొన్ని హక్కులను అధికారాలను పునరుద్ధరించాలి గత పది హేను సంవత్సరాలలో పెరిగిన "స్టేటిజం" అనేది ఇలాంటి చర్యలద్వారా సన్నగిల్లి, ఆర్థిక వాతావరణంలో మార్పు రావడం కూడా వచ్చే పదేళ్ళ రాజకీయ చరిత్రకు అత్యవసరం

అయితే 1963 తొలి మూడు నెలల పరిణామాలను బట్టిచూస్తే, భారత ప్రభుత్వ ధోరణిలోనూ, ఆర్థిక విధానాలలోనూ ఎలాంటి మార్పు లేదనే నిశ్చయానికి రావలసి ఉంటుంది భారత వైదేశిక నీతి మారలేదు సరికదా, పశ్చిమ రాజ్యాలతోపాటు కమ్యూనిస్టు దేశాలనుంచి కూడా దేశ రక్షణావసరాలు పొంద డానికి ప్రయత్నం జరుగుతూవుంది రక్షణశాఖ అవసరాల దృష్ట్యా ప్రయివేటు రంగానికి కొన్ని అవకాశాలు కొత్తగా ఇచ్చినా, పారిశ్రామిక విధానంలో చెప్పుకొన తగిన మార్పు రాలేదు కాగా, ప్రణాళికపరంగా పెట్టుబడుల మొత్తాన్ని దేశ రక్షణావసరాల దృష్ట్యా పెంచారు కొన్ని పథకాలను కత్తిరించారు "స్టేటిజం" అనే దానిలో మార్పు రాకపోగా, ప్రభుత్వ శక్తిని ఇంకా పెంచుకుంటూ, పోగల సూచనలు చేస్తున్నారు రాష్ట్రీయ స్వపరిపాలన అనేది కూడా నామమాత్రమై పోయి, గత పదేండ్లకంటె మించిన విధంగా కేంద్రంలో పరిపాలనాధికారాలు స్థిరపడిపోయాయి.

ఇక సామాన్య ప్రజలకు సంబంధించినంతవరకు పన్నుల భారం 1963 బడ్జెట్టులో ఇంకా పెరిగింది నిత్య జీవితావసర వస్తువుల ధరలు హెచ్చిపోయాయి జీవనస్థాయి పెరుగుదల సంగతి అలావుంచి, నిత్య జీవితమే దుర్భరమైన పరిస్థితి ఏర్పడింది. పన్నుల భారంతోపాటు ధరలు కూడా పెరిగినవి గత పదేండ్లలో సంగతి ఎలా ఉన్నా, వచ్చే పదేండ్లలోను పరిస్థితులు ఇంకా క్లిష్టం కాగల సూచ నలు ఉన్నాయి బహుశా ఈ తరంవారు ఇలాంటి కష్ట నష్టాలను ఆర్థికంగా అనుభవించాలనేది ఒక శాపంగా ఉందని భావించడంలో తప్పులేదు

ఈ రకమైన క్లిష్ట పరిస్థితులకు ప్రజలు ఏదో ఒక విధంగా అలవాటు పడి, నిత్య జీవితంలో వాడకాలు తగ్గించుకొని, కుటుంబాలను పోషించుకుంటూ, వస్తున్నా, 1963 లో మరిరెండు కొత్త విధానాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి, ప్రజలలోని అన్ని వర్గాలకు కలవరపాటు కలిగించింది అందులో ఒకటి స్వర్ణం కంట్రోలు విధానం రెండవది నిర్బంధపు పొదుపు పథకం. దేశంలో ఆర్థికస్థితిగతులు, ప్రభుత్వ విధానాలు ఎలా ఉన్నప్పటికి, బంగారం అనేది ఒక ఆస్తిగా, తిరుగులేని సంపదగా, అలంకరణ వస్తువుగా ప్రజల మనస్సును హత్తుకొనివుంది రాజులు, రాజ్యాలు మారినా, ప్రజల చేతులలోని బంగారానికివున్న విలువ మారలేదు సాంఘిక మైన ఆచారంతో ముడిపడి, ప్రజల అభిమానాన్ని చూరగొన్న సంపదగా అది స్థిరపడివుంది అలాంటి బంగారం నిల్వలకు నగకట్టుకాని వానిని 14 క్యారెట్ల కు మించిన బంగారంతో నగలు తయారు చేయడానికి, అందుకు సంబంధించిన క్రయ విక్రయాలకు కంట్రోలును ప్రవేశపెట్టింది దీని ఫలితంగా ప్రభుత్వం ఆశించినట్టు ప్రజలవద్ద నిల్వవున్న నగకట్టుకాని బంగారం, ప్రభుత్వం ఖజానాకు చేరలేదు కాగా, బంగారు నగల వ్యాపారం స్తంభించిపోయి, ఆ వ్యాపారం మీద ఆధారపడిన వాణిజ్య వర్గాలకు, వంశ పరంపరగా స్వర్ణకారులుగావున్న వారి వృత్తులకు భంగం కలిగింది కొన్ని లక్షల కుటుంబాలకు నిరుద్యోగం ఏర్పడింది. సాంఘికమైన అలజడి, అసంతృప్తి పెంచింది అయినా ప్రభుత్వ విధానం మారదని ఒకటికి పదిసార్లు అధికార ప్రకటనలు జరిగాయి ఇక నిర్బంధ పొదుపు పథకమనేది నెలకు 125 రూపాయలకు పైన ఆదాయంకలవారందరికీ వర్తింప జేస్తున్నారు నూటికి మూడు రూపాయలు అనే పద్ధతిని తీసుకొని అయిదేళ్ళ అనంతరం నూటికి నాలుగు రూపాయల వడ్డీతో ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించగలమంటున్నారు ఇందులో రైతులు, కూలీలు అనే విచక్షణ లేకుండా విధిగా అందరూ పొదుపు చేయాలంటున్నారు దేశానికి ప్రమాదం సంభవించినప్పుడు ఇలాంటి చర్యలు తప్పనిసరి కాగలవు కాని, పన్నులభారం హెచ్చి, కరెన్సీనోట్ల చెలామణి పెరిగి, ధరలు ఆకాశాన్ని అంటుతున్న పరిస్థితులలో, డబ్బుకుగల కొనుగోలుశక్తి తగ్గినప్పుడు, పొదుపు అనేది అసాధ్యమని అందరికీ అనుభవం అయినా నిర్బంధంగా పొదుపు అనే దానితో అదనపు పన్ను చెల్లించవలసిన దానికంటె, ఆర్థిక ధరలకు తలొగ్గిన దానికంటె, మానసికమైన బాధను భారత పౌరులు పొందినమాట నిజం ఆర్థికంగా, సాంఘికంగా నానాటికీ పెరిగిపోయే ఈ అసంతృప్తి, వచ్చే పదేళ్ళలోను ఏదో ఒక రకమైన రాజకీయ రూపాన్ని పొందడం సంభవం దీని ఫలితం రాజకీయ రూపాన్ని పొందడం తథ్యము దీని ఫలితంగా కమ్యూనిస్టుచైనా [illegible] రాజకీయ అస్థిరత్వం సాంఘిక కల్లోలం రూపంలో భరతదేశం అనుభవించిన అనుభ వించవచ్చు

కావ్యకళ

చ. వలువు జటాటవిం గుసుమవల్లరులై, చదవేటి నీటి నె
త్తలములను మించు క్రొమ్మెరువు తండములై, తలసుట్టు బాము మే
నలువడు కుప్పసంపు బొరలై చెలువాగు సితేందు చంద్రికల్
నెలయఁగఁ జేయు మన్మథ మనఃపిత కావ్యకళా ఘనాదతిన్

ఎఱ్ఱన నృసింహ పురాణము.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7 Thambuchetty Street Madras-1. Chief Editor, S. Sambhu Prasad.

శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ పరశివాభ్యాం నమః

శ్రీ శోభకృన్నామ సంవత్సర పూర్ణశాస్త్రీయ (ఆంధ్రపత్రికా) పంచాంగమ్

బ్రహ్మశ్రీ శ్రీమత్పిడపర్తి చినపూర్ణార్యసిద్ధాన్తినః ద్వితీయ పుత్రేణ సుబ్రహ్మణ్యశాస్త్రిణా ప్రణీతమ్

సహచరయుతాభ్యాం తత్తనయౌ చినకృష్ణమూర్తిశాస్త్రీ, సుబ్రహ్మణ్యశాస్త్రీచ

విఘ్నేశ విధిమార్తండ చంద్రేంద్రోపేంద్ర వందిత। నమో గణపతే తుభ్యం బ్రహ్మాణాం బ్రహ్మణస్పతే.

వేదమయీం నాదమయీం వరవపోద్య బిందుమయీం

మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వవికృతిమయీం.

గమనిక

ఈ సంవత్సరమున రాజు గురుడు. మంత్రి సూర్యుడు. సర్వసస్య సముదాయము ౧౬ వీసములలో ౫ వీసముల పంట ఫలించును. యముడు పశుపాలకుడు అగుటవలన పశువులకు అనారోగ్యాది కారణములచేతను, తృణాద్యభావము చేతను క్షీరసమృద్ధి తగ్గును. సగంయాం దార్ద్రాప్రవేశము. ౨ కుంచముల వర్షము. క్రోధి సంవత్సరమున చైత్ర మధికమాసము సంభవించును. క్రోధి సంవత్సర చైత్ర శు ౧ ఆదివారం లగాయతు గంగానదీ పుష్కర ప్రారంభం. ఆషాఢ శు ౧౫ శనివారం కించిన్న్యూన త్రిపాదగ్రాస చంద్రగ్రహణము. పౌష శు ౧౫ సోమవారమున చూడామణి నామక ముచ్యమానోదయ చంద్రగ్రహణమున్ను కలుగును. ఇందులోపల కుయ మాస నిర్ణయము వ్రాయబడినది. గమనించగోరెదము. (7 పే. చూ)



మౌఢ్యములు

వత్సరాది లగాయతు (5 ఏప్రియల్ 1963) చైత్రశు ౧౨ శుక్రవార పర్యంతం గురు మౌఢ్యము. (3 ఆగస్టు 1963) శ్రావణ శు ౧౩ శనివార ప్రభృ॥ (3 అక్టోబరు 1963) ఆశ్వయుజ ౧౬ గురువార పర్యం॥ శుక్ర మౌఢ్యము.

కల్యాద్యబ్దాః	౫౦౬౪
శాలివాహనశకః	౧౮౮౫
ఫసలీసన్	౧౩౭౨-౭౩
హిజరీసన్	౧౩౮౨-౮౩
క్రీస్తుశకం	1963-64
భారత స్వాతంత్ర్య శకః	16-17

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు-1.

పంచాంగ పద్ధతి వివరణము

ఇందు కాలమానము తిథినక్షత్ర వర్జ్య మహాపాతలు ఘటికలలోను, గంటలలోను కూడ చూపబడినవి. యోగ-కరణ-అమృత గ్రహప్రవేశములు ఘటికలలో మాత్రము చూపబడినవి. శుభముహూర్తములు, దుర్ముహూర్తములు గంటలలో మాత్రం చూపబడినవి. భారత ప్రభుత్వమువారి నియమింపబడిన కాలెండరు రిఫార్మ్ కమిటీ వారి నిర్ణయము ననుసరించి ప్రకటించబడిన ఇండియన్ ఎఫ్‌మెరీసు—అండ్ నాటికల్ ఆల్మనాకునకు సరిపడునట్లు చూపబడినవి. నూతన వేధశాలలయందు కనుగొనబడిన భూకేంద్రమునకు సరిపడు వాస్తవిక రవి చంద్రులచే సాధించబడిన తిథ్యాదికము-గ్రహసంచారము ఇందు ప్రాధాన్యముగచూపబడినది. ఈ తిథ్యాది గ్రహ సంచారములే పంచాంగమున వ్రాసినట్లు ఆకసమున పరిపడుచున్నవి పూర్వపద్ధతి పంచాంగముకూడ ఇందు సంగ్రహముగ చూపబడినది ప్రతిదినమందును లగ్నాంతకాలములును చూపబడినవి. నిరయన గ్రహస్ఫుటములును చూపబడినవి. ఇందు తిథ్యాది ఘటికలు-ఉదయాస్తమయములు - శుభముహూర్తములు విజయవాడకు చూపబడినవి. ఇందివ్వబడిన దేశాంతర చక్రముల ననుసరించి తత్తన్నగరవాసులు సంస్కరించుకొనినచో అచటకును సరిపడును-అట్లు గ్రహించగోరెదము ఇందు వేదాంగ జ్యోతిషమున సూచించబడిన అశ్విన్యాదిని గ్రహించి పంచాంగ రచన చేయుటచే వైదికము, సనాతనముకూడ యగుచున్నది. 10 అక్షాంశ లగాయతు, 30 అక్షాంశవరక్కు లగ్నప్రమాణములివ్వబడినవి శాస్త్రమునకు-ప్రత్యక్షమునకు సముచితమై యొప్పు ఈ పంచాంగమును గ్రహించి శ్రౌతస్మార్తాది సత్కర్మల నాచరించ గోరుచున్నాము.

దేశాంతర చక్రము

	చైత్ర మేష	వైశాఖ వృషభ	జ్యేష్ఠ మిథున	ఆషాఢ కర్కాట	శ్రావణ సింహ	భాద్ర కన్యా	ఆశ్వీజ తులా	కార్తిక వృశ్చిక	మార్గశిర ధనుః	పౌష మకర	మాఘ కుంభ	ఫాల్గున మీన
మైసూరు	—౩౯	—౪౯	—౫౬	—౫౯	—౫౬	—౪౯	—౩౯	—౩౦	—౨౩	—౨౦	—౨౩	—౩౦
బెంగుళూరు	—౩౦	—౩౭	—౪౪	—౪౮	—౪౪	—౩౭	—౩౦	—౨౨	—౧౬	—౧౪	—౧౬	—౨౨
అనంతపురం	—౩౦	—౩౪	—౩౮	—౩౯	—౩౮	—౩౪	—౩౦	—౨౬	—౨౩	—౨౧	—౨౩	—౨౬
బళ్లారి	—౩౮	—౪౦	—౪౩	—౪౪	—౪౩	—౪౦	—౩౮	—౩౪	—౩౨	—౩౧	—౩౨	—౩౪
కర్నూలు	—౨౬	—౨౮	—౨౭	—౨౯	—౨౭	—౨౮	౨౬	—౨౪	—౨౩	—౨౨	—౨౩	—౨౪
హైదరాబాదు	—౨౧	—౨౦	—౧౭	—౧౭	—౧౭	—౨౦	౨౧	—౨౩	—౨౫	—౨౫	—౨౫	—౨౩
వరంగల్లు	—౧౦	— ౮	— ౪	— ౩	— ౪	— ౮	—౧౦	—౧౩	—౧౬	—౧౮	—౧౬	—౧౩
తిరుపతి	—౧౩	—౧౯	—౨౪	—౨౮	—౨౪	—౧౯	—౧౩	— ౮	— ౨	+ ౦	— ౨	— ౮
నెల్లూరు	— ౬	—౧౧	—౧౪	—౧౬	—౧౪	—౧౧	— ౬	— ౨	+ ౨	+ ౪	+ ౨	— ౨
కుంభకోణం	—౧౨	—౨౪	—౩౪	—౩౭	—౩౪	—౨౪	—౧౨	— ౦	+ ౯	+౧౩	+ ౯	— ౦
కాంచీపురం	— ౯	—౧౮	—౨౪	—౨౬	—౨౪	—౧౮	— ౯	— ౧	+ ౬	+ ౭	+ ౬	— ౧
మద్రాస్	— ౪	—౧౧	—౧౮	—౨౦	—౧౮	—౧౧	— ౪	+ ౪	+౧౦	+౧౨	+౧౦	+ ౪
భద్రాచలం	+ ౩	+ ౫	+ ౮	+ ౭	+ ౮	+ ౫	+ ౩	+ ౦	— ౨	— ౩	— ౨	+ ౧
బందరు	+ ౫	+ ౫	+ ౪	+ ౪	+ ౪	+ ౫	+ ౫	+ ౬	+ ౮	+ ౮	+ ౮	+ ౬
రాజమండ్రి	+౧౧	+౧౩	+౧౩	+౧౪	+౧౩	+౧౩	+౧౧	+౧౦	+ ౯	+ ౯	+ ౯	+౧౦
విజయనగరం	+౨౭	+౩౨	+౩౪	+౩౬	+౩౪	+౩౨	+౨౭	+౨౪	+౨౧	+౨౦	+౨౧	+౨౪
బరహంపురం	+౪౨	+౪౭	+౫౩	+౫౫	+౫౩	+౪౭	+౪౨	+౩౬	+౩౧	+౨౯	+౩౧	+౩౬

సూచన

విజయవాడనుండి భారత ప్రభుత్వము వారిచే నిర్ణయింపబడిన చైత్రాది మాసారంభము (అనగా మేషాది సాయన మాసారంభము) నందు కలుగు దేశాంతర విఘటికలు యీ పై చక్రమునందు చూపబడినవి. స్వగ్రామమునకు సమీపమందున్న పట్టణమునకు అధిప మాసాదినందు గల విఘటికలను యీ చక్రమునను సరించి విజయవాడకు పశ్చిమదేశములయందుండువారు యీ పంచాంగమందలి తిథ్యాదులలో తీసివేయగాను, ప్రాగ్దేశములవారు కలుపగాను స్వస్థానమునకు సూర్యోదయాది తిథ్యాది కాలము లగుచున్నవి. యీ విజయవాడ యామ్యోత్తర రేఖకు సమీపమందుండు స్థలములలో ఉత్తర దేశములవారు ఇందు ఆయా మాసములలో చూపిన +, — ధనర్ణ చిహ్నములను గురించి సంస్కరించుకొన వలయును. ఇందు చూపిన విఘటికలు మాసాదియందు చూపబడినవి. మాసమధ్యయందు త్రైరాశికముచే దేశాంతరమును గ్రహించి సంస్కరించినచో సూర్యోదయాది స్వస్థల తిథ్యాది కాలములగును. ఇష్టగ్రామమునకు సూర్యోదయ గంటలు పై ప్రకారము దేశాంతర విఘటికల కగు నిమిషములను ఈ విజయవాడ కగు సూర్యోదయ గంటలలో ధనర్ణ చిహ్నములకు వ్యత్యస్తముగా (అనగా విజయవాడకు పశ్చిమదేశమందుండువారు కలుపగను, ప్రాగ్దేశవాసులు తీసివేయగను) సంస్కరించినయెడల స్టాండర్డ్ టైము ననుసరించి ఇష్టగ్రామమునకు సూర్యోదయ గంటలగును; ఈ ప్రకారము సూర్యాస్తమయ కాలమును చేయదగును.

లగ్నాంత సారణియందు దేశాంతర చక్రము

	మీన	మేష	వృష	మిథు	కర్క	సింహ	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభ
మైసూరు	+19	+22	+24	+28	+20	+17	+13	+10	+ 8	9	+11	+15
బెంగుళూరు	+14	+17	+19	+18	+16	+13	+10	+ 7	+ 5	+ 6	+ 8	+11
అనంతపురం	+13	+15	+15	+15	+14	+12	+11	+ 9	+ 9	+ 9	+10	+21
బళ్లారి	+16	+17	+17	+17	+16	+15	+14	+13	+12	+13	+13	+15
కర్నూలు	+11	+11	+12	+11	+11	+10	+10	+ 9	+ 9	+ 9	+10	+10
హైదరాబాదు	+ 8	+ 7	+ 7	+ 7	+ 8	+ 8	+ 9	+10	+10	+10	+ 9	+ 9
వరంగల్లు	+ 3	+ 2	+ 1	+ 1	+ 2	+ 4	+ 5	+ 6	+ 7	+ 6	+ 5	+ 4
తిరుపతి	+ 7	+ 9	+11	+10	+ 8	+ 6	+ 3	+ 1	— 0	+ 0	+ 2	+ 5
నెల్లూరు	+ 4	+ 5	+ 6	+ 6	+ 5	+ 3	+ 1	— 1	— 1	— 1	+ 0	+ 2
మదరాస్	+ 4	+ 6	+ 8	+ 7	+ 5	+ 2	— 1	— 4	— 5	— 4	— 2	+ 1
కుంభకోణం	+ 9	+13	+15	+14	+11	+ 6	+ 1	— 3	— 5	— 4	— 1	+ 4
కాంచీపురం	+ 6	+ 9	+10	+10	+ 7	+ 4	+ 1	— 2	— 3	— 3	— 0	+ 3
భద్రాచలం	— 2	— 3	— 3	— 3	— 2	— 1	— 0	+ 1	+ 1	+ 1	+ 0	— 1
బందరు	— 2	— 2	— 2	— 2	— 2	— 2	— 2	— 3	— 3	— 3	— 3	— 2
రాజమండ్రి	— 5	— 5	— 5	— 5	— 5	— 5	— 4	— 4	— 4	— 4	— 4	— 4
విజయనగరం	—12	—14	—14	—14	—13	—12	—10	— 9	— 8	— 8	— 9	—11
బరహంపురం	—19	—21	—22	—22	—20	—17	—15	—13	—11	—12	—14	—16

ఇందు చూపబడిన లగ్నాంతకాలములు స్టాండర్డు టైము ననుసరించి విజయవాడకు లగ్నాంతకాలము లగుచున్నవి. ఇతరదేశములవారు ఈ చూపబడిన దేశాంతర చక్రము ననుసరించి, ఆయా లగ్నాంత కాలములకు చూపబడిన నిమిషములను, విజయవాడకు పశ్చిమదేశమున నుండు వారలు ఆయా కాలములలో కలుపగాను, ప్రాగ్దేశములయందుండువారు తీసివేయగను, స్టాండర్డు టైముననుసరించి ఇష్టమగు ఆయా నగరములకు లగ్నాంత కాలము లగును.

భారతదేశమున ఆ యా అక్షాంశ ప్రదేశములకు మేషాది నిరయణ రాశి ప్రమాణములు — ఘటికలు-విఘటికలు-పరలు.

అక్షాంశ:	మేషము	వృషభము	మిథునము	కర్కాటకము	సింహము	కన్య	తుల	వృశ్చికం	ధనుస్సు	మకరం	కుంభం	మీనం
	ఘ విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ విఘ.పర.	ఘ.విఘ.పర.	ఘ విఘ.పర.	ఘ.విఘ.పర.
10	౪-౩౫-౧౬	౫- ౮-౧౦	౫-౨౮-౧౧	౫-౨౦- ౧	౫- ౨-౧౯	౪-౫౭-౫౧	౫-౧౧-౧౩	౫-౨౭-౨౧	౫-౨౦-౫౧	౪-౫౦-౧౬	౪-౨౨-౧౭	౪-౧౬-౧౪
11	౪-౩౩-౨౬	౫- ౭-౧౦	౫-౨౮-౩౫	౫-౨౧-౩౭	౫- ౪-౨౨	౪-౫౯-౫౯	౫-౧౩- ౪	౫-౨౮-౨౦	౫-౨౦-౨౮	౪-౪౮-౪౪	౪-౨౦-౧౪	౪-౧౪- ౬
12	౪-౩౧-౩౪	౫- ౬-౧౧	౫-౨౮-౫౭	౫-౨౩- ౫	౫- ౬-౨౬	౫- ౨- ౮	౫-౧౪-౫౫	౫-౨౯-౨౦	౫-౨౦- ౫	౪-౪౭-౧౨	౪-౧౮-౧౦	౪-౧౧-౫౭
13	౪-౨౯-౪౧	౫- ౫-౧౧	౫-౨౯-౨౦	౫-౨౪-౩౮	౫- ౮-౩౧	౫- ౪-౧౮	౫-౧౬-౪౭	౫-౩౦-౨౧	౫-౧౯-౪౨	౪-౪౫-౩౮	౪-౧౬- ౫	౪- ౯-౪౮
14	౪-౨౭-౪౮	౫- ౪- ౯	౫-౨౯-౪౪	౫-౨౬-౧౨	౫-౧౦-౩౮	౫- ౬-౨౮	౫-౧౮-౪౧	౫-౩౧-౨౧	౫-౧౯-౧౯	౪-౪౪- ౪	౪-౧౩-౫౯	౪- ౭-౩౭
15	౪-౨౫-౫౩	౫- ౩- ౯	౫-౩౦- ౭	౫-౨౭-౪౭	౫-౧౨-౪౫	౫- ౮-౩౯	౫-౨౦-౩౬	౫-౩౨-౨౩	౫-౧౮-౫౫	౪-౪౨-౨౯	౪-౧౧-౫౨	౪- ౫-౨౫
16	౪-౨౩-౫౮	౫- ౨- ౭	౫-౩౦-౩౦	౫-౨౯-౨౩	౫-౧౪-౫౩	౫-౧౦-౫౩	౫-౨౨-౩౧	౫-౩౩-౨౫	౫-౧౮-౩౧	౪-౪౦-౫౩	౪- ౯-౪౩	౪- ౩-౧౨
17	౪-౨౨- ౧	౫- ౧- ౩	౫-౩౦-౫౫	౫-౩౧- ౧	౫-౧౭- ౨	౫-౧౩- ౮	౫-౨౪-౨౮	౫-౩౪-౨౮	౫-౧౮- ౭	౪-౩౯-౧౬	౪- ౭-౩౪	౪- ౦-౫౭
18	౪-౨౦- ౩	౪-౫౯-౫౯	౫-౩౧-౨౦	౫-౩౨-౩౯	౫-౧౯-౧౩	౫-౧౫-౨౪	౫-౨౬-౨౭	౫-౩౫-౩౨	౫-౧౭-౪౨	౪-౩౭-౩౭	౪- ౫-౨౩	౩-౫౮-౪౧
19	౪-౧౮- ౩	౪-౫౮-౫౪	౫-౩౧-౪౫	౫-౩౪-౧౯	౫-౨౧-౨౬	౫-౧౭-౪౧	౫-౨౮-౨౭	౫-౩౬-౩౭	౫-౧౭-౧౭	౪-౩౫-౫౮	౪- ౩- ౯	౩-౫౬-౨౪
20	౪-౧౬- ౧	౪-౫౭-౪౮	౫-౩౨-౧౦	౫-౩౬- ౦	౫-౨౩-౪౧	౫-౨౦- ౧	౫-౩౦-౨౮	౫-౩౭ ౪౨	౫-౧౬-౫౩	౪-౩౪-౧౬	౪- ౦-౫౫	౩-౫౪- ౫
21	౪-౧౩-౫౮	౪-౫౬-౪౧	౫-౩౨-౩౬	౫-౩౭-౪౩	౫-౨౫-౫౭	౫-౨౨-౨౨	౫-౩౨-౩౧	౫-౩౮-౪౯	౫-౧౬-౨౭	౪-౩౨-౩౩	౩-౫౮-౩౯	౩-౫౧-౪౪
22	౪-౧౧-౫౨	౪-౫౫-౩౪	౫-౩౩- ౨	౫-౩౯-౨౭	౫-౨౮-౧౫	౫-౨౪-౪౫	౫-౩౪-౩౬	౫-౩౯-౫౭	౫-౧౬- ౧	౪-౩౦-౪౯	౩-౫౬-౨౧	౩-౪౯-౨౧
23	౪- ౯-౪౫	౪-౫౪-౨౫	౫-౩౩-౨౮	౫-౪౧-౧౪	౫-౩౦-౩౫	౫-౨౭-౧౦	౫-౩౬-౪౩	౫-౪౧- ౭	౫-౧౫-౩౩	౪-౨౯- ౩	౩-౫౪- ౧	౩-౪౬-౫౬
24	౪- ౭-౩౭	౪-౫౩-౧౪	౫-౩౩-౫౫	౫-౪౩- ౨	౫-౩౨-౫౮	౫-౨౯-౩౭	౫-౩౮-౫౩	౫-౪౨-౧౭	౫-౧౫- ౬	౪-౨౭-౧౫	౩-౫౧-౩౯	౩-౪౪-౨౮
25	౪- ౫-౨౫	౪-౫౨- ౨	౫-౩౪-౨౩	౫-౪౪-౫౨	౫-౩౫-౨౨	౫-౩౨- ౬	౫-౪౧- ౩	౫-౪౩-౨౯	౫-౧౪-౩౯	౪-౨౫-౨౫	౩-౪౯-౧౪	౩-౪౧-౫౯
26	౪- ౩-౧౧	౪-౫౦-౪౮	౫-౩౪-౫౨	౫-౪౬-౪౪	౫-౩౭-౫౦	౫-౩౪-౩౮	౫-౪౩-౧౭	౫-౪౪-౪౩	౫-౧౪-౧౧	౪-౨౩-౩౨	౩-౪౬-౪౭	౩-౩౯-౨౭
27	౪- ౦-౫౪	౪-౪౯-౩౪	౫-౩౫-౨౦	౫-౪౮-౩౯	౫-౪౦-౧౯	౫-౩౭-౧౩	౫-౪౫-౩౪	౫-౪౫-౫౮	౫-౧౩-౪౧	౪-౨౧-౩౮	౩-౪౪-౧౭	౩-౩౬-౫౩
28	౩-౫౮-౩౫	౪-౪౮-౧౭	౫-౩౫-౫౧	౫-౫౦-౩౫	౫-౪౨-౫౨	౫-౩౯-౫౦	౫-౪౭-౫౩	౫-౪౭-౧౪	౫-౧౩-౧౨	౪-౧౯-౪౧	౩-౪౧-౪౪	౩-౩౪-౧౫
29	౩-౫౬-౧౪	౪-౪౬-౫౮	౫-౩౬-౨౧	౫-౫౨-౩౫	౫-౪౫-౨౭	౫-౪౨-౩౧	౫-౫౦-౧౫	౫-౪౮-౩౩	౫-౧౨-౪౧	౪-౧౭-౪౧	౩-౩౯- ౯	౩-౩౧-౩౪
30	౩-౫౩-౪౮	౪-౪౫-౩౮	౫-౩౬-౫౨	౫-౫౪-౩౮	౫-౪౮- ౬	౫-౪౫-౧౪	౫-౫౨-౪౦	౫-౪౯-౫౪	౫-౧౨-౧౦	౪-౧౫-౩౯	౩-౩౬-౨౯	౩-౨౮-౫౧

N. B. పది అక్షాంశ ప్రదేశములనుండి ముప్ఫది అక్షాంశ ప్రదేశముల వరకు గల ప్రాంతములకు ఈ మేషాది నిరయణ లగ్న ప్రమాణములను లెక్కించడమైనది. భారతదేశమున ప్రాంతీయముగా ఈ లగ్న ప్రమాణములను వాడుకొనవచ్చును.

విజయవాడ ప్రాంతములకు
మేషాది నిరయణ లగ్న ప్రమాణములు—పుష్కరలు

లగ్న ప్రమాణములు			పుష్కర ప్రమాణములు		
మేషము	౪-౨౩	గం 1-45	మేషము	౩- ౪	గం 1-14
వృషభము	౫- ౨	గం 2- 1	వృషభము	౨-౨౦	గం 0-56
మిథునము	౫-౩౦	గం 2-12	మిథునము	౪-౨౪	గం 1-46
కర్కాటకము	౫-౩౧	గం 2-12	కర్కాటకము	౧-౧౭	గం 0-31
సింహము	౫-౧౬	గం 2- 6	సింహము	౩-౪౧	గం 1-28
కన్య	౫-౧౨	గం 2- 5	కన్య	౨-౨౬	గం 0-58
తుల	౫-౨౪	గం 2-10	తుల	౪-౧౯	గం 1-44
వృశ్చికం	౫-౩౪	గం 2-14	వృశ్చికం	౧-౧౮	గం 0-31
ధనుస్సు	౫-౧౮	గం 2- 7	ధనుస్సు	౩-౪౩	గం 1-29
మకరం	౪-౪౦	గం 1-52	మకరము	౨-౧౧	గం 0-52
కుంభము	౪- ౮	గం 1-39	కుంభము	౩-౧౮	గం 1-19
మీనము	౪- ౨	గం 1-37	మీనము	౦-౫౬	గం 0-22

గత లగ్నాంతకాలములో ముహూర్తలగ్న సంబంధమైన పుష్కర గంటలను కలిపిన శుభ ముహూర్త లగ్నమందు పుష్కర సమయము వచ్చును.

రాజమండ్రి ప్రాంతములకు
మేషాది నిరయణ రాశి ప్రమాణములు

మేషస్య	౪-౨౨	తులాయాః	౫-౨౪
వృషభస్య	౫- ౧	వృశ్చికస్య	౫-౩౫
మిథునస్య	౫-౩౧	ధనుషః	౫-౧౮
కర్కాటకస్య	౫-౩౧	మకరస్య	౪-౩౯
సింహస్య	౫-౧౭	కుంభస్య	౪- ౮
కన్యాయాః	౫-౧౩	మీనస్య	౪- ౧

విజయనగర ప్రాంతములకు
మేషాది నిరయణ రాశి ప్రమాణములు

మేషస్య	౪-౨౦	తులాయాః	౫-౨౭
వృషభస్య	౫- ౦	వృశ్చికస్య	౫-౩౬
మిథునస్య	౫-౩౧	ధనుషః	౫-౧౭
కర్కాటకస్య	౫-౩౩	మకరస్య	౪-౩౮
సింహస్య	౫-౧౯	కుంభస్య	౪- ౫
కన్యాయాః	౫-౧౬	మీనస్య	౩-౫౮

అయనాంశలు { ఇండియా ‌ఆల్మనాకు ప్రకారం (వేదాంగ జ్యోతిషోక్త ధనిష్ఠాది) 23°-20'-33'' చైత్రపక్షప్రకారం 23°-19'-21'' అయనగతి 50'',26

మి	వృ	మే	మీ
			ర.చం. బు.శు.
రా.కు	వర్షలగ్నం		శు
			కే. శ
ల			

మి	వృ	మే	మీ
		ర బు	ల. శు
కు. రా	జగల్లగ్నం		శు
			శ. కే
		చం	

వర్షలగ్నమున లగ్నాధిపతియగు బుధునకు సప్తమమందు నీచస్థితి—వ్యయాధిపతి సంబంధము మరియు సప్తమ రాజ్యాధిపతియగు గురునితో సహస్థితి. వర్ష లగ్నాపేక్షయా భాగ్యరాజ్యాధిపతులగు బుధ శుక్రులకు ద్విర్ద్వాదశస్థితి. వర్షలగ్నాపేక్షయా ఏ కోణాధిపతికి కేంద్రాధిపతి సంబంధములేదు. నాలుగు కేంద్రాధిపతులకు లాభ వ్యయాధిపతులతో సంబంధం. తృతీయాష్టమాధిపతి సంబంధము ధనభాగ్యాధిపతియగు శుక్రునకు కలదు. పంచమాధిపతి శనికి తృతీయాష్టమాధిపతి కుజ సంబంధము—రాహు కేతు సంబంధము గావున రాష్ట్ర ప్రభుత్వమునందు అభివృద్ధి పరిశీలించ చాల మందగించునా యనిపించుచున్నది. కొన్ని అత్యవసర ప్రణాళికలకు అవరోధములు కనుపించుచున్నవి. నిర్మాణదశయందున్న అభివృద్ధి కార్యక్రమములు ఆర్థికలేమిచే అభివృద్ధి కొరత పడి మధ్యరంగమున నిలచిపోవుటకును ఆధారములు కనపడుచున్నవి మరియు ఆంధ్రరాష్ట్రమున జల విద్యుదభివృద్ధి పథకములకు—కొన్ని కట్టడములకు తీవ్ర వ్యతిరేకత కనుపించుచున్నది స్వవర్గమునందు—ప్రతిపక్షము నందుగూడ నిమ్నోన్నత పరిస్థితులు కలుగుటచే పూహాతీతమగు మార్పులు వచ్చుటకును సావకాశము కలదు—మొత్తం రాష్ట్రప్రభుత్వం సాధించుటగాని, సాధించుటకు సహాయ సంపాదనకాని జరుగుటకు కేంద్రమున అనుకూల పరిస్థితులు కానరావు మనకంటె మన ఇరుగుపొరుగు రాష్ట్రములు కేంద్రప్రభుత్వమునందు ఎక్కువవలుకుబడిని సంపాదించుటకు సావకాశము కలదు—జగల్లగ్నాపేక్షయా లగ్నమునందు లగ్నాధిపతి గురుస్థితి భాగ్య రాజ్యాధిపతులగు గురు, కుజుల కన్యోన్యస్థితి లాభాధిపతికి లాభస్థితి, పంచమ భాగ్యాధిపతులగు చంద్ర కుజులకు లగ్న రాజ్యాధిపతియగు గురు సంబంధము పంచమ భాగ్యాధిపతుల కన్యోన్య పరివర్తనము. మొత్తము ఈ సంవత్సరమునందు ఇరుగుపొరుగు దేశములతో తగాదాలు కొంతవరక్కు చాలాభాగం తగ్గి, సుస్థిరత ఏర్పడుటకు సావకాశమెక్కువగ లభించును— భారతదేశము చేపట్టిన శాంతివలన సర్వసామాన్య సంక్షేమము కలుగును మరియు 1962 ఫిబ్రవరిలో వచ్చిన అష్టగ్రహకూటమి ఫలము ఈవత్సరములో పూర్వార్ధమగు వరక్కు తత్సంబంధమగు ఫలితము తప్పదనిపించుచున్నది. మొత్తం ఈ వత్సరమునందు వానలు తక్కువ యనిపించుచున్నది మెట్ట ప్రదేశములనగా వర్షాధార భూములు స్వల్పమగు ఫలము కలిగి తోచుచున్నది నదీ మాతృకలు విశేషముగ ఫలించును. యుద్ధభీతి తీరుననియు చెప్ప సావకాశములేదు

సంవత్సర ఫలము

ఈ సంవత్సరమున రాజును, సస్యాధిపతియు, నీరసాధిపతియు, కుజుడు—మంత్రి సూర్యుడు—సేనాధిపతియు, వర్షాధిపతియు, మేఘాధిపతియు శని—ధాన్యాధిపతి చంద్రుడు—రసాధిపతి గురుడు—ఇట్లు నవనాయకులలోను ఏడు ఆధిపత్యములు పాపులకైనవి పశుపాలకుడు యముడు పశువులను దొడ్డియందుంచువాడు దొడ్డినుండి విడిపించువాడును బలరాముడు పగటియందార్ద్రా ప్రవేశము 2 కుంచముల వర్షము సంవత్సరాది మొదలు మాఘ శు ౧౩ సోమవార పర్యంతం వృద్ధగోపకుని హస్తమందును, నాటినుండి వత్సరాంతమువరకు వేశ్య బాలిక హస్తమందును కుంచముండును. సర్వసస్య సముదాయమగు పదునారు వీసములలో 5 వీసముల పంట ఫలించును. నదీ మాతృకలు పుష్కలముగ ఫలించును. అయినను "సస్యంతు గృహమాగతం" అనుటకు సావకాశముగ కొంత భయము దక్కదనిపించుచున్నది. చైత్ర శుద్ధ ౧౨ శుక్రవారం పర్యంతం గురుమౌఢ్యం ది 3 ఆగస్టు 1963 శ్రవణ శు ౧౩ శనివార ప్రభృతి 3 అక్టోబరు 63 ఆశ్వయుజ శు ౧౫ వ గురువార పర్యంతం శుక్రమౌఢ్యము—ఆషాఢ శు ౧౫ శనివారమున కించిన్న్యూన త్రిపాదగ్రాస చంద్రగ్రహణం, ఈ పౌష శు ౧౫ సోమవాసరమున ముఖ్య మానోదయ చూడామణి నామకఖచ్ఛన్న చంద్రగ్రహణం క్రోధిసంవత్సరమునవచ్చు అధికచైత్రము మామూలు అధిక మాసమువంటిది వచ్చును. 15 మార్చి 1964 క్రోధిసంవత్సర అధిక చైత్ర శు 1 లగాయతు సార్ధ త్రికోటితీర్థ సహిత గంగానదీ పుష్కర ప్రవేశం.

సర్వేషాం సమస్త సన్మంగళానిభవంతు శ్రీ శ్రీ శ్రీ

వర్ష ఫల సారాంశము

వత్సరాది లగాయతు పూర్ణిమ ప్రాంతము వరక్కు మధ్యే మధ్యే మేఘాడంబరము కల్గును. బహుళములో గాడ్పు లధికముగ నుండియు, అమా ప్రాంతమున అచటచట వడగళ్ల వానయు కల్గును. వైశాఖమాసమున తీవ్రమగు ఎండలు కాయును ఆద్యంతములయందు ఉడుకు వానలు పడుటకు సావకాశముకలదు. పూర్ణిమా ప్రాంతము నుండియు, తొలకరించిన లక్షణములు పొడసూపును జ్యేష్ఠమాసమంతయు ఎండలు కాయుచున్నను విత్తనములు అంటుటకు, అరటి తోటలకు, మెట్టపైరులకు అనువగు వర్షములు పడును. ఇందు శుక్లములో పూర్వార్ధమున దేశమంతటను సస్యోచితవృష్టి కలుగును. ఆషాఢ మాసమున మాసాదినుండియు, మధ్య మధ్య తెరపి గల్గుచున్నను, సస్యానుకూలమగు వర్షములు సంభవించవచ్చును. బహుళములో ఉత్తరార్ధమున ఆంధ్రదేశ తూర్పు భాగమున రాయలసీమ ప్రాంతమునను వర్షమునకై నిరీక్షింతురు. ఇందు శుద్ధమున ఏరులు, వాగులు పొంగుటకును సావకాశము కలదు శ్రావణ మాసమున పూర్ణిమవరక్కు దేశమంతటను వర్షమునకై తహతహలాడుదురు గాలిచే కొన్ని తావులయందు సస్యహానియు కల్గును పూర్ణిమ లగాయతు చక్కటి వర్షములు కలిగి, గోదావర్యాది నదులు చిన్న, చిన్న ఏరులు, వాగులు ప్రవహించును. భాద్రపదమున సంపూర్ణముగ ప్రబలమగు యోగావయోగములు కల్గుట వలనను సాముదాయికముగ ఈ సంవత్సరము స్వల్పమగు ఫలము కలది యగుటచేతనున్ను, కొన్ని దేశములయందు నదులు, వాగులు, ఏరులు పొంగి, హద్దులు దాటుటచే సస్యనష్టము. కొన్ని దేశములయందు తుపానులచే సస్యనష్టము కొన్ని దేశములయందు వర్షలేమిచే సస్యహాని కొన్ని దేశములయందు సస్యానుకూలముకల్గి, విచిత్రముగ నుండునటనిపించుచున్నది. బహుళమున దేవమాతృక భూములయందు కర్షకులు వర్షమునకై నిరీక్షింతురు ఈ మాసమున తిర్గి, గోదావర్యాది నదులు, కొన్ని ఏరులు, వాగులు సామాన్యముగ ప్రవహించును ఆశ్వయుజ శుక్లమున సాధారణ వర్షములు కలిగినను కొన్నిచోట్ల వాయుపీడయు కల్గును. బహుళమున దీపావళి ప్రాంతమున గాలితోకూడిన వర్ష యోగములును కలవు సంపర్ప కార్తిక మాసమున పూర్ణిమ దాటినది లగాయతు వర్షకాల నివృత్తి చిహ్నములు స్పష్టముగ కనుబడును సస్యోచిత గాలియు వీచును. నిజకార్తిక మార్గశీర్ష యుగళీ భూతక్షయ మాసమున (సవం. డిశం) దట్టముగు హిమపాతము కొన్నిచోట్ల కల్గును బహుళమున కొద్ది వర్ష సూచనయు కలదు. పౌషమాసమున మేఘాడంబరము అధికముగ స్వల్పవర్షము కలుగును మాఘమాసము యథోచితముగ నుండును. ఫాల్గున అమా ప్రాంతమున మన్యప్రదేశములయందచ్చటచ్చట వర్షభీతి కలుగును.

చంద్ర గ్రహణము

నీ తత్సంవత్సర ఆషాఢ శు 15 వా (ది 6—7—1963 తేదీ రాత్రి 7—7—1963 A. M) శనివారరే చంద్ర గ్రహణం. కించిన్న్యూన త్రిపాదగ్రాస: కేతుగ్రస్త: కృష్ణపింగలవర్ణ:

I. S. T.

సూర్యాస్తమయాది స్పర్శకాల:	౧౨—౨౦	రా గం	2—2
మధ్యకాల:	౩౩—౫	రా గం	3—3
శుద్ధమోక్షకాల:	౨౫—౫౩	తె గం	5—3
ఆద్యంతపుణ్యకాల:	౯-33	గం.	3—1

ఉత్తరగోల: అపసవ్య గ్రహణం ఆగ్నేయ దిక్స్పర్శ: పశ్చిమ నైఋతిమధ్యే—నైఋత్య ఎన్నెమోక్ష: నిత్యభోజన ప్రత్యాబ్దిక విషయమున సందేహములేదు.

గ్రహణము పలన కల్గు ఫలము

ధనుస్సు—మీనము—కర్కాటకము—వృశ్చిక రాసులయందు జన్మించినవారికి హానికరం—మకర—మేష మిధున—సింహరాసులయందు జన్మించినవారికి మధ్యమఫలం—కుంభం—వృషభ—కన్యా—తులారాసులయందు జన్మించినవారికి శుభఫలము కల్గును.

పునరపి చంద్ర గ్రహణం

31–12–1963 P. M.

శోభకృత్సంవత్సర పుష్య శుద్ధ 15 మా సోమవాసరే చూడామణి నామక ముచ్యగునోదయఖచ్ఛన్న చంద్ర గ్రహణం—రాహు గ్రస్త: సింగలవర్ణ: చంద్రోదయే కృష్ణధూమ్రవర్ణ:

I. S. T.

సూర్యోదయాది స్పర్శకాల:	౧౦–౪౨ P. M	గం 2–54
నిమీలనకాల:	౩౩–౨౦	... గం 3–57
మధ్య కాల:	౫౪–౫౬	... గం 4–37
ఉన్మీలన కాల:	౭౬–౩౩	... గం 5–16
విజయవాడాయా: సూర్యాస్తమయ:		సా గం 5–43
సూర్యాస్తాది చంద్రోదయకాల:	౦–౧౧	సా గం 5—47

చంద్రోదయాది శుద్ధమోక్షకాల: ౧—౩౦ సా గం 6—19 అద్యంతపుణ్యకాల: ౮—౩౭గం 3—25 బింబ దర్శనకాల: 3—౧౩ గం 1—19 దక్షిణగోల: సవ్యగ్రహణం ప్రాగ్ధిశిస్పర్శ: పశ్చిమదిశి నిమీలనం ఆగ్నేయది దిశ్యున్మీలనం వాయువ్యదిగాసన్నే పశ్చిమ దిశి మోక్ష:

నిత్య భోజన ప్రత్యాబ్దిక నిర్ణయ:

శుద్ధ చంద్రబింబం దృష్ట్వా మోక్షస్నానం కృత్వా—యధాశక్తి పార్వణ విధానేన ప్రత్యాబ్దిక మాచర ణీయం—గ్రహణానంతర మేవ నిత్యభోజన మపి (పగటియందు చేయకూడదు)

గ్రహణము పలన కల్గు ఫలము

మిధున—కన్య—మకర—వృషభ రాసులయందు జన్మించినవార్కి అధమఫలమ్—కర్కాటక—తులా—ధను: కుంభ రాసులయందు జన్మించినవార్కి మధ్యమఫలం—సింహ—వృశ్చిక—మీన—మేష రాసులయందు జన్మించినవార్కి శుభప్రదమ్

నవోపనీతులకు ఉపాకర్మ నిర్ణయము

ఈ వత్సరమున శ్రావణ శు ౧౫ మ శ్రవణ నక్షత్రము—శుక్ర మౌఢ్య దోష దూషితములగుటవలన నూతన వటులకు ఉపాకర్మ చేయకూడదు. ఋగ్వేదులకు శ్రవణము ముఖ్యము ఆ శ్రవణము దోష దూషిత మగుచో పంచమిని గ్రహించవలయును—శ్రావణ మాస గత పంచమీ—శ్రవణం కూడ—దోష దూషిత మగుచో భాద్రపదమాస గత పంచమి శ్రవణాదుల గ్రహించవలెనని ధర్మసింధువు "నూతనోపనీతానాం శ్రావణ మాసగత పంచమీహస్త శ్రవణాదికాలేషు గురు శుక్రాస్తాది ప్రతిబంధేనోపాకర్మారంభాభావే భాద్రపదమాసపంచమీ శ్రవణాదయోగ్రాహ్యా:" అని చెప్పుచున్నది. శ్రావణ మాసగత శ్రవణము శుక్రమౌఢ్య దోషదూషితము శ్రావణ శు ౫ దోష దూషితముకాదు. కావ ఋగ్వేదులు శ్రావణ శు ౫ రోజున నూతనోపాకర్మ జరిపించవగును ఇట్లుగనే వాజసనేయులకు శ్రావణ మాసగత పూర్ణిమ అష్టమయాం విదోష దూషితమగుచో దోషములేని తన్మాస గత పంచమి రోజున చేయవలెనని యున్నది. గావ ఈ పంచమి రోజుననే వాజసనేయులకును ఉపాకర్మ శాస్త్రసిద్ధము తైత్తిరీయులకు శ్రావణ పూర్ణిమ. భాద్రపద పూర్ణిమ రెండును శుక్రమౌఢ్యాది దోష దూషితమగుచో ఆపార శు ౧౫ మ రోజున ఉపాకర్మ శాస్త్ర నిర్ణయము "అధ్యాయోపాకర్మ కర్తవ్య యోగ్యౌ ప్రస్పన్నా సౌతౌ దోషేణ యుక్తౌ ... కుర్యాంతి ... సాధ్యాయ ... తైత్తిరీయాణాం" ఇతి

క్షయ మాస నిర్ణయము

శ్లో॥ శ్రుణ్వన్తు పండితాస్సర్వే నిర్ణయం తత్ర దర్శనం
క్రియతేయత్సమా లోచ్యక్షయమా సవి నిర్ణయ:
క్షయాతూర్ధ్వోధిమాసస్తు సంసర్ప ఇతి కథ్యతే
వ్యవధ్యవధిభ్యాం చ సంసర్పోపి ద్విధామత:॥
స్పష్ట మాస విశేషాఖ్యా విహితం వర్జయేత్ద్వయో:
వ్రత్యాబ్దికాది కృత్యాణి కుర్యాదేవ ద్వయోరపి.

అందు ముందుగ మాస లక్షణము వివరించబడుచున్నది ఇందుకు ప్రమాణములు—బ్రహ్మగుప్తుడు "మేష గిరవి సంక్రాంతి: శశిమాసేభవతి యత్రతత్ర చైత్రవ్, ఏవం వైశాఖా ద్యావృషాది సంక్రాంతి యోగేన" ఇట్లు బ్రహ్మసిద్ధాంతమునందు "మేషాదిస్థే సవితరియోయో మాస: ప్రపూర్యతే చాంద్ర:। చైత్రాద్యస్సజ్ఞేయ: పూర్తిర్ద్విత్వేధి మాసోన్త్య:" ఇట్లు। వ్యాస: మీనాదిస్థోర విర్యేషాం ఆరంభ ప్రథమేక్షణే। భవేత్తేష్వే చాంద్ర మాసాశ్చై త్రాద్యాద్వాదశస్మృతా:" ఇట్లు మహాభారతమునందు "మేషాదయోద్వాదశస్యు: చైత్రాదిషు యధా క్రమం। క్షయాదికేష్వేగతేషు నియమోయం నలభ్యతే" ఇట్లు కశ్యపుడు "యస్మిన్మాసేర్క సంక్రాంతి: దర్శాం తాత్ప్రాక్పరా పరం। దర్శముల్లంఘ్యభవతి—సంసర్పోధికమాసక:। ఆరభ్య శుక్ల ప్రతిపత్ ప్రవేశాత్పంక్రమ ద్వయం। ఆ గామీందు క్షయ స్యాంతాత్సాగూనాఖ్యోంహస్పతి:" ఇట్లు "ఈశ్లోకములవలన అగు తాత్పర్యముకు ఇట్లు ముందుగ వివరించబడుచున్నది శుద్ధ పాడ్యమి లగాయతు అమావాస్యాంతమువరకు అగు 30 తిధులు పడచు కాలమునకు చాంద్రమాసమని పేరు సూర్యుడు ఒక రాశియందు సంచరించుకాలమునకు సౌరమాసమని పేరు—సౌర సంవత్సరమునకు—చాంద్ర సంవత్సరమునకు సుమారు 11 రోజులు తేడాయుండును అనగా ఒక సౌర సంవత్సరము పూర్తి అయేవర్కి చాంద్ర సంవత్సరము (అనగా 12 చాంద్ర మాసములు) పూర్తి అయి 11 తిధులు గూడా యగును. సుమారుగ ఇట్లు 2 సంవత్సరముల 6 నెలలు అగునరికి చాంద్రములో ఒకనెల ఎక్కువ యగును. ఆ ఎక్కువ మాసమును అధిక మాసమని వ్యవహరించుచున్నారు. ఇట్లు అధికమాసం ఏర్పాటు చేయుటచే సౌర చాంద్ర మానములకు హెచ్చుతగ్గులు లేకుండా సరిపోవును మనము వ్యవహరించునది కేవలము సౌరముగాదు కేవలము చాంద్రముగాదు. సౌరచాంద్రములను కలిపి వ్యవహారము లోకమునందు అమలులోనున్నది. పై ప్రమాణముల ననుసరించి మహర్షులు సౌర చాంద్ర బద్ధములగు మాసములకు ఈ చూపబడిన వ్యవస్థను చేసిరి. మీనములో సూర్యుడుండగ ప్రారంభించిన చాంద్రమాసము మేషములో సూర్యుడుండగ పూర్తి అగు ఆ చాంద్రమాసమునకు చైత్రమాసమని పేరు. ఇట్లే వైశాఖాదిమాసములునేర్పడినవి. పూర్వరాశిలో సూర్యుడుండగ ప్రారంభించిన చాంద్రమాసము తదనంతర రాశిలో సూర్యుడుండగ పూర్తియగుచో అట్టి మాసమునకు శుద్ధ మాసమనిపేరు 12 సంక్రాంతులు గూడ చైత్రాది మాసములకు సూచకములనియు తెలియుచున్నది ఏ చాంద్రమాసములో ఏ సంక్రాంతియున్న ఆ సంక్రాంతిచే సూచించబడు ఆ మాసము స్పష్టమాసమని, శుద్ధ మాసమని పేరు—అనగా రవి సంక్రాంతిగల చాంద్రమాసమే స్పష్టమాసమని, పంప్రదమని శాస్త్రములు చెప్పు చున్నవి అట్టి సంక్రాంతిలేని మాసమునకు మలమాసమని నపుంసక మాసమని శాస్త్రములు చెప్పుచున్నవి. స్త్రీ నపుంసక సమ్మేళనమువలన ఎంత ఫలము గలుగునో ఈ అధిమాసమునందు పురుష సంజ్ఞక సూర్య సంక్రాంతి లేకపోవుటవలన అట్టి ఫలితమే గలుగును "పురుషస్య సూర్యస్య తత్రాభావాన్నపుంసకత్వం" అని పూర్వాచార్యులు చెప్పిరి. ప్రకృతమున ఏ చాంద్రమాసమున రవి సంక్రాంతియుండదో ఆ చాంద్రమాసము నకు అధిక మాసమనిపేరు. అట్లే ఏ చాంద్ర మాసమున రెండు సంక్రాంతులు ఉండునో ఆ చాంద్రమాసము కు క్షయమనియు—అంహస్పత్యమనియు సంజ్ఞ "ఇదివరలో 2 సంవత్సరముల 6 మాసములకొక యధిక మాసము వచ్చునని చెప్పుకొనియున్నాము. అట్లే 141 సంవత్సరములకు ఒక క్షయ మాసము వచ్చునియు, ఒకొక్కప్పుడు 19 సంవత్సరములకు పూర్వాపరములయందు రావచ్చుననియు అక్షయమాసము కార్తిక, మార్గశిర, పుష్యములలోనే వచ్చునవియు, అక్షయమాసమునకు పూర్వము ఒక అధిమాసము—అనంతరమందొక అధిమాసము వచ్చునని" సిద్ధాంత శిరోమణియందు "అసంక్రాంతి మాసోధిమాస: స్ఫుటస్యా ద్విసంక్రాంతి మాస: క్షయాఖ్య: కదాచిత్ క్షయ:। కార్తికాదిత్రయే నాన్యతస్యాత్ తదావర్ష మధ్యేధిమానద్వయంచ గతాబ్ధాద్రినందై ర్మితే శాకకాలే ... 141 వర్షైర్ ... (గ) వాసనాభాష్యమందు "అత ఉక్తం ప్రాయ
[illegible]

ఈ ప్రకారము ప్రకృతమున ఈ సంవత్సరము శాస్త్రీయ పంచాంగము ననుసరించి కార్తికము అధికము—నిజ కార్తిక—మార్గశీర్షములు కలసి క్షయము, క్రోధి సంవత్సరమున చైత్రము అధికము. పూర్వ పద్ధతి పంచాంగము ననుసరించి ఆశ్వయుజము అధికము. నిజాశ్వయుజము—కార్తికము, మార్గశీర్ష పౌషములు కలసి క్షయము, క్రోధి సంవత్సరమున చైత్రము అధికము సంభవించినవి. "ఏకస్మిన్వత్సరే స్యాతాంద్వౌమాసావధిమాసకౌ పూర్వో మాసస్తు సంసర్పశ్చోత్తర స్త్వధికో భవేత్ యస్మిన్మాసేన సంక్రాంతిః సంక్రాంతి ద్వయమేవవా. సంసర్పాంహస్పతీ మాసావధిమా నశ్చనిందితాః యస్మిన్వర్షే ద్వి సంక్రాంతో ఽధిక మాసద్వయం తదా తద్ధిమాసత్రయం దుష్టం సర్వేషు శుభకర్మసు." ఈ ప్రమాణముల ననుసరించి 12 మాసములతో రెండు అధి మాసములు వచ్చిన మొదటి అధి మాసమునకు సంసర్పమని పేరు. ద్విసంక్రాంతమాసమునకు అనగా క్షయమాసమునకు అంహస్పత్యమనియు, రెండవ అధిమాసమునకు అధికమాసమనియు పేరు సంసర్ప, అంహస్పత్య—అధిమాసములను ఈ మూడింటియందును సర్వ శుభములను విడువవలెనని యు శాస్త్రము చెప్పుచున్నది. "జాబాలిః ఏకస్మిన్నేవ వర్షేతుద్వౌ మాసావధి మాసకౌ। ప్రాకృతస్తత్ర పూర్వస్స్యాదధి మాసస్తథోత్తరః॥ బ్రహ్మ సిద్ధాంతే అబ్దేధిమాసయుగళం భవేద్యస్మిన్న సంక్రమం। శుద్ధ మాసన్తయోః పూర్వస్త్వధిమాంస్తథోత్తరః॥ హేమాద్రౌ॥ తస్మిం స్తు ప్రాకృతే మాసికుర్యాచ్ఛ్రాద్ధం యథోదితమ్॥ విరమిత్రోదయే॥ ఇదం చ సంసర్పస్య శుద్ధత్వ ప్రతిపాదనం వివాహాది వ్యతిరిక్త క్షయాహాది వ్యతిరిక్త శ్రాద్ధాది విషయ మేవేతి॥ ఈ ప్రమాణముల ననుసరించి సంవత్సరమునకు రెండు అధిమాసములు వచ్చిన మొదటి అధిక మాసము సంసర్పము ప్రాకృతము అందు తన్మాస ప్రయుక్త ఆబ్దికములను యథా శాస్త్రీయముగ నాచరించవలయునని శాస్త్ర నిర్ణయము. హేమాద్రౌ॥ "శుద్ధ మాసమృత స్యాపి ప్రతిసంవత్సర శ్రాద్ధస్య క్షయమాసే నిధానాత్॥ ఏవంచ క్షయమాసాత్పూర్వ భావ్య సంక్రాంత శ్రాద్ధం ప్రాకృతస్తత్ర శుద్ధత్వాత్ పూర్వాసంక్రాంతే॥ ఏక ఏవ యదామాస ఇతి॥ వచనాత్ క్షయ మాసేచకార్యం॥ ఇతి॥ ఈ నిర్ణయముననుసరించి శాస్త్రీయ పంచాంగము ననుసరించువారు కార్తిక మాస ప్రత్యాబ్దికములను—అధిక కార్తికమునందు—నిజకార్తిక, మార్గశీర్ష యుగళీభూత క్షయమాసమునందును రెండుసార్లు పార్వణ విధానముగ యథా శాస్త్రీయముగ చేయవలెను. పూర్వ పద్ధతి పంచాంగము ననుసరించు వారును పై నిర్ణయముననుసరించి అధికాశ్వయుజమునందును—"మాసపక్ష తిథిస్పృష్టే"ఇత్యాది ప్రమాణము ననుసరించి నిజమాసమందును రెండుసార్లును ఆచరించవలెను హేమాద్రి, కాల మాధవ, వైద్యనాథీయాది గ్రంథములు వ్యవహితా వ్యవహిత సాధారణముగ క్షయ మాసమునకు పూర్వమందు వచ్చు అధిమాసమునందు యథా శాస్త్రీయముగ ప్రత్యాబ్దిక నాచరించవలెనని చెప్పుచున్నవి నిర్ణయ సింధు పురుషార్థ చింతామణులును హేమాద్రి మతము ననుసరించినట్లు ఆ గ్రంథముల వలననే తెలియుచున్నది గాన ఆ గ్రంథముల తాత్పర్యము అవ్యవహిత సంసర్పమునందు కూడ యని చెప్పుకొనుట ఉచితమని యనిపించుచున్నది. కారణ మేమనగా ప్రాకృత సంజ్ఞ అవ్యవహిత సంసర్పమునకేగాని, వ్యవహిత సంసర్పమునకు లేదనవలసివచ్చును అట్లు చెప్పుటకు ప్రమాణములు గానరాకున్నవి

సత్యవ్రతః॥ ఏక ఏవ యదామాసః సంక్రాంతిద్వయ సంయుతః॥ మాసద్వయగతం శ్రాద్ధం మలమాసే పిశస్యతే॥ బృహద్వైవజ్ఞరంజనమునందు—తస్మిన్నేవ ప్రశస్యతే అని కలదు. యల్లు భట్టీయమునందు "క్షయమాసే విధీయతే"అని కలదు—అనగా ఒక చాంద్రమాసమునందు రెండు సంక్రాతులు అగుచో ఆరెండు సంక్రామ్తులచే నగు రెండుమాసముల ప్రయుక్త ప్రత్యాబ్దికములును ఆ చాంద్రమునందే ఆచరించవలయునని శాస్త్ర నిర్ణయము. ప్రకృతమున పూర్ణ శాస్త్రీయ పంచాంగము ననుసరించి నిజ కార్తిక మార్గ శీర్ష యుగళీ భూతాం హస్పత్య మాసమునందు కార్తికమాస ప్రయుక్త ప్రత్యాబ్దికం మార్గశీర్ష మాస ప్రయుక్త ప్రత్యాబ్దికం కూడ జరిపించవలయును ఇచట ధర్మసింధువునందు—జయసింహ కల్పద్రుమ—రణవీర రత్నాకరముల యందు అపరాహ్ణ వ్యాప్తిగల రోజుననే ఏమాస ప్రయుక్త మాబ్దికమగుచో ఆమాస సంకీర్తనముచేసి మామూలుగనే ఆచరించవలయును అని చెప్పబడినది

ఒకేకర్త—ఒకేరోజున రెండు మాసముల ప్రయుక్త ప్రత్యాబ్దికములు జరిగించవలసియున్న॥ ఆ మధ్యాహ్నాత్పూర్వమాస కర్తవ్యం కర్మకారయేత్। మధ్యాహ్నానంతరం కుర్యాదుత్తరే మాసిచోదితం॥ ఇతి॥ ఆపస్తంబః॥ అంహస్పతౌతు కర్తవ్యం శ్రాద్ధమాబ్దిక మాసికం। పూర్వోత్తరార్ధభేదేన చైకస్మిన్ వాసరేపృథక్।ఇతి॥ ఈ ప్రమాణముల ననుసరించి మధ్యాహ్నాత్పూర్వము పూర్వమాస ప్రయుక్తమగు నాబ్దికమును—మధ్యాహ్నానంతరము—ఉత్తర మాస ప్రయుక్తమగు నాబ్దికమును ఆచరించవలెను—ఇట్లే ఒకేకర్త కార్తికమాసమునందు వరుసగ రెండు తిథులయందు ఆబ్దికములను—మార్గ శీర్ష మాసమునందు ఆ తిథులయందే రెండు ఆబ్దికములను జరిగించవలసిన యవసరమున క్షయమాసమున తిథి ద్వయమగుచో మధ్యాహ్నాత్పూర్వమున కార్తిక మాస ప్రయుక్త రెండు ఆబ్దికములను—మధ్యాహ్నానంతరమున మార్గశీర్ష మాస ప్రయుక్త ఆబ్దికములను నెరవేర్చవలెను. ఈ క్షయమాసమునందే కార్తిక మాసం తాలూకు వ్రతములను—మార్గశీర్షమాసం తాలూకు వ్రతములను నెరవేర్చవలయును. ఇందు గురించి జయసింహ కల్పద్రుమమునందు ఇట్లు విష్కర్ష చేయబడెను. "తస్మాత్కార్తిక మార్గ శీర్ష యోః క్షయ మాసాంతః పాతే కార్తిక సంబంధీని మార్గ శీర్ష సంబధీనిచయాని శ్రాద్ధవ్రతాదీని యస్మిన్పక్షే యస్యాంతిథౌ యస్మిన్నపరాహ్ణాదికాలే విహితానితాని క్షయమాసే తత్రతత్ర కర్తవ్యానీ ఇతి. మరియు "స్పష్ట మాస విశేషాఖ్యా విహితం వర్జయేన్మలే" అని చెప్పుటచేతను సంక్రాంతిలేనిమాసం మలమాసమగుటవలన కార్తికాదిషు మాసేషు యదిస్యాతాం మలిమ్లుచౌ। సర్వకర్మహరః ప్రోక్తః పూర్వస్తత్ర మలిమ్లుచః అనెడి జ్యోతిః పరాశర వచనము వలనను, సంసర్పమునకు శుద్ధత్వము క్షయాహాది శ్రాద్ధ విషయమునెడి వీర మిత్రోదయ నిర్ణయము వలనను, సంక్రాంతి యుక్త కార్తిక శుక్లైకాదశ్యాం చాతుర్మాస్యవ్రత సమాప్తిః అని హేమాద్రి నిర్ణయించుటవలనను కార్తిక మాస వ్రతములు సంసర్ప కార్తికము స్పష్టమాసముగాకపోవుటచేతను మలమాంసమగుటచేతను సంసర్పమునందు చేయకూడదు. కనుక కార్తికమాస వ్రతములు—మార్గ శీర్ష మాసవ్రతములు క్షయ మాసమునందుగల రెండు మాసములును స్పష్టములు—వ్రతములుగాన క్షయమాసమునందే చేయవలెను. పూర్వపద్ధతి ననుసరించువారు మార్గశీర్ష మాసప్రయుక్త ఆబ్దికములను—వ్రతములను పౌషమాస ప్రయుక్త ఆబ్దికములను వ్రతములనుగూడ మార్గశీర్ష పౌష యుగళీభూత క్షయమునందే ఆచరించవలెను. ఇట్లుండ నిర్ణయ సింధు వ్యాఖ్యాత కృష్ణంభట్టు ననుసరించి శ్రీ గణపతిదేవశాస్త్రిగారు ఒక్క "తిథ్యర్ధే ప్రథమే పూర్వో" శ్లోకము గ్రహించి క్షయమాసముయొక్క ఉపయోగం రాబోయే సంవత్సరములయందు వర్తమాన—ప్రత్యాబ్దిక నిర్ణయార్థ మని క్షయమాసమునందు రెండవమాసం తాలూకు ఆబ్దికమే చేయవలెనని నిర్ణయించుట అశాస్త్రీయమని మాచే రచించబడిన క్షయాధిమాసమునందు బుజావు చేయబడినది. కాశీ సాంగవేద, విద్యాలయ పండితులు, వ్యవహిత సంసర్పమునందు క్షయమాసమునందే రెండు మాసముల తాలూకు వ్రతములను చేయవలెనని. అవ్యవహిత సంసర్పమునందు నిజమాసమునందువలె అధిక మాసమునందే వ్రతములను చేయవలెననియు నిర్ణయించిరి నపుంసకమగు మల మాసమునందు స్పష్టమాసవ్రతాదులను చేయకూడదను నిర్ణయము ననుసరించియు, గ్రంథముల యందెచటను వ్యవహితా వ్యవహిత భేదము ననుసరించి నిబంధన గ్రంథములు నిర్ణయించకపోవుటచేతను వారి నిర్ణయము కూడ అశాస్త్రీయమని మాచే రచించబడిన క్షయాధిమాస నిర్ణయమునందు విష్కర్ష చేయబడినది ఇట్లు మేము నిర్ణయించినట్లు నిబంధన గ్రంథములేగాక, పూర్వము శ్రీ మాముత్తాతగారు శ్రీ చలమయ్యశాస్త్రిగారి సమయమున శ్రీ మా తాతగారు శ్రీ శేషాచలశాస్త్రిగారి సమయమున 1744 శా శ చిత్రభాను సంవత్సరములోను, 1763 శా శ వ్యవ సంవత్సరములోను వారి నిర్ణయము ననుసరించియు కూడ మేము ఈ నిర్ణయమును చేసియున్నాము గాన శ్రుతి స్మృతి విహితము—ఆచార సిద్ధముగాన ఈ ప్రకారం హవ్య కవ్యాదుల నాచరించగోరుచున్నాము నిత్య సంధ్యావందనాది సంకల్పములయందు "నిజ కార్తిక మార్గ శీర్ష యుగళీ భూతాం హస్పత్యమాసే" అని సంకల్పము చెప్పవలయును కొందరు సంసర్ప అధికమాసమునందు పిండవర్జముగ శ్రాద్ధము చేయుచున్నారు అట్లు ఎంతమాత్రము చేయకూడదు అన్ని నిబంధన గ్రంథములు ఏక కంఠముగ క్షయ మాసమునకు పూర్వమునందు వచ్చిన సంసర్ప (అధిక) మాసమున పార్వణ శ్రాద్ధ విధానము యథా శాస్త్రీయముగ పెట్టవలెనని చెప్పుచున్నవి. సర్వ గ్రంథకర్తలును రాబోయే సంవత్సరములయందు పుట్టినరోజు ఏ మాసములో అను దానికిని ఆబ్దికం ఏ మాసములో పెట్టవలెను దానికిని మాత్రం తిథ్యాద్యంతముయొక్క పూర్వ భాగములో జననమైన పూర్వమాసంలో పుట్టినరోజు అని, ఉత్తరార్ధంలో జననమైన ఉత్తరమాసంలో పుట్టినరోజు అనిన్నీ నిర్ణయించిరి ఇట్లే మరణ మాసమందును కూడ యని చెప్పిరి. ఉదాహరణ—కార్తిక శు పా ఆ సాయంకాలం 6—0 గంటలకు ఒకరి జననము—శు. వి సో ఉదయం 6—0 గంటలకు మరియొకరి జననము అగునపుడు ముందు సంవత్సరమందు పుట్టిన మాస నిర్ణయము శు పా ఆవ గం 2—వి 57 వి సో సా గం 5—వి 32 తిథ్యాద్యంతము గం 26—వి 36 పగము గం 13—వి 18 తెల్లవారగట్ల 4—15 నిమిషముల వరకు విదియ పూర్వార్ధము. అది లగాయతు ఉత్తరార్ధము గావున ఆదివార సాయంకాలమందు జననమైన వారికి—ముందు సంవత్సరములయందు కార్తిక శు వి పుట్టిన రోజుగను—సోమవారం ఉదయం జననమైన వారికి ముందు సంవత్సరములయందు మార్గశీర్ష శు వి పుట్టిన రోజుగను గ్రహించవలెనని నిర్ణయము—నిబంధన గ్రంథములు—వైద్యనాథీయ శ్రాద్ధకాండము—సుధీవిలోచనము—యల్లయాజీయము—సాంప్రదాయముగ

...చారవ మను విమర్శించగ ఊనములకు—ద్వాదశ మాసములకు వరుస క్రమము—లేదనియు, ద్వాదశ మాసములకు—ఊనములకు సంబంధములేదని తోచుచున్నది—మామూలు అధికమాసము వచ్చినపుడును మృతాహము లగాయతు కూడను పక్షమునందు త్రైపక్షికము—12 వ పక్షమున ఊనషాణ్మాసికము—24 వ పక్షమున ఊనాబ్దికమును నెరవేర్చుచున్నట్లే ఇచటను "త్రిపక్షే ద్వాదశే పక్షే చతుర్వింశతి పక్షకే" యనునది అనతిక్రమణీయము అనిపించుచున్నది. మామూలు గద్వితీయాదికము అధిక మాసము వచ్చినపుడు త్రైపక్షికము పెట్టిన తరువాయిని ద్వితీయ మాసికము పెట్టినట్లు క్షయమాసము వచ్చినను మృతాహము లగాయతు మాసికక్రమ మెట్లు సంభవించిన అట్లు ఊహ చేయుచు 12 వ రోజున ఊనమాసికమును—3 వ పక్షమున త్రైపక్షికమును—12 పక్షమున ఊనషాణ్మాసికమును 24 వ పక్షమున ఊనాబ్దికమును యథాకాలములయందు జరిపించవలయునని శాస్త్ర నిర్ణయము—ప్రథమాబ్దికము—13 వ మాసము—సంసర్పమైనను, అంహస్పత్యమైనను—అధిక మాసమైనను అందే జరిపించవలయునని మధవిలోచనమందు చెప్పుటవలన తత్పూర్వదినమున సంవత్సర విమోకమును జరిపించుట శాస్త్రీయమని తోచుచున్నది. కొందరు క్షయమాసమున సప్తమ మాసికములు అగుచో ఊనషాణ్మాసికము పోయినదనుచున్నారు—అది శాస్త్రీయముగాదు ఆశౌచాంతరితములగుచో లోపించునుగాని, ఇట్లు లోపించునని విమర్శించి—చెప్పిన విషయముగాదు—12 మాసికములకు ప్రతిమాస మృతతిథి యందున యథాకాలము ఆశౌచాంతరితములైన—రాబోవు మాసికముతో కలుపవచ్చును—అధికమాసము వచ్చిన ఆ వృత్తి చేయవలెను ఈ ఊనములు అట్లుగాదు—ఆశౌచాంతరితములైన ఊనములు పోవును. అధిమాసము వచ్చిన ఆ వృత్తి చేయనక్కరలేదు క్షయమాసము వచ్చిన కూడనక్కరలేదు మృతాహము లగాయతు 12 వరోజు మూడవ పక్షము, పండ్రెండవ పక్షము—24 వ పక్షము ఊన మాసిక త్రైపక్షిక ఊనషాణ్మాసిక ఊనాబ్దికములకు యథాకాలములు. ఈ ఊన చతుష్టయములు జరిగించునపుడు పురోహితులు ఏ మాసికము తరువాయిని ఈ ఊన కాలములు ఎప్పుడు పడునో అట్లు ఊహచేసి క్రమమును ఏర్పాటు చేసి, యథాకాలములయందు నిర్వర్తింపచేయవలెను శుభ కృత్కార్తికమునందు మృతులయిన వారికి ఈ సంసర్ప కార్తికమునందును—శుభకృన్మార్గశీర్షమందు మృతులయినవారికి ఈ క్షయమాసమునందును ప్రథమాబ్దికములను జరిగించవలయును తత్పూర్వదినమునందు సంవత్సర విమోకమును నడిపించవలయును.

ఈ నిర్ణయము శుద్ధమాస మృతులకు తరువాత మధ్యయందు మలమాసరూపమగు క్షయాధిమాసములు వచ్చినపుడు సరిపోవును మామూలు మలమాస మృతులకు అన్వాద్యము లగాయతు ఈ క్రమము చూడలేనని తోచుచున్నది. "మరియు సంసర్ప అధిమాసమున మృతులయినవారికి ప్రాకృతస్తత్ర పూర్వ స్స్యాదుత్తరస్తు మలిమ్లుచః" అను ప్రమాణము ననుసరించి సంసర్పమును నిజమాసముగ గ్రహించి 12 వ రోజున ఊనమాసికము జరిగించి అన్వాద్యము చేయనక్కరలేదని "సంసర్పస్య శుద్ధత్వం క్షయాహాది శ్రాద్ధియ విషయే" అను నిర్ణయము ననుసరించియు తెలియబడుచున్నది కొందరు ఆహితాగ్నులు అధిమాసమునందు అన్వాద్యము చేసిన తరువాయిని అన్వాద్యము చేయకూడదని చెప్పుచున్నారు వారు చెప్పిన ప్రమాణమునకు సంసర్పాధిమాసమునందు అని వ్యవస్థ చేయుట యుక్తమనిపించుచున్నది. మరొక విశేషము 3 వ పక్షము, 12 వ పక్షము, 24 వ పక్షము అనునపుడు గణించిన అధిక నిజమాసములను షష్టి భిర్దినైర్మాసః కథితో బాదరాయణైః అను ప్రమాణమును గ్రహించి ఒక్క మాసముగనే లెక్క చూచుటయు ఆచార సిద్ధము ప్రమాణసిద్ధము అయియున్నది. ఇట్లుగనే క్షయమాసమునందు మాసద్వయ కృత్యమును నిర్వర్తించినను, తావేపక్షౌ తావిత్రింశద్దినాని అని చెప్పుటచే రెండు పక్షములుగను—30 తిథులుగనే గ్రహించవలెను—అట్లుగాక, 4 పక్షములుగ గ్రహించిన ఊనములకు లోప ప్రసక్తి వచ్చును అందు నిమిత్తము 2 పక్షములనే గ్రహించవలెను. ఊనాబ్దికమువద్ద 24 వ పక్షము అనగా అధికము వచ్చినపుడు 26 వ పక్షమునే 24 వ పక్షముగ గ్రహించవలెనని ధర్మసింధువు యల్లాప్రగ్గడ జీయము వలన స్పష్టమగుచున్నది

[illegible]

శిరస్సు—శ్రీ హయగ్రీవాయనమః

శ్రీ శోభకృన్నామ సంవత్సర పంచాంగ పీఠికా

అచింత్యావ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే। సమస్త జగదాధారమూర్తయే బ్రహ్మణే నమః॥౧॥ చరాంఘ్రి ద్వయ మంబుజ శ్రీ సర్వ స్వాహోర్యస్వహ మర్చయామః। యదర్చయా బ్రహ్మముఖామరేశా చిరం రాయం సమీకృతార్థాః॥౨॥ ప్రావృట్ఛరన్మేఘని శౌ భుజంగ శయ్యా విభూషౌ విహగోక్ష వాహౌ। గోపి మల్లేశ్వర దేవదేవౌ భజే ప్రియాదత్త హృదర్ధ దేహౌ॥౩॥ వేదమయీం నాదమయీం బిందుమయీం పరపదోద్బిందుమయీం। మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వ వికృతిమయీం॥౪॥

గురుస్తుతిః॥ కృష్ణైర్వాగ్రహ నిగ్రహం ప్రవితతజ్యోతిః పదైకాశ్రయం, విద్యా గోచర మాహాత్మ్య తమసం త్రయ్యాత్మకం నిష్ఫలం॥ శ్రీ మన్నోరి కులాగ్రణీ మణిమిమం శ్రీ సూర్యనారాయణం విద్యాసంతతిసిద్ధయే వయం శుభధియా నిర్విఘ్న మారాధ్నుమః॥౫॥ శబ్దాలంకరణాది శాస్త్రచణ మున్మద్దేశికం జ్యోతిషాచార్యం శ్రీ మురళీ ధరాఖ్యానుమహోపాధ్యాయ విద్వద్వరం, సిద్ధాంతార్థ విశేష బోధన విదౌ ప్రాజ్ఞోత్తమం సత్కృపా శిష్యేషు ప్రతిభా విశేష మహితం భక్త్యా సదారాధుమః॥౬॥ దర్భాన్వయాబ్ధి శశినం సత్సాహిత్యామృతప్రద బైరాగి శాస్త్రిణం వందేఽస్మద్గురుం శ్రీ శుకోపమః॥౭॥ చిలుకూర్యన్వయాబ్ధిందుం శబ్ద శాస్త్ర గురూత్తమమ్। ప్రక్రియాశేష దుర్మర్జ్ఞం వందే కొండయ్యశాస్త్రిణం॥౮॥

స్వీయ వంశక్రమః॥ శ్రీ కౌండిన్య సగోత్రే పిడపర్త్యాఖ్యాన్వయే ప్రసిద్ధతమే, త్రిస్కంధ శాస్త్రకృతినో భవంతి శశ్వద్బహవః కాలాత్॥౯॥ చలమాఖ్య వేంకట చలాఖ్యస్త్రాభవద్విబుధః। యోలుప్తమాసనియకవాదే వాగణ యదపిచ విశ్వపతిం॥౧౦॥ తస్యానుతస్తత్స దృశః శేషాచల దైవ విత్రవరః జజ్ఞాతేతస్య తౌ పుత్రౌ విద్యానువరిపూర్ణౌ। తయోర్ద్వితీయోఽద్వితీయ ప్రతిభావాన్సుధీోత్తమః। శ్రీ పూర్వార్యః పుష్కరాది సంప్రాప్తోజ్జ్వలద్యశః॥౧౨॥ తదనుగ్రహోత్థ విద్యః పంచ సుతాన్యస్య శంభు వక్త్ర సమాః। శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్ర్యాహ్వయో ద్వితీయోహ మేషుమయా॥౧౩॥ గురువర కరుణావశతః సిద్ధాంతీకృత్య నిఖిల సంసత్సు స్వమతంత ధాద్యక్రియతే పంచాంగం ధర్మ కర్మార్థం॥౧౪॥

